


వేదాంగాలు
వ్యాకరణం
లక్షణ శిరోమణి


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2040100047154


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

లక్షణ శిరోమణి

సంపాదకుఁడు:

విద్వాన్,

రావూరి దొరసామిశర్మ,

ఎం. ఏ., బి. ఓ. ఎల్.,

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాదు,

హైదరాబాదు-4

తొలిపలుకు

లక్షణశిరోమణి ఛందోలక్షణ వ్యాకరణగ్రంథం. పద్దెనిమిదో శతాబ్దంలో ఉన్న పొత్తపి వేంకటరమణకవి సమగ్రమైన లక్షణ గ్రంథాన్ని రచించే ఉద్దేశంతో ఈ గ్రంథాన్ని నిర్మించినాడు. ప్రాచీన ఆంధ్రలాక్షణికులు చెప్పని ఎన్నో అంశాలను ఈయన చెప్పడానికి ప్రయత్నించినాడు. చిత్రకవితనుగూర్చికూడా వివరించి నాడు. ఈ గ్రంథం ఎన్నో అజ్ఞాతగ్రంథాలను, రచయితలను తెలియపరుస్తున్నది. లక్షణాలకు లక్ష్యంగా ఏరుకున్న పద్యాలను చూపిస్తూనే ఆ ప్రయోగం ఏ పాదంలో ఉందో చూపించడం ఈ గ్రంథంలోని విశేషం. ఎన్నో కొత్త అంశాలను, ముఖ్యంగా ఛందస్సంబంధమైన విశిష్టతలను, తెలియజేసే ఈ గ్రంథం తెలుగు పాఠకలోకానికి ఇప్పటికైనా అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయం. తెలుగు వ్యాకరణాంశాలనుకూడ రమణకవి అంతవివరంగా కాకపోయినా విశ్లేషించడానికి ప్రయత్నం చేసినాడు. తెలుగు ఛందస్సులనుగూర్చి వెలసిన గ్రంథాలలో ఇది శిరోమణివంటిది. ఈ గ్రంథంలో కవి ప్రతిపాదించిన అంశాలు, చెప్పిన తీరు, పేరుకు తగినట్లుగానే ఉన్నవి. పండితులకు సహృదయులకు ఇది మిక్కిలి ఉపయుక్తమైన గ్రంథంగా అకాడమి భావించి ప్రచురించడానికి పూనుకున్నది.

సూచిక, అధస్సూచిక మున్నగు పరిష్కరణ సంబంధ కార్యాంగ నిర్వహణలో సంపూర్ణముగ సహకరించి, తొలుత చిత్తుప్రతిని, తదుపరి శుద్ధప్రతిని సిద్ధముచేసి యిచ్చిన మా శిష్యురాలు, మదరాసు క్వీన్ మేరీ కళాశాల తెలుఁగుశాఖాధ్యక్షురాలు, ప్రొఫెసరు చి॥ జి. లలితమ్మకు నా శుభాశాసనములు.

సాహిత్యమందిరము,
23, బండ్ల వేణుగోపాలనాయుడు వీధి,
తిరువల్లిక్కేణి, మదరాసు - 600005,
20-9-1978.

రావూరి దొరసామిశర్మ,
అసిస్టెంటు ప్రొఫెసర్ (రిటైర్డ్)
వైష్ణవకాలేజి, మదరాసు.

విషయానుక్రమణిక

ప్రధానవిషయములు

విషయానుక్రమణిక

విషయానుక్రమణిక

విషయానుక్రమణిక

విషయానుక్రమణిక

తృతీయాశ్వాసము – వృత్తాధికారము

విషయానుక్రమణిక

విషయానుక్రమణిక

భీమన పెద్దనల స్వస్థాన పరస్థానార్ధసమ విషమవృత్తముః

శ్రీరస్తు

లక్షణ శిరోమణి

పీఠిక

ఆంధ్రభాషకు లక్షణగ్రంథము లాదికవియనఁబడు నన్నయభట్టారకుని కాలమునుండి యవతరింపఁజొచ్చినవి. నన్నయరచిత వ్యాకరణమగు నాంధ్రశబ్దచింతామణి సుప్రసిద్ధము మఱి భట్టారకుఁడు లక్షణసారమను ఛందోలక్షణగ్రంథమును సయితము సంతరించినట్లు ఆంధ్రప్రయోగరత్నాకరము రంగరాట్ఛందము మున్నగు గ్రంథములలోని యుదాహృతులవలన విదితమగుచున్నది నన్నయ సమీపకాలమున నుదయించిన కవిజనాశ్రయమను భీమనఛంద మతిప్రచారము గలదై యున్నది

ఆనాఁటినుండి నేఁటివఱకు రచితములయిన లక్షణగ్రంథము లసంఖ్యాతములు అందుఁ గొన్నింటి వివరములు ముందు తెలుపఁబడును

లక్షణగ్రంథములలోఁ గతిపయముమాత్రమే ముద్రితము ముద్రణభాగ్యము నోఁచుకొనక యసూర్యంపశ్యములై యనేక లక్షణగ్రంథము లప్రకాశములై గ్రంథాలయములం దటనట శిథిలావస్థలో మూలఁబడియున్నవి ప్రతికృతిలోను నేదో యొక విశిష్టత లేకపోలేదు అయ్యవి వెలుఁగునకు వచ్చిననే వాని విలువ విదితమగును అట్టి యాంధ్రలక్షణ గ్రంథములలో లక్షణశిరోమణి శిరోమణి వంటిది

కవి - తద్వృత్తాంతము

లక్షణ శిరోమణిని పొ తపి వేంకటరమణకవి రచించెను ఇతనికి రమణకవి యని వ్యవహారనామము (1-12) రమణకవి నందవరీక నియోగి బ్రాహ్మణుఁడు

(నందవరవంశోత్తంస - గద్య) ఆశ్వలాయనసూత్రుఁడు, గౌతమగోత్రుఁడు, పసిండి కొండి దుర్గ(ద్గ)రాజు వెంగనమంత్రి పౌత్రుఁడు, రామయామాత్యుని పుత్త్రుఁడు, మడూరి కొండార్య తనయుఁడైన రఘునాథమంత్రి దౌహిత్రుఁడు

నందవరమున దశగ్రంథాలవారును నింటిపేరు గలవారు కాలక్రమమున రాయస ప్రెగ్గడవా రనఁబరఁగి, పొత్తపి గ్రామమునుజేరి, యందుఁ బ్రఖ్యాతిగాంచుటచే పొత్తపి వారని విఖ్యాతు లయిరఁట (1-1౦) మనకవికాలమున వారియింటిపేరు పొత్తపివా రని రూఢికెక్కినది

కవినివాసము పొత్తపియని యెంచనగును [1] పొత్తపి గ్రామము కడప మండలములో రాజంపేట తాలూకాలో చెయ్యేరు నదీతీరమున నున్నది కవి పూర్వులు నందవరములోనివారు నందవరముపేరి గ్రామము కడప నెల్లూరు జిల్లాలలోఁ గలదని తెలియవచ్చెడు కవిగారి గురువు నింటిపేరు తరు(రొ)ణివాయి ఈ గ్రామము నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకాలో నున్నది వీటి నన్నింటిని బరిశీలింప మనకవి కడప మండలములోనివాఁడని నిరయించుట సహేతుక మనఁదగును

కవిగారి గురువు తర(రు)ణివాయి నరసింహకవీంద్రుఁడు సకలవిద్యాపరిణతుఁడు, వివిధకవనశబ్దతర్కాది నిఖిలశాస్త్రప్రవీణుఁడు, కవిజనబ్రహ్మ - బకవిసార్వభౌముఁడు కవిసార్వభౌముఁడగు నీ గురుపాదుఁడు సంతరించిన యుద్గ్రంథములేవో విస్పష్టముగాఁ బేర్కొనియున్నఁ బ్రశస్తి కాస్పదమైయుండును కవికిఁగల గురుభక్తి యపారము నవ్యాజమనుట స్పష్టము మన యాంధ్రకావ్యముల యవతారికా సంప్రదాయములలో గురుస్తుతిగూడ నొక యంశము కాని గురుస్తుతిఁ గావించిన కవులు కొందఱే గురునామస్మరణ గద్యలోఁజేసినవారు కొందఱు అవతారికలోఁ బ్రత్యేకముగా గురువందన మాచరించిన ధన్యులగు కవిమూర్ధన్యులు - నన్నిచోడుఁడు, పాల్కురికి సోమన, ఎఱ్ఱాప్రెగ్గడ, అల్లసాని పెద్దన, అయ్యలరాజు రామభద్రుఁడు, తెనాలి రామకృష్ణుఁడు, అప్పకవి, గణపవరపు వేంకటకవి, అహోబలపండితుఁడు, కూచిమంచి తిమ్మకవి మున్నగువారు మనకవి యిట్లు గురుస్మరణ మవతారికలోనే కాక ప్రత్యాశ్వాసాంతగద్యలో మఱి ప్రత్యాశ్వాసాదిలో సంతరించెను

---

1 చూ. ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము - కుందూరి ఈశ్వరదత్తు

కవి పాండిత్యాదులు

ఇతఁడు ‘శ్రీమ ద్వేంకటరమణ కరుణాకటాక్షవీక్షణసంప్రాప్త సహజసారస్వతుఁడు, నిఖిలసుకవిజనాంగీకృతదత్త నిశ్శంకలక్షణ చక్రవర్తి’ బిరుదాంకుఁడు (గద్య) ఈ లక్షణచక్రవర్తి బిరుదము నవతారికలోను బ్రస్తావించినాఁడు (1-14) మఱి యీతఁడాశు మధుర చిత్ర విస్తరము లను చతుర్విధకవితారచనలో ధురంధరుఁడు, జ్యోతిష గ్రంథైకసారజ్ఞుఁడు వాస్తు గణిత భరతాది శాస్త్రరసజ్ఞుఁడు (ఇతని కవితాదిక చాతుర్యమునకు అవతారిక - ‘తత చిత్రబంధ ... ’ 1-14 అను పద్యము చూడవలెను) ఈ పద్యమున్న తీరు చూడగా నీ కవి కనేకవిద్యలు శాస్త్రములు నభ్యస్తములనియు, నవధానికూడ నయియుండునని తోఁచెడు. మీఁదు తిక్కనాది శ్రీనాథ భీమ శబ్దశాసనానంత భాస్కర సోమ ... మురారి భారవి ప్రముఖ శోభిత భాషాకవుల కవితాప్రక్రియల నంతరించఁగల పుంభావ సరస్వతియని సమకాలీన కవిరాజ ప్రశంసలకుఁ బాత్రుఁడై నవాఁడఁట (1-12) ఇందలి ‘... చక్ర ... బంధాభిజ్ఞ ... బంధ ... ’ (1-12) అను పద్యము, ‘బాణువేగంబున భవభూతి ... మారతయు’ నను మూర్తికవి ... పద్యమును (1-15), ‘... అల ... కోటిపెద్దన ... శబ్దానుశాసనకవి ... శుద్ధి’ అను గణపవరపు వేంకటకవి ప్రబంధరాజ పద్యమును (అవతారిక-34) దలఁపించుచున్నది.

ఈ కవి కృత్యంతరములున్నట్లెందుఁ జెప్పఁబడలేదు ఇతని గ్రంథమీ యొక్కటే మనకు లభించుచున్నది ఇతఁడు బహుగ్రంథపరిశోధకుఁ డనుమాట యిందుదాహృత లక్ష్యలక్షణ ప్రపంచమువలనఁ దెల్లమగును

కాలము

కవి కాలమాలోచనీయము కవిగాని యాతని వంశీయులుగాని యే ప్రసిద్ధ రాజాస్థానమున నున్నవారుగారు ఇఁక గ్రంథస్థ విషయమే కాలనిర్ణయమున కేకైక సాధనము.

లక్షణశిరోమణిలో ననేక లక్ష్యలక్షణ గ్రంథముల పద్యము లుదాహృతములు కావుటంజేసి వాటినిబట్టి కాలము నొకరీతిగా నిర్ణయింపవలసియున్నది

లక్షణశిరోమణిలో వార్తాకవి రఘునాథయ్యగారి లక్షణదీపిక యుదాహృతము దీపికలో విజయవిలాస (క్రీ శ 1614-33) పద్య ముదాహృతము క్షాత్ర దీక్షిత

విజయవిలాసానంతర రచన యగును. దీపికలో అప్పకవీయ స్వీయపద్యములు లక్ష్యలక్షణములు కొన్ని గానవచ్చెడు. (అప్పకవి చెప్పిన అనునాసికప్రాస-3 ఆ-341, 342. పరరూపయతి-3-126, ఇవి దీపికలోఁ గలవు). లక్షణదీపికలో నుదాహృత పద్యములకుఁ బెక్కింటికి నాకరములు జెప్పఁబడలేదు. అట్లు చెప్పఁబడకుండుట లేఖకుల యుపేక్షాప్రమాదములు కారణము గానోపును. అప్పకవీయగ్రంథ రచనా కాలము క్రీ. శ. 1656-1660. దీనినిబట్టి దీపిక 1660 తర్వాతిది యగును.

దీపికను గణపవరపు వేంకటకవి తన యాంధ్రప్రయోగరత్నాకరమున నుదాహరించెను. వేంకటకవి విద్యావతీ దండకమును క్రీ. శ. 1673 లో రచించెనని చరిత్రకారుల నిర్ణయము. వేంకటకవి యీ దండకమును దన [1]ప్రబంధరాజ వేంక టేశ్వర విజయవిలాసములోఁ బేర్కొనియె. ఆంధ్రప్రయోగరత్నాకరము ప్రబంధ రాజములోఁ గవిరచితపూర్వకృతులలోఁ బేర్కొనఁబడినది. కాని ప్రబంధరాజము ప్రయోగరత్నాకరమున నుదాహరింపఁబడినది. ఇది వింతగాఁ దోఁపవచ్చును. రత్నా కరము పూర్వరచనయేయయ్యును బ్రబంధరాజరచనానంతరము, కవి, యయ్యది లక్షణ గ్రంథమగుటచే, దానిని గొంత సవరించి సంవర్ధితము చేసియుండును. అప్పుడు ప్రబంధరాజ పద్యముల లక్ష్యములుగా సంగ్రహించి ప్రదర్శించియుండునని యూహిం చుటలో వ్యతిక్రమముండదు. అట్లైని విద్యావతీదండకము (1673 సం॥) తరువాత రూపొందిన [2]ప్రయోగరత్నాకరము క్రీ. శ. 1680 ప్రాంతమునందలిది కాఁదగును.

---

1. ఈ ప్రబంధము తొలుత అముద్రితగ్రంథచింతామణి పత్రికాధిపతి శ్రీ పూండ్ల రామకృష్ణయ్యచే క్రీ. శ. 1892 సం॥ లోఁ బ్రకటితము. ఇటీవల 1977 సం॥ లో ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడెమీచేఁ బునః ప్రకటితము.

2. అకాడెమీ ప్రకటిత ప్రబంధరాజము నుపోద్ఘాతములో (XI పుట) 'ఇక్కవి కృతులలో నొక్క వేంకటేశ్వర నిఘంటువుతప్పఁ దక్కిన గ్రంథములు నామమాత్రావశిష్టములైయున్నవి' ఇత్యాదిగాఁ దద్గ్రంథ సంపాదకు లుగ్గడించిరి. (XI పుట) ఈ వ్రాఁత చింత్యమనక తప్పదు. వేంకటకవి యితర కృతులు కొన్ని లభించుచున్నవి. వేంకటకవి యాంధ్రకౌముది కాకినాడ యాంధ్రసాహిత్య పరిషత్తుచేఁ బ్రకటితము (1935). మఱి యీతని ద్విరూపకోశము వ్రాఁతప్రతి (R. No. 134) మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయమునుండి తరలింపఁబడి ప్రస్తు తము తిరుపతి విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధకసంస్థలోఁ బదిలపఱుపఁబడి

అప్పకవీయ పద్యములను దీపిక సంగ్రహించుటచేతను దీపికాపద్యములు రత్నాకరమున నుదాహృతము లగుటచేతను లక్షణదీపికారచన క్రీ 1660-1680 మధ్యకాలమని తలంపవలెను దీపికను సంగ్రహించిన లక్షణశిరోమణి క్రీ 1680 తర్వాతిదగును అదియునుగాక ప్రబంధరాజమునుండి యుద్ధరించిన చక్రబంధాది చిత్రకవితా పద్యము లొకనాల్గు లక్షణశిరోమణి గ్రంథాంతమునఁ దల్లిఖిత తాళప్రతి యొకదానిలో (R 679) కాననగుచున్నది అందుచేతఁ బ్రబంధరాజరచనకు (క్రీ 1673-1680) తరువాతిది కావలె శిరోమణి అనఁగా 17-వ శతాబ్ది తుదిలో శిరోమణి వెలసిన దన్నమాట

కాని యీ క్రింది యంశములు సయితము గమనింపఁదగును

'అరు దొక్కొకకవి యిపు డిరు
గురు మువ్వురు నలుగు రైదుగురు నార్వురు నే
డ్గురు తొమ్మండ్రు పదుగురై
ధరఁ గైతరు లింటనింటఁ దఱచగుఁ గృష్ణా'

ఈ పద్యము సుప్రసిద్ధమైన అడిదము సూరకవి యీ క్రింది చాటు పద్యమున కనుకరణ మనఁదగును ఆపద్య మిది —

'దేవుపానమున్న దేశానకొకకవి
యిప్పుడూరనూర నింటనింట
నేగు రార్గు రేడ్గు రెనమండ్రు తొమ్మండ్రు
పదుగురేసి కవులు పద్మనాభ'

సాధారణముగఁ బ్రసిద్ధి ప్రచారములుగల చాటుపద్యముల ఛాయానుకరిణము తరువాతి కావ్యములయందుఁ గానవచ్చుట పరిపాటియే కావ్యగతములైన

యున్నది ఇతని యాంధ్ర ప్రయోగరత్నాకరము తంజావూరి సరస్వతీమహాలు లైబ్రరీలో నున్నది (D No 695) మఱి యితని సర్వలక్షణ శిరోమణిలోని కొంత భాగము (1-5 ఉల్లాసములు) కాకినాడ యాంధ్రసాహిత్య పరిషత్తునఁ గలదు (సంఖ్య - 31) ఈ విషయములు నా తెలుఁగుభాషలో ఛందోరీతు లను గ్రంథమున వివరింపఁబడియున్నవి (ముద్రణ - 1962 - పుటలు 398 - 99)

పద్యముల ననుకరించి చాటువులు పొందుట యసహజము. పద్యగతిని సూక్ష్మముగాఁ బరిశీలించినఁ బొత్తపికవి పద్యము సూరకవిచాటువు నెఱింగి వ్రాసినదని స్ఫురింపఁ జేయును. ఈ పద్యచ్ఛాయనుబట్టి పొత్తపి వేంకటరమణకవి యడిదము సూరకవి (క్రీ శ 1720 - 1785) సమకాలికుఁడో తర్వాతివాఁడో యగును.

ఇఁక మఱొక యంశము కస్తూరి రంగకవిగారి యానందరంగరాట్ఛందమునకును మన లక్షణశిరోమణికిని బెక్కు పోలికలు పొడచూపుచున్నవి.

లక్షణవిషయానుక్రమణిక రెంటను నించుమించు సమానమే. వృత్తముల యందుఁ గొన్ని, యితరులు పేర్కొననివి, రెండిటను నామభేదములతో నున్నవి.

భాసురవృత్తము (కోమలవృత్తము), సలలిత (లత), బాలకౌముది (గజరాజ), చక్రవాక (చంద్రభాను), రతిరాజ (సురభూజరాజ), కుముద (కుసుమ), సురభి (సురుచి), విభవ (విజయ) - ఇందు మొదటివి లక్షణశిరోమణిలోనివి, కుండలీకృతములు రంగయఛందములోనివి. ఇం దెవ రెవరి ననుసరించిరో?

కాని రంగయఛందములో కందభేదములు (ఉత్సాహవేదండసీసము, గీతరహిత చతుష్పాత్సీసము), కందవృత్త సీసమాలికలు, తురంగ శంఖ డిండిమ వృత్తములు, సూళాదులు, అత్యేత్వోత్వ కందములు, ఓష్ఠ్యనిరోష్ఠ్యచలజిహ్వాచలజిహ్వా, పాదభ్రమక, సౌగంధిక కుసుమమంజరీగర్భితోత్పలమాలికా, కందగర్భిత చంపకమాలికా, పంచవిధగద్యభేద, వివిధబంధాది చిత్రకవితావిశేషములు, లక్ష్యలక్షణ రహితముగఁ బేర్కొనఁబడినవి మాత్రమే (రంగ - IV - 137 వచనము)

లక్షణశిరోమణిలో 3-426 వచనములో నియ్యవి నిర్దేశింపఁబడుటయేకాక వీని లక్ష్యలక్షణము లీ యాశ్వాసమునను మీఁది యాశ్వాసమునఁ గొంత ప్రదర్శితములు (కొంత యీ యుపలబ్ధ ప్రతులలో నష్టమయ్యెను). రంగకవి పొత్తపికవి గ్రంథము నుండి సంగ్రహించి యుండునేమోయని యూహింపనగును. అట్లేని పొత్తపికవికి (క్రీ 1750) పూర్వుఁడు కాఁదగును. పొత్తపి కవిది లక్షణశిరోమణి, కస్తూరి కవిది లక్షణచూడామణి (నామాంతరము).

లక్షణశిరోమణి తాళపత్ర లిఖితప్రతియందు (D No 3034) లేఖన కాల మిట్లున్నది —

విక్రమ సంవత్సర మార్గశిర శు ఇందారభ్య ఆ మాఘ శు బుధవారం వరకు గోపాల ప్రాశిని

దీనికి సరియగు క్రీస్తుశకపు తేదులు

1) 5-11-1640 నుండి 5-1-1641 వరకు

2) 7-12-1820 నుండి 7-2-1821 వరకు

ఇందు రెండవది మన కాలనిర్ణయమునకనుకూలము మనుగూడమునగును

అటిదము సూరకవి చాటుపద్యవ్యాఖ్యయను తాళపత్రప్రతిలేఖనకాలమును రెంటిని సమన్వయించిన శిరోమణికాలము క్రీ శ 1740-1800 కాదగును

శిరోమణి కాలనిర్ణయమునకు మరొకమార్గము స్ఫురించుచున్నది

రమణకవి తన యీ కృతిప్రదానసమయమూహూరము ఇట్లు వక్కాణించెను

రాహుగ్రహము ఉత్తరాషాఢా నక్షత్రమున నుండుఁగావున కృతిభర నక్షత్రము మృగశిర జీవనక్షత్రము మంచిదగునట్లును సూర్యాంగారక శశిరాహువ్వులుత్తరాషాఢా శ్రవణ ధనిష్ఠా నక్షత్రముల నున్నారుగనుక ఫాల్గున శుద ౧౦ శుక్రవారము పూర్ణచంద్రుఁడు కృతిభర్త రాశి గ్రహగణ గృహములైన శుక్రబుధులు ఉచ్ఛస్థానగతులై శుభావస్థలనుండఁగా చంద్రతారాబలోపేతమై పంచకరహితమైన సుముహూర్తాన మత్స్యావ్యకన్యకను శ్రీవెంకటేశ్వరునకు సమర్పితము చేసియున్నది (2-180)

పై వచనమున మాస తిథి వారములు పేర్కొనఁబడినవి సంవత్సరము గూడఁ దెలిసియున్నఁగాలమును నిర్ణయింప వీలగును కాలనిర్ణయమునకు సంవత్సర మాస తిథి వారములు నాలుగు ఆవశ్యకములు కాలసూచన లేకుండుటచే డొంకతిరుగుడు మార్గమున దన్నిర్ణయమునకు ప్రయత్నింపవలెను పైని నిర్ణయించిన క్రీ 1740 1800 మధ్యలో ఫాల్గున శు శుక్రవారము ఏ యే సంవత్సరములలో వచ్చునో పరిశీలింపఁగా యీ సమయమున రాహుగ్రహ ముత్తరాషాఢలో నున్న కాలముతో సమన్వయించిన కృతిప్రదానకాలము తెలిసికొన వీలగును

మఱియు, తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధక సంస్థలోని లక్షణశిరోమణి నెం. 7616 తాళపత్ర లిఖితప్రతి కట్టలో కవిచింతామణి, అనంతుని ఛందము, లక్షణశిరోమణి (కొంతభాగము), ఆంజనేయాక్షరమాలిక, ఆంధ్రకౌముది కలవు. లేఖకుఁడు చిత్రకవి బుచ్చయాచార్యుల తమ్ముఁడు రామాచార్యులు. కవి చింతామణి సౌమ్య సం॥ లో, అనంతుని ఛందము సాధారణ సం॥ లో, అక్షరమాలిక కీలక సం॥ లో వ్రాసినట్లు పేర్కొనఁబడియె. అసమగ్ర మగుటచే శిరోమణి లేఖన కాలము దెలియరాదు. పై లేఖన కాలములలో సంవత్సర మాస తిథు లున్నవి. వారము చెప్పఁబడనందునఁ గాలనిర్ణయము సుసాధ్యముగాదు.

ఆంధ్రసాహిత్యపరిష త్ప్రకటిత మగు చిత్రకవి పెద్దన లక్షణసారసంగ్రహము నుపోద్ఘాతములో దాని తాళపత్రప్రతిలేఖకుఁడు, చిత్రకవి బుచ్చయాచార్యుల తమ్ముఁడు, రామాచార్యులు, దుర్ముఖి సం॥ పుష్య శు ౬ లో వ్రాసిన ట్లున్నది. ఆ తాళపత్రములు మిక్కిలి ప్రాఁతవి యగుటచే నందు సూచింపఁబడిన దుర్ముఖి సం॥ మొన్నటిదిగాక యాపై దానిపైదుర్ముఖి యగును. కావున నిది యిప్పటికి 150 సం॥ పూర్వమే వ్రాయఁబడిన దని చెప్పనొప్పును ' అని యభిప్రాయపడినారు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు (గ్రంథ ముద్రణ క్రీ. 1940). ఈ వ్రాఁతనుబట్టి యీ దుర్ముఖి క్రీ. శ. 1776–77 కాఁదగును.

దీనినిబట్టి తిరుపతి లైబ్రరీలోని శిరోమణిప్రతి లేఖనము కీలక - సౌమ్య మధ్య కాలము 1788–89 కాఁదగును. అట్లైని శిరోమణి కృతిప్రదానకాలము క్రీ. 1740–1788 మధ్య జరిగియుండు ననవచ్చును. చిత్రకవి రామాచార్యులు రఘునందనవిలాస మనుపేరఁ జంపూరామాయణమును దెనిఁగించెనఁట. ఆ కృతిని బరిశీలించినఁ గవి కాలము దెలియఁగలదేమో ?

ఇఁక శిరోమణి కృతిప్రదాన ముహూర్త నిర్దేశానుసారము ఈ కాలములో రాహుగ్రహ ముత్తరాషాఢలో నుండఁగా ఫాల్గున శుద్ధ ౧౦ శుక్రవారము దాపెను.

శిరోమణికృతిప్రదానకాలముగా నూహింపఁబడిన క్రీ 1740–1788 మధ్యలో ఫాల్గున శు. ౧౦ శుక్రవారము వచ్చు ఇంగ్లీషు తేదీలు 5–3–1742, 21–2–1755, 5–3–1762, 17–3–1769, 22–2–1782, 18–2–1785 ' (స్వామికన్నుపిళ్లె గారి 'ఇండియన్ ఎఫిమెరిస్' ప్రకారము).

పై సంవత్సరములలో రాహుగ్రహ ముత్తరాషాఢలో నెప్పుడుండునో కనుఁగొనవలెను అయ్యది పంచాంగ గణన చెతనే నిశ్చయింపనగును స్థూలముగా నిట్లు నిర్ణయింపవచ్చును 15-8-1977 లో పింగళ సం॥ శ్రావణ శుద్ధ ౧ సోమవారము హస్త ఆ లో రాహు ప్రవేశమని ఆ సం॥ పంచాంగము దెలుపుచున్నది రాహువు రాశిచక్రము (12 రాసులు) ఒకసారి చుట్టివచ్చుటకు 18 సం॥ అగును అనఁగా ఒక్కొక్క నక్షత్రమున 8 నెలలుండును రాహు గమనము అప్రదక్షిణము హస్త నుండి ఉత్తరాషాఢకు (19 నక్షత్రములు గడచి) వచ్చుటకు (19 X 8 నెలలు) 12 సం॥ 8 మాసము లగును అనఁగా 1990 సం॥ అగును ఈ కాలమునుండి మన మూహించిన శిరోమణి కాలమునకు 18 సం॥ గుణిజములను తగ్గించినచో (18 X 13 = 234) 1990 - 234 = 1756 అగును గ్రహగతులలో నెక్కువ తక్కువ లుండును గాన 1756 సం॥ ను, ఫాల్గున శు ౧౦ శుక్రవారము వచ్చు క్రీ శ 1755 ఫిబ్రవరి 21 తేదిగా నెన్నవచ్చును ఈ గణనాప్రసంగమును బట్టి శిరోమణి కృతిప్రదానకాలము 21-2-1755 అని స్థూలముగా నిర్ణయింపవచ్చు దీనిని సూక్ష్మముగాఁ బంచాంగ గణనచేసి జ్యోతిష పండితులు నిష్కృష్టముగాఁ గాలము నిర్ణయముచెసి నా కెఱుక పఱిచినఁ గృతజ్ఞతతో సంగ్రహింపఁగలవాఁడ నని విన్నపము

శిరోమణి కాలనిర్ణయప్రసంగ సారము—

1) ఉదాహృతగ్రంథములను బట్టి ప్రబంధరాజానంతరకాలము క్రీ 1680 తర్వాత, అనఁగా 1700 ప్రాంతము

2) అడిదము సూరన చాటుపద్యానుకృతిని బట్టి 1740 ప్రాంతము.

3) లేఖన కాలమును బట్టి 1740-1821, 1740-1788

4) తిథి నిర్దేశ గ్రహమునుబట్టి క్రీ 21-2-1755 కృతిప్రదాన కాలము

ఈ సూక్ష్మనిర్ణయముల సాధక బాధకత లెట్లున్నను వేంకటరమణకవి క్రీ శ. 18 వ శతాబ్దివాఁ డనుట సిద్ధాంతము

లక్షణ గ్రంథ నిర్వచనము

సాహిత్యలక్షణ గ్రంథములలో సాధారణముగఁ గావ్యాలంకార చ్ఛందో వ్యాకరణాంశములు వివరింపఁబడును. తెలుఁగులోఁ గావ్యాలంకార చూడామణి

యట్టిది. కొన్నిట ఛందస్సు, కొన్నిట వ్యాకరణము మాత్రమే చెప్పఁబడును. భీమన ఛందము మొదటి తెగకు, ఆంధ్రభాషాభూషణము రెండవ తెగకుఁ జెందును. తెనుఁగు లక్షణగ్రంథములలోఁ దఱచుగ ఛందోవ్యాకరణ లక్షణద్వయము చెప్పఁబడును. కొన్నిట ఛంద స్సధికముగఁ గొన్నిట వ్యాకరణ మెక్కువగ నుండును. ఇం దనంతుని ఛందము మొదటి పద్ధతికి, కూచిమంచి తిమ్మన లక్షణసారసంగ్రహము రెండవ పద్ధతికిఁ జెందినవి. తెలుఁగులో ఛందోవ్యాకరణముల కున్న యవినాభావ సంబంధమే యీ మిశ్రరచనకుఁ గారణము. తెలుఁగు శబ్ద రూప నిర్ణయమునకు యతిప్రాసస్థల నిబద్ధ ప్రయోగములే ప్రధానాధారములు కావుటంజేసి, కేతన యాంధ్రభాషాభూషణము (1250 సం.) తరువాతి తెలుఁగులక్షణగ్రంథము లెల్లఁ దఱచుగ నిట్లు మిశ్ర లక్షణ గ్రంథములుగా రచితములయ్యె. పొత్తపి వేంకటరమణకవి లక్షణశిరోమణియు నిట్టి మిశ్రరచనయే. ఇందు ఛందోభాగమే యధికము. తుదిలోఁ గొంత వ్యాకరణముగలదు.

లక్షణశిరోమణి పేరి గ్రంథములు

1) యాదవామాత్యచ్ఛందమునకు లక్షణశిరోమణి యని నామాంతరము. ఇందలి పద్యము సులక్షణసారమున (1550) నుదాహృతము.

2) గణపవరపు వేంకటకవి కృత సర్వలక్షణశిరోమణికి లక్షణశిరోమణి యనియుఁ బేరుగలదు. (1675 సం॥ ప్రాంతము) ఇది 10 ఉల్లాసముల గ్రంథము. 6 ఉల్లాసములు మాత్రమే యుపలబ్ధములు. (కాకినాడ, తిరుపతి గ్రంథాలయములలో నున్నది) (చూ. కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్పుస్తక భాండాగారము 3-వ భాగము. గ్రంథ సంఖ్య-31.) ఇందు 2, 3 ఉల్లాసములు (ఆంధ్ర కౌముది, వేంకటేశాంధ్ర నిఘంటువు) ముద్రితములు.

3) వార్తాకవి రఘునాథయ్య లక్షణదీపికలో — 'లక్షణాన్వితముగ నక్షశబ్దము మీఁదఁ దనరు నూహినీపదంబు వెలయ' అను నఖండవడి లక్షణ పద్యము లక్షణశిరోమణి లోనిదిగా నుదాహృతము. శిరోమణికవి పేరం దెందును గానరాదు. ఇది ప్రకృతము ప్రకటితమగుచున్న శిరోమణిలో లేదు. కవిజనసంజీవని లోనిదిగా సులక్షణసారము దెల్పుచున్నది. ముద్రిత సంజీవనిలో నీ పద్యము గానరాదు. ఉపలబ్ధ సంజీవని యసమగ్రము.

4) కవిజనాంజనములో (నన్నయ చింతామణి వివరణము - గద్యపద్యాత్మకము - కిమ్మూరి నరసింహారాజకృతి - 1911 ముద్రణ) లక్షణశిరోమణి నుండి పద్యముదాహృతము ఉదాహృత లక్షణపద్యము 'ఉత గాక గాతలును గావుతయును నాశీర్వచోకపుందెలుఁగు ' (పుట 1.7) - పొత్తపి లక్షణశిరోమణిలో మృగ్యము గణపవరపు వేంకటకవి లక్షణశిరోమణిలోని వ్యాకరణోల్లాసమగు ఆంధ్ర కౌముది సీసమాలికాత్మకము, కాన నీ కంద పద్యముంట కవకాశము లేదు కాన నది యీ పేరుగల గ్రంథాంతరము కానోపును

5) లక్షణశిరోమణి - పొత్తపి వేం రమణకవి రచన - ప్రకృత గ్రంథము

లక్షణగ్రంథములలో నితర గ్రంథోదాహృతులు

ప్రాచీనాంధ్ర లక్షణగ్రంథములలోఁ దత్కర్తృ స్వీయ లక్షణ లక్ష్యములు మాత్రమే రచితములు అట్టివి ఆంధ్రభాషాభూషణము, కావ్యాలంకారచూడామణి, అనంతునిఛందము, చిత్రకవి పెద్దన లక్షణసారసంగ్రహము మున్నగునవి లక్షణములకుఁ గవి స్వీయలక్ష్యములుమాత్ర మున్న నయ్యవి ప్రామాణికతకు నిర్ధారకములు కాఁజాలవు ఇతర మహాకవి ప్రయోగములు ప్రమాణములగును తన లక్షణములకుఁ బూర్వకవి గ్రంథస్థలక్ష్యములఁ బ్రదర్శించిన యుదాత్త పద్ధతికి మార్గదర్శకుఁడైన యాదిలాక్షణికాగ్రణి కవిచింతామణిని సంతరించిన వెల్లంకి తాతంభట్టు, అతని ననుసరించి ముద్దరాజు రామన, అప్పకవి, గణపవరపు వేంకటకవి, కూచిమంచి తిమ్మకవి, రంగకవి, మన పొత్తపికవి మున్నగువారు తమ లక్షణ గ్రంథములలో బహు లక్ష్య లక్షణ గ్రంథస్థ పద్యముల నుదాహరించిరి మీఁదు మిక్కిలి పొత్తపికవి కొన్నిచోట్ల లక్షణములు సయితము తాను వ్రాయక యితర కృతములను సంగ్రహించి తనివి సెందెను

లక్షణశిరోమణిలో సుమారు 36 లక్షణగ్రంథములు, 55 లక్ష్య గ్రంథములు, ఇతరుల పద్యములు మొత్తము 682 ఉదాహృతములు. అందపూర్వములు నలభ్యములు ననేకము లున్నవి

లక్షణశిరోమణిలో నుదాహృత లక్షణ గ్రంథములఁగూర్చి సంగ్రహ వివరణము

ఆంధ్రశబ్దచింతామణి: (క్రీ. శ. 1022 – 63)

ఇయ్యది నన్నయభట్టారకునిచే సంస్కృత భాషలో శ్లోకరూపమున రచితమైన ప్రథమాంధ్ర వ్యాకరణము. ఇందు సంజ్ఞా, సంధి, అజంత, హలంత, క్రియ లను 5 పరిచ్ఛేదములు గలవు. ఇందలి శ్లోకములు ఆర్యాగీతి భేదములు. ఇది కేవలము వ్యాకరణ మయ్యును, నిందు సంజ్ఞా పరిచ్ఛేదాంతమున 6 శ్లోకములచేఁ దెలుఁగు ఛందోలక్షణము (గణ, యతి, ప్రాసములు) సూత్రప్రాయముగాఁ జెప్పఁబడెను. దీని ననుసరించి పెక్కు వ్యాకరణములు, మఱి దీని కనేక టీకా వ్యాఖ్యలవతరించెను.

చింతామణి నన్నయ కర్తృకము గాదనియు, టీకాకర్త బాలసరస్వతియే దానిని వ్రాసి గ్రంథ గౌరవమునకై నన్నయపేరు పెట్టెననియు, మఱి యథర్వణకారికావళిగూడ నహోబల పండితకృత మనియు వీరేశలింగము పంతులు తమ యాంధ్ర కవుల చరిత్రలో సిద్ధాంతము చేసిన నాఁటినుండి చింతామణీ కర్తృత్వము వాదప్రతివాదములకు లోనై నేఁటికి నిదమిత్థమని నిర్ణయింపరాని సందిగ్ధస్థితిలో నిలిచియున్నది. ప్రాచీన లాక్షణికు లెల్లరు చింతామణి నన్నయ భట్టీయముగానే నిర్దేశించిరి. నన్నయ కర్తృకమనియే మా మతము. మన మతము లెట్లున్నను శిరోమణికర్తృమతము మాత్రము చింతామణి ఆదికవి ఆంధ్రమహాభారతకర్త శబ్దశాసనుఁ డనఁబడు నన్నయ భట్టారక రచన యనుట గమనింపఁదగినది. అందుల కీ గ్రంథములోని యీ క్రింది నిర్దేశము లాధారములు - చూ.

"శబ్దశాసనుఁడు ఆదిపర్వము (4-37, 44)
నన్నయభట్టు ఆదిపర్వము (4-71)
శబ్దశాసనుఁడు నన్నయభట్టు (4-321)
శబ్దశాసనుఁడు ఆంధ్రశబ్ద చింతామణియందు ఆర్యావృత్తము;
ఆంధ్రకవనమునకు శబ్దశాసనుఁడే ముఖ్యము (4-510)
నన్నయభట్టుగారు ఆంధ్రకవి చింతామణి (4-566)."

ఆంధ్రశబ్దచింతామణికి ఆంధ్రకవిచింతామణి యను వ్యవహారము కలదేమో?

[1]భీమన ఛందము (1080-11¨0)

వేములవాడ భీమకవి రచించిన యీ ఛందమునకుఁ గవిజనాశ్రయమని పేరు కాని భీమనఛంద మనియే సకల లాక్షణికులు పేర్కొనిరి అప్పకవి రెంటిని బేర్కొనెను

కవిజనాశ్రయ బిరుదాంచితుఁడగు రేచన కిది యంకితము

ఉపలబ్ధ చ్ఛందోగ్రంథములలో నిది ప్రాథమికము ఇందు సంజ్ఞా, వృత్త, జాతి, షట్ప్రత్యయ, దోషాధికారములు గలవు

'భీమనగారు కవిజనాశ్రయమను ఛందంబున ఎక్కటియతి ప్రయోగము' అని యీ లక్షణశిరోమణిలోఁ బ్రస్తావితము (4-331)

వాదాంగచూడామణి

మల్లనకృతిగా రంగయ ఛందమునఁ బేర్కొనఁబడినది

గోకర్ణచ్ఛందము (12 శతాబ్ది)

ఇది గౌరన లక్షణదీపికలో (1385-1445) నుదాహృతము క్రీ శ 11?7 ల నున్న వర్ధమానపురాధీశుఁడు గోకర్ణదేవుఁ డీ కృతికి భర్తయనుటకుఁ గవిజనాశ్రయ పీఠికలో ౘ నిడదవోలు వేంకటరావుగా రుద్ధరించిన 'భాస్కర విలసిత వార్ధి చంద్ర గోకర్ణనృపా' యను పద్యపాదము నిర్ధారకమగును (చూ వావిళ్లవారి కవిజనాశ్రయ ప్రతి - పుట 9)

అధర్వణ వ్యాకరణము (12 శతాబ్ది)

దీనికి అధర్వణ కారికావళి, వికృతివివేకము అనివ్యవహారము ఇది నన్నయ చింతామణికి శేషగ్రంథము సంస్కృత శ్లోకాత్మకము లక్షణశిరోమణికారుఁడు 'అధర్వణాచార్యులు ఆంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానము' అని పేర్కొన్నాఁడు

---

1 చూ. నా వ్యాసము - 'కవిజనాశ్రయము - భీమనఛందము' — సాహితీ వాఙ్మయము, మొదటిభాగము తెలుగు శ్రీనరేంద్రనాథ సాహిత్యమండలి, 1968

అథర్వణాచార్యుఁడు వ్యాకరణమునే కాక అథర్వణ చ్ఛందమును, అథర్వణ భారతమును రచించెను. ఈ రెంటినుండి లక్ష్యములు ఈ శిరోమణియందును ననేక లక్షణ గ్రంథములందును నుదాహృతములు.

అథర్వణచ్ఛందము :

ఇందలి పద్యములు పెక్కులు గౌరన, అప్పకవి,రంగకవి మున్నగు లాక్షణి కులచే నుదాహృతములు.

ఆంధ్రభాషాభూషణము : (1250)

దశకుమారచరిత్రను దిక్కనసోమయాజి కంకితముగా రచించిన మూలఘటిక కేతన దీని కర్త. కేతన యభినవదండి బిరుదాంచితుఁడు. భాషాభూషణము తెలుఁగు పద్యములలో వ్రాయఁబడిన తొలి వ్యాకరణము.

శ్రీధరచ్ఛందము : (1350)

కర్త శ్రీధరుఁడు. ఈ ఛందమును గౌరన ప్రభృతు లుదాహరించిరి. ఈ యుద్ధారములలో 'అరిరాయవిభాల సోమ యవనీపాలా, పిన్నసోమ యవనీపాలా, పిన్న భూవరునిసోమ (ల. శిరో. 4-116) అని సంబోధన యుంటచే, నీ ఛందము అళియ రామరాయల వంశీయులలోఁ బూర్వుఁడగు పిన్నసోమభూపతి కిది యంకితమని తెలియుచున్నది.

అగస్త్య వ్యాకరణము :

ఇది యీ లక్షణశిరోమణియందు మాత్రమే యుదాహృతము (4-511). కాల కర్తృత్వములు దెలియరావు. ఇందలి యుద్ధారమునుబట్టి యిది సంస్కృతభాషలో సూత్రరూపమున రచితమని తెలియుచున్నది. ఇం దథర్వణాచార్యులు పేర్కొనఁబడి యున్నారు. దీనింగూర్చిన వివరములకు నిందే IV - ఆ. తుదివ్యాకరణ విభాగ పరా మర్శలోఁ జూచునది.

కావ్యాలంకారచూడామణి : (1402 - 07 మధ్యకాల రచన)

దీని కర్త విన్నకోట పెద్దన. ఇది చాళుక్య విశ్వేశ్వరభూపతి కంకితము. ఇందు 9 ఉల్లాసములున్నవి. 7, 8 ఉ. ఛందస్సు, 9 ఉ. వ్యాకరణము. దీనినే పూర్వ

లాక్షణికులు కొందఱు పెద్దిరాజు ఛందము, పెద్దిరాజు అలంకారము అని పేర్కొనిరి చిన్నకోటకు బదులొకచోట నీ శిరోమణిలో వ్రాంతప్రతిలా 'పిర్ణకోట' అని కలదు (4-461). 'పిన్నకోట' అని లక్షణదీపిక, ఆంధ్రప్రయోగ రత్నాకరము

కవిరాజ గజాంకుశము (1410-60)

కవిగజాంకుశమని కొందఱు పేర్కొనిరి దీనిని ముద్దరాజు రామన, లింగమగుంట తిమ్మన, అప్పకవి ప్రభృతు లుదాహరించిరి దీని కర్త గౌరన పుత్త్రుఁడు భైరవుఁడు ముద్రితమైన యీ చిన్న కృతియందు గణవర్ణ లక్షణ శుభాశుభ ఫలాదులు చెప్పఁబడియున్నవి.

[1]ఛందోదర్పణము (15 శతాబ్ది పూర్వార్ధము)

దీని కనంతుని ఛందమని ప్రసిద్ధ వ్యవహారము అనంతామాత్యుఁడు దీనికర్త ఇందు గణయతిప్రాసములు, వృత్తములు, జాతులు, సంధిసమాసాది వ్యాకరణాంశములు చెప్పఁబడెను. ఇది 4 ఆశ్వాసముల గ్రంథము

[2]కవిచింతామణి (1480-1520)

కర్త వెల్లంకి తాతంభట్టు ఇందు భాషాలక్షణ, వర్ణనిర్ణయ వళిప్రాస, దోష, గణాధికారములు గలవు కవి యిందు స్వీయలక్షణముల కితర గ్రంథ లక్ష్యములఁ బ్రదర్శించెను. ఈ కృతికిఁ గావ్యచింతామణి, కావ్యానుశాసనమని నామాంతరములు గలవు

రేఫ ఱకార నిర్ణయము

దీని కర్త తాళ్ళపాక పెదతిరుమలయ్య (1460-1547) ఇతఁడు తాళ్లపాక అన్నయాచార్యుల పుత్త్రుఁడు. ఇందలి పద్యమొకటి లక్షణశిరోమణిలో (4-520)

---

1. ఛందోదర్పణము వావిళ్ల వారిచే మూఁడు ముద్రణల నందెను అందుఁ గడపటి తృతీయ ముద్రణకుఁ బరిష్కర్త రావూరి దొరసామిశర్మ (19[illegible]8)

2. కవిచింతామణి - ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీ అండ్ రిసర్చి ఇన్‌స్టిట్యూట్ (హైదరాబాదు) పక్షమున ముద్రితము కానున్నది. పరిష్కర్త రావూరి దొరసామిశర్మ.

సుద్ధృతము. శిరోమణిలో గ్రంథము పేరు చెప్పఁబడలేదు. ఆ పద్యము తాళ్లపాక చిన్నన్నగారిదని వ్రాయఁబడినది. ఇది పొరపాటు. చిన్నన్న రేఫ ఱకార నిర్ణయ గ్రంథకారుఁడగు పెదతిరుమలయ్య కొడుకు. చిన్నన్న యష్టమహిషీకల్యాణ గ్రంథ కర్త.

కవిసర్పగారుడము : (1480-1530)

కర్త : కాచన బసవన. చిత్రకవి పెద్దన యీ బసవనను బూర్వ లాక్షణికుల ప్రస్తుతిలోఁ బేర్కొనెను. ఇందు గణవర్ణ యతిప్రాస వృత్తి ప్రకరణములు గలవు.

లక్షణసారసంగ్రహము :

కర్త : చిత్రకవి పెద్దన (1510-1570). దీనినే పెద్దిరాజు ఛందమని లాక్షణికులు పేర్కొనిరి. ఇందు ఛందోలక్షణమే కాక రేఫ ఱకార నిర్ణయము, నాటకలక్షణము రచితము. ఇందలి రేఫ ఱకార నిర్ణయ పద్యము లన్నింటిని వరుసగా నీ శిరోమణి కారుఁడు సంగ్రహించెను.

లక్షణతిలకము : (16 శతాబ్ది)

లింగమగుంట రామన్న లక్షణతిలకములోని వని యెంచి యేమి పద్యము లుదాహృతములు. (1-117, 2-177, 181, 186, 188. —) ఇందుఁ గొన్ని లింగమగుంట తిమ్మన సులక్షణసారములోనివి. లిం. తిమ్మన్న చిన్న రామన్న ఆనందకానన, చతుర్వాటికామాహాత్మ్యముల రచించె. లక్షణతిలకమునకు లక్షణసారమను నామాంతరముగూడఁ గలదని శిరోమణి నిర్దేశమువలనఁ దెలియుచున్నది.

[1]సులక్షణసారము : (16 శతాబ్ది)

లింగమగుంట తిమ్మన ప్రణీతము. ఛందములలో దీని కత్యంత ప్రచారము గలదు. కాని యిది 1862 సం. మొదలుకొని తాతంభట్ట కృతముగాఁ దప్పుల తడకగా ముద్రితమగుచుండినది. 1950 లోఁ దిమ్మనకృతిగా సుపరిష్కృతమైనది.

---

1. సులక్షణసారము - పరిష్కర్త : రావూరి దొరసామిశర్మ.

బాలసరస్వతీయము (1600 ప్రాంతము)

ఎలకూచి బాలసరస్వతి నన్నయ చింతామణికి రచించిన టీక యిది ఇందలి ప్రారంభ నన్నయభట్ట స్తుతిశ్లోకము (వాచా మాంధ్రమయీనాం యః) అథర్వణాచార్యుల పేర నుద్ధరింపఁబడియున్నది (4-514)

నరసభూపాలీయము (16 శతాబ్ది)

కర్త రామరాజ భూషణ నామాంతరము గల మూర్తి కవి వసుచరిత్ర కర్త యితఁడే కొందఱు మూర్తి రామరాజభూషణులు భిన్నులని యభిప్రాయ పడెదరు ఆ సందేహ మీ శిరోమణి దీర్చుచున్నది 1-46 పద్యము నరసభూపాలీయ రామరాజ భూషణము లోనిదిగాఁ జెప్పఁబడినది. మఱి 4-462 పద్యముకడ 'నరసభూపాలీయము మూర్తి' యని కలదు ఈ గ్రంథము సంస్కృత ప్రతాపరుద్రీయము ననుసరించి తెనుఁగున గొబ్బూరి నరసరాజున కంకితముగా రచింపఁబడిన కావ్యాలంకార శాస్త్రము

కవిజనసంజీవని (1580-1650)

కర్త ముద్దరాజు రామన ఇందు ఛందోవ్యాకరణాంశములు చెప్పఁబడినవి భారతాది గ్రంథములనుండి లక్ష్యము లొసఁగఁబడినవి. ఈ రామన కగ్రజుఁడు పెద రామన రాఘవ పాండవీ యాదర్శవ్యాఖ్యా రచయిత ఈ యన్నదమ్ముల సరిగా నరయక ముద్దరాజు రామనయే వ్యాఖ్యాత యని కవుల చరిత్రలో వీరేశలింగముగారు పొరపాటున వ్రాసిరి ఈ ప్రమాదపు వ్రాఁత నట్లే కవితరంగిణీ కర్తలు మఱి నేటి పరిశోధకులు ననువదించిరి [1]

లక్షణదీపిక (17 శతాబ్ది యుత్తరార్ధము)

కర్త వార్తాకవి రఘునాధయ్య (రఘురామయ్య రాఘవయ్య అను పేళ్లు గూడ నితనికిఁ గలవు) దీపిక ఛందోవ్యాకరణములఁ దెల్పు లక్షణ గ్రంథము ఇందుఁ బ్రాచీన గ్రంథోదాహృతులు పెక్కులు గలవు అప్పకవీయ పద్యము లిందుఁ గలవు

1. ఈ ముద్దరాజుసోదరుల విషయక ప్రమాదమును గూర్చి పరిశోధన పత్రికలో (1954 ఆగస్టు - సెప్టెంబరు) సమీక్షించియున్నాను.

(1656). ఆంధ్ర ప్రయోగ రత్నాకరము (1680) దీని నుదాహరించెను. కాన దీపిక '1660-1680' మధ్యకాలములోనిదిగా నూహింప నగును. శిరోమణి యీ దీపిక ననుసరించెను.

ఉత్తమగండచ్ఛందము : (15 శతాబ్ది)

ఉత్తమగండ బిరుదము గల బొబ్బిలిరాజపుత్త్రుఁడగు కంపభూపతి పంకితము. ఈ కంపరాజు (1442-1459) మనుమంచిభట్టు రచిత హయలక్షణవిలాస కృతిభర్త. ఇందలి పద్యములు కవిసర్పగారుడమున (1480-1530) నుదాహృతములు. ఇయ్యుత్తమ చ్ఛందోరచయిత చిత్రపుభీమన యని యీ శిరోమణి ద్వారా తెలియుచున్నది.

ఆంధ్రకవితాపితామహుని యలంకారము :

ఇందలి పద్యమొకటి (4-183) యీ శిరోమణిలో నుదాహృతము. ఆ పద్యము వృద్ధి యతిలక్షణము. (ఇందు రేఖావతంస లోకైకసేవ్య). రఘునాథయ్యగారి దీపిక యందలి ప్రయోగమని శిరోమణి పేర్కొన్నది. దీపికలో నీ పద్యమున్నది గాని యాకరము చెప్పఁబడలేదు. ఆ భాగము లుప్తమై యుండును. ఇందలి నిర్దేశము వలన అల్లసాని పెద్దన యలంకారశాస్త్రమును (ఛందో వ్యాకరణాలంకారలక్షణ గ్రంథము) రచించెనని తెలియఁగలదు.

ఈ క్రిందివి కాలాదికములు దెలియరానివి

ఉభయకవి లక్కాభట్ల ఛందము :

శిరోమణిలో (4-16) లక్కాభట్ల ఛందములోని యతుల ప్రస్తావన గలదు. ఆ ఛందము పేరేమో? (4-348) లో లక్కాభట్ల శతపక్షిసంవాద ముదాహృతము. లక్కాభట్లకు క్షేమేంద్రుఁడను బిరుదనామము గలదు.

కవికంఠపాశము :

ఈ పేరి లక్షణ గ్రంథము సంస్కృత భాషలో రచితమైనది యొకటి గలదు. గౌరన లక్షణ దీపికలో రంగయ ఛందములోను నయ్యది యుదాహృతము. ఈ

సంస్కృత కృతిని గూర్చి మానవల్లి రామకృష్ణకవిగారు వ్రాసియున్నారు [1] శిరోమణి చూపిన కవికంఠపాశ పద్యము (4-236) తెనుఁగు కాన నియ్యది సంస్కృత కృతికి భిన్నము కర్త యెవరో ? కాల మెయ్యదియో ?

కౌస్తుభాభరణాంకము

శిరోమణిలో (4 503) 'కౌస్తుభాభరణాంకుఁడు లక్షణము' అని శషసప్రాస మైత్రిని దెలుపు లక్ష్యలక్షణపద్య ముదాహృతము గ్రంథ తత్కర్తృ నామములు దెలియరావు

ఛందస్సార సంగ్రహము

ఇందుండి కొన్ని పద్యములు శిరోమణిలో నుదాహృతములు (4-263, 267, 272) కర్తృనామ కాలాదు లెఱుఁగరావు

నాగాభరణము

ఇందలి పద్యమొకటి (1-56) శిరోమణిలో నుదాహృతము కర్త ? కాలము ?

భాస్కరచ్ఛందము

శిరోమణిలో (4-36) సహజ స్వరయతిక్రింద 'భాస్కరుఁడు' అను నిర్దేశ ముతో గీత మొకటి గలదు భాస్కరరామాయణమున నా పద్యము గానరాదు అది కేవలము కవి స్వీయ లక్ష్యపద్యముగాఁ దోఁచెడు కాన నిది ఛందో గ్రంథములోని దగును భాస్కరదేవ చ్ఛందము ఆంధ్రప్రయోగరత్నాకరములో నుదాహృతము

వరకవి వెంకట్రామన్న లక్షణము

శిరోమణిలోఁ గొన్ని పద్యము లుదాహృతములు ఈ లక్షణ గ్రంథము పేరు దెలియరాదు 'వేంకటాచలధామ, అహిగిరీశ' అను సంబోధనలఁబట్టి యిది వేంకటేశ్వరస్వామి కంకితమని తెలియును

---

1 చూ మానవల్లి కవి రచనలు - కవి కంఠపాశము (పుటలు 273 - 288 అకాడెమీ ప్రచురణ.

విశ్వేశ్వరచ్ఛందము :

ఇందలి పద్యములు రంగకవియు నుద్ధరించెను. కర్త, కాలము దెలియరావు.

శిరోమణి కారుఁడు పేర్కొనని లక్షణ గ్రంథము లనేకములు గలవు. అందుఁ గొన్ని యతనికిఁ బ్రాచీనములు, కొన్ని సమకాలికములు, మఱికొన్ని యర్వాచీనములు. ఔత్తరికివి ముందు వెనుకల వెలసిన నా యెఱిఁగిన లక్షణ గ్రంథముల పట్టిక జిజ్ఞాసూపయోగార్థము అకారాదిక్రమమున వ్రాయుచున్నాను.

అప్పకవీయము, ఆంధ్రకౌముది (గణపవరపు వేంకటకవి కృతి - 17 శతాబ్ది, మండ లక్ష్మీనృసింహకవి కృతి - 18 శతాబ్ది), ఆంధ్ర ప్రయోగ రత్నాకరము, ఆంధ్ర వ్యాకరణము (శేషసుమతి), ఆనందరంగరాట్ఛందము, కవికంఠాభరణము, కవిజనాం జనము, కవితాలక్షణసారము, కవిదర్పణచ్ఛందము, కవిరాక్షసచ్ఛందము, కవివాగ్బంధ నము, కవిశిరోభూషణము, కవిసంశయవిచ్ఛేదము, కృష్ణభూపాలీయము (చంద్రకవి), గరళపురీఛందము (లక్షణమంజరి), ఛందోనిరంకుశము, జయదేవచ్ఛందము, త్రిలింగ శబ్దానుశాసనము (అథర్వణాచార్యులు (1), మండ లక్ష్మీనృసింహకవి (2),) నీలకంఠ చ్ఛందము, ప్రయోగసారము, బాలబోధచ్ఛందము, యతిప్రాసవిలాసము, యాదవా మాత్యచ్ఛందము, లక్షణచంద్రిక, లక్షణదీపిక (గౌరన), లక్షణరాజీయము, లక్షణ సారము (నన్నయభట్టు), లక్షణసారసంగ్రహము (దంతిని అప్పకవి,) వీరనఛందస్సు, వీరభూపాలీయము[1] (కళువె వీరరాజున కంకితముగా మాదయామాత్య ప్రణీతము) వైకృతచంద్రిక, శారదాదర్పణము, సకలలక్షణసారము (అద్దనూరి రామదాసు), సకల లక్షణసారసంగ్రహము (వేంకటరెడ్డి), సకలలక్షణసార సంగ్రహచింతామణి (రత్నా కరము గోపాలకవి), సరసాంధ్రవృత్త రత్నాకరము, సర్వలక్షణ శిరోమణి (గణప వరపు వేంకటకవి), సర్వలక్షణసారము (రంగయ), సర్వలక్షణసారసంగ్రహము (కూచిమంచి తిమ్మకవి), సుకవి కర్ణామృతము, సుకవిజన మనోరంజని — ఇంకను గలవు.

---

1. వీరభూపాలీయకర్త మాదయామాత్యుఁడని మైసూరు విశ్వవిద్యాలయమున నకు జి. లలిత సమర్పించిన "తెలుఁగు వ్యాకరణ సంప్రదాయసమాలోచన" మను సిద్ధాంత వ్యాస గ్రంథమునఁ దెలియవచ్చుచున్నది. (July 1977)

ఈ లక్షణ గ్రంథములలోఁ గతిపయము ముద్రితము కొన్ని నేఁడలభ్యములు, నష్టములు, నామమాత్రావశిష్టములు మఱి కొన్ని శైథిల్య గ్రంథపాతములు గలిగి తుది మొదలు లేని యసమగ్రరూపములలో లిఖిత గ్రంథాలయములలో శోచనీయ స్థితిలో నున్నవి ఇవి యెల్లఁ బ్రకటితములగునేని భాషాసాహిత్యమున కత్యంతోపకారకమగును

లక్షణశిరోమణికో ఛందశ్శేఖరము, కేదారభట్ట వృత్తరత్నాకరము, కాళిదాసు శ్రుతబోధము అను సంస్కృత చ్ఛందో గ్రంథము లుదాహృతములు ఇందు ఛందశ్శేఖరము పింగళ ప్రణీతముగా సంగ్రహింపఁ బడినది (2 24) కాని పింగళచ్ఛందము సూత్రాత్మకము ఇందలి యుద్ధారము శ్లోకాత్మకము ఇది ఛందశ్శేఖరములోనిదిగా (పింగళ కృతికి భిన్నము) వృత్తరత్నాకర వ్యాఖ్యలోఁ బ్రదర్శితము

శిరోమణి సంగ్రహించిన యుదాహృతులలో సంస్కృతాంధ్ర లక్ష్యలక్షణగ్రంథములేకాక గణితజ్యోతిషాది శాస్త్రగ్రంథములు నయితమున్నవి

లక్షణశిరోమణి గ్రంథరచనోద్దేశము

కవి తనకు మున్ను సంతరింపఁబడిన లక్షణగ్రంథములలోఁ గొన్నిట లక్షణములు, కొన్నిట లక్ష్యములు, కొన్నిట జ్యోతిషము,[1] కొన్నిటఁ గృత్యాది గణవర్ణ ప్రయోగ శుభాశుభ ఫలములు మాత్రము చెప్పఁబడెనని, తా నన్నిటం గలుగు శాస్త్ర రహస్యము లన్నిటిని దేటసేతు నన్నాఁడు (1-8). ఆంధ్ర కవితాలక్షణరీతుల శాస్త్ర పద్ధతిని గృతిరూపమున వివరింతుననియె (1-19) తన గ్రంథములో నితర లక్షణ గ్రంథములఁగల లక్షణంబులన్నియు నున్నవని, యందుచేఁ గొన్ని గ్రంథములను వలెఁ దన గ్రంథము నించుకయు మాచి వదలిపెట్టలేరని, యామూలాగ్ర మవశ్యపఠనీయమని యెఱుఁగఁగలరని తన కవిత్వ చమత్కృతి మహత్త్వము నుగ్గడించినాఁడు (1-21) మఱి యొక్కయక్షీణ లక్షణలక్ష్యప్రేక్ష్య ప్రబంధసంధాన ధురంధర నితాంత

1 గారన లక్షణదీపికలోను కవిగజాంకుశములోను జ్యోతిష విషయములు గణవర్ణ లక్షణ శుభాశుభ ఫలములు మాత్రము దెలుపఁబడినవి. ఇవి కృతి ప్రారంభ సంబంధి విషయములు.

కుతూహలాక్రాంత స్వాంతుండై యగణితగుణగణాలంకారాభిజ్ఞ తద్జ్ఞ విజ్ఞాతవ్య బంధుర గ్రంథ సంవిధాన సావధానంబుగా' స్వగ్రంథంబును సంతరింప సమకట్టినాఁడు (1-16). ఇవి యన్నియు నవతారికోక్తులు.

మఱి గద్యలో 'సకల లక్షణ సంయుత సుధాబ్ధి సంపూర్ణ చంద్రోదయంబగు లక్షణశిరోమణి'[1] అని వచించినాఁడు. తన లక్షణములనేకాక ప్రసిద్ధ పూర్వలాక్షణికుల లక్షణములను గూడ సంగ్రహించి మహాకవుల గ్రంథములనుండి లక్ష్యములఁ బ్రదర్శించినాఁడు. లక్షణమత భేదముయున్నప్పుడు మధ్యమధ్య వానిని బరామర్శించుచుఁదన సిద్ధాంతమును బ్రతిష్ఠించినాఁడు.

తన గ్రంథ (లక్షణ) ప్రామాణ్యమునకై స్వీయలక్షణములతోఁబాటు ప్రాచీన ప్రసిద్ధ లాక్షణికుల గ్రంథములలోని లక్షణముల నుద్ధరించుటేకాక, తానేమియు వ్రాయక కొన్ని పట్టులఁ బూర్వుల లక్షణముల మాఱ్పులేక వరుసగా సంగ్రహించి ప్రదర్శించెను. ఇం దీ రెండవ మార్గమును బూర్వ లాక్షణికు లెవ్వరుఁ జేపట్టలేదు. దీని కీతఁడే యాద్యుఁడనవలె. దీన నీ కవికిఁ బూర్వుల యం దెంతటి గౌరవ మున్నదో వ్యక్త మగును.

కవి తనకుఁ బూర్వము తెలుఁగున వెలసిన లక్షణ గ్రంథజాలమును బరిశీలించి, యందలి లక్షణము లన్నింటిని సంగ్రహించి మఱి తాఁగనుఁగొన్న నూతన లక్షణముల లక్ష్యసమన్వితముగఁ బ్రదర్శించి, యితర కవికృత లక్షణదిదృక్షాపేక్షావశ్యకత లేనట్లు (ఇట్లు కవి వాచ్యము చేయలేదు కాని గతార్థము) సకల లక్షణ సంయుతముగా లాక్షణిక శిరోమణి (లక్షణ చక్రవర్తి) యగు తాను లక్షణ శిరోమణియని సార్థక నామధేయముగా సంతరింప సంకల్పించినాఁడని యవతారికా నిర్దేశము వలనను గ్రంథగత విషయ బాహుళ్యము వలనను నరయనగును.

---

1. చెన్నూరి శోభనాద్రి రచించిన యాంధ్రబిల్హణీయ కావ్యమునకు 'శృంగార సుధాసముద్ర పూర్ణ చంద్రోదయ'మని పేరు. ఈ ప్రబంధము 18 శతాబ్ది తరువాతిది. శిరోమణి గద్యలోని యీ పేరిని దిలకించి యీ ఛాయలో శోభనాద్రి కవి తన కృతికి 'సుధా...చంద్రోదయ' మని నామకరణముచేసియుండు నని యూహ్యము.

అదియునుగాక యీ ఛందము సప్తసంతానములలోఁ బ్రశస్తి గన్న యారవి సుధాకరమై చెలువొందు కృతి యనియు లోకోపకారక మగు శాస్త్రగ్రంధ మనియు నిహపరసాధన మనియు నిశ్చయించి కవి దీనిని రచింప నుద్దేశించెనని గ్రంధావతారిక వలన విదితమగుచున్నది

'ఛందోహీనో న శబ్దోఽస్తి న చ్ఛంద శ్శబ్ద వర్జిత' మ్మని కదా శాస్త్రకారుల యుపదేశము ?

లక్షణశిరోమణీ విషయపరిశీలనము

లక్షణ శిరోమణిలో 4 అధికారముల పేర 4 ఆశ్వాసములు గలవు

అవి (1) వర్ణాధికారము, (2) గణాధికారము, (3) వృత్తాధికారము, (4) విశ్రమాధికారము.

అధికార మనఁగా శాస్త్రవిభాగము. భీమన ఛంద మధికారములుగా విభజింపఁ బడినది శిరోమణియందలి యధికారముల పేరిని బట్టి యాయాయి విభాగముల విషయములు సూచితములగును కాని నాలవ విశ్రమాధికారము తుద ననుస్యూత ముగా వ్యాకరణ భాగము గలదు దానిని బ్రత్యేకాధికారమునఁ జెప్పియుండవలసినది తెలుఁగు లాక్షణికు లెల్లరు తమ కృతులలో ఛందస్సు, వ్యాకరణము ప్రత్యేక ప్రక రణములలోనే చెప్పిరి. కవి స్పష్టముగా 'లక్షణశిరోమణి యందు వర్ణగణావృత్త విశ్రమాధికారమ్ము లనుచతుర్విధాశ్వాసమ్ముల విస్తరిల్లు' నని గద్యలో వచించినాఁడు ఉపలబ్ద గ్రంధములో నా వ్యాకరణభాగ మసంపూర్ణమైయున్నది శబ్దస్వరూప నిర్ణయ మునకుఁ దెలుఁగులో యతిప్రాసస్థల నిబద్ధ ప్రయోగములే ప్రమాణములు కావుటంజేసి విశ్రమాధికారమునసే యీ యతిప్రాసముల వెంబడి వ్యాకరణ విషయ ముపన్యసింపఁ బడెఁ గావలయు

ఇందుఁ బ్రధమాశ్వాసావతారికలో నిష్టదేవతావందనాదుల యనంతరము గ్రంధ విషయారంభమునకుఁ బూర్వము ఛందశ్శాస్త్రావతార కధనము గావించి, ఛందః కర్తలఁ బేర్కొని ప్రసిద్ధ సంస్కృత చ్ఛందశ్శాస్త్ర నిర్మాతఁ బింగళాచార్యుని బ్రస్తు తించి, తన గ్రంధము నాదరింపఁ గవులకు విజ్ఞప్తి యొనర్చినాఁడు శిరోమణికర్త కవి జ్యౌతిషికుల కైక్యము వచించి, కవి జ్యోతిషశాస్త్రవేత్తగా నుండవలెనని యుగ్గ డించినాఁడు.

'లక్షణ గ్రంథములఁ గల లక్షణంబులన్ని యున్నవి చూడుఁడీ' అని తన గ్రంథ ప్రాముఖ్యత నప్పకవివలెఁ జెప్పినాఁడు. కాని తనది చదివిన పిమ్మట వే ఱెదియుఁ జదువఁ బనియుండ దనలేదు. అందులకు మాఱు శిరోమణి కర్త యిట్లు పలికెను :

'గ్రంథ విస్తర మగును లక్ష్యముల ననుచు
వ్రాయలే దిందు బహుగాను వసుధఁగల్గు
లక్షణము లున్నవన్ని పరీక్షఁ జూడుఁ
డఖిల లక్షణములయందు నార్యులార.' (2-198)

రమణకవి సహృదయత కిది తార్కాణము.

ప్రాచీన కవులు కృతిరచనము పరమ పవిత్ర కృతి   గా భావించిరి. సప్తసంతతులలోఁ గృతి ఖిలముగానిది, కృతి కర్తకు భర్తకుఁ జిరస్థాయి కీర్తి నాపాదించునది.

కృతిని కన్యగా నెంచిన యా మహాశయులు తత్కృతి భర్త నెన్నుకొని కృతి నతని కంకిత మొనర్చుట వరునికిఁ గన్యాదానము గావించు సత్కృతిగా సంభావించిరి. అందుచే శుభముహూర్తమున మాతృకాపూజలు వాగీశ్వరీ ధ్యానాదులు చేసి కృతి ప్రారంభ మొనరింతురు. మఱి కృత్యాది వర్ణము కృతి నాయక వర్ణమున కనుగుణముగా నుండవలెను. అనఁగా ఆ వర్ణద్వయ నక్షత్రములు పరస్పరము పొంది పొసఁగియుండవలెను. కన్యావరుల వివాహ నిర్ణయమునకువలెఁ గృత్యాద్యక్షర తత్కృతి పతినామాద్యక్షరముల నక్షత్రాదులకుఁ బొంతనములు సరిచూడవలెను. ఈ వర్ణమైత్రీ శోధనలోఁ జాలఁ బట్టింపుగలవారు మన ప్రాచీనకవు లనుటకుఁ దెలుఁగు ఛందో గ్రంథములలోఁ బ్రపంచితములైన యీ వర్ణ లక్షణ నిర్ణయములు సాక్ష్యమిచ్చుచున్నవి. ఇట్టిదే గణప్రయోగ విషయముగూడ.

ఈ వర్ణగణ లక్షణములను ఆదిమకవి భీమన మొదలుకొని ఛందః కర్తలు తమ లక్షణ గ్రంథములం దంతో యింతో ప్రదర్శించిరి. గౌరన రఘునాథయ్యల లక్షణదీపికలు, చిత్రకవి పెద్దన లక్షణసారసంగ్రహము, అప్పకవీయము, మన లక్షణ శిరోమణి, రంగరాట్ఛందము మున్నగు లక్షణ గ్రంథములలో నీ విషయము సవిస్తరముగ విరచితమైయున్నది.

మన శిరోమణి వర్ణలక్షణమున కొక యాశ్వాసము, గణలక్షణమున కొక యాశ్వాసము వినియోగించెను.

ఈనాఁడు కవులు ప్రాచీన సంప్రదాయములలోఁ బెక్కింటినివలె నీ కృతి ముఖ వర్ణగణ పరిశోధనక్రమము త్రోసిరా జన్నారు.

'కాలం బొక్క-తెఱంగున నుండక పెక్కు- ప్రకారములనుండు భిన్నావస్థ' నన్నాఁడుగదా నన్నయభట్టు

ఇఁక ఆశ్వాసక్రమమున విషయపరామర్శ

ప్రథమాశ్వాసము వర్ణాధికారము

ఇందుఁ బ్రారంభమున —

కావ్యరచనారంభమునఁ గవినియమము, మాతృకాపూజావిధానము, కవితా కావ్య ప్రశస్తి, కావ్య కృతినాయక స్వరూపలక్షణము సుకవిలక్షణము దెలుపఁబడినవి.

ప్రబంధోపక్రమమునఁ గృతికర్త భర్తలకు శ్రేయఃప్రాప్తి నుద్దేశించి కృత్యాది వర్ణశుద్ధిఁ బాటింపవలయుఁ గావునఁ దద్వర్ణమైత్రీశోధనకు సకలారువడచక్రలక్షణము (అప్పకవి దీనిని అరివర్ణశోధనచక్రమని పేర్కొన్నాఁడు) వివరింపఁబడినది సంపత్కరాక్షరములఁ గృతిముఖమున నిలుపవలెనని కవి యుపదేశించినాఁడు కావ్యఫలములలో నొకటి శివేతరక్షతిగదా ?

తదుపరి వర్ణోత్పత్తిక్రమము, వర్ణసంఖ్య, వర్ణముల కుల గ్రహ నక్షత్రాధి పతులు, అమృత విషాక్షరములు, అక్షరములం దల్పప్రాణ మహాప్రాణ స్నిగ్ధరూక్షత్వాదిభేదములు, అక్షర స్వరగణలింగాది సంగతులు, అక్షరములలో నన్యోన్య మిత్ర శత్రు సమత్వరీతులు, ఆదిలో సంయుక్తాక్షర ప్రయోగశుద్ధి, విషమాక్షర ప్రయోగము మున్నగు కృతిముఖ ప్రశస్త వర్ణప్రయోగ లక్షణము లుపన్యసింపఁబడెను

తుదిలో 'ఈరీతి శాస్త్రోక్తప్రకారంబున నేజాతివారి కానాతి మాతృకాసరస్వతీ ధ్యాన పూజలుచేసి, యాయాజా త్యక్షరములనె పద్యగద్య ప్రబంధము మొదలఁ

గదియించి కృతుఁ రచియింపఁ గర్తభర్తలు సౌభాగ్యాయురారోగ్యముల వర్ధిల్లుదురు గావున నీ ప్రకారంబునఁ గృతు లుపక్రమింపవలయు నిది ముఖ్యపక్ష' మని (1-140) యుగ్గడింపఁబడినది.

శిరోమణి వర్ణసంఖ్యానిర్దేశము

ఇందు మనము గమనింపఁదగిన యంశము శిరోమణికారుని వర్ణసంఖ్యా నిర్దేశము.

'గీర్వాణమ్మునకు అకారాది క్షకారాంతంబై పంచాశ ద్వర్ణంబులు, ప్రాకృత భాషకు నలువది వర్ణంబులు, ఆంధ్రభాషయందు ముప్పదే ననం జెలంగె ... ఆంధ్ర తద్భవ జనితంబులైన శకార లకారంబులును గూడి ముప్పదేడు వర్ణంబులు శుద్ధాంధ్రంబునకయ్యె' (1-81) అని సంస్కృత ప్రాకృ తాంధ్ర భాషాక్షరసంఖ్యలు పేర్కొనఁబడినవి.

సంస్కృతభాషకు - 50, ప్రాకృతమునకు - 40, శుద్ధాంధ్రమునకు - 37 అక్షరము లని పొత్తపికవి మతము.

సంస్కృత భాషాక్షరములలో క్షకారము గైకొనఁబడి ళకారము విడువఁబడినది. ఇది యనంతామాత్యమతము. (చూ. ఛందోదర్పణము-IV 126, 127). ళకార మాదిలో సంస్కృత వర్ణ సమామ్నాయములోఁ బరిగణితముగాదు. పాణినీయ మాహేశ్వర సూత్రములలో ళకారము సంగ్రహింపఁబడలేదు. ప్రాకృతభాషా ప్రభావమునఁ గాలక్రమమున సంస్కృతములో ళకారమునకుఁ బ్రవేశముగలిగె. క్షకారము సంయుక్తవర్ణము. ఇది ప్రత్యేకాక్షరముగాదు. అప్పకవి ళకారమును జేర్చుకొని క్షకారము నుజ్జగించి 50 వర్ణముల సరిపుచ్చెను.

నన్నయ చింతామణివలె శుద్ధాంధ్రమునకు 36 అక్షరము లనక 37 అక్షరములని శిరోమణికారుఁడు నిర్దేశించెను. ఇయ్యది యప్పక వ్యహోబలపండితుల మతము. 'షట్త్రింశ దత్రతే' అను బాలసరస్వతీయ చింతామణి పాఠమునకు 'సప్త త్రింశ దిహోన్యే' అన్నది యప్పకవీయ చింతామణి పాఠము. 'అప్పకవి పుస్తక పాఠోఽపి సాధురేవ' అని యహోబలపండితుని యాశయము.

పొత్తపికవి అకారము ఆంధ్రతద్భవ జనిత మన్నాఁడు తద్భవమున అకారము లేదని పెక్కు లాక్షణికుల మతము తక్కినవారి మాట యెటులున్నను నీ శిరోమణి కారుఁడే 'తత్సమ తద్భవములందు బండి ఱ కారంబు లే' దని (4 572) రేఫ ఱకార పద్ధతి తుదిలో వక్కాణించినాఁడు ఇది పూర్వోత్తర వచోవ్యాఘాతము గాకమానదు

ద్వితీయాశ్వాసము గణాధికారము

ఇందు గురులఘు వర్ణసంజ్ఞా బోధకప్రకారము అష్టగణోద్భవ క్రమము, సూర్యేంద్ర చంద్రగణ నిర్ణయము దొలుతఁ దెలుపఁబడియె తుదుపరి కృతినాయక నామధేయాద్యక్షర కృతిముఖ పద్యాద్యక్షర మైత్రీశోధనవలెఁ గృతిముఖగణ కృతి నాయకనక్షత్రగణ మైత్రీశోధన ప్రబంధోపక్రమమునఁ గర్తవ్యమగుటచే నీ యధి కారములో గణాష్టకమునకు స్వర, జననయామ, కుల, గోత్ర, సుమ, భూషా, గుణ, వార, వర్ణ, గ్రహ, కాంతి, రాశి, రస, సాధనాధిదేవతా, ఫల, నక్షత్ర, యోని, వస్త్ర, లింగ, దేశనిరూపణము, కృత్యాది గణప్రయోగము, కృత్యాది గణద్వయయోగ బాంధవ సందర్భ శుభాశుభ వివేచనము, కృతికన్యకా కృతినాయకులకుఁ బొంతనము, దీనిని నిరూపింప జ్యోతిషశాస్త్రదృష్టములగు కన్యావరుల వివాహ సంగతికిఁ బరిశీ లించు వివిధ కూటములును దదుదాహరణములగు మహాకవి ప్రయోగములును, గావ్య కన్యకా ప్రదాన శుభలగ్నాదిక నిర్దేశంబు ఇత్యాది గణ సంబంధి లక్షణములు ప్రపం చితములు.

ఇవన్నియు జ్యోతిషశాస్త్ర విషయములు కవి జోస్యుఁడు గావలెనని గ్రంధావ తారికలోఁ బేర్కొనియున్నాఁడు మఱి యిందును,

> 'జ్యోతిష మెఱుంగకున్నఁదా సుకవి గాఁడు
> తద్విహీనము గా కవిత్వంబు కృష్ణ' (2_68)

అని యుగ్గడించినాఁడు

పూర్వ ప్రబంధ కవులకెల్ల జ్యోతిష జ్ఞానము గలదనుట వారి గ్రంధములఁ జక్కఁగాఁ బరిశీలించినవారికి విదితచరము ఈ యాశ్వాసాదిలోఁ బొత్తపికవి తన కవితాగురుని నరసింహకవివరుని బ్రస్తుతించి, యీ జ్యోతిష విషయ నిర్దేశారంభమున జ్యోతిష గురుఁడగు అప్పయభట్ల నభినుతించెను.

అధికారము తుదిలోఁ దాఁజెప్పిన కృతిముఖ పద్యమునకు వర్ణగణశుద్ధి లక్షణ ముల పొందికను సమన్వయించి తత్ప్రశస్తిని బ్రసంగించినాఁడు. 'శ్రీరామారమణ జయ' అను లక్షణశిరోమణీ నాందీపద్యము నాదిలోని శ్రీకారప్రయోగము, మగణనగణ సంయోగము, వీనికిఁ గృతినాయకుండగు వేంకటేశ్వరస్వామి నామనక్షత్రాదులకుఁగల పొంతనము తదుత్కృష్టత మున్నగు విషయముల విశదీకరించినాఁడు (2-176).

ఆకాలపుఁగవులు దుష్టగణవర్ణ ప్రయోగముచేఁ దమ శత్రుమర్దనము గావిం చెడువారు. వారి కట్టి దైవభక్తి, తపశ్శక్తి యుండెను. 'నానృషిః కురుతేకావ్య' మన్నారు పెద్దలు. కవులు ఋషికల్పులు. కవి వాక్యము ఋషివాక్యము వంటిది, యమోఘము. అటువయెడ తకారమునిలిపి భీమన (హాయమదిసీత - పద్యము 1-121.) తన హాయము నపహరించిన పోతరాజును జావఁదిట్టెనఁట. ఇట్టి తిట్టు కవితను జెప్పిన కవులు పెక్కురు గలరు.[1] శిరోమణిలో సంహారవచనములు, శత్రువధో పాయక్రమము, బ్రహ్మాస్త్రప్రయోగము అను క్రొత్త విషయములు చెప్పఁబడినవి. ఇవన్నియు దుష్టగణవర్ణ ప్రయోగరూపములు. కవితను మంచిచెడ్డలకు మెలుగీల్గకు ఆనాఁడు కవులుపయోగించెడివారు. భీమకవ్యాదులు శాపానుగ్రహదక్ష లని ప్రతీతి. మనకవి యీ యధికారము తుదలో లాక్షణికుని వేఁటకానితో చూపించెను.

సుకవిరాజులు లక్షణజ్ఞులై శుభగణవర్ణ వాచకములు ప్రయోగించి శుభముహూ ర్తమునఁ గృతి చెప్పిరేని యదికర్తకు భర్తకు శుభోదర్కమగును. 'కవులు దాతలు గల్గుటఁగాదె చెన్నుమీఱుట' లని యుద్ఘాటించినాఁడు మనకవి. ఆ కాలపుఁగవులు సాధారణముగా రాజాశ్రితులు. 'నిరాశ్రయా న శోభంతే పండితా వనితా లతాః' అను సూక్తి కలదు కదా?

ఇందుఁ గట్ట కడపటఁ గవి తాముస్న వాకొన్న కృతికన్యకా ప్రదాన లక్షణ ములకు లక్ష్యముగాఁ దన యీ కృతిప్రదానసందర్భమున నవలంబించిన పద్ధతిని విశదీకరించెను. కృతినాయక నక్షత్రా ద్యనుకూలమైన శుభదివసమున శుభముహూర్త మునఁ దన కావ్యకన్యకామణిని లక్షణశిరోమణిని జతుర్దశ భువనాధీశుండైన యైహికా ముష్మిక ఫలప్రదాతయైన శ్రీవేంకటేశ్వరునకు సమర్పితము గావించిన సంప్రదాయ మును బ్రదర్శించెను. (2-180)

---

1. చూ. తెలుఁగులో తిట్టుకవిత్వము, కర్త: రావూరి దొరసామిశర్మ.

లక్షణశిరోమణి శ్రీవేంకటేశ్వరస్వామి కంకితము కవిపేరు కవి కిష్టదైవము పెరు రెం డొక్కటిగా సమకూడియుండుట సుకృతవిశేషము

ఈ యధికారాదిలో గురులఘుగణ ప్రస్తావనానంతరము 'ర - హ' సంయుక్త పూర్వాక్షరము వికల్పముగా లఘువగుట నిరూపితము అందులకు ఛందశ్శేఖర వృత్తరత్నాక రాకరము లొసఁగఁబడినవి. 'వసతిగ్రామే, జయతి ప్రభుః, వహతిహ్రస్వః, త్యజతిహ్రియ మిత్యాది' సంస్కృతభాషోదాహరణములు చూపఁబడినవి రహేతర సంయుతములకుఁగూడ 'సాధుక్వణతి, వేశ్మనిక్వచిత్' (ఇతి ప్రౌఢోక్తిః) అని యుదాహృతు లొసఁగఁబడినవి (2-23) శిరోమణికారుఁడు దీనికిఁ దెనుఁగు పద్య గ్రంథములనుండి యుదాహరణములు చూపలేదు సంస్కృతలక్షణము తెనుఁగునందును సంగ్రహించుకొనవలెనని భావించెనేమో ? కాని యట్లు గుదురునదికాదు

సంస్కృతములో శబ్దము వ్యస్తమైనను సమస్తమైనను సంయుక్త పూర్వాక్షరము నియతముగా గురువగును

ఉ. శుశ్రూషస్వ గురూ౯ కురు ప్రియసఖీ వృత్తింసపత్నీజనే
(కాళిదాసుని శాకుంతలము)

'కురు, ప్రియసఖీ' భిన్నపదములైనను సంయుక్త పూర్వవర్ణము గురువయ్యెను తెనుఁగున సిద్ధ సంస్కృత సమాసములందుఁ దప్పఁ దక్కిన యెడల సంయుక్త పూర్వవర్ణము గురువుకాదు భిన్నపదము లయ్యెనేనిఁ బదపదాది సంయుక్తముచే పూర్వపదాంతిమవర్ణము గురువు కానేరదు

ఉ. ఆదిజుఁడైన బ్రహ్మ యుదయంబున కాస్పదమైననాఁడు.
(నన్నయ భారత - సభ 2-18)

మ॥ హరి మేనల్లుఁడు బాహువీర్య పటుశౌర్యస్ఫూర్తి త్రైలోక్యసుందరుఁడు
(భారత - విరాట V-363

పై పద్యపాదములందు క్రింది గీతలుగల పట్టుల సంయుక్తముల పూర్వాక్షరములు భిన్నశబ్దములగుటచే గురువులు గావు

ఈ సంయుక్తపూర్వాక్షర పాక్షిక లఘుత్వ విషయ మప్పకవివంటి వాఁడు గూడఁ జెప్పక యుపేక్షించెను తక్కిన ప్రాచీన తెలుఁగు ఛందః కర్తలు దీనిని

దడవర్తైరి మనకవి కించుమించు సమకాలికుఁ డనఁదగిన కూచిమంచి తిమ్మకవి మాత్రము తన లక్షణ సారసంగ్రహములో నీ విషయమును బ్రస్తావించెను

'సంస్కృత పదంబు లాగి సమాసములు గూర్చ
నపుడు ఱకారను గూడిన యక్కరంబు
లూఁదియుండు నొకొక్కచో నూఁదకుండుఁ
దెనుఁగు కృతులందు సామజాజిననిచోళ (2-23)

ఈ లక్షణమునకుఁ దిక్కన శ్రీనాథ ప్రయోగముల నాల్గింటిని లక్ష్యములుగాఁ బ్రదర్శించెను (చూ 2 24, 25, 26, 27)

కావునఁ గామ క్రోధముల (శాంతిపర్వము)

గీతవాద్య వినోద క్రియలఁదగలు (కాశీఖండము) మొ

కూచిమంచి కవి చూపలేదు కాని తిక్కనయే కాక నన్నయ గూడ నిట్టి ప్రయోగము చేసియున్నాఁడు

'అవనిజములవలన నమ్ముని
ప్రవరు పృథూత్సంగతలముపై వడిఁ బడి యొక్క' సభా 1-143)

దీని కితర కవుల లక్ష్యములు పరిశ్కృతములు గాననగుచున్నవి [1]

ఇతర సంయుక్తముల విషయమునను దత్పూర్వాక్షరములు లఘువులుగాఁ గూర్చిన ప్రయోగములు తెలుఁగున క్వాచిత్కముగాఁ గాననగును

తృతీయాశ్వాసము వృత్తాధికారము

శిరోమణికారుఁడు ఈ యాశ్వాసమునకు వృత్తాధికారమని పేరిడియె పద్యములు వృత్తములు జాతులునని ద్వివిధములు

'పద్యాలియు నిరుదెఱఁగై చను నోలిని వృత్తములు జాతు లాసరం గృతులక' అని భీమన ఛందము (సంజ్ఞ - 11)

1 చూ. తెలుఁగు భాషలో ఛందోరీతులు, కర్త రావూరి దొరసామిశర్మ (పుటలు 33-37)

'వృత్తం జాతిశ్చేతి ద్వివిధం, పద్యం, గణై ర్నిసర్గాఖ్యైః
సంబద్ధం వృత్తంస్యా, దుపగణ మాత్రాభిరన్వితాజాతిః'

అని అప్పకవీయ చింతామణి. (IV ఆ)

పొత్తపికవి వృత్తములని పేర్కొన్నాఁడు జాతుల పేరు స్మరింపలేదు. జాతులనఁబడు కందాదుల లక్ష్యలక్షణముల వృత్తలక్షణానంతరము రచించెను. వృత్తములను శిరోమణికారుఁడు పద్యసామాన్యవాచిగా గ్రహించియుండును భీమనాది ప్రాచీనాంధ్ర లాక్షణికులు వృత్తజాతులని పద్యద్వైవిధ్యమును బేర్కొన్నారు.

సంస్కృతమునఁ బింగళచ్ఛందమునఁగాని వృత్తరత్నాకరమందుఁగాని జాతులను విభాగములేదు వృత్తరత్నాకరములో మాత్రావృత్తములు, వర్ణవృత్తములు నను విభాగము గలదు. మాత్రావృత్తములనే తెనుఁగు ఛందములు జాతులని పేర్కొనెను. సంస్కృతములో రెంటికి వృత్తనామము సామాన్యము.

శిరోమణిలో - వృత్తములకును జాతులని యితరులు పేర్కొన్న కంద గీత సీస ద్విపదాదికమునకును మధ్య విభాగసూచనార్థమున కన్నట్లు ప్రస్తారాది గురు లఘు విషయములు నిరూపింపఁబడుటయేకాక, వృత్తవిభాగమున నటనట విషయ వివేచనార్థము 'స్వస్థానార్థ సమ విషమ పరస్థానార్థ సమవిషమ వృత్తాధికారము, ఉపరి వృత్తాధికారము' అని పేర్కొనఁబడినట్లు షట్ప్రిత్యయాదుల యనంతరము చెప్పఁబడిన కందాది (జాతి) పద్యలక్షణవిభాగమున 'ఇవి గీతజాత్యధికారము, సీస జాత్యధికారము, ద్విపద జాత్యధికారము, రగడ జాత్యధికారము, ఆర్య జాత్యధికారము, అక్కర జాత్యధికారము' ఇత్యాదిగా నిర్దేశింపఁబడ్డది మఱియు 'అక్కరజాతివృత్త లక్షణ' మని యొకచో (3-385) నుభయ సంకేతము లుపయోగింపఁబడ్డవి

ఈ యధికారములో శిరోమణికారుఁడు వృత్తముల జాతుల లక్ష్యలక్షణముల సవిస్తరముగాఁ బ్రదర్శించెను

వృత్తము లక్షరగణబద్ధములు, జాతులు (కందాదులు) మాత్రాగణ నిబద్ధములు ఉత్పలమాల, చంపకమాల ఇత్యాదులు వృత్తములు కంద ద్విప దాక్కర రగడాదులు జాతులని, సీసగీతము లుపజాతులని తెలుఁగు ఛందఃకర్తల విభజనము శిరోమణి జాతిస్మరణమే చేయనపు డిఁక నుపజాతి ప్రస్తావమున కాస్కారము లేదుగదా ?

వృత్తములు సంస్కృత చ్ఛందోజాతములు. కాన వాని లక్షణము సంస్కృతాను సారులు. తెలుఁగున సంస్కృత వృత్తములు యథాతథముగ సంగ్రహింపఁబడును. అక్షరగణబద్ధము లయిన యా వృత్తములు - సమవృత్తములు, విషమ వృత్తము లనియిరు తెఱఁగులు.

సమవృత్తములు

సమవృత్తములు సమాక్షర సంశోభితములు. వృత్తమునకు నాలుగుపాదములు. వృత్తపాద చతుష్కములో గణక్రమము యతిస్థానము సమానముగా నుండును. పాదమున కెన్ని యక్షరములుండునో యా వృత్త మన్నవ ఛందమునఁ బుట్టిన దగును. పాదమున కొక్క యక్కరము మొదలుకొని 26 అక్షరముల వఱకే వృత్తములు ఛందోగ్రంథములఁ జెప్పఁబడినవి.

ఆ యిరువదాఱు ఛందముల కీ క్రింది పేళ్లు పెట్టఁబడినవి:— 1. ఉక్త, 2. అత్యుక్త, 3. మధ్య, 4. ప్రతిష్ఠ, 5. సుప్రతిష్ఠ, 6. గాయత్రి, 7. ఉష్ణిక్కు, 8. అనుష్టుప్పు, 9. బృహతి, 10. పంక్తి, 11. త్రిష్టుప్పు, 12. జగతి, 13. అతిజగతి, 14. శక్వరి, 15. అతిశక్వరి, 16. అష్టి, 17. అత్యష్టి, 18. ధృతి, 19. అతిధృతి, 20 కృతి, 21. ప్రకృతి, 22. ఆకృతి, 23. వికృతి, 24. సంకృతి, 25. అభికృతి, 26. ఉత్కృతి.

మొదటి ఉక్త చ్ఛందమున 2 వృత్తములు, రెండవ అత్యుక్తలో 4 వృత్తములు, మూఁడవ మధ్యచ్ఛందమున 8 వృత్తములు ఈ రీతిగా రెట్టించుచుఁబోయిన 26-వ ఛందములో 67108 సమవృత్తములు పుట్టినవని తెలియనగును. ఏకాది షడ్వింశతి చ్ఛందములలో జనించిన సర్వసమవృత్తసంఖ్య 134217726 అగును. ఈ గణన, ప్రస్తారాది ప్రత్యయములవలన నెఱుఁగనగును.

26 కన్న నధికములైన యక్షరములుగల వృత్తములు కతిపయములు కలవు. వానికి ఉపరివృత్తములని సంజ్ఞ. కవిజనాశ్రయాది చ్ఛందోగ్రంథములందు లయగ్రాహి (30 అక్షరములు), లయవిభాతి (34 అక్షరములు), లయహారి (37 అక్షరములు), త్రిభంగి (34 అక్షరములు), దండకము (అనియతము) అను 5 ఉపరి వృత్తములు మాత్రమే యుటంకింపఁబడెను. వీని కందు ఉద్ధురమాలావృత్తము లని పేరొసఁగఁబడియె.

లక్షణశిరోమణిలో మాత్రమే 27 మొదలు 36 వఱకుఁ గల 10 ఉపరి చ్ఛందస్సుల పేళ్లు, అందలి వృత్తములు గొన్ని యుపదేశింపఁబడినవి ఇదే యీ శిరోమణి విశిష్టత

ఆ యుపరి ఛ్ఛందస్సు లివి — భూశ్ఛందస్సు 27, భువశ్ఛందస్సు 28, సువశ్ఛందస్సు 29, మహాశ్ఛందస్సు 30, జనశ్ఛందస్సు 31, తపశ్ఛందస్సు 32, సత్యచ్ఛందస్సు 33, భూర్భువశ్ఛందస్సు 34, స్వరశ్ఛందస్సు 35, విరాట్ఛందస్సు 36

ఇట్లు కోట్లకొలఁది వృత్తములున్నను 500 వృత్తములకంటె నెక్కువ ఛందః కర్తలు పేర్కొనలేదు వాటిలో 40-50 కంటె నెక్కువ గ్రంథములలో వాడకము లేదు సంస్కృతములోని పింగళచ్ఛందము వృత్తరత్నాకరము ననుసరించి పూర్వ లాక్షణికులు పెక్కు వృత్తములఁ దెలుఁగులోఁ జూపిరి సంస్కృత వృత్తరత్నా కరమున సుమారు 190 సమవృత్త లక్షణములు చెప్పఁబడెను తెనుఁగున భీమన-120, విన్నకోట పెద్దన-100, అనంతుఁడు-100, చిత్రకవి పెద్దన-200, అప్పకవి-186 వృత్త భేదముల వ్రాసిరి.

లక్షణశిరోమణి - సమవృత్తములు

సమవృత్త లక్ష్యలక్షణములఁ బ్రదర్శించుటలో శిరోమణి కర్త యొక క్రొత్త పద్ధతిని జేపట్టెను కవి స్వయముగా సంతరించిన వృత్తములు మొదటఁ, దదుపరి భీమన రచించిన కవిజనాశ్రయ వృత్తాధికారములోని ప్రశస్త వృత్తములు, తరువాతఁ గేదారభట్ట ప్రణీత సంస్కృత వృత్తరత్నాకరములోని ప్రయోగ వృత్తములు ముత్తెఁగుల వేర్వేఱఁ బ్రదర్శింపఁబడినవి

రమణకవి ప్రదర్శించిన వృత్తముల సంఖ్య —

1	ఔత్పత్తికవి నూతన కల్పిత సమవృత్తములు	72
2	భీమన చెప్పిన ప్రశస్త వృత్తములు	23
3	వృత్తరత్నాకరములోని వృత్తములు	50
4	లుప్త వృత్తములు (3-159 వచనము)	54
	మొత్తము	199

లక్షణశిరోమణి 3-159 వచనమునఁ బేర్కొన్న వృత్తములలోఁ గొన్ని వృత్త లక్షణ ప్రకరణమునఁ గానవచ్చుటలేదు. అట్టి లుప్తవృత్తముల పట్టిక నీ క్రిందఁ జూపుచున్నాను :—

లక్షణశిరోమణియందు లుప్తములైన వృత్తములు

	ఛందస్సంఖ్య		వృత్తనామము
1.	10-వ.	ఛందము	మయూరసారణి
2.	11-వ.	,,	వాతోర్మి
3.			రథోద్ధతము
4.			చంద్రిక
5.			కాంత
6.			మందారదామము
7.	12-వ.	,,	చంద్రవర్త్మ
8.			మాయరచిత
9.			ప్రభ
10.			పుట
11.			కలహంస
12.			జలోద్ధరము (జలోద్ధతగతి)
13.	13-వ.	,,	ప్రభాతము
14.			రుచిరము
15.			జలద
16.			ప్రీతి
17.			క్షమ
18.	14-వ.	,,	అసంబాధము
19.			భూనుతము
20.			సుందరి
21.			అపరాజిత
22.			పుష్పదామము
23.	15-వ.	,,	సుకేసరి
24.			మణిభూషణ
25.			మనోజ్ఞ

	ఛందస్సంఖ్య		వృత్తనామము
26.	16_వ.	,,	చంద్రశ్రీ
27.			ప్రియకాంత
28			పద్మ
29.			మదనదర్పణము
30.			అశ్వగతి
31.	17_వ.	,,	త్వరితపదగతి
32.			హారిణి
33.			సుగంధి
34.			పాలాశదళము
35.			సరసిరుహము
36.	19_వ.	,,	భూతిలకము
37			చంద్రకళ
38.	20_వ	,,	అంబురుహము
39.			ఖచరప్లుతము
40.			భుజగవృత్తము
41.	21_వ.	,,	లాటీవిటము
42.			వనమంజరి
43.			మణిమాలిక
44.			భ్రమరకూజితము
45.			కరిబృంహితము.
46.	22_వ.	,,	అష్టమూర్తి
47.			చంద్రిక
48.			మృగనాభి
49.			తురగము
50			విచికిలస్తబకము
51.	23_వ.	,,	పద్మనాభము
52.	24_వ.	,,	సరసిజము
53.	25_వ.	,,	బంధురము
54.			భాస్కరవిలసితము

రమణకవి నూతన కల్పిత వృత్తములయు, సంగ్రహించిన భీమన ఛ్ఛందో వృత్తములయు లక్షణములు లక్ష్యనిబద్ధములై పద్యములలోఁ గూర్పఁబడ్డవి. వృత్త రత్నాకరము నుండి స్వీకరించిన వృత్తలక్షణములు వచనములో నున్నవి. అందు మూలము సంస్కృత శ్లోకాత్మకము. పద్యాత్మకములైన తత్తద్వృత్తలక్షణము లా యాయి వృత్తములలోనే సంతరింపఁబడుటచే లక్ష్యలక్షణద్వయ మేకత్ర సమ కూర్పఁబడిన ట్లయ్యెను. ఇట్టి పద్ధతియే యాదిమమైన కవిజనాశ్రయకాలము నుండి ఛందఃకర్తలచే నాశ్రయింపఁబడుచు వచ్చినది. వృత్తలక్షణముల ఒక్క పాదమున, రెండు పాదముల, నాల్గు పాదముల నిట్లు వివిధరీతుల ఛందఃకారులు చెప్పుచు వచ్చిరి. ఒక్కపాదమునఁ జిత్రకవి పెద్దన, రెండు పాదముల భీమన విన్నకోట పెద్దనలు, నాల్గు పాదముల ననంతాప్పకవులు వృత్తలక్షణముల విరచించిరి. పొత్తపి కవి రెండు చరణములలోనే వ్రాసెను. వృత్తలక్షణములలో గణక్రమ యతి నియ తులు రెండే చెప్పవలసి యుండును గానఁ జతుష్పాదములకు విషయములేక యనవ సర పదజాలము సమకూర్పవలసి యుండును. ఏకపాదమున లక్షణము సమగ్రముగా స్పష్టముగా సంతరింప సాధ్యము గాదు. కాన ద్విపాదరచనయే యుక్తతరము. ఏద్విత్రిచ్ఛందఃకారులోతప్పఁ దక్కిన వారెల్లరు రెండు పాదములలోనే లక్షణము రచించిరి.

తెలుఁగు ఛందములలో భీమన కవిజనాశ్రయము ప్రాచీనము, ప్రసిద్ధము. కాన నందలి ప్రశస్త వృత్తములను స్వీకరించి, మఱి యందుఁ జెప్పఁబడని కొన్నింటిని దెలుఁగు ఛందములకు మాతృక యనఁదగు వృత్తరత్నాకరము నుండి సంగ్రహించి, రెంటను గాన రాని స్వకల్పిత సరస వృత్తములను సంతరించి, రమణకవి తన శిరోమణిలోఁ బ్రదర్శించెను. ఇప్పు డున్నట్లు గాక, భీమనచ్ఛందో వృత్తరత్నాకర ముల వృత్తములఁ జూపిన తరువాత, స్వకల్పిత నూతనవృత్తములఁ బ్రదర్శించి యున్నఁ బరిపాటిగా నుండును.

రమణకవికల్పిత నూతన వృత్తములలోఁ గొన్ని వృత్తరత్నాకరములోఁ గన్పట్టుచున్నవి. ఆతఁడు పరిశీలించిన రత్నాకరములో నయ్యవి లేవు గావలయు. మఱికొన్ని భీమనఛందము మున్నగు వానిలోఁ గనవచ్చుచున్నవి. అందుఁ గొన్ని నామాంతరములతో నున్నవి. వాటి వివరముల నొకపట్టికలోఁ జూపెదను.

లక్షణశిరోమణియందలి నూతనకల్పిత వృత్తములను నామాంతరములతోఁ బేర్కొనిన యితర లక్షణగ్రంథములు

	ఛందస్సంఖ్య	వృత్తనామము	గణములు	లక్షణగ్రంథము - నామాంతరము
1	2-వ	శ్రీపెంపు	గ,గ	క జ ఆ
2		రమా	ల,గ.	ల దీపిక - 'శినా'
3	3-వ	శ్రీకారయుక్త	మగణము	క జ ఆ, అప్ప - నారి.
4		భారతి.	రగణము	అప్ప - మృగి, ల దీపిక - కీరము.
5	4-వ	హేయగము	స,గ.	పింగళచ్ఛందో టిప్పణి - సుమతి.
6.		సుకాంతి	జ,గ.	క.జ ఆ, అప్ప, ఛం ద.
7	5-వ.	కలహంస	స,వ.	ప్రాకృత పింగళము - ప్రియా
8		మలహరి	న,వ	ల దీపిక - శ్రీలలితము రం ఛం - వలమురి
9	6-వ.	హయపదము	న,య	క జ ఆ - సురలత అప్ప. - శశివదన.
10.		ప్రసవ.	స,స	ల సా సం ; అప్ప - వసుధావృత్తము రం ఛం - కిసలయము.
11	7-వ	కుసుమశరము	న,స,గ.	రం.ఛం - ప్రసవశరము
12.		సుధాధామము	న,త,గ	ప్రాకృత పింగళము - సమానిక.
13	8-వ.	షట్పదము	భ,భ,గ,గ.	వృత్త రత్న, అప్ప. - చిత్రపద.
14.	9-వ	రాజమరాళము	న,భ,ర	రం.ఛం. - కిశోరము.

	ఛంద స్సంఖ్య	వృత్తనామము	గణములు	లక్షణగ్రంథము - నామాంతరము
15.		సుధారసలహరి.	ర,న,స.	అ.సా.సం.; అప్ప. - హాలముఖి.
16.	10_వ.	భాసురము.	భ,భ,మ,గ.	రం.ఛం.—కోమలము.
17.	11_వ.	గంధగజేంద్రము.	భ,భ,భ,గ,గ.	ఛం.ద.—తోదకము. అప్ప. - దోదకము.
18.	12_వ.	మృగమదము.	న,జ,జ,య.	క.జ.ఆ.—తోదకము. ఛం.ద. - ,,
19.	13_వ.	మత్తమయూరము.	న,న,భ,భ,గ.	అప్ప. - మ,త,య, స,గ.
20.		సలలితము.	న,య,న,న,గ.	రం.ఛం. - లత.
21.	14_వ.	సురతరునికరము.	న,న,న,న,గ,గ.	అ.సా.సం.; ఛం.ద. - కమలవిలసితము.
22.	15_వ.	పారిజాతము.	ర,జ,ర,జ,ర.	అప్ప. - సుగంధి.
23.		బాలకౌముది.	స,జ,భ,భ,స.	రం.ఛం.—గజరాజము.
24.		కిసలయము.	న,న,న,న,స.	ఛం.ద. - మణిగణ నికరము. అ.దీపిక - సరసము.
25.	16_వ.	చక్రవాకము.	న,ర,జ,ర,జ,గ.	రం.ఛం.—చంద్రభాను.
26.		సింహావిక్రమము.	ర,జ,ర,జ,ర,గ.	ప్రాకృత పింగళము - చంచల.
27.	18_వ.	కవివినుతము.	న,న,న,న,న,స.	క.జ.ఆ. - అతిధినయము.
28.	19_వ.	మణినిచయము.	న,న,న,న,న,న,గ.	ప్రాకృత పింగళము - ధవల.
29.	21_వ.	రతిరాజరాజము.	న,భ,ర,న,న,న,ర.	రం.ఛం. - సురభూజ రాజము.

ఛంద స్సంఖ్య		వృత్తనామము	గణములు	లక్షణగ్రంథము - నామాంతరము
30.	22-వ.	కుసుమవిశిఖ.	న,న,న,న,న,న,న,గ.	సు.ల.సా - తరళము. అప్ప - విచికిలిత రం,ఛం - కనకలతిక.
31.	23-వ.	కుముదము.	న,భ,న,భ,న,న,న,లగ.	రం ఛం - కుసుమము.
32.	25-వ.	సురభి.	న,న,భ,స,త,న,న,య,గ	రం ఛం - సురుచి.
33.		విభవము.	భ,స,భ,త,న,స,న,న,గ	రం ఛం. - విజయము.
34.		జలరుహాము.	మ,స,భ,భ,న,న,న,న,గ.	రం ఛం - వనరుహాము.

పోత్తపికవి 1-26 ఛందములం బుట్టిన స్వకల్పిత నూతన వృత్తములఁ జెప్పెను. అందుఁ గొన్ని వృత్తరత్నాకర భీమనచ్ఛందములలో మున్నే రచితములై యున్నవని పై పట్టికవలన నెఱుఁగనగును వృత్తరత్నాకర కవిజనాశ్రయములనుండి 11 మొదలు 26 ఛందస్సుల వఱకుఁగల వృత్తములనే ప్రదర్శించెను అందుండి 1-10 ఛందోజాతవృత్తములఁ బ్రదర్శింపలేదు కాని యా పది ఛందస్సులలోని వృత్తములలోఁ గూడఁ గొన్ని భీమనాది పూర్వలాక్షణికులు చెప్పినవి గలవు.

వృత్తయతినిర్దేశము

మొదటి తొమ్మిది ఛందస్సుల వృత్తములకు నవి చిన్నవగుటచే యతులు లేవు 10-వ పంక్తి చ్ఛందస్సు నుండియే సంస్కృతమునను యతిస్థానములు నిర్దేశింపఁబడ్డవి తెలుఁగు ఛందఃకర్తలు యతిస్థాన నిర్దేశక్రమములో సంస్కృత చ్ఛందోమార్గమునే యనుసరించిరి తెలుఁగునందుఁగూడ మొదటి తొమ్మిది ఛందస్సుల వృత్తములకు యతులు లేవు.

యతివిషయమున సంస్కృతాంధ్ర చ్ఛందములకు భేదము గలదు. సంస్కృతమున యతి పదచ్ఛేదరూపము ఆంధ్రమున నయ్యది పాదాద్యక్షరమైత్రి గలది. ఉదాహరణార్థ ముత్పలమాలా వృత్తమును గైకొందము ఉత్పలమాలకు 9 యతి యని సంస్కృత చ్ఛందములఁ జెప్పఁబడినది. అం దా యతిస్థానముపైఁ బదచ్ఛేదము కావలయును. తెనుఁగు ఛందములు ఆ 9 యతినే సంగ్రహించెఁ గాని యందు

9 అక్షరములపైఁ బదచ్ఛేదము కానక్కఱలేదు. అందులకు మాఱు పాదాద్యక్షరమైత్రి యుండవలయు. అనఁగా 9 మీఁదిదగు 10-వ అక్షరము పాదాద్యక్షరమైత్రి గలదిగా నుండవలె ననుట. సంస్కృత పద్ధతిలో 9-వ చోట యతి, తెనుఁగు సంప్రదాయమున 10-వ యక్షర మగును. తెనుఁగు ఛందఃకర్తలు భీమనాదులు వృత్తములకు యతి స్థానము సంస్కృత పద్ధతిలోనే నిర్దేశించిరి.

అప్పకవి, రంగకవి తెనుఁగు పద్ధతిలో వర్ణమైత్రిగల స్థానమును దెలిపిరి. భీమనాదు లుత్పలమాలకు 9 యతి చెప్పఁగా, అప్పకవి 10 యతి యన్నాఁడు. ఎటు చెప్పినను స్థితి భేదము సమానమే. శిరోమణికారుఁడు భీమనాదుల సంప్రదాయమునే పాటించెను.

మనకవి స్వకల్పిత వృత్తములలో 10-వ ఛందము నుండి కాక 15-వ ఛందము నుండియే లక్షణ పద్యమున యతిస్థానమును బేర్కొనెను. లక్షణమునఁ బేర్కొనకున్నను లక్ష్యములందు 10-వ ఛందము నుండి యతి మైత్రిఁ బాటించెను. అంతయేల? తానే స్వకల్పిత వృత్తములలో పంక్తి చ్ఛందస్సు నొద్ద నటనుండి విశ్రమస్థానము నిలుపవలయునని వచించె (3-42).

యతిస్థాన నిర్దేశములో భిన్నమతములు

సంస్కృతములోఁ జెప్పఁబడిన యతిస్థానమునకు భిన్నముగాఁ గొన్ని వృత్తములకుఁ దెలుఁగు ఛందములు యతుల నిర్దేశించెను. అదియునుగాక తెలుఁగు ఛందములందే కొన్నింటికి యతి నిర్ణయమున నైకమత్యము లేదు. లక్షణేతర గ్రంథములలోఁ గవులు గొందఱు నిరంకుశులై మూఁడవ మార్గము ద్రొక్కిరి.

భుజంగప్రయాతమునకు సంస్కృతములో 6 పై, తెలుఁగున 8 పై యతి చెప్పఁబడియెను.

పృథ్వికి సంస్కృతములో 8 పై యతి, తెలుఁగు ఛందస్సులలో 11 పై యతి. సులక్షణసారమున 13 పై (త్రయోదశ) యతి. ఈ సులక్షణమత మనాకరము. తెలుఁగు కవులలోఁ గొందఱు 8 పై, కొందఱు 11 పై యతి పాటించిరి. మఱి కొందఱుభయ విధములఁ గూర్చిరి.

8 పై యతి నిలిపిన గ్రంథములు — ఎఱ్ఱనహరివంశము, జైమినిభారతము, నైషధము, మనుచరిత్ర, పాండురంగమాహాత్మ్యము - మొ

11 పై యతిఁగూర్చిన గ్రంథములు — నన్నయ భారతము, భాస్కర రామాయణము, కవిరాజ మనోరంజనము - మొ

రామరాజభూషణుఁ డుభయమతముల భిన్నకృతులందుఁ బాటించెను వసుచరిత్ర (1-166) లో 8 పై, హరిశ్చంద్రనలోపాఖ్యానము (3-67) లో 11 పై యతిఁ గూర్చెను మన రమణకవి వృత్తరత్నాకర వృత్తముల క్రింద సంగ్రహించుటచే సంస్కృతమతము 8 పై యతి చెప్పెను

మానినీ కవిరాజవిరాజిత వృత్తములు భిన్నచ్ఛందోజాతము లయినను మాత్రాసమక మగుటచే సమానగతి గలవి వీటికిఁ గొందఱు 3 యతులు, కొందఱు 1 యతి నిర్దేశించిరి ఉభయరీతులఁ గవులు ప్రయోగించిరి

మానిని — 6 + 6 + 6 + (3 యతులు), [1]12 + (1 యతి) కవిరాజ విరాజితము — 7 + 6 + 6 + (3 యతులు), 13 + (1 యతి) మానినికి 3 యతులు చెప్పిన లాక్షణికులు - భీమన, వి పెద్దన, అనంతన మానినికి 1 యతి చెప్పినవాఁ డప్పకవి

చిత్రకవి పెద్దన 'రవినేని రసత్రయినేని' అని యుభయమతముల నురరీకరించెను

కవిరాజవిరాజితమునకు 3 యతులు చెప్పిన లాక్షణికులు - భీమన, వి పెద్దన, అనంతన, చి పెద్దన, అప్పకవి.

కవిరాజమునకు 1 యతి చెప్పినవాఁడు రంగకవి

మనకవి భీమనఛందములోని లక్షణముల సంగ్రహించినవాఁడు గాన రెంటికి మూఁడు యతు లంగీకరించినవాఁడు కావలె శిరోమణి ప్రథమాశ్వాసాంతమున రచితమైన కవిరాజవిరాజితమున 3 యతులు గూర్పఁబడియున్నవి

---

1 12 + పండ్రెండు అక్షరముల మీఁద అనుట

మఱికొన్ని విశేషములు

శిరోమణిలో 20-వ ఛందముక్రిందఁ జెప్పఁబడిన 'రతివిలసితము' లఘ్వంత వృత్తము (గణములు - ర న జ న న న గ ల).

26 ఛందస్సులనుండి జనించిన 13 కోట్లమీఁది సమవృత్తములలో సగము గుర్వంతములు, సగము లఘ్వంతములు. తెలుఁగు ఛందఃకర్త లెవ్వరుగాని లఘ్వంత వృత్తముల సంగ్రహింపలేదు.

శిరోమణికారుఁ డొక్కఁడే యీ లఘ్వంతవృత్తమును బ్రత్యేకముగఁ బేర్కొనెను. చిత్రకవిపెద్దన లక్షణసారసంగ్రహములో సమవృత్తములందు లఘ్వంత వృత్తములు వచింపఁడయ్యెఁగాని పరస్థానవృత్తాధికారముక్రింద రెండు వృత్తముల గ్రహించెను.

పరస్థానార్థ సమవృత్తము - పరావతి (ల. సా. సం. 2-21 పు. 45) దీనికి బేసిపాదములందు ఆఱు హ గణము లుండును. (లఘ్వంతము) దీనికి జయనామము నందలి వృత్తకుసుమోచ్చయములో సమానవృత్తమని పేరున్నది. మఱి సర్వపరస్థాన విషమవృత్తములలో ఉద్గతవృత్తమునకుఁ (2-44, పు. 49) ప్రథమ పాదమున 'స-జ-జ' గణములుండును (లఘ్వంతము) అప్పకవి పరావ త్యుద్గతలఁ జెప్పెను గాని గుర్వంతములు చేసెను. చిత్రకవి పరావతిని వృత్తరత్నాకరమునుండి గ్రహించెను. శిరోమణికారుఁడు చిత్రకవి చెప్పిన యుద్గత పరావతుల నుద్ధరించెను. (3-223; 207)

విద్యున్మాల - ఇది 8 ఛందములోఁబుట్టిన ప్రసిద్ధవృత్తము. దీనిని సంస్కృతాంధ్ర ఛ్ఛందఃకర్త లెల్లరు పేర్కొనిరి. శిరోమణికారుఁడు సంగ్రహింపమికిఁ గారణమేమో?

మాత్రాసమక వృత్తములు

ఈ క్రింది సమవృత్తములు అక్షరసంఖ్యనుబట్టి భిన్నచ్ఛందోజాతములయ్యును, మాత్రాసమకములై సమలయతాళాన్వితములై నడచును. శిరోమణికారుఁడు కంద గీత సీస రగడ చౌపదాదుల మాత్రాసమతనిబద్ధములని పేర్కొనెను. ఇందుఁ జర్చింపఁబడునవి జాతులుగావు సమవృత్తములు.

(క్రౌంచపదము _24 ఛందము)

పంచశరాభా + సంచితపుణ్యా + భమసభనననయ + పరిష్కృతమైనన్

(3_138)

దీనిని మాత్రాచ్ఛందోరీతిఁ జతుర్మాత్రాగణములుగా విభజించిన 8 గణము లేర్పడును ఇందు 4 X 8 = 32 మాత్రలుండు ఎనిమిదేసిమాత్రలపైఁ బాదమునకు మూఁడుచోట్ల యతు లమరును. లాక్షణికు లనేకులు మొదటి 8 మాత్రలపైఁ బ్రాసయతి పాటించిరి తరువాతి యెనిమిదేసి మాత్రలపై రెండుచోట్ల యతులఁ గూర్చిరి అప్పకవి మొదటి 8 మాత్రలపై యతిగాని ప్రాసయతిగాని పాటింపలేదు

ఎఱ్ఱన హరివంశములో (ఉత్తరభాగము 9_259) ఎనిమిదేసి మాత్రలపై 3 చోట్ల యతినే ఘటించెను

విభవవృత్తము (25 ఛం)

పన్నగశయనా + పన్నశరణ్యా +
 భసభతనసనల్ + పరఁగఁగ నగణ్
జెన్నగు విభవం + బెన్నఁ గవీంద్రుల్ +
 శివనగముల రం + జిలు వడు లిడఁగన్. (ల శి 3_107)

దీనికిఁ బాదమునకు 32 మాత్రలు మొదటి 8 మాత్రలపైఁ బ్రాసయతి, తరువాతి యెన్మిదేసిమాత్రలపై రెండుచోట్ల యతులుండును లక్షణమునఁ బ్రాసయతి చెప్పఁబడలేదు దీనికేకాదు క్రౌంచపద సరసిజములకుఁగూడ లక్షణమున నేఛందః కర్తయుఁ బ్రథమదళమునఁ బ్రాసయతి నిర్దేశింపలేదు. లక్ష్యములందు మాత్రము ప్రాస యతి ఘటితమైయున్నది

ఇట్టి ద్వాత్రింశ (32) న్మాత్రాత్మకవృత్తములు కొన్ని కలవు వాని కించుక వివరము ___

(21 ఛం) - లాటీవిటము (23 ఛం) - మత్తాక్రీడ

(24 ఛం) - క్రౌంచపదము, సరసిజము, తన్వి, ఆనందము (ల శి), కలకంఠము (ల. శి), శృంగారము (రంగ).

(25 ఛం.) - భాస్కరవిలసితము, సురభి (ల. శి; సురుచి - రంగ), విభవము (ల. శి; విజయము - రంగ), జలరుహము (ల. శి; వనరుహము - రంగ).

(26 ఛం.) - సురభూరుహము (ల. శి.)

మాత్రాసమకములైన పై వృత్తముల కన్నింటికి మాత్రాగణనాప్రకారము యతిస్థాన సామ్యము భాసించును. అక్షరసంఖ్యాగణనమున సామ్యత చూపట్టదు. లాక్షణికులు పై వృత్తములకు యతి నిర్దేశించుటలో భిన్నమార్గములు చేపట్టిరి.

లాటీవిట, తన్వీ, భాస్కరవిలసితములకు 16 మాత్రలపై నొకేయతి. మత్తాక్రీడా, శృంగారములకు 16, 24 మాత్రలపై రెండుయతులు. క్రౌంచపద, సరసిజ, ఆనంద, జలరుహములకు 8 మాత్రలపైఁ బ్రాసయతియు, 16-24 పై రెండుయతులు.

కలకంఠ, సురభి, సురభూరుహములకు 8-16-24 మాత్రలపై మూఁడుచోట్ల యతులు.

ఈ యన్నింటికి 3 యతులుగాని, ఒకప్రాసయతి తరువాత రెండుయతులు గాని సమానముగా నుపదేశించియుండవలసినది. ఛందఃకర్తలు పూర్వులు సరిగాఁ బరిశీలించి యున్న యతిలో నిట్టి భేదము లేర్పడియుండవని మామతము.

విషమవృత్తములు

లక్షణశిరోమణికారుఁడు సమవృత్తములలో స్వకల్పిత నూతనవృత్తములఁ దొలుతఁ బ్రదర్శించి, తదుపరి భీమనాదుల ప్రసిద్ధవృత్తముల నుద్ధరించినట్లు, విషమ వృత్తములలోఁగూడఁ బ్రథమమున స్వకల్పిత నూత్నవృత్తములఁ బ్రపంచించి, యనంతరము భీమన చిత్రకవి పెద్దనలు చెప్పినవాటి నుదాహరించెను. ఇతని విషమ వృత్తవిభజన తన్నిర్వచనోదాహరణములు వినూత్నములు.

మొదట సంప్రదాయానుసారము వృత్తరత్నాకరము భీమన చిత్రకవ్యాదుల తెలుఁగుఛందములు పేర్కొన్న విషమవృత్తలక్షణముల వివరించి, పిదప శిరోమణి విషమవృత్తప్రకారములఁ బరామర్శించెద.

అనంతుఁడు వీటిని వృత్తమిశ్రంబులగు అర్ధసమవిషమవృత్తములని పేర్కొన్నాఁడు. అప్పకవి గౌణవృత్తము లన్నాఁడు.

మిశ్రవృత్తభేదములు —

ఇవి స్వస్థానము, పరస్థానము అని యిరుతెఱఁగులు. ఒకేఛందమునఁబుట్టిన భిన్నవృత్తముల మిశ్రము స్వస్థానమునకును, భిన్నచ్ఛందోజాతవృత్త మిశ్రము పరస్థానమునకును జెందును. అందులో అర్ధసమ, విషమము లని ద్వివిధములు. సరిపాదము లొకరీతి, బేసిపాదము లొకరీతి గలవి అర్ధసమవృత్తములు. పాదపాదమునకు భిన్నవృత్తములు గలవి విషమవృత్తములు. వృత్తరత్నాకరములో అర్ధసమ - విషమవృత్తలక్షణము లిట్లున్నవి —

'ప్రథమాంఘ్రిసమో యస్య తృతీయశ్చరణో భవేత్,
ద్వితీయ స్తుర్యవ ద్వృత్తం తదర్ధసమ ముచ్యతే
యస్యపాద చతుష్కేఽపి అన్యోన్యభిన్నం పరస్పరం,
తదాహు ర్విషమవృత్తం ఛందశ్శాస్త్ర విశారదాః' (1 - 15, 16)

భీమ నానంత పెద్దనా ద్యాంధ్ర లాక్షణికులమతమున సమపాదము లొకరీతి, విషమపాదము లొకరీతి నున్ననే యర్ధసమవృత్త మగును. అటుగాక పూర్వార్ధ మొకవిధము, ఉత్తరార్ధ మొకవిధముగా నున్నను, ఒకపాద మొకతెఱఁగు తక్కిన మూఁడు పాదము లొకతెఱఁగుగానున్నను విషమవృత్తములగును. కాని అప్పకవిమతమునఁ బైనిఁ బేర్కొన్నవి యర్ధసమవృత్తములే యగును. చూ

'సగ మొక్కవిధంబునఁ, బెఱ
సగ మొక్కతెఱంగుగాఁగ సమకూర్పఁదగున్,
జగతి నొకశా లొకకరణి
నొగిమూఁడుపదంబు లొక్క యోజం దనరున్. (అప్ప 4-371)

స్వస్థాన వృత్తములలో బాదములన్నియు నేకచ్ఛందోజాతము లగుటచే వర్ణసంఖ్య సమము. పరస్థానవృత్తములు భిన్నచ్ఛందోభవము లగుటచే వర్ణసంఖ్య యసమము. ఇందుఁ బాదములలోఁ బరస్పరము న్యూనాధిక్యము లుండును.

స్పష్టార్థ మీ వృత్తమిశ్రప్రణాళిక యుదాహరణ సూచనలతో నీ క్రింద ప్రదర్శింపఁబడుచున్నది.

1) స్వస్థానార్ధ సమవృత్తములు

1 = 3 / 2 = 4 [= సమము, / విభాగసూచన '1 = 3'— మొదటిపాదము మూఁడవపాదము సమానము (సమానగణములు గలది) '2 = 4'— రెండవ నాలవ చరణములు సమానములు ఇది అనంత పెద్దనాది ప్రాచీనులమతము]

1 = 2 / 3 = 4
1 / 2 = 3 = 4 } [ఇది అప్పకవి మతము అనంతాదు లిట్టి వానిని విషమవృత్తములక్రిందఁ బరిగణించిరి] 1 / 2 = 3 = 4—మొదటిపాద మొకవృత్తము 2, 3, 4 పాదములలో మఱొకవృత్తము ఈ మూఁడుసమము ఇట్లే యంతట నెఱుఁగునది]

ఉదా॥ ఉపజాతి (నిశి) 11 ఛందము చూ ల శి 3

1 = 3 — ఇంద్రవజ్ర, 2 = 4 — ఉపేంద్రవజ్ర.

2) స్వస్థాన విషమవృత్తములు.

1 = 2 / 3 = 4
1 = 2 = 4 / 3
1 / 2 / 3 / 4
1 / 2 = 3 = 4 (అప్పకవి)

ఉదా॥ అంగజాస్త్రము

1 = 2 — రుగ్మవతి, 3 = 4 — శుద్ధవిరాట్.

వరాంగి

1 = 2 = 4 — ఉపేంద్రవజ్ర, 3 — ఇంద్రవజ్ర.

ఖరజో

1—స స స స, 2—ర ర ర స, 3—న న స స, 4—మ మ స స గణములు.

3) పరస్థానార్ధ సమవృత్తములు

1 = 3 / 2 = 4

ఉదా॥ కేతుమతి.

1 = 3 — స జ స గ; 2 = 4 — భ ర న గ గ.

4) పరస్థాన విషమవృత్తములు.

1 / 2 = 3 = 4

1 = 2 = 4 / 3

1 = 3 = 4 / 2

ఉదా॥ శ్రీరమణము

1 — రుగ్మవతి; 2 = 3 = 4 — దోధకము.

1 — శరభక్రీడ

1 = 2 = 4 — చంద్రశ్రీ; 3 — విశాల.

రథగమనమనోహరము

1 = 3 = 4 — న స ర జ గ గ; 2 — న జ జ ర య.

5) సర్వపరస్థాన విషమవృత్తములు.

1 / 2 / 3 / 4 (నాల్గు భిన్నచ్ఛందస్సులు, నాల్గు భిన్నవృత్తములు)

ఉదా॥ పీడారచనము.

1—త య స స గ (13 ఛం)	3—త జ స భ స (15 ఛం)
2—త జ స భ గ గ (14 ఛం)	4—భ స స జ స గ (16 ఛం)

ఈ మిశ్రవృత్తభేద లక్ష్యలక్షణములలో అనంతపెద్దనలకును అప్పకవికిని నీషణ్మతభేదములు కాననగును వాటి పర్యాప్త పరిశీలనకు నా ఛందోరీతులం జూచునది (పుటలు 114-126).

శిరోమణి నూతన విషమవృత్తపద్ధతి - నిర్వచన వివరణములు

అర్ధసమ విషమవృత్తములలో లక్షణశిరోమణికర్త సూక్ష్మపరిశీలనచేసి మఱి కొన్ని యంతర్భేదములఁ బ్రపంచించెను. శిరోమణికారుఁడు వీనినెల్లను విషమ వృత్తములని వ్యవహరించెను.

శిరోమణి విషమవృత్తభేదముల ప్రకారము—

I. స్వస్థాన విషమవృత్తములు :	పాదక్రమము
1) స్వస్థానైకపాద విషమవృత్తములు	1 = 3 = 4 / 2
2) స్వస్థానార్ధసమ విషమవృత్తములు	1 = 3 / 2 = 4
3) స్వస్థానత్రిపాద విషమవృత్తములు	1 = 2 = 3 / 4
4) స్వస్థాన సర్వచతుష్పాద విషమవృత్తములు	1 / 2 / 3 / 4

II. పరస్థాన విషమవృత్తములు :	
1) పరస్థానైకపాద విషమవృత్తములు	1 = 3 = 4 / 2
2) పరస్థానార్ధసమ విషమవృత్తములు	1 = 3 / 2 = 4
3) పరస్థానత్రిపాద విషమవృత్తములులు	1 = 2 = 3 / 4
4) సర్వస్థాన సర్వచతుష్పాద విషమవృత్తములు	1 / 2 / 3 / 4

స్వస్థానమున నేకచ్ఛందోజాత వృత్తములు (అక్షరసంఖ్య సమము), పరస్థానమున భిన్నచ్ఛందోజాత వృత్తములు (ఏకైకాక్షరవృద్ధి, అక్షరసంఖ్య యసమము) వర్తించును.

ఏకపాద విషమవృత్తములలో 1, 3, 4 - పాదములం దొకవృత్తము, రెండవ పాదమున మఱొకవృత్త ముండును. అర్ధసమ విషమవృత్తములలో సమపాదములం దొకవృత్తము, విషమపాదములందు మఱొకవృత్తముండును. త్రిపాద విషమవృత్తములలో మొదటి మూఁడుపాదముల నొకవృత్తము నాలవపాదమున మఱొకవృత్త ముండును.

సర్వచతుష్పాద విషమములో నాలుగుపాదముల నాలుగువిధములయిన వృత్తములుండును.

స్వస్థాన పరస్థానములలోని నాలుగేసి విషమవృత్తభేదములకు వరుసగా శిరోమణి యుదాహరించిన వృత్తములు.

స్వస్థానము —	1 చిత్ర	2. బిరుదాంకము
	3. శరభక్రీడ	4 తురంగి
పరస్థానము —	1 బంధురము	2. మందరము
	3 చక్రము	4 సమ్మాని.

వీని గణక్రమాదులకు. చూ త్రి. ఆ ప-169 నుండి 184 వఱకు.

శిరోమణి ప్రదర్శించిన యీ విషమవృత్తభేదములు వినూత్నములు అర్ధసమ వృత్తములు, సర్వచతుష్పాద విషమవృత్తములు మాత్రమే ప్రాచీనుల పద్ధతితో నేకీభవించును శిరోమణి పద్ధతిని బ్రాచీన సంస్కృతాంధ్ర చ్ఛందోనుశాసకు లెవ్వరును జెప్పినవారు గారు.

శిరోమణికారుని ప్రకారములో నింకను గొన్ని యంతర్భేదములు కల్పింప నగును ప్రయోగములు మృగ్యము లగుటచే నట్టి ప్రయత్నమువలనఁ బ్రయోజనము మందము. అర్థ సమ విషమ వృత్తములలో సమపాదము లోకరీతి విషమపాదము లోకరీతి యను ప్రాచీన పద్ధతిని మాత్రమే చేపట్టెను శిరోమణికారుఁడు అప్పకవి చెప్పినట్లు పూర్వార్ధ మొకవృత్తము ఉత్తరార్ధము మఱొకవృత్తము అను ప్రకారము నయితము సంగ్రహించియుండుట యుక్తము

వృత్తశ్లోకము

అనుష్టుప్ఛందము (8) లోనిదగు శ్లోకము సంస్కృత వాఙ్మయమున సుప్రసిద్ధము. పురాణేతిహాసశాస్త్రాదుల సర్వత్ర నీ శ్లోకమే ప్రయుక్తము. ఇది 8 అక్షరములు ప్రతిపాదమునఁగల వృత్తవిశేషము కాని నాల్గుపాదములందు సమానగణక్రమ ముండదు.

కాన నియ్యది స్వస్థాన విషమవృత్త మగును దీని లక్షణము కాళిదాసకృత శ్రుతబోధమునఁ జెప్పఁబడినది.

'శ్లోకే షష్ఠం గురుజ్ఞేయం, సర్వత్ర లఘుపంచమం,
ద్వి చతు ష్పాదయో ర్హ్రస్వం, సప్తమం దీర్ఘమన్యయోః'

దీనినే సుబోధాభిధానములోనిదిగా శిరోమణి చూపినది. అమరసింహాది సకల కావ్యములఁ దనరునని యుటంకించినది, దీనిని వృత్తశ్లోకమందు రని పేర్కొన్నది (3_178).

ఈ వృత్తభేదమునకు శ్లోక మను సంజ్ఞ ప్రసిద్ధము. కాని తెలుఁగున ఛందో బద్ధములైన రచనలనెల్లఁ బద్యము లనునట్లే సంస్కృతమున శ్లోకములని వ్యవహ రింతురు. 'పద్యే యశసిచ శ్లోకః' - అని యమరకోశము.

ప్రతిపాదమునఁ బంచమాక్షరము లఘువుగను, ఆఱవది గురువుగను, 1_3 పాదములలో సప్తమాక్షరము గురువుగను 2_4 పాదములలో నయ్యది లఘువుగ నుండవలెనని శ్లోకలక్షణము దెలుపుచున్నది. పై స్థలములందుఁదప్పఁ దక్కిన యక్షరములు గురులఘువులలో నేదేనిఁగావచ్చును. 'పదచతుష్టయమందలి తుదల గురువు, తల్లక్షణంబు పాదాంతమ్ములను గురువు' |(3_177.) అని శ్లోకపాదాంత గురుస్థితి నుపదేశించినాఁడు శిరోమణికారుఁడు. ఇట్టి గుర్వవసాయి నియమము శ్లోక సామాన్యలక్షణమున నెందును గానరాదు. ఇది విచారణీయము.

సంస్కృతములో శ్లోకమునకున్నఁ బ్రయోగప్రచారములు మఱేపద్యమునకును లేదు. కాని తెనుఁగుఛందములందు దీనిప్రసక్తి (శిరోమణిలోఁదక్క) గానరాదు. శిరోమణిలోఁగూడ దీనికిఁ దెనుఁగులక్ష్యము చూపఁబడలేదు. పూర్వాంధ్రకవు లెవ్వ రును దీని నుపయోగింపలేదు. అర్వాచీనమగు బిల్వేశ్వరీయ కావ్యమున అమృత వాహినీవృత్తమను క్రొత్తపేరితో నియ్యది యుపయోగింపఁబడ్డది. వేదము వేంకట రాయశాస్త్రిగారు ఉత్తరరామచరిత్ర నాటకములో మానిషాదేతి శ్లోకానువాదముగఁ దెనుఁ గున శ్లోకము సంతరించిరి.

'ఓ నిషాద ప్రతిష్ఠన్నీ, వొందుబో శాశ్వతాబ్దముల్
కామమోహిత మేకంబున్, గ్రౌంచ యుగ్మానఁజంపుటన్'

ఇందుఁ బ్రాస గూర్పఁబడలేదు. ఇది తెలుఁగుఛందస్సంప్రదాయమున కత్యంత విరుద్ధము. కొక్కొండవారు నియతిగాఁ బ్రాసఁగూర్చిరి.

ఉపరివృత్తములు

ఇరువదా అక్షరములకుఁ బైఁబడిన ఛందస్సులందుఁ బుట్టినవి యుపరివృత్తము లనఁబడును శిరోమణియందు భీమనాదులు చెప్పిన లయగ్రాహ్యాదులతో మఱికొన్ని క్రొత్తవి ప్రదర్శితములు ఆ వృత్తము లివి

లయగ్రాహి (30 ఛందము), (లయవిభాతి 34 ఛం), త్రిభంగి (34 ఛం), దరము (30 ఛం), లలితము (36 ఛం), ఘననినదము (36 ఛం)

ఇందు మొదటి మూఁడు ప్రాచీనులు చెప్పినవి తరువాతి మూఁడు వౌత్తపికవి క్రొత్తగాఁ జేర్చినవి ప్రాచీనులు భీమనాదులు చెప్పిన లయహారి శిరోమణిలో సంగ్రహింపఁబడలేదు. లయహారి శిరోమణిలో లేఖకప్రమాదమునఁ బరిచ్యుతమయ్యెనని తలంచుటకు వీలుపడదు లయహారి 37 అక్షరముల వృత్తము - శిరోమణికారుఁడు పదివృత్తములందు 36 ఛందములవఱకే పేర్కొనెను భీమనా నంతన పెద్దనల ననుసరించిన వౌత్తపికవి వారు చెప్పిన లయహారిని లయముసేఁత మనోహారిగా నుండలేదు ఇతఁడు 37 ఛందములఁ బేర్కొని లయహారిని సంగ్రహించియుండ వలయును నన్నయ లయగ్రాహిని మాత్ర ముపయోగించెను తిక్కన లయగ్రాహి లయవిభాతుల రెంటిని రచించెను ఈ రెండే తెలుఁగు కావ్యములందుఁ బ్రచురము ఇని సంస్కృత చ్ఛందములం దుక్తములుగావు.

లయహారిని నన్నెచోడుఁడు కుమారసంభవమునఁ బ్రయోగించెను (2 100, 101) అనంతామాత్యుఁడు భోజరాజీయమున లయనామవృత్తత్రయమును వరుసగా నుపయోగించెను [భోజరా VII ఆ - లయగ్రాహి (12), లయవిభాతి (11), లయహారి (13)] త్రిభంగి పాల్కుఱికి సోమన యనుభవసారమున నుపయుక్తము (194 ప)

దండకము

దండక మిరువదాఱింటికిఁ బైఁబడిన యక్షరములతో నొప్పారు నుపరివృత్త విశేషము దండకము సంస్కృతవృత్తము ఇంచుమించుగఁ దెనుఁగుకవులు దండకమునకు సంస్కృత లక్షణమును బాటించిరి

దండక భేదములు

న గణయుగముమీఁద 7 మొదలుకొని యిచ్చవచ్చినన్ని ర గణములు నిలిపి యేకపాదముగానొండెఁ జతుష్పాదముగానొండె వ్రాయవచ్చును 7 ర గణములు మొదలుకొని యేకైక ర గణవృద్ధిగల దండకములకుఁ జండవృష్ట్యాదినామములు ఛందోగ్రంథములం దొసఁగఁబడినవి దండకపాదము సహస్రాక్షరపర్యంత పరిమితముగా నుండనగు నను నియతిగలదు గాని యతివ్యాప్తి గాననగును

న గణద్వయముమీఁద ర గణములేకాక య గణములుగూడ నిలుపవచ్చును ఇది య గణదండకము మఱి యాదిలో న గణద్వయముమాని కేవల త గణములతో గుర్వంతముగా దండకము వ్రాయవచ్చును దీనిని త గణ దండకమందురు మఱియుఁ దొలుత 'న న హ' గణములు వరుసగా నిలిపి పిదప వలసినన్ని త గణములు తుద గురువుండునట్లు దండకములు గూర్పనగును

శిరోమణి వ్రాసిన దండకముల ప్రకారము

1 న న + ర గణములు

2 న న + య గణములు

3 త గణములు + గ

4 న న హ + త గణములు

న న హ + త గణములు — అనంత పెద్దనలు పేర్కొనిరి సంస్కృత భాషలో ర గణదండకములే (న న + ర) కాన నగును. తెలుఁగులో త గణదండకములు ప్రచురములు దండకవృత్తమునకుఁ దెలుఁగున శ్రీకారముచుట్టినవాఁడు నన్నయ భట్టారకుఁడు అతనిది త గణదండకము. నన్నయ భారతారణ్యపర్వమున (1_324) అర్జునుఁడు పరమేశ్వరుని బ్రస్తుతించు సందర్భమున దండకము రచించెను.

తెనుఁగుకవులు కొందరు త గణదండకములే కాక ర గణదండకములు సయితము రచించిరి నన్నయ, ఎఱ్ఱన, మారన, పోతన మున్నగువారు త గణదండకములను, జక్కన, శ్రీనాథుఁడు, నందితిమ్మన, మాదయ మల్లన మొదలగువారు ర గణదండకములను బ్రయోగించిరి తెనాలి రామకృష్ణుఁడు తన భిన్నకృతులలో

నుభయదండకముల నువయోగించెను. ప్రధానముగఁ బ్రథమమునఁ బ్రస్తుతికై యుద్దేశింపఁబడ్డ దండకము కాలక్రమేణ వివిధ విషయాత్మక మయ్యెను కొందఱు కవులు ప్రత్యేక దండకకృతులు సంతరించిరి అందు భోగినీదండకాదులు ప్రసిద్ధములు

పంచపాది

సమవృత్తములు చతుష్పాదములు, అవసరమునుబట్టి పంచపాదులుగా వ్రాయవచ్చును. గీతసీసములను సైతము పంచపాదులుగాఁ గూర్పవచ్చును కవులు స్తుతిలో శృంగారరసస్థితిలోఁ బంచపాదవృత్తములు రచింతురని లక్షణదీపికాకారుఁడు వార్తాకవి రఘునాధయ్య నిర్దేశించిన లక్షణము శిరోమణిలో సంగ్రహింపఁబడినది

మాలికలు

పంచపాదులుగానే గాక కంద సీస గీతములను సమవృత్తములను మాలికలుగా రచింపవచ్చును 10, 12 18 పాదముల సీసమాలికలు వ్రాయవచ్చు (3-365) ప్రయోగములఁబట్టి సీసమాలికల పాదము లనియతములని తెలియనగుచున్నది

కందమాలికలస్వరూప మిందుఁ జెప్పఁబడలేదు సగముకంద మొకపాదముగా గ్రహించి యిచ్చవచ్చినన్ని పాదములు మాలికగా వ్రాయవచ్చునేమో? గీత సీస వృత్త మాలికలు తెలుఁగునఁ బ్రచురములు

అప్పకవీయమందు రేఫ ఱ కార సీసమాలికలు, మఱి శబ్దార్థ లక్షణాలంకార, శబ్దార్థదోష, అక్షరసప్రభృతి సీసమాలికలు పెక్కులు గలవు గణపవరపు వేంకటకవి ఆంధ్రకౌముది యను వ్యాకరణలక్షణ గ్రంథమున వేయిచరణముల సీసమాలికను సంతరించె అల్లసాని పెద్దన యుత్పలమాలిక (30 పాదములుగలది) యంద తెటింగినదే చిత్రకవి పెద్దన లక్షణసారసంగ్రహమున సీసమాలికాలక్షణములో 'పదిరెం డంఘ్రుల నేనియుఁ బదునెనిమిదినేని సీసపద్ధతి స్వేచ్ఛం బొదలినయే' నని పాదనియతిని బ్రస్తావించె (2-పుట 79). తన చెప్పిన ప్రకారము 28, 36 పాదముల సీసమాలికలు కూర్చెను (1-65, 3-144) శిరోమణికారుఁడు సీసమాలికలను బంచపాదులను బ్రచురముగ నుపయోగించెను చూ ల శి 1-14 (సీ 9 పా) 2-115 (గీ 5 పా) 132 (గీ 5 పా.) 145 (సీ. 15 పా) 192 (సీ 20 పా. గీ 5 పా) 193 (సీ 6 పా) 3-272 (గీ. 5 పా) 4-158 (సీ 5 పా)

ద్విపద రెండుపాదముల పద్యమయ్యును నొకటి రెండు ద్విపదలు మాత్రము పద్యకావ్యములమధ్య వ్రాయునాచారము మృగ్యము. గ్రంథమంతయు ద్విపదాత్మకము గానే రచించుట సంప్రదాయము. అట్టి కృతులను ద్విపదకావ్యములందురు. బసవ పురాణ - రంగనాథరామాయణములు ద్విపదకావ్యములు. వీటిలో ద్విపదేతర పద్యము లుండవు. కవిత్రయభారత, పోతనభాగవత, భాస్కరరామాయణములు పద్యకావ్యము లని వ్యవహరింపఁబడును. వీటిలో ద్విపద మచ్చునకేని యుండదు. ద్విపద కావ్యము లోనివి ద్విపద మాలిక లననొప్పును. రమణకవి దీనినిగూర్చి ప్రస్తావింపలేదు.

జాతులు — కంద గీత సీసాదులు

మాత్రాగణాత్మకములైన పద్యములు జాతులని సాధారణముగ వ్యవహరింపఁ బడును. తెనుఁగునఁ గేవలమాత్రాగణాత్మకములే కాక సూర్యేంద్ర చంద్రగణబద్ధము లైన గీత సీ సాక్కరలుగూడ జాతులక్రిందఁ బరిగణింపఁబడును. మీఁదు మిక్కిలి ప్రాసరహితములగు గీత సీసముల నుపజాతులక్రింద సంగ్రహించినది తెలుఁగు ఛందములు.

శిరోమణి జాతు లనుసంజ్ఞనే స్పష్టముగా నిర్దేశింపనపుడు ఉపజాతిపేరు స్పృశింప లేదనిచెప్పఁబనిలేదు. కందము, ఆర్యలు, గీతులు, సీసములు, ద్విపద, తరువోజ, అక్కరలు, రగడలు జాత్యధికారమునకు సంబంధించినవి.

ఇఁక శిరోమణిప్రోక్త జాతిపద్యములలోని విశేషములుమాత్ర మించుక పరామర్శింపఁబడును.

కందములు

శిరోమణిలో 14 విధముల కందములు పేర్కొనఁబడెను.

అయ్యవి - సమకందము, విషమకందము, ఆర్యాకందము, కుఱుచ కం, నిడుద కం, నలచతుష్కందము, భగణచతుష్కందము, ద్వివిధ కం, చతుర్విధ కం. వృత్తగర్భితకం, భాస్కరవిలసిత కందద్వయము, క్రౌంచపద కందద్వయము, మణి గణనికర కం, ప్రమితాక్షర కందము.

ఈ ఘట్టమునఁ జిత్రకవిపెద్దన (ల.సా.సం.) పద్యములను సంగ్రహించిన మన రమణకవి యతఁడు చెప్పని కందభేదముల మాఁటిని దెలిపెను. (సమకందము,

ఆర్యాకందము, చతుర్విధకందము) సమకందము సహజకందమే యగుటచేఁ జిత్రకవి పెద్దన దానిని జెప్పినట్లే యగును. చతుర్విధకందము ల సా సంగ్రహమునఁ గానరాదు గాని యప్పకవీయాదులందుఁ బ్రదర్శితము శిరోమణిలోని యార్యాకంద మొక్కటి పూర్వలాక్షణికులు వచింపని కందభేదము. శిరోమణి తరువాతఁగూడ దీని నెవ్వరు స్పృశించినట్లు లేదు.

సహజకందమున విడుదపాదముల తుదగురువు నియతముగా నుండవలె ఆ తుదిగురువునకు మూఁడు లఘుద్వయము నిలిపిన నయ్యది యార్యాకందమగునని శిరోమణి లక్షణము. ఆర్యాకందము లఘ్వంత సహజకంద మనఁజనును

ఉదా యదుకులపావన రాధా

హృదయవ్యాకోచ జలజభృంగ రమాధవ (ల శి 3-293).

ఇట్టి లఘ్వంత కందము మఱే ప్రసిద్ధ చ్ఛందమందును గానరాదు ప్రయోగము మృగ్యము ఆకర మన్వేషణీయము

ఆర్యలు - గీతులు

తెనుఁగు కందమునకు మూలభూతము లనఁదగునవి సంస్కృతీయంబులగు నీ యార్యాగీతిభేదములు ఆర్యాపంచకము గీతిచతుష్కము ననంతుఁడు కందమువెంటఁ జేర్కొనెను చిత్రకవిపెద్దన యార్యాగీతుల యనంతరము దెలిపెను అప్పకవి కందముక్రింద నార్యలను, మఱియన్యత్ర సమవిషమ గీతిభేదముల క్రింద గీతులను బ్రదర్శించెను రమణకవి యప్పకవివలె భిన్నస్థలములలో వేర్వేఱ గీతుల నార్యల సంగ్రహించెను. వస్తుతత్త్వము నరయఁగా నీ గీత్యార్యాభేదములు రెండు వెంటవెంట నుండఁదగినవి సంస్కృత చ్ఛందముల నట్లే కలవు

సంస్కృతములోని యార్యాగీతియే (ఇది గీతిభేదము) మన తెనుఁగు కంద మగును మన కవియేకాక ప్రాచీను లనంతాదు లిట్లే వక్కాణించిరి

సీ స భే ద ము లు

6 ఇంద్రగణములు + 2 సూర్యగణములు - మొత్తము 8 గణములుగల పాదములు నాలుగు, వాటిపై నొక గీతపద్యము (ఆటవెలఁదిగాని తేటగీతిగాని) కలిపినచో సీసపద్య మగును. సీసపాదములందుఁ బ్రతిదానియందు రెండు సగములలో

రెండేసి గణములపైఁ బ్రత్యేకయతు లుండును. రెండు సగముల కేకాక్షరమైత్రి యుండనక్కఱలేదు. మఱి యతిగాని ప్రాసయతిగాని నిలుపవచ్చును. ఇది సీసపద్య సామాన్యలక్షణము.

ఇందలి యతిప్రాసనియతి లక్షణవిశేషములఁబట్టి కొన్ని సీసభేదములు లాక్షణికులచేఁ బ్రదర్శింపఁబడెను. భీమన-6, విన్నకోటపెద్దన-6, అనంతుఁడు-10, చిత్రకవిపెద్దన-10, అప్పకవి-7 సీసభేదముల వక్కాణించిరి. శిరోమణికారుఁడు 12 భేదములఁ బ్రసంగించెను.

శిరోమణికారుఁడు చెప్పిన ద్వాదశవిధసీసములఁ దొలుత నిర్వచించి, యితర లాక్షణికులు రచించిన సీసభేదములతో సమన్వయించి తద్విశేషముల నీ క్రిందఁ బరామర్శించెద.

శిరోమణిలోని ద్వాదశవిధ సీసములు – సమీక్ష

1. వృత్తప్రాససీసము, (3-324) సీసము పెద్దపాదములనాల్గింట నాదిలో వృత్తము నకువలెఁ బ్రాసము గలది. (ల.శి.) 4 పాదముల నాదిప్రాస అనంతుఁడు, చి. పెద్దన చెప్పిరి. అప్పకవి 6 పాదముల ప్రాస గూర్చెను (ఎత్తుగీతి రెండు సగముల రెండుపాదములుగా గ్రహించెను.)

2. సర్వతః ప్రాససీసము (3-325) గీతసహితముగ సీసము నన్నిపాదములందుఁ బ్రాస (ప్రాసయతి) నియమముగల సీసము (ల.శి.)

3. అర్ధసమసీసము (3-329) సీసము తొలి రెండు పాదముల (పూర్వార్ధమున) యతి, మరిరెండుపాదముల (ఉత్తరార్ధమున) ప్రాస (యతి) నియమము, మఱియు నెత్తుగీతియందుఁ బూర్వార్ధము తేటగీతి, ఉత్తరార్ధ మాటవెలఁది లక్షణము గలది. (ల.శి.) ఇట్టిభేదము నితర లాక్షణికులు స్పృశింపలేదు.

4. అవకలి సమసీసము (3-331) అన్నిచోట్లను బ్రాసయతి నియమముగలది (ల.శి.) దీనిని అవకలి సీసమని భీమన, అవకలి ప్రాససీసమని యనంత చిత్రకవులు పేర్కొన్నారు.

5. అవకలివడిసీసము (3-334) - అన్నిచోట్లను వడినియమముగలది (ల.శి.). దీనిని అక్కిలివడి సీసమని యనంతుఁడు, అవకలివడి సీసమని చిత్రకవి పేర్కొన్నారు.

6 అవకలి ప్రాససీసము (3-333) సీసపాదముల రెండు ఖండములలోను గీతి నాల్గు పాదములలోను అనఁగా 12 చోట్ల నొకచో ప్రాసాక్షరముగలది (ల శి.) అక్కిలి ప్రాసనీసమని యనంతచిత్రకవులు, అవకలివడి సీసమని యప్పకవి చెప్పిరి

7, సర్వలఘుసీసము (3-330) గీతసహితముగ సీసపాదము లన్నియు లఘువులతోఁ గూర్పఁబడినది (ల శి) ఇంద్రగణములలో 'న ల ము', సూర్య గణములలో 'నగణము' మాత్రమే సర్వలఘుగణములు నలములలో నగణములలో సర్వలఘుసీసము రచింపఁబడును ఇది శిరోమణికారుఁడు చూపిన లక్షణము. ఛందములం దీవిషయమున లక్షణ మత భేదములు గాననగును. ఇంద్రగణములస్థానమునఁ బంచమాత్రాత్మక (నలల) గణము లుపయోగించిరి అనంతపెద్దనాప్పకవులు పీ రీవియమమును గీతములోఁ బాటింపరైరి

పంచమాత్రాగణ సర్వలఘుసీసము భాగవతమునఁ గలదు ఇందు గీతముగూడ సర్వలఘువే కాని యందలి యింద్రగణములు చతుర్మాత్రాకములు కూచిమంచితిమ్మకవి రాజశేఖరవిలాసములో (1-17) సర్వలఘు సీసమునఁ దేటగీతిని లఘుమయముగా వ్రాయుటేకాక యందలి యింద్ర గణములఁ బంచమాత్రాకములుగాఁ గూర్చుట గమనింపఁదగినది ఆతని యచ్చతెలుఁగు రామాయణములోని సర్వలఘుసీసము (ఆరణ్య-114) చతుర్మాత్రాగణబద్ధము గరళపురీ ఛందమున సర్వలఘుసీసము నింద్రగణములు చతుర్మాత్రాకములు ప్రబంధరాజములో నుభయవిధము లున్నవి. (366-సీసము పంచలఘు గణములు 221 సీసము-చతుర్మాత్రాత్మక గణములు)

8 ఉత్సాహవేదండ విషమసీసము (3-328) ఉత్సాహపై గీతముచేర్చి వ్రాసిన సీసము. ఇందు సీసము పెద్దపాదములకు మాఱు ఉత్సాహపాదములు నాలుగుండును (ల.శి) ఇందుత్సాహవేఱుగా గీతము వేఱుగాఁగాక రెండేకపదముచేఁ గలిసియుండవలెను ఉత్సాహమీఁద నాటవెలఁదియని శిరోమణికారుఁడు అనంతచిత్రకవు లట్లే పేర్కొనిరి. భీమన విన్నకోటపెద్దనల లక్ష్యముల నాటవెలఁదియున్నది లక్షణమున గీతమని యున్నది అప్పకవి లక్షణమున గీతమన్నాఁడు, లక్ష్యమున నాటవెలఁదిఁ గూర్చినాఁడు దీనిని భీమనాది లాక్షణికు లెల్లరు విషమసీసమని పేర్కొనిరి

9. సమనామ ప్రాససీసము (3-332) సీసము నాల్గు పెద్దపాదములలోను గీతి బేసిపాదములలోను నేకప్రాసాక్షరము గలది (ల.శి.). దీనిని అనంత చిత్రకవి విన్నకోటపెద్దనలు ప్రాససీసమని, అప్పకవి యక్కలిప్రాససీస మని, పేర్కొన్నారు. శిరోమణికారుఁడు చూపిన లక్ష్య మనంతునిది.

10. సమసీసము (3-331) ఇది సామాన్యసీసము. (ల.శి.)

11. గీతరహిత చతుష్ప్రాససీసము (3-326) గీతములేని సీసము. ఇందు సీసము పెద్దపాదములు నాల్గుమాత్రముండును. మఱి యందుఁ బ్రతిపాదములో వేర్వేఱ నేకప్రాసనియతి గలదు. (ల.శి.)

ఇట్టిసీసమును మఱెవ్వరు చెప్పినవారుగారు. రంగకవి మన రమణకవి ననుసరించి కాఁబోలు లక్ష్యలక్షణములఁ దెలుపక కేవలము పేళ్లనుమాత్రము చెప్పిన 12 సీసభేదములలో గీతరహిత చతుష్ప్రాససీసము గలదు.

అర్వాచీనుఁడగు చిలకమర్తి లక్ష్మీనరసింహకవి యనువదించిన భాసనాటకములలో గీతరహిత సీసములు రచితములై యున్నవి.

12. వడిసీసము (3-327) సర్వత్ర ఏకాక్షరవడినియతి గలది (ల.శి.). సర్వతః ప్రాససీసమున నేకాక్షరప్రాసవలె వడిసీసమున సర్వత్ర నేకాక్షరవడి గూర్పఁ బడును. అనఁగా 24 చోట్ల నొకేయక్షరము పాదాదియతిస్థానములలో నుండు ననుట...లక్షణశిరోమణి లక్ష్యలక్షణములలో వడిసీసమను పేరున్నది. కాని దీని శీర్షికలో సర్వవడిసీసమని లిఖితము. రంగకవి సర్వవడిసీసమని పేర్కొన్నాఁడు. ఈ పేరే యుక్తతరము. ఈ సీసభేదము నీవిధముగఁ దక్కిన లాక్షణికులు చెప్పలేదు. చిత్రకవిపెద్దన 'మొదలనెత్తిన యతి పదమునం దెల్లను నమరింప వడిసీస మనగఁ దగును' (2ఆ. 74 పు.) అన్నాఁడు. సీస పదముల వేర్వేఱ నేకాక్షరవడినియతి పెద్దనమతము. అప్పకవి కేవల వడి నియతిని జెప్పెను. అతని మతమున నేకాక్షరవడినియతి ప్రస్తావితముగాదు. (చూ. అప్ప - 4-527)

కపివంశమణిదీప + కమనీయ గుణ్లాఘ
కలితభూసుతగుణ - గణకలాప (అ.సా.సం. పుట 77)

(ఇందు నాలుగుచోట్ల కకారయతి.)

విజయుపారథిఁ గాని + వినుతింపఁ గానొల్లఁ
గిరినాయకునిఁ గాని + కీర్తి సేయ. (అప్ప 4 - 529)

(ఇందు రెండు ఖండములఁ బ్రత్యేకయతి)

సీసభేదములలో అర్ధసమసీసము, గీతరహిత చతుష్ప్రాససీసము అను రెండు శిరోమణికారుఁడు క్రొత్తగాఁ జెప్పినవి.

ఈ సీసభేదములనెల్ల నేకవియు గ్రంథముల నుపయోగించినట్లు గానరాదు సర్వతః ప్రాససీసము పాల్కురికిసోమన అనుభవసారము, నన్నిచోడ కుమార సంభవము మున్నగు ప్రాచీన గ్రంథములలో నుపయుక్తము గణపవరపు వేంకటకవి ప్రణీత ప్రబంధరాజమునఁ బెక్కు సీసభేదములు ప్రయుక్తములైయున్నవి

నన్నయ భారతమున సీసరచనలోఁ గొన్ని నియమములు పాటింపఁబడినట్లు దెలియవచ్చెడు అందు సర్వత్రయతి, సర్వత్రప్రాసయతి, పాదఖండములలో సర్వత్ర నొకదానయతి మఱొకదానఁ బ్రాసయతి యను పద్ధతిలో సీసములు సంతరింపఁ బడియున్నవి ఇచ్చవచ్చినట్లు యతిప్రాసఁగూర్చినసామాన్యసీసము లందు లేవు అట్లేవేని కతిపయము కానవచ్చిన నయ్యవి లేఖక ప్రమాదము లనుకొనవలెను వాటికి సాధుపాఠములు లభించుచున్నవి. ఆయావివరములు పీఠిక విస్తరమగునను శంకచే నిందుఁ బ్రదర్శితములు కావు ఈ సీసభేదములపరామర్శకు నా ఛందోరీతులఁ జూడఁ గోరెద (పుటలు 187-200)

ఈ యతిప్రాసనియతి నన్నయ సీసములందేకాక సీసముల యెత్తుగీతులందును మఱి ప్రత్యేకగీతులందును గాననగును నన్నయ యీ సీసయతిప్రాసనియతిని దిక్కన పాటింపఁడయ్యె ఎఱ్ఱన తాను నన్నయ రచనయకా సంతరింప సంకల్పించిన యొక్క యారణ్యపర్వశేషమునమాత్ర మీనియతి నిర్వహించెను మఱియుఁ బోతన భాగవతమున నీనియతి గోచరించెడు

గీతిద్వయ సమ్మేళనము

ఆటవెలఁది తేటగీతుల రెంటికి అర్ధమర్ధంబున లక్షణంబును లక్ష్యంబును గానుపింప వివరించెద నన్నాఁడు శిరోమణికారుఁడు

'రవిగణత్రితయము దివపతిద్వయమును
నర్కులైదుగురును నాటవెలఁది;
కినునిపై నిద్దఱింద్రులు నిరువురినులు
తేటగీతికి వడి మూఁటఁ దెలియఁగృష్ణ.' (3-310)

ఇందుఁ బూర్వార్ధ మాటవెలఁది, యుత్తరార్ధము తేటగీతి. ఈభిన్న గీతిద్వయము విడివిడిగాఁగాక యఖండముగా సంధింపఁబడియున్నది.

మఱియు నీ గ్రంథమందే అర్ధసమసీసములో (3-329) నెత్తుగీతియందు నాటవెలఁది తేటగీతులలోఁ దొలిసగ మొకదాన మలిసగ మొకదానఁ గూర్పవలయునని లక్ష్యలక్షణములు ప్రదర్శితములు.

ఇట్టి యుభయగీతి సమ్మేళనము ఇతరత్రఁ గానవచ్చెడు.

కవిసంశయవిచ్ఛేదము (వావిళ్ళప్రతి - ముద్రణ 1925) -

'ఇడఁగవచ్చును య్యప్వూపై నిత్యసంధి
మాత్ర మొక్కొక్కచోటను మట్టుమీఱఁ;
గొలుతు నఘమడంపఁ గోరిందుశేఖరు
నన్నయట్లు కవిజ నానుమతిని' (1-15)

పై పద్యమందుఁ బూర్వార్ధము తేటగీతి, ఉత్తరార్ధ మాటవెలఁది. ఇట్టి గీతి ద్వయ సమ్మేళన మిందు మఱి రెండుచోట్లఁ గలవు (1-91, 100). అర్ధ సమగీతులు సైతము వ్రాయవచ్చునని పై ప్రయోగములు నిరూపించెడు.

సీసగీతముల యుత్పత్తి

ఈ యంశ మీ ఛందమందే యుపన్యసింపఁబడినది. సీసగీతములు విరాట్ఛందో భవములఁట. 36 అక్షరములు గలది విరాట్ఛందము. ఉక్తాదిచ్ఛందములు వృత్తము లకు సంబంధించినవి. సీస ముపజాతిపద్యము; వృత్తముగాదు కాని యక్షరసంఖ్యను బురస్కరించుకొని సీసమును గూడ విరాట్ఛందమునఁ బరిగణించిన ట్లున్నది.

సీసమునకుఁ బ్రతిపాదమున 6 ఇంద్ర + 2 సూర్య గణములు. పంచమాత్రాక ములుగా నింద్రగణముల గణించిన 6 ఇంద్రగణములకు (6 x 5) 30 లఘువులు,

మఱి రెండు సూర్యగణములకు 6 లఘువులు, మొత్తము 36 లఘువులగును. 36 లఘువులను 36 అక్షరములుగాఁ బరిగణించిన సీసము విరాట్ఛందోభవ మగును

ఋగ్వేద బ్రాహ్మణమున సీసగీత లక్షణములు పేర్కొనఁబడిన వని శిరోమణి కారుఁడు వచించినాఁడు ఋగ్వేద బ్రాహ్మణములో సీసమునకు 'త్రపు' అను పే రున్నది త్రపు అనఁగా సీసము మఱి యందలి 'నటి' యను గీతి తెనుఁగున ఆటవెలఁది యనియు, శుక్రగీతి యనియుఁ బేరందెను 'బ్రహ్మవాదినో గీయతాం గీతా భవంతి' అని గీతిశబ్ద నిర్వచనము చూపఁబడెను

శిరోమణి చెప్పలేదు గాని సీసము శీర్షకమను పేర భరతుని నాట్యశాస్త్రమునఁ బ్రస్తావితము శీర్షక మను గేయవిశేషమును భరతుఁడు తన నాట్యశాస్త్రమునఁ బేర్కొన్నాఁడు శీర్షితమన్నది యొక తాళభేదము దానితోఁగూడిన రచనావిశేష మగుటచే దీనికి శీర్షకమని భరతుఁడు నామకరణము చేసియుండునని పండితాభిప్రాయము

భరతుని శీర్షకలక్షణము తెలుఁగు సీస లక్షణమున కించుమించుగ సరిపోవు చున్నది గేయరూపములుగానున్న దేశీయ చ్ఛందోరచనలకు భరతాదులు లక్షణముల గల్పించి తెలుఁగు పేరిని సంస్కృతీకరించి తమ లక్షణ గ్రంథములలోఁ జేర్చికొనిరని నేఁటి పరిశోధకుల యభిప్రాయము

మానవల్లి రామకృష్ణకవిగారి యభిప్రాయ మిట్లున్నది — 'సీస మనునది సామవేదమున బ్రహ్మగీతమువలనఁ బుట్టినది అక్షరపిండప్రధానమై చంచత్పుటాది తాళనియమబద్ధమై యుండును అట్టి పాదముల కొనలో తాళాంతరముచే వ్యవస్థితమగు గీతమొక్కటి సర్వమునకును శీర్షప్రాయముగా నుండుటచే శీర్షమై యంతయుం గలిపి శీర్షకమయ్యె' [1] (మానవల్లికవి రచనలు - కవికంఠపాశమను రచన - పు 287)

సంస్కృతములో జనాశ్రయీఛందఃకర్త గీతశీర్షకములఁ బేర్కొన్నాఁడు 'శీర్షకం గీతికాపరా' (5 అధ్యాయ - 50 సూత్రము

శిరోమణి సీసగీతముల కాకరము సూచించెనుగాని కందవిషయమున నేదియుఁ దెలుపలేదు కందమునకు గీత్యార్యమూలము గీత్యార్యకు (ఆర్యాగీతికి) ప్రాకృత

---

1 శీర్షకమును గూర్చిన విషయము కోరాడ రామకృష్ణయ్యగారి 'దేశి' అను గ్రంథములోఁ గొంత గలదు. చూ దేశి పుటలు 20౨-206

పింగళమున 'ఖందఅ' అను పేరుగలదు. దీనినే స్కంధకమని సంస్కృతీకరించిరి. ప్రాకృత స్కంధక (ఖందఅ) శబ్దభవమేమన కందము. చూ. పింగళచ్ఛందము - 4 అధ్యా - పు. 67) స్కంధక కంద లక్షణములు సమానములు.

అక్కరలు

అక్కర లయిదు విధములు — మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర. వీటి లక్షణములు కవిజనాశ్రయాది సమస్త లక్షణ గ్రంథములందు సమానము. ఒక్క మధ్యాక్కర యతిస్థాన విషయమునందు లక్షణమునకును బ్రయోగమునకును భేదము గానవచ్చెడు. ఎల్లఛందఃకర్తలు మధ్యాక్కరకు 3-వ గణముపై యతి నిర్దేశించిరి. మధ్యాక్కరను గ్రంథములో నుపయోగించిన వారిలోఁ బ్రథముఁడు నన్నయ, ద్వితీయుఁడు ఎఱ్ఱన, తక్కిన కవు లుపయోగింపలేదు.

నన్నయ మధ్యాక్కరలో 4-వ గణముపై యతి ఘటించెను. అతనికిఁ బ్రాచీనమగు యుద్ధమల్లుని శాసనమందు లిఖితములైన మధ్యాక్కరలలో 4-వ గణముపై యతి యున్నది. నన్నయ కాలము వఱకు మధ్యాక్కర యతి 4-వ గణముపై నుండినట్లున్నది. నన్నయ తరువాతివాఁడగు భీమన కవిజనాశ్రయములో దీనికి 3-వ గణముపై యతి చెప్పెను. నన్నయరచనయగు నారణ్య పర్వశేషమును బూరించిన యెఱ్ఱన 3-వ గణముపై యతిఁగూర్చెను.

యుద్ధమల్లశాసనము, నన్నయభారతము — 4 గణములపై యతి; తెలుఁగు ఛందములు, ఎఱ్ఱన ఆరణ్యపర్వశేషము—3 గణములపై యతి. ఈ యతి మార్పును చందోలక్షణకారు లేరును గమనించినట్లు గానము. 'కతానుగతికో లోకః' అన్నట్లు బహులక్షణగ్రంథ పరిశోధకులగు అప్పకవి, పొత్తపి రమణకవియు నీ మార్పును గుర్తింపక 3 గణము మీఁది యతినే పేర్కొనిరి.

ఈ యతిభేదమును సూచింప మచ్చున కాయా లక్ష్యముల నుదాహరించెద :

విస్తర, శ్రీయుద్ధ, మల్లుఁ, డనవద్య, + విఖ్యాత, కీర్తి.

(యుద్ధమల్ల శాసనము)

నరవర, స్తుత్యమై, యెంత, కాలంబు + నాకథల్, వినుచు.

(నన్నయ - భార - ఆరణ్య - 3-331)

అసదృశ, తేజుఁడు, బ్రాహ్మ + ణానీక, సహితుఁడై, కదఁగి.

(ఎఱ్ఱన - ఆరణ్య - 4-310)

మునుపుగాఁ, బ్రాసంబు, గూర్చి, + మూఁటిపై, విరమంబు నిల్పి
(అప్ప - 4.464)

గద్యలక్షణము

గద్య పంచవిధము — గద్య, బిరుదగద్య, చూర్ణిక, వచనము, విన్నపము. (ల శ 3.426)

గద్యము వచనము కాలక్రమమున సమానార్థకములుగాఁ బర్యాయపదములుగా రూపొందినవి గద్య కావ్య మన్నను వచన కావ్య మన్నను నొక్కటే ప్రాచీనులు ప్రచురముగా గద్యమని వివదించిరి. అర్వాచీనులు వచనమని వ్యవహరించెదరు. ఆదిలో నీ రెంటికి భేదమున్న ట్లూహ్యము

అనంతుఁడు గద్యనే తెనుఁగు కృతుల వచనమందురని పేర్కొనె. తిక్కన సోమయాజి భారతమున 'పద్యముల గద్యములఁ రచియించెదం గృతుల్' అన్నాఁడు. ఉత్తరరామాయణములో 'వచనములేకయ వర్ణన రచియింపఁగవచ్చు' నని వచించినాఁడు అందుచేతనే యాతని కృతి నిర్వచనోత్తరరామాయణ మనఁ బరఁగినది.

బిరుదగద్య — మన తెనుఁగు కావ్యముల యాశ్వాసాంతగద్య లీ తెగకుఁ జెందును.

వచనము లనుపేరఁ బ్రసిద్ధములైనవి — కృష్ణమాచార్యుల సింహగిరి వచనములు, తాళ్లపాక పెదతిరుమలయ్య వేంకటేశ్వర వచనములు, మఱి సభాపతి వచనములు

విన్నపములకుఁ గృష్ణమాచార్యుల శరగోప విన్నపము లుదాహరణములు.

చూర్ణికలు క్వాచిత్కముగఁ దెలుఁగు ప్రబంధములఁ గాననగును (చూ మొల్ల రామాయణము - యుద్ధ - 3.30)

చతుర్థాశ్వాసము - విశ్రమాధికారము

యతులు - యతిభేదములు

యతి యను శబ్దము సంస్కృతము ఛందశ్శాస్త్ర పారిభాషికమైన యీ శబ్దము నకు విచ్ఛేదమని యర్థము. 'యతి ర్విచ్ఛేద సంజ్ఞకః' అని వృత్తరత్నాకరత నిర్వచ

నము. 'శ్లోకేషు విశ్రమస్థానం పదచ్ఛేదం యతి ర్విదుః' అని వృత్తరత్నాకరధీశోధనీ వ్యాఖ్య. ఇందు విచ్ఛేదమనఁగాఁ బదచ్ఛేదమని యర్థము. పద్యముయొక్క ప్రతిపాదములోను యతిస్థానముండును. ఆచోటఁ బదచ్ఛేదము కావలెను. పద మధ్యమున యతి రాఁగూడదు. యతిస్థానమున నట్టి పదవిచ్ఛేదము లేకుండునేని యతి భంగ దోషము గలుగునని సంస్కృత లాక్షణికులు శాసించిరి.

'యాస్యత్యద్య శకుంతలేతి హృదయం సంస్పృష్ట ముత్కంఠయా'
(శాకుంతలము)

ఇది శార్దూలవృత్తము. 12 అక్షరములపై యతి. ఇందు 12 అక్షరములపైఁ బదము ఛేదమగుచున్నది. అట్లుగాక,

'యాచ్ఞాదైన్య పరాంచియస్య కలహా + యంతే మిథ స్త్వంవృణు'

అనుచోట 12 పైఁబదచ్ఛేదము లేదు. 'కలహాయంతే' అఖండ శబ్దము. ఇట్టిది సంస్కృతములో యతి భంగదోషమున కుదాహరణము.

సంస్కృతభాషలో విచ్ఛేదరూపయతి వెలయుచుండఁగాఁ, దెలుఁగున నాస్థానమందే యందులకుఁ బ్రత్యామ్నాయముగాఁ బాదాద్యక్షరమైత్రి విధిగాఁ బాటింపఁ బడును.

'సాలప్రాంశు నిజోజ్జ్వలత్కవచు శ + శ్వత్కుండ లోద్భాసితున్,
బాలార్కప్రతిమున్ శరాసనధరున్ + బద్ధోగ్రనిస్త్రింశు'
(భార, ఆది - 6-31)

ఇది శార్దూలము. పై పద్యమందుఁ బ్రథమపాదమున 12 పైఁ బదచ్ఛేదముగా లేదు. కాని పాదాదినున్న సకారమునకు సాజాత్యమైన శవర్ణము 12 పై నిలుపఁబడి యున్నది. దీనినే యక్షరమైత్రి యందురు. మఱి పై పద్యము రెండవ పాదమునను అక్షరమైత్రి యున్నది(బా - బ), పదచ్ఛేదము సయితము గలదు. కాని పదచ్ఛేదముతోఁ దెనుఁగు యతికిఁ బ్రసక్తి లేదు.

సంస్కృతాంధ్ర యతిస్వరూపమును ఈ క్రింది యనంతుని ఛందములోని పద్యము స్పష్టము సేయుచున్నది:

'ఎన్నిట యతి రావలెనని
రన్నిట సంస్కృతమునందు నగు విచ్ఛేదం,
బెన్నిట యతి రావలెనని
రన్నిటఁ దెలుఁగునకు మొదలి యక్షర మనురుఁ '
(ఛందో - 1-129)

(ఈ పద్యము వార్తాకవి రఘునాథయ్య లక్షణదీపికలోనిదిగా శిరోమణిలో నుదాహృతము ఇది యనంతుని ఛందములోనిది ఈ ప్రమాదము గ్రంథకర్తదో లేఖకునిదో యయియుండును ఇందేకాక యనంతుని ఛందములోని పద్యములు మఱికొన్ని దీపికలోనివిగా శిరోమణి పేర్కొన్నది ఒక గ్రంథములోనిదానిని వేఱొక గ్రంథములోనిదిగా రమణకవియే కాక యితర లాక్షణికులు గూడఁ బేర్కొని యున్నారు)

వడి - యతి

పద్యములందుఁ బ్రతిపాదమధ్యమున యతిస్థానమునఁ బాదాద్యక్షరమునుగాని తన్మైత్రాక్షరమునుగాని నిలుపుట తెలుఁగు పద్ధతి సంస్కృతమున యతిలో అక్షర ప్రసక్తిగాని పాదాద్యక్షరప్రసక్తిగాని యుండదు, తెనుఁగు యతికిఁ బాదాది పాద మధ్యాక్షరముల సంబంధము గలిగియుండుటచేఁ బ్రాచీన లాక్షణికులు పాదాద్యక్షరమును వడి యని, పాదమధ్యాక్షరమును యతి యని పేర్కొని, యతిస్థానమున ఆ వడిని నిలుప వలయునని లక్షణము నేర్పఱచిరి వడి యతులకు సంబంధమున్నను వడి వేఱు, యతి వేఱు. అందుచేతనే లాక్షణికులు వడి నిర్వచన మిట్లు చేసిరి

ఆద్యోవళిః (ఆం. శ. చిం. సంజ్ఞ)

చరణాద్యక్షరమే వడి (కవిజనాశ్రయ - సంజ్ఞ - 61)

పాదప్రథమాక్షర ముత్పాదితమగు వళియనంగ (కా చూడా - 7-29)

వానసగల మొదలి వ్రాయి వడి యనఁబరఁగుఁ (ఛందో. దర్ప - 1-29)

వడి (అక్షరము)నే యతిస్థానమున నెనచేసుక నిల్పవలెనని తాతన పెద్దనలు వక్కాణించిరి

'పాదాదిమ వర్ణము వడి
యాదరమున వానివాని యతినిడఁగఁదగుఁ ' (క, చిం - 3-1)

'వడియనఁగు బాదాదుల యం
దిడు నక్షరమేది యదియె యెనచేసుక యె
య్యెడ యతి రావలెనని రట
నిడుటయు విరతులకుసంజ్ఞ' (ల. సా. సం. 1-67)

ద్విపదకుఁ బ్రాసయతి గూర్పవచ్చునని నిర్వచించు సందర్భమున

'ప్రాసమైనను యతిపై వడి యైన దేసిగానిలిపి'

అని పాల్కురికి సోమన పండితారాధ్యచరిత్రలో వ్రాయుట (యతిపై వడి నిలుపుట) 'వడి - యతి' భిన్నార్థకములని నిరూపించుచున్నది.

దీనినిబట్టి వడి యను నర్థములో యతి, విరతి మొదలగు పర్యాయ పదము లలో దేనిని వాడరాదని తోఁచును. కాని కాలక్రమేణ అయ్యవి సమానార్థకములై పర్యాయపదములైనవని యీ క్రింది లాక్షణికుల వ్రాఁతలను బట్టి యూహింపనగును.

'విరతులు విశ్రాంతులు మతి......
విరమణములు నాఁగ వళ్లు వెలయు' (అనంత - ఛం. ద. 1-78)

'విరతి విశ్రాంతి విశ్రామ విశ్రమములు......
అనఁగ నివి తొమ్మిదియు వళి కాఖ్యలయ్యె...' (అప్ప - 3-6)

'సప్తవింశతి యతుల్ సత్కవుల్ పనిగొన్న
కరణివళ్లన్నియుఁ గానరాఁగ' (చిత్రకవి - ల. సా. సం. పు. 18)

పోలికవడి, సరసయతి (అనంత), స్వరయతి, బిందుయతి, వర్గవడి, ఋవడి (చిత్రకవి), నిత్యయతి, భిన్నయతి, వృద్ధివడి, విశేషవడి (అప్పకవి) అని యీ విధముగ వడి యతిశబ్దములఁ బర్యాయముగ లాక్షణికు లుపయోగించియున్నారు.

కవిజనాశ్రయ, కావ్యాలంకారచూడామణులలో యతి పర్యాయముగా వడి శబ్దము వాడఁబడలేదు. పరిశీలింపఁగా విన్నకోటపెద్దన కాలమువఱకు వడి యతులు భిన్నార్థకములుగా నుండి, యనంతుని కాలము మొదలు పర్యాయపదము లయ్యెనని యరయనగుచున్నది. కాని యనంతుని యనంతరమువాఁడగు తాతంభట్టు కవిచింతామణిలో వడికి యతి పర్యాయము సేయలేదు.

'పాదాదిమ వర్ణము వడి,
యాదరమున వానివాని యతినిడఁగఁదగుఁ'

అని తాతంభట్టు నిర్వచించెను

ఇది యిట్లుండఁగా ల శిరోమణికారుఁడు యతిని పాదాద్యక్షరమని నిర్వచించి, వడిని యతికిఁ బర్యాయముగాఁ జేర్కొనెను

'జరగుఁ జరణాది విశ్రమ స్థానమనఁగ,'

'యతి విశ్రాంతి విరమము వి
రతి విశ్రమ విరమణము విరామము వడి వి
శ్రుత విశ్రామము లనునివి
యతులకుఁ బదిపేళ్లుఁజెల్లు నారయఁగృష్ణా'

ఇందు యతులకుఁ జెప్పిన పదిపేళ్లలో 'శ్రాంతి'కి బదులు 'విశ్రుత'మని కలదు విశ్రుత శబ్దమునకు విశ్రమార్థము లేదు శిరోమణికారుని మతమున విశ్రుతము యతికిఁ బర్యాయపద మనుట యతని యీ క్రింది పద్యసందర్భములు స్పష్టము సేయుచున్నవి (ఇందు రెండవది నిర్ధారకము)

ప్రేమదంతి విశ్రుతంబు – రేఫ జరవ జల్గురు ల్ (3–173)

సారసాక్షి రజ గ్రల – జ గ్రలసంయుతంబు స
త్పారిజాతిమొందు విశ్రు – తంబ రెన్మిదింటిపై (3–63)

పాదాద్యక్షరము వడియనుటకు మాఱు యతి యని పేర్కొన్న ప్రథమాంధ్ర లాక్షణికుఁడు రమణకవి ఈ నిర్వచనము యుక్తియుక్తము గాకున్నను వడియతుల ననంతాది లాక్షణికులు పర్యాయములుగా రచించుటచే శిరోమణికారుఁడు వడిపదముతో నందఱవలె మొదలుపెట్టక విశ్రమముతో నారంభించి వడియెడ యతిని బ్రతిష్ఠించినాఁడు ఇది కొంత విలక్షణమనక తప్పదు.

వడిశబ్దవ్యుత్పత్తి

వడికి వళి రూపాంతరము వడి సంస్కృత శబ్దముగాదు, ఇది దేశ్యము. దీని వ్యుత్పత్తి యూహ్యము దేశ్యశబ్దము లవ్యుత్పన్నములని ప్రాచీనులమతము కాని

యీనాఁటి భాషాశాస్త్రవేత్తలు సోదరదేశభాషా తులనాత్మక పరిశీలనచే దేశ్యశబ్దములకుఁ బెక్కింటికి వ్యుత్పత్తుల మూలముల నాకరముల నూహించి వక్కాణింతురు.

సంస్కృతములో తెలుఁగులో నున్నట్లు యతిప్రాసలు లేవు. కన్నడమునఁ బ్రాసగలదు, యతిలేదు. తమిళమునఁ దెలుఁగులోవలె వళిప్రాసలు రెండును గలవు. తమిళమున వళి ప్రాసలను గ్రమముగా 'మోనై - యదుగై' అందురు. వీటికి మన తెనుఁగు వళిప్రాసలకు శబ్దసామ్యము గానరాదు. అనుప్రాసమునకుఁ దమిళమున 'వళ్ళి (ళి) యెదుగై' అని పేరు. ఈ పదబంధములోని వళినే తెనుఁగువారు సంగ్రహించి యుందురేమో పరిశీలనార్హము.

యతిమైత్రి

నే నిందు వళియతులను బర్యాయపదములుగా నుపయోగించెదను. తెనుఁగులోని యీ యతి సావర్ణ్యరూపము. పాదాద్యక్షరమునకు సజాతీయాక్షరమును యతిస్థానమున నిలుపవలయు ననుట దీని లక్షణము. ప్రాసమునందువలె నేయక్షరమున కాయక్షరమే కాక, యతిలోఁ గొంత సాజాత్య సావర్ణ్యముల ననుసరించి యొక యక్షరమునకు వేఱొక యక్షరముతో మైత్రి యేర్పడెను.

ఈ యతిమైత్రికి గారణమైన సావర్ణ్య సాజాత్య సంబంధాదులఁగూర్చి యే లాక్షణికుఁడును బ్రస్తావింపలేదు. శిరోమణికారుఁ డొక్కరుఁడే యీ యంశమును సవిస్తరముగఁ బరామర్శించెను.

'సంస్కృతంబునకు యతి పాదచ్ఛేద సంజ్ఞఁదనరు; నాంధ్రభాషాకవనంబున వర్ణోత్పత్తిస్థాన ప్రయత్నంబునఁ బ్రత్యాహారప్రయుక్త సూత్రంబున నాంధ్ర ప్రాకృత శాస్త్రోద్భవ తద్భవ తత్సమవర్ణ నిరూపణ సామ్యంబునం జేసిన వర్ణంబుల కన్యోన్య సంబంధంబులగుటచేత నాదిమకవులు వివరించిన యతులలోఁ దెలుఁగున మొదలి యక్షరంబు విచ్ఛేదస్థానంబున రావలయుఁ గావునఁ దత్తద్వర్ణోత్పత్తి క్రమంబు వివరించెద —

......వర్ణంబులకు సారూప్య సామీప్య ప్రత్యాహారైకస్థాన తద్భవ సంబం బాంధవంబులు - విచారించి యతులు నిర్ణయించి నిలుపవలయు' (4-16)

యతిమైత్రి - అన్యోన్యసంబంధము

ఏకస్థానసామ్యము—

అ ఆ ఐ ఔ — కంఠస్థాన జనితములు - యతిమిత్రములు

క ఖ గ ఘ — కంఠ్యములు ,,

ప్రత్యాహారప్రయుక్తము— (ఇట్లే తక్కినపట్ల నరయవలె)

శ ష స (ర్)

సారూప్యము—

వేళ - వేల (ళ - ల), జలధి - జడధి (ల - డ)

వనమ్ము - వనంబు (ము - బు), నెపము - నెవము (ప - వ)

బలాహక - వలాహక (బ-వ), హరుసము - అరుసము (అ - హ)

తత్సమ తద్భవ సంబంధము (ప్రాకృతాంధ్ర సూత్రప్రయుక్తము) —

ఆజ్ఞ - ఆన (జ్ఞ - న), గుణము - గొనము (ణ - న)

దిశ - దెస (శ - స), రోషము - రోసము (ష - స)

హంస - అంచ (అ - హ, చ - స)

పై వానిలోఁ గొన్నింటికి రెండు మూఁడు సంబంధములు గలవు

'వ - బ'ల కభేదతకు సారూప్యకారణమే కాక తత్సమ తద్భవ సంబంధమును గలదు వాపి - బావి, వీరము - బీరము.

'అ - హ' లకు స్థాన సామ్యమేకాక, తత్సమ తద్భవ సంబంధమును గలదు హంస - అంచ, హర్షము - అరుసము

శిరోమణికారుఁడు వచింపలేదు కాని యీ యతిమైత్రికి వ్యాకరణశాస్త్రప్రసిద్ధము లగు ఆగ మాదేశ సంబంధముగూడఁ గారణముగఁ జెప్పనగును

పాపము + మాట — పాపపు మాట (పు - ము)

అతఁడు + పలికె — అతఁడు వలికె (ప - వ)

మేలు + చేయు — మేలుసేయు (చ - స)

మేన + అత్త — మేనయత్త (అ - య)

ఇట్లే యతిమైత్రీ సంబంధమునకు మఱికొన్ని కారణములు నిరూపింపనగును.

ఆదిలో నీ వడియత్యక్షరమైత్రిలోఁ గతిపయభేదములేయుండి కాలక్రమమునఁ బద్యవాఙ్మయ విస్తృతిచేతను గవుల నిరంకుశత చేతను బహు మతములు బహు భేదము లేర్పడెను. యతిభేదములే కాక ప్రాసభేదములు గూడ నానాఁటికి విస్తరించి యధికసంఖ్యాకము లయ్యె.

ఈ సందర్భములో భీమన 10, అనంతుఁడు 24, మఱి కొందఱు 27 యతిభేదములు చెప్పిరని, తాను బూర్వకవి లక్ష్యములఁ బరిశీలించి యందఱ కెక్కువగా 41 యతిభేదములు విరచించినట్లు చెప్పికొనె నప్పకవి. (అప్ప - 4 - 7, 8)

ఈ లక్షణశిరోమణిలోను రంగరాట్ఛందములోను ఏయే ఛందఃకర్త లెన్నెన్ని యతిభేదములు వచించిరో యా వివరములు దెలుపఁబడినవి. ఈ గ్రంథద్వయమందే కాక యితర ముద్రితాముద్రిత లక్షణగ్రంథములలోఁ జేర్కొనబడిన యతిభేదముల సంఖ్య లీ క్రిందఁ జూపెద.

లక్షణ గ్రంథము	యతుల సంఖ్య
భీమనఛందము	10
కావ్యాలంకార చూడామణి	16 (రంగ)
అనంతుని ఛందము	24
తాతంభట్టు - కవిచింతామణి	15
చిత్రకవి పెద్దన - ల. సా. సంగ్రహం	27
కవిసంజీవని	12 (రంగ)
సులక్షణసారము	39
అప్పకవీయము	41
కూచిమంచి తిమ్మన - సర్వ - ల. సా. సం.	23
రంగరాట్ఛందము	27
కవితాలక్షణసారము	17
ఛందస్సారసంగ్రహము	27 (ల. శి.)
నన్నయభట్టు లక్షణసారము	27 (రంగ)

లక్షణ గ్రంథము	యతుల సంఖ్య
అకాక్కభట్టు	55 (ల. శి.)
లక్షణవిలాసము	26
యతిప్రాసవిలాసము	45
గరళపురీఛందము	50
వీరభూపాలీయము	45
శ్రీధరచ్ఛందము[1]	15 (ల. శి.), 30 (రంగ)
అధర్వణచ్ఛందము	15 (ల శి.), 29 (రంగ)
కవిరాక్షసచ్ఛందము	21 (రంగ)
జయదేవచ్ఛందము	9 (రంగ)
నీలకంఠచ్ఛందము	25 (రంగ)
ఉత్తమగండచ్ఛందము	18 (రంగ)
లక్షణదీపిక (వార్తాకవి)	36

కాలక్రమమున యతిభేదసంఖ్య పెరుగుచువచ్చినమాట నిజమే కాని యప్పకవి తర్వాతివారు పెక్కురు 41 యతులకన్నఁ దక్కువే చెప్పిరి. అర్వాచీనులు సాదృశ్యముగల రెండు మూఁడు యతిభేదముల నొక్క భేదముగానే పరిగణించిరి. అందుచేత యతిసంఖ్య తగినట్లు గానవచ్చునేకాని యతిమైత్రీభేదవిషయములు కొఱతవడలేదు ఒక్క ఋవడిలోనే యప్పకవి చెప్పిన ఋవడి, ఋత్వసంబంధవడి, ఋత్వసామ్యవడి యను మూఁడు భేదముల నొక్కటిగా సంగ్రహించిరి. అట్లు సంగ్రహించిన వారిలో శిరోమణికారుఁడు నొక్కఁడే అప్పకవి చెప్పని క్రొత్తయతులఁజేర్చి మొత్తము 38 యతిభేదములఁ బ్రదర్శించినాఁడు పొత్తపికవి. యతిభేద నిరూపణమునకు మున్నుగ నిట్లు ప్రతిజ్ఞ చేసినాఁడు

'అమర మున్నుగ యతిలక్షణములు నొడివి,
జత పురాతన కవుల సమ్మతులు వ్రాసి
లాక్షణిక దక్షులెల్ల భళాయనంగ
రచనచేసెద యతులేను రామకృష్ణ.' (4-8)

---

1. శ్రీధరచ్ఛందములో 15 యతులని లక్షణశిరోమణి, 30 యతుల రంగయఛందము ఇట్లే తక్కిన వారిపట్ల నెఱుఁగునది.

ఈనాఁడు ఛందోభ్యాసకుల కెల్లర కవశ్యపఠనీయమును సుప్రసిద్ధమును బహుళ ప్రచారము గలదియునగు అప్పకవీయములోని యతిభేదములతో లక్షణశిరోమణిలోని యతిభేదములను సరిపోల్చి పాఠకుల సౌకర్యార్థ మొకపట్టికగా క్రిందఁ జూపుచున్నాను :—

యతుల పట్టిక

ఇందు శిరోమణ్యప్పకవీయ యతిభేదములు సరిపోల్పఁబడును.

లక్షణశిరోమణి	అప్పకవీయము	
1. స్వరయతి (సహజస్వరయతి)	స్వరమైత్రివళి	(1)[1]
	స్వరప్రధానవళి	(2)
2. వర్గయతి	వర్గవళి	(9)
3. సరసయతి	సరసవళి	(25)
4. దేశీయయతి	దేశ్యనిత్యసమాసవిశ్రాంతి	(33)
5. జ్ఞయతి	తద్భవవ్యాజవిశ్రామము	(11)
	విశేషవళి	(12)
6. ఉభయయతి	యుష్మదస్మచ్ఛబ్దయతి	(29)
7. అఖండయతి	——	
8. బిందుయతి	బిందుయతి	(10)
	అనునాసికాక్షరయతి	(14)
9. భిన్నయతి	భిన్నయతి	(20)
	ప్రత్యేకయతి	(19)
10. ప్రాదియతి	ప్రాదియతి	(31)
11. అభేదయతి	అభేదవిరతి	(22)
	అభేదవర్గయతి	(23)
12. వృద్ధియతి	వృద్ధివళి	(7)
13. మకార (బిందు) యతి	మవర్ణవిరామము	(17)

1. ఈ కుండలీకరణములందలి సంఖ్యలు అప్పకవీయములోని యతిభేదక్రమమును సూచించును.

	లక్షణశిరోమణి	అప్పకవీయము	
14.	ప్లుతయతి	కాకుస్వరవళి	(39)
15	నిత్యసమాసయతి	నిత్యసమాసవిశ్రాంతి	(32)
		నిత్యయతి	(34)
16	గూఢస్వరయతి	లుప్తవిసర్గస్వరయతి	(3)
17.	వ్యంజనస్వరయతి.	స్వరప్రధానవడి	(2)
18.	ఋత్వయతి	ఋవళి	(4)
		ఋత్వసంబంధవళి	(5)
		ఋత్వసామ్యవళి	(6)
19	విభాగయతి	విభాగవళి	(36)
20.	కాకుస్వరయతి	కాకుస్వరవళి	(39)
21	సావర్ణయతి	——	
	(బిందుసావర్ణయతి)	అనుస్వారసంబంధయతి	(13)
22	అనుస్వారోష్ఠ్యయతి	——	
23	చుత్వానునాసికయతి	——	
24	ఆదేశయతి	నిత్యసమాసయతి	(32)
25	ప్రాసయతి	ప్రాసయతి	(41)
26.	వికల్పయతి	అంత్యోష్మసంధివడి	(27)
		వికల్పవిరమణము	(28)
27	ప్రభునామయతి	నామాఖండవిశ్రమము	(37)
28	సంయుక్తయతి	సంయుక్తయతి	(26)
29	శకంధుయతి	పరరూపయతి	(30)
30	యణ్వర్ణద్వయయతి	——	
31.	చక్కటియతి	మకారయతి	(16)
32	ఎక్కటియతి	ఏకతరయతి	(21)
33.	పోలికయతి	మువిభక్తియతి	(15)
34.	రివడి	ఋవళి	(4)
		ఋత్వసంబంధవళి	(5)
35	సవర్ణప్రాసయతి	——	
36	అలుక్సమాసయతి	——	
37	ఘుఙ్ యతి	——	
38.	నఞ్సమాసయతి	నిత్యసమాసయతి	(32)

గమనిక - అప్పకవీయమున లేని యతులకు గుర్తు ‘—’ శిరోమణి చెప్పిన యొక యతిలో నప్పకవీయములోని 2, 3 యతిభేదములు అంతర్గతములగును. అప్పకవీయయతుల ప్రక్కనున్న సంఖ్యలు అప్పకవీయ యతిభేదసంఖ్యలం దెలుపును అప్పకవి చెప్పిన - ప్రాణి, ఋజు, ఊష్మ, రాగమసంధి, పంచమావిభక్తి ప్లుతయుగ మిశ్రమభేదములు శిరోమణిలో లేవు

శిరోమణిలోని యతిభేదముల సంగ్రహ వివరణము

1 స్వరయతి[1]

(a) అ ఆ ఐ ఔ । ఇ ఈ ఋ ౠ ఎ ఏ । ఉ ఊ ఒ ఓ ॥

(b) అచ్సంధియందుఁ బరపదాద్యచ్చునకు యతి

ఉ॥ ఇనజుఁడీగి ఖార + తీఖుండు చతురత

2 వర్గయతి

వర్గములలోఁ దొలి నాలుగక్షరములకు మైత్రి -

క ఖ గ ఘ । చ ఛ జ ఝ । ట ఠ డ ఢ । త థ ద ధ । ప ఫ బ భ ॥

3 సరసయతి

అ య హ । న ణ । చ ఛ జ ఝ శ ష స ॥

4 దేశియయతి

స్వరసంధిగల దేశ్యశబ్దములందు స్వరవ్యంజనోభయ యతిమైత్రి. క్రిక్కిఱియు, క్రచ్చఱ, తెమ్మెరలు, మొ. దేశ్యశబ్దములలో నుభయయతి చెల్లును.

5 జ్ఞయతి

(a) జ్ఞ - న జ స. (b) జ్ఞ - క.

---

1. ఇందలి యతిభేదసంఖ్యలు శిరోమణిలోని క్రమమును ననుసరించినవి.

6 ఉభయయతి

యుష్మదస్మచ్ఛబ్దముల స్వరసంధియందు స్వరవ్యంజనోభయయతి యుష్మదవతార, అస్మదాజ్ఞ - ఇట్టి స్వరసంధులందు స్వరవ్యంజనములలో నొకదానికి యతి

7 అఖండయతి

అచ్సంధిలో స్వరముననేకాక సంధి నిలిచిన హల్లునకు యతి

8 బిందుయతి

'ణ - న - మ' లకు బిందుపూర్వకములైన యాయావర్గములలోని తొలి నాలుగక్షరములతో యతి

(a) ణ - ంట, ంఠ, ండ, ంఢ
న - ంత, ంథ, ంద, ంధ.
మ - ంప, ంఫ, ంబ, ంభ

(b) ణ - ంత, ంథ, ంద, ంధ.
న - ంట, ంఠ, ండ, ంఢ.
జ్ఞ - ంత, ంథ, ంద, ంధ.

9 భిన్నయతి

ఇంచుగాగమయతి 'ధరించు' అనుచో రేఫకు 'ధరియించు' అనుచో స్వరమునకు యతి.

ఇట్లే చేతిది, చేతియది యనుచో హల్లునకు నచ్చునకుం గ్రమముగా యతి

10 ప్రాదియతి

ప్రాదియోగముగల శబ్దములం దుభయయతి
ప్రార్థిత (ప్ర + అర్థిత) - ఇందు స్వరవ్యంజనములలో నొకదానికి యతి

11 అభేదయతి

ర ల । ర శ । ల శ । ల డ । శ డ । వ ప బ ॥

12. వృద్ధియతి:

వృద్ధిసంధిగలచోట నుభయస్వరములకు యతి.

లోక + ఏక - లోకైక — ఏ, ఐ లకు యతి.

నాక + ఓక - నాకౌక — ఓ, ఔ లకు యతి.

13. మకారబిందుయతి:

ంయ, ంర, ంల, ంవ — మ.

ంశ, ంష, ంస, ంహ — మ.

బిందుపూర్వకాంతస్థోష్మలకు మకారముతో యతి.

14. ప్లుతయతి:

దూరాహ్వాన, సంశయ, రోదనములందలి ప్లుత దీర్ఘమునకు స్వరయతి.

ఉ॥ ఏమినాస్వామి రా + వే.

15. నిత్యసమాసయతి:

నిత్యసమాసశబ్దములలో సంధ్యక్షరమున కుభయయతి.

నాస్తి, నారాయణ, అనంత, ఏకాంత, జనార్దన, విశ్వామిత్ర ప్రభృతి నిత్య సమాసశబ్దములలో నుభయయతి చెల్లును.

16. గూఢస్వరయతి:

విసర్గసంధిలో అకారముమీఁది విసర్గకు ఓత్వమగుచో గూఢమైన్న అకార మునకు యతి.

ఉ॥ అరయ స్వరవిరామంబు దా + సోఽహమనఁగ.

17. వ్యంజనస్వరయతి:

అచ్సంధియందు హల్లులమీఁద నిలిచిన స్వరమునకే యతి.

ఉ॥ నీ। కాకపివరుతోడి సఖ్య + మర్ఘము.

నీకు + ఆకపి .... సఖ్యము + అర్ఘము.

(అప్పకవి దీనిని స్వరప్రధానవడియని పేర్కొనె)

18 ఋత్వయతి

ఋ - రే - రి । ఋ - ్ర (వక్రుసుడి) । ృ - ృ (వృ - మృ) హే - ృ ।

19 విభాగయతి

విభాగార్థకమగు ఏపి శబ్దముతోడి సంధియం దుభయయతి

ఉ॥ రేండేపి - ఇందు ఏ - డే లకు యతి

20 కాకుస్వరయతి

దీర్ఘాంత సంబోధనయం దుభయయతి

21 సావర్ణయతి

త వర్గ ట వర్గములకు యతి

ఉ॥ డిగ్గిన — + తీర, దక్కె — అక + టా

(త ట వర్గాక్షరముల కుభయరూపము లున్నప్పుడే యీ యతి చెల్లునని యిందలి లక్ష్యములవలన నెఱుఁగవగును)

బిందుసావర్ణయతి -

పూర్ణబిందుపూర్వక 'ట - త' వర్గలకు యతి.

ఉ॥ చం । దాలజా ఇం + టజా.

22 అనుస్వారోష్మయతి

మ - ంశ, ంష, ంస, ంహ.

23 చత్వానునాసికయతి

త్వత్ + చరణ - త్వచ్చరణ (చత్వసంధి) - ఇందలి 'త - చ' లకు యతి
మత్ + మానస - మన్మానస (అనునాసికసంధి) - ఇందు త - మ - నలకు యతి

24 ఆదేశయతి

నాక, ద్వీప, అంతరీపశబ్దములలో ఆదేశసంధియం దుభయయతి.

25. ప్రాసయతి :

యతికిమాఱు ప్రాసాక్షరమైత్రి. ఇది పదగీత సీస లయగ్రాహి ప్రభృతి పద్యములలోఁ జెల్లును.

26. వికల్పయతి :

వర్గహల్లులకు హకారము పరమగుచో ఆ హకారమునకు వర్గచతుర్థమును, అనునాసికములు పరమగుచో నా యా వర్గానునాసికమును వికల్పముగా నగును. అట్టి వికల్పసంధిలో నుభయవ్యంజనములకు యతి.

జగత్ + హిత - జగద్ధిత — ఇందుఁ దకార హకారములకు (ఒక్కదానికి) యతి.

సత్ + మతి - సన్మతి — ఇందుఁ దకార నకారములకు మకారమునకును యతి.

27. ప్రభునామయతి :

వెంగన్న, వెంగన, మంగమ్మ, మంగమ — ఇట్టి అన్న అమ్మ పదములతోడి సంధియం దుభయయతి. అన్నమ్మలు ప్రభు (శ్రేష్ఠ) వాచకములు.

వెంగ + అన్న - వెంగన్న — ఇందు అకార కకారములలో నొక్కదానికి యతి.

28. సంయుక్తయతి :

సంయుక్తాక్షరములలో నేదే నొక్కయక్షరమునకు యతి.

క్ష - ఇది క షల సంయుక్తము. దీనికి క షలలో నొకదానికి యతి చెల్లును.

29. శకంధుయతి :

పరరూప సంధిగల శకంధ్వాదిగణములోని శబ్దములం దుభయయతి.

ఉ॥ శక + అంధు - శకంధు — 'అ - క' లలో నొకదానికి యతి.

వేద + అంత - వేదంత — 'అ - ద' లలో నొకదానికి యతి.

30. యశవర్గద్వయయతి :

య ర ల వ లకు శ ష స హ లకు పరస్పరము యతి.

31 చక్కటియతి

పు ఫు బు భు లకు (శబ్దగత) మకారముతో యతి

(ముని - లోనిది శబ్దగత మకారము)

32. ఎక్కటియతి.

ఏయక్షరమున కాయక్షరమే యతి, మఱొక్కదానితోఁ జెల్లదనుట - అట్టివి 'మ - ర - ల - వ' లు

33 పోలికయతి

విభక్తి మకారమునకు పు-ఫు బు భు లకు యతి

(దైవము, కవిత్వము — ఇందలి ము వర్ణము విభక్తి సంబంధి)

34. రివడి

వ్రుఋవసుడికి 'రి' తో యతి.

ఉ॥ కృతుల — రివడి

కృష్ణ — ము + ద్రింపంగ.

35. సవర్ణప్రాసయతి

ఆయా వర్గములలో ద్వితీయ చతుర్థ వర్ణములకుఁ బ్రాసయతి

ఉ॥ సాధు — నాథ

36. అలుక్సమాసయతి

అలుక్సమాసములో విభక్తి ప్రత్యయస్థానమునందలి యక్షరమున కుభయయతి

ఉ॥ తంతేకాల - ఇది సప్తమ్యలుక్సమాసము విభక్తి ప్రత్యయస్థానమగు 'తే' కు స్వరవ్యంజనములలో నొకటి చెలును

37. ఘఞ్యతి

అప ధాతుపూర్వక ఘఞ్ ప్రత్యయయోగమున 'లాప' అగును అట్టి ఆలాప' శబ్దమునందలి లకారము మీఁది స్వరమునకు యతి.

ఉ॥ అంచిత • కోకిలా + లాప

38. నఞ్సమాసయతి :

అనేక, అనంత — మున్నగు నఞ్సమాసములం దుభయయతి.

శిరోమణి యతిభేద సమీక్ష

తెనుఁగు యతి యక్షరమైత్రిగలది గదా? ఆ యక్షరములు అచ్చులు హల్లులని ద్వివిధములు గాన అచ్చులమైత్రి స్వరమైత్రి యనియు, హల్లులమైత్రి వ్యంజనమైత్రి యనియు వ్యవహృతమగును. హల్లు లచ్చులచేరికచేత నే యుచ్చరింపఁబడుఁ గాన వ్యంజనమైత్రిలో హల్లులకేకాక వానిమీఁది యచ్చులకును యతిమైత్రి పొసఁగవల యును. అరసున్న, నిండుసున్న, విసర్గ యను మూఁటి కుభయాక్షరములని సంజ్ఞ యతిమైత్రిలో వీనికిఁ బ్రసక్తి లేదు. ఒక్క నిండుసున్నకు మాత్రము హల్యోగమునఁ గలదు. పూర్ణబిందుపూర్వక వర్గ వర్ణములు (మొదటి నాల్గు) తత్తద్వర్గానునాసిక ములతోను, దద్బిందుపూర్వకాంతస్థోష్మలు మకారముతోను యతి చెల్లును. అంతేకాని నిండుసున్నకుఁ బ్రత్యేకముగా యతిమైత్రి కవకాశము లేదు.

కొన్ని యచ్చులకు వ్యంజనములతో యతిమైత్రి గలదు. 'అ - య - హ', 'ఋ - రి' — ఇట్టివానిని స్వరవ్యంజనయతులని పేర్కొనవలసియున్నను, లాక్షణికు లిందు మొదటిదానిని స్వరయతులలోను, రెండవదానిని వ్యంజనయతులలోను సంగ్ర హించిరి. ఇవిగాక యచ్సంధిగల కొన్ని (వేదండ, రామాయణ, క్రిక్కిఱియు, రామన - మొ) శబ్దములలో స్వరమునకుఁగాని వ్యంజనమునకుఁగాని యతి గూర్ప వచ్చునుగాన వానిని ఉభయయతులని ఛందోనుశాసకులు పరిగణించిరి.

ఇట్లు స్వర, వ్యంజన, ఉభయ యతులని విభజించి, యందలి యంతర్భేదము లను గ్రమపద్ధతిలోఁ జెప్పిన గొప్పతన మొక యప్పకవికే దక్కినది. మఱి యాతనికి ముందు వెనుకల నే ఛందఃకర్తయు నిట్టి యానుపూర్వితో వింగడింపంగడంగినట్లు గానరాదు. అప్పకవి కనుకరణమనఁదగిన మాదనామాత్యప్రణీత వీరభూపాలీయమున (క్రీ. 18 శతాబ్ది) మాత్ర మీ పరిపాటి పాటింపఁబడియున్నది. అదేమికారణమో ఛందోలక్షణకర్తలు యతివిభజనలో యతిభేదప్రదర్శనలో నీయానుక్రమ్యము నాద రింపరైరి. ఈ లక్షణశిరోమణికారుఁడు సైత మిట్టి లోపమునకు లోనయ్యెనని చెప్పక తప్పదు.

అప్పకవీయ పద్ధతిప్రకారము లక్షణశిరోమణి యతులను నీ క్రింద సమన్వయించి చూపెదను

1 స్వరయతులు —

స్వరయతి (1), వృద్ధియతి (12), గూఢస్వరయతి (16), ఋత్వయతి (18), రివడి (34), వ్యంజనస్వరయతి (17)

2. వ్యంజనయతులు —

వర్గయతి (2), సరసయతి (3), ఙ్ఞయతి (5), బిందుయతి (8), భిన్నయతి (9), అభేదయతి (11), మకారయతి (13), సావర్ణ్యయతి (11), అనుస్వారోష్మ యతి (22), చత్వానునాసికయతి (23), వికల్పయతి (26), సంయుక్తయతి (28), యశవర్గద్వయయతి (30), ఎక్కటియతి (32), పోలికయతి (33), చక్కటి యతి (31)

3 ఉభయయతులు —

దేశియయతి (4), ఉభయయతి (6), అఖండయతి (7), ప్రాదియతి (10), ప్లుతయతి (14), నిత్యసమాసయతి (15), విభాగయతి (19), కాకుస్వరయతి (20), ఆదేశయతి (24), ప్రభునామయతి (27), శకంధుయతి (29), అలుక్సమాసయతి (36), ఘఞ్యతి (37), నఞ్సమాసయతి (38)

4 ప్రాసయతులు —

ప్రాసయతి (25), సవర్ణప్రాసయతి (35).

శిరోమణి ప్రదర్శిత యతిభేదములలో విశేషములు, విలక్షణములు, చర్చనీయములు, వ్యతిక్రమములు ప్రమాదములునగు వాటినిమాత్రము క్రిందఁ బరామర్శించెద

స్వరయతి (1)[1]

స్వరయతిలో నేయే యచ్చులు పరస్పరము చెల్లుబడియగునో పేర్కొని, దాని క్రిందనే,

1, కుండలీకరణములోని యీ సంఖ్యలు ల. శిరోమణి యతులసంఖ్యలఁ దెలుపును.

అవని ధర్మజుఁబోలు స + త్యార్జవమున (సత్య + ఆర్జవము),

ఇనజుఁ డీగి భార + తీశుండు చతురత (భారతీ + ఈశ),

అమలసువర్ణశృంగ ఖుర + మై (ఖురము + ఐ) —

మున్నగు స్వరప్రధానవడి ప్రయోగములఁ బ్రదర్శించెను రమణకవి. స్వరయతి కేవల స్వరముల మైత్రిని దెల్పునది. అచ్సంధిగల శబ్దములందుఁ బరస్వరమునకు యతి స్వరప్రధానవడియని యప్పకవి పేర్కొనెను. అప్పకవి రెండు భేదములుగాఁ జెప్పిన స్వర, స్వరప్రధానయతులను రమణకవి యొక స్వరయతిలోనే సంగ్రహించెను. కాని రెండు భేదములుగా వచించుట సరసము. ఇందొకచిత్రమేమనఁగా స్వరప్రధానవడి విషయమును స్వరయతియందుఁ దొలుత సంగ్రహించి, మరల స్వరప్రధానవడి లక్షణముగల వ్యంజనస్వరవళిని (17) బ్రత్యేక భేదముగాఁ జూపినాఁడు రమణకవి.

‘ ఓ శాకపత్త్రపతీ నీ
శాకపివరుతోడ సఖ్య + మర్ఘ్యము ’ (4 - 231)

అను పద్యము వ్యంజనస్వరయతి కొసఁగిన లక్ష్యము. ‘ నీకు + ఆకపి … సఖ్యము + అర్ఘ్యము ’

ఇం దుభయత్ర పాదాది యతిస్థానములలో స్వరసంధియున్నది. ఏకత్రమాత్రము స్వరసంధియుండి స్వరముతో యతిచేయుట స్వరయతిలోను, నుభయత్రనున్న వ్యంజన స్వరయతిలోను సంగ్రహింపవలెనని శిరోమణి మతమని యూహింపవచ్చును. ఇట్టి వ్యంజన స్వరయతిని సులక్షణసారము సరసస్వరయతి యని నిర్దేశించెను.

గూఢస్వరయతి (16)

దాసః + అహమ్ - దాసోహమ్. ఇందు విసర్గకోత్వమువచ్చి మీఁది యత్తు లోపించును. అట్లు లోపించిన అత్తు గూఢస్వర మనఁదగును. ఇట్టి పట్టున అకార ముతో యతి గూఢస్వరయతి.

ఉ॥ ఐన స్వరవిరామంబు దా + సోహ మనఁగ.

ఈ యతికి లక్ష్యములుగా యశోబ్ధి (యశః + అబ్ధి), అన్యోన్య (అన్య + అన్య), పర + అక్ష) శబ్దము లుదాహృతములు. వీటన్నిటియందును ఓత్వమువచ్చి పదపదాదినున్న అకారమందు గూఢముగానున్నదని యెన్నవలెను. దాసః, యశః —

ఇత్యాదులందుఁ దుదిసకారము (దాసస్, యశస్) ప్రత్యేకముగా నున్నప్పుడు విసర్గ రూపమున నుండును అన్యోన్య, పరోక్షములలో విసర్గ లేదు కాని వ్యాకరణ సూత్రముల సుడాగమము ప్రాప్తించి తుది సకార విసర్గలు సంభవించును దాసోహ ములో ఒ విభక్తి సకారము, యశోబ్ధిలో శబ్దావయవసకారము, అన్యోన్య పరోక్ష ములలో వ్యాకరణసూత్రనిపతిత సకారము అని యిందలి సకార విసర్గల వింగడింప నగును పాణినీయపద్ధతిలో నీ శబ్దాంతముల సకారావస్థితిని జెప్పుచే సంప్రదాయము అనంతుఁడు లక్షణమున 'లుప్తవిసర్గ కోత్వమైన స్వరవిరామంబు' అని వ్రాయుటను సంగ్రహించి యప్పకవి లక్షణమున 'అదంతసాంతములమీఁద అత్తుమొదలనుగల శబ్దమతుకువేళ' అని వ్యాకరణసంప్రదాయమార్గమున నిర్వచించినను యతిపేరు లుప్త విసర్గకస్వరవళియని వచించెను అన్యోన్యాదిశబ్దముల సకారము లేకున్నను గూఢముగా నున్న అకారమునకు యతి చెల్లుబడి యగుటచే దీనికి గూఢస్వరయతి యను పేరు సముచితము

ఇందు మఱొకవిషయము — దాస(స్,ః + అహమ్ - ఇత్యాదులందు విసర్గకు ఓకారమువచ్చును దాసో + అహమ్, అన్యో + అన్య, పరో + అక్ష, (తుది రెంటి యందు సుడాగమము) తరువాత 'ఏఙః పదాంతాదతి' సూత్రముచే 'ఏ - ఓ' ల మీఁది అత్తునకు లోపము (పూర్వరూపము) వచ్చును పై శబ్దములందెల్ల ఓకార మున్నది. ఈ గూఢస్వరయతి ఏ కారముమీఁది అత్తునకును జెల్లవచ్చును కాని లాక్షణికు లెవ్వరును దీనిని స్పృశింపలేదు ఇందుల కొండు రెండు లక్ష్యములు గాన వచ్చెడు

ఆద్యరూపాయ విశ్వక + ర్త్రేఽక్షరాయ. (ఉ. హరివంశ. 3 - 219)

(క ర్త్రే + అక్షరాయ)

అందు ననునాసికములు 'య + రోఽనునాసి

కేఽనునాసికో వా' యని + య ర లకర్గ.

(కవిచింతామణి వికల్పప్రాసము 3 - 70)

[ఇందు మొదటిపాదమున ఓకారముమీఁది గూఢస్వర (అకార) మునకును యతిమైత్రి]

ఈ గూఢస్వరయతిక్రింద నుద్ధరింపఁబడిన రఘునాథయ్య లక్షణదీపికా పద్యములో —

'వినుము ఘోషస్వరములగు వీనియందు (అన్యోన్య - పరోక్ష)
అచ్చులకు హల్లులకు వళులగునటండ్రు'

అని లక్షణము వచింపఁబడినది. అప్పుడిది యుభయ యతిభేదమునకుఁ జెందును. అన్యోన్యశబ్దమునకు విన్నకోట పెద్దన కావ్య - చూడ - లో ఘోషస్వరమునకే (అ) కాక, నకార యకారములకును యతిమైత్రి చూపఁబడినది. శిరోమణికారుని మతమున స్వర సంధిగల శబ్దములందెల్ల అచ్చునకేకాక హల్లునకును యతి గూర్పవచ్చు (ఇది అఖండయతి).

ఋత్వయతి (18)

'గరిమ స్వరరూపమైన ఋకారమునకు
రేఫతోఁగూడ వడి యొనరించిరేని
ఋత్వయతియన నదియొప్పుఁ + గృతులయందు
ఋషిమనోంబుజ మత్త్రిద్వి + రేఫ కృష్ణ' [4 - 233]

ఈ లక్షణమునుబట్టి ఋకార (స్వర) మునకు రేఫతో మైత్రి ఋత్వయతి యనుట విదితమగును. ఋకార రేఫల మైత్రిని జెప్పు రివడి యను యతిభేదము మఱొకటి గలదు.

'ఋత్వమును వట్రువల్ వడి + రీకినిడినఁ,
గృతమహా కవిమతముల + రివడియగును.' (4 - 341)

అని శిరోమణికారుని రివడి లక్షణము.

ఋకారమునకు రేఫ (రి - రీ - రె - రే) తో యతి ఋత్వయతి.

ఋత్వము వట్రువలు రీతో యతి రివడి.

ఈ లక్షణశిరోమణి లక్షణ మస్పష్టము. రెండు భేదము లొకరకముగానే తోఁచుచున్నది.

ప్రాచీన లాక్షణికుల మతమున నీ యతిభేదలక్షణము లిట్లున్నవి :—

అనంతుని ఛందోదర్పణము —

ఋకారస్వరూపయతి — ఋ కు వట్రసుడి, వట్రసుడికి వట్రసుడి, వట్రసుడికి ఇ ఈ ఎ ఏ ఐ యతి చెల్లుననుట.

రీ విరమము — ఋ కు వట్రసుడికి రి వర్ణము యతి (1 - 87 88)

చిత్రకవిపెద్దన ల సా సంగ్రహము —

ఋవడి — ఋ - వట్రసుడి, వట్రసుడి - ఇ ఈ ఎ ఏ లు.

రివడి — ఋత్వము (వట్రసుడి) - రి (1 - 20, 21 పు)

అప్పకవి మూఁడు భేదములుగా వింగడించెను —

ఋవళి — ఋ - వట్రసుడి = రి - రీ - రె - రే

ఋత్వసంబంధవళి — వట్రసుడికి ఇ ఈ ఋ ౠ ఎ ఏ లు

ఋత్వసామ్యవళి — వట్రసుడికి వట్రసుడి (3 - 33 36)

ఇఁక శిరోమణి లక్షణభావము సందిగ్ధము గావుటంజేసి యం దుదాహృత లక్ష్యలక్షణములఁ బరిశీలించి తన్మతమును నిర్ణయింపఁబూనుట సరియైన మార్గమగును

ఉదాహృత లక్ష్యలక్షణములు —

ఋత్వయతి —

4 - 233 ఋత్వ — కృతుల (ఋ - ృ)
ఋషి — రేఫ (ఋ - రే)

4 - 235 ఋగ్యజు — కృష్ణ (ఋ - ృ)
వృష్ణి — స + మృద్ధ (ృ - ృ)
హేమ — ఋషభ (హే - ఋ)

4 - 236 కృతి — ఋక్ష (ృ - ఋ)
కృతి — ఉర + రీకృత (ృ - రీ) ఇది రివడి యని శిరోమణి నిర్దేశించె

4 - 237 ఋత్విజ — విచా + రించి

4 - 238 ఋషి — స్పృహ

4 - 239 ఏ — ఋషులార

రివడి —

4 - 341 కృతుల — రివడి

4 - 343. మృతుల — ఏ
ఋక్ష — కృష్ణ

4 - 344. త్రిలు — ఋషు

4 - 346. కృష్ణ — మ + ర్దింప

4 - 347. రీతి — మృదు

4 - 348. క్రేవ — పృథ్వీ

శిరోమణి చెప్పిన ఋత్వయతి రివడి లక్షణము లొక్కటిగానే తోఁచుచున్నది. ఋ - వత్రసుడి, ఋ - రి మైత్రిగల లక్ష్యములు రెండును జూపట్టుచున్నవి. ఇందలి తక్కిన లక్ష్యముల సూక్ష్మముగాఁ బరిశీలించిన, కేవల ఋకార స్వరమునకు వత్రసుడి తోను 'రి - రే' లతోను మైత్రి ఋత్వయతి, వత్రసుడికి 'రి - రే' లతో మైత్రి రివడి యని పౌత్తపికవి భావముగాఁ జెప్పనగును.

ఈ ఋవడి రివడి లక్షణములలో అనంతుని మతము సయుక్తికము సముచిత మునుగా వచింపవచ్చును.

వ్యంజన యతులు

జ్ఞయతి (5)

'యజ్ఞము - జన్నము, ఆజ్ఞ - ఆన' ఇత్యాదులందుఁ దత్సమములోని జ్ఞకారము తద్భవమున నకారమగును. ఈ తత్సమతద్భవ సంబంధ కారణమున 'జ్ఞ - న' లకు యతి చెల్లును.

'చ ను నిల్ప 'న జ స' లు జ్ఞా కు వడు' అన్నాఁడు శిరోమణికారుఁడు. సంయుక్త యతిచేత జ్ఞకారమునకు జకారమును సరసయతిచేత జ స ల మైత్రినిబట్టి సకారమును యతి చెల్లును.

'న - ణ' లకు సరసయతిచే మైత్రి కలిమినిబట్టి జ్ఞకారమునకు 'న - ణ' లు చెల్లుబడియగును. శిరోమణికర్త జ్ఞాకు ణా చెల్లుట చెప్పలేదు. అతఁడొసఁగిన లక్ష్య ములలోను ణకారములోకి మైత్రిగల ప్రయోగము గానఁబడదు.

మణి శిరోమణి యుద్ధరించిన యనంతుని లక్షణమున ణ న లతోఁ బొందు విరతి యా - జ్ఞప్తి యనఁగ' అనుచోట 'న ణ లతోఁ బొందువిరతి' యను పాఠము చూపఁబడియున్నది

'వెలయుటను దద్భవవ్యాజ విశ్రమమున
జరిగి 'న - ణ' లకు రెంటికి జ్ఞా తనర్చు' (అప్ప 3 - 54)

అని యప్పకవి 'న - ణ' లతో జ్ఞా వడిని బ్రదర్శించె

పౌత్త్రపికవి లక్షణమున వచింపలేదుగాని లక్ష్యములో జ్ఞాకు కాతోడి యతి మైత్రిగల —

'కనువింపై యభిషిక్తుఁడైన విభునా + జ్ఞం గొల్వులోఁ' (4 - 67)

అను అల్లసానిపెద్దనగారి [1]సత్యావధూప్రణయప్రబంధములోని పద్య ముదాహరించెను. ఇది జ్ఞకారమునకు క ఖ గ ఘ లతోడి యతిమైత్రిని దెలుపును

ఈ జ్ఞకారకవర్గమైత్రిని విశేషవళియని పేర్కొని యప్పకవి, 'జ్ఞానికి నుపదేశ విధిఁ బ్ర + కాశముసేయఁగా' (శాంతి 4 - 255) అను తిక్కన భారతప్రయోగమును బ్రదర్శించెను అప్పకవి లక్షణమును దిక్కన లక్ష్యమును శిరోమణికారుఁడు పరిశీలింప లేదేమో ?

ఈ జ్ఞకారవిశేషవడికి అప్పకవియొక ప్రయోగమును, రమణకవియొక లక్ష్యము నొసఁగిరి ఈ యతికిఁ బ్రాచీనార్వాచీన కవిప్రయోగములు గలవు అందుఁ గొన్ని —

కర్మ మధర్మ మ + జ్ఞాన మాగడము (పండితారాధ్యచరిత్ర - పు 284)

జ్ఞానేంద్రియ జ్ఞాన + కళ లొరుపొరుగా (కాశీ 1 - 139)

అ జ్ఞానంబునఁ గడప మిగులఁ + గల్మషమొదవుఁగా (రుక్మాంగ 2 - 68)

---

1 కృష్ణరాయలు సత్యావధూప్రీణనమును సంస్కృతమున రచించినట్లు దెలుపుచున్నది యాముక్తమాల్యద. ఈ తెనుఁగు సత్యావధూప్రణయము సంస్కృత కృతి కనువాదమా, లేక పెద్దన తెనుఁగు కృతికి రాయలది సంస్కృతీకరణమా ? పరిశీలనీయము.

బిందుయతి (8)

పూర్ణబిందు పూర్వక వర్గాక్షరములు తొలి నాలుగింటికి నాయాయి వర్గానునాసికముచె చెల్లుట బిందుయతి ఇయ్యది లాక్షణికు లెల్లరచే నిష్టే యుపదేశింపఁబడినది

దీనిక్రింద శిరోమణికారుఁడు, పాం, దవబలముల + నడచును (ఉద్యోగ), బా ణుని సుంబం + ధుణ (మనుచరిత్ర), అను బిందుపూర్వక ట వర్గ త వర్గములకు వరుసగా న కార ణ కారములతోడి మైత్రిగల ప్రయోగములఁ బ్రదర్శించెను లక్షణమున నీ యతిమైత్రి వచింపఁబడలేదు దీనిని అనునాసికాక్షర యతిపేర వేఱుగాఁ జెప్పనాఁ దప్పకవి బిందుయతి లక్షణములో శిరోమణిలో 'జ ఞ ఙ నప్రసిద్ధములు శబ్దాదులయందలి తక్కిన ణ న మ లు ద న రు మూఁడు' (4 - 108) అని శబాదిలో 'జ ఞ' లుండవని చెప్పఁబడె ణ కారముగూడ శబ్దాదిని గోచరము గాదని యెఱుఁగవలెను జ ఞ ఙ శబ్దాదియందేకాక మఱెందును బ్రత్యేకముగ నుండవు ణకారము శబ్దాది నుండదు గాని యితరత్ర (గుణ, కారణ) వచ్చును

మఱి యిందు జ్ఞా కు బిందు పూర్వక త వర్గ యతి చెల్లుటను బిందుయతి విశేషముగాఁ బేర్కొన్నాఁడు రమణకవి

నం, దన వి + జ్ఞాపింప (వరాహపురాణము)

జ్ఞా వడిలో 'జ్ఞ - న' లు చెల్లును, బిందుయతిలో 'ంద - న' లు చెల్లును తన్మూలమున జ్ఞ - ంద (తవర్గ) చెల్లబడియగును

విర్బిందుయతి విశేషమని యీ క్రింది ప్రయోగము శిరోమణిలోఁ జూపఁబడినది

మా। పాలికి వచ్చిరేని వినుము + మా వనమాలికొ సంగువాఁడ (4 - 118)

(సోమయాజి ఉద్యోగపర్వము)

బిందుపూర్వక పకారమునకు మకారము చెల్లును విర్బిందువునకు యతి పరిపడదు ఈ పద్యము భారతమున మృగ్యము

సావర్ణ్యయతి (21)

శిరోమణిలో నీ యతిలక్షణము చెప్పఁబడలేదు ఆ భాగము లుప్తమయ్యెఁ గావలయు ఇఁక నిచ్చిన లక్ష్యములను వాని సూచనలఁబట్టి యియ్యది 'ట - త' వర్గులకుఁ బరస్పరము యతిమైత్రి నుపదేశించునని యెఱుఁగవగును.

ఇందలి యుదాహృతులు —

డిగ్గిన — తీర (ఆముక్త)

దక్కెఁ — నక + టా (ఉద్యోగ)

బె। ట్టిదుఁడగు — దెప్పర (ద్రోణ)

ప। ట్టికొనఁగ — దెప్పర (ద్రోణ)

దెప్పర — క + డింది (విరాట)

డీకొన — దిక్పతి (నైషధ)

ఈ ప్రయోగములఁ బ్రదర్శించి పొత్తపికవి వాటిక్రింద వచనమున నిట్లు వివరించెను — 'డిగ్గి - దిగ్గి, డక్కెను - దక్కెను, డీకొని - దీకొని' అని యిట్లు రెండు ప్రయోగములా గలవని యందురు. రూఢిపదములు 'డిగ్గి, దక్కెను, డీకొని' యను నివి ప్రశస్తముగా వాడితి

ఎప్పు డుభయరూపములున్నవో యప్పుడు సమయతిగాఁ బాఠమును గ్రహించుటనుమాని (దిగ్గిన - తీర - అని యుండఁదగు దానిని డిగ్గిన - తీర - అను రీతిఁ బాఠమును బరించి) యనవసరముగా 'ట - త' వర్గ సావర్ణ్యయతి సమ్మతించుటేల ?

అప్పకవి ద - డ ల యతిప్రాసమైత్రిని అగ్రాహ్యసంబంధవర్ణంక్రింద నిట్లు నిరసించినాఁడు "ఈ చెప్పిన 'ద - డ లకు పదాదినున్న చతుర్థవర్గ సరళము ఆదేశమైవచ్చునప్పుడు ఆదేశయతిగాఁ జెప్పవచ్చును. అదియుఁగాక ఆ రెంటికిని దాపలించి నెలసున్న లున్నప్పు డనుస్వార సంబంధ యతులుగనుక అటువలెను జెప్ప వచ్చును అదిగలుగఁ జెప్పలేదు గనుక నిదియు సమ్మతముగాదు" (అప్ప 3 - 265)

డాకు దా ఆదేశమై వచ్చునపుడు ఆదేశయతి చెప్పవచ్చునఁట. 'డక్కు - దక్కు' అనురీతి ద్వైరూప్యమున్నప్పు డీ యతి చెప్పవచ్చునన్నమాట ఇట్లు చెప్పికొనుట యనవసరము

పొత్తపికవి చూపిన 'ద - డ' యతి ప్రయోగములు ద్వైరూప్యములు గలవి గాన నిర్ధారకములుగావు కాని నా పరిశీలించిన యీ క్రింది పద్యములలోఁ గేవల 'ట - త' వర్గ యతి ప్రయోగములు గానవచ్చెడు

నూఁయనఁ దీఁటయనఁగఁ గం + టూత (సాంబనిఘంటు - మానవవర్గ 44)

దుర్గ। తండములఁ హార కుం + డములు గాఁగ (రంగారాయచరిత్ర 2-9)
దరహాసమదరి వెం + టనె మరల్చె (యామినీపూర్ణతిలక 5.12)
దర్శనోత్సాహిపతిచపే + టప్రదాయి (హంసవింశతి 2 - 54)

కస్తూరిరంగకవి తన ఛందమున నభేదయతిక్రింద — దకార డకారములకు యతులుమాత్రము చెల్లును (3 - 272) అని వివరించి, దీనజనపారిజాత పా + టించి విన్ను (3 - 273) — అను స్వీయలక్ష్యమొసఁగె. పై సాంబనిఘంటుకర్త యీతఁడే.

రంగకవి యిచ్చిన యితర కవి ప్రయోగములు —
డెబ్బదిరెండు వెల్లువల + దేవరలక్ష్మణు (భాస్కరరామాయణ)
పా। టలరుచి యింక వేఱె యొక + దానికి వచ్చునె (ఆముక్త)
(ఒక + డాలిదవచ్చునె - అని ముద్రణ)

సుకవిజన మనోరంజని[1] చూపిన ప్రయోగములు (150 పుట)
దైవతార్చలపుడు + డాకినీ భూత (భారత - అనుశాసనిక 4 - 17)
(తామసభూత - ముద్రితప్రతి)

ఈ సావర్ణయతిక్రింద బిందుపూర్వక 'ట - త' వర్గముల మొదలి నాలుగక్షరములు చెల్లుబడి యగుటకు బిందు సావర్ణయతి యనుపేర నీ క్రింది మనుచరిత్ర పద్యలక్ష్య మొసఁగఁబడినది.

'చం। దాలంబందు నొకప్పుడుం దఱుగ దిం + టం బాఁడియుఁబ' ఈ లక్ష్యమునే యనుస్వార సంబంధయతిపేర నొసఁగినాఁ డప్పకవి (3 - 59).

ఈ క్రింది యతిమైత్రీవిశేషము గమనింపఁదగినది —

ట - త వర్గ సావర్ణయతి లక్ష్యముల మధ్యలో — 'క వర్గ - త వర్గలకు బిందు సావర్ణయతి' లక్ష్యమని యెత్తిన యారణ్యపర్వములోనిదిగా నీ క్రింది పద్యమదాహృతము.

---

1. చూ. సుకవిజన మనోరంజనము — ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ ప్రచురణ.

పిండి పీచంబుగాఁ బృథివీధరంబులఁ
దంతుసే కాండం + డమున నభర
(ధరంబుల, డంతుసే - ముద్రితప్రతి

'ఔలఁడింగానక చోటు జాం।
గల దేశంబుల మాధురీఘుసృణ కాం + తారాటవీక్షోణులన్' (4-259)

పై పాదమున బిందుపూర్వక 'గ-త' లకు యతి యున్నది ఇట్టియతి యే లాక్షణికుఁడును జెప్పినవాఁడుగాఁడు

అనలీపద్యము ఆరణ్యపర్వమునఁ గానరాదు. ఎందలిదో? 'క-త' వర్గులకు బిందుసావర్ణ్యయతి సమ్మతమగునేని, సమస్త వర్గాక్షరములకు బిందు సావర్ణ్యయతి నంగీకరింపవచ్చు. అందులకుఁ బ్రామాణిక ప్రయోగము లుండవలయుఁగదా?

<u>భిన్నయతి (9)</u>

ఇంచుగాగమముగల శబ్దములలో (క్రియలలో) 'ఇంచు' విరళమైయున్న ప్పుడు (ధరియించు-అనురీతి విడియున్నప్పుడు) ఇత్వమునకు యతి భిన్నయతి, అట్లు విరళము గానప్పుడు (ధరించు-అనురీతి నున్నప్పుడు) వ్యంజనమునకు యతి ఈ పౌత్తపికవి మతమును అప్పకవి మతము నొక్కటే

'ధరించు' లో హల్లునకు, 'ధరియించు' లో నచ్చునకు యతి యని చెప్పకే తెలియఁగలదు కాన నిదియొక యతిభేదముగాఁ జెప్పనక్కఱలేదు 'ధరించు, సుఖించు' ఇత్యాదులందు ఇంచు విరళముగాక సంధించి యున్నప్పుడు స్వరవ్యంజనో భయయతి సమ్మతించువట్లనే యీ యతి వచించుట సప్రయోజనము ఇందు హల్లు యతిచెల్లుటకు లక్ష్యములు ప్రసిద్ధములు

స్వరమైత్రికి లక్ష్యము లనేకములు గలవు —

నందియం। బీరమణీయ కాంతి నుప + మింపఁగ (భార-ఆది 5-151)

శయ। నించు యుధామన్యుఁ + డెఱిఁగి (భార-సౌప్తిక 1-179)

ఏను దియ్యమున న + టించిన (నృసింహ 2-56)

ఏమఁట పాదుకలమఁట గ + ణింపఁగ (భాగవత X ఉ 585)

ఇష్టఫలసిద్ధి దోరహ + త్తించునింతి (పాండురంగ 2-78)

ఈ క్రియ సత్పుత్రకులు చ + రింతురు (ప్రబంధరాజ 688)

లక్షణదీపిక, సులక్షణసారము, రంగయఛందము, గరళపురీఛందము, సుక విజనమనోరంజనము మున్నగు లక్షణగ్రంథములలో ఇంచుగాగమముగల ధాతువులం దుభయయతి చెల్లునని నిరూపితము.

భిన్నయతిలో శిరోమణికారుఁ డప్పకవివలెఁ జెప్పినను, నిత్యసమాసయతి లక్షణములో,

'క్రిక్కిఱింంచెను దిక్కఱింంచెఁ దెమ్మెర ప్రస
రింంచెఁ గట్టెఁడి యలరింంచె ననెడి
శబ్దముల పోల్కిఁగల యన్నిశబ్దములకు
నచ్చు హల్లైన సంధిసేయంగఁ గృతుల
మహిని రంజిల్లు నిత్యసమాసయతులు.' (4-202)

అని యింంమగాగమసంధిలో నుభయయతి నుపదేశింంచె. ఇందలి లక్ష్యములలో నింంచు క్ఛబ్దము ప్రదర్శితముగాదు గాని శిరోమణిలో నితరత్ర స్వరమైత్రి సంఘటితమై యున్నది.

'ఈ రసమూని యన్యుని ర + పింంచుచెడఁగా' (3-220)

ఇంంమగాగమములో నుభయయతి సమ్మతింంచి నిత్యసమాసయతిలోఁ బ్రస్తావింంచి నపుడు భిన్నయతిని బ్రత్యేకభేదముగాఁ దత్పూర్వము వచింంచుటలోఁ బ్రయోజనము శూన్యము.

<u>అభేదయతి (11)</u>

'రలయో ర్లడయో స్తద్వ ల్లళయోశ్శ సయోరపి,
వబయో ర్నణయోశ్చాంతే... స్యా దభేదేన కల్పనమ్'

అని యభేదవర్ణములఁగూర్చిన యభియుక్తోక్తి.

మఱి యందు 'వబయోరభేద' యన్న వాక్య మతిప్రసిద్ధము.

ప్రాచీనలాక్షణికు లొక్క 'వ-బ' మైత్రిని మాత్రమే యభేదయతిలో సంగ్రహింంచిరి. భీమన, విన్నకోట పెద్దన, తాతంభట్టు ఈ యతిభేదమును జెప్పలేదు. అనంతుఁడు 'ప-వ' లకీ యభేదయతి చెప్పినాఁడు. చిత్రకవి ప ఫ బ భ వ లకుఁ జెప్పినాఁడు. ముద్దరాజు రామనయు యతుల వకార ప వర్గ ద్వితయాభేదంబు చెల్లు నన్నాఁడు. అప్పకవి 'వ-బ, ల-డ, ల-ళ' లకు మైత్రి యభేద విరతి క్రిందను, వకార ప వర్గమునకు నభేదవర్గయతిక్రిందను వేర్వేఱ నుపదేశింంచినాఁడు. అప్పకవికి 'ర-ల', 'ద-డ' ల యభేద యతిమైత్రి సమ్మతముగాదు.

శిరోమణికారుఁడు — 'ర-ల ర-ళ, ల-ళ, ల-డ, వ-ప్ఫ(బ) లకు నభేదయతి నిర్దేశించెను లక్షణమున 'వ-ప' లని మాత్రమే యున్నను లక్ష్యములో 'వ-బ' ల మైత్రియుఁ గలదు 'ద-డ' ల మైత్రి వేఱుగా సావర్ణ్యయతిక్రిందఁ బ్రదర్శించెను

ఈ యభేద యతిక్రిందనే ప్రసక్తానుప్రసక్తముగా ల-ళ-డ లయు, ద-డ లయు నభేదప్రాసమైత్రికి లక్ష్యములఁ జూపెను తుదలో 'ఇవి యభేద యతిప్రాస ప్రయోగలక్ష్యము' లని యుటంకించెను ప్రాసభేదములలో నభేదప్రాస ప్రత్యేకముగా వచింపఁబడలేదు.

శిరోమణిలో నభేదప్రాసక్రిందఁ జూపఁబడిన లక్ష్యములందలి శబ్దములనున్న 'ల-ళ-డ-ద' లకు ద్వైరూప్యములు గలవుగాన నయ్యవి నిర్ధారకములు గాఁజాలవు

అభేదప్రాస లక్ష్యములు - వాని పారాంతరములు —

కొడుకును దారును గుఱ్ఱపు, దళములు (దడములు)

చెలువార గళనీల (గలనీల)

తాలిమి వ్రీడ (వ్రీళ)

వెడలెబలరిపుడు కలుషము (వెలలె)

గాండీవధరుని మా, ర్కొండునని (మార్కొండునని) ద్వైరూప్యములేని యభేదప్రాస ప్రయోగములు కాదావిత్కములు కాననగును

<u>అనుస్వారోష్మయతి</u> (22)

శిరోమణి చెప్పిన దీని లక్షణ మస్పష్టము. ఇందలి లక్ష్యములఁబట్టి 'కేవల మనుస్వారమునకు శ ష స హ లకు (ఊష్మములకు) యతి చెల్లునని తెలియు చున్నది (4-265)

బిందుపూర్వకములగు నంతస్థోష్మములకు మకారము యతి చెల్లుట ప్రసిద్ధము దానిని మావడి, మ వర్ణవిరామము అని పేర్కొనిరి లాక్షణికులు పొత్తపికవిగూడ మకారయతిని (13) జెప్పెను

ఈ యనుస్వారోష్మయతి యభూతకల్పన అనుస్వారము ప్రత్యేకముగా నిలువదు, తెలుఁగున వర్గాక్షరములకుఁ బూర్వముననే వచ్చును సంస్కృతమున

నీ యనుస్వారము పరసవర్ణానునాసిక మగును. అనుస్వారమునకు శ ష స హ లు చెల్లననఁగా బిందుపూర్వక వర్గాక్షరములకుఁ గేవలోష్మలు మిత్రములగు నన్నమాట. కవిచూపిన స్వీయలక్ష్యములోని యతిమైత్రి యిది.

శరధి — సం + గత

సర్వ — పం + కజ

హంస — సం + భరిత (4-266)

ఈ యతిస్థితి కుపబలముగా ఛందస్సారసంగ్రహ లక్షణ ముదాహృతము. రామాయణములోనిదని 'సమరాగ్రమ్మున' (4.268) అను పద్యము లక్ష్యముగాఁ జూపఁబడినది. అందు, వ్యాలోల కీలచ్ఛటా । సమరోషోగ్రకషాయి తేక్షణములం బ్రధ్వస్త' అను 3-వ పాదము లో 'స - ంబ్ర' లకు అనుస్వారోష్మ - యతి ఘటితమైయున్నది. ఈ పద్యము భాస్కర రామాయణమున గోచరముగాదు. రామాయణములోనిదని యీ పద్యమునే కవిచింతామణి, ఆంధ్రప్రయోగరత్నాకరము ఉదాహరించెను. ఇది యేరామాయణములోనిదో? బిందు సంబంధయతికి సాహిత్య చింతామణి (కవిచింతామణి) లో లక్ష్యమని యీ పద్యమును ఆం - ప్ర - రత్నాకరము ప్రదర్శించెను. అందలి పాఠము సరిగాలేదు. కవిచింతామణిలో నియ్యది సంయుక్తాక్షరవళికి లక్ష్యముగాఁ జూపబ్డడివి—అందు 3 పాదము 'కీలాంచలో । పమరోషాగ్నికషాయితేక్షణములజ బ్రధ్వస్త' అను పాఠమున్నది. ఇం దిదిసంయుక్తవళియే యగును.

ఎక్కటియతి (32)

ఆదిమలక్షణకవి భీమన మొదలుకొని ఛందఃక ర్తలెల్లరు దీనిని జెప్పిరి. దీనికే యేకతరవళియని పేరిడినాఁ దప్పుకవి. ఎక్కటి యనుశబ్దమునకు అసహాయము, అద్వితీయము, పరాపేక్షలేనిది, రెండవదానితోఁ గలియనిది యను నర్థములు గలవు. ఏ యక్షరమున కా యక్షరమే మైత్రిగలది యెక్కటి యతియగును.

ఎక్కటియతిలో శిరోమణికారుఁడు సంగ్రహించిన యక్షరములు 'మ - ర - ల - వ' లు. లిఖితప్రతిలో నీ పట్టున వర్ణశైథిల్యమున్నది. లక్షణము స్పష్టముగా నిర్వచింపఁబడలేదు. కాని యందే కూర్పఁబడిన యుదాహృతులవలన నయ్యవి 'మ ర ల వ' లని నిర్ధారితమగును. భీమనాది లాక్షణికులు 'మ ర ఱ ళ వ' ల నెక్కటియతి యందుఁ జెప్పిరి.

'మ - ర - ల - వ' లకు నయిత మితరాక్షరములు యతిలోఁ జెల్లుబడి యగు చుండఁగా, నెక్కటియతి వీనిపట్ల నెట్లు సార్థకమగునను సంశయము గలుగుట సహజము అందుల కిట్లు సమాధాన మూహింపనగును మకారమునకుఁ గేవల హల్లు చెల్లదు బిందుపూర్వక ప వర్గాంత స్థోష్మలు మాత్రమే చెల్లును 'ల - శ' లకు 'వ - బ - వ' లకు నభేదము. ఇవిగల శబ్దములందు ద్వైరూప్యము గలదు ప్రాచీన కవిప్రయోగములందు ద్వైరూప్యముగల శబ్దములందే తఱచుగ వీనికి యతి సంఘటితమైయున్నది దీనిని సరిగాఁ బరిశీలించియే యప్పకవి 'ర - ఱ' ల రెంటినే యేకతరయతియందుఁ జేర్కొనెను. అప్పకవి మతమున 'ర - ఱ' ల యతిప్రాసలు రెండు నిషిద్ధములు అర్వాచీనులగు కూచిమంచి తిమ్మన ప్రభృతులు వీటి మైత్రి నంగీకరించిరి శిరోమణికారుఁడు వళిప్రాస ప్రకరణములో 'ర - ఱ' ల మైత్రీ విషయము ప్రస్తావింపఁడయ్యెఁగాని, రేఫఱకార లక్షణ ప్రకరణములో (4 - 521) 'ర - ఱ' ల సాంకర్యము కూడదని, 'ర - ఱ' లు యతిప్రాసశ్లేషలకు విరుద్ధమని హెచ్చరించినాఁడు ఇతఁడీ విషయమున నప్పకవి మతమునాఁడుగా దోఁచెడు

చుత్వానునాసికయతి (23)

'స్తోశ్చునాశ్చుః' అను పాణినీయ సూత్రప్రకారము గలుగు సంధి శ్చుత్వ సంధి యనఁబడును శ్చుత్వయతినే తన లక్షణానుగుణముగ శిరోమణి 'చుత్వయతి' యని పేర్కొన్నది.

యతిభేద నిర్దేశపద్యములో,

> 'సావర్ణ్యములు ననుస్వారోష్మ చుత్వాను
> నాసికాదేశముల్ ప్రాసవిరమ' (4-17, 25)

'శ్చుత్వ' అని పఠించిన ఛందో (గణ) భంగమగును

మత్, భవత్, త్వద్, యుష్మద్, అస్మద్ — ఇత్యాది త వర్గాంతములకు 'చ - జ' లు పరంబగుచో చుత్వము, అనునాసికము పరంబగుచో ననునాసిక మాదేశ మగును

ఈ యతిలో ద్వివిధ సంధులందలి మైత్రి యేకత్ర పొత్తపికవి చెప్పనాఁడు

భవత్ + చరిత్ర - భవచ్చరిత్ర — ఇందుఁ బరంబయిన చకారమునకే కాక గూఢముగానున్న తకారమునకును యతి చేయవచ్చును. ఇట్లె మత్ + మానస -

మన్మానస — లో గూఢముగానున్న తకారమునకు యతి నిలుపవచ్చును.

ఉ॥ తలమె ... త్వ + చ్చరణ
ధాత్రి ... మ + న్మానసాబ్జ (4-271)

ఇందు రెండవదగు ననునాసిక సంధియతి మరల వికల్పయతి (26) లోఁ బ్రదర్శితము. ఇట్టి పునరుక్తి లీ గ్రంథమునఁ గొన్ని పట్టులఁ జూపట్టును.

సంయుక్తయతి (28)

సంయుక్తాక్షరము పాదాదినున్న నందలి యేదేనొక హల్లునకు యతిఁగూర్చినఁ జాలును. అట్లే సంయుక్తము యతిస్థానమున నున్నను నందలి యొకహల్లు పాదాది నున్నఁజాలును. ఇయ్యది సంయుక్తయతిసామాన్యలక్షణము.

పొత్తపికవి 'క్ష, కియ్య, వట్రువ, క్రార, గిలుక' అన్నని సంయుక్తములుగాఁ బేర్కొనెను.

క్షకారము 'క-ష' సంయుక్తము (రక్ష, కియ్య - యకార సంయుక్తము (క్య), వట్రువ - ఋత్వయుతము (కృ) క్రార - రేఫసంయుక్తము (చక్ర), గిలుక - దీనినే వలపలగిలుక యందురు. (అర్క) - ప్రాచీనులు సంస్కృత లేఖనము ననుస రించి సంయుతమున మొదట రేఫయున్నచో నా క్రింది హల్లును మొదటనుంచి దానిప్రక్క (వలపల) రేఫకు మాఱు గిలుక వ్రాయుదురు. ఉ॥ అర్క - అర్క.

సంయుతములో రేఫ తుదినున్నచో దానిని హల్లుక్రిందవ్రాపి క్రారయందురు. క్రార సంయుక్తముగా లిపిలోఁ గనఁబడును. గిలుక పై చూపునకు సంయుతముగాఁ దోఁపదు. అందుచేతనే పొత్తపికవి రెంటిని విడిగాఁ బేర్కొనెను.

ఇందు వట్రువను సంయుక్తమున ననుసంధించుట విచారణీయము. వట్రువ ఋకార స్వరగుణితము. అది సంయుక్తముగాదు. అందుచేతనే 'అమృతము, వికృతి' మున్నగుపట్ల వట్రువకు ముందున్న యక్షరము గురువుగాదు.

అట్లుండ నీకవి వట్రువను సంయుక్తమునఁజేర్చుటకుఁ గారణమి ట్లూహ్యము: ఋకారోచ్చారణమున స్వరవ్యంజన ధర్మములు మిళితములు. ఇందు స్వరోచ్చారణ రేఫోచ్చారణలు గలవు. ఋకారము రేఫద్వయ గర్భితమని సంస్కృతవ్యాకర్తల మతము. ఋకారము రేఫతుల్యముగావ ఋత్వవిశిష్టత (వట్రువసుడి) రేఫవిశిష్టత

(క్రార) వంటిదై సంయుక్తవర్ణముంబోలినదగును సంయుక్తమున నొకహల్లునకు యతిమైత్రియున్నం జాలుంగాన వ్రసుడికి వ్రసుడి (వృష్టి - స + మృద్ధ), వ్రసుడికి రివర్ణము (రీతి - మృదు) యతికిం జెల్లుబడి కాంజొచ్చినది ఈ కారణమునుబట్టి మన కవి వ్రుఁవను సంయుతమున సంగ్రహించియుండనోపు

సంయుక్తయతిలో బహుయతినియతి

ఒక్కపాదమునం బెక్కుయతులుగల పద్యములలో ఆదిలో సంయుక్తమున్నం దర్వాత నం దేహల్లునకు యతి గూర్పంబడునో యాహల్లునకే యా పాదమునం దక్కిన యతిస్థానములలో మైత్రి పాటింపవలయు

ఉదా॥ క్ష్మావలయమంతయుం వి + షాణమున నెత్తుకిటి
+ సత్త్వ మరుదన నొప్పు + సంయుక్తవడి చెడక. (4-298)

ఇది జయభద్రరగడ. దీనికి 3 యతులు పాదాదినున్న సంయుక్తాక్షరమగు 'క్ష్మ' లోని షకారమునకుం బాదమున మూండుచోట్ల యతి చేయంబడినది

బహుయతులు గల పద్యము పాదములో మధ్య యతిస్థానములో నొకచో సంయుక్తముండునేనిం బాదాద్యక్షరమునకు సవర్ణమైన దానినే ముందు వెనుకల యతి స్థానములలో నిలుపవలెను

ఉదా॥ రంపముల ప్రచ్చుగతి + ప్రచ్చెసఖముల రిపును
+ రమ్ము నరసింహుండనం + గ్రాలు సంయుక్తయతి. (4-298)

ఇందు రెండవ నాలవ యతులలో సంయుత మున్నది పాదాది రేఫకు సర్వత్ర యతి ఘటింపంబడినది.

ఈ క్రిందిది బహుయతినియతి భంగము —

క్ష్మావలయమంతయుం వి + షాణమున నెత్తుకిటి
+ మహిమందలపోయ న + క్కజమనుచు నిట్లనక. (4-293)

ఇందు — 'క్ష్మ కు — షా — మ — క' అని వేర్వేఱక్కరములకు యతి చేయంబడినది ఇది దోషము

ఇట్లుపదేశించిన లాక్షణికులే బహుయతినియతిభంగము గావించియున్నారు.

అప్పకవీయమున (4-357) క్రౌంచపదీవృత్తమ్మునఁ జెన్నొ + రఁగఁ బలు కుదురిలఁ + గవివరులెల్లన్. (క్రౌ - ర - గ).

లక్షణశిరోమణిలో రెండెడల నిట్టి యతిభ్రంశము గాననగును.

గజలీల వృత్తము —

మీఁతి గిరిధాత్రి ని + ర్మిత విశ్రమముల గజ + లీల యనఁబరఁగున్.
(43-98)

తరువోజ॥ కరణిఁ జెందును రెండు + గణములమీఁదఁ
+ క్రమునవడి నొప్పఁ + బ్రాసంబు లొనరు. (3-395)

ఇట్టి యతిభ్రంశము ప్రాచీన ప్రామాణిక కవుల గ్రంథములలో నటనటఁ జూపట్టెడు (చూ. ఛందోరీతులు - పుట 270 - 271 ; అప్పకవీయ భావప్రకాశిక - పుట 84, 85)

యశవర్గద్వయయతి (30)

ప్రసిద్ధ ప్రామాణిక లక్షణగ్రంథములలో నెందును నీయతి కానరాదు. అప్పకవి యగ్రాహ్యవర్ణచతుష్టయ వళులక్రింద,

'య ర ల వ లను నీనాల్గును
వరుసం దమలోన వళ్లు + రయమునఁ జెల్లున్
ధర శ ష స హ వర్ణంబులు
సరవి నొకటికొకటి చెల్లు + హరినిభ రేచా.' (అప్ప 3-265)

రేచసంబుద్ధి గలదగుటచే నీ పద్యము భీమన ఛందములోనిదిగాఁ దోఁచును. భీమన చెప్పినవి 10 యతులే. కాన నిది ప్రక్షిప్తము. ప్రాచీన కృతియగుటచే భీమన ఛందములోఁ బ్రక్షిప్తము లనేకములు ప్రవేశించినవి. అందుచేతనే 'వికటకవులు కొన్ని వింతలు కల్పించి, కవిజనాశ్రయమునఁ గలిపినారు' అన్నాఁ డప్పకవి. పై పద్యమున య ర ల వ లకు వేఱుగా శ ష స హ లకు వేఱుగా యతిమైత్రి చెప్పఁ బడినది. కాని శిరోమణికారుని మతమున అంతస్థోష్మములకు పరస్పరము యతిచెల్లును. ఇందు మ యతి (4-188) లక్షణములోఁ బూర్వార్ధము మ యతి, ఉత్తరార్ధము యశ వర్గయతి చెప్పఁబడినది. అట్లే యశవర్గ ద్వయయతి (4-319) లక్షణములోఁ బై మ

యతి లక్షణపద్యమే పునరుక్తమై యందుఁ బూర్వార్ధము యశవర్గయతి, ఉత్తరార్ధము మ యతిగా మార్చి కూర్పఁబడెను ఈ యతిని లక్షణదీపిక (వార్తాకవి), శ్రీధర చ్ఛందము, సులక్షణసారము పేర్కొ-ని లక్ష్యలక్షణముల నొసఁగినవి ప్రసిద్ధ లాక్షణి కుల మతమున య ర ల వ లు యతి చెల్లవు శ ష స లు పరస్పరము చెల్లును హకారముతో నవి చెల్లవు 'య - హ' లు మాత్రము చెల్లును

ఈ విలక్షణ విశ్రమమునకు లక్షణశిరోమణి ప్రదర్శించిన లక్ష్యములలో నొకటి నన్నయది, రెండవది యెఱ్ఱనది అవి యీ క్రిందివి

నన్నయ - (అది 8-232)

'జలరుహనాభ రమ్యగిరి సానువనమ్ముల వేఁటలాడుచుక
సలుపుద మీనిదాఘ సమ + యమ్ముల నీవును నేను నెమ్మిగన్.'

(ల శి 4-322)

రెండవపాదమున 'స - య' లకు యతి కన్పట్టుచున్నది సంశోధిత భారత ముద్రణమున నిట్టి పాఠము కానరాదు అందున్నది — 'సలుపుదమీ నిదాఘ దివ + సమ్ముల' ఇందు సమయతి సహజముగా నున్నది బొత్తపికవి కిట్టి క్రొత్తపాఠమే మూల లభించెనో ?

సంస్కృత భారతములో (అది - 248 అధ్యాయ - 14 శ్లో) నీ సందర్భమున నిట్లున్నది — (ఖాండవవనవిహార ఘట్టము)

'తతః కతిప యాహస్య, బీభత్సుః కృష్ణమబ్రవీత్,
ఉష్ణాని కృష్ణ వర్తంతే, గచ్ఛావో యమునాం ప్రతి'

మూలమునఁ గతిపయాహస్యయని యుండుటనుబట్టి నన్నయ యహశ్శబ్దపర్యాయమగు దివసమునే సంగ్రహించి యుండునని తోఁచెడు.

ప్రాదియతి (10)

ప్రాదిస్వరసంధిలో నుభయయతి చెల్లును ప్ర + అర్థిత - ప్రార్థిత, అభి + ఇష్ట - అభీష్ట — ఇత్యాది ప్రాదిసంధులందు స్వరమునకుఁగాని వ్యంజనమునకుఁగాని యతి వేయవచ్చును ఇందులకు శిరోమణి లక్షణ మిట్లున్నది —

'ప్రాదు లిరువదిలోన నప్యాఙ్జు లనఁగ
వెలయు నుపసర్గ లివి రెండు తెలుఁగుకృతులఁ
జొరవు, మిఁగిలిన వానిపై స్వరములూన
అచ్చులకు హల్లులకుఁ బ్రాదియతులు కృష్ణ.' (4-134)

ప్రాదు లిరువదిలో 'అపి, ఆఙ్' అను రెండు తెలుఁగునఁ జొరవన్నాఁడు పై లక్షణములో మనకవి. తదుపరి భీమనానంత పెద్దనల లక్షణముల నుద్ధరించి, వాటి తుదలో "భీమన్నగారు ఇరువది ఉపసర్గలకు నుపరిస్వరయుక్తమైన నుభయముఁ జెల్లునన్నారు. అనంతన్నగారు పెద్దన్నగారు 'పరా, ఆఙ్, అపి' యనఁబడు ఈ మూఁడు ఉపసర్గలు తెలుఁగునఁ జొరవు; మిఁగిలిన 17 ఉపసర్గలుఁ జెల్లునన్నారు గాఁబట్టి ... 17 ఉపసర్గలకు ... మహాకవి ప్రయోగములు వివరంబులుగాఁ దెలియ లక్ష్యంబులు వ్రాసెద" (4-140) అని వ్రాసి ప్రయోగములఁ బ్రదర్శించెను. పొత్తపి కవి పేర్కొన్నట్లు ఉపసర్గలలో దేనిని భీమన నిషేధింపలేదు. విన్నకోటపెద్దన అప్యాఙ్ నిరూపణ మప్రసిద్ధమని రెంటిని నిషేధించినాఁడు. అనంతుఁడు, చిత్రకవి పెద్దన, వీరిననుసరించి యప్పకవి పరాఙపులు మూఁడు తెలుఁగునఁ జొరవన్నారు. శిరోమణికారుఁడు తొలుత స్వీయలక్షణమున రెంటినిగాదని, తరువాత ననంతాదుల మతము నవలంబించి మూఁటిని ద్రోసిరాజనెను. ఈ యభిప్రాయ పరిణామము వ్యతిక్రమముగానున్నది. తొలుత రెండనడమేమి? తరువాత మూఁటిని గాదనడమేమి? ఇది పూర్వోత్తరస్వవచో వ్యాఘాతము. ఏది యెట్లున్నను శిరోమణికారుఁడు 17 ఉపసర్గలకే లక్ష్యములఁ జూపెను. పరా, ఆఙ్, అపి - ఇవి తత్సమాంధ్రభాషలోఁ బ్రవేశింపవని కొందఱ లాక్షణికుల మతము. రంగకవి 20 ఉపసర్గలకు లక్ష్యముల నొసఁగెను.

పరాక్రమము (పరా + ఆక్రమము), పరేత (పరా + ఇత) — అనుశబ్దములలో 'పరా', అప్యయ (అపి + అయ) అనుచో 'అపి' అను ఉపసర్గలు గలవు. విన్నకోట పెద్దన 'పరేత'ను రంగకవి 'అప్యయము' నుదాహరించిరి. ఇఁక మిగిలినది 'ఆఙ్' అన్నది. దీనికి స్వరము పరంబగుచో ఙకారలోపమగును. (ఆఙ్ + ఉదక - ఆ + ఉదక - ఓదక). సంధిలో వ్యంజనము నిలువదు, గానఁ బ్రాద్యుభయయతికి నవకాశములేదు.

శిరోమణి చూపిన ప్రాదిశబ్దములు —

ప్రాపించు (ప్ర), సముల్లసన (సమ్), అనురాగ (అను), సుమహత్ (సు), నిరాస (నిర్), నిరతిశయ (నిర్), దురంత (దుర్), అభీప్సిత (అభి), ఉపాంత (ఉప), ఉపేంద్ర (ఉప , పరాక్రమ (పరా), ఆకలిత (ఆఙ్), వ్యవసాయ (అవ), ఉదగ్ర (ఉద), వ్యపగత (వి), అత్యంత (అతి) — ఇందు 14 ఉపసర్గలకే లక్ష్యము లున్నవి అప్పుడు 'ప్రతి, పరి, అధి, ని, అపి, అప' అను 6 ఉపసర్గలకు లక్ష్యములు లుప్తములని యెన్నవలెను స్వీయలక్ష్యములలో (4-136) 'అప'కు 'అపాస్త' అను నుదాహృతియున్నది అట్లేని ఉపసర్గవింశతికి నుదాహరణము లున్నవన్నట్లగును పరాజపుల నిషేధించియు పరాజులకు లక్ష్యము లొసంగుటలో శిరొమణికారుని భావ మేమో వింతగా నున్నదనక తప్పదు

శిరోమణి ప్రదర్శించిన లక్ష్యములలో హల్లునకో యచ్చునకో యొకదానికి యతి యున్నదిగాని ప్రత్యుపసర్గకు స్వరవ్యంజనయతులు చెల్లుటకు రెండేసి యుదాహృతులం జూపి యుండవలసినది ఈ గ్రంథమున నట్టి క్రమపద్ధతి యిటనేకాక యన్యత్రఁగూడఁ బాటింపఁబడలేదు

ఇఁక రమణకవిచూపిన ప్రాదియతిలక్ష్యములలోఁ గతిపయవ్యతిక్రమములు —

అరుదుగఁ బతి పిల్వఁగనిన + యనురాగము (ల శి 4-143) — ఇది ప్రాది యతి కాఁజాలదు 'అను' అను నుపసర్గయున్నది గాని దానిపై స్వర మతుకలేదు 'అన్వర్థ (అను + అర్థ), అన్వీక్షణ (అను + ఈక్షణ)' అనురీతిఁ బ్రాదిస్వరసంధి యతిస్థానమున రావలయును — ఇం దట్టి సంధిలేదు కాన నియ్యది యుదాహార్యము కానేరదు మఱి ప్రాదియతులకుఁ గవి తొలుత వ్రాసిన స్వీయలక్ష్యములలోఁగూడ 'అమిత సద్భోగమౌని మ + నోనురాగ' (ల శి 4-136) అనుచోటఁగూడ నీ దోషమే కలదు అందున్నది గూఢస్వరయతిగాని ప్రాదియతిగాదు ఇది కవిప్రమాద మనక తప్పదు ఇట్టివే మఱికొన్ని —

సుమహ దుపాశ్రయా ప్రమద + శోషిత (4-144) — ఇదియుఁ బ్రాదియతి గాదు సూక్తి (సు + ఉక్తి), స్వస్తి (సు + అస్తి) వంటి స్వరసంధిగలవి యుదాహార్యములు

ని॰ దాసంబగుఁ బాయనురగ + రక్షోభయముఙ (4-145)

'నిర్ + అస - నిరాస' — ఈ ప్రాది స్వరసంధిలో వ్యంజనమైత్రి గూర్పఁబడినది — ఇది సమీచీనమైనలక్ష్యము. కాని దీనితరువాతఁ జూపఁబడిన

'నిరతిశయ దుఃఖభారంబు + నిస్తరింప' (4-146) అను లక్ష్యములో ప్రాది యతి కుదురదు. నిరతిశయలోని (నిర్ + అతిశయ) రేఫకో అకారమునకో యతి యున్ననే ప్రాదియతి యగును.

ప్రాదులు పూర్వమునను౦డి వానికచ్చుపరంబయి కలసిన సంధులందే యుభయ యతి ప్రాదియతిగా లాక్షణికులు పేర్కొనిరి. అధీశ (అధి + ఈశ) = అనురీతిఁ బ్రాదులు పూర్వముననున్నను, వృషభాధిప (వృషభ + అధిప) — అనురీతిఁ బరమున నున్నను నుభయమునకు యతిచెల్లుట ప్రాదియతి యగునని తాతంభట్టకవిచింతామణి లక్ష్యలక్షణములు నిరూపించెడు.

'ధాత్రిఁ బ్రాదియోగ మాత్రంబు గలిగిన
నుభయమును రచింప నొనరు యతికి
సాతిరిక్త భక్తి + శక్రసేవిత కమ
లాలయా నివాస + లక్ష్యమిదియ.' (కవిచింతామణి 3-15)

ఇందు 'సాతిరిక్త' (స + అతిరిక్త), శబ్దములో 'అతి' యను నుపసర్గ పరముననున్నది. పూర్వముననున్ననే ప్రాదియతియని పరముననున్న (వృషభాధిప - అనుచోట) ప్రాదియతిగాక నిత్యసమాస విశ్రాంతిలో నుపసర్గసంధి కుభయయతియని యప్పకవిగారి యభిప్రాయము. పూర్వాపరములలో నెందున్నను బ్రాదియతియని పరిగణించుటయే యుక్తియుక్తము.

నిత్యసమాసయతి (15)

పదద్వయవిభాగము స్పష్టముగాఁ దోఁపని సమాసమధ్య స్వరసంధ్యక్షరమున కుభయయతి నిత్యసమాసయతి యగును. నారాయణ (నార - అయన), రసాయన (రస - అయన), జనార్దన (జన - అర్దన) ఇత్యాది సమాసములందుఁ బదద్వయ విభాగమున్నదని తోఁపదు. ఇవి నిత్యసమాసములు ఇట్టివానియం దుభయయతి చెల్లుబడియగును.

శిరోమణికారుఁడు సంస్కృత సమాసములనేకాక యిందు — ఏపఱ, రూపఱ' ఉక్కఱ, క్రికిఱియు, తెమ్మెర, కట్టిఁడి— మున్నగు దేశ్యసమాసముల సంగ్రహించెను

వీటిని లాక్షణికులు దేశ్యనిత్యసమాసయతి, దేశీయయతియనుపేర వేఱుగాఁజూపిరి శిరోమణికర్త కూడ దేశీయయతిని ప్రత్యేకముగాఁ బ్రదర్శించియున్నాఁడు అందు పైతము తెమ్మెర, క్రచ్చఱ, ఏపఱ, క్రిక్కిఱియు మున్నగు దేశ్యశబ్దముల సంగ్రహించి యున్నాఁడు నిత్యసమాసయతియందు దేశీయయతినేకాక 'మఱియుఁ బ్రభునామ నిత్యసమాసయతు లొక్కవిధంబుననుండు' (ల శి 4-203) నని ప్రభుయతినిగూడ నిందుఁ గలిపినాఁడు అనంతుఁడు చెప్పిన నిత్యయతిని (క్రూరకర్ముఁడేని - ఏనిశబ్ద సంధి కుభయయతి) ఇందే సంగ్రహించినాఁడు (ల శి 4 208)

చేతిది (చేతి + అది) — అప్పకవి మతమునఁ బ్రత్యేకయతి అనంతుని మతమున భిన్నయతి — 'చేతిది' యనుచో హల్లునకు, 'చేతియది' యనువో నచ్చు నకు యతి చేయవచ్చునని యనంతాప్పకవుల లక్షణములు

'చేతిది' అనుశబ్దమును నిందుఁజేర్చుటచే శిరోమణికారునికి నిత్యసమాసోభయ యతి సమ్మతమని తెల్లమగును అట్లే 'క్రిక్కిఱించు, ధిక్కరించు, ప్రసరించు, అలరించు' అను నిందుగాగమక్రియలనుగూడ నిందే పరిగ్రహించెను. వీనికి రమణ కవి భిన్నయతియందు స్వరమైత్రినిమాత్రమే వచించెను మఱి యింనుభయయతి నుపదేశించెను ప్రసరించువంటివి భిన్నయతి యనుకొన్నచో వ్యంజనమునకును, నిత్యసమాసయతి యనుకొన్నచో స్వరవ్యంజనోభయమునకును యతి గూర్పవచ్చునని శిరోమణికారుని యభిప్రాయమని యేర్పడును ఈ పద్ధతి వింతగనున్నది

నిత్యసమాసయతిని వేఱుగా వింగడించియున్నను రమణకవి అనంత, నాస్తి శబ్దముల నిందుఁగూడఁ జేర్కొనెను ఇట్టి పౌనరుక్త్యవ్యతిక్రమపద్ధతి యీ శిరోమణి కారునికి సహజమయి కానవచ్చుచున్నది.

శిరోమణి ప్రదర్శించిన నిత్యసమాసయతి శబ్దములు — నాస్తి, నారాయణ, అనంత, రత్నాకర, ఆపోశన, వాతాయన, రామాయణ, పరాయణ, శుద్ధాంత, ఏకాంత, రసాయన, జనార్దన, విశ్వామిత్ర,

ఏపఱ, ఉక్కఱ, రూపఱ, చూపఱ, కాపది, క్రిక్కిఱించె, ధిక్కరించె, తెమ్మెర, ప్రసరించె, కట్టెఁడి, అలరించె, చెన్నక్క, చెన్నక, చేతిది, పిన్నది, కర్ముఁడేని, తలఁచెనేని — ఇందు నిత్యసమాసములేకాక, యితర యతిభేదములలోని శబ్దములు గూడ సంగ్రహింపఁబడి కలగాపులగమయ్యెను.

శకంధుయతి (29)

పరరూపసంధిగల శకంధ్వాదిగణ పఠితశబ్దముల కుభయయతి చెల్లును. దీనినే పరరూపయతియని పేర్కొనె నప్పకవి.

శిరోమణి లక్షణములో ద్వీపాంతరీప ప్రతీప నాక నారికేళాది శబ్దములు శకంధు సంజ్ఞకములుగా వచింపఁబడినవి. ఈ నిర్దేశము సరిగాదు. ద్వీపాదులు శకంధ్వాదులఁ బఠితములుగావు. 'ద్వ్యంతరుపసర్గేభ్యోపఈః' త్తనుపాణిని సూత్రముచే (ద్వి + అప్ - ద్వి + ఈప్ - ద్వీప) అప్పులోని అకారమునకు ఈకార మాదేశమయ్యెను. ఆదేశయతి క్రింద శిరోమణి ద్వీపశబ్దమును బేర్కొన్నది. నాక, నారికేళ శబ్దములు నిత్యసమాస యతులగును.

శిరోమణి యుద్ధరించిన లింగమగుంట రామన్నగారి లక్షణసారములోని 'అరయశకంధు...' (4-306) పద్యములో నాక ద్వీప నారికేళ శబ్దము లన్వితములు నిత్యసమాసములని వచింపఁబడెను. ఈ రామన్నపద్యము కవిచింతామణిలో అఖండ స్వరవళిక్రిందఁ దాతంభట్టీయముగా నొసఁగఁబడియున్నది.

దేశియయతి (4)

క్రచ్చఱ, తెమ్మెరలు, క్రిక్కిఱియు మున్నగు దేశ్యపదములలోని సంధ్యక్షర ముల కుభయయతి చెల్లును. శిరోమణికారుఁ డిట్టి పదద్వయవిభాగములేని 'మక్కువ, ఎక్కటి, చక్కటి' మున్నగు దేశ్యశబ్దములందును హల్లులమీఁది యచ్చులకు నచ్చుపు టచ్చులతో యతి చేయవచ్చునని లక్షణము రచించె. అందుల కాతఁ డొసఁగిన కొన్ని యుదాహరణము లివి —

'అళులకెంతయుఁ బ్రియము నె + త్తమ్ములనఁగ
ఈశ్వరుఁడు మౌళిఁదాల్చెఁ గ్రొ + న్నెల ననంగ' (ల. శి. 4-56)

'నెత్తమ్ములు, క్రొన్నెల' అను శబ్దములలో సంధులుగలవుగాని యవి స్వర సంధులుగావు. కాన కేవలస్వరమైత్రి కాస్కారములేదు. శిరోమణికారుని మతమున 'అళుల — నె + త్తమ్ము' లనుచోట తకారముమీఁది అకారమునకుఁ బాదాది అకార మునకు యతి చెల్లును. ఇట్టి యతి నాయెఱిఁగిన లక్షణగ్రంథములలో నెందును గానరాదు. ఇదియొక యపలక్షణ యతిమైత్రి. ఇది యిటులుండ,

'ఓషధీశార్క నేత్ర భా+సురచరిత్ర' (4-53) అను నుదాహృతి మఱెంతో విలక్షణమైనది 'భాసుర' లోని సవర్ణముమీఁది ఉత్వమునకు ఓతో యతి, ఇందు సంధిలేదు మఱి దేశ్యశబ్దమునుగాదు రమణకవి భావమేమో?

ఈ యతి నంగీకరించినచో స్వరసంధి లేకున్నను నెట్టి శబ్దమందేని హల్లు మీఁది స్వరమునకుమాత్రము యతి చేయవచ్చుననుటలో నభ్యంతరముండదు పౌత్తపి కవి స్వీయలక్ష్యమొసఁగెనేకాని దీని కితరకవిలక్ష్యము చూపలేదు అట్టి లక్ష్యము గగనకుసుమప్రాయమని యెన్నునది.

ప్లుతయతి (14) — కాకుస్వరయతి (20)

దూరాహ్వాన, సంగీత, సంశయ, రోదనములం దుచ్చరింపఁబడు వర్ణోచ్చార ణము ప్లుతమనఁబడును ఇది దీర్ఘాంతము, త్రిమాత్రాకాలికము ఇట్టి ప్లుతాక్షరమున కుభయయతి చెల్లును పౌత్తపికవి ప్లుతస్వరమున సంగీతమువినా తక్కినవిమాత్రమె సాహిత్యసంబంధులని స్పష్టపఱచెను.

కాకుస్వరయతి సంబోధనాంతపద మయ్యును దీర్ఘవర్ణంబై స్వరముగాఁ గాన్పించునది యని పౌత్తపికవి వివరణము (4-245) మఱి యుందే యుద్ధరింపఁబడిన యనంతుని లక్షణప్రకారము ప్రశ్నాకలితదీర్ఘము గూడఁ గాకుస్వరమే (4-249). ఈ కాకుస్వరప్లుతయతులు రెండు వేర్వేఱఁజెప్పినను ఒక్కొక్కచిక్కున ఈ కాకుస్వర యతియు ప్లుతయతియు ఒక్కతీరుగాఁ గానఁబడునని శిరోమణికారుని సమీక్ష (4-253). ఇట్టి సమీక్షావచనము ప్లుతయతిక్రిందను గలదు (4-201).

లాక్షణికులలోఁ గొందఱు ప్లుతయతిని, గొందఱు కాకుస్వరయతిని, మఱికొంద ఱీ రెంటిని రెండుభేదములుగాను జెప్పిరి కాకుస్వరమే ప్లుతస్వరమగును పరిశీ లింపఁగా రెండునొక్కటే 'అదికాకుస్వరంబు ప్లుతవశీయునగు' నన్నాఁడప్పకవి. (3-241)

ఇది రెండుభేదములుగాఁ జెప్పుటకన్న నొక్కటిగాఁ బరిగణించుటే సముచితము.

అలుక్సమాసయతి (36)

సప్తమ్యలుక్సమాసములలో విభక్తి ప్రత్యయస్థానమందలి వర్ణమున కుభయ యతి చెల్లునని శిరోమణి. ఇది సంస్కృత (తత్సమ) సమాసవిషయము. 'కంఠ-

కాల' శబ్దములు సమసించినపుడు 'కంఠేకాల' అని యలుక్సమాసమగును. 'కంఠే' సప్తమీవిభక్తి. ఇందు స్వరవ్యంజనములకు యతిచెల్లును.

స్వరముతోడి మైత్రికి పౌత్తపికవి స్వీయలక్ష్యము మాత్రమే కలదు.

'కం। శేకాల సహాయుఁడని సు + రేశ్వర' (ల. శి. 4-362)

వ్యంజనమైత్రికి స్వీయలక్ష్యముతో రా. పాం. లక్ష్యమును జూపఁబడినది.

'పా। ఔకృతగిరిరాడపత్యు + నకు' (రా. పాం, ల. శి. 4-363)

స్వరమైత్రి కితర లక్ష్యములు మృగ్యములు.

ఈ శిరోమణి లక్షణమునుబట్టి 'అంతేవాస, పంకేరుహ, నీరేజ, ఖేచర, వనేచర' ఇత్యాదులందు నీ యలుక్సమాసయతి చెల్లునని యూహయనగును. ఇది శిరోమణి ప్రోక్త నూతనయతిభేదము.

ఘఞ్ యతి (37)

లపధాతువునకు (లప - వ్యక్తాయాం వాచి - ధాతుపాఠము) ఘఞ్ ప్రత్యయ యోగమున 'లాప' అను రూపము కలుగును. భావార్థక ఘఞ్ ప్రత్యయము పరమగు నేని అకారోపధకధాతువులకు బహుళముగా నుపధాదీర్ఘముచ్చును.

ఉ॥ లప్ - లాప ; ఆఙ్ + లాప - ఆలాప.

ఈ లాపశబ్దమందు అకారముమీఁది ఆకారమునకును యతి చేయవచ్చునని యీ ఘఞ్ యతి సమ్మతించుచున్నది.

కలా। లాపములఁగా సుఖంబడుఁగ + నాఁటిఁడొచ్చి (ల. శి. 4-366)

అచ్చుతోడి మైత్రియే విశేషము. హల్మైత్రి సహజము.

ఇందుల కాముక్తమాల్యదాది ప్రయోగములు చూపఁబడియె.

లాపశబ్దమందువలె ఘఞ్ ప్రత్యయయుక్తశబ్దములకెల్ల (పాక, భాగ, రాగ, విశ్రామ - మొ॥) ఈ ఘఞ్యతి చెల్లుబడి కాఁదగును. కాని లాక్షణికులు వచింపలేదు.

ఘఞ్యతి నన్నయభట్ట లక్షణసారము, అథర్వణచ్ఛందము, కవిరాక్షస చ్ఛందము అనువానిలో వచింపఁబడినట్లు రంగయఛందము దెలుపుచున్నది. గణప వరపు వేంకటకవి యాంధ్రప్రయోగరత్నాకరములో నీ ఘఞ్యతి చెప్పఁబడియున్నది.

అఖండయతి (7)

అఖండయతి యననేమో లక్షణమున స్పష్టపఱుపలేదు లక్షణశిరోమణి ఈ యతి ప్రారంభలక్షణపద్యమున — 'ఉక్కఱ, క్రచ్చఱ, ఓలమాన, గ్రక్కదల, తెమ్మెర, నారాయణ, నాక, లోకైక' అను శబ్దములలో వ్రాళ్లపై స్వరమునకు మైత్రి యిడుట యఖండయతియని వచింపఁబడెను

కాని అఖండయతి లక్షణస్వరూప మిట్లుండును — అచ్సంధిగల శబ్దములందు స్వరప్రధానవడియే పాటింపవలసియుండఁగా, ఆ శబ్దద్వయమేళనమును అఖండముగా (ఏకముగా) భావించి సంధిస్థలమున విలిచియున్న వ్యంజనాక్షరమునకే యతిగూర్చుట యఖండయతి యనఁబడును ఇందు చేయుటకే యభ్యంతరములేదు.

అఖండవడి నప్పకవ్యాదులు నిరసించిరి ఏలయన నఖండవడి సమ్మతించినచో స్వరసంధిగల సంస్కృతాంధ్రశబ్దములందెల్ల స్వరములకేకాక వ్యంజనములకును యతి సంగతమగును. నీ విచ్చితి (నీవు + ఇచ్చితి), వంశాబ్ధి (వంశ + అబ్ధి) మున్నగు తెలుఁగు సంస్కృత స్వరసంధులందెల్ల వ్యంజన యతిమైత్రియు నంగీకర్తవ్యమే యగును ఇది యంత రమ్యముగాఁ దోఁపదు ఇట్టి యతివ్యాప్తి నరికట్టి కతిపయ శబ్దములకే దీనిఁ బరిమితము చేయఁదలఁచి యుభయయతి భేదము లనంతాదులచే నుపదేశింపఁబడెను

అఖండవడి యొక్కటి చెప్పినచో నుభయవళు లన్నియు నందే గతార్థమగును కాని కొందఱు ఛందఃకర్త లుభయవళీ భేదాలగు ప్రాదిశకంధు ప్రభునామ నిత్యసమాసాదులఁ జెప్పుచు వాటిలో నఖండవడినిగూడ నుడివిరి

అఖండవడిని జెప్పినవారు భీమకవి, చిత్రకవిపెద్దన, అథర్వణుఁడు, ముద్దరాజు రామన, లింగమగుంటతిమ్మన, రఘునాథయ్య, పొత్తపిరమణకవి, కూచిమంచితిమ్మన, నైషధముతిమ్మకవి, రంగకవి, ఓరుగంటిరామకవి, కూచిమంచి వేంకట్రాయకవి మున్నగువారు

శిరోమణిలో అఖండవడినిగూర్చిన పరామర్శ కొంతగలదు 'అవి (అఖండ యతులు) కొందఱు మెచ్చరు మే। లవునని కృతులందు సుకవులయ్యె యెడలఁ । దివిరి రచించిరి' (4.88) అని వచించి

'ఈయఖండయతి మహితబుద్ధిఁదెలియని
వారు చెల్లదనుట కారణమునఁ
జతురబుద్ధిఁదెలియ సమ్మతుల్ వ్రాయుదు
నిచ్చసుకవివరుల మెచ్చుగాఁగ' (4-89)

అని విమర్శించి కవుల లక్ష్యములఁ బెక్కింటిని వ్రాసెను. అందుఁ గొన్ని పౌత్తపికవి మతప్రకారమే యాతఁడు చెప్పిన యితర యతులకుఁ జెందును.

ఈ క్రింది పట్టికలో శిరోమణికారుఁడు చూపిన లక్ష్యములలోని అఖండవడి శబ్దములను వరుసగవ్రాసి, యందెయ్యవి యతని మతమున నఖండపడులగునో యెయ్యవి యితర భేదములకుఁ జెందునో యా వివరములు సూచింపఁబడును.

పద్యసంఖ్య	అఖండవడిశబ్దము	దేనితో మైత్రి	యతిపేరు
4-90	అక్కఱ	అచ్చు	దేశీయ
91	క్రచ్చఱ	అచ్చు	దేశీయ
92	ఓలమాస	హల్లు	దేశీయ
93	గ్రక్కదల	,,	దేశీయ
94	తెమ్మెరలు	,,	దేశీయ
95	నారాయణ	,,	నిత్యసమాస
96	నాక	,,	ఆదేశ
97	లోకైక	,,	వృద్ధిలో అఖండ
98	అనేక	,,	నఞ్ సమాస
99	చూచూచుందెద	,,	అఖండ
100	కృశాంగ	,,	అఖండ
101	ఏమన్న	,,	అఖండ
102	సత్యమిది	,,	అఖండ
103	అశ్వత్థామలకే	,,	అఖండ
104	దివిజారి	,,	అఖండ
105	పీలోవికి - విచ్చెద	,,	అఖండ
106	యథోచిత	,,	అఖండ

దేశీయాది యతులం దుదాహరించిన అక్కఱాదుల నఖండయతిలోఁ జెప్పుట పరస్పర వ్యాఘాతమగును

అఖండవడిగూర్చిన ప్రయోగములు భారతమునఁ బెక్కులు గానవచ్చెడు కాని కవిత్రయ మఖండవడిని బ్రయోగింపదను దృఢాభిప్రాయముగల లాక్షణికులుమాత్రము వాటికెల్ల అఖండవడిలేని పాఠములఁ బరింతురు. అప్పకవి యట్లే పాఠాంతరములఁ బ్రదర్శించెను (చూ అప్ప - 3 ఆ - 202 - 212)

కూచిమంచి తిమ్మకవియు అఖండవడిని వడిభేదములలోఁ జేర్కొని లక్ష్యములఁ బ్రదర్శించి, 'ఇట్టి ప్రయోగములు గలవుగాని అఖండ యతికిఁద్రికవుల ప్రయోగములు లేవుగనుక ఇది సుప్రయోగముగా' దని విమర్శించెను (చూ స ల సా సంగ్రహము - మంజువాణీప్రతి - పుట 111) పై వాక్య మీరీతి నిటీవలి అకాడెమీ ముద్రితప్రతిలో లేదు. అం దిట్లున్నది 'ఈలాంటి ప్రయోగాలు అడకాడకుగలవు. కాని మహాకవి ప్రయోగాలులేవు' (అకాడెమీప్రతి - 2 - 125)

> 'అక్కఱ తెమ్మెర రూపఱ
> గ్రక్కదలఁగ నోలమాస క్రచ్చఱయనునీ
> పెక్కుపదము లిరుదెఱఁగుల
> నిక్కముగ నఖండవడి గణించిరి సుకవుల్'
>
> (స ల. సా సం - అకాడెమీప్రతి 2-126)

కూచిమంచి తిమ్మన పై పద్యములో నిచ్చిన అక్కఱాది పదములన్నియు శిరోమణికారుఁడు చూపిన యఖండవడి లక్ష్యములలోనున్నవి. ఇం దెవరినెవ రనుసరించిరో?

శిరోమణి చూపిన భారత లక్ష్యములలోని యఖండవడి ప్రయోగములకు నవ్వడిలేని పాఠాంతరము లీ క్రిందివి కానవచ్చెడు

చూపె .. దలఁచు + చుండెద (అఖండవడి)

చూపె దలంతు + సుందరి (అఖండవడిలేని పాఠము)

ఘ । స్మరు . . దివి + జారి (అఖండవడి)

సం । హరు . . దివి + జారి (పాఠాంతరము)

నీలోనికి — విచ్చేద (అఖండవడి)

వలపిన ; వేరోనికి — విచ్చేద (పాఠాంతరము)

తుది ... వైచుటయ + ఖోచిత (అఖండవడి)

తుది ... వైచుటయ + తోచిన (పాఠాంతరము)

ఈ ప్రసంగమువలనఁ దేలిన సారాంశమేమన శిరోమణికారుని కఖండయతి యఖండసమ్మతి యన్నమాట.

శిరోమణికారుఁడు చెప్పిన క్రొత్తయతులు అప్పకవీయమున లేనివి: అఖండ, అనుస్వారోష్మ, చత్వానునాసిక, యశవర్గద్వయ, అలుక్సమాస, ఘుఙ్, ఆదేశ, సవర్ణప్రాస, నఙ్సమాస యతులు తొమ్మిది. (నఙ్యతిని అప్పకవి నిత్యసమాసలో సంగ్రహించెను) ఇందు అఖండ, యశవర్గ, ఘుఙ్, నఙ్ యతులు శిరోమణికాలమున కించుక ముందు వెనుకల వెలసిన లక్షణ గ్రంథములలోఁ జెప్పఁబడినవి. అప్పకవి చెప్పిన ఋజు, ఊష్మ, రాగమసంధి, పంచమావిభక్తి, ప్లుతయుగవిశ్రమములు బొత్తిగ కవి గ్రహింపలేదు. ఋజూష్మయతు లనవసరములు, తక్కినవి యవశ్యములు. అనంతపు కవులు నుడివిన నిత్యయతిని శిరోమణి నిత్యసమాసయతిలో సంగ్రహించెఁ, గాని యది ప్రత్యేకభేదముగాఁ బరిగణింపఁదగినది. లక్షణదీపిక నుదాహరించిన శిరోమణికర్త అందలి సౌభాగ్య, అభిన్న, సంభావన, భావదుల సంగ్రహింపఁడయ్యె.

శిరోమణి చెప్పని యతులు:

ప్రయోగదృష్టములైన యీ క్రింది కొన్ని యతిమైత్రీ విశేషములు శిరోమణికారుఁడు పరిశీలించినట్లు లేదు —

ఇకారవడి —

కృతవీర్యతనయమెల్ల (+ గ్గ ప్తిసేసి) (భార - ఆది - 7.133)

ఏవార్థకవడి —

పర్వం। బి కడుఁగ మేలనఁగ శాంతి + పర్వము వెలయుఁగ

(భార - ఆది - 1-58)

ఋ - రు వడి —

క్రూరార్థ చంద్రాస్త్ర + కృత్తోరుబాహులై (భాస్కరరామా - యుద్ధ - 1443)

ఌ - వు వడి —

దే, వునను నడుంగుపాఁడనయి + యుత్సుకతఁ (వృషాధిప శతకము - 98)

సంయుక్త యతివిశేషము —

మంగళ । స్నానమొనర్చి ధౌతపరి + ధానముఁగట్టి (హర - 2-37)

మఱి చతుర్థీవిభక్తి (కై) యతి — దీని కుభయయతి, అక్షౌహిణీశబ్దగతో భయయతి (ఏవార్థకవడియు నియ్యదియు నఖండ నిత్యసమాసయతులుగా గతార్థములు గావచ్చును)

సంయుక్తప్రాసవిశేషము —

మర్త్యలోకమునకుఁగర్త (బసవపురాణము)

భర్గుండు — ప్రమగ్గింతు (నన్నెచోడ కుమార - 11-34)

పక్షీశ్వర తుక్షార భ । పక్షేమంకర (ప్రబంధరాజ - 347)

లక్షణకార్త్స్న్యమును బరిశీలించి ప్రదర్శింప నెట్టివారికిని సాధ్యముగాదు. సర్వజ్ఞనామధేయము శర్వునకేకదా ! లక్షణశిరోమణి విక్రమాధికారములోఁ గతిపయ నూతన యతిప్రాస విశేషములు, అనేక లక్ష్యలక్షణ గ్రంథపద్యములు మన కెఱుక పడుచున్నవి.

ప్రాసభేదములు

"పరఁగు రెండవ వర్ణంబు ప్రాసమనఁగ ...
సమతఁ బ్రాసంబు నాల్గు పాదములఁ గృష్ణ" (4-377)

అని ప్రాస నిర్వచనము.

సోత్తపికవి యతిభేదములఁ జెప్పినట్లే ప్రాసభేదములఁ గొన్నింటిని జెప్పి యున్నాఁడు

కవిజనాశ్రయ, కావ్యాలంకారచూడామణులలోఁ బ్రాసభేదములు — ప్రత్యేకముగాఁ జెప్పఁబడవు. అనంతుఁడు చిత్రకవిపెద్దన 12 ప్రాసభేదములఁ దెల్పిరి. లక్షణవిలాసము - 20, యతిప్రాసవిలాసము - 24, లక్షణదీపిక - 12, అప్పకవీయము - 17, సర్వలక్షణసారసంగ్రహము - 7, రంగయఛందము - 12 ప్రాసభేదములఁ జెప్పినవి.

శిరోమణికారుఁడు 'ద్వాదశవిధములు షడ్విధభేదమ్ములు మఱియు రెండుఁ జెప్పఁగఁ దత్తద్భేదములు వ్రాసెద' నన్నాఁడు (4 - 379) అనఁగా 12 + 6 + 2 = 20 ప్రాసభేదములు చెప్పినాఁడనుట. ఇందు 6 శబ్దాలంకార ప్రాసములు. అవి ఛందస్సంబంధులుగావు. అట్లైన శిరోమణిలో 14 ప్రాసములు వచింపఁబడినవనవలెను. ఇవిగాక యతిప్రాసభేదాలమధ్యలో మఱొక రెండు ప్రాసవిశేషములు గాననగుచున్నవి. వీటినన్నింటి నొకవంక నానుపూర్విగా నిచ్చియున్న ఛందోభ్యాసకులకు ననుకూలముగా నుండియుండును.

పౌత్త్రపికవి అప్పకవి పేర్కొనిన ప్రాసభేదములను క్రిందిపట్టికలో సరిపోల్చి చూపెదను :

ప్రాస భేదముల పట్టిక

లక్షణశిరోమణి	అప్పకవీయము	
1. సమనామప్రాస	అర్ధబిందుసమప్రాస	(1)*
	పూర్ణబిందుసమప్రాస	(2)
	సంయుతాక్షరప్రాస	(4)
2. ప్రాసమైత్రిప్రాస	{ ప్రాసమైత్రిప్రాస	(11)
	{ అభేదప్రాస	(16)
(సావర్ణ్యప్రాస)	సంయుతాసంయుతప్రాస	(5)
3. ఋప్రాస	ఋప్రాస	(14)
4. త్రికారప్రాస	సంయుతాసంయుతప్రాస	(5)

1. ఈ కుండలీకరణములందలి సంఖ్యలు అప్పకవీయములోని ప్రాసభేద క్రమమును సూచించును.

లక్షణశిరోమణి	అప్పకవీయము	
5. ప్రాదిప్రాస	ఉభయప్రాస	(9)
6 వికల్పప్రాస	వికల్పప్రాస	(8)
7 సమలఘుప్రాస	లఘుద్విత్వప్రాస	(7)
8 బిందుప్రాస	సంధిగతప్రాస	(17)
	అనునాసికప్రాస	(10)
9 అర్ధబిందుప్రాస	ఖండాఖండప్రాస	(3)
10 ఉభయప్రాస	సంయుతాసంయుతప్రాస	(1)
11 సంయుక్తప్రాస	రేఫయుతప్రాస	(6)
12 సంధిగతప్రాస (అధికముగాఁ జెప్పినవి)	సంధిగతప్రాస	(17)
13 వర్గప్రాస	సజప్రాస	(13)
14 శ ష స ప్రాస	—	
15 అభేదప్రాస (యతిలోనున్నది)	అభేదప్రాస	
16 సవర్ణప్రాస (,, ,,)	—	

గమనిక — అప్పకవీయములో ప్రాసవైరము, లఘుయకారప్రాస అను రెండధికము.

శిరోమణి - ప్రాసభేద సంగ్రహ వివరణము

1 సమనామ ప్రాసము —

పద్యముపాదము లన్నిటి రెండవయక్షరము సమముగానుండునది

ఇం దరసున్నలు నెలసున్నలు నయిత మన్నిట నొక తీరుగానుండును

2 ప్రాసమైత్రిప్రాసము —

అ - శ, ంబ - మ్మ, నీల - గోళ్ళ లో । కంబు - నెమ్మ

లోక - ఖా । షాక్షి ప్త, సంభృత - జృంభ

3 ఋప్రాసము —

ఋషి - రి, ఆఋషి - చీరలు

4. త్రికారప్రాస :—

త్రి - త ; అత్రివిక్రమ - దాత.

5. ప్రాదిప్రాసము :—

న - ణ ; ప్రాణ - దాన.

6. వికల్పప్రాసము :—

అనునాసికసంధిలో వికల్పముగా నాదేశమగు ననునాసికమునకును తత్తద్వర్గ తృతీయాక్షరమునకును ప్రాస.

ప్రాఙ్నగంబు (ప్రాక్ + నగ) - అగ్ని.

7. సమలఘుప్రాసము :—

అద్రుచు, విద్రుచు మున్నగు నచ్చ తెనుఁగు మాటలందు రేఫ సంయుక్త పూర్వవర్ణము లూఁదఁబడవు. అనఁగా గురువులుగాఁగాక లఘువులుగా నుచ్చరింపఁ బడును, అట్టి సంయుక్తవర్గముల పరస్పర ప్రాస చెల్లును.

ఉ॥ విద్రిచె నసురఁగృష్ణుఁడు దిక్కు + లద్రువననఁగ.

8. బిందుప్రాసము :—

సంధియందు ద్రుతమునకువచ్చిన బిందువునకును సహజబిందువునకును ప్రాస.

బంధము - ఉదయించి ౹ నంధరిత్రి (ఉదయించినన్ + ధరిత్రి)

అంగజ - కొ ౹ చెంగజంబు (కొచెను + గజంబు)

కమ్మని - లతాంతముల ౹ కు మ్మొనసి (లతాంతములకున్ + మొనసి)

9. అర్ధబిందుప్రాసము :—

ఇది సార్ధబిందు నిర్బిందువులకుఁ ప్రాస.

మూఁడు మూర్తులు నేకమై + కూడెననఁగ.

10. ఉభయప్రాసము :—

పాండి - వాండ్రు ; పిండు - ఇండ్లు.

డకార రేఫలకు డకార లకారములకు సంయుతాసంయుత ప్రాస గూర్చుట.

11 సంయుక్తప్రాసము :—

(a) బహువచన శ్లిష్టములైన 'ళ్ల' కారములప్రాస.

పాళ్ల (పాళులు) - ఊళ్ల (ఊరులు)

(b) క్రారకొమ్ముప్రాస

ఈక్రింది - వాక్రువ్వ

12. సంధిగతప్రాసము —

సంధివశమునవచ్చిన యోగమాదేశ వర్ణములకుఁప్రాస

అవిరళ - అ। య్యవదాఅవపాలు (అయ్య + పదాఅవ)

శబ్దాలంకార ప్రాసముల తరువాత నధికముగాఁ జెప్పఁబడిన రెండుప్రాసలు —

1 వర్గప్రాసము —

ద - థ, ద - ధ

2 శ ష స ప్రాస —

అసదృశ । సుషమా । విశద । అసమ

పై రెండు వెంటవెంటఁ జెప్పఁబడలేదు శ ష స లప్రాస శబ్దరూపభేదముల మధ్యలోఁ జోటు చేసికొన్నది

ఇవిగాక యతి ప్రకరణములో రెండు ప్రాసభేదము లదనముగాఁ జూపట్టుచున్నవి

1 అభేదప్రాస (4-158)

ర ల, ర ళ, ల ళ, ల డ, ద డ, వ ప లకుఁప్రాస

వీనికి వదులు ప్రాసలు చెల్లునని యభేదయతిక్రిందఁ బేర్కొనఁబడినది

ర - ల ప్రాస మరల నొకచోఁ బ్రస్తావింపఁబడినది (4-472)

2 సవర్ణప్రాస (యతి) (4-350)

వర్గ ద్వితీయ చతుర్థములకు సవర్ణములకుఁప్రాస

వీటిని గలిపికొన్నచో శిరోమణి 16 ప్రాసభేదములు (శబ్దాలంకార ప్రాసములు గాక) పేర్కొన్నవని యెన్నవలెను

శిరోమణి చెప్పిన ప్రాసభేదములలోని కతిపయవిశేష పర్యాలోచనము

ప్రాసమైత్రిప్రాస (2)

ల - ళ లకు, ంబ - మ్మ లకు, ఋ - ఌ యుతములకును ప్రాస చెల్లును. ఇందులకు అనంతుని ఛందములోని లక్ష్యలక్షణములు సంగ్రహింపఁబడెను.

'అమరు నన్యోన్యమును ఋ యుతాయుతములు'—అని యనంతుని లక్షణము. 'శ్రీకి నోడయఁడు జ్వ + తాకృతికి' అను నిట్టి ఋ యుతాయుతముల ప్రాసమైత్రి లక్ష్యముగా నందుఁ జూపఁబడినది. శిరోమణిలో 'అమరు ఋ ఌ యుతాయుతము-లన్యోన్యముగను—' (4.389) అను పాఠము మార్పఁబడియున్నది. ఋ యుతాయుతములకువలె ఌ యుతాయుతములకును నీ ప్రాస చెల్లునను క్రొత్తయంశ మీ పాఠభేదమువలన రూపొందును. దానికనుగుణముగ, 'లోకత్రాణ — భా। షాకౢప్త' అను లక్ష్య ముదాహృతము. దీనికిందు సావర్ణ్యప్రాసయని పేరిడియేఁగాని ప్రాసభేదములలోఁ బ్రత్యేకముగఁ బేర్కొనలేదు. మఱియు నిందు 'ఋకార సంయుక్తప్రాసవలెనే ఌకార సంయుక్తప్రాస గలుగుటకు' అను నిర్దేశముగలదు. 'ఋ - ఌ' లు స్వరములు. వీటితో జేరిన హల్లులు సంయుక్తములనుట శాస్త్రవిరుద్ధము. 'కౢ - క్ల' లు సంయుక్తాక్షరములుగావు. అప్పకవివంటివాఁడును బ్రమాదమున లకారశ్లిష్టమునలేని (ఌకార మన్నను గొంతమేలు — లకారమనుట మఱింత ప్రమాదము) సంయుతాసంయుత ప్రాసక్రింద 'లోక - భాషాకౢప్త' అను నీ రా. పాం. పద్యమునే లక్ష్యముగాఁ జూపెను. (అప్ప. 3-322) అప్పకవి యీ వ్రాఁతను మనసులో నుంచికొనికాఁబోలుఁ గూచిమంచి తిమ్మన

'కబ్బముల కౢప్తియను స్వరలౢకార మితర
హల్లుతోఁ బ్రాసములఁ గూర్పఁజెల్లు (స. లః సా. సం. 2.74, 75)

ననుచు కౢప్తిలోని ఌకారము స్వరమని స్పష్టీకరించెను. రంగకవి యీ రా. పాం. ఌకార ప్రాసలక్ష్యమును బ్రాసమైత్రిప్రాసక్రింద నామనిర్దేశముచేయక సంగ్రహించెను.

శిరోమణి యీ ప్రాసభేదముక్రింద 'బ - మ' ల మైత్రికిఁజూపిన భారత పద్య ప్రయోగము నిర్ధారకముగాదు.

అమ్మల సై: న్యంబెల్ల ఇంచు 'సైన్యమ్మెల్ల' అని పఠింపనగును బింగులకు ర అమ్మఖవాజి మ్రా, షంభపిశ్చెట్టి' అను స ల నా సం (2 80) లో ప్రదర్శితమైన జైమినీభారత ప్రయోగ ముద్దాహార్యము

ప్రాసము (ఆ)

ర లకు ప్రాస చెల్లునని ఋ ప్రాస తెల్పును

దీనిక్రిందనే ఋద్వంద్వరవర్ణాదేశ లక్షణ లక్ష్యములు ప్రదర్శితములు

తగు ఋకారాంత శబ్దములీ ద్వంద్వమైన
యపుడు మీఁదటి ఋత్వంబు లణఁగి రేఫ
లగును దద్వర్ణ మిశ్రంబు లగు మహేంద్ర
ధాత్రశంకరనుత పద్మనేత్రకృష్ణ (4-398)

అని ద్వంద్వమున ఋకారము రవర్ణమగుటయు, ఋత్వమునకాదేశమైన రవర్ణ సంయుక్తము సహజరేఫసంయుతికి (తద్వర్ణమిశ్రంబులకు) ప్రాస చెల్లుటయు వచించి, 'క్షత్రియవంశ్యులైన రామమాం। ధాత్రరఘు' అను నన్నయభారతపద్యమును లక్ష్యముగాఁ జూపెను శిరోమణి. ఈ లక్ష్యమునే యప్పకవి సంయుతాసంయుత ప్రాసక్రింద 'క్షత్రియ — మాం। ధాతృ' అనురీతిఁ బ్రదర్శించి, మాంధాతృశబ్దము ఋకారాంతము గనుకఁ దకారముక్రింద నున్నది వట్రువసుడిగాని ఱ్రారవడిగాదు (అప్ప - 3 - 316, 317) అని వ్యాఖ్యానించెను. కవిసంశయవిచ్ఛేదమున అడిదము సూరన యీ పద్యముచే రేఫాదేశము వచ్చినందుల కుదాహరించె. అప్పకవిమతమున రేఫాదేశము రాఁగూడదు వచ్చునేని సంయుతాసంయుత ప్రాసకు లక్ష్యము గా పోవును. 'అనజ్ ఋతో ద్వంద్వే' అను పాణిని సూత్రముచేఁ గలుగు నానఙాదేశము వచ్చుచోట్లలందే 'ఋర్ద్వంద్వే రః' అను చింతామణి సూత్రముచేఁ దెలుఁగున రవర్ణాదేశము సంభవించును. మఱి విద్యాయోని సంబంధముగల ఋకారాంత సర్వావయవ ద్వంద్వమందే పూర్వపద ఋత్వమునకు నానఙాదేశము సంస్కృత వ్యాకరణ సమ్మతము గాన నట్టి యనఙాదేశస్థలమునఁ దెలుఁగున వచ్చు రవర్ణము విద్యాయోని సంబంధాదులు లనుచోట నానఙాదేశ రవర్ణాదేశములు రావనియు, నందుచే 'మాంధాత్రఘు' అను ఋత్వయుతరూపమే సమీచీనమనియు సాంధ్ర వైయాకరణ సార్వభౌముల సిద్ధాంతము

ఏదియెట్లున్నను శిరోమణికారుని మతమున 'మాంధాత్రరఘు' అని రవర్ణా దేశము సిద్ధము. శిరోమణికారుఁడు 'ధాత్రశంకరనుత' అను నుదాహరణ యించు మించు సమకాలికుఁడగు మండ లక్ష్మీనృసింహకవి త్రిలింగశబ్దానుశాసనములోని యీ సందర్భమునఁగల 'విధాత్రశంకరులఁగొలుతు' అను నుదాహరణను దలఁపించు చున్నది. ఇం దెవ రెవరినిజూచి దీనిని సంగ్రహించిరో ?

త్రికారప్రాస (4)

అనంతుని త్రిప్రాస లక్షణలక్ష్యముల యథాతథముగ నుద్ధరించినాఁడు పొత్తపి కవి. ఇందు సంఖ్యార్థక త్రికారమునకు మాత్రమే సంయుతాసంయుతప్రాస యనం తునిచే నంగీకృతము. అనంతుననుసరించి చిత్రకవి (త్రిప్రాస), రంగకవి (త్రివర్ణ ప్రాస), వార్తాకవి (త్రికారప్రాస) యీప్రాస నిట్లే పేర్కొని త్రివర్గమునకుఁ బరిమిత మొనర్చినారు.

అప్పకవి సంయుతాసంయుతప్రాసలో నిచ్చిన ప్రయోగలక్ష్యములు (శ్రీకర ఈక్రియ ; సంభ్రమ - కుంభ 3-320, 321) త్రికారేతర స్థలములందును క్రారవడిగల వర్ణమునకు క్రారవడిలేని వర్ణమునకుఁ బ్రాసను బ్రమాణీకరించుచున్నవి. అందుచేతనే యప్పకవి త్రిప్రాస యని పేర్కొనక సంయుతాసంయుతప్రాసమని సార్థకముగ నామకరణ మొనర్చెను.

బిందుప్రాస (8)

'ఉదయించినన్ + ధరిత్రి' అనుచోట సంధియందుఁ బొల్లు నకారము (ద్రుతము) బిందువయి (ఉదయించినంధరిత్రి) సహజ బిందుపూర్వక ధకారముతో (బంధ) ప్రాస చెల్లునని లక్షణము.

ఉ॥ బంధమగుఁ గృష్ణుఁ డుదయించి + నంధరిత్రి. (4 - 416) ధకారమునకే పరిమితము చేసినాఁడనంతుఁడు. ఈ యనంతుని లక్షణమును దొలుత గ్రహించి శిరోమణికర్త తదుపరి,

'అంగ — కా। చెంగజంబు ; కంజ — ప్రో చెంజగంబు' (4-418) అను స్వీయోదాహరణముల నొసఁగి యీ బిందుప్రాస ధకారమునకే కాక యన్నింటికి జెల్లుటను సూచించినాఁడు.

ఈ ప్రాస తుదిలో నకారము బిందువై నిలిచినందుకు, కమ్మని లతాంతముల + కుమ్మెనసివచ్చు (4 - 422) అను నన్నయగారి యాదిపర్వప్రయోగ ముదాహరించెను

లక్షణములో బిందువనియున్నది వ్రాతలో మకారద్విత్వమున్నది ఇయ్యది లేఖక ప్రక్షిప్తముగావచ్చు.

పై లక్షణప్రకారము 'కమ్మనిలతాంతముల కుంమొనసి' అని యుండవలెను.

ఈ పద్యమునే 'పొల్లుచెడి బిందువగుటకు మకారమునకు' అని లక్ష్యముగాఁ జూపినాఁడు కూచిమంచి తిమ్మన (స. ల సా సం 1-212)

రంగకవియుఁ జూపినాఁడు (రంగ 3-44)

అప్పకవి యీ లక్ష్యమును జూపలేదు కాని యనునాసికప్రాస క్రింద (తమ్ములం - భ 1 క్తింముదహదు 3-342) నెఱసున్నసే నిలిపెను.

ఈ సంధి విధానమునుగూర్చి యించుక వివరణము —

పొల్లనకారము (ద్రుతము) స్థిర (మకార) పరకత్వమున బిందువగు నని లక్షణము. (లతాంతములకున్ + మొనసి - లతాంతములకుంమొనసి). కాని నేఁడిట్టి బిందుపూర్వక మకారము తెలుఁగుసంధిలోఁ జెప్పఁబడదు మఱి యిట్టి బిందురూపము వ్రాయుట వాడుకయు లేదు. అప్పకవ్యాదు లిటు సంగ్రహించుటకుఁ జింతామణి సూత్రములే యాధారము.

'ఉగ్వాద్రుత ప్రకృతికాత్పరత స్పరశే స్థిరేవ నస్పస్యాత్,
అలుకివ సంశ్లేషస్స్యాత్, బిందుంప్రవదంతి తం క్వచిత్కేచిత్'

(ఆం శ. చిం సంధి 26)

అను సూత్రములవలన ద్రుతమునకు మకార పరకత్వమున బిందుత్వము విధింపఁబడినది.

'కేచి ద్వదంత్యభేదత్వ మనుస్వార మకారయోః' (అథర్వసంధి 12) అని బిందు మకారముల కభేదత్వమును జెప్పినాఁ డథర్వణుఁడు.

మకారపరకత్వమున నిట్టి బిందులేఖనము నేఁడు గానరాదు. కాన నిట్టి ప్రాస విధానమును సంరక్షింప నవ్యులగు వ్యాకర్తలు 'ప్రాసంబున మకారంబు పరంబగుచో

ద్రుతమునకు మకారాదేశంబగు' (ప్రౌఢవ్యా సంధి 22) అని సూత్రించి కృతార్థు లయిరి ఇప్పటి పరిశోధిత భారతముద్రణలోఁగూడ నీపట్టున మకారద్విత్వమే కానఁగును

ఇందు మఱొకవిషయము గమనింపఁదగినది 'కమ్మని లతాంతములకు మ్మొ నసి' యను లయగ్రాహి పద్యలక్ష్యమున, 'మధుపమ్ము - వినదమ్ము - చూతమ్ము' అని మకారద్విత్వము మొదటి రెండు పాదమ్ములలో వ్రాసి, ఉత్తరార్థమున 'భాసుర రవంబుగను పూనిపికంబు సుమనోభరంబున' అని బిందుపూర్వక బకారమునునిలిపి, దానిక్రింద — ఇదియే 'బ - మ' లకుఁ బ్రాసమైత్రి ప్రాసలక్ష్యమని నిర్దేశించినాఁడు శిరోమణికారుఁడు అనఁగా నిందు ద్వివిధప్రాసము లున్నవన్నమాట కాని ధనమ్ము - అనిశమ్ము - భారమ్ము అనురీతి రూపముండఁగా నన్నై భారత లిఖితప్రతులలోఁ గానవచ్చుచుండఁగా ననవసరముగ నిటు కృతకరూపములఁగల్పించి ప్రాసభేదముగ నుపన్యసించుట సమంజసముగాదు

ఉభయప్రాస (10)

ఇది దకారరేఫ - దకార లకార సంయుతాసంయుతప్రాస ఇందులకనంతుని లక్ష్యలక్షణము లుద్ధరింపఁబడెను త్రిప్రాస, ఉభయప్రాస అని వేర్వేఱఁ జెప్పుటకన్న రేఫ సంయుతములందన్నిట నసంయుతముగాఁ బ్రాసగూర్చిన ప్రయోగములుంటచే వీటన్నిటికిని సంయుతాసంయుతప్రాసయను నప్పకవిపేరు సంగ్రహించుట యుక్తము

'పీంద్రుఁడు - ఇంద్లూ కృ। ష్ణుండ - పండ్లు' (4-433) అను నుదాహరణలలోని డకార లకారప్రాసకుఁ బ్రాచీన ప్రామాణిక ప్రయోగము మృగ్యము.

సంధిగతప్రాస (12)

గ స డ ద వాదేశ సంధివలన సిద్ధించు సాధ్య వకారమునకును శబ్దసిద్ధ వకారమునకుఁ బ్రాస చెల్లుబడియగుటను దెల్పుచున్నది యీ ప్రాసభేదము.

అవిరళ అ। య్యవదాఱవపాలు (అయ్య + వదాఱవ) ఇందు మొదట సిద్ధ వకారము, తరువాత సాధ్య వకారమున్నది ఈ లక్షణ మనంతునిదీ సంధి యందొక్క వకారమునకేకాక సంధిగతములైన యాగమాదేశ వర్ణములకెల్ల నీప్రాస ఘటిల్లుననుట బహుప్రయోగములవలన సిద్ధము మఱి యనంతు ననుసరించి రమణ

కవి చెప్పిన బిందుప్రాస (8) యు సంధిగతప్రాసయే కాని వీరు రెండు వేర్వేఱఁ జెప్పిరి చక్కఁగాఁ బరిశీలించి యప్పకవి యీ రెంటిని సంధిగతప్రాసయందు సంగ్రహించుటయేకాక సంధిఁగూడిన వ్రాలన్నింటికీప్రాస యుపదేశించెను

<u>సవర్ణప్రాస</u> — ఇది సవర్ణప్రాసయతిలో యతిప్రకరణములోఁ జెప్పఁబడినది వర్గద్వితీయ చతుర్థములకుఁ బ్రాస చెల్లునఁట థ - ధ' లకు మాత్రమే యీ ప్రాసను బ్రాచీనుఁడు సమ్మతించిరి

'రథము - ముఖము। దృఢ - పఠన। సఫల - ప్రథన' (అ శి 4-354) ఇవి కవి స్వీయోదాహృతులు వీనికిఁ బ్రామాణిక లక్ష్యములు మృగ్యము.

మఱి శిరోమణికారుఁడు 'థ ధ' లకుఁ జూపిన తిక్కన విరాటపర్వలక్ష్యములు సరికావు.

'రథము - ప్రథితము - అ, శ్లథ - మనో, రథ (అ శి 4-356) ఇందు 3-వ పాదమున తవర్గ చతుర్థ (ధ) వర్ణమున్నదని పొత్తపికవి నిర్దేశము. అశ్లథలో నున్నది తవర్గ ద్వితీయము కాన నిది సమప్రాస యగును సవర్ణప్రాసకు లక్ష్యము కాఁజాలదు. ఇట్టిదే తరువాతి భారతలక్ష్యముకూడ.

పృథ - ప్రథిత - వృథా - అవి, తథ (4-357) 3-వ పాదమున ధకారమున్నట్లు శిరోమణి సూచన ఇది ప్రమాదము

మఱి 'బ - భ' లు ప్రాస చెల్లుటకు నుద్యోగపర్వ లక్ష్యమున మొదటిపాదము నిర్దేశింపఁబడినది. (అ శి. 4-505)

ఆ భీభత్సుని — భు, జాబల — వి, ద్యాబహుళత — నై బవరము 'భీభత్స' అని భవర్ణాదిగా గ్రహించిననే బ భ లప్రాస యనుట యింన సంగతమగును భీభత్స శబ్దములోని ప్రథమవర్ణము సరళమేకాని (బ) వర్గయొక్క (భ) కాదు అప్పట్టున పొత్తపికవి తలంపు పొరపాటనియు నతఁడు చూపిన లక్ష్యము పొసఁగనేరదనియు నెన్నవలెను.

'థ - ధ' ప్రాసకిచ్చిన కర్ణ పర్వపద్యముతో 'లేఁడు - రూఢి' అనుచోటఁ దద్భవమగు రూఢిశబ్దమున్న దనుకున్నచో సమప్రాసమగును.

శ ష స ప్రాస (4 - 503) ఇందులకు కౌస్తుభాభరణాంకుని లక్షణము (ఇది లక్షణగ్రంథము కానోపు) సంగ్రహింపఁబడినది

ఆ లక్షణమున, 'అసదృశ - సుషమ - విశద - అసమ' అనురీతి నీ ప్రాస మైత్రికి లక్ష్యమున్నది మఱి యిందులకుఁ జూపిన 'బిసరుహగర్భు - దశరథసూను' అను లక్ష్యము శబ్దశాసనుని ఆదిపర్వములోనిదను శిరోమణిగ్రంథనిర్దేశము ప్రమాద పతితము ఇయ్యది భీమకవి చాటుధార భీమనచాటుపద్యములో నీప్రాసవిశేష మున్నది గాని యతని ఛందమున నిట్టిప్రాస చెప్పఁబడలేదు శకారప్రాస యనుపేర రంగకవి, యన్యోన్యప్రాస యనుపేర వార్తాకవి రఘునాథయ్య దీనిని జెప్పిరి అప్పకవి 'స - ష'ల కుభయప్రాస నుపదేశించెఁగాని శ స లకు శ ష లకుఁ బ్రాస యతనికి సమ్మతముగాదు

శ - స ప్రాసకుఁ బ్రాచీన ప్రయోగములు గలవు

ప్రేసియు — కీశులు (భా - రామా - యుద్ధ -)
సంసారభ్రమ — వంశంబీ (హర - 2-111)
కంసుని — వంశము (ఎఱ్ఱన హరి - పూర్వ - 9 87)
భూసుర — దేశిక (భాగవత - 10 ఉ -)

అభేదప్రాస (4-158) దీనిని విడిగాఁ జెప్పక శిరోమణికర్త అభేదయతిక్రిందఁ బ్రస్తావించెను ల ళ, ల డ, ర ల ఇత్యాదులతో 'వ - ప' లనుగూడ నిందు గ్రహించె 'వ - ప' లకుఁ బ్రాసఁగూర్చిన ప్రయోగములు మృగ్యములు

ఇందే 'ర - ల' ప్రాసమైత్రి చెప్పఁబడినదిగాని లక్ష్యములేదు మఱి 'ర - ల' ప్రాస లక్ష్యము వేఱుగా నిందే యన్యత్ర వ్రాయయున్నది దాని 'ర - ల' ప్రాసక్రిందఁ జేర్చి యుండవలసినది 'ర - ఱ' ప్రాస కొసఁగిన తిక్కనపద్యములో —

'వారి యేలుంగుమాచి (4-472) మీలిత విక్రముండు ' అను శిరోమణి పాఠమునకు ర - ల ప్రాసలేని 'వాలియెలుంగు మీలిత' అను సమప్రాసగల పాఠము ముద్రిత భారతములోఁ గానవచ్చుచున్నది

ఈ ఛందస్సంబంధ ప్రాసభేదముల ప్రసంగము తరువాత శబ్దాలంకార ప్రాస షట్క ముపన్యసింపఁబడినది అందు సుకరప్రాసానంతరము అర్ధబిందుప్రాస గలదు. అది యింతకుముందు చెప్పిన యర్ధబిందు నిర్బిందు ప్రాసగాదు (9)

ఇది యిట్లున్నది (4 458)

క॥ తౌలంకుడు నుండిన
కౌలంకుల కడ
కెలంకుల నాడుచు
తలంకక యన

అర్ధబిందుప్రాస యన్నచోఁ బాదప్రథమాక్షరముమీఁద అనఁగాఁ బ్రాసాక్షరము నకుఁ బూర్వము అర్ధబిందు వుండవలె అట్లున్న నయ్యది యర్ధబిందు సమప్రాసకే చెందును పౌత్తపికవి యర్ధబిందుప్రాస యప్పకవిచెప్పిన ఖండాఖండ ప్రాసయగును మఱి యీ యర్ధబిందుప్రాస దానికి విలక్షణము ఇందుఁ బ్రాసాక్షరముమీఁద నర్ధ బిందువు నాల్గుపాదముల సమానముగా నున్నది ఇది ద్విప్రాసకుఁ జెందును

ప్రాసభేదముల మధ్యలో లఘువుమీఁద అర్ధబిందుప్రాస ప్రయోగములని రెండు లక్ష్యపద్యము లున్నవి అందలి పాదాదిశబ్దములు మాత్రము ప్రసక్తమగుటచేఁ జూపఁ బడును

1 కడకన్నెఱ్ఱని 2 ఎ, క్కుఁడుకోపంబున
3 కడిఖండంబులు 4. పెక్కఁమ్ములే, యుఁడు (4-440)

ఇందు 4-వ పాదమున లఘువుమీఁద నర్ధబిందువునకు లక్ష్యమని శిరోమణి సూచన. అనఁగా 'ఏయుఁడుఁ' అనుశబ్దమున నరసున్న యున్నదనుట ఏయుడుఁ - ఆనంతర్యార్థకము ఇందలి డు వర్ణకమునకుఁ బూర్వ మర్ధబిందువులేదు. కాని యీ శిరోమణికారుని మతమున నరసున్న యున్నదనక తప్పదు కొన్ని ప్రాచీన లిఖిత ప్రతులలో 'నావుడు' అనుచోట 'నావుండు' అని కానవచ్చెడు అప్పట్టున నావుఁడు సార్ధబిందుక మనవలెను

'అనవుండు, నావుండు' అను రూపములను మంచెళ్ల వాసుదేవకవి [1]వైకృత చంద్రికలోని యీ క్రింది సూత్రము సాధించుచున్నది

1. వైకృతచంద్రిక - ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స లైబ్రరీ అండ్ రిసెర్స్ ఇన్స్టిట్యూట్ - హైదరాబాదువారి ప్రచురణ.

'అవుందోరనః' తిజంత విభాగము - 80 సూ. 'అనఇ త్యస్మాత్పరస్య అవుందోర తోలుక్స్యాత్'. అనవుండు, నావుండు అని వృత్తి. (అన - అనుదానికి అవుండు (అవు + ఉండు) పరమగునపుడు అకారమునకు లోపమువచ్చును. (అనవుండు - నావుండు)

నృగుఁడఁ — మృగయా — పో, యిగహన — చం, పెగవయ సింహ (4.411) 4-వ పాదాన లక్ష్యమని శిరోమణి సూచన.

'చంపెగవయ' లో నరసున్న యుండుటకు మార్గములేదు. గవయశబ్దము సంస్కృతము గవేరాది. ఈ లక్ష్యమొసఁగుట పొరపాటనవలెను.

శబ్దరూపభేద ప్రదర్శనము

ప్రధానప్రాసభేదముల ప్రసంగానంతరము కతిపయశబ్దరూపముల నిరూపించుచు శిరోమణి వాటికి నిర్ధారకములుగఁ బ్రాసస్థల ప్రయోగములఁ బ్రదర్శించెను. ఈ భాగము ఛందస్సులో వ్యాకరణప్రస్తావ మనఁదగును. ఇదిగాక దీని తుదలోఁ గేవల వ్యాకరణ ప్రకరణము నున్నది.

తెలుఁగుశబ్దసిద్ధికి ఛందస్సు యతిప్రాసములే నిర్ధారకములనుట విజ్ఞులకు విదితచరమైనవిషయము.

శిరోమణి యీ క్రింది శబ్దరూపభేదములఁ బ్రదర్శించెను.

4 - 470 అయి - ఐ, అవు - ఔ, అయిదు - ఐదు, అవును - ఔను.

471 వసియించు - వసించు.

476 నవు - నవ్వు - నగవు; పువు - పువ్వు - పూవు - పూ.
తిగిచె - తివిచె; పగడము - పవడము, తగిలించె - తగిల్చె.

477 పువుఁదీఁగ - పువ్వుఁదీఁగ - పూఁదీఁగ.
దవు - దవ్వు.

487 కర్మవు - కర్మము, ధర్మవు - ధర్మము.

491 కను - కన్ను, కనుఁగవ - కన్నుఁగవ - కన్గవ - కన్నుంగవ.
కనుదోయి - కన్నుదోయి - కందోయి.

493 చివురు - చిగురు, నెవము - నెపము, నేతు - నేర్తు.
తీఁగ - తీవ, వెలలె - వెడలె.

494 చను - చన్ను, చన్నుఁగవ - చనుఁగవ - చన్గవ - చన్నుంగవ
చందొయి - చనుదోయి - చన్నుదోయి

500 జడజాత - జలజాత

507 ఏవాఁడు - ఎవ్వాఁడు - ఎవఁడు

510 పూంచె, మంచె, పంచె (సబిందుకములు)

కొన్ని రూపములకు లక్షణములు —

4 - 473 గ స డ ద వాదేశ వికల్పసంధి.

474 అచేతన ద్వితీయకు వికల్పప్రథమ - క్రతువుగాచె, క్రతువుఁగాచె

478 నుడి తొలిహ్రస్వముపై అరసున్న యుండదు 'అఁట' లో మాత్రము కలదు

485 భిన్నపద ప్రథమ పకారమునకు వకారము
ప్రాసలో నిత్యము, యతిలో నిషిద్ధము, అన్యత్ర వైకల్పికము

వ్యా క ర ణ భా గ ము

ఇందు [1]అగస్త్యవ్యాకరణప్రస్తావనతో నాంధ్రవ్యాకరణప్రకరణము ప్రారంభింపఁబడినది (4-514) ఇంతవఱకు ఈపేరి వ్యాకరణము కన్నదిగాదు విన్నయదిగాదు ఇది వికృతివ్యాకరణమఁట వికృతియనుట యాంధ్రభాషాసామాన్యమును నిర్దేశించును

అధర్వణాచార్యుఁడు తన యాంధ్రవ్యాకరణకారికలను వికృతివివేకమని పేర్కొనియె మఱి మంచెళ్ల వాసుదేవకవి రచించిన త్రిలింగవ్యాకరణమునకు వైకృతచంద్రిక యని నామకరణ మొనర్పఁబడినది

---

1. ఈ అగస్త్యవ్యాకరణమునుగూర్చిన వివరములు మైసూరు విశ్వవిద్యాలయమునకు, జి లలిత సమర్పించిన 'తెలుఁగు వ్యాకరణ సంప్రదాయ సమాలోచన' మను సిద్ధాంతవ్యాసగ్రంథమునఁ గాననగును. (July 1977)

వికృతిశబ్దము మన తెనుఁగువ్యాకర్తలు మూఁడు భిన్నార్థములలో నుపయోగించిరి 1 సామాన్య (తత్సమ తద్భవ దేశ్యాత్మక)మగు ఆంధ్రభాష 2 సంస్కృత సమేతరమైన యచ్చతెనుఁగు (తద్భవదేశ్యాత్మకము), 3 కేవలము తద్భవము — (ప్రకృతి - తత్సమము, వికృతి - తద్భవము)

పై వికృతి వ్యాకరణము సామాన్యాంధ్రభాషావ్యాకరణ మనుట యిందు గ్రాహ్యము

ఈ అగస్త్యుఁ డెవఁడు?

ఆంధ్రవ్యాకరణ వాఙ్మయములో — కణ్వుఁడు, బృహస్పతి, హేమచంద్రుఁడు, పుష్పదంతుఁడు, రావణుఁడు, కవిభల్లటుఁడు, సోమచంద్రుఁడు, ఈశ్వరముని వాల్మీకి, ధర్మరాజు, నాగరాజు, ఇంద్రుఁడు, గౌతముఁడు ప్రభాకరుఁడు, విష్ణుశర్మ, శర్వవర్మఁడు, శ్రీకవి, హరి, శృంగారభూషణుఁడు, శౌరికవి మున్నగు ఆంధ్రవ్యాకర్తల నామములు గానవచ్చుచున్నవి కాని లక్షణశిరోమణిలోఁదప్ప అగస్త్యుని ప్రస్తావము మఱెందును గోచరింపదు

తమిళవాఙ్మయమునఁ బ్రథమవ్యాకర్త అగస్త్యుఁడని ప్రతీతి తెలుఁగువ్యాకరణము నంతరించిన యగస్త్య నాంధ్రసూరిలోక మింతవఱకెఱుంగదు కొత్తపి రమణ కవి లక్షణశిరోమణియందు అగస్త్యప్రోక్తంబైన వికృతివ్యాకరణమునుండి కారికలొసఁగఁబడినవి ఆ యిచ్చిన కారికలలో తెలుఁగు - తెనుఁగు శబ్దములు త్రిలింగశబ్దభవములుగా సాధితములు

సంస్కృతమున రచితమైన ప్రతాపరుద్రయశోభూషణమను నలంకారగ్రంథమునకుఁ గర్తయగు విద్యానాథునకు అగస్త్యుఁడను నామమున్నట్లు దెలియుచున్నది విద్యానాథుఁడన్నది బిరుద నామమనియు, నీతని తొలిపేరు అగస్త్యుఁడనియుఁ బరిశోధక పండితుల యభిప్రాయము

సంస్కృత సాహిత్యమున సుగృహీతనాముఁడైన యీ యగస్త్యుఁడే లక్షణశిరోమణికారుఁడు పేర్కొన్న వికృతివ్యాకరణనిర్మాత యగునేమో? ఆంధ్రుఁడును బహుగ్రంథకర్తయు లాక్షణికుఁడునైన అగస్త్యుఁడు ఆంధ్రవ్యాకర్త యగుటలో అబ్బురములేదు ఈ వ్యాకరణారంభములో త్రిలింగశబ్దభవము తెలుఁగని నిరూ

పించుటయు, నందులకుఁ బ్రసక్తముగ నాంధ్రదేశానకుఁ ద్రిలింగరాజ్యమను పేరు నిర్వచించుటయు నీ యూహకుఁ గొంత యుపబలముగానున్నది. 14-వ శతాబ్ది (క్రీ. శ. 1292-1323) పూర్వార్ధమున విలసిల్లిన విద్యానాథుఁడే త్రిలింగశబ్దమును ఆంధ్రరాజ్యపరముగాఁ బ్రథమమునఁ బ్రవేశపెట్టినవాఁడు ఆతఁడు ప్రతాపరుద్రీయమున శ్రీశైల కాళేశ్వర ద్రాక్షారామములలోని మూఁడు శివలింగములవలన నీ (ఆంధ్ర) దేశమునకుఁ ద్రిలింగమను పేరు కలిగినట్లు వక్కాణించెను (చూ యైర్దేశ ప్రిథిరేవయాతి మహతీం ఖ్యాతిం త్రిలింగాఖ్యయా 4 అంక - 21 శ్లో)

ఈ వ్యాకరణమున శబ్దశాసనుని ఆంధ్రశబ్దచింతామణి అధర్వణాచార్యుల నామములు ప్రస్తావితములగుటచే నధర్వణానంతరమువాఁడు విద్యానాథ బిరుదాంకితుఁడునగు అగస్త్యుఁ డీ వికృతివ్యాకరణకారుఁడుగా ననుమానితుఁ డగుచున్నాఁడు. ఇది యూహమాత్రమే

ఇం దుదాహృతమైన భాగమునుబట్టి యీ యగస్త్య వ్యాకరణము సంస్కృతముతో సూత్రవృత్తిరూపముగా విరచితమైనదని యూహింపనగుచున్నది.

సంస్కృతభాషలో విరచితములయిన యాంధ్రవ్యాకరణములు పెక్కులు గలవు. అందుఁ గొన్ని — నన్నయ ఆంధ్రశబ్దచింతామణి, అథర్వణాచార్యుల త్రిలింగశబ్దానుశాసనము — వికృతివివేకము, త్రివిక్రమవ్యాకరణము, కవిశిరోభూషణము (అహోబల పంక్తీయము, శేషసుమతి ఆంధ్రవ్యాకరణము, మండలక్ష్మీనృసింహకవి ఆంధ్రకౌముది — త్రిలింగశబ్దానుశాసనము, మంచెళ్ల వాసుదేవకవి వైకృతచంద్రిక, (అర్వాచీనములలో) చిన్నయసూరి సూత్రాంధ్రవ్యాకరణము, శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి హరికారికావళి, భాగవతుల రామమూర్తి హరికారికా శేష సర్వస్వము.

లక్షణశిరోమణిలో అగస్త్యవ్యాకరణమునుండి యుదాహృతాంశములు — ఆంధ్రభాష పంచవిధములు, త్రిలింగశబ్దభవము — తెలుఁగు - తెనుఁగు, రామశబ్ద తత్సమ (రాముఁడు) రూపసాధనము. ఈ రూపనిష్పత్తికిఁ జింతామణి సూత్రము లుదాహృతములు. శిరోమణి అథర్వణకారికలను ఆంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానమని పేర్కొన్నది ' వాచ మాంధ్ర మయీనాం యః ' అను వాగనుశాసన (నన్నయ) స్తుతి శ్లోకము అథర్వణవ్యాఖ్యాన గ్రంథాదిలోనిదిగాఁజెప్పి, ఆంధ్రకవనమునకు శబ్దశాసనుఁడే ముఖ్యమని ప్రశంసించినది.

రేఫ ఱకార ప్రకార పద్ధతి

అగస్త్య వ్యాకరణ ప్రస్తావనానంతరము వ్యాకరణభాగ నిర్దేశపూర్వము రేఫఱకార ప్రకార ముపన్యసింపఁబడెను

ఆంధ్రశబ్ద చింతామణిలో నిట్లు సూత్రింపఁబడినది —

'లఘువోఽలఘవశ్చేతి ద్వేధాంతస్థా న్వదంతి శాస్త్రారః
అన్యేఽన్య వ్యాకరణసృష్టార స్త్వత్ర గృహ్యతే ద్వివిధః
నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యంస్యాత్'

(సంజ్ఞ 19, 22)

అంతస్థములయిన య ర ల వ లు లఘువులు అలఘువులని రెండువిధములు య వ ల ల లఘుత్వా లఘుత్వములు సంస్కృత ప్రాకృత వ్యాకరణోక్తములు తెలుఁగున గ్రాహ్యములు రేఫకు లఘ్వలఘుతా ద్వైవిధ్యము తెలుఁగునమాత్రము గలదు య వ లకు లఘ్వలఘువులకు యతిప్రాసమైత్రి గలదు కాని లఘ్వలఘురేఫలకు (ర - ఱ) మాత్రము వైధర్మ్యము గలదు అనఁగా యతి ప్రాసమైత్రికి విరోధమని పై సూత్రాభిప్రాయము

ఆదిమలక్షణగ్రంధమగు ఆం శ చింతామణి సూత్రములననుసరించికాఁబోలుఁ దరువాతి ఛందోలక్షణగ్రంధములలో 'ర - ఱ' యతిప్రాసమైత్రి నిషిద్ధమైనది భీమనాది లాక్షణికులు ర - ఱ ల నెక్కటివడియందుఁ జెప్పిరి వారిమతమున ర - ఱ యతి నిషిద్ధమనుట సిద్ధము భీమన, విన్నకోట, అనంతుఁడు ర - ఱ ప్రాసవిషయము స్పృశింపలేదు చిత్రకవి పెద్దన ఎక్కటియతియందు ర - ఱ లఁ బేర్కొని, రేఫ ఱకారములఁ బ్రాసమునఁ గలయఁగఁ జెప్పరాదని రేఫఱకార నిర్ణయప్రకరణమున నుగ్గడించెను కవిచింతామణిలోఁ దాతంభట్టు 'ఇలరేఫఱకారయుగ్మలు వళి చెల్లినఁ జెల్లుఁగాని వసుమతిఁ బ్రాసంబులు చెల్ల' వన్నాఁడు అప్పకవి జ్ఞాతివైరంబుగలిగిన దేవదానవులతోఁబోల్చి రేఫఱకార యతిప్రాస సాంకర్యమును నిరసించె సులక్షణ సార లక్షణదీపికలలో ఱావడి (ర - ఱ) యంగీకరింపఁబడినది కూచిమంచి తిమ్మన శకటరేఫ ప్రకరణాదిలో రేఫఱకార సాంకర్యము సేయరాదని వచించి, యేతత్ప్రకరణాంతములో అల్లసానిపెద్దనాదులు ర - ఱ లఁ గలిపిరని వారి ప్రయోగములఁ

గొన్నింటిని బ్రదర్శించెను రంగకవి ర - అ లకు యతులుమాత్రము చెల్లవన్నాఁడు (3-272) లక్షణశిరోమణికారుఁడు చిత్రకవిపెద్దన మతమువాఁడుగాన నితనికి నుభయ రేఫ యతిప్రాస సాంకర్య మిష్టముగాదనుట స్పష్టము. రేఫ అకార ప్రకారపద్ధతి తుదలో 'రేఫ అకారంబులకు యతిప్రాసశ్లేషలకు విరుద్ధము' (4-572) అని వక్కాణించినాఁడు

'ర - అ' ల సాంకర్యము సాధారణముగా నిషిద్ధమగుటచే నేయేశబ్దములలో సాధురేఫము శకటరేఫముగలదో కవులకు విస్పష్టముగాఁ దెలియవలసియున్నది. అందుచేతనే కొందఱు లాక్షణికులు రేఫ అకార శబ్దపట్టికల సమకూర్చిరి

కొందఱు గ్రంథమునం దేకదేశముగాను, మఱికొందఱు ప్రత్యేక గ్రంథము గాను నంతరించిరి

ఏకదేశముగా రేఫ అకార ప్రకరణము గలవి —

లక్షణసారసంగ్రహము (చిత్రకవి 16 శతాబ్ది), అప్పకవీయము (17 శ), లక్షణదీపిక (గౌరనార్యుడు 17 శ.), లక్షణశిరోమణి (పొత్తపి 18 శ.), సర్వలక్షణ సారసంగ్రహము (కూచిమంచి 18 శ.)

ప్రత్యేక కృతులు —

రేఫఱకారనిర్ణయము — తాళ్లపాక పెదతిరుమలయ్య	(16 శ)
రేఫఱకారనిర్ణయము — పెద్దపూఁడి భద్రన్న	(?)
రేఫఱకారనిర్ణయము — గణపవరపు వేంకటకవి	(17 శ)
శకటరేఫావళి — చల్లా పేరయ్య	(18 శ)
శకటరేఫనిర్ణయము — భారతము లక్ష్మీపతి	(18-19 శ)
ద్విరేఫవర్ణదర్పణము — ఓగిరాల రంగనాథకవి	(19-20 శ)

అలఘుకౌముదీత్యాద్యర్వాచీనకృతు లనేకములుగలవు నన్నయభట్టాది ప్రాచీన ప్రామాణికకవులు యతిప్రాసస్థలములలోఁ బ్రయోగించిన రేఫఱకారశబ్దము లాధారముగా లాక్షణికులు ద్విరేఫనిర్ణయము నిర్వహించినారు.

లక్షణశిరోమణికారుఁడు చిత్రకవిపెద్దన లక్షణసారసంగ్రహమందలి రేఫఱకార నిర్ణయపద్యములనెల్లఁ దన గ్రంథమున సంగ్రహించి, 'రేఫము ఱకారము చెప్పలేక

కాదు ఘనుల లక్షణములు ప్రాయఁజనుట యుత్తమ' మని (4 570) ప్రశస్త కారణమును వచించెను ఇందేకాదు, ఈకవి ఛందో (యతిప్రాసవృత్తాది) లక్షణము లందును నితరలాక్షణికుల లక్షణము లుద్ధరించెను

రేఫఱకార ప్రకరణాంతమున రేఫసంబంధి చింతామణి సూత్రములను అధర్వణ కారికల నుదాహరించెను

పౌత్తంకవి సంస్కృత తత్సమ తద్భవములలో రేఫలు గలవుగాని శకటములు లేవని యాదిలో సూచించెను (4-517) సంస్కృత తత్సమములలో బండిఱా లేమి విదితము, చెప్పఁబనిలేదు స్పష్టార్థము చెప్పినాఁ డనవలె

తద్భవములలో బండిఱా లేదని కొందఱు, ఉన్నదని కొందఱు వక్కాణించిరి లేదన్నవారు - అప్పకవి, అహోబలపతి, దిట్టకవి వేంకటార్యుఁడు, అడిదము సూర కవి, చిన్నయసూరి

ఇటీవలి ప్రౌఢవ్యాకర్త 'తద్భవములం దలఘురేఫము కల' దని సోదాహరణ ముగ సూత్రించెను ప్రాచీన లాక్షణికుల మతమునఁ దద్భవములలో నలఘురేఫము లెదనుట సిద్ధాంతము

ఇం దీ క్రిందివిషయము గమనింపఁదగినది —

రేఫ ఱకారంబులకు నన్నయభట్టుగారి ఆంధ్రకవిచింతామణియందు శ్లోకము

'తత్సమగస్తద్భవగో, దీర్ఘైకాక్షరగశ్చ రేఫస్స్యాత్,

నాన్యేషాం వైధర్మ్యం, లఘ్వలఘూనాం రయోస్తు నిత్యంస్యాత్' (4 571)

అని యొసఁగఁబడినది పై శ్లోక పూర్వార్ధము నేఁడు లభించు చింతామణియందుఁగాని, బాలసరస్వతీయాప్పకవీయాహోబలపండితీయములందుఁగాని కానరాదు, అపూర్వము

బాలసరస్వతీయాహోబలపండితీయములలో 'నాన్యేషాం నిత్యంస్యాత్' అనుదళము పూర్వార్ధముగను, 'అద్దంత్యస్తాలవ్యశ్చ ర్వ్యక్తః స్యాన్మిథ స్సవర్ణశ్చ' అన్నది యుత్తరార్ధముగను జతపఱుపఁబడియున్నది

అప్పకవీయ చింతామణిలో 'క్వచిదపి నస్త ఉదోతౌ దంతోష్ఠభవస్య వికృతి శబ్దాదౌ' అన్నది (ఇది క్రొత్తది) పూర్వార్ధముగను, నాన్యేషా మిత్యాది యుత్తరార్ధము

గను నున్నది బాలసరస్వ త్యప్పకవి చింతామణి పాఠములలోఁ బరస్పరము భేదములు గానవచ్చెడు శ్లోకములలో న్యూనాధిక్యములు గలవు జ్ఞాన శిరోమణికారుఁ డొసఁగిన తత్సమగ ఇత్యాది శ్లోకపాదము ప్రక్షిప్తమన వీలులేదు అట్లైవి మఱి యెందును గానరాని చింతామణి శ్లోకభాగమొకటి క్రొత్తగా లభించెనని హర్షింపవలెను ఆంధ్రశబ్ద చింతామణికి ఆంధ్రకవిచింతామణి యను నామాంతరముగూడఁ గలదేమో!

దీర్ఘాక్షరైకాక్షరములమీఁద బండిఱాలు లేవనుచున్నది పై సూత్రము ఈ యాంధ్రకవి (శబ్ద) చింతామణి ననుసరించియే కావలయుఁ దాతంభట్టు తన కవి చింతామణిలో-

'దీర్ఘములమీఁద బండిఱాలు లేవు పద్మనాభ' (2 1) అని వచించెను దిట్టకవి వేంకటార్యుఁడు నట్లే దీని నామ్రేడించెను అప్పకవి కూచిమంచికవులు తాతంభట్టు లక్షణమును నిరసించి దీర్ఘములపై బండిఱాలుగల పదములను ప్రయోగములను బ్రదర్శించిరి (చూ అప్ప - 2 ఆ - 197, కూచిమంచి - న ల సా సం 3 ఆ - 7 ప)

నన్నయభట్టు భారతభాగములో దీర్ఘపూర్వక శకటరేఫ ప్రాసయొక్క పద్యమునఁ బ్రయుక్తము.

కాఱడవి - నూఱడక - శ్రమం । బాఱఁగ - తీఱుగ (ఆది - 4 - 19) శకటరేఫ నిర్ణయగ్రంథకర్త 'దీర్ఘాత్పరే రేఫఏవ, నభవే చ్ఛకటః క్వచిత్' అను లక్షణ మేర్పఱచి, పై నన్నయ పద్యములోని 'కాఱడవి' ఇత్యాదులలోని శకటరేఫములను 'కారడవి - ఊరడక' అనురీతి లఘురేఫములుగాఁ జూపెను. పొత్తపికవి యుద్ధరించిన చిత్రకవిపెద్దన చెప్పిన రేఫ అకార ప్రకారములో దీర్ఘములపై బండిఱాలుగల శబ్దము లొసఁగఁబడుటయేకాక, 'ఊఱుడు, తీఱఁగ' ఇత్యాది నన్నయప్రయుక్త శకటరేఫాన్విత శబ్దములు బండిఱాలక్రిందనే సంగ్రహింపబడ్డవి

ఇఁక ఏకాక్షరపరకత్వమున శకటరేఫలు లేవనుటఁగూర్చి యొకమాట — ఏకాక్షరశబ్దములలో రెండవ యక్షరమునకు స్థానము లేదుగదా? అట్లుండఁగా నేకాక్షర పరరేఫ కాస్కార మెందుఁగలదు?

క్రియాపదాంతములలో (వ్రాసిరి, వచ్చిరి) లఘురేఫలు. ద్విత్వములో (నఱ్ఱు, గుఱ్ఱము) శకటరేఫము నుండునని చెప్పఁబడినది

'అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఒ ఓ క గ చ జ త ద న ప బ మ వ స' అను 22 అక్షరములపై రేఫఱకారములు వచ్చునని, తక్కిన యక్షరములపై లఘురేఫము లుండును శకటరేఫములు లేవని తెలుపఁబడెను. తరువాత అకారాదిక్రమమున రేఫఱకారములుగల పదములపట్టిక సమకూర్పఁబడినది. ఇచ్చిన పట్టికనుబట్టి ఈ ఏ ఓ స లపై ఱకారములు గానరావు. జకారముపై లఘురేఫము లేదు. ఈఱతాఱులు, ఏఱు - ఈ ఏ లపై ఱాలు, జరగు - జకారముపై రేఫ గానవచ్చెడు.

కాలక్రమమున యతిప్రాసలలో నుభయరేఫ సాంకర్యము సంఘటిల్లి కొన్నింటికి ద్వైరూప్యము సమ్మతింపఁబడి యుభయరేఫయతి ప్రాసమైత్రి యంగీకృతమయి యిటీవల శకటరేఫ లేఖన సయితము పరిహరింపఁబడినది.

ఈ ప్రకరణాంతమున —

'లఘవ శ్శిఖిశైలాగ్నయో న్యే ఖగజబర్హిషః
లఘుర్నాస్తి జకారస్యా లఘుస్సన్య క్వచిత్క్వచిత్'. (4-571)

అను నథర్వణకారిక నన్నయభట్టాంధ్రకవిచింతామణి లోనిదిగా సంగ్రహింపఁబడినది.

ఇందలి పూర్వార్ధమునకు — శిఖిశైలాగ్ని = 373 తెలుఁగున రేఫలు, ఖ గ జ బర్హిషః 380 ఱకారములు గలిగియుండునని టీక తెలుపుచున్నది. తెలుఁగున రేఫఱకారయుక్తశబ్దము లెన్నియున్నవో యీ కారిక నిర్దేశించుచున్నది. ఇట్టి యర్థమునే యహోబల పండితుఁడు వ్రాసెను. ద్విరేఫదర్పణకర్త రంగనాథకవియు నిట్లే సంఖ్యాపరమున నర్థము వివరించెను.

అథర్వణుఁడు నన్నయభారతభాగ యతిప్రాసస్థలఘటిత రేఫఱకారశబ్దములనే యెన్నెననియు నయ్యవి యథర్వణుని కారికలోని సంఖ్యలకు సరిపడియుండలేదనియు, 'శాఖి (శిఖి కాదు) - ఉసిరిక - నేరెడు (తరువాచకము), శైలి - తరిగొండ, అగ్ని - ఎరగలి' ఇత్యాదిగా ఆ యా పదార్థముల తెలుఁగుపేర్ల రేఫఱకారము లున్నవవి యరయవలెనని వజ్ఝలవారి సిద్ధాంతము (చూ. ఆంధ్రవ్యాకరణ సంహితాసర్వస్వము - 58 - IV విషయము). ఇది వివాదాస్పదము. చిత్రకవి పెద్దనయు (శిరోమణి సంగ్రహించిన) రేఫఱకార ప్రకారములో అకారాద్యక్షరములపై నెన్నెన్ని 'ర - ఱ'లు గలవో పేర్కొనఁబడియె. ఏ యే యక్షరములమీఁద లఘ్వలఘురేఫలు గలవో యా

విషయమును సూత్రించి, తరువాత ‘ లఘువశ్శిఖి ’ అనుకారికను రచించె నదర్వణుఁడు ఈ సందర్భమునఁ బ్రాచీన సంప్రదాయముంబట్టి సంఖ్యాపరముగ నర్థముచేయుటే ప్రకరణోచితమని తోఁచెడు

విభక్తిపద్ధతి

ఇందు విభక్త్యంత శబ్దరూపములు ప్రయోగ పురస్సరముగఁ బ్రదర్శితములు

4 – 573 పులకలు – పులకములు, అలకలు – అలకములు, హంసలు – హంసములు, తరంగలు – తరంగములు వీనికి ముపర్ణకలోపము వికల్పము ఇట్టి పద్యమే కవిసంజీవనిలో నున్నది (2-7) దానిఛాయ యిది

ఇందు తరగ అను రూపముగూడ నొసఁగఁబడినది తరంగశబ్దమునకు వైకృతము తరఁగ, సంస్కృత తరంగశబ్దమునకు తరఁగ రూపభేదము కాదు.

4 – 578 రఘు – రఘువు, బాహు – బాహువు, రాహు – రాహువు, ఊరు – ఊరువు, మేరు–మేరువు (వువర్ణక లోపము) ప్రాచీన లాక్షణికు లిట్లే చెప్పిరి ప్రథమైక వచనాంతమున వువర్ణకలోపము రాహు బాహు శబ్దద్వయమునకే కలదు తక్కినవారికిఁ బ్రథమైకవచనేతర విభక్తిలోనే వువర్ణలోపము ప్రాప్తించును.

4 – 584 కొన్ని యమహత్తులకు మహద్వివక్ష (తిర్యక్పదములు పురుషవాచకములై పరఁగును) ఉరగుఁడు, సముద్రుఁడు

587 చరిత – చరితము ముపర్ణక వికల్పలోపము

589 కంటె పరకత్వమున నవర్ణలోప వికల్పత

విష్ణునకంటె – విష్ణుకంటె

591 కేలు – నిత్యైకవచనము, ఇరులు – నిత్యబహువచనము.

కేలులు, కేళ్లు అను బహువచనరూపములు ప్రయోగదృష్టములు

ఇరులున – అని యేకవచన ప్రయోగమునుగలదు

కేలుల (విష్ణుపురా - 3 - 101), కేళ్ల (ఆముక్త - 4
ఇరులున (విజ్ఞాన - ప్రా - 105)

592 విశేషణంబుల షష్ఠికిఁ బ్రథమ.
ఉ॥ బాహాబలుఁడు వీరజాక్షునకు.

594 మహతీతర స్త్రీలింగ విశేషణము ఉభయవిధములు.
ఉ॥ యశోదాతనయ కృపాదృష్టి సౌఖ్యదాయికము

596 అప్రాణివాచక విశేషణముల బహువచనమున కేకవచనము రావచ్చును.
ఉ॥ హరికీర్తితతులు విఖ్యాతము.

విభక్తిసంధి క్రమలక్షణము

అచ్సంధియందుఁ బొల్లనకారమునకు ద్విత్వము.
ఉ॥ హరియించు న్నఘములు.
ఇది కవిసంజీవని లక్షణము. భీమనానంతాది లాక్షణికులు ద్రుతద్విత్వ సంధిని దుస్సంధియని దోషప్రకరణమునఁ జేర్చిరి.

4 - 602 అచ్చుపైనచ్చు సంధి సేయంగవచ్చు.
ఉ॥ శౌరిచ్చు, ఎంతధికము, కినుకుడుగు, కృష్ణుఁడనఁగ.
'శౌరిచ్చు' వంటి తత్సమస్వరములకు సంధిలేదని లాక్షణిక మతము. 'క్వచిత్ప్రవృత్తిః క్వచిదప్రవృత్తిః...' 'కుత్రచి త్సంస్కృతీయోపి ప్రాణోప్యత్ర చ్యుతోభవే' త్తని యాథర్వణము. కొన్నియెడల సంధిగలదనుచున్నది. దీని కర్వాచీన ప్రయోగము లసంఖ్యాతములు. పోతపికవి ధారాళముగా నుపయోగించె.

4 - 604 కొన్నియచ్చులపై యకారాగమము వచ్చును.
ఉ॥ అబలాయేలె, ఇచ్చయపూర్వము. అది యచ్చెరువు.
తెలుఁగున సంస్కృత శబ్దప్రయోగము.

4 - 605 సంస్కృత క్రియలు, విభక్తులు, అవ్యయములు ఒకచోఁ దెలుఁగున నిష్టము. ఉ॥ మనసా భజింతు, విష్ణురూపాయ నమశ్శివాయ యని.

సంస్కృత విభక్తి క్రియావ్యయములు తెలుఁగునఁ బ్రయోగింపరాదని ప్రాచీన లాక్షణికానుశాసనము. అనుకరణసహితముగాఁ బ్రయోగింప వచ్చును. కాన రెండవ యుదాహృతి సాధువు.

4 - 609 రాజన్‌శబ్ద జకారలోపము.

ఉ॥ రాయంచ, రారాజు వలరాయఁడు.

4 - 609 రాజన్‌శబ్దము తత్సమమున 'రాజు' అగును 'రా, రాచ, రాయ' అన్నవి రాజశబ్ద తద్భవములు. వృత్తియందుఁదద్భవ 'రాచ' శబ్దములోని చ వర్ణము లోపించును ఇది తత్సమతద్భవ విషయకము లక్షణమున స్పష్టముగాదు.

సంధి సమాస విచారము

ఇఁక నిక్కడనుండి (4 611 - 696) తుదవఱకు (ఉపలబ్ధ భాగమువఱకు) సంధిసమాసాది వ్యాకరణాంశములు దెలుపఁబడినవి. ఈ పద్యము లన్నియు ననంతుని ఛందము చతుర్థాశ్వాసములోనివి యథాతథముగ నుద్ధరింపఁబడ్డవి

సమాసములవఱకుఁగల గ్రంథమే మనకు లభించినది ఆతరువాత దశవిధ దోషములు, నవరససంగతులు, చ జ య వ స ర వర్ణసంకేతములు, వక్రులఘు క్రారలుగల శబ్దములు చిత్రకవితావిశేషములు అనునంశము లుండవలెనని చతుర్థాశ్వాస విషయసూచికా పద్యమువలనఁ (4) దెలియవచ్చుచున్నది

కవి వ్యాకరణాధికారమును, ఛందమునుండి వేర్పఱచి ప్రత్యేక పంచమాశ్వాస ముగా నిర్మించియున్న యుక్తముగానుండును మీఁదు మిక్కిలి యప్పకవివలె విష యానుపూర్వి పాటింపఁబడియున్న రమ్యముగా నుండెడిది మొత్తముమీఁద నీశిరోమణి లాక్షణికాగ్రణులకు వాఙ్మయచరిత్ర పరిశోధకులకు నత్యంతోపకారకము

చిత్రకవిత్వము

లక్షణశిరోమణిలోఁ జిత్రకవితారీతులు కొన్ని ప్రదర్శితము లు ఆశు, మధుర చిత్ర, విస్తరములని కవిత చతుర్విధములు.

ఆశుకవిత — కలము కాగితము లేక యడిగినవెంటనే యాశువుగఁ జెప్పెడు కవిత అష్టావధాన, శతావధాన, ఘటికాశత గ్రంథకల్పనాదు లీ తెగకుఁజెందినవి

మధురకవిత — దేశికవితాభేదములగు పదములు, గేయములు, దగడలు, ఉదాహరణములు మున్నగు రచనావిశేషము

విస్తరకవిత — పురాణప్రబంధాది విరచన

చిత్రకవిత — శబ్దవర్ణచిత్రరచనలు, గర్భబంధకవిత లిందుఁజేరును ఏకాక్షరి, ద్వ్యక్షరి, పాదభ్రమకము, పాదగోపనము, నిరోష్ఠ్యము, అనులోమవిలోమము ఇత్యాదులు శబ్దాక్షర చిత్రకవితయగును ఒక పెద్ద పద్యగర్భములో మఱియొకటి రెండు పద్యముల నిముడ్చుట గర్భకవిత చంపకములో గీత కందములు గర్భితములుగా వచ్చును పద్మ చక్ర నాగాకారముల చిత్రముల యిండ్లలో నక్షరముల నిమిడించుట బంధకవిత

తెలుఁగు చిత్రకవితకు సంస్కృత చిత్రకవితయే మాతృక వ్యంగ్యస్పర్శలేని చిత్రకావ్య మధమకావ్యమని సంస్కృతాలంకారికుల యుద్ఘాటనము రసాపకర్షకమను మాట యటుండఁగాఁ జిత్రకవిత యొక వినోదరచన, శబ్దాలంకారము అందుచేతనే సంస్కృత సాహిత్య లక్షణగ్రంథములలోఁ జిత్రకవితారీతులు ప్రదర్శితములు మాఘ భారవి మహాకావ్యములలోను యమకరత్నాకరాది గ్రంథములలోను చిత్రకవిత సంతరింపఁబడియున్నది.

కవితలో వైవిధ్యము మనఆహ్లాదప్రదము 'ఆశుకవిత్వంబు లల్లితేనేసరా చిత్రప్రబంధముల్ సెయవలదె' అని ముద్దుపళని కవయిత్రి రాధికాసాంత్వనమున నుగ్గడించె

'కవులమం చంతింతగా నల్లితేగాదు, చిత్రప్రబంధముల్ చేయవలయు' నని వేణుగోపాలశతకకర్త పోలిపెద్ది వెంకట్రాయకవి యానతిచ్చెను

చదువరులకు రుచిభేదము కలిగించుటకై యట్టి చిత్రకవితారచనను మహాకవు లాంధ్రవాఙ్మయమున నన్నెచోడుని కాలమునుండి యీనాఁటివఱకుఁ గొంచెముగనో గొప్పగనో ప్రదర్శించుచు వచ్చెదరు

చిత్రకవితాప్రక్రియను బ్రదర్శించిన తెలుఁగు గ్రంథములు — కావ్యాలంకార చూడామణి, చిత్రకవి లక్షణసారసంగ్రహము, నరసభూపాలీయము, అప్పకవీయము

(ఇవి లక్షణగ్రంథములు), నన్నెచోడ కుమారసంభవము, జైమినిభారతము, పారిజాతాప హరణము, కళాపూర్ణోదయము, రసికజనమనోభిరామము, కవిరాజమనోరంజనము, దశావతారచరిత్ర, ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము - మున్నగునవి యెన్నఁ దగినవి ఇందుఁ బ్రబంధరాజమునఁ జిత్రకవిత పరాకాష్ఠనందినది శిరోమణిలోఁ బ్రబంధరాజ చిత్రకవితాపద్యము లుదాహృతములు.

చిత్రకవిత తెలుఁగు వాఙ్మయములోఁ బ్రత్యేకశాఖగాఁ బరిగణింపఁదగినది దీనింగూర్చిన గ్రంథము నాచే నంతరింపఁబడుచున్నది

శిరోమణికారుఁడు తృతీయాశ్వాసాదిలో 'చిత్రకవిత్వ వృత్త బంధరీతులఁ దేట గావింతు' నన్నాఁడు కాని యా యాశ్వాసాంతమునో 'చిత్రకవితా ప్రకారమ్ములు లక్షణలక్ష్యములు విశదమ్ముగా విశ్రమాధికారమను నాలుగవ యాశ్వాసంబునఁ దేటఁ జేసెద' నని రచించె మఱి చతుర్థాశ్వాసాదిలో 'చిత్రలక్షణ కవితావిశేషములను దేటఁజేసెద' నని వచించె

రమణకవి చెప్పఁదలఁచిన చిత్రకవితావిశేషముల పట్టిక తృతీయాశ్వాసాంత వచనమున నిట్లున్నది (3-427)

'పాదభ్రమకము, సౌగంధికకుసుమమంజరీగర్భి తోత్పలమాలిక, కందగర్భిత చంపకమాల, వృత్తకందఖడ్గగర్భితసీసము, వృత్తకందగర్భితసీసము, మంగళమహాశ్రీ వనమయూరగర్భిత లయగ్రాహి, మణిగణనికర నవాక్షర కందత్రయ షడ్విధగర్భిత సరసిజవృత్తము, గీతగర్భితవృత్తము, ఖడ్గగర్భిత సుగంధివృత్తము, అత్వ - ఇత్వ - ఉత్వ - ఏత్వ - ఔత్వ కందములు, పద్యగుణితము, ఓష్ఠ్య నిరోష్ఠ్యము, జిహ్వాచల జిహ్వము, శంఖ - చక్ర - గదా - శార్ఙ్గ - ఛత్ర - చామర - యక్షయంత్ర - గోమూత్రికా - ఖడ్గ - కంకణ - నాగ - పద్మ - కాలచక్ర - హల - మణి - పుష్పమాలికా - పుష్పగుచ్ఛ - పంచావరణచ్ఛత్ర - రథ - మహామేరుచ్ఛత్ర - క్షురికా - దశావరణచక్ర మహాబంధములు - పాదగోపనము - ఏకపాద ద్విపాద త్రిపాద సంఘటనము - కల్పిత కల్పవల్లి

తృతీయాశ్వాసమునఁ జిత్రకవితావిశేషములఁ బేర్కొన్నాఁడు కాని లక్ష్యలక్షణ ములు విశదీకరించిన చతుర్థాశ్వాసము తుదిభాగము మన దురదృష్టమున నష్టమైనది. కాని యొకానొకప్రతిలో నొక పండ్రెండు చిత్రకవితాపద్యములు లభించెను

అవి — చక్ర, నాగ, పద్మ, పుష్పమాలికా, గోమూత్రికా, ఛత్రబంధములు ఓష్ఠ్యాచల జిహ్వాద్వ్యక్షరి, అనులోమ విలోమము, పాదగోపనము గర్భకవితాపద్య మొక్కటియు నుపలబ్ధముగాదు ఇందు రెండేసి నాగ, పద్మ పుష్పమాలికాబంధము లున్నవి అందొక్కొక్కటి ప్రబంధరాజమునుండి యుద్ధరింపఁబడినవి ఛత్రబంధము లక్షణము దానికిచ్చిన పద్యమునఁ బొసఁగకున్నది, పుష్పగుచ్ఛబంధముగా సంతరింపఁ బడినది బంధచిత్రము లనుబంధమునఁ గూర్పఁబడినవి

చిత్రకవితా ప్రయోజనమున కొక నిదర్శనము —

ఆంధ్రబిల్హణీయము పండితపెద్దికృష్ణస్వామి రచనగా గోచరించుచున్నది అందలి యవతారికలో చిత్రకవి సింగరార్యసూనుఁడు నారసింహకవి వచ్చి మెచ్చి కృష్ణస్వామిని బిల్హణకృతిని రచింపఁ బ్రోత్సహించి రచనలోఁ దోడ్పడినట్లు చెప్పఁబడినది ఆకృతి ప్రథమాశ్వాసాంతమునఁ జక్రబంధపద్యమున్నది చక్రబంధమున 3 వ, 6-వ వలయము లందు కవిపేరు, గ్రంధముపేరు లేదా కృతిపతిపేరు రావలయును బిల్హణీయచక్రబంధ తృతీయ వలయమున 'సింగరార్యకవి' పేరున్నది దీనివలన సింగరార్యకవి రచించిన బిల్హణీయమును నాతని సూనుఁడు ద్రవ్యలోభమునఁ గృష్ణస్వామికి నవతారికాదుల మార్చి రచించి విక్రయించియుండునని తెలియఁగలదు చక్రబంధములో కవిపేరు నిగూఢముగానున్న విషయము కృష్ణస్వామికిఁ దెలిసియుండదు సింగరార్యకవి రచించిన రాఘవవాసుదేవీయద్వ్యర్థికావ్యమున (అముద్రితము - లిఖితప్రతి - మదరాసు ఓరియంటలు లైబ్రరీ డి నెం 688) తాను మున్ను బిల్హణీయమును జేసితినని జెప్పుకొన్న పద్యముగలదు చక్రబంధచిత్రకవిత వాఙ్మయచరిత్ర కెంతటి యుపయోగ కారియయ్యెనో కోవిదుల కెఱుక

అంతేల? శిరోమణి లిఖితప్రతి తుదలోఁ బ్రత్యేకముగా లభించిన చిత్రకవితా పద్యములలోని చక్రబంధము 3 - 6 వలయములలో 'కవివేంకటాద్రి, ప్రబంధరాజము' అను పేళ్లున్నవి ఇది శిరోమణికారునిదని తొలుతఁ దోఁచెను ప్రబంధరాజముపేరు చూచి యయ్యది గణపవరపు వేంకటకవి ప్రబంధరాజములోనిదేమో యని పరిశీలింపఁగా నది యందలిదని తెలియవచ్చె పద్యమునకు శిరోమణిలో నాకరము చెప్పఁబడదు మఱి యట్లే పరిశీలింపఁగా నాగ, పద్మ, పుష్పమాలికా బంధములలో నొక్కొక్కటి ప్రబంధరాజమునుండి సంగ్రహింపఁబడినవని తెలియనయ్యెను శిరోమణిలో ప్రబంధ

రాజమునుండి యుదాహృతులున్నవని తెలియుటకు దానిద్వారా కాలనిర్ణయమునకు సాధనమైన దీ చక్రబంధమే

గ్రంథవైశిష్ట్యము

లక్షణశిరోమణిలోని నూతనాంశములు

సాధారణముగా నితరాంధ్ర లక్షణగ్రంథములలోఁ జెప్పఁబడని విషయము లనేకము లీ శిరోమణిలోఁ గానవచ్చును అయ్యవి యీ క్రిందివి —

II ఆ

1 రహసంయుక్తాక్షరపూర్వవర్ణము వికల్పముగా లఘువుకావచ్చు ననుట
2 శత్రువధోపాయలక్షణక్రమము
3 దుష్టగణసంయోగము - అట్టి సంయోగముగల కతిపయవృత్తనిర్దేశము
4 బ్రహ్మాస్త్రప్రయోగము.

III ఆ.

5 26 అక్షరములకుఁ బైఁబడిన ఛందస్సులు 27 మొదలు 36 వఱకు ఛందముల పేళ్లు
6 స న యతులు, ద్వంద్వయతులు.
7. నూతనకల్పిత వృత్తములు
8 ఉపరివృత్తములు (తర, లలిత, ఘనవినదములు).
9 విషమవృత్తలక్షణము - పోత్తపిత వివంగడించి కల్పించిన నూతన స్వస్థాన వృత్తములు.
10 శ్లోకలక్షణము
11. 26 ఛందస్సులకు గురులఘుసంఖ్య.
12. అర్ధసమ - విషమవృత్తసంఖ్య
13. కందభేదములలోఁ గొన్ని

14. ఆర్యాకందము - లఘ్వంతపద్యము.
15. కంద గురులఘు సంఖ్యాక్రమము.
16. సీసగీతముల యుత్పత్తి - వానింగూర్చిన ఋగ్వేదబ్రాహ్మణ ప్రస్తావన (విషమసీసము నృపతికిఁ జెప్పరా దనుట).
17. విషమగీతులలో మలయగీతి.
18. ద్వాదశవిధసీసములలో - ఉత్సాహ వేదండ విషమసీసము, గీతరహిత చతుష్ప్రాసనసీసము, అర్ధసమ సీసములో గీతిసమ్మేళనము, చతుర్మాత్రా గణాత్మక సర్వలఘుసీసము.
19. ఏకపద మంజరీద్విపద.
20. మహానవమి పద్యము.
21. శుద్ధమంజరి, కలియుగమంజరి.
22. కందవృత్త సీసమాలికలు.
23. పంచవిధ గద్యభేదములు.
24. ఏలాలక్షణము.

IV అ.

25. చరణాది విశ్రమస్థాన మను నిర్వచనము.
26. యతిమైత్రికి సారూప్య సామీప్య స్థానసామ్యాది కారణములు.
27. దేశీయయతిలో సంధిలేని యేకపదమధ్యవ్యంజనముమీఁది స్వరముతో మైత్రి.
28. ప్రాసయతి చెల్లు పద్యముల నిర్దేశము.
29. అభేదయతిలో ర - ల, ఠ - శ, ల - డ మైత్రి.
30. అభేదప్రాసలో ద - డ మైత్రి.
31. సావర్ణ్యయతి.
32. అనుస్వారోష్మయతి.
33. చత్వానునాసికయతి.

34 సంయుక్తయతిలో - క్షకార, కియ్యవడి, వట్రువసుడి, క్రారవడి, గిలుక ప్రస్తావన
35. యళవర్గద్వయయతి.
36 సవర్ణప్రాసయతి
37 అలుక్సమాసయతి
38 ఘఞ్యతి
39 ఋ - ౠ ప్రాస.
40 సావర్ణ్యప్రాస
41 ర - ల ప్రాస
42 శ - ష - స ప్రాస.
43 ద - ధ, బ - భ ప్రాసలు
44 తెలుఁగులో అగస్త్యవ్యాకరణ ప్రస్తావన
45. సంస్కృత విభక్త్యంతశబ్ద ప్రయోగము
46 రాజశబ్ద జకారలోపము.
47. ఆంధ్రశబ్ద చింతామణిలో - 'తత్సమగ స్తద్భవగ' యను సూత్రము
48 ఇవిగాక యటనట వచనములలో యతిప్రాసభేద సాదృశ్య సమీక్షలు - వాటిసంఖ్యలు - 4-73, 201, 245, 264, 275, 285

అజ్ఞాత గ్రంథములు - గ్రంథకర్తలు

శిరోమణివలనఁ గొన్ని యపూర్వాజ్ఞాత లక్ష్యలక్షణగ్రంథములు, అందలి పద్యములు, అజ్ఞాతకవుల నామధేయములు విజ్ఞాతము లగుచున్నవి

నీతిసారము (1-50)

భీమన ప్రార్థనాపంచాశికము (4-84)

భీమన శివస్తుతి (4-147)

సర్వదేవుని ఆదిపురాణము (4-94, 226)

పఠాపృతం అప్పన బృందావనంభవము (4-123)

పురుషార్థసారము (4-151)
నందిసింగయతిమ్మన త్రిస్థలీదండకము (2 155)
శతపక్షిసంవాదము - లక్కాభట్టు (క్షేమేంద్రుఁడు) (4 348)
భీమన్నమిత్రపద్ధతి (4-153)
భాస్కరుని కందశతకము - అల్లయవేమ మకుటము (4 152)
వామనచరిత్ర (4 215)
సత్యావధూప్రణయప్రబంధము - అల్లసాని పెద్దన (4-67)
కృష్ణగోపికాలంకారము (4 51)
నాగాభరణము (1 56)
ఉత్తమగండచ్ఛందము - చిత్రపు భీమన (4-35, 78, 159)
ఉభయకవి లక్కాభట్ల లక్షణము (4-16)
ఆంధ్రకవితాపితామహుని అలంకారము (4-183)
కవికంఠపాశము (4-236)
ఛందస్సారసంగ్రహము (4-263, 267, 272)
కౌస్తుభాభరణాంకుని లక్షణము (4-503)
లక్షణతిలకము - లింగమగుంట రామన్న (1 117, 2-177)
లక్షణసారము - ,, ,, (4 306, 307)
అగస్త్యవ్యాకరణము (4 514)
వరకవి వెంకట్రామన్న (లక్షణకర్త) (3-266, 268)
ఏకభీమన (గ్రంథము ?) (4-98)

కవులంగూర్చిన కొన్ని విషయములు

రంగనాథుఁడు — అచ్చవెల్లి రంగన్న రామాయణద్విపద (4 39), అచ్చవెల్లి రంగనాథుఁడు (4-221) ఇంటిపేరు అచ్చవెల్లి(ల్లి)వారని తెలియుచున్నది.

విన్నకోట పెద్దన — పీర్లకోట పెద్దిరాజు (4-461) ఒక్కస్థలమందు మాత్రము 'పీర్లకోట' అని యున్నది తక్కినపట్టుల 'విన్నకోట' యనియే కలదు. ఇతని

కావ్యాలంకారచూడామణిని పెద్దిరాజు అలంకారమని లాక్షణికులు వ్యవహరించిరి చిత్రకవి పెద్దన ల సా సంగ్రహమును పెద్దిరాజుఛంద మన్నారు గణపవరపు వేంకటకవి తన యాంధ్రప్రయోగ రత్నాకరములో 'పిన్నకోట' అని లిఖించినాఁడు లక్షణదీపికలోను నొకచో 'పిన్నకోట' అని కలదు

గౌరన — కేతరాజు గౌరన్న హరిశ్చంద్రద్విపద (4-170) 'పోతరాజు గౌరన' అని వార్తాకవి లక్షణదీపిక కవులచరిత్ర ప్రకారము గౌరనతండ్రి అయ్యలుమంత్రి, తల్లి పోతాంబ, పెదతండ్రి పోతనామాత్యుఁడు తల్లినిబట్టి పోతరాజయ్యెనా ? మఱి కేతరాజెవ్వఁడు ?

లింగమగుంట రామన్న — (61-117, 2-177, 4 306) లింగమగుంట తిమ్మకవి అన్నగారు రామన్న తిమ్మకవి సులక్షణసారము రచించె అన్న రామన్న లక్షణసార (తిలక)ము విరచించెఁ గావలయు

లక్కాభట్టు — క్షేమేంద్రనామాంతర వ్యవహృతుఁడు అది పౌరుషనామము గానోపు ఉభయకవి బిరుదాంకితుఁడు, లక్షణగ్రంథకారుఁడు

అల్లసాని పెద్దన - ఆంధ్రకవితాపితామహుఁడు — మనుచరిత్రనేకాక అలంకార (లక్షణ) గ్రంథమును, సత్యావధూప్రణయప్రబంధమును సంతరించినట్లున్నది ఆముక్త మాల్యదలోఁ గృష్ణరాయలు సంస్కృతమున సత్యావధూప్రీణనమును రచించెనని చెప్పఁబడినది దానికిది యాంధ్రానువాదమా ? అయ్యలరాజు రామభద్రుఁడు రాయల సకలకథాసారసంగ్రహమును దెనిఁగించె నందురు పెద్దనయు సత్యాప్రీణనము దెలిఁగించెనేమో ?

మూర్తి - రామరాజభూషణుఁడు — మూర్తికే రామరాజభూషణ బిరుదనామము అళియరామరాజాశ్రయమువలన స్థిరపడెనని కవిచరిత్రకారుల యభిప్రాయము ఈ రెండుపేర్లొక్కరిదేయని కొందఱు, మఱికొంద రిద్దఱుకవులవని తలంచెదరు ఈ విచికిత్సకు సమాధాన మిందుఁగలదు మూర్తి వసుచరిత్ర (4 367), మూర్తి నరస భూపాలీయము (4 462), నరసభూపాలీయ రామరాజభూషణము (1-46), వసుచరిత్ర నరసభూపాలీయములకర్త మూర్తియని పై నిర్దేశము లుల్లేఖించుచున్నవి మీఁదు మిక్కిలి పై మూఁడవనిర్దేశము నరసభూపాలీయము రామరాజభూషణ ప్రణీతమనియుఁ దెల్లము సేయుచున్నది ఈ యుల్లేఖమువలన మూర్తి రామరాజభూషణు లొక్కరే యనుట సిద్ధాంతితమగును

భాస్కరుఁడు — వీరభద్రారెడ్డిఁ గలసిన కందశతకములో భాస్కరుఁడు చెప్పిన కందశతకము (4-152) అని యున్నది. 'అల్లయవేమా' అని మకుటము. ఈ భాస్కరుఁడెవఁడో ? హుళక్కిభాస్కరుఁడా ? అల్లయవేమారెడ్డి 15 శతాబ్దివాఁడు. వీరభద్ర వేమారెడ్లకు భాస్కరునికిఁగల సంబంధమును వాఙ్మయచరిత్రకారులు పరిశీలింతురుగాక.

నాచనసోమన (ఉత్తరహరివంశకర్త) అనవేమారెడ్డి యాస్థానకవి —

'కవితాకన్యకకెందును ... అనవేమనృపా' (2-163) అను చాటుపద్యము నాచనసోమునిదిగా శిరోమణి యొసఁగినది. ఈ పద్యముతోఁబాటు మఱి నాలుగుపద్యములు అనవేమనృపాలునిపైఁ జెప్పినవిగాఁ గర్తృనిర్దేశరహితముగా వేటూరివారి చాటుపద్యమణి మంజరి ప్రథమభాగములో (పు. 32) నొసఁగఁబడినవి.

అందలి రెండవపద్యము 'కొంచెపు జగములలోపల' అన్నది. ఇది సోమన పద్యమని దీనికి సంబంధించిన కథయొకటి గలదని మా తండ్రిగారు చెప్పిరి. ఆకథ యిది —

సోమన విజయదశమి వార్షికోత్సవ సందర్భమున సంవత్సరమున కొకసారి అనవేమనృపాలునియాస్థాని కరుదెంచి ప్రభువుపై నొక చిన్నపద్యముచెప్పి వార్షిక సంభావననుబడసి వెళ్లువాఁడఁట. ఆ కొలువులోని యితరకవులు ఏకైకదిన ప్రబంధ ఘటనాదక్షులు సోమనపై నసూయగొనిరి. ఈ నవ్వడినరసి ప్రభువు సంవత్సరమధ్యమున సోమనను బిలిపించి పద్యమెంతవఱకువచ్చినదో తెలుపఁగోరెను. అందులకు సోమన యీ పద్యభాగము నిట్లు చదివెను —

'కొంచెపు జగముల లోపల
నంచితముగ నీదుకీర్తి యనవేమనృపా!
మించెను'............

వేముఁడు సోముని బంపివైచి యీ పద్యమును బూర్తిచేసి తెండని తక్కిన కవుల కానతిచ్చెను. ఆకవు లాపద్యశేషమును బూరింప సముచితమైన యుపమానము స్ఫురింపనందునఁ బద్యభావము సరిగా దనిరి. విజయదశమినాఁడు విజయంచేసిన సోమన

'... కరిముకురంబునఁ
బంచాక్షరి శివుఁడు, హరిఁబ్రపంచమువోలెన్'

అని పద్యమును బూర్తిచేసి ప్రత్యర్థికవుల కాహాపుట్టించి సన్మానితుఁ డయ్యెనఁట

ఈ చాటుపద్యసంబంధికథ నాయెఱుకలో నెందును గ్రంథస్థముగాదు. చా. ప. మ. మంజరిలోని యనవేమునిమీఁది పద్యములు నాచనసోమనవని శిరోమణి యుల్లేఖము ద్వారా విదితమగును

నాచనసోమన యనవేమారెడ్డి యాస్థానకవియని దీనఁదెలియఁగలదు సోమనను బేర్కొన్న బుక్కరాయలశాసనముకాలము క్రీ శ 1344 అని కవిచరిత్రకారులచే నిర్ణీతము అనవేమునికాలము క్రీ 1362 - 80 ఈ కాలములు సోమునికాలమునకు సరిపడుచున్నవి ఈ యంశమును ఆంధ్రవాఙ్మయచరిత్రకారులు పరిశీలించి సంగ్రహింతురుగాక.

శిరోమణిలో గమనింపఁదగిన విషయవిశేషములు

పూర్వకవి నామనిర్దేశమున 'గారు' అను మర్యాదావాచకము విధిగా నుపయోగించుట —

గారని పేర్కొన్నవారిలో అప్పకవిగారు ప్రథములు అప్పకవీయములో రెండుచోట్ల 'గారు' శబ్దప్రయోగముగలదు

సూరపరాజుగారు (2 137), నన్నయతిక్కనగార్లు (8-183) గణపవరపు వేంకటకవి యాంధ్రప్రయోగరత్నాకరములో (అముద్రితము - దీనిప్రతి - తంజావూరి గ్రంథాలయమునఁగలదు) కొన్నిపట్టుల 'గారు - వారు' ప్రయోగములు గాననగును

'లక్షణకవి అప్పనగారి యథావాల్మీకిరామాయణము, చామకూరివారి సుభద్రాపరిణయము, పెద్దిరాజువారి కథాసారము'

కస్తూరిరంగకవి తనఛందములో 'ధూర్జటివారి కాళహస్తీశ్వరశతక' మని యొక్కచోఁ బేర్కొనె (రంగ - 3-27).

ఇఁక శిరోమణిలోనివి కొన్ని — చిత్రకవి పెద్దనగారు (1-39), భీమనగారు (1-41, 43), అనంతనగారు (2-33), వెల్లంకి తాతంభట్టుగారు (1-47), లింగముగుంట రామన్నగారు (2-177), ముద్దరాజు రామభద్రయ్యగారు (4-85), వార్తాకవి రఘునాథయ్యగారు (4 76).

మఱి అథర్వణాచార్యులు, కేదారభట్టాచార్యులు, భాస్కరాచార్యులు ఆ యాచార్యవాచకములతోఁ గొందఱను సంస్కృతభాషలో రచించినవారిని పేర్కొనెను

ప్రబంధపరమేశ్వరుఁడు, శబ్దశాసనుఁడు, సోమయాజి, ఆంధ్రకవితాపితామహుఁడు అని బిరుదమాత్రముచేఁ బెద్దలఁ గొందఱిని పేర్కొనెను

సర్వత్ర నియతితో గారని నామనిర్దేశమొనర్చి పూర్వులయెడ గౌరవము ప్రకటించిన యుదాత్త సంప్రదాయమొక శిరోమణికారునికే దక్కినది

ఉదాహృతగ్రంథ నామనిర్దేశములతో విశేషములు

కుండలీకరణములలోఁ బ్రచురమైన పేళ్లు చూపఁబడును

దీపిక (లక్షణదీపిక), విష్ణుచిత్తీయము (ఆముక్తమాల్యద), పెద్దిరాజు అలంకారము (విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణి), కవిసంజీవని, కవిలోకసంజీవని (కవిజనసంజీవని), కవిరాజగజాంకుశము (కవిగజాంకుశము), సుభద్రాపరిణయము (విజయవిలాసము), విక్రమార్కచరిత్ర (కొఱవి గోపరాజు సింహాసన ద్వాత్రింశిక, ఇది జక్కన కృతిగాదు), ఆంధ్రకవిచింతామణి (ఆంధ్రశబ్దచింతామణి), ఆంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానము (అథర్వణకారికావళి)

ఆముక్తమాల్యద యాంధ్రకవితాపితామహ (అల్లసాని పెద్దన) కృతిగా నిర్దిష్టము శిరోమణికారునికిఁ బూర్వులగు నప్పకవ్యాదులు నట్లే పేర్కొనిరి

ప్రయోగలక్ష్యపాద నిర్దేశము

శిరోమణియందు లక్షణములకుఁ జూపిన లక్ష్యపద్యములలో నా ప్రయోగ మే పాదమునందున్నదో యటనట మున్నుగా సూచింపఁబడియున్నది ఈ పద్ధతి యీ కృతిలో సర్వత్ర నిర్వహింపఁబడినది తక్కిన లక్షణగ్రంథములలో నీరీతి గానరాదు ఇందులకుఁ గొన్ని యుదాహరణలు —

పూండ్ల లక్ష్మీనృసింహకవి త్రిలింగశబ్దానుశాసనమున 1-9 రేఖాసంఖ్యాసందర్భ సహితముగ లక్ష్యప్రయోగములు నిర్దేశింపఁబడియున్న

సా ధు పా ఠో ప ల బ్ధి

(4 65) సోమయాజి ప్రయోగము శాంతిపర్వము కందము 4-వ పాదమున నవర్ణమునకు జ్ఞా యతిలక్ష్యము

(4 92) ఓనమాలయనుటకు సోమయాజి ఆనుశాసనికము-కందము 2-వ పాదమ్మున అఖండయతి ప్రయోగము-లక్ష్యము

(4-113) చిన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణియందు ట త ప వర్గువులు మూఁటికి చంపకము 2-వ పాదమున 3 వ చరణమున 4-వ యడుగున విశ్రమంబుగాఁ బిందుప్రయోగము లక్ష్యము.

(4 410) లఘువుమీఁద అర్ధబిందుప్రాస ప్రయోగము ద్రోణపర్వము మత్తేభము 4-వ పాదమున లక్ష్యము ఈ లక్ష్యమున వరుసగాఁ బ్రాసాదిశబ్దము లివి —

కడకన్ను — ఎక్కుడు — కడిఖండంబు — పెక్కున్ముల్లే, యుండు

ఈ నిర్దేశమునలన - ఏయుఁడు - అను వాక్యాంతర ఉ వర్ణకము సార్ధబిందుకమని స్పష్టమగును అట్లుగానున్న నీ పద్యము లక్ష్యము కాఁజాలదు అనంతరార్థక డు వర్ణకము నిర్బిందుకమని లాక్షణికాభిప్రాయము ఈ నిర్దేశము లేకున్న నేపాఠమం దేశబ్దము సార్ధబిందుకమో తెలియరాదు

(4-430) ఆదిపర్వము కందము 4-వ పాదమున అర్ధబిందు నిర్బిందువులకు ప్రయోగము లక్ష్యము లిఖితప్రతిలో బద్యపాదా దిట్లున్నవి —

'వీంక దాంకిన మూక ఆకరమున'

ప్రాచీనలేఖన సంప్రదాయానుసారము 'వీంక, తాంకి' అనువానిని 'వి క, తాకి' అని సార్ధబిందుకములుగా గ్రహింపవలెను. నిర్దేశప్రకారము 'అకరము' లో నరసున్న యుండదు మూఁకలో నున్నదనవలెను మూక నిర్బిందుకము, అఁకరము సబిందుకమని కొందఱిమతము, అప్పకవిమతమున 'మూక' నిర్బిందుకము (చూ అప్ప. 3-305 మూకలు విరియించి - వీక - ఖండాఖండ ప్రాసలక్ష్యము). అహంకారశబ్ద వైకృతము అఁకరము సబిందుకమని కొందఱు, ఆగ్రహశబ్దభవము అకరము నిర్బిందుకమని కొందఱు మందలింతురు శిరోమణిమతమున నిర్బిందుకము

సా ధు పా ఠో ప ల బ్ధి

శిరోమణి యనేక లక్ష్యలక్షణగ్రంథ పద్యముల నుదాహరించె ఇందలి కొన్ని పాఠములు నేఁడు ముద్రితములైన యా యా గ్రంథపద్యపాఠములకన్న యుక్తతర

ములుగానున్నవి. కొన్ని లక్షణగ్రంథపద్యములలో లోపించిన పాదములు దీన లభించు చున్నవి. ఉస్మానియా విశ్వవిద్యాలయమువారి యాంధ్రమహాభారత సంశోధితముద్రణ ములో నీ శిరోమణిలోని భారతపద్యోద్ధరణములు సంగ్రహింపఁబడవయ్యెను. వారు పరిశీలించిన లక్షణగ్రంథ పట్టికలో నిది చేరలేదు. ఈ క్రింద నట్టి పాఠవిశేషములఁ గొన్నింటిని బ్రదర్శించెద.

(4 601) 'దీనినెట్టులఁ గ్రమ్మఱింతు మదీయ భాషణమెన్నఁడు
న్నేనమోఘముసుమ్ము దిగ్ధరణీందు భానులెఱుంగఁగన్.'

ఇయ్యది శబ్దశాసనుఁడు ఆదిపర్వము 4-వ పాదమున నకారపొల్లుమీఁద అచ్చు ప్రయోగలక్ష్యముగా నిర్దేశింపఁబడినది.

ఈ పాఠము సంశోధిత ముద్రణమున సంగ్రహింపఁబడలేదు. అందలి పాఠ మిది — 'భాషణమెన్నఁడు, న్నేనిమోఘముగాదు దిగ్ధరణీ రవీందు లెఱుంగఁగన్' ఈ పాఠమే స. ల. సా. సం. లో కూచిమంచి తిమ్మన నిత్యవడిలో హల్లుతోడి మైత్రికిచ్చిన యీ లక్ష్యపద్యములో నున్నది. 'ఎన్నఁడున్నేని' సంధిలోని వ్యంజన మునకు 'ధరణీరవీ' లోని 'ణీ' వర్ణమునకు యతి. శిరోమణి పాఠమున 'ఎన్నఁడు న్నేని ... ధర - ణీందు' స్వరయతి సంఘటితమైనది.

(4-583) వేదాద్రీశు విరూరిమందిరు జగద్విఖ్యాత కీర్తీశ్వరున్ — అని పాండురంగమాహాత్మ్యము (1-8) పద్యపాఠము. 'జగద్విఖ్యాత చారిత్రునిన్' అని ల. శి. పాఠము. కీర్తీశ్వరునికన్న చారిత్రుని పాఠము సరసము.

ప్రాసమైత్రి ప్రాసలో నుదాహృతమగు ననంతుని లక్షణములో 'అమరు నన్యోన్యమును ఋ యుతాయుతములు' అను పాదము (1-40) 'అమరు ఋ ౠ యుతాయుతము లన్యోన్యముగను' అను పాఠభేదముతో సంగ్రహింపఁబడ్డది (4-389). అనంతుని లక్షణ పాఠములో ఋకార మొక్కటే కలదు. శిరోమణి పాఠములో 'ఋ - ౠ' లు రెండున్నవి. ఈ రెంటికి శిరోమణిలో లక్ష్యములు గలవు.

శరభక్రీడ — ఇది పరస్థాన విషమవృత్తము. చిత్రకవి పెద్దన ల. సా. సం. లోని పద్యము (2-38). అందు ముద్రణలో - 'చతుర్థాంఘ్రిన్ రాఁగా మ భ స య (సమాంచద్గణంబుల్)' అను పాదమున లుప్తభాగము పూరించి కుండలీకరణమునఁ జూపఁబడినది. 'మ భ స య' గణములున్నవి. కాని షష్ఠాక య గణము గురు ద్వయముగూడ నుండవలె.

ల శి పాఠమిట్లు సమీచీనముగానున్నది (3-217)
'చతుర్థాంఘ్రిఁ రాఁగా మ భ స య య చంచ ద్గ గంబుఁ'
అపరవక్త్రవృత్తము (ల సా సం చిత్రకవి 2-28) అందుఁ బార మిట్లున్నది —

'అనఘయసమమందు భద్రిక
స్జనపతి మాలిని సర్లయందు'

ఇందలి 'జనపతిమాలిని' యర్థరహితము

'భద్రికఁ, జనఁబదమాలిని సర్లయందు' అను చక్కని పాఠము ల శి లోఁ గలదు (3-214) ముద్రిత కవిసంజీవనిలోలేని నూతనపద్యము 'కృతులంగల్గుటఁజేసి ద్వ్యన్తరుపసర్గేభ్యోప ఈత్వ్రక్రియా' (4-274) అను నాదేశయతి లక్షణపద్యము శిరోమణిలో నుదాహరింపఁబడినది

ప్లుతవడి లక్షణపద్యము 'ప్లుతమనఁబరఁగు' అన్నది కవిజనాశ్రయమున (సంజ్ఞ - 70) ప్లుతయతినిజెప్పు 'హరాహ్వానమునందు' అను పద్యము నథస్సూచిలోఁ బ్రక్షిప్తప్రాయముగాఁ జూపఁబడినది శిరోమణి యుద్ధారమువలన నియ్యది మూలపద్యమని యెఱుఁగనగును

(3-233) త్రిభంగి — కవిజనాశ్రయములోని లక్ష్యలక్షణపద్యము శిరోమణిలో సంగ్రహింపఁబడినది ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటిత కవిజనాశ్రయములో 'న న న న న స భ మ న గ' అను గణములతో 28 అక్షరముల త్రిభంగి ముద్రితము ఇది ప్రమాదపతితము 'న న న న న న న స భ మ స గ' అను గణములతో 36 అక్షరములుగలది త్రిభంగి శిరోమణిలో 36 వర్ణములుగల త్రిభంగి పాఠమున్నది

(4 335) పోలికవడి లక్షణము కవిజనాశ్రయములోనిది శిరోమణి గైకొన్నది 'పోలికవడి శీల ముల్లమున కెనయనఁగా శీలంబుల్లంబనఁగా' అను పాఠము క జ మునఁగలదు. 'శీల మ్మమల మ్మనఁగా' అను శిరోమణిపాఠము హృద్యతరము 'దానికెనగాఁగ నెన్మిదే దళముఁగూర్చి' అని ల సా సం పాఠము (2 142), 'ఎన్మిదోదళముఁగూర్చి' అని ల శి పాఠము

(3-371) కవి మూలపాఠము శబ్దదోషమని పరిష్కర్తలు మార్చినారనుట తెలియవచ్చెడు ఏన్మిదో। వంటి ప్రయోగాలు 17-18 శతాబ్ది కవు లవిరళముగాఁ బ్రయోగించియున్నారు

ధీరులెఱిఁగి రచియింతురు (ఆ సా సం 73 పుట) దీనికిఁ 'ధీరులివి తెలిసి సేతురు' అను పాఠము ల. శి. లో గానవచ్చెడు (కి. 369), 'చేతురు' అసాధు రూపమని యిట్టివలి పరిష్కర్తలు ఆ సా సం న సవరించినారనుట తెల్లము

ఆ సా సంగ్రహము 3 ఆ - 20, 25 పద్యములందు (రేఫఱకార నిర్ణయము) పాదములు పాదభాగములు లోపించినవి ఆ లుప్తభాగములు శిరోమణి యుద్ధారములలో లభించెడు

దక్షిణాంతీక ఆ సా సం (2-115) పాఠములు సరిగా లేవు వాని సాధు పాఠములు శిరోమణిలో లభించెడు (3-408)

(4-118) 'అలముచేసిన నగ్గలువ' అను బిందుయతి లక్ష్యపద్యము సోమయాజి యుద్యోగపర్వములోనిదిగా నీయఁబడినది ఈ పద్యము ముద్రిత భారతమున నందును గోచరముగాదు పరిశీలనీయము.

ఇంకను నసంఖ్యాత సాధురమ్యపాఠములు గానవచ్చుచున్నవి అయ్యవియెల్ల నా యీ పద్యముల పుటల యథసూచిలో సమకూర్పఁబడినవి

ఆంధ్రసాహిత్యపరిషత్తు స్వక వివరణగ్రంథములో లక్షణశిరోమణిని గూర్చి వ్రాసిన కొన్నిమాటలు —

ఇందు యతిప్రాస విషయము నేఁడు మనకు లభించుచున్న లక్షణగ్రంథము లన్నింటికంటె విపులీకరింపఁబడియున్నది (ఇది కొంతవఱకు వాస్తవము) 'పెక్కు ప్రాచీన గ్రంథములనుండి లక్ష్యములు గైకొనఁబడినవి దీనింబట్టిచూడ నీకవి అప్పకవి కంటెఁ బూర్వుఁడుగఁ దలఁపఁదగియున్నాఁడు' (ఇందు రెండవ యభిప్రాయము సరిగాదు అప్పకవికి గణపవరపు వేంకటకవికిని తరువాతివాఁడని సహేతుకముగా నిర్ణయించియున్నాఁడను) 'మఱియు నీవఱకు లాక్షణికు లుదాహరింపని పూర్ణార్ధబిందు ప్రాస మిందుఁ జెప్పఁబడినది

పెక్కు నూతనవిషయములున్నవి వానినెల్ల విస్తృతముగాఁ బ్రదర్శించితిని కాని పూర్ణార్ధబిందుప్రాస గ్రంథమందెందును నాకుఁ గానరాలేదు. ఇందలి ప్రాసభేదములలో అర్ధబిందుప్రాసయున్నది. అందు అర్ధబిందు నిర్బిందు ప్రాస ప్రయోగ లక్షణ లక్ష్యములని వచింపఁబడినది అది పూర్ణార్ధబిందుప్రాసగాదు

నన్నెచోడ కుమారసంభవమునా పూర్వార్థబిందుప్రాస యీ క్రింది పట్టులఁ గానవచ్చును:

1.4 వీఁగు నవారా — వ్రా, మాఁగ — లోఁగిన — వ్రేఁగు
6-157 పోఁడిగ — మూఁడు — బ్రహ్మాండము — ఖాండము

కీటిని అర్ధబిందు ద్విత్వబింద్వుప్రాస లందురు. కొందఱు వీఁగు, లోఁగిన, పోఁడిగ, మూఁడు అను రూపములు ప్రాచీనములని కొందఱు పూర్ణబిందుసహిత ప్రాసగా సమర్థింతురు కాని శిరోమణి యట్టి ప్రస్తావన చేయలేదని యెఱుఁగవలెను

లక్షణశిరోమణిలో నూతనములగు శాస్త్రవిషయములు, అజ్ఞాతగ్రంథకవినామములు అదృష్టగ్రంథగతపద్యములు, పద్యసాధుపాఠములు, లక్షణమతభేదములు, అటనట లక్షణసూత్రపరామర్శనము ఆమూలాగ్రముగ సంతరింపఁబడి గ్రంథవైశిష్ట్యమును ప్రపంచించుచు గ్రంథనామమును సార్థకము చేయుచున్నవనుటలో సందియము లేదు.

ప్రయోగవిశేషములు

పొత్తపి వేంకటరమణకవి నిశ్శంక లక్షణచక్రవర్తి ఆతని గ్రంథము లక్షణశిరోమణి - ఛందోవ్యాకరణలక్షణగ్రంథము. కవి బహులక్ష్యలక్షణగ్రంథ పరిశోధకుఁడు. అట్టికవి రచనలో దోషముల నాపాదించుట సల్లక్షణముగాదు కాని రమణకవి స్వీయపద్యములలో విలక్షణప్రయోగములు గానవచ్చుచున్నవి కవికాలమున కిష్టిని నాఁటి (17-18 శతాబ్దులు) నవతరించిన లక్షణగ్రంథములలో ప్రాచీన ప్రామాణికాంగీకృత శబ్దాదిరూపములకు సమాధానము లున్నవి. జీవద్భాషానుశాసన మెల్లెడల, దాక్షిణాత్యరీతిగా నుండెడివి. శిరోమణికారుఁడు నిరంకుశుఁడు ఇఁక నీతని విలక్షణ ప్రయోగాలు

సమాసములు

గ్రాసకకర్మార్థి (2-183), గుణపోంతు, శ్రీదీర్ఘశోభితే (2-103); సమకరూప సుఖవర్ధనముల్ (3-291); వైరివసమాసములు దివపతి (3-310) దివస్పతి యన వలెను, కవిసాగర గిరివాణీ భువి గౌరీమేఘుతిథు (2-154) సిద్ధసమాసమధ్యమందు తత్సమపదము, కర్తభర్తలకు (2-58) కర్తృభర్తృ లనవలె; వేశతకము (1-9) మిశ్ర

ద్విగువు - ఏక వచనాంతము, ధనురాశి (2-40) ధనూరాశి యనవలె కాని దీనిని దత్సమ సమాసముగా గ్రహింపనగు, తమదుశుభాశుభములు (2-53) ఆత్మార్థ బహు వచనమున దుగాగమము, ఉండుటుండములు (1-23) భావద్వంద్వము

సంధులు —

పూర్వాషాఢగు (2-36) పూర్వాషాఢ + అగు, ఎత్తుగీతన (3-18), కనకలతి కమరు (3-37), పార్శ్వనాదన, భిన్ననాదైన (2 95), నవాంశన (2-109), జలధర మాలికనెడు (2-192, సురభన (3 106), కలహంసగును (3 27) — ఇవన్నియుఁ దత్సమస్వరసంధులు

మనుపటట్లు (3 262), పొసఁగెటు (2 55) — ఇది క్త్వార్థకేకారసంధి, కొమరనంతుని (1 12) కొమరు + అనంతుని, తనరనుష్టుపు (3-174) తనరుఁ + అనుష్టుపు చెల్లొకపదమును (3-355) చెల్లుఁ + ఒకపదము — ద్రుతస్వరసంధి, రూపమునన్నిడ (3-381) ద్రుతద్విత్వసంధి, కేశవనంతా (3-158) కేశవ + అనంతా - అని తెనుఁగు సంబోధనాంతశబ్దముల సంధి కేశవ యనంతా యనవలె

ఇట్టిదే కేశవాష్టగణ విరాజితంబు (3-351) కేశవ + అష్టగణ, కల్క్యావతార (3-73) కల్కి + అవతార - కల్క్యవతార యనవలె

తత్సమ శబ్దములు —

అనునాసికము, అంతస్థలు, ఊష్మలు (4 23) విసర్గలు (4 223) ఉదాహరణము (4-61, 136), విరామ (3 173) - మువర్ణకలోపము - చరిత్రాది గణపఠనీయము పునర్వసు (2 37), అర్ధబిందు (4 458), ఒకగురు (3-13) - వీటికి మువర్ణకలోపము. వర్గువు (1 84), మరుతము (2-134) - మరుత్తు అనుటకు, తిర్యగుము (1-97) - తిర్యక్కు - అనుటకు, బ్రాహ్మలకు (1-141) - బ్రాహ్మణుల కనుటకు, శతభిషము - హస్త (2-77) - మువర్ణకలోప వికల్పత ద్విపదము (3 7) ద్విపదియనుటకు. అనుష్టుపుఛందము (3 174) అనుష్టుప్ఛందమనుటకు, గుర్వు (3 257) గురువు అనుటకు - ఇది తత్సమముగానఁ బదమధ్యస్వర మార్చికమునకువలె రాదు బహుగాను (2-198) సంస్కృతావ్యయప్రయోగము, జనైనసములు (4-179) జన + ఏనసములు, ఏనశ్శబ్దము - ఎనస్సుకావలె. ఇది ద్వితీయైకవచనాంత రూపము

సహిష్ణా (3-342) - 'కృష్ణా - సహిష్ణా' అని యంత్యప్రాస - సహిష్ణూ యనవలె

అచ్ఛికశబ్దములు —

తపులు (1-78) తప్పులనవలె - అక్కటాదులందువలె జడ్డకు లోపమున్నది; పదిహేను (1 84), పమ్మారు (3-242), పద్నాల్గు (2-109, 3 243), పదు(ద) కొండు (2-82), పొంతు (2-103), పొంతువు (2-69), పొంతువ (2-96), అవధారు (4-5) ఇట్టిటిదే (4-158), ఇట్టిట్టిదే యనుటకు, వాటివాటికి వేర్వేఱఁ దేటసేతు (3-322) వానివాని కనవలె — కాని యిం దిది ప్రాసయతి నిబద్ధము 'పీటిరోపల నొకమూ టిచే' అని యప్పకవికూడఁ బ్రయోగించె (అప్ప - 4-453)

క్రియలు —

చేతు (3-322) — చేయుదు ననుటకు, రచియింపుడు, వ్రాయుడుత్తమము (2-102, 1-78) రచియించుట, వ్రాయుట యనుటకు - భావార్థక ట వర్ణకమునకు మాఱు డు వర్ణకము, దించఁగను (3-270) - దింపఁగ ననుటకు - ఇది ప్రాసకోఁ బ్రయుక్తము, అనేఘాతువు (4-365) అనుఘాతు ననుటకు, పొత్తపియనేటి గ్రామనామము (1-15) అనెడి యనుటకు, పట్యను జొరుప్రాసము (3-380) - నొచ్చు పాడుక (3-376) - పాడుకొని - కొనికి క ప్రత్యయము

శబ్దరూపములు —

కర్కాటకరాశి (2 43), కర్కాటము (2-113, 116) - కర్కట(క) మనవలె, లేకణ (3-12) తప్పకణ (3-403), రెండో గణంబు (3 308), నాల్గో ముహూర్తము (2-137) ఎన్మిదో ముహూర్తము (2 137) చరణంబనారొప్పు (3-395) చరణంబనరొప్పు ననుటకు కరుణారసము (2-40) రసవాదియగుచో కరుణరస మనవలె, శార్దుల, మార్జర (2-79) శార్దూల మార్జార శబ్దములు ఛందవృత్తము (3-174) ఛందోవృత్తమనవలె, రక్షవిపక్ష (3-346) రక్షోవిపక్ష యనవలె, వనౌక నకులాధిప (2-79) వనౌకో నకుల — అనవలె.

రేఖ - రేఫ యనవలె

రేఖ అకారముచో + వైభక్తికక్రమ (4-5)

ఈరూపము ప్రాసస్థితమగుటచే నిర్ధారకము అటుగాక 'రేఫ' అని గ్రహించిన 'ఫ-భ' ప్రాసయగును శిరోమణిలో సవర్ణప్రాసలో ఫ-భ ప్రాస చెప్పఁబడినది (4 304) ఫ-భ ప్రాస యతనికి సమ్మతమే యనవలె రేఫకు రేభయను రూపాంతరము గలదని కేచిన్మతము రిఫ ధాతువునకు 'రిభ' యని కాశీపాఠము గలదు

పోతన భాగవతమున రేభ శబ్దమంత్యాను ప్రాసనిబద్ధముగానున్నది (చూ. భాగవత - X స్కం ఉత్తర - 622 - సాహిత్య అకాడమీ ప్రతి)

కం॥ జలజభవ, భవుఁడు గనెనొక
నలినాక్షి నివాసమందు నతభద్రేభుజ్
జలదాభుజ్ గతలోభు
న్నలకాళిజితద్విరేభు నంబుజనాభుజ్

మూరు (2-10) మూరు, జాతులవైశ్యుల + కారయఁగను (1 141)

ఇందు 'మూరు' రూపము ప్రాసలోనుంటచే నిర్ధారకము మూరేళు (2 20) ఏళాది (3 244) నాల్గేళు (2-76) 'మూఁడు ఏడు' అనుటకు 'మూరు ఎళు' అన్నవి కర్ణాట భాషారూపములు ఇవి యన్యదేశ్యములుగా గ్రాహ్యములు

విభక్తిరూపములు —

తిట్టుకు (2 5), గుడుసుకేత్వంబు (4-14) —
కువర్ణక పరకత్వమున నగాగమములేమి,

చె, తొ, చాత (చే, తో, చేత) - అను నసాధురూపములు క్రిందచోట్లఁ గాన వచ్చెడు సాధుపాఠము లున్నవేమో ?

చను రాహు శౌమ్యదోషములు కవిచె (2-133)

హల్లులతొ నచ్చు యుతములై చెల్లు (4-69 అధస్సూచి)
కవి భౌమ సౌరిదోషములు వాచస్పతి
చాతఁ దీఱును ఫణి సౌమ్య భాను (2-139)

'చేత' అనుటకు 'చాత' అను వ్యావహారికరూపము యతిస్థానమునఁ బ్రయుక్తము కానోపును

యతులు —

కృతులవి మూలదాఁపన మ + ఱీ (1-9) ఋ - ఱి యతి

'ఋ - రి' లు చెల్లును శిరోమణికారుని మతమున 'ర - ఱ' యతిప్రాసలు విరుద్ధములు

రుగ నల నృపచోర + మృత్యువులనఁదగు (2-148)

ఇది రు - ఋ వడి - శిరోమణి దీనిని జెప్పలేదు

ఋ - రు వడి గావించిన కవిప్రయోగములు పెక్కులు గలవు

యతిభ్రంశము —

ఆశుమాధుర్య వి + స్తార, ధీచాతుర్య (1-14 అధస్సూచి)

'సాశు మాధుర్య విస్తార' అను పాఠము గూర్పఁబడినది అప్పట్టున సహార్థ యతియో యఖండయతియో కాఁదగును ఏకాక్షరీ - ద్వ్యక్ష + రీ ధురీణు (1-14)

శిరోమణిచెప్పిన దేశియయతిచొప్పున బదమధ్య వ్యంజనముమీఁది స్వరమునకు యతి చెల్లవచ్చు (చూ ఓషధీశార్కనేత్ర భా + సురచరిత్ర) (4-53)

అష్టగణంబు లొ + క్కర్తు కమరు. (3 308)

ప్రాసములు —

కలుగు పంద్రెంటి యందును + వఱలు (2-109)

పై రెంటను 'ల - ఱ' ప్రాస శిరోమణికారుఁడు 'ల - ర' ప్రాస చెప్పె ల - ఱ' ప్రాస యతనికి సమ్మతముగాదు ఒరులు దాఁజెడుటయు + నెఱుఁగలేక (2-183)

ఇందు 'ర - ఱ' ప్రాస యున్నది శిరోమణి నిషిద్ధము ఋ ఌ ౡ జ ఋా త న + ర ల. (2-191)

ఇందు 'ఋ - ల' ప్రాస. ఋ ప్రాసచే ఋ - ర లు చెల్లు 'ర - ల' లు గూడఁ జెల్లుఁగాన 'ఋ - ల' లు చెల్లబడియయ్యె ననఁదగును

ఇనుము — గుణము (2-61).

మణినిచయ — తనర (3-83).

పై రెంటను 'న - ణ' ప్రాస గలదు. నకారము సాధ్యణకారముతోఁ బ్రాస నందునుగాని కేవల 'న - ణ' లకుఁ బ్రాస లాక్షణికమతముగాదు.

గురులఘువుల వ్యతిక్రమము :—

దినమణి వృత్తము - సంకలితంబగు షడ్భృతుముని (3-111).

ఇందు షడ్భృతుల్ వట్రసుడికిఁ బూర్వాక్షరము గురువుకావలె. అయ్యది శాస్త్రవిరుద్ధము.

సీ॥ సత్త్వరజస్తమ స్వరములు మృతపంచ,
కములగ్ని వాయుతత్త్వములురక్త । శ్యామచంద్రులును. (2 192)

ఇందు సంయుక్త పూర్వాక్షరము లఘువుగావలె.

సీ॥ ఉ ఊ లు కన్నులు నొగి ఋ ౠ లు.

ఇందు 'ఉ' - గురువు, 'ఋ' - లఘువు. (1-34)

సీ॥ ఆరయఫలములు అ ఆ ఉ ఊ లకుఁ
బ్రీతి ఇ ఈ లు సంతృప్తి జయము. (1-89)

ఇందు అ, ఇ - గురువులు, ఉ - లఘువు.

ఉచ్చారణనుబట్టి గురులఘుత్వముల నెన్నవలెను.

పరిష్కరణము

లక్షణశిరోమణి యింతవఱకు నముద్రితమై లిఖితప్రతులలో దాఁగి యజ్ఞాతమై మూలఁబడియుండినది. అందుచేత వేంకటరమణకవిపేరు కవులచరిత్ర కెక్కలేదు. దీనిఁగూర్చి లక్షణపరిశోధకులు సయితము పరామర్శింపలేదు. ఈ గ్రంథమున నేను పీఠికలో వివరించినట్లు అనేక నూతనాంశములు నిక్షిప్తములై యున్నవి. నా ఛందో రీతులలో దీనిలోని యపూర్వలక్షణాంశముల నటనటఁ బ్రదర్శించియున్నాను. అందు

నేను వక్కాణించిన శిరోమణి విషయవిశేషములను బెక్కింటిని దరువాత నవతరించిన ఛందఃపరిశోధనగ్రంథములు సంగ్రహించినవి ప్రకృతము ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడెమీవలన ముద్రణభాగ్యము శిరోమణికిఁ బ్రాప్తించెను

లక్షణశిరోమణిని బరిష్కరించుట కుపయోగించిన లిఖితప్రతుల వివరములివి -

1 కాకినాడ ఆంధ్రసాహిత్యపరిషత్ప్రతి - పరిషత్పుస్తకభాండాగారమందలి 1297, 148 సంఖ్యలుగల తాళపత్రప్రతులు 1297 లో 1, 2, 3-వ ఆశ్వాసములోఁ గొంతభాగము 148 లో 3-వ ఆశ్వాసము తరువాతిభాగము, 4-వ ఆ లో సంధిసమాసములవఱకు అసమగ్రముగ గ్రంథము లిఖితము వావిళ్ల సంస్థకు చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు 15 7 1949 లో వ్రాసియిచ్చిన ప్రతికి నేను 31-7 52 లో నకలు వ్రాసికొంటిని

2 మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయప్రతులు - R 679 తాళపత్రప్రతి - తుదిభాగము లోపించినది 4-వ ఆశ్వాసములో ప్రాసలను వివరించుఘట్టముతో ముగిసినది R 1257 కాగితపుఁబ్రతి ఇది 679 ప్రతికిఁ బుత్రిక D 3034 - తాళపత్రము - తృతీయాశ్వాసములో అసమగ్రముగా ముగియుచున్నది

ఈ మూఁడు ప్రతులు నేఁడు మదరాసునుండి తరలింపఁబడి తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధనాలయమందుఁ బదిలపఱుపఁబడి యున్నవి

3 తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధనాలయప్రతి 7616 (c) సంఖ్యగల తాటియాకులప్రతి ఇది తిరుమల తిరుపతి దేవస్థానమువారి సేకరణ (T T D) ఇది తృతీయాశ్వాస వృత్తాధికార ప్రారంభముననే శ్రీపెంపు వృత్తముతో ముగియుచున్నది 7616 సంఖ్య - కట్టలో కవిచింతామణి, అనంతుని ఛందము, లక్షణశిరోమణి (1-2 ఆ`, ఆంజనేయ నక్షత్రమాలిక, ఆంధ్ర కౌముది యను గ్రంథములు గలవు చిత్రకవి బుచ్చయాచార్యుల తమ్ముఁడు రామాచార్యులు ఈ కృతిసంచయ లేఖకుఁడు ఇందు మదరాసు ప్రతులను తిరుపతి ప్రతులక్రింద సంగ్రహించుట జరిగినది

ఉపలబ్ధప్రతులలో కాకినాడప్రతి కొంతవఱకు సమగ్రకల్పము గాన నయ్యది శుద్ధప్రతి నిర్మితిలోఁ బ్రధానముగ గ్రహింపఁబడినది మదరాసుప్రతి (679) లో

4 ఆ - పద్యము తరువాతి భాగము లుప్తము. (అభేదయతివఱకుఁగల భాగముమాత్ర మున్నది). కాని 679 లో చివర చిత్రకవితా పద్యములు పండ్రెండు గలవు.

ప్రధానముగా స్వీకరించిన కాకినాడప్రతి పాఠములను తిరుపతిప్రతుల (మదరాసు ప్రతు లిందే గ్రహింపఁబడినవి) పాఠములతో సరిపోల్చి పరిశీలించుట జరిగినది. ఆ పాఠాంతరములను తిరుపతి విశ్వవిద్యాలయాంధ్ర శాఖాధ్యక్షులు, మాన్య మిత్రులు, శ్రీ జి. ఎన్. రెడ్డిగారు, తిరుపతి వాస్తవ్యులు పండిత శ్రీ T. P. భాష్యకారాచార్యులచే వ్రాయించి పంపిరి. కాకినాడప్రతిని R 679 ప్రతితో సరిచూచి పాఠాంతరములు గుర్తింపఁబడినవి. R 1257 పైదాని పుత్రికయేకాన విశేషపాఠములు లేవు. 3034, 7616 తాళప్రతు లసమగ్రములు 679 ప్రతిని బోలియున్నవి. గుర్తింపఁదగిన పాఠములు లేవు.

కాకినాడ ప్రతి పాఠములను దక్కిన ప్రతుల పాఠాంతరములతో సంప్రదించి సాధుసముచిత పాఠములు నిర్ణయింపఁబడినవి. కాకినాడప్రతికి - 'కా' అని, తిరుపతిలోని మదరాసు ప్రతులకు మఱి తిరుపతి ప్రతులకు - 'తి' అను సంకేత మొసఁగఁబడినది. తిరుపతిప్రతులు R 1257 - (తి), R 679 - ($తి_1$), 7616 - ($తి_2$) ప్రాచీనతాళపత్రలేఖన పద్ధతికి నర్వాచీనలేఖనపద్ధతికిఁ గొంత భేదమున్నది. దాని కించుక సూచన —

ప్రాచీనపద్ధతి	అర్వాచీనపద్ధతి
వలపలగిలక (మాగఁము)	సంయుతమున రేఫ (మార్గము)
పూర్ణబిందుపూర్వక ద్విత్వహల్లు (అంక్కిలి)	పూర్ణబిందువుపై అద్విత్వహల్లు (అంకిలి)
అద్విత్వహల్లునకుఁబూర్వము పూర్ణ బిందువు (వీంక)	అద్విత్వహల్లునకు ముం దర్ధ బిందువు (వీఁక)
మకార, నకారద్విత్వములకు ముందు నెఱసున్న (ఫలంమ్ము, అంన్న)	నెఱసున్నను దొలఁగించుట (ఫలమ్ము, అన్న)
పదాంతమున నిండుసున్న (లక్షణం)	పదాంతమున ముపర్ణకము (లక్షణము)

ప్రాచీనపద్ధతి	అర్వాచీనపద్ధతి
పదము తుదిపొల్లునకు దీర్ఘస్వరము (మరియును, గణించిరి సుకవులూ)	తుదఁ బొల్లు వ్రాయుట (మరియుణ్, సుకవుల్)
పద్యాంతహ్రస్వస్వరమునకు దీర్ఘము (నిశ్చయముకృష్ణా)	పద్యాంతమున హ్రస్వస్వరము (నిశ్చయముకృష్ణ)

మఱియు జిహ్వా - జింహ్వా, సంజ్ఞ - సౌఙ్ఞా, సౌజ్ఞ, రమ్య - రంమ్య, ద్వితీయ - ద్వితియ్య, చేత - చాత, సింహ - సింహ్మ, కృష్ణ - క్రిష్ణ అనునవి ప్రాచీనాధునిక లేఖన వైఖరులు.

న - ణ లు, శ - ష - స లు, ధ - థ లు, ఋ - రు లు మున్నగు వర్ణములలో వ్యత్యయము, పదాది యకారము (యీశుఁడు), పదాది వకారము (వుండు, వొక), తత్సమములందును తాలవ్యోచ్చారణ (జెగతి), శకటరేఫలు, అరసున్నలు, చ జ ల దంత్యచిహ్నము పరిహరించుట — మున్నగునవి ప్రాఁతవ్రాఁతతీరు. నేఁటి వ్రాఁతలోను ముద్రణలోను నాధునిక లేఖనపద్ధతి యవలంబింపఁబడును.

కాకినాడప్రతికి నకలు ఇప్పటి పండితులు వ్రాసిన దగుటచే నాధునిక లేఖన పద్ధతి చాలవఱ కనుసరింపఁబడెను. తిరుపతి ప్రతులందుఁ బ్రాచీన లేఖన పద్ధతి కాననగును.

ప్రకృతము శుద్ధప్రతియందు నేఁటి పద్ధతి సర్వత్ర పాటింపఁబడినది.

శిరోమణిలో అటనట సమీక్షారూప వచనములు వ్యావహారిక భాషలో నున్నవి. టీకలు, వివరములు, తెలివిడులు, వ్యావహారికభాషలో వ్రాయుట ప్రాచీన లాక్షణిక సంప్రదాయము. అప్పకవ్యాదులలో నిట్లేయున్నది. శిరోమణి వివరణ వచనములు లక్ష్యలక్షణాదులలో శీర్షికాప్రాయ వచనములు గ్రాంధిక వ్యావహారిక మిశ్రరచనములుగానున్నవి. అయ్యవి యథాతథముగ శుద్ధప్రతియందుఁ గైకొనఁబడెను. పాఠాంతరములు, లఘువివరణములు, ఛందోవ్యాకరణలక్షణ వ్యతిక్రమములు ఆ యా పద్యములుగల పుటలలో అధోజ్ఞాపికలో అంకములతో సూచితములు. ప్రధానముగా గ్రహించిన పాఠములు మూలగ్రంథములోను పాఠాంతరములు అధస్సూచిలోను నొసఁగఁబడెను. మఱియు నుదాహృత పద్యముల ముద్రిత ప్రతి పాఠములు భిన్నములగుచో నయ్యవి యధస్సూచిలోఁ జూపఁబడెను.

లుప్తభాగములు (వర్ణపదపాదములు) ఇతరప్రతులతో సంప్రదించి సందర్భాను గుణముగఁ బూరింపఁబడినవి పరిష్కర్త పూరించిన, క్రొత్తగాఁజేర్చిన భాగములు నిలువుబ్రాకెట్ల [—] మధ్యఁ జూపఁబడెను లిఖితప్రతిలోనున్న వానిలోఁ జేసినమార్పు కుండలీకరణములలోఁ (—) జూపఁబడెను యతిప్రాసగణభంగములు దురూహ దురవగాహములైన పదములు పద్యపాదములు కుండలీకృతప్రశ్నచిహ్నముతో (?) సూచితము

ల శిరోమణిలో నుదాహృత లక్ష్యలక్షణపద్యములలోఁ గొన్నిపొరపాట్లున్నవి ఆకరములలో నొకగ్రంథమునకుమాఱు మఱొకగ్రంథము పేర్కొనఁబడెను అప్పట్టున సరియైన యాకర గ్రంథముపేరు మూలమున నుంచి, శిరోమణి పేర్కొన్న యాకర మును నధస్సూచిలోఁ జూపుట జరిగినది ఉదాహృత పద్యములకు నాయా గ్రంథముల యాశ్వాస పద్యసంఖ్యలు నేఁటి తన్ముద్రిత ప్రతులలోనివి చూపఁబడెను

వృత్తాధికారమున శిరోమణి లక్షణములకు టిప్పికలవంటి వివరణములు పాఠ కుల సౌకర్యార్థము చేర్పఁబడినవి అట్టి వివరణములు నిలువుబ్రాకెట్లలో నున్నవి

సవరణలలో నించుక మార్పులు చేయుట జరిగినదిగాని పెద్దమార్పులు గావింపఁబడలేదు పరిష్కర్త స్వమతానురోధముగఁ బెద్ద మార్పులుచేసి కవిపాఠము లను రూపుమాపుట సరియైన సరణిగాదుగదా ?

సవరణలు చేసిన వైఖరిని బ్రదర్శింపఁ గొన్ని యుదాహరణలు —

1 పాదుక లఘువిడిన నసెయె పథ్యయగుఁ (3 376) - వ్రా ప్ర

లేఖకుఁడు కందమనుకొని యిట్లు వ్రాసియుండును ఇది పథ్యాకందపు ఉత్తరార్ధము 6 వ గణము ఏకలఘువు గావలె

'పాదుక లఘువిడినఁ బథ్యయగుఁ' - సవరణ

2 సరవితో నౌపచ్ఛందసంబు మించుఁ (3 403) - వ్రా ప్ర

ఇందు ఆదిలో మాత్రాధిక్యము గణభంగము

'సరవిని నౌపచ్ఛందసంబు మించుఁ' - సవరణ,

3. లెక్కలకును నొక్క, లెక్క నుద్దిష్టమిది సర్వవృత్తములకు (3-252) - వ్రా.ప్ర.
'లెక్కలకును నొక్క, పెక్క నుద్దిష్టమిది సర్వవృత్త' - సవరణ.
ఉద్దిష్టములో ద్విగుణించిన లెక్క మొత్తమునకు నొక్క పెక్కవలెను.

4. కమలాది గగనాద్రి హిమకర కరవాజి (3-269) - వ్రా. ప్ర.
అద్రి 7-వ సంఖ్య - కాని యిందు 6-వ సంఖ్య రావలె.
'గగనర్తు' - సవరణ.

5. కీలానల, ప్రేక్ష్యంబైన (4-30) - వ్రా. ప్ర.
ఇందు 'క్ష' ప్రాస - 'క్ష్య' చెల్లదు.
'కీలాదురు, త్ప్రేక్షంబైన' - సవరణ.

'సు - దుస్' లకుఁ బరమైన ధాతువుల శక్యార్థ య ప్రత్యయమునకు లోప మగును. దుర్ - ఉత్ప్రేక్ష్య - 'దురుత్ప్రేక్ష' అగును.

6. క్రతుభుక్తి తేజులై గలుగు రణము (2-73) - వ్రా. ప్ర.
ఈపాఠ మర్థవంతముగాదు. ఇందు దేవాసురులను నర్థము రావలెను.
'క్రతుభు గ్దితిజులైనఁ గలుగు రణము' - సవరణ.

7. ముచికుంద వరద స - ముల్లసద్ప్రహ్మరు
ద్రేంద్రాది సురబృంద విక్చు చరణ (4-136) - వ్రా. ప్ర.

ఇది ప్రాదియతికి లక్ష్యము. 'విక్చు' అప పాఠము, అర్థరహితము.

'వీడ్యచరణ' - సవరణ. వి + ఈడ్య - వీడ్య - ప్రాదియోగముగల శబ్దము. ప్రాది యతికి సరిపడును.

8. వోలుఁ పుపుబుభులకు (4-334). స్పష్టార్థము సరళాదేశ సంధిచేయఁబడదు.

9. రెండునాలు పదునొకొండు పంద్రెండునాఁగ (2-132) - వ్రా. ప్ర.
ఇందు గణభంగము గలదు.
'రెండు నార్పదొకొండు పంద్రెండునాఁగ' - సవరణ.

10 శ్రవణోత్తరాషాఢ సార్పరోహిణులు ద
క్షిణ పార్శ్వనాడన + జగతివెలయు (2-91) - వ్రా. ప్ర.
ఇం దుత్తరార్ధమున యతిభ్రంశము
ద, క్షిణ పార్శ్వనాడన + క్షితినివెలయు - సవరణ

11 రఘుకులుఁడు ద్రుంచెనాదశ ముఖునినాఁగ
వచ్చె దైత్యారిపది యీవియఘ్ఘరియన (4-321) - వ్రా ప్ర
ఇది సవర్ణప్రాస లక్ష్యము 1 పా లో 'ఘ - ఖ' లకుఁ బ్రాస అట్లే 2 పా లో 'ఛ - ఝ' లకుఁ బ్రాస యుండవలెను ఇందలి పాఠము సరిగాదు, మఱి యర్థరహితము
'స్వచ్ఛ దైత్యారిపది యీవియజ్ఝరియన' - సవరణ
దైత్యారిపది యనఁగా విష్ణుపది - గంగ - అదిస్వచ్ఛ
విష్ణుపాదోద్భవ - వియత్ + ఝరి - వియజ్ఝరి అనుట

12 సింహవిక్రమ వృత్తము
శ్రీరమాధవా బుధేశ సింహవిక్రమంబెడఁ
గైరజ లజ ల్గజాఖ్యవిశ్రమంబై దగఁ (3-69) - వ్రా ప్ర.
ఇందు ద్వితీయపాదములో యతిగణములు దప్పినవి
శ్రీరమాధవాబుధేశ సింహవిక్రమఁ బెడంగై
(యా)రజల్రజల్రగల్ గజాఖ్యవిశ్రమంబెసంగుఁ - సవరణ

తిరుపతిప్రతిలో కాకినాడప్రతిలోలేని పద్యములు గొన్ని యధికముగ నున్నవి ఆ పద్యములు చిహ్నముతోఁ జూపఁబడినవి

గణ యతి ప్రాస వ్యాకరణ ప్రకరణములలో మూలమున శీర్షికలులేవు, కాని శీర్షికాప్రాయములగు వచనములున్నవి ఆ వచనగర్భితములైన శీర్షికలఁ బ్రత్యేకముగాఁ బ్రదర్శించుట జరిగినది యతిప్రాసభేదముల శీర్షికలకు వరుససంఖ్య లొసఁగఁబడినవి మూలమున నాకరములు పేర్కొనఁబడని లక్ష్యలక్షణములకు నాకరములు చూపఁబడినవి

పాఠకుల సౌకర్యార్థము పీఠికావిషయసూచిక, గ్రంథాంతమున ననుబంధములో నుదాహృత పద్యములయు గ్రంథములయు అకారాద్యనుక్రమణిక, చిత్రకవితలోని బంధములకు రూపచిత్రములు సంతరింపఁబడెను. ఇందలి పీఠికలో శిరోమణిలోని లక్షణవిశేషములు విస్తరముగ వివేచింపఁబడినవి; ఇందలిలోపములు వ్యతిక్రమములు పరామర్శింపఁబడినవి. స్పష్టప్రతిపత్తికై పద్యములలోఁ గొన్ని పట్టుల విసంధులు పాటింపఁబడెను.

శిరోమణికారుఁడే లేఖక దోషజ్ఞులఁగూర్చి యిట్లు మందలించినాఁడు —

'తప్పుఁదాఁజూచి వ్రాయుడుత్తమము, లేక
ప్రతిసమానంబుగా వ్రాయుడతిముదంబు,
రెండువిడిచియె వ్రాసెడు లేఖకుండు
గలుగఁ గవిచేయు భాగ్యంబుగాదె కృష్ణ' (1-78)

'తెలియని వన్ని యబద్ధ
మ్ములనియుఁగని పదరి దిద్దఁబోకుఁడు, కవితా
కలనాపరులగు లాక్షణి
కులవలనఁ దెలియవలయుఁ గుమతులు కృష్ణా' (4-19)

లక్షణశిరోమణి గ్రంథము సంపూర్తిగా నెందేని లభించునను ప్రత్యయము గలదు. ఆ యాశయము సిద్ధించునేని మఱికొన్ని లాక్షణికాంశములు వ్యక్తములగును.

ఈనాపరిష్కరణ సహృదయామోద సంధాయకము కాఁగలదని యాశయము.

రావూరి దొరసామిశర్మ

సంకేత వివరణము

అథర్వ	అథర్వణకారికావళి.
అప్ప	అప్పకవీయము.
ఆ	ఆశ్వాసము.
ఆం. భా. భూ.	ఆంధ్రభాషాభూషణము.
ఆం. శ. చిం.	ఆంధ్రశబ్దచింతామణి.
క. గ.	కవిగజాంకుశము.
క. జ. సం.	కవిజనసంజీవని.
క. జ. ఆ.	కవిజనాశ్రయము.
కా.	కాకినాడప్రతి.
కావ్యా. చూడా.	కావ్యాలంకారచూడామణి.
కావ్యా. సం.	కావ్యాలంకారసంగ్రహము.
ఛం. ద.	ఛందోదర్పణము.
చూ.	చూడు పీఠిక.
తి.	తిరుపతి ప్రతి. R. 1257
తి1.	,, ,, R. 679.
తె. భా. ఛం.	తెలుఁగు భాషలో ఛందోరీతులు.
నృసిం. పురా.	నృసింహపురాణము.
ప.	పద్యము.
పా.	పాదము.
పాండు. రంగ.	పాండురంగమాహాత్మ్యము.
భార.	భారతము.
భాస్క. రామా.	భాస్కర రామాయణము.
రం. ఛం.	రంగరాట్ఛందము.
రా. పాం.	రాఘవపాండవీయము.
ల. దీపిక.	లక్షణదీపిక.
ల. సా. సం.	లక్షణ సారసంగ్రహము.

ల. శి.	లక్షణ శిరోమణి.
విష్ణు. పురా.	విష్ణుపురాణము.
వృత్త.	వృత్తరత్నాకరము.
సం.	సంస్కృతము.
సంశో. భా.	ఆంధ్రమహాభారతము (సంశోధిత ముద్రణము)
స. ల. సా. సం.	సర్వలక్షణ సారసంగ్రహము.
సింహా. ద్వా.	సింహాసన ద్వాత్రింశిక.
సు. ల. సా.	సులక్షణసారము.
సూ. ని.	సూర్యరాయాంధ్ర నిఘంటువు.
(?)	అక్షరలోపము; ఛందోభంగము; అరకి షత థాలు
* * * *	గ్రంథపాతము.
( )	వర్ణవ్యత్యయము.
[ ]	పరిష్కర్త పూరణము, వివరణము.
♦	తిరుపతి ప్రతిలోని యధికపదములు.

లక్షణశిరోమణి

శ్రీరస్తు

శ్రీ శారదాంబాయై నమః

లక్షణశిరోమణి

ప్రథమాశ్వాసము

వరాధికారము

[అవతారిక]

క. శ్రీరామారమణా, జయ
శ్రీరమ్యగుణాభిరామ, శ్రీవేంకటలో
కారాధ్య, ప్రోవు మమ్ము, ద
యారస సుమదామ! వేంకటాచలధామా! 1

క. శ్రీతరుణీమణి చపలా
న్వీత ఘనమనోజ్ఞగాత్ర! నీరజనేత్రా!
ఖ్యాత మహాశేషాచల
నేతా! శ్రీవేంకటేశ! నిఖిలాధీశా! 2

క. వరద, పశుపతి, వినాయక
తురగంబులు గలుగు వేల్పుదొర లహరహమున్
సిరులొసఁగ నొసఁగఁ బ్రోతురు
తిరముగ మము నెపుడు పార్వతీపరమేశుల్ 3

క. తొలిపూజలు తలచలి వేలుఁ,
గెలుకలదొర బిరుదు కుదిరె, యేనుఁగు మొగముల్‌,
చిలువల జందెము, చెలువిలఁ
గలవేలుపు. విఘ్నరాజు, గణపతిఁ గొలుతుల్‌.

సీ. ధాళధళ్యామూల్య ధవళతరాచ్ఛాద
నాచ్ఛాదిత సుధాకరాచ్ఛగాత్రి,
స్ఫటికాక్షమాలికా జలజాత సితశుకీ
పుస్తక వస్తు ప్రశస్త హస్త,
రంభా ఘనస్తంభ సంభావ్య సుస్నిగ్ధ
సారతరాభ వృత్తోరుయుగ్మ,
కుంభి కుంభోరు సత్కుచ కుంభ, శుంభ ద్వి
జృంభమాణాంభోజ మృదుతరాంఘ్రి,

తే. ధన్యజపవాటి, సకలసౌందర్యపేటి,
స్ఫటికకృతపీఠి, కవిజనభాగ్యకోటి,
భరత కైరవహిత జూటి. పలుకుబోటి,
నిఖిల వాక్సిద్ధి భోగాప్తి నింపుఁ గాత. 5

క. ధరఁ [1]గలుగు సకల విద్యా
పరిణతు, [2]న(త)సుకవి సార్వభౌముని, నస్మ
ద్గురుఁ [3]దరుణివాయి కులగురు,
నరసింహకవీంద్రు, నెమ్మనమ్మునఁ దలఁతుల్‌. 6

క. [1]పండిత బుధగురు కవిరా
ణ్మండలికిని [2]యుక్తి భక్తి మహితాసక్తిన్‌
దండములిడి, వే కాకవి
తండాననములకుఁ జాల దండము లిడెదన్‌. 7

6. [1] వెలుగు(తి), [2]నతి(శా), [3]తరణి(తి), తరుణి(శా, తి).
7 [1]పండితగురురాట్ప్రద, మండలి(శా), [2]యుక్తి(శా), యుక్త భుక్తి మహితాసక్తిన్‌(తి).

ఉ. [1]కొన్నిట లక్షణంబు, లొకకొన్నిట లక్ష్యములే, బహుత్వమున్
గొన్నిట, [2]జ్యోతిషంబు లొకకొన్నిట, గూఢముగా ఫలమ్ములే
కొన్నిట, నన్నిటం గలుగు గోప్యములన్నిటిఁ దేటసేతు నేఁ
బన్నుగ సత్కవిప్రతతిపాదము లొఁదలఁజేర్చి వేడుకన్. 8

చ. శతకము యక్షగానములు చాటువులన్ రచియింపలేక కా
మితమును [1]మేరలే(క)వని మిక్కుట మొక్కొక యింటనింట వే
శతకము యక్షగానములు చాటువు లోపిన మోపు లాదిగాఁ
గృతులవి మూల దాఁపన మఱిన్ గృతులే యెవరిచ్చ మెచ్చెదర్. 9

తే. [1]ఇదియ కృతిగాద యంటిరా? యిదొక ఛంద
మిదియ లోకోపకారకం, బిదియ శాస్త్ర,
మిదియ కాదా తపతి జగదీశుఁ డిహము
పరము లొసఁగును గవిత సాఫల్యముగను. 10

వ. అని నిశ్చయించి యుండఁగ నంతట. 11

సీ. శ్రీనాథు చక్రప్రసిద్ధబంధాభిజ్ఞ,
భీముని ఫణిబంధ పేశలంబు,
శబ్దశాసనుని యచ్చావాగ్విలాసంబు,
కొమరనంతుని పాదగోపనంబు,
భాస్కరు వరఖడ్గబంధ సంధానంబు,
ప్రబలు సోముని పద్మబంధ మహిమ,
మాఘుని శయ్యాచమత్కారము, మురారి
కవిత త్రిపాద సంఘటన పటిమ,

తే. భారవికవి పదార్థ సద్గౌరవంబు
[1]భారతీపుత్త్రి! నీయందె పరిణమించి

---

8. [1]కొన్నిటి......లొకకొన్నిటి(కా), [2]జ్యోతిషంబదొకక్రొత్తవి(కా).
9. [1]మేరలేవవని(కా).
10. [1]ఇదియె(తి).
12. [1]భారతీవృత్తి(కా) భారతీపుత్త్రి(తి).

నిలిచెఁ బుంఖావళీలమై నిక్క మహహ!
రమణ సుకవీంద్ర! సత్కవిరాజచంద్ర!

వ. అని వెండియు.

సీ. తతచిత్రబంధ సంధాన ధౌరంధర్యు
నక్షర లక్షణాధ్యక్షు, దక్షు,
[1]సాళు మాధుర్య విస్తార ధీ చాతుర్యు,
ఘన విధాయుధ యుద్ధ కౌశలజ్ఞు
కల్పిత వృత్తాధికారజ్ఞు, [2]హల్సుగో
పన లక్ష్యలక్షణ ప్రాభవజ్ఞు
జ్యౌతిష గ్రంథైక సారజ్ఞు, వివిధార్థ
నానావధాన మేధా నిధాను
కలితైక రేఫ లకారోష్ఠ్య నైరోష్ఠ్య
కల్పిత వృత్త సంకలిత చతురు
వ్యస్తాక్షరాభిజ్ఞు, వాస్తుశాస్త్రవిధిజ్ఞు,
[3]నేకాక్షరీ ద్వ్యక్షరీ ధురీణు
ప్రాక్ప్రబంధోచిత ప్రక్రియాపద్య సం
గ్రహణ ధారణ నిరాఘాట పటిము
సంతత నూతనేచ్ఛాకల్పి తాద్భుత
కరలిపి ప్రకటనోత్కట మనీషు
నధిక చాతుర్య జిహ్వాచల జిహ్వాద్య
వేక చమత్క్రియా [4]స్తో(క) తాఢ్యు

తే. గణిత భరత యతిప్రాసగణ రసజ్ఞు,
నతులి[5]తాత్మైత్వ పాద[6]పద్యభ్రమక ర

---

14. [1]సాళు...విస్తార(కా) ఆశు(తి) — ఈపాఠమున యతి సంఘటితము కాదు. [2]హల్లు గోపన(ల-శి.), [3]యతిభ్రంశము, [4]స్తాభతా(కా) స్తోరతా(తి), [5]తాత్మైత్వ(కా), [6]పద్యప్రవేశచణ(కా).

చన సుధీనిధి, లక్షణచక్రవర్తి
యనుచు నను(జాల(గవిరాజు లభినుతింప. 14

సీ. నందవరంబున నలువొంద(గా దశ
గ్రంథాలవారను గణనకెక్కి
పిమ్మటిరాయనప్రెగ్గడ వారన(
దనరి తర్వాత(బొత్తపి యనేటి
గ్రామనామమున(బ్రఖ్యాతి(గాంచి, యనంత
రంబున ధర దుర్గరాజుపేర
పౌరుషేయంబున(బ్రౌఢిచే గౌతమ
గోత్రుండగు, బసిండికొండ దుగ్గ(ర్గ)

తే. రాజ వెంగన పౌత్రుండ, రామఘనుని
పుత్త్రుడ, మడూరికొండార్య పుత్త్రుడైన
యెలమి రఘునాథమంత్రి దౌహిత్రుడ(గవి
రాజ మిత్రుడ, వేంకటరమణకవిని. 15

వ. ఇట్టి నేనొక్క యక్షీణలక్షణలక్ష్యాపేక్ష్యప్రబంధ సంధాన దురంధర నితాంత కుతూహలాక్రాంత స్వాంతుండనై యగణితగుణగణాలంకారాభిజ్ఞ తద్జ్ఞవిజ్ఞాతవ్య బంధుర గ్రంథ సంవిధాన సావధానంబుగా నొనర్పంబూని ప్రారిప్సిత గ్రంథంబు నిర్విఘ్న పరిసమాప్తికంబుగా(బొలయునని శిష్టాచారపరిప్రాప్తి విశిష్టేష్టదేవతా వందనంబును, మాతృకాద్యభినందనంబును, భవ్యశుభశోభిత భారతీ నమస్కారంబును, [1]జిరంతనాధునిక సకలసుకవినికర పురస్కారంబును, వివర్ణస్వర్ణకారాది సంకీర్ణవర్ణోత్పన్న కాకవిముక్త ముష్కర తిరస్కారంబును గావించి రంగదుత్తుంగాభంగ మంగళ తరంగితాంతరంగంబుతో(దద్విధం [2]బెఱింగించెద, నవధరింపుము. 16

క. గిరిజేశ్వరుచే నందీ
శ్వరుడు గ్రహించిన తెలుగు(జదివి రొకళ్ళొ

16. [1] చిరంతరాధునికవి(కా), [2] బెఱుంగించ్చెద(తి 1).

క్కరు వెస సనత్కుమార [క]
కలశజ గురుపుత్త్రి దేవగణముని ముఖ్యుల్. 17

క. పింగళ నాగేంద్రుండౌ
సంగతి రచియించినట్టి సత్ఫణికిని సా
ష్టాంగము నెఱపి మహాకవి
పుంగవులమ్మన్నదలఁచి మ్రొక్కెదఁ గృష్ణా! 18

క. కవితా లక్షణరీతులు
భువిఁగల వన్నింటఁ గవులఁ బొగడఁగ వరుసన్
వివరింతు నాంధ్రభాషా
[1]ప్రవిమలకృతి గతిని శాస్త్రపద్ధతిఁ గృష్ణా! 19

తే. కవియు జోస్యుండు జోస్యుండు కవియుఁ గాఁగ
వెలయు నిలలోన సకల కవిత్వ తత్త్వ
లక్షణాభిజ్ఞత వహించి దక్షుఁ డగుచుఁ
ప్రౌఢిచే మించు గోపాలబాలకృష్ణ! 20

తే. [1]ఇంచుకయు చూచి విడువకుఁ డెందు వినుఁడు
మత్కవిత్వ చమత్కృతి మహిమ సకల
లక్షణగ్రంథములఁ గల లక్షణంబు
లన్నియున్నవి చూడుఁడీ విన్నపంబు. 21

వ. మఱియును. 22

తే. శబ్దతర్కాది సకలశాస్త్రములు వినుఁడు
యుక్తి సామర్థ్యములఁ జేసి యొకటి నొకటి
నొనర ఖండించు నటుగాన యుక్తులుంచి
యుండు టుండముతేర్చి తీర్చుండు కవులు. 23

---

19. [1]ప్రవిమలగతికృతిని(తి).

21. [1]ఇంచుకయు చూచి విడువకుండెదరు(క)

[ఆంధ్రభాషాభూషణము - 10]

క. [1]గుణదోషంబు లెఱిఁగి యిది
గుణమిదిదోషమని పూజఁ గొందురు సుకవుల్
గుణములు దోషములని దు
ర్గుణములు గుణమనుచు పూజఁ గొందురు కుకవుల్. 24

వ. మఱియును. 25

[ఆంధ్రభాషాభూషణము - 9]

క. ఒప్పులు గలిగిన మెచ్చుఁడు
తప్పులు గల్గిన నెఱింగి తగఁ దీర్పుఁడు త
ప్పొప్పునకుఁ దొప్పు తప్పని
చెప్పకుఁడీ కవు లుపాస్తి చేసెద మిమ్మున్. 26

వ. అని విన్నవించియు. 27

[గ్రంథారంభము]

సీ. వర్ణోద్భవంబు తద్వర్ణసంఖ్యాస్వర
ములు బీజములు గ్రహంబులు ఫలములు
భూషణాంబరములు పూలు గంధమ్ము లా
హారముల్ వన్నియ [1]అధిపులు విష
మాక్షరములు నమృతాక్షరములును వా
గీశ్వరీ వశ్యముఖియును [2]సిద్ధ

---

24. [1]గుణదోషంబు తెఱుంగరు, గుణమిది దోషమని పూంచి కొందఱు సుకవుల్ (కా).

2 , [1]అధిపతులు విష(కా) – ఈ పాఠమున వర్ణాధిక్యము గణభంగమగును. కాన సవరింపఁ బడినది, [2]శుద్ధలక్ష్మి(కా) సిద్ధ (రం. ఛం. 2-275)

లక్ష్మి (త్వరితలు) భారతులు నల్పప్రాణ
ములు మహాప్రాణముల్ [లలిత] వాహ

తే నములు సురనర తిర్యగాఖ్యము లధోక్ష
రములు కులములు నన్యోన్యనములు చెలులు
అరులు పురుషులు స్త్రీలాది ధరణి యందుఁ
గలుగు నన్నియు వర్ణలక్షణము లేను
రచన చేసెద [3]రమణతో రామకృష్ణ! 28

వ అది యెట్లంటేని 29

క కవిత రచియింపఁ బూనిన
కవికి నియతి మున్ను మాతృకా పూజన, మీ
భువిఁ దత్పూజ యొనర్పని
కవి కవిత నొనర్పఁ జనదు కంసారి! హరీ! 30

వ తత్సంవిధానం బెట్టిదనిన 31

సీ వలనొప్ప దంతధావన [1]పూర్వకముగ న
భ్యంజన స్నానము నాచరించి,
తదనంతరము [2]పరిధౌత వస్త్రసుగంధ
సుమభూషణాది వస్తువులు దాల్చి,
మాతృకాపూజ నెమ్మది షోడశోప చా
ర ప్రకారతఁ జేసి, ప్రాగుదీచి
ముఖముల [3]నభిముఖముగ సుఖాసన సుఖా
సీనుఁడై కవికృతిఁ జేయు టొప్పు,

తే [4]నటుల రచియించి సుకవి సౌఖ్యాభివృద్ధి
గలిగి వర్ధిల్లుఁ గృతిపతి [5]ఖ్యాతికెక్కు

---

28 [3]క్రమముతో(శా)

32 [1]పూర్వకంబుగ నభ్యంజన స్నానమాచరించి(తి), [2]వరధౌత(తి)
[3]నభిముఖమున(శా), [4]నటుల రచియించి(శా), [5]ఖ్యాతికెక్కు(తి);

[6]యాయురారోగ్య భాగ్యములందుఁ గృతియు
శాశ్వతము గాఁగ వెలయు [7]నిశ్చయము కృష్ణ! 32

తన్మాతృకా పూజా[1]విధి

తే. అర్చనకు నై చతుస్త్రింశదంబుజాత
ఘనదళంబులఁ గాదులెల్లను లిఖించి
[2]యరలఁ బసనాల్గు కుఱుచరేఖల స్వరములు
కర్ణికను దదంతాది యుగంబు వ్రాసి. 33

సీ. వెలయఁగా టతవర్గములు రెండుపదములు,
ఆశలూరులు, పఫ వర్ణములు కుక్షి,
భాక్షరంబది వెన్ను, భానాభి, మామది,
సన్నుత శ్రీస్త్రీలు చన్నుదోయి,
చక వర్గయుగము భుజములు, (కంఠము నణక్)
అం బొడ్డు, ఓఔలు నమరు నోరు,
ఏఐలు చెక్కులు, నిల [ఌౡలున్] గోళ్లు,
ఉఊలు కన్నులు, నొగి ఋౠలు

తే. నలరుఁ గర్ణము శ్రీ ఇఈ లాననంబు,
అద్వయము మౌళి, శ్వాసంబు హాక్షరంబు,
యరలవశషలు ధాతుదేహంబు క్షాక్ష
రంబు క్రోధంబు నైన భారతిఁ దలంతు. 34

---

32. [6]నాయురారోగ్యములందుఁ గృతియుం(తి), [7]నిశ్చలము.

33. [1]విధానవిధి(కా), [2]ఈ పాదమున 'ర - ల' - ప్రాసయతి.

34. [1]నః ణః కంఠంబు(కా), [2]ధాతువుల్ దేహంబు గలిగిన(కా).

[*సిద్ధప్రదీపిక]

వ అని తలంచి విప్రమాతృకా [వాగీశ్వరీ] [1]ధ్యాన విధి [సిద్ధ] ప్రదీపికి

చూర్ణికా॥ అధకుముదకుంద కందుక పురందర కరి శిశిర గిరి కందర శరదంబుదకంబు శోభింబ శుభ్రాం, విభ్రాజమాన ముఖరాజీవ పరిమళ విలోలబాల మధుకర గరుదంచల పవన విచలిత కుటిల కుంతలామ్ లతాంతబాణప్రాణబాణసహోదరీ నిజకృపాపాంగతరంగిత సుధాపూర పూరిత దిఙ్మండలామ్, నిజకపోలతలదర్పణ ప్రతిబింబిత రత్నకుండలామ్, అభినవవికచ [2]కల్హార కరవీర [3]కేతకీ మాలతీ మాలాలాలిత వేణీమ్, వీణాపుస్తకపాణి పల్లవామ్, [4]చందనరసాచ్ఛాదనేన విరాజిత తనులతామ్ శుకసనకసనందనాది మునిబృంద వందితామ్ [5]అరవిందజాతకేశవ వాసవ ప్రముఖ సురనికరసన్నుతామ్, సుకవిశుక ఫలిత పారిజాతలతామ్, మధూక తైల నీరాజన దీపధూప కదళీఫల చషక పరిపూరిత క్షీరోపహార ప్రియామ్, విప్రమాతృకాం ధ్యాయేత్ 35

[కవిరాజగజాంకుశమున ప 83]

చ కలువలఁ గొప్పు దీర్చి సిరిగందమలంది మెఱుంగు ముత్తియ
ప్కుల తొడవుల్ బెడంగడరఁ బూని దుకూలముఁ గట్టి చేతులం
బొలుపగు రత్నవీణయును బుస్తకముం విలసిల్లఁ గుంద కు
ట్మల రుచి నొప్పు విప్రకుల మాతృక సత్కవితా ప్రదాత్రియై 36

వ అన్నారు ఇటువలె ధ్యానపూజయు చేసి తర్వాతఁ బ్రబంధరచనోద్యుక్తుండై యుపక్రమింపవలయు ఇది ప్రబంధచర్య 37

---

35 'ధ్యానవిధి' * సిద్ధప్రదీపిక — రంగరాట్ఛందము 2 269), [2]కహ్లార సాధురూపము (కే హ్లాదతే — కహ్లారమ్ పృషోదరాదిత్వాత్ దకారస్య రేఫాదేశః), [3]కేసర (రం ఛం 2 269) [4]ఛందనరసేనధవళీకృత (Ibid 2 269), [5]అరవిందాసనకేశవాసవ (Ibid 2 269)

ఇఁక చాటుప్రబంధములకు, ఆశువులకును

క. తాను బలుకు చెలిని మనో
ధ్యానంబునఁ బూజచేసి దలఁపఁగవలె, ల
క్ష్మీనాథ! గద్యపద్యము
లేనాఁటికిఁ గార్యములకు నిటువలెఁ గృష్ణా! 38

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1-39]

శా. ఆద్యార్యోక్తుల మాతృకార్చనలు సేయంబూనకే యూరకే
పద్యంబైనఁ బ్రబంధమైనఁ [1]దగఁ గూర్పం జూచెనా నాయకుం
డుద్యత్కీర్తులు చెందనేరఁ [2]డిల కావ్యందున్మహోత్సాహుఁడై
హృద్యశ్రీఁ గనఁ డా నిమిత్తమునకై యీ మాతృకార్చల్వలెన్. 39

వ. అన్నాఁడు. కాఁబట్టి యీ ప్రకారమ్మున వాగీశ్వరీ విప్రమాతృకాధ్యాన పూజలు చేసి పిమ్మట బ్రాహ్మలకుఁ బద్యగద్యప్రబంధంబు లూహించి పూరించవలయునట్టి ప్రబంధప్రచారం బెట్టిదంబేని; 40

కావ్యస్వరూప లక్షణము

భీమనగారు [కవిజనాశ్రయము 1-7]

క. అమరఁగ వేల్పులచేఁ గ
బ్బముఁ జెప్పియుఁ గాదె వరము వడసిరి మును బా
ణమయూరాదులు సత్కా
వ్యముఁ జెప్పినఁ బడయరాని వస్తువు గలదే. 41

వ. మఱియును. 42

(కవిజనాశ్రయము 1-8)

క. కమనీయ సమస్తకళా
గమములకును జన్మభూమి కావ్యము, కావ్యా

39. [1]నొనగూర్పం (ల. సా. సం. 1 : 39), [2]డఁ డె(శా).

గమ విదుఁడు సర్వవిదుఁడని
సమయ చతుష్టయమునందుఁ జదివిరి మొదలన్ 43

(కవిజనాశ్రయము 1 - 9)

క కావునఁ గవిత్వతత్త్వము
భూవలయములోనఁ దద్ద పూజ్యంబగు స
ద్భావమునఁ జెప్పఁ గావ్య క
లావేదులు పొగడఁ గావ్య లక్షణ మమరున్. 44

వ అన్నారు గనుక, 45

నరసభూపాలీయ రామరాజభూషణము [రామరాజభూషణుని నరసభూపా
లీయము 1 - 26]

మ పరమజ్ఞాన లతాలవాలము, [1]జగత్ప్రఖ్యాత విఖ్యాత సా
గర చంద్రోదయ, మిష్టసంఘటన రేఖాదివ్య ధేనూత్తమం
బురు [2]కారుణ్య దశానిశాదినముఖం, బుద్వేల నిర్వాణ భ
వ్యరసాస్వాద రసాయనం [3]బవనిఁ గావ్యంబెన్న సామాన్యమే 46

వెల్లంకి తాతంభట్లువారు (కవిచింతామణి 1 - 9)

క వేదపురాణాదుల గతి
నాదిహితప్రాప్తి మఱియు నహిత నివృత్తిన్
బాదుకొనఁజేయుఁ గావ్యము
కాదను మనుజుండు వెఱ్ఱిగాఁడా జగతిన్ [2] 47

వ మఱియును 48

(కవిచింతామణి 1 - 10)

క నవకముగఁ గీర్తి నిలుపును
వ్యవహారముఁ దెలుపుఁ జాల నాత్మానందం

---

46 [1]ప్రఖ్యాతి (కావ్యా సం 1-26), [2]కార్పణ్య (కావ్యా స. 1-26), [3]బనిన (కావ్యా సం 1-26)

బవిరతము సలుపుఁ గావ్యము
భువిలోఁ బరికింప సకలపూజ్యము [1]గాదే? 49

అన్నారు.

[1]నీతిసారము

ఉ. ఆకులవృత్తి రాఘవశరాగ్రమునందుఁ దృణాగ్రలగ్న నీ
రాకృతి వార్ధులింకుట దశాస్యునిఁ జంపుట మిథ్యగాదె వా
[2]ల్మీకులు చెప్పకున్నఁ గృతిలేని నరేశ్వరు వర్తనంబు ర
త్నాకరవేష్టితావని వినంబడ దాతఁడు మేరు వెత్తినన్. 50

శ్లో. "తటాకో ధన నిక్షేపో, బ్రహ్మస్థాప్యం శివాలయః
వనాని సత్కృతిః పుత్రః"............... 51

వ. అని యెన్నంబడు సప్తసంతానంబులయందును గృతియ తద్దయుఁ బూజ
నీయంబగు నది యెట్లంటేని. 52

చ. పగులుఁ దటాకముల్, విరియుఁ బట్టణముల్, పడుగుళ్లు, సంపదల్
నొగులు, వనంబులెండు, నిధులన్ దెకతేరకుఁ బోవు, సత్కృతుల్
పగులవు పాడుపోవ విలపైఁబడ [వాఅడి]ఁ జెంద వెండవే
తగులునఁ జిక్క వారవి సుధాకరమై చెలువొందు దిక్కులన్. 53

వ. అన్నారు. అటుగాన సప్తసంతానసంజ్ఞలయందును గృతి యత్యంత
ముత్తమోత్తమంబు గానఁ బ్రసిద్ధంబగు కావ్యంబు రచియింపందగు. 54
వర్ణనలెవ్వియంటేని —

*విన్నకోట పెద్దనగారు (కావ్యాలంకారచూడామణి 3 - 92)

మ. పురవారాశి మహీధరర్తు శశభృత్పూషోద యోద్యాన పు
ష్కరకేళీ మధుపాన మోహన వియోగక్షేమయాన స్వయం

---

49. [1]పూజ్యముగాదా(కా).
50. [1]'నీతిసారము' అని (తి)ప్రతియందులేదు, [2]వాల్మీకుఁడు(కా).
*వార్తాకవి రఘునాథయ్యగారు అ. కా. ప్రతి.

వర పుత్త్రోత్సవ మంత్ర [1]దూత్య రణ దోర్వైక్రాంతి సంకీర్త నా
కర మష్టాదశ వర్ణనాన్వితము [2]సత్కావ్యంబు వవ్యంజగుఁ 55

నాగాభరణము

క ఈ వర్ణనలొక కొన్ని యి
భావములైనను మహా ప్రబంధము సుకవి
ప్రావీణ్యు[1]లనుగణింతురు
భావజ్ఞులు దాని [2]కొఱఁత పఱచరు పేర్మిన్ 56

ప్రబంధనామధేయలక్షణము — రఘునాథయ్యగారు —

క తన చెప్పిన వాఖ్యాయిక
ఘనతరముగ నితరకృతము కథ యిది రెండై
చను సంజ్ఞా భేదంబులు
మునుకొని లక్షణ మభేద్యమునుగాఁ జెప్పెన్ 57

[నరసభూపాలీయము 2 - 53]

క తనువగు శబ్దార్థంబులు,
ధ్వనిజీవ, మలంక్రియా వితానము సొమ్ముల్,
తనరు గుణంబులు గుణములు,
ఘనవృత్తులు వత్తులౌర ! కావ్యేందిరకున్ 58

వ ఇది కావ్యస్వరూపలక్షణము [1]ఇట్టి కావ్యలక్ష్మికధిష్ఠాతయగు నాయక
లక్షణం బెట్టందేని 59

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1 - 61]

---

55 [1]ద్యూతరణ(కా , [2]తత్కావ్యంబు భవ్యంబిలన్ (కావ్యా చూడా, 3 - 92)

56 [1]అనుగమింతురు(తి), [2]కొరత బట్టరు పేర్మిన్(తి)

59 [1]ఇట్టి కావ్యలక్ష్మి కిరవగు నాయకలక్షణ మెట్టిదం దేని(తి).

ఉ. కళలఁ బ్రవీణుఁడై మిగులఁ గావ్యములందుఁ బ్రియంబుగల్గి కో
ర్కులు సకలార్థి కోటులకుఁ గూర్చి యొసంగుచు దానశూరుఁడై
పొలిచి సుకీర్తియై వినయభూషణుఁడై మహిమానుభావుఁడై
నిలిచిన వాని నాయకుఁ డనిన్ వచియింతురు సత్కవీశ్వరుల్. 60

వ. మఱియును, 61

[లక్షణసారసంగ్రహము 1 - 60]

క. అతులిత బలజిత దానవ
శత ధీరోదాత్త ధీరశాంతులు ధీరో
ద్ధత ధీరలలితు లనఁగాఁ
జతుర్విధపు నాయకులకు సంజ్ఞలు [1]దెలియన్. 62

వ. ఇది కృతినాయక స్వరూప లక్షణము. ఇట్టి నాయకునకుఁ గావ్యం బొసంగు
సుకవి లక్షణ మెట్లంటేని, 63

పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1-58]

క. ధరణిం గవియగు విప్రుఁడె
వరమతి శుచి యనుచు వేదవచనము తెల్పున్
బరఁగు నతఁ డొనర్చిన కృతి
పరమ పవిత్రంబు మొదవు పాలుం బోలెన్. 64

చిత్రకవి పెద్దన్నగారు [లక్షణసారసంగ్రహము 1 - 56]

శిఖరిణీవృత్తము.

శుచిన్ దక్షున్ శాంతున్ సుజనవినుతున్ సూనృతరతున్
సుచర్యున్ దైవజ్ఞున్ సదయహృదయున్ సూరివరునిన్
బ్రచారున్ సద్వంశున్ గృతికుశలునిన్ భాసురతనున్
వచఃప్రౌఢున్ ఛందోవిదుని గవి సర్వజ్ఞుఁడననౌ. 65

---

62. [1]డెలియున్ (శా).

[లక్షణసారసంగ్రహము 1 - 57]

క. రౌచిక శిల్పక సార్థులు
వాచకుఁ డవివేకి మార్దవ ప్రియుడును భూ
షాచణుఁ డన నేర్తురు గల
రాచతురత లన్ని గలుగు నతఁడు [1]సుకవగుణా. 66

*వార్తాకవి రఘునాథయ్యగారు

క. గురువర కటాక్షమును నీ
శ్వర పూజాధ్యానదాన జపతపములు నే
నరునకు సిద్ధించునతఁడు
పరఁగుణా ధర సుకవి యన సభారంజకుఁడై. 67

క. రౌచిక శిల్పక సార్థక
వాచక మార్దవ వివేకి వరభూషార్థి
ప్రాముఖ్య కవి జనమ్ముల
నాచార్యుల వలనఁ దెలియ నగు నెట్లన్నణా. 68

సీ. తన మనంబున రుచుల్ దవిలిన సంగతి
రచియించు నాతఁడు రౌచికుండు,
వాగ్జృంభణంబున వాచకుండును, నర్థ
[1]మార్దవతాపేక్ష మార్దవుండు,
శబ్దార్థరూప విచార గౌరవముల
విరచించు నతఁడు వివేకి యండ్రు,
అర్థసంఘటనల నలరు సార్థక కవి,
చిత్రద్వయోక్తుల శిల్పకుండు,

తే. కడఁగి కృతులందు విభవంబు గడలు కొనఁగ
బుధుల కింపుగ [2]రచియించు భూషణార్థి

---

66. [1]సుకవియగు (ల. సా. సం. 1 - 57).
*రఘునాథయ్యగారివని 'తి' ప్రతి. ఈపద్యములు ల. దీపికలోఁ గానరావు.
69. [1]మార్దవతాపేక్ష(తి), [2]జెప్పును(శా).

యెలమి నీ కవిభేదంబు లేదు దెలియ
వలయు సత్కవివరుల కవశ్యముగను. — అన్నాఁడు. 69

సీ. మెలఁకువ పాదముల్ మెల్లన మున్నిండు
నరసి శబ్ద స్థితులన్ని దెలియు
సకలార్థకలన నిశ్చయముగాఁ గాంక్షించు
సత్ప్రథాలంకార సరణి మెలఁగు
పొసఁగ రసాంతర్గత సువర్ణసంచయ
సంగ్రహబుద్ధి సంచరణి నెఱపు
అతుల దోషాన్వేషణాతి తత్పరతచే
సమయానుకూల విశ్రమత తెలిసి

తే. సకల సమ్మోహనక్రియా చతుర ఫణితి
శయ్య లరయుచుఁ బ్రౌఢిమాచరత దనర
వెలయుచో రోపమాన సద్వృత్తి సుకవి
రాజగోపాల వేంకటరమణ కృష్ణ! 70

వెల్లంకి తాతంభొట్లుగారు [కవిచింతామణి 1 - 8]

క. ఆదిపురాణాగమములు
వేదంబులు నోరగాయవేయకుఁ డురువన్
వాదేలా కవివరులకు
మేదిని నెవ్వాఁడు సాటి మించిన గరిమన్. 71

వ. అనుటఁ గాబట్టి యిటువంటి సుకవిచేత నటువంటి నాయకుండు పద్యగద్య ప్రబంధంబు లందవలయు, నివి కావ్యనాయక సుకవి స్వరూప లక్షణములు — ఇఁక శత్రుమిత్రాక్షర శోధనకు. 72

*సకలారువడచక్ర లక్షణము

సీ. సకలారువడచక్ర సంజ్ఞ షోడశ గృహ
ముల [1]గల్గుఁ జక్రంబు దెలియవ్రాసి

---

* అరివర్ణచక్రము (అప్పకవి); మిత్రారిశోధనషోడశచక్రము (అ. సాం. సం.); మిత్రారిషోడశచక్రము (రం. ఛం.).

73 [1]గల్గచక్రంబు (శా.).

యందాదియందు బృహద్భానుభూతేశ
ధాతృ నేత్రా[బ్ధి] [2]మార్తాండ దిగ్గ
వ గజ [భూప] భువన శరగిరి పక్ష వి
శ్వాఖ్యలఁ గల్గు గేహముల నిట్టి
పర్యాయములను నేఁబది వర్ణముల నిర్వ
దేను దిక్కులను రచించి యవియ

తే. సిద్ధసాధ్య సుసిద్ధారి చెలువు లర(సి)
నాల్గు నాల్గేసి యిండ్ల నీ నాలుగిండ్ల
నాల్గు రీతుల భువిఁ [3]గృతినాథు ఋక్ష
వర్ణములకును గూర్మలు వలయుఁ గృష్ణ! 73

ఇందుకు ఫలము

చిత్రకవి పెద్దనగారు (లక్షణసారసంగ్రహము 1-47)

సీ. సిద్ధంబులోనున్న సిద్ధ సాధ్య సుసిద్ధ
ములు లెస్స యరిరిపుల్కలిమి చెఱచు
సాధ్యంబులో సిద్ధసాధ్య సుసిద్ధంబు
లలరించు నందరు లుక్కలముఁ జెఱచు
నల సుసిద్ధమునందుఁ గల సిద్ధ సాధ్య సు
సిద్ధముల్మేలరు ల్చెఱచు హితుల.
నరియందు సిద్ధసాధ్యములు స్త్రీసుత హాని
తత్సు సిద్ధారులు తనకు హాని

తే. గనుక నీ పదాఱిండ్లలోఁ గలుగు లిపుల
యందరుల్ మాని సంపత్కరాక్షరములు
కృతిముఖంబున నిలిపిన యతఁడు సుకవి
వనధి గంభీర! యోగంధవహకుమార! 74

వ. అన్నారు కాఁబట్టి 75

73. [2]మార్తాండబ్రహ్మద్విజేశ (తి), [3]కృతినాథురిక్క (కా), ఋక్ష (తి).

తే మొదలి వర్ణంబె కవితకు ముఖ్యమగుట
నాది తద్వర్ణశుద్ధిగాఁ బాదుకొల్ప
లక్షణాభిజ్ఞతకును దల్లక్షణంబు
తేట సేసెద నవధారు దేవకృష్ణ! 76

క ధర సమవర్ణము ఘోషా
క్షరముగ ఘోషాక్షరంబు సమవర్ణముగా
జెరచక వ్రాయుటకే నా
దరమున లేఖక జనంబు దలఁచెదఁ గృష్ణా! 77

తే [1]తప్పు దాఁ జూచి [2]వ్రాయుడుత్తమము లేక
ప్రతిసమానముగా వ్రాయుడతి మదంబు
[3]రెండు విడిచియె వ్రాసెడు లేఖకుండు
గలుగఁ గవిచేయు భాగ్యంబుగాదె కృష్ణ! 78

వర్ణంబు లేఁబదిటికి నామధేయంబులు [*ఛందోదర్పణము 4-127]

క వర్ణంబన నక్షరమన
వర్ణంబన [1]మాతృకనఁగ నక్కర మనఁగా
నిర్ణీత సమాహ్వాయములు
వర్ణితములు గృతులయందు వ్రాలకు నెల్లన్ 79

♦ఆంధ్రభాషాభూషణమున

క. లక్షణములు దెలిపెడిచో
నక్షరములు దెలియు కొఱకు ననువైన క్రియన్

---

78 [1]తపులఁదాఁ జూచి. (ల శి వ్రాత ప్రతి), [2]వ్రాయుడు=వ్రాయుట [భావ ట వర్ణకమునకు డు వర్ణకము], [3]రెండు విడిచియె వ్రాసెడి (తి)

*'వార్తాకవి రఘునాథయ్యగారు' అని ల శి వ్రాతప్రతి.

79 [1]మాతృకయన (ఛం దీ ముద్రితప్రతి మాతృకనఁగ — మాతృక + అనఁగ — తత్సమస్వరసంధి

♦ఇది ఆం. భా. భూ లోఁ గానరాదు.

శిక్షార్థముగాఁ బలుకుదు
లాక్షణికులు దప్పుగాఁ దలంపకుఁడు మదిఁ గా. 80

వ. అన్నా రట్లయగుటంజేసి విన్నవించి తద్వర్ణోత్పత్తిక్రమంబు విధించెద నవధరింపుము. 81

వర్ణోత్పత్తిక్రమంబు

వర్ణంబులు శివశక్త్యాత్మక [1]బిందూద్భవంబు లనం బరఁగు పురుషునివలన వాయువును వాయువువలన నాదంబును సంపన్నంబులయ్యె; నన్నాదంబు హృత్కంఠ ముఖాంచితంబై కంఠ తాల్వా ద్యష్టస్థానవ్యాపకంబై పరాపశ్యంతీ మధ్యమా వైఖరులచేత నక్షర స్వరూపంబై పంచాశద్వర్ణాత్మకంబై వెడలె; నట్టి యష్టస్థాన జననంబులును, కంఠంబున అఆలును క వర్గంబును హకారంబును విసర్జనీయంబులును, తాలువుల ఇఈలును చవర్గ యశలును, ఓష్ఠంబున ఉఊలును పవర్గంబును ఉపధ్మానీయంబును, మూర్ధంబున ఋౠలును టవర్గ రషలును, దంతంబుల ఌౡలును తవర్గ సలలును, కంఠతాలువుల ఏఐలును, కఠోష్ఠంబున ఓఔలును, దంతోష్ఠంబున వకారంబును, జిహ్వామూలమ్మున జిహ్వామూలీయంబును, నాసికననుస్వారంబును ఙఞణనమలును బుట్టెఁగావున గీర్వాణమ్మునకు అకారాది క్షకారాంతంబై పంచాశద్వర్ణంబులనం బరఁగె.

ప్రాకృతభాషకు నలుబది వర్ణంబులనం బరఁగె; ఆంధ్రభాషయందు ముప్పదేడనం జెలంగె నవి యెవ్వియనిన — అకార ఆకార ఇకార ఈకార ఉకార ఊకార ఎకార ఏకార ఐకార ఒకార ఓకార ఔకార పూర్ణార్ధ బిందు ద్వయంబులగు చతుర్దశ స్వరంబులును, క గ చ జ యుగ ట డ ణ త ద న ప బ మ య ర ల వ శ ష స హ లును ఆంధ్ర తద్భవ జనితంబైన ళకార ఱకారంబులును గూడి [2]ముప్పదేడు వర్ణంబులు శుద్ధాంధ్రం

81. [1]బిందూద్భవంబులని యనఁ బరఁగు (క), [2]శకార ఊకారంబులును గూడి ముప్పదేలు (చి).

బునకయ్యె! తక్కిన పంచాశద్వర్ణ సంబద్ధంబైన పదేను వర్ణంబులును దత్సమ తద్భవాది భేదంబుల నాంధ్రమ్మునఁ గలిపి వర్తించుఁ గావున నట్లగుటంజేసి విన్నవించెద. 81

వర్ణోద్భవము

క. పురహరుని ముఖములేనిటఁ
బరువడి వర్ణంబులైదు పదులవి వరుసన్
ధరలో నాదిక్షాంతా
క్షరములు ప్రభవించె మౌనిసన్నుత! కృష్ణా! 82

వ. తద్వర్ణ సంఖ్యాకుల గ్రహముల వివరించెద నవధరింపుము. 83

సీ. ఆదులు పదిహేను కాదు లిర్వదియేను
యాదులైదును షాదులైదుఁ గూడ
నేబది వర్ణము; లిందులో ఆదులు
[పది]యేను కచట త్రివర్గములవి
భూసురుల్, తపరవల్ భూభుజుల్, యలశష
సహలు వైశ్యులు[ను]శాక్ష(ల)లు శూద్రు
లాది* త్రివర్గవర్ణాళికి రవి, కవ
ర్గవుకుఁ గుజుఁడు, చవర్గవునకు శశి
తే. జుఁడు, టవర్గవునకు భృగుజుఁడు, తవర్గ
వునకు వాచస్పతి, ప వర్గవునకు సౌరి
దనరు యశ వర్గవులు రెంటికిని గశాని
ధి, వరుస పదివర్గవులకుఁ దెలియ కృష్ణ! 84

---

84. *ఆదులకు మాత్రమే రవి; త్రివర్గములనఁగ కచట వర్గములు వానికిఁ బ్రత్యేకమైన గ్రహములు కలవు. కాన నీపాఠము పొరపాటు. "ఆది త్రిపంచ వర్ణాళికి" అని సవరింపనగునేమో!

తదక్షర వర్ణ బీజ భూత ఫలములు

సీ. *అ ఆ ఋ ౡ ఌ ఔ గ జ ట ణ త ప
బ భ ర ష స హ ళ లు బరఁగు నెఱుపు
క ఖ గ ఘ చ ఝ ఠ ఢ ధ ప క్షలు తెల్పు
ఈ ఎ డ ద శ ట లు పీతములు
ఠ ఇ ఊ ఢ య ల భ మ ౠ భ లు నలుపు
బీజంబు అఆ ఎకచటతపల యషలు పదియు
సరివిని ఈ ఇ ఖ ఛ ర ధ ప ర స లివియుఁ
బదియును ఊ ఓ గ బ జ డ ద ల హ

ఞ పది ౠ ఔ ఘ ఝ ఢ ధ భ ఋ వరలు పది
యును ఞా శ క్ష అంజఞణ(న)మలు పది
పవనశిఖధాత్రి వరుణనభములు ఫలము
దైన్యమృతభూతి సుఖ దరిద్రతలు కృష్ణ! 85

వర్ణ ఫలములు

తే. శ్వేతవర్ణములవి యపేక్షించు శుభము
రక్తవర్ణములవిఁగోరు రణము నెపుడు
పీతవర్ణములవి యిచ్చుఁ బృథివి ధనము
కృష్ణవర్ణములవి దాల్చుఁ గీడు కృష్ణ! 86

అక్షరాధిపతులు

సీ. అగచడఫలకును నధిపతి విష్ణువు
అం ద(ధ) న మహలకు హరుఁడు జొకు
జక్షలకును నృకేసరి తథల్ శేషుండు
షధలకును రవి ఈశలకు విండి

* ఈ పద్యము అపపారభూయిష్ఠము యతి గణ భ్రంశములు పెక్కులు కలవు.

ఞుఖలు వాయువు సణల్ వాణి ఇఐలకు
మారుఁడు ఛాకు కుమారకుండు
రాకగ్ని ఋూకు వారాహి కౌకింద్రుండు
ఞాకు జినేంద్రుండు టాకుజముఁడు

తే. ఠాకు భూతములగు ణాబలకును దేవ
[దస్రులాకుర్వి] లాకు చౌదంతి [మతియు]
పాకు వీరభద్రుఁడు ఝూకు భైరవుండు
రాకు నైరృతి పతియు రూశముగఁ గృష్ణ! ౩౭

తే. ఉఋభఓఔలకును గౌరి ఊః కదితియు
వాకు వరుణుండు [ౠనకును] వసువు ఏకు
మాధవుండు, ఘజలకు గణాధిపతియె
పతులు వీరలె వర్ణాధిపతులు కృష్ణ! ౩౮

తద్వర్ణఫలములు

సీ. *అరయ [ఫలములు] అఆఉఊలకుఁ
శ్రీతి ఇతఈలు సంతృప్తి జయము
ఋఋూ ఌౡల్ చంపు ఏఐలు ఓహాలు
ముక్తి ధీ వాక్సిద్ధి మోదములను
కఖగఘఙయలు శ్రీకరము చఛల్ ధృతి
ఞభఘలు శుభము ఔశలు విభూతి
తా విఘ్నకారి నా తాపము లళలు ఞా
త్యము చఛఝరల మృతము తెవృత్తి

తే. జసలు లాభము డాకొంతి నాశనంబు
షఫలు పోషణ భయములు ఖవలు సుఖము

---

*వర్ణఫల నిరూపణమున లక్షణగ్రంథములందు పరస్పరము ఈవద్భేదములు కానవగును. అవి లేఖక ప్రక్షిప్త ప్రమాదములు కానోపును.

ఠఢలు రణములు డషలు ఖేదము మకార
మతివిహీనత అంద్దైన్యమదియె కృష్ణ! 89

అక్షర నక్షత్ర లక్షణము

సీ. ♦అరయ [1]అఆద్వయం బశ్వని, ఇఈబు
[2]బూలు కృత్తికయు ఏ రోహిణగును
ఐ మృగశిరయు ఓఔలవి యార్ద్రయు
క పునర్వసూరిక్క ఖగలు పుష్య
[సరి] ఘజలాశ్లేష చఛజలు పుబ్బ ఝ
ఞలవి యుత్తరయు టఠలవి హస్త
డాక్షరమది చిత్త ఢణలు స్వాతియు, తథ
దలు విశాఖ ధన పఫ [3]లనురాధ

తే. *బ[మ్మ]జ్యేష్ఠ భమలు మూల, యమ్ముపూర్వ
షాఢ రేఫకు నుత్తరాషాఢ సవన
రిక్కలవిరెండు ల ధనిష్ఠ చుక్క వశలు
శతభిషక్తారకంబు నిజంబు కృష్ణ! 90

తే. ప్రబలు షసహాల కాపూర్వభాద్ర ళాకు
నుత్తరాభాద్ర క్షఱలకు నుర్వి రేవ
తీభమిడవలె తారకల్ తెలిసి యిడఁగ
వలయుఁ బ్రతికావ్యములఁ గూర్మి గలుగఁ గృష్ణ! 91

90. ♦ఇందు ఉఊలు, ఋౠ ల నక్షత్రములు చెప్పఁబడలేదు.

[1]అఆద్వయ - లో అకారము లఘువుగాను, ఇఈబు - లో ఇకారము గురువుగా నెన్నవలెను [రా].

[2]ఇందు 'బు - రు' వడి కూర్పఁబడినది; పాఠాంతరమున్నదేమో!

[3]అనూరాధకు రూపాంతరము అనురాధ.

*ఛందోభంగము - సాధుపాఠము లభింపలేదు.

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1 - 24]

క. కృతిమొదలనున్న వర్ణ
ద్వితయమునకుఁ బొందవలయు విభుపేరికిఁ ద
త్కృతి ముఖ వర్ణమునకుఁ గూ
ర్చుతెఱఁ గెఱుఁగ వలె వధూవరులకుంబోలెన్ — అన్నారు. 92

ఇఁక నక్షరంబులకు భూషణాంబరసుమ చందనోపహారముల లక్షణము

తే. క ఖ గ చ ఛ జ ఝ ట ఠ డ ఢ ఘ ఙ ఞ ణ లకు
వజ్రమౌక్తిక [1]భూషలు వరుస మంచి
చలువకోకలు [2]కలువపూ ల్చందనంబు
వ ఱ లు నుపహార మాయానవాలు కృష్ణ! 93

తే. తథ దధ పఫ బభ మరవల్దాల్చు చంద్ర
కావి చీరలు నబ్జరాగాభరణము
లరయ మల్లెలు సంపెఁగలగలు మృగమ
దమును గపురము ఘృత నివేదనము కృష్ణ! 94

తే. ♦♦య ల శ ష స హ ల లకును బీతాంబరములు
పుష్యరాగపు తొడవులు బొండుమల్లె
పూలు కుంకుమ గంధంబు బూసు మోన (?)
నారగించును మధురస మయము కృష్ణ! (?) 95

తే. శ క్ష ళా ఖ్యలు దాల్చు నీలముల సొమ్ము
లలరు కసురి నల్లని వలువ లరఁటి
[1]పూవు లాహార మాసవంబులు దలంపఁ
దెలియవలయును గవులకు దీనిఁ గృష్ణ! 96

---

93. [1]భూషణాల్ (తి), [2]కర్పూర (తి).
95. (?) 3వ పాదము, అర్థము విచార్యము. 4వ పా. (?) యతిభ్రంశము.
96. [1]పూలునాహారమాసవంబును (తి).

ఇఁక సురనరతిర్యగధోముఖ వర్ణ లక్షణము

సీ. చను కఖ గఘ చఛ జఝ టఠ డఢ తథ
దధ పఫ బభలు విబుధులు నాఁగ
ఫలము లారోగ్య సౌభాగ్యము లివి [మతి]
యారయ దీర్ఘములైన మాన
వులు శుభ ఫలములు నల ఋ ౠ శ ష స ఞా
య వ మ ణ ఙ ఇఁలు తిర్యగులు ఫలము
మధ్యమ పరిపాటి మహిరేఫ యది యధో
గతి దీని ఫలము దుర్గతి యొసంగు

తే. తోన సురనర తిర్యగధో ముఖములు
మది వితర్కించి మేలెంచి మఱి వచించి
రచన చేసినఁ గృతిభర్తలకును మిగుల
ప్రమదమగుఁ గాదె బాలగోపాల కృష్ణ! 97

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1 - 38]

క. ఈ బాగక్షరములలో
వా బలములఁ బోక రౌరవగతులు తిర్య
క్ప్రాబల్యగతులు విడుతురు
క్లీబంబుల నిడరు మొదలఁ గీశాధీశా! — అన్నాఁ రిక. 98

*అమృత విషాక్షర లక్షణము

తే. అ క చ ట త ప య శ లమృత మరయ లఘువు
లవియె దీర్ఘములైన విషాక్షరములు
అమృతవర్ణంబు లైశ్వర్య మాయు నొసఁగు
విషము లెన్నఁగ బ్రహ్మాస్త్ర విధము కృష్ణ! 99

* అమృతవిషవర్ణముల లక్షణములు (శా).

దీర్ఘాక్షరములు విషమాక్షరము లైనందుకు — లక్ష్యము భీమనగారు [చాటువు]

క. కూరడుగము కాయడుగము
నారాయఁగా నుల్లి బచ్చ లల్లమడుగ మా
పేరాముద పాకడిగినఁ
బారమ్మున పేసినట్లు [1]బాపఁడు ద్రెళ్లఁగా. 100

వ. అన్నాఁడు కాఁబట్టి యన్నియు నిటువలెఁ దెలియవలెను. ఇఁక. 101

అల్పప్రాణ మహాప్రాణాక్షర లక్షణము

తే. క్షితిని క గ జ చ జ ఞ ట డ ణ త ద న ప బ
యరలమవతి వల్పాఖ్యములనఁగ వెలయు
ఛ ఝ ఖ ఘ ఠ ఢ థ ధ ఫ భ లు, శ ష స హ క్ష
ళలు మహాప్రాణములు నాఁగఁ జెలఁగుఁ గృష్ణ! 102

ఇఁక స్నిగ్ధరూక్షాక్షర లక్షణము

పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1-36]

తే. మొదల నిట్టి యల్పప్రాణములె సజాతి
యుతములై స్నిగ్ధతాశుభ మొనరఁ జేయు
నల మహాప్రాణాక్షరములు స్వపరాక్షరయుత
ములయి రూక్షలౌ నివి యాది నిలుపఁదగదు. — అన్నారు. 103

ఇఁక బాలకుమారరాజ వృద్ధమృతస్వరాక్షర లక్షణము

సీ. కనుఁగొనఁగాఁ దగు క ఖ గ ఘ ఙ చ ఛలు
బాలస్వరంబు లాభంబుఁ జేయు
నరవినుంచఁగఁ జను జ ఝ ఞ ట ఠ డ ఢ లు
నిలఁ గుమారస్వరమిచ్చు ధనము·

100. [1] బ్రాహ్మణు డుబ్లెఁగా. (తి),

నలువొందఁగా నొందు ణ త థ ద ధ న పలు
రాజ్యస్వరం బవి రాజ్యమొసఁగు
పరువడి తోడుత ఫ బ భ మ య ర ల లు
వృద్ధస్వరం బది వృద్ధి పఱచు

తే. వ శ ష స హ ళ క్ష అ లు మృతస్వరము లరయ
జగడమునఁ జంపు నిజమిది జగతి నెందు
కవిత చెప్పెడి చోటులఁ గ్రమము [1]తోడ
తెలిపి రచియింప వలెఁ గృతి దేఁ కృష్ణ! 104

ఇఁక అక్షరవాహన లక్షణము

తే. జగతి క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ
ణ ల కు హంసము త థ ద ధ న ప ఫ బ భ మ
ర వ ల కు శుకము దనరు య ల శ ష స హ ల
కశ్వ మాళ క్ష అ లకు సింహంబు కృష్ణ! 105

వ. మఱియు నింక. 106

అక్షరజాతి – సరస్వతీమాతృకావాహన లక్షణము

సీ. జరగు క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ
ఢ ణ లు బ్రాహ్మణ వర్ణగణన గాంచి
వాగీశ్వరీ సరస్వతి విప్రమాతృక
యనఁదగి హంస వాహనము దనరు
పరఁగు త థ ద ధ న ప ఫ బ భ మ ర వ లు
క్షత్రియకులము వైశ్యముఖ భార
తీరాజ మాతృక పేరు చిలుకతేజి
య ల శ ష స హ లు వైశ్యాన్వయంబు

తే. సిద్ధలక్ష్మి యనంగఁ బ్రసిద్ధవాణి
వైశ్యమాతృకాఖ్య నిల నశ్వంబు నెక్కి

---

104. [1]తోన, దెలిసి వచియింప (తి).

తిరుగు శ క్ష అ ల్ శూద్రజాతి త్వరితన
శూద్ర మాతృక రాగిల్లుఁ జూవె కృష్ణ! 107

అధర్వణాచార్యులు —

క. వసుధామరులకుఁ గ చ ట లు
వసుధావరులకును త ప ర వ లు వైశ్యులకున్
య స హ ల శ ష ముల్ శూద్రుల
క స మున శ క్ష అ లు చెప్పనగుఁ ఒద్యాదిన్ 108

అని అన్నారు

ఇఁక రాజమాతృకా సరస్వత్యక్షర లక్షణములు

వ. త థ ద ధ న ప ఫ బ భ మ ర వ యీ యక్షరములు క్షత్రియకులము ఈ యక్షరములచేతనే అంగన్యాస కరన్యాస పూర్వకముగా పూజచేసి రాజులకు గద్యపద్యము లూహించి రచింపవలయు ఇందుకు, 109

రాజమాతృకా సరస్వతీ వశ్యముఖి ధ్యానవిధి

సిద్ధప్రదీపిక —

వార్త్తిక॥ అధ దళిత కురువింద పురందరగోప చందన సింధూర [1]సంధ్యాభ్రబంధూక బంధురప్రభా బంధు శోణామ్, శోణార్క మాణిక్య తాటంక కంకణ కేయూర హారనూపుర క్షుద్ర ముద్రికాది భూషణ భూషితామ్, కదంబ కుసుమ కందుక విడంబిత కుచకుంభభరావనమ్ర మధ్యామ్, విద్యాధరీనికర చికురకుసుమ పరాగపరిమళ పరంపరార్పిత మృదులపద పల్లవామ్, ఉత్ఫుల్ల మల్లికాశోక పున్నాగ చంపక కేతకీజాతి ప్రసూనమాలాబద్ధ సుస్నిగ్ధవేణీమ్, లతాంతబాణ మధురకోదండమండిత కరసరోజ యుగళామ్, మృగమదాగరు ఘనసారచందనానులేపనామ్, నవవికచదాడిమీ కుసుమ రుచిరగైరికాంబరామ్, రాజమనోహర ధూపకాలాగరు స్నేహదీప కనక చషక పరిపూరిత ఘృతోపహారప్రియామ్, రాజమాతృకాం ధ్యాయేత్ 110

110 [1]సంధ్యాభ (తి)

అధర్వణాచార్యులు —

చ. అలవడ సంపెఁగల్ దురిమి యచ్చపుఁ గస్తురి మేనఁ బూసి కెం
పుల తొడవు ల్వహించి మఱి పుష్పశరంబును దీయ విల్లుఁ జే
తుల విలసిల్లఁ గావి జిగి దూకొను పుట్టముఁగట్టి దీపకు
ట్మల రుచిఁ బొల్చు రాజకుల మాతృక భూజన వశ్యకారియై. 111

వ. అన్నారు. ఈరీతి ధ్యానపూజలు చేసి ఆరంభింపవలయు. నింక, 112

అన్యోన్య మిత్రశత్రుసమాక్షర లక్షణంబులు

సీ. *ఆదులు పదియేను యశ వర్గవులు పది
ఆదులు పదునేను కారులైదు
ఆదులు తాదులు కాదులు తాదులు
పాదులు టాదులు పాదులైదు
టాదులు నొండొంటి కన్యోన్య మిత్రులు
తాదులు పాదులు కాదులైదు
అన్యోన్య సములును ఆదులు టాదులు
పాదులు ఆదులన్యోన్య రిపులు

తే. చాదు లాదులు తాదులు యషలు పదియు
కాది పాదులు కాదులు యషలు పదియు
పాది చాదులు సమమైత్రి యషలు పదియు
చాదు లొండొంటికిని మిత్ర శత్రులు హరి. 113

ఇందులకు ఫలము —

తే. మిత్రవర్ణయుతంబులై మెచ్చులొసఁగు
శత్రువర్ణయుతమ్ములై చంపునపుడె
మిత్రశత్రుత్వములుగాదు మిత్రతుల్యా
లవియె పఠిపాటిసములు మధ్యమము కృష్ణ! 114

* ఈ పద్యము లిఖితప్రతులలో ఛిన్నపాఠములలో లేఖకప్రమాదభూయిష్ఠముగా నున్నది. సాధుపాఠ మెఱుఁగరాదు.

ఇఁక సంయుక్తాక్షర లక్షణము

క. మొదలన్ సంయుక్తాక్షర
మదికిన నారెంటికిని గ్రహంబుల మైత్రుల్
గుదురుప వలెఁ బదిపది నా
గదియించిన మేలొసంగుఁ గబ్బము కృష్ణా! 115

క. విను సాంగత్య విశేషము
ననుజెడు వెస సుగుణ దుర్గుణంబులు రెండున్,
ఇనుమున్ బరుసము తెఱఁగునఁ
గనకము లోహమును గూడఁ గరఁగిన కరణిన్. 116

*శ్రీధరుఁడు —

ఉ. లక్కనమేచి కైత మొదలన్ సుగుణాక్షరముల్ ఘటింప రెం
డక్కరనేలు నేలగల యంతయు [1]నూఱెల రాచచేసి కొం
డొక్కటి గొల్వఁగా మెఱసి యుబ్బియు నిచ్చలు పిచ్చలింపుఁడీ
[2]పెక్కవ కబ్బముల్ వెలయు పెల్లుగ నెల్లెడ మెచ్చ నిచ్చలున్. 117

♦[భీమన కవిజనాశ్రయము 1 – 35]

తే. మొదల సంయుక్త వర్ణంబు గదిసెనేని
మరల నారెంటికిని గ్రహమైత్రి వలయు
[1]నిది విచారింపరేని కృతీశ్వరుండు
పిడుగు మొత్తిన గతిఁ గూలు బిట్టుబిట్టు. 118

---

*శ్రీనాథుఁడు – అని (శా). లక్షణగ్రంథకర్తగా శ్రీనాథుఁ డెందును పేర్కొనఁబడలేదు. శ్రీధరుఁడనుటకు మాఱు శ్రీనాథుఁడని లేఖకప్రమాద పతితమేమో.

117. [1]నూఱెల రాచజాలికా (తి), [2]పెక్కగ (తి).

♦ 'లక్షణతిలకము' అని లక్షణశిరోమణి వ్రాతప్రతిలో నున్నది (శా).

118. [1]నిది విచారింపవలయుఁ గవీశ్వరుండు, పిడుగు మొత్తినగతిఁగూలు బిట్టుబిట్టు (శా).

వ. అన్నా రటుగావున సంయుక్తాక్షరములకు గ్రహవర్ణమిత్రత్వములు గూర్చి మొదల నిలుపవలయును. 119

క. హ ట శ క చ [త] ల వి యాఱుఁ
బటుగతిఁ బురబాణఋతుల నగరుద్రుల సం
ఘటన మొనర్చినఁ బతి సం
కటపడి చెడుఁ బిడుకలేర్చు కడువడిఁ గృష్ణా! 120

ఇందులకు లక్ష్యము భీమనగారు —

చ. హయమది సీత పోతవసుధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ జాహ్నవి [వారిధి మారుఁ డంజనా
ప్రియ తనయుండు లచ్చన విభీషణుఁ డాగుడిమెట్ట లంక నా
జయమును బోతరక్కసుని చావును నేడవనాఁడు సూడుఁడీ.] 121

(ఇది 6-వ చోట తకారము నిల్పి తనగుఱ్ఱము నపహరించిన పోతరాజును భీమకవి తిట్టిన చాటుధార.)

శరభాంకుఁడు —

ఉ. చాపముగా నహార్యమును జక్రిని బాణముగాఁగ నారిగాఁ
బాఁప వరేణ్యుఁ జేసి దలఁపఁ ద్రిపురంబులు గాల్పవే యటఁ
[దీపిత తీవ్రకోపమున దేవతలెల్ల నుతింప నాఁటి విల్
పాపపు ఢిల్లిమీఁదఁ దెగఁ బాపఁగనే శరభాంక లింగమా!] 122

(ఇది ఆదియందు చకారము, ఆఱవచో హకారము, పదునాకొండవచోట కకారమును నిల్పి ఢిల్లీపట్టణమును దిట్టిన చాటుధార.)

వ. ఇటువలె నన్నింటికిఁ [1]దెలియఁదగును. 123

ఇఁక స్త్రీపురుషాక్షర లక్షణములు

క. అచ్చులు హల్లులు నేఁబది
యచ్చుగ గుర్వక్షరమ్ము లైనను బురుషుల్

---

123. [1] తెలియవలయు (తి).

నిచ్చలముగ లఘుమాత్రలు
మెచ్చొ స్త్రీవర్ణగణన మెలఁగుఁ గృష్ణా! 124

ఇఁక స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ అక్షర లక్షణము

క. స్వరములు పురుషులు, నయుతా
క్షరములు వరసతులు, మఱి విసర్గలు జడ్డల్
ధరబిందువు లూఁదిన య
క్కరములు నిత్యము నపుంసకంబులు కృష్ణా! 125

మఱియు గ్రంథాంతరము (?)+

క. ♦♦ లలినచ్చులు కత వర్గువు
లిలలోఁ బురుషాక్షరంబు (లిఁక) చ (శ) ట య వ
ర్గులు సతులగును (మఱి) పవ
ర్గలు నరయంగా నపుంస కాఖ్యలు కృష్ణా! 126

క. ♦♦ స్వరయుతములైన హల్లులఁ
బరఁగుఁ స్త్రీలింగ సంజ్ఞఁ, బదియూఅచ్చుల్
ధరపుంలింగము, లచ్చులఁ
బొరయని వర్ణములు క్లీబములు శుభచరితా. అన్నారు. 127

ఇందుకు ఫలము —

క. మొదలఁ స్త్రీ పుంలింగము
లదికినఁ గృతిపతికి నాయురారోగ్య శ్రీ
లొదవు, నపుంసక లింగం
బది గదియఁగ నిడిన బెడఁద లడరుఁ గృష్ణా! 128

ఇఁక నూర్ధ్వాధోముఖ పార్శ్వముఖాక్షర లక్షణము

క. తలకట్టులు గల వర్ణ
ము్మలు నోత్వములెన్న నూర్ధ్వముఖములు, గుడుసుల్

---

125. ¹సయుతా (కా).
+ గ్రంథముపేరు తెలియరాదు.

గల యక్షరము లధోముఖ
ములు, కొమ్ములు గలవి పార్శ్వముఖములు కృష్ణా! 129

ఇందులకు ఫలము —

ఆ. ధర నధోముఖములఁ దప్పదు రోగంబు
పార్శ్వముఖములైనఁ బాయు ధనము
మీఁద ముఖములైన మిడికించుఁ బతినింట
సహజవర్ణసమితి సౌఖ్య మొసఁగు. 130

అనంతనగారు [ఛందోదర్పణము 4-128]

క. [1]ఆదులు వర్గత్రయమును
భూదేవతలు తపవర్గములు రవలును ధా
త్రీ దయితులు య ల శ ష స హ
[2]లాదట నూరుజులు శ క్ష ళాఖ్యలు శూద్రుల్. 131

ఆ. *కృష్ణ వాసుదేవ కేశవ పరమాత్మ
అప్రమేయ వరద హరి ముకుంద
* * *
* * * అన్నారిఁక. 132

♦ వైశ్యమాతృకా సరస్వతీసిద్ధ లక్ష్మీధ్యానము

వ. య ల శ ష స హ యీ ఆఱక్షరములు వైశ్యకులాక్షరములు. ఈ అక్షరములచేతనే అంగన్యాస కరన్యాస పూర్వకముగాఁ బూజచేసి వైశ్యులకుఁ బద్య గద్య ప్రబంధము లుపక్రమింపవలయుఁ గావున. 133

131. [1]ఆకాదులు (కా), [2]లావలనను రాజులం ళ క్షు రాఖ్యలు శూద్రుల్ (తి).

* ఈ పద్యమున కిందు సందర్భము తెలియరాలేదు.

♦ వైశ్యకులమాతృకను, సిద్ధప్రదీపికయందు — అని రం. ఛం. (2-275).

వైశ్యమాతృకా సిద్ధలక్ష్మీధ్యానవిధి

సిద్ధప్రదీపిక —

చూర్ణికా॥ అథ దినకర తరుణకరనికర [1]ప్రకాశిత కనకకమలవారిత లాలిత వినీల జలధరాంతర్నట తటిల్లతాఫల్లత్ కర్ణికారకోరకనిభ ప్రభా భాసమానామ్, అసమాన ఘుస్మణ కుంకుమ సంకుమదపంక భూషిత విపుల కుచకలశ శోభినీమ్, కనత్కనకమయ మంజు మంజీర హార కేయూర మనోహరామ్, నవవికచమాలికాకుంద శతపత్ర మల్లికా స్తబక విలసిత కబరీమ్, అమంద సౌందర్య సరస వదనారవింద కందళిత మందస్మిత చంద్రికాపాన గర్విత పరివార గీర్వాణపురంధ్రీలోచన చకోరీమ్, ఉన్నిద్ర [2]పలాశ కుసుమ పరాగ పరి[3]మళిత హరిద్రా రంజితాంబరామ్, శంబరారి హరకుటుంబినీమ్, అంబురుహ ముకుళహస్తామ్, బస్తాజ్యదీపమాహేశ్వర ధూప కలధౌత చషక [4]పూరిత మధురసోపహారప్రియామ్, వైశ్యమాతృకాం ధ్యాయేత్. 134

శ్రీధరుఁడు —

చ. వెలయఁగ [1]బొడ్డు మల్లియలు వేనలి నంగమునన్ [2]విభూషణా
వళులు ధరించి [3]లేఁ బసుపు వన్నియ పుట్టము గట్టి కుంకుమం
బలఁది పసిండి తామరలు హస్తమునన్ వెలుఁగొంద భర్మ ని
ర్మల రుచిఁ బోల్చు వైశ్యకుల మాతృక భూరిధన [4]ప్రదాయియై. 135

వ. అన్నారు. ఈరీతి ధ్యానపూజలుచేసి వైశ్యులకు గద్యపద్యప్రబంధము లుపక్రమింపవలయు, నిఁక. 136

విభక్త్యధిదేవతాఫల లక్షణము

సీ. మహి నెన్నఁగాఁ బ్రథమా విభక్తికిని వీ
రావళి యాద్వితీయా విభక్తి

---

134. [1]వికసిత(రంగ.పా.), [2]ప్రకాశ(కా), పలాశ(రంగ), [3]మిళిత(కా), [4]పరిపూరిత (రంగ).

135. [1]బొండు మల్లియలు (రంగ. ఛం. 2-177), [2]సుభూషణా (కా), [3]లెంబసుపు (తి).

135. [4]ప్రదాత్రియై (కా).

కిని కీర్తిమాలిని దనరు తృతీయా వి
భక్తికి శుభగాఖ్య ప్రబలు మిగుల
మఱి చతుర్థికి భోగమాలిని యన నొప్పుఁ
బంచమికిని గళావతియె యలరు
సతము షష్ఠికిఁ గాంతిమతి సప్తమికి రమ
సంబోధనమునకు జయ యనంగఁ

తే. దగును సప్త విభక్త్యధి దైవములివి
విక్రమఖ్యాతి శుభభోగ విభవకాంతి
సంత తైశ్వర్య విజయముల్ సరవితోన
ఫలములొఁనగూర్చుఁ [1]గర్తృ భర్తలకుఁ గృష్ణ! 137

వ. 'శ ష ఱ' యీ మూఁడు అక్కరములు శూద్రమాతృకాక్షరములు. ఈ అక్షరములచేతనే అంగన్యాసకరన్యాసములుచేసి పూజచేసి తదనంతరంబ శూద్రులకుఁ బద్యగద్యప్రబంధ సమస్యలుపక్రమింపవలయు. 138

ఇందు శూద్రమాతృకా సరస్వతీ త్వరితాధ్యానవిధి

[సిద్ధప్రదీపిక] —

చూర్ణికా॥ అథ తరుణతర హరితతృణ గరుడ మణిశకల మరకతమణి పురందర నీల శ్యామలామ్, కోమలకనక కదళీదళాంకుర శ్యామల కర్బుర కేశ పాశామ్, అభినవ తారుణ్య విభవ వితాన లీలాలాలిత విలాస మందిరామ్, ఇందిరానందన సుందర హరినీల కందుక [1]ప్రస్యంద కఠినకుచతట విలుఠన్మంజు గుంజాహారలతామ్, [2]లతాంత సుభగ యూధికానువిద్ధ సుస్నిగ్ధకుండలామ్, దంతావళదంత కర్పూరగోరోచనానులేప సర్వాంగీమ్, అనంగమోహనశర[3]దూషిత మేదుర గరళసోదర సుకుమార కజ్జలరేఖా మనోహర విచక్షణేక్షణామ్, చలచ్చలిత కర్ణవ[4]తంస కీరశాబామ్,

137. [1]కర్త భర్తలకు (శా).

139. [1]ప్రచండకఠినకుచ (శా), [2]నితాంత (రం. ఛం. 2-279), [3]శర దూషిత (రం. ఛం. 2-279), [4]కర్ణావతంసిత (రం. ఛం. 2-279),

అకళంక శశాంక ధవళదంత తాటంక విలసితామ్, అసదృశ హరిచందన తరుణకిసలయ రచితాంశుకామ్, మల్లికా విచిత్ర బర్హిగరువంచిత కాంచన పుంఖ నిశిత శర వైణవ బాణాసన లలిత పాణిపల్లవామ్, [5]కుసుమాకర పూరైర్యరండ తైలదీపికామ్, కాంచన చషక పరిపూరిత హాలా రసోపహార ప్రియామ్, శూద్రమాతృకాం ధ్యాయేత్. 139

వ. ఈరీతి శాస్త్రోక్త ప్రకారంబున [1]నేజాతివారికి ఆజాతి మాతృకా సరస్వతీ ధ్యాన పూజలు చేసి ఆయాజాత్యక్షరములనె పద్య గద్య ప్రబంధము సమస్యలు మొదలఁగదియించి కృతులు రచియింపఁ గర్త భర్తలు సౌభాగ్యాయురారోగ్యముల వర్ధిల్లుదురు గావున నీ ప్రకారంబునఁ గృతు లుపక్రమింపవలయు; నిది ముఖ్యపక్షము. 140

ఇఁక గౌణపక్ష లక్షణము

తే. బ్రాహ్మలకు నాల్గుజాతుల, రాజులకును
[1]మూరు జాతుల, వైశ్యుల కారయఁగను
రెండు జాతుల శూద్రుల కొండుజాతి
వర్ణములు గూర్చి రచియింపవచ్చుఁ గృష్ణ! 141

వ. బ్రాహ్మలకు బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర జాత్యక్షరములు నాలుగింటను, క్షత్రియులకు క్షత్రియ వైశ్య శూద్ర [1]జాతులు మూఁడింటను, వైశ్యులకు వైశ్యశూద్ర జాత్యక్షరములు రెంటను, శూద్రులకు [2]శూద్రజాత్యక్షరములు గూర్చి కృతులు రచియింప [3]వలయు. 142

---

139. [5]కుసుమాకరధూప పాత్ర్యైరండతల దీపికామ్.

140. [1]చతుర్వర్ణాల్కు (తి).

141. [1]మూఁడు అనుటకు 'మూరు' అనురూపము ప్రయుక్తము. ఇది ప్రాస యతి స్థితమగుటచే నిర్ధారక ప్రయోగమగును.

142. [1]జాత్యక్షరములు మూఁటను (తి), [2]శూద్రజాత్యక్షరములనే కాని ఇతరజాత్యక్షరములు కారాదు (తి), [3]రాదు (కా).

తే. జగతి నీగతిఁ దెలియఁగా సకల వర్ణ
జనన లక్షణ ఖని కవిసార్వభౌము
లార! చాతుర్య లక్షణ లక్షితజ్ఞు
లార! చూడుండు [1]నతి కవిరాజులార! 143

శా. రాధాభూధరవ త్పయోధర హరిద్రాముద్రితోరస్థ్సలా!
గాధేయాధ్వరరక్ష! రాక్షస మదోగ్రగ్రావ దంభోళి ధా
రాధుర్యాయుధ సాధితైధిత యశోరాజీవి రాజద్గుణ
ప్రాధాన్యా! [1]జనమాన్యధన్యమహిమా! భక్తైక రక్షాక్షమా! 144

పారిజాతవృత్తము

నందనందనాబ్జబాణ నందనార్క-నందినీ
కందబృంద నవ్యదోహ కంధి వర్ణ మంథనా
మందహాస తుండ భాస మాన వాగ మంది నీ (?)
తిందు కందళాంక రాక్షసేంద్రభాగ్యబంధనా! (?) 145

కవిరాజవిరాజితము

జనహితకారణ! సంసృతితారణ!
శత్రునివారణ! శౌర్యచణా!
రణతటదారుణ! రాక్షస దారణ!
రక్షితవారణ! రమ్యఘృణా!
ప్రణుత విభీషణ! పాండవ పోషణ!
భానుజతోషణ! భవ్యగుణా!
మణిమయభూషణ! మంజులభాషణ!
మౌనధురీణ! రమారమణా! 146

143. [1]గతి (శా).

144. [1]మహిమాన్య (తి).

145. ఇదియు సుగంధివృత్తము. అన్యలక్షణగ్రంథము లిట్లే పేర్కొనెను. పారిజాతమన్నది ల. శిరోమణి పెట్టిన పేరు. చూ. 3-47, (?) యతి భంగము - సాధుపాఠము దుదూహము.

గద్య

ఇతి శ్రీమద్వేంకటరమణ కరుణాకటాక్షవీక్షణసంప్రాప్త సహజ సారస్వత, విశ్రుతాశ్రాంతవిశ్రాణన సంతత సంతోషి తానుం దానంద కందళిత నిఖిల ధరాబృందారకబృంద, నందవర వంశోత్తంస, సకల కవిరాజమిత్ర, పౌత్తపి వంశ పవిత్ర, గౌతమసగో, త్రాశ్వలాయనసూత్ర, సుచరిత్ర, పసిండికొండ [1]దుర్గరాజ వెంగనమంత్రి పౌత్ర, రామయామాత్య పుత్ర, మడూరి రఘునాథ [2]ప్రధాన దౌహిత్ర, [3]యశేష విద్వత్కవిజన కృతాదరణ పాత్ర, చతురుపాయధురీణ, కార్యఖడ్గప్రవీణ, నిఖిల సుకవి జనాంగీకృతదత్తనిశ్శంక లక్షణ చక్రవర్తి బిరుదాంక, వేంకటరమణార్య ప్రణీతంబైన సకలలక్షణసంయుత సుధాబ్ధి సంపూర్ణ చంద్రోదయంబగు 'లక్షణశిరోమణి' యందు, వర్ణగణవృత్త విశ్రమాధికారమ్ము లనుచతుర్విధాశ్వాసముల విస్తరిల్లుచుండు, నందుఁ బ్రబంధారంభమున శ్రీ వేంకటేశ్వర భజనమ్మును, శివకేశవప్రార్థనయు, విఘ్నేశ్వర స్తవంబును, శారదా స్తోత్రంబును, పురాతన నూతన విద్వద్గురు కవీశ్వరాభివందనమ్మును, కుకవి తిరస్కారంబును, గౌరీశ్వరులచేఁ గవిత్వతత్త్వ మహత్త్వరీతి, నందీశ్వరాది సనత్కుమార గురు శుక్ర శక్రాది దేవమునిముఖ్యు లభ్యసించిన విధంబును, శబ్దతార్కికుల వేఁడుటయు, లేఖకజనస్తుతియు, రచనారంభంబునఁ గవినియమంబును, మాతృకార్చన చందంబును, [4]పంచాశద్వర్ణవృత్తి భారతీభాతియు, కావ్యస్వరూపంబును, కృతినాయక నిర్ణయంబును, సుకవిలక్షణంబును, అరువడ చక్ర క్రమంబును, తద్వర్ణ సంఖ్యయు, తత్కాలంబులును, తద్గ్రహ నిశ్చయంబులును, తద్వర్ణంబులును, తత్తద్బీజాక్షర ప్రకారమ్ములు, తద్వర్ణాధిపతులును, తద్వర్ణఫల నిధానమ్ములును, తదక్షరనక్షత్ర నిరీక్షణంబులును, తద్భూషణాంబరసుమ చందనోపహారముల తెఱంగును, సురనరతిర్యగధోముఖవర్ణ నియ

గద్య. [1]దుర్గరాజు వెంగనపౌత్ర (తి), [2]ప్రధానపౌత్ర (శా), [3]లిఖిత ప్రతియందు యకారాగమము గానవచ్చెడు. కాని సంస్కృత సమాసముల మధ్య ఈ యకారము వ్రాయుట లక్షణవంతము గాదు. [4]పంచాశద్వర్ణకృతి భారతీ భాఁతియు (తి).

మంబులును, అమృత విషవర్ణ ఫలాఫలంబులును, అల్పప్రాణ మహాప్రాణ స్నిగ్ధరూక్షాక్షర లక్షణ గణనయు బాలకుమార రాజ్యవృద్ధ మతస్వర భేదంబులును, అక్షరజాతి సరస్వతీ మాతృకాధ్యానగతియు, అన్యోన్య మిత్ర శత్రు సమమిత్ర సమ(శత్రు) శత్రుత్వ వర్ణమార్గంబులును, తత్ఫలంబులును, సంయుక్తాక్షర వృత్తియు, మృత్యువర్ణ సంధానస్థాన ఫల నిర్దేశంబును, స్త్రీపురుషాక్షర వృత్తియు, స్త్రీలింగ పుంలింగ నపుంసక లింగ త్రితయ సంగతియు, తత్ఫలమ్ముల చొప్పును, ఊర్ధ్వముఖాధోముఖ పార్శ్వముఖ వర్ణ సమవర్ణ సంధానస్థాన ఫలమ్ముల దారియు, వైశ్య మాతృకాధ్యాన విధమ్మును, విభ్యక్తధిదైవతఫల మహత్త్వంబును, శూద్ర మాతృకాధ్యానవిధానంబును, చాతుర్వర్ణ సంకీర్ణ రచనా విచారణ ప్రచారమ్ములును, సుకవిలాక్షణికుల వేడుటయునుంగల వర్ణాధికార మను నిది ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీ శారదాంబాయై నమః

లక్షణశిరోమణి

ద్వితీయాశ్వాసము

గణాధికారము

క. శ్రీరామారమణ! జయ
శ్రీరమ్యగుణాభిరామ! శ్రీవేంకట లో
కారాధ్య! ప్రోవు మమ్ము, ద
యాకర సుమదామ! వేంకటాచలధామా! 1

క. శ్రీ రమణీ హృదయాంబుజ
సారమిళింద ప్రచార! చారు వచశ్శ్రీ
ధీర బుధాధార! సుధా
హార మనస్స్ఫురణ! వేంకటాచలరమణా! 2

తే. తరణివా యాన్వయాబ్ధి సుధాంశుఁ డనఁగ
వెలయు మద్గురుఁ జాతుర్య వివిధ కరణ
శబ్దతర్కాది [1]నిఖిలశాస్త్ర ప్రవీణుఁ
గవిజనబ్రహ్మ నరసింహకవిఁ దలంతు. 3

3. [1]సకలశాస్త్ర (లి).

వ. అని యిట్లు మదీయగురువందనంబాపాదించి వెండియుఁ భవదీయకృతి సంవిధానోద్యుక్తబుద్ధిచే సావధానంబున విధించెద, నవధరింపుము. 4

క. తిట్టుకు దీవించుటకుఁ
గట్టిగ భువిలోన గణమె కారణ మగుటఁ
పట్టపు కవిరాజులు చే
[1]పట్టఁగ నవియేను దేటఁ బఱపెదఁ గృష్ణా ! 5

వ. అట్టి కొలందులెట్టి వనిన. 6

సీ. కులములు గోత్రముల్ ఫలములు గ్రహములు
తారక గ్రాసులు వారములును
జనన యామములు భూషణములు కోకలు
పూవులు గంధముల్ బొంతువులును
గణములు వన్నెలు గుణములు దేశము
లధి దైవతమ్ములు నాయుధములు
గ్రహవర్ణములును దద్రస నిర్ణయమ్ములు
వేళలు నక్షత్ర వేధ లరులు

తే. మిత్రులును దత్త్వములు సమమిత్ర శాత్ర
వములు పంచకములు దశావస్థ లుచ్చ
నీచ నిర్జీవ జీవాది నిఖిల లక్ష
ణములు రచియింతు గణముల కమరఁ గృష్ణ ! 7

తే. శాస్త్ర పద్ధతిఁ [1]జెప్ప నీ చందమెల్ల
నివియె వక్రోక్తి మార్గములనుచుఁ దమరు
దెలియనేరక నవియుఁ దాఁ దెలియకునికి
కొదవయే యంద్రు నిజమెవో [2]కొదవు కృష్ణ ! 8

వ. అది యట్లుండె. వెండియుఁ గణంబులెయ్యవి యంటేని తద్గణోద్భవ క్రమ మవధరింపుము. 9

---

5. [1]పట్టఁగ నవ్వియును (తి).

8. [1]జెప్పిన (తి), [2]కొదవ గృష్ణ (తి).

క. హరులోచనత్రయంబున
ధరగురువులు, [1]మూరు గలిగి తారు మగణమై
పరఁగన్ దన్మగణంబునఁ
గర మరుదుగఁ దెలియ [2]సకల గణములు పుట్టెన్. 10

తద్గణ జన్యజనక లక్షణము

తే. మగణమునఁ బుట్టె యగణ, మయ్యగణమునకు
రగణమయ్యెను, రగణాన సగణమొదవె,
సగణమందున తగణ, మత్తగణమునను
జగణమయ్యెను, జగణాన భగణమయ్యె,
భగణ జననము నగణమై పరఁగెఁ గృష్ణ! 11

వ. అట్టి గణము లెటువలెఁ [1]దెలియ వలయు నంటేని, 12

క. గురువులు [1]మూఁడిట మగణము
ధర వెలయున్ బ్రథమ గురువు దగ భగణమునన్
[2]గురు మధ్యమైన జగణము
జరుగు గురువు [3]తుదిని బొంద సగణము కృష్ణా! 13

క. నగణంబు లఘుత్రితయము
యగణంబునకాది లఘువు నారయధరలోఁ
దగు మధ్య లఘువు రగణము
తగణమునకుఁ దుదను లఘువు దవరున్ గృష్ణా! 14

తే. రెండుగురువులు గగ మగు, [1]రెండు లఘువు
లలము, సగణము లఘువున సలము, నగణ

---

10. [1]మూఁడు (తి), [2]సప్తగణములు (తి).
12. [1]తెలియవడునంటేను (తి).
13. [1]మూటను (తి), [2]గురుమధ్యమమై (తి), [3]తుదను (తి).
15. [1]రెండు లఘువులు అని యుండ నగు.

ము గురువు, నగణము లఘువు నగము, నలము,
లఘుగురు గురులఘువు లవి లగము గలవి. 15

ఇఁక నందు సూర్యేంద్ర చంద్రగణ నిర్ణయ ప్రకారము.

సూర్యగణములు

తే. పరఁగ గురువులు రెండొడ్డి ప్రస్తరింప
సర్వ లఘ్వంతమున వాల్గు చను గణమ్ము
లాది రెండును గదిపి మాత్రాది గణము
వ కొక మాత్ర విల్వ రవిగణములు కృష్ణ! 16

ఇంద్రగణములు

తే. వరుస గురువ్రాలు మూఁడిడి ప్రస్తరింప
సర్వ లఘ్వంత మెన్మిదై చను గణమ్ము
లాది రెండును దిగిచి మాత్రాదిగణము
లాది లఘువున్న నింద్రలై యలరుఁ గృష్ణ! 17

చంద్రగణములు

తే. ♦♦ పంక్తి గురువులు నాల్గిడి ప్రస్తరింప
నలరు లఘ్వంతమునకుఁ బదాఱుగణము
లాది రెండును దిగిచి మాత్రాదిగణము
లాది లఘువిడఁ జంద్ర గణాళి కృష్ణ! 18

అనంతనగారు [ఛందోదర్పణము 1 - 18]

క. ♦♦ ద్విత్రి చతుర్గురు భవముల
ధాత్రీధర! రెండు నుడుపఁ దక్కిన గణముల్
[1]మి త్రేంద్ర చంద్ర గణములు
మాత్రాది గణంబు [2]లాది మాత్ర లిండగఁ. అన్నారు. 19

19. [1]మిత్రేంద్ర చంద్రులనఁజను (ఛం.ద.1-18), [2]మొదల (ఛం.ద.1-18).

ఇఁక గణసంఖ్య

తే. ఒక్కచో నాల్గు మఱియు వేఱొకట నెన్మి
దొక్క యెడఁ బదాఱు గణంబు లుర్వి లఘువు
లెక్కనవి యిందు నొకటి మూరేశ క్రమము
తో గణంబులు ముప్పది తొమ్మిది హరి.

సూర్యేంద్ర చంద్రగణములు

తే. నగణ గల లినులు, సలము నలము నగము
భరత లింద్రులు, మలఘు భగురు భల రల
నలల తల సలా సహా నహా నగగ తగురు
నవ సవ రగురు లిందు గణములు కృష్ణ! 21

మఱియు నిఁక గురులఘు సంజ్ఞాక్షర లక్షణక్రమము

తే. సకలభాషా కవిత్వ ప్రచారములను
రహలు సంయోగవర్ణ పరత్వమైన
పూర్వ వర్ణంబు లఘువగు భువి వికల్ప
మైన నొకచోట గురువగు నదియె కృష్ణ! 22

సీ. అదియెట్టు లన నుదాహరణ లేర్పఱచెద
హరి రయము రపిత హతి* శ్రియమన
సాధు తతి రధి తిష్ఠతి గ్రామ మనఁగ జ
యతి ప్రభు రన రేఫయుతము లయ్యు
నొనరు హకార సంయుత మేతి హ్రద మావ
హతి హ్రస్వ మనఁగఁ ద్యజతి హ్రియమన
కవి యుక్తినిఁ కనస్తి క్వ నృపతి రక్మని
క్వచిదనంగను సాధుక్వణతి యనఁగఁ

23. *అధోరేఖలు, సంయుక్తపూర్వాక్షరములు లఘువులనుటకు సూచన.

తే. దనరు నిత్యాది శబ్దవితతి గణింప
కపరహాయుతమ్ము లైన యక్షరమునకును
పూర్వవర్ణంబు లఘువునై పొదలుఁ గృతుల
వసుధఁ గవు లివి దెలియఁగా వలయుఁ గృష్ణ! 23

ఇందుకు ఉదాహరణము ఛందశ్శేఖరమున పింగళ నాగేంద్రుఁడు — లక్ష్యము.

శ్లో. పాదాదావిహ వర్ణస్య, సంయోగః క్రమసంజ్ఞకః।
[1]పురస్థితేన తేనస్యా, ల్లఘు తాపి క్వచిద్గురుః॥

సర్వా స్వపిచ భాషాసు, రహాయుక్తే క్షరేపరే।
పూర్వ వర్ణస్య లఘుతా, వేష్టా తు క్వాదికే పరే॥

తరుణం సర్షపశాకం, నవోదనం పిచ్ఛిలానిచ దధీని।
అల్పవ్యయేన సుందరి, గ్రామ్యజనో మృష్టమశ్నాతి॥ 24

వ. రేఫ సంయుక్తేషు చరతి భ్రమరః వసతిగ్రామే, జయతిప్రాజ్ఞః, హకార సంయుక్తే చ విషప్రహాసః, వహతి ప్రహ్వః, త్యజతి హ్రియ మిత్యాది, క్వవసంయోగే - అస్తిక్వభూమౌ, వేశ్మని క్వచిత్, స్వాదు క్వణతి, ఇత్యా ద్యుదాహరణాని, ఇతి ప్రౌఢోక్తి: 25

---

24. [1]పరస్థితేన [వృత్తరత్నాకరము - నాగరలిపి ముద్రణం]

పింగళి నాగేంద్రుని ఛందశ్శేఖరములోనివిగాఁ బై మూఁడు శ్లోకములు ఆ. శ. లిఖిత ప్రతిలోఁ జేర్కొనఁ బడినవి. కాని పింగళాచార్యుల ఛందమునకు ఛందశ్శేఖరమను పేరున్నట్లు తెలియరాదు. మఱి పింగళచ్ఛందమున నీ శ్లోకములు లేవు. 'పాదాదావిహ' — అన్నది వృత్తరత్నాకరము (1-10) న నున్నది. దాని కుదాహరణము 'తరుణంసర్షప' (వృత్త 1-11). 'సర్వాస్వపిచ' అన్నది ఛంద శ్శేఖరములోనిదిగా వృత్తరత్నాకర ధీశోధినీ వ్యాఖ్య యుదాహరించినది. ఈ వ్యాఖ్య కవిశార్దూల శ్రీనాథ విరచితము. ఇతఁడు మన తెనుఁగు శ్రీనాథుఁడు కాఁడేమో?

ఇఁక సామాన్య గురు లఘుసంజ్ఞా బోధకప్రకార సంజ్ఞాక్షర లక్షణము

క. ధర దీర్ఘము లూఁదిన య
క్కరములు నొత్తులు పిఱింది గలసిన యా య
క్షరములు గురువులు, మఱి త
ద్విరహితములు లఘువు లగుచు వెలయుఁ గృష్ణా! 26

అనంతనగారు [ఛందోదర్పణము 1-8]

క. వివిధముగఁ జాఁపి పలికెడు
నవియును మఱి యూఁది పలుకునవియును గురువుల్
భువి నిలిపి పలుకు వర్ణము
లవి యన్నియు లఘువులయ్యె [1]నంబుజనాభా! 27

వ. అన్నాఁడు. మఱియు నిఁక, 28

గణసంజ్ఞా బోధక పద్ధతి

క. మగణము 'శ్రీకృష్ణా' యన
యగణ 'మహేంద్రా' యనంగ నఖిలేశ మహిఁ
తగణము 'దైత్యారి' యనఁ
భగణము 'మాధవ' యటంచుఁ బలికినఁ గృష్ణా! 29

తే. వసుధ ర గణము దగు 'కేశవా' యనంగ
పొందు జగణంబు కృతుల 'ముకుంద' యనఁగ
తనరు సగణంబు మఱి 'వరదా' యటన్న
నగణమనఁ జను 'నృహరి' యనంగఁ గృష్ణ! 30

క. 'హరి' యన లలము 'హరీ' యన
ధర వగణము లగము నాఁగఁ దగుఁ 'జక్రి' యనఁ

27. [1]నంబుధి శయనా (తి., ఛం. ద. 1-8).

బరఁగుగా హగణము గల మగుఁ
[1]బరువడి చక్రీ' యటంచుఁ బలికిన [గగమా] 31

ఇఁక గణజాతులు

క. యగణము తగణము విప్రులు
రగణము జగణములు నివియె రాజాన్వయముల్
భగణము వైశ్యము మగణం
బగు నాలవజాతి నగణ మంత్యజము హరీ! 32

చంద్రగణముల(కు లక్ష్యములు) అనంతనగారు[ఛందోదర్పణము 1-17]

సీ. కమలనాథా! నగగంబు కమరరూప
నహ, యసురాంతక నాఁగ సలల,
మద్రి ధర భలంబు, భద్ర యశా యన్న
భగురు, వంభోజాక్ష మగణ లఘువు,
భువనేశ్వరాయన్న సవ, [1]మధు విద్వేషి
నహము, పీతాంబర సంజ్ఞ తలము,
కైటభారి రలంబు, గజ వరదా యన్న
నవ, మహి శయన నా నలలమయ్యె,

ఆ. రగణ గురువుదేవ రాజాయనంగఁ, బ
ద్మావతీ యనంగ తగణ గురువు,
నరహరీ యనంగ నరహరి నరసింహ
నాఁగ నొప్పు నగము నలము సలము 33

తే. ధరణిఁ బ్రాణవము పంచమదైవతాఖ్య
నాదములును గాంధార విషాద ఋషభ

---

31 [1]బరువడి చక్రి యటంచుఁ బలికిఁ గృష్ణా! (శా) — ఇది యథాపాఠము చక్రి పునరుక్తము గగము చెప్పఁబడలేదు గాన పైరీతి సవరింపఁబడినది.
౩౩. [1]మఘవిద్వేషి (ఛం ద. 1-17)

షడ్జములు మ య ర స త భ జ గణములను
గ్రమములోఁ జెందు సప్తస్వరములు కృష్ణ! 34

వ. క్రమంబుగా మ య ర స త జ భ న గణమ్ములు ప్రణవాది సప్తస్వరంబులు జయ విజయ శంఖ మహాశంఖములగు పగటి నాలుగు జాములు రామ విరామ సుప్త ప్రసుప్తంబులను రాత్రి నాలుగు జాములం గలుగునందు మ య ర స త జ భ న గణమ్ములకు మున్ను కొందఱు లక్షణకారులు. 35

గణ నక్షత్రములు

క. మగణంబు జ్యేష్ఠ పుష్యమి
తగణము నుత్తర జగణము తగుఁగృత్తిక దా
రగణము పూర్వాషాఢగు
యగణము దలఁపంగఁ గావ్యలను మతిచేతన్. 36

క. స్వాతి సగణము పునర్వసు
భూతి ప్రద! భగణమయ్యె భువినిబ్బంగిన్
జ్యోతి శ్శాస్త్ర విధిజ్ఞుల
చేతన దెలియంగ వలయుఁ జేతో మహిమన్. 37

వ. అన్నారు గావున మగణానకు బుధుఁడు గ్రహమైనయపుడు జ్యేష్ఠా వృశ్చిక రాసులు, కారాశిన్ని (?) మగణానకు బుధగ్రహము నిశ్చయంబనుట, చిత్రానక్షత్ర కన్యారాశి సిద్ధంబగుటఁజేసి తత్క్రమంబున మగణాదియగు అష్టగణాధికారము. 38

అందు మగణము —

సీ. భూమిదైవంబును బుధుఁడు గ్రహంబును
బంగరు కాంతి శుభంబు ఫలము
అగు నపుంసకలింగ మరయ ఋక్షము చిత్ర
రాక్షస గణమును రాశికన్య

వెలయుఁ గాస్యపగోత్రమలఁదు శ్రీగంధంబు
　　　పంచ భూషణము సంపంగి విరులు
జయనామ యామంబు జననము సౌమ్య వా
　　　రంబు నాలవజాతి రౌద్ర రసము

తే. వ్యాఘ్ర యోనియు ఖడ్గ మాయాయుధంబు
పసపు వన్నియ కోక రాజసగుణంబు
మగధ దేశంబు దనరారు మగణమునకు
భక్తజనలోల ! గోపాల బాలకృష్ణ ! 39

యగణము —

సీ. ధాత్రీసురాన్వయ మాత్రేయ గోత్రంబు
　　　చందనం బలఁదు రాజసగుణంబు
[1]కరుణారసంబును గ్రహము శుక్రుండు పూ
　　　ర్వాషాఢ రిక్క మర్కటపుయోని
ధనురాశి జలమధి దైవంబు మానవ
　　　గణము వజ్రంబు భూషణము విజయ
నామయామము జననము శుక్రవారము
　　　చలువ దుప్పటములు జాజిపూలు

తే. స్త్రీయు లింగంబు కాంభోజ దేశవాసి
[2][తనదు వన్నియ] ధవళంబు ధనము ఫలము
నాయుధము కుంత మరయఁగా యగణమునకు
ప్రౌఢకవు లెన్నఁగాను గోపాల కృష్ణ ! 40

రగణము —

సీ. క్షత్రియ కులజము కౌశిక గోత్రంబు
　　　తామస గుణము రక్తంబు వన్నె

40 [1]రసార్ధమున - కరుణరసంబు - అని యుండవలయు (రా), [2]తాను గ్రహమును ధవళంబు (శా)

భౌమ గ్రహంబును ఫలము భయంబును
నధిదైవమగ్ని భయాఖ్యరసము
అజయోని పుంలింగ మగరు గంధంబును
రాక్షస గణమును [1]రాశిమేఁక
కావికోకలు కృత్తికయ రిక్క విద్రుమ
మణి శంఖనామ యామంబు భౌమ

తే. వార జననంబు తెలియంగ గౌరవాంతి
సాధనము శక్తి వింధ్య దేశంబు నెట్టి
పూవు లరయఁ గను, రగణంబునకు జగతి
నెల్ల కవిరాజులెన్న లక్ష్మీశ కృష్ణ! 41

సగణము —

సీ. కాశ్యప గోత్రంబు గ్రహమర్కజుండును
కులము హీనంబును నలుపు వన్నె
స్వాతి నక్షత్రంబు వాయువు దైవంబు
ఫలము [1]నాశంబు బీభత్సరసము
గ్రహవర్ణమసితంబు మహిష యోనియుతుఁడా
రాశి నీలంబు నిర్జరగణంబు
శనివారమును మహాశంఖయామము జన
నము తమోగుణమును నల్లగల్వ

తే. పూలు సౌరాష్ట్రదేశంబు నీలివన్నె
పుట్టములు లింగ మదియె నపుంసకంబు
తోమరము సాధనంబు కస్తూరి లేప
వంబు సగణంబునకు రమానాథ కృష్ణ! 42

---

41. [1]రాశిమేష (లి). కవి, మేషశబ్దమును చరిత్రాదులలో గ్రహించి యుండనోపును. మేషము - మేష.

42. [1]నాశనము (లి).

తగణము —

సీ. జీవగ్రహంబు వాసిష్ఠ గోత్రంబును
నభ మధిదైవంబు నలుపువన్నె
భూసురాన్వయమును [1]ఋష్యమి ఋక్షంబు
దేవగణంబును జీవవాస
రంబు [2]కర్కాటక రాశి పులింగంబు
సత్త్వ గుణంబును శాంతరసము
తామర పూ వ్రాల నామ యామము జన
నము మేషయోని చందనము ఫలము

తే. కలిమిగ్రహ వర్ణమదియె బంగరపు కాంతి
పుష్యరాగంబు పచ్చటి పుట్టములను
సింధు దేశంబు పరశువు చేతఁ గల్గి
తగణ మిరవొందు సత్కవుల్ పొగడఁ గృష్ణ! 44

జగణము —

సీ. గౌతము గోత్రంబు గ్రహము సూర్యుండును
రవియె దైవంబును రాచకులము
రక్త వర్ణము సింహరాశి యుత్తర రిక్క
మానవగణమును ధేనుయోని
ఫలమురోగంబు జపాకుసుమంబు క
ళింగరాజ్యంబు పుంలింగ మగరు
గంధంబు కురువిందకాంతి సత్త్వగుణంబు
రవివాసరంబు [1]విరామ [నామ]

43. [1]పుష్యనక్షత్రంబు (తి), [2]కర్కాటకము — సాధురూపము. 'వాస రంబును గర్కాటరాశి' అని సవరింపనగును.

44. [1]విరామయామ, జననము మాణిక్యమాభరణము (తా) ఇందు ఛందో భంగము కాన సవరింపఁబడినది.

తే యామ జననమ్ము మాణిక్యమాభరణము
ఖడ్గమాయుధమును జంద్రకావి వన్నె
చీర వీరరసంబు రంజిల్లు జగణ
మునకు నిలలోన మనవిజజనక కృష్ణ! 44

భగణము —

సీ వైవము చంద్రుండు ధవళ వర్ణంబును
హాస్యరసంబు గ్రహంబు శశియె
కులము వాణిజ్యంబు గోత్ర మాంగిరస
మహిషయోని ఫలంబు మహి సుఖంబు
మృగశీర్షమారిక్క వృషభరాశియు సు ప్త
నామ యామము జననంబు సోమ
వారము తెల్లని వల్వ దేవగణంబు
* సామంతి పువ్వులు సత్త్వగుణము

తే చందనంబును జమునదేశంబు మౌక్తి
కంబు స్త్రీలింగ మాయాయుధంబు కత్తి
తెలుపు వన్నియ భగణాన కలరుచుండు
కవిజనంబులు పొగడ నిబ్బువిని గృష్ణ! 45

[1]ఇది అష్టగణాధికారము నగణానకు లక్ష్యము

సీ. ♦♦ పరికింపఁగాఁ బరబ్రహ్మ దైవతము[ను]
సకల సంపత్కా[రి] సౌఖ్య విజయ
సామ్రాజ్య [వై]భవ సంతతి శ్రీశుభ
ప్రకరంబు లొసఁగెడి భాగ్యరేఖ
దుర్గుణంగణ వర్ణదోష శోషణకారి
గుణములందెల్ల సద్గుణ గణంబు

---

* క. .. చామంతులు చెంగలువలు జాజులును దగఁ
(రాధామాధవము) 4-54. —సూ. ని.

46 [1]ఇది గణాధికారము (తి).

లాయురారోగ్య పుత్రార్థ ప్రదాయక
మీప్సితార్థంబుల నిచ్చుచెంకి

తే. నిఖిల లక్షణముల కెల్ల నెలవు పట్టు
రూఢి పెంపొంది యమృత స్వరూప మెన్న
నగణగుణ మెన్న నలవియె నలువ కైన ?
సర్వశుభదాయి నగణంబు జగతిఁ గృష్ణ ! 46

క. మున్న గ్రహమ్ముల గణముల
నెన్నుచు నగణంబు దడ వరది గావుననె
ట్లున్నను గ్రహాది దోషము
లెన్నరు దీనికిఁ గవీంద్రు లేచందమునన్. 47

[అథర్వణాచార్యులు :]

తే. పర్వతములందు మేరువు భాతియగును
[1]సర్వసురలందు శంకరు చందమునను
అడవి మృగములయందు సింహమ్ము కరణి
గణము లందెల్ల నగణంబె [2]గరిమదాల్చు. 48

*[కవిజనాశ్రయము – సంజ్ఞ – 51 ప.]

క. ఏగణముఁగదియు నగణం
బాగణము సమస్త మంగళావాప్తం బై
రాగిల్లు నినుము పరుసము
యోగంబై పసిఁడి వన్నె నూనిన భంగిన్. 49

వాదాంగచూడామణి

వ. గుణముల కెల్ల నాలయమగుచు గృతులయందు డాపియుండు దు
ర్గుణ గణ దోషము *ల్సరుగుఁ గోరిన వస్తువు మాత్ర మైన భూ

48. [1]'సర్వసురలందు' అని శా. వ్యా. మతము, [2]గరిమగాంచు (తి).
* 'గోకర్ణచ్ఛందస్సునందు' అని వ్రాఁత ప్రతి.
50. * ఇందు 'సరుగు' క్రియగా ప్రయుక్తము.

షణముల నిచ్చుఁగావ్యముల సత్కవిశేఖరులెంచ సర్వల
క్షణములు గల్గియొప్పు బుధ సన్నుతమైన గణంబు శంకరా! 50

మఱియన్ని నగణమునకె —

కవిసర్పగారుడమున

మ. పరమాత్ముం డధినాయకుండు జయ సౌభాగ్యైక సామ్రాజ్య పూ
జ్యరమా సంతతులీగి లబ్ధము నిజోపాంతస్థ దుష్టాక్షరో
త్కర దోషాఢ్య గణౌఘ ధూర్తగుణముల్ [1]ఖండించు నాశిలమె
వ్వరికిన్ గాదనరాదు నా నగణ మవ్యాజస్థితిన్బొల్పగున్. 51

వ. అన్నారు. ఇవి పురాతన లక్ష్యములు. ఇఁకను, 52

తే. నగణ మొక్కటి దక్క గణమ్ము లొకరి
పజ్జఁ [1]జేర్చిన నిచ్చు శుభాశుభములు
రూఢి నెటువలె సుగుణ దుర్గుణము లొరుల
సంగడిని గాదె గల్గుట జగతిఁ గృష్ణ! 53

తే. గణము గణమును వేఱొక్క గణముఁజేరి
కాని తమతమ ఫలము లీఁ గలుగ వవియు
నవనినగణంబు నొరుల [1]పొత్తైన నిచ్చు
తానె యైనను ఫలములీఁ దలఁచుఁ గృష్ణ! 54

క. ♦♦ పొసఁగెటు దామును బరులన్
బొసఁగ నగున్ జాయ దలఁపఁ బొసఁగది లేదా
యొసఁగ సమర్థుఁడు గా కొరుఁ
బొసఁగించుట గౌణ పక్షపుంగతి కృష్ణా! 55

మఱియు నగణగణ ప్రయోగసరణి,

---

51. [1]ఖండించుటల్ శీలమై (రం. ఛం. 2-99).

53. [1]జేరుచుఁ దమరు శుభాశుభములు (కా).

54. [1]నొరులఁ జేరయిన (కా).

నలోదయమున — "హృదయసదేతి" యనుట.

శివభద్రంబున — "ప్రణమిత శిరసి" యనుట.

ప్రబంధపరమేశ్వరుండు అరణ్యపర్వశేష ప్రారంభమున,

చ. "స్ఫురదరుణాంశురాగరుచి" యనుట —

ఇటు వలెనే యన్నిటఁ దెలియ వలయును. 56

ఇఁక అష్టగణములకు గణపొందికలు

సీ. మగణంబు తోడుత మగణంబు నొందుట
భూ చక్రమంత పెంపొందనేలు
మగణంబు క్రిందట యగణంబు గదియింప
సామ్రాజ్యలక్ష్మి నిశ్చలతఁజెందు
మగణంబు చెంతనె సగణంబు నిడఁ గల్గు
సౌభాగ్య జయకీర్తి చయము లెపుడు
మగణంబు తొలుతఁ బిమ్మట నగణంబు గీ
లించినఁ బోర జయించు భర్త

తే. మగణమునఁ గూర్పఁ దగణంబు మిగుల శుభము
సగణమున డాయనిల్పిన యగణ మఖిల
శోభనంబుల నీఁ జాలుఁ జూవె పతికి
కవికి నిటువలె శుభములు గలుగుఁ గృష్ణ! 57

సీ. సగణంబుతో నేర్చి నగణంబు చేర్చిన
నణిమాది భోగములందు భర్త
సగణంబు పొంతఁ దా మగణంబు పొందింప
కర్త భర్తలకు సౌఖ్యములు గలుగు
సగణంబు జంటగా భగణంబు నిడఁ జెందు
వైభవ శోభన ప్రాభవంబు
రగణంబు పొంతల సగణంబు నుంచిన
ధన జయ సత్పుత్ర తతులు ప్రబలు

తే. తద్గణంబున యగణంబు తా ఘటింప
నధిక సంతోష విభవము లలవి వెలయు
రగణమునకును జోడుగా తగణ మదుక
నాయురర్థము లొనఁ గూరు నవనిఁ గృష్ణ! 58

సీ. తగణంబు తోడుత నగణంబు గీలింప
నాయురారోగ్య పుత్రాభివృద్ధి
తగణ సాన్నిధ్యాన [1]సగణంబు గదియింప
భోగభాగ్యంబులు పొదలు మొదల
జగణ సాన్నిధ్యాన భగణంబు నొందింప
సకల సంపత్సౌఖ్య నికరదాయి
జగణ సంగతముగా రగణంబు నిల్చిన
ధనధాన్య సంపద ల్దనరు మిగుల

తే. జగణ యగణమ్ములందు విజయ విభూతి
వస్తు [2]వాహన (బహు) విధ వైభవముల
నేకము లొసంగు [3]వీ లోకమెల్ల బొగడ
... ... 59

క. రగణముతోఁ బద్యాదిని
రగణము గీలింప సుకవిరాజును బతియుఁ
పగఱఁ దెగటార్చి విబుధులు
పొగడఁగ నేలుదురు నిఖిల భువనము కృష్ణా! 60

క. ఇనుముఁ బరుసము దొరసినఁ
గనకంబై దనరునట్టి కైవడి గణముల్
గుణమిడు యోగవిశేషం
బునఁ దన దుర్గుణముఁ [1]బొలిపి పొందును గృష్ణా! 61

---

59. [1]మగణంబు (శా), [2]వాహన వివిధ వైభవములు (శా) అక్షర లోపము, గణభంగము, [3]భజల నీలోక మెల్ల (శా).

61. [1]బొలసెయొందును (తి).

ఇఁక నశుభగణ లక్షణములు

సీ. మగణంబు గదిసిన భగణంబు చంపును
మగణ రగణముల మరణమొందు
మగణంబు డాసిన తగణంబు నపజయ
భంగముల్ గావించుఁ బతికిఁ గవికి
మగణంబు దొరసిన జగణంబు దైన్యంబు
మతివిహీనము లలమటలు సేయు
భగణంబు దండను యగణంబు నిల్చిన
భయము లాపదలు తత్ప్రభువుఁ జెందు

తే. జగణ తగణమ్ము [1]లదుకఁ దక్షణమె రోగ
బాధచేఁ బొర్లుఁ జెలిమి విరోధ మొదవు
సగణ మందును వగవక యగణ మిడిన
నుభయకుల నాశనంబగు నుర్విఁ గృష్ణ ! 62

సీ సగణంబు రగణంబు సంధాన [1]మొందింప
భస్మమౌ నగ్నిచేఁ బతి గృహంబు
యగణంబు జోడుగా భగణంబు నిల్పినఁ
దెగి నాల్గు నెలల బాధించి చంపు
యగణంబు వలపట రగణంబు *జంటింపఁ
[2]బతి వినాశనము తప్పదు దలంప
యగణంబు చేరికఁ దగణంబు ఘటియింప
నొలుగు చేటొదుగు(దవు) నప్పుల మునుంగు

తే. రగణమునఁ గూడు భగణంబు దిగులు తెగులు
నొదవు రగణంబు తగణంబు గదియసీదు

---

62. [1]జగణ తగణమ్ము లునుప (తి).

63. [1]మొం-రింప (తి).

* జంటించు - క్రియారూపవిశేషము - చూ. బ్రౌన్, సూ. ని.

[2]ఫల వినాశనము (తి).

దనరు పగవారికైనను తగణమంద
యగణ మిడ వట్టు మానుటె తెగువ కృష్ణ! 63

వ. మఱియు తగణ జగణ సగణములకు లక్ష్యములు వ్రాయలేకకాదు. గణము లన్నియు తమ స్వఫలాఫలము లీయఁజాలవు. కనుక గణపొందికలు ఫలాఫలము లిచ్చుఁ గనుక, నట్లగుటంజేసి లక్ష్యముల న్ప్రయోజనమేమని గణపొందువలనె తెలియఁబడుఁ గావున గణపొందికలు చెప్పఁబడియున్నవి. నగణము తానైనా మఱొక గణమును జేరియైనా స్వాతంత్రికముగాఁ దమ ఫల మొసఁగుఁ గావునఁ బురాతన మహాకవి ప్రయోగములు లక్ష్యములు వ్రాసియున్నవి. గణములన్నింటికి నగణమే యుత్తమంబని తెలియవల యును. ఇది గణలక్ష్యలక్షణ ప్రకారము లిఁక జ్యోతిషము విశేషము లెట్టివనిన, 64

జ్యోతిష విశేషములు

క. పరువడి [1]కవు [లల] ఛందము
తెరఁ గెఱుఁగక కవితఁ దలఁపఁ దివిరిన నంధుం
డురువడిఁ దురగము [2]పరువులు
పరపినగతి జగతి హాస్యపరుఁడగుఁ గృష్ణా! 65

తే. జగతి షట్ఛాస్త్ర విద్యావిశారదునిని
జ్యోతిష పితామహునిని ప్రఖ్యాత యశుని
వితత షట్కర్మ నిరతు ఋగ్వేదగురుని
[1]అప్పభట్లను మద్గురు నభినుతింతు. 66

వ. [1]అని వినుతించియు, 67

---

65. [1]కవులు ఛందము (శా) అక్షరలోపము - ఛందోభంగము, [2]నెక్కుక, పరుబారినిగడిని (శా).

66. [1]'అప్పయభట్లు మద్గురు నభినుతింతు' అనునది ల. శి. వ్రాఁత ప్రతి. ఈ పాఠమున గణభంగము.

67. [1]అదట్లంట్లని యనియు (లి).

తే. జ్యోతిషంబు ... ... జోడుచూపె
జ్యోతిష మెఱుంగకున్నఁ దా సుకవి కాఁడు
జ్యోతిషజ్ఞుండు లక్షణ వ్రాత యుతుఁడు
తద్విహీనము [1]గాకవి[త్వంబు] కృష్ణ! 68

క. కవితా కన్యక గావున
భువి కన్యకు వరునకెటులు [1]పొంతువు లటులన్
గవి చూచి తగిన పతిగా
[2]వివరించక యొసఁగఁ దగదు వెంకట కృష్ణా! 69

వ. అట్టి క్రమంబును దత్ఫలమ్ము లెట్టివనిన వివరించెద నవధరింపుము. 70

శ్లో. దినం గణంచ మాహేంద్రం స్త్రీ దీర్ఘం యోని రేవచ
రాశిరాశ్యధిపో దస్యుః రజ్జుర్వేధా స్తథా దశ. 71

వ. అన్నా రిందులో దినపొంతువు, గణపొంతువు, స్త్రీ దీర్ఘపొంతు
వులు క్రమంబున మూఁటికిని లక్షణము. 72

సీ. ప్రభువు తారాదిగాఁ బద్యాదిగణతార
లెలమి తొమ్మిదిలెక్క లెంచఁగాను
సమతార లైన శాశ్వత శుభమ్ములఁ జేయు
బేసియైనను బతి వాసిఁ జెఱుచు
పతితారగణమును బద్యాది గణతార
గణము నొక్కటియైనఁ గలుగు శుభము
దైవమానుషము లై దనరినఁ బరిపాటిఁ
[1]గ్రతు భుగ్దితుజు లైనఁ గలుగు రణము

---

68. [1]కాకవి కవిత (ల. శి. వ్రాఁత ప్రతి) ఈ పాఠమున యతిభంగము.

69. [1]పొంతువులయెడన్ (కా), [2]వివరంబుగ నొసఁగ నగును (తి).

73. [1]గ్రతుభుక్తి తేజులై గలుగు (కా, తి) — ఈ పాఠమర్థవంతముగాదు, కాన నించుక సవరింపఁ బడినది.

తే దనుజ [2]మనుజులయైన సిద్ధంబు మృతము
పద్యగణ ఋక్షమాదియై ప్రభువు తార
లెన్నఁ బదు మూఁటిపై నున్న నెసఁగు జయము
వైశ్యుల కవశ్యమిది యుండవలయుఁ గృష్ణ! 73

మఱియు స్త్రీదీర్ఘపొంతువు గ్రంథాంతరమున —

ఆ మొనపి యొకటి రెండు మూరు నాల్గైదాఱు
[1]నేట్పది పదుమూఁడు [2]నిర్వదేను
దనుక దనరు పొత్తు నెనిమిని తొమ్మిది
పదునొకండు [3]భాను లొదవవు హరి! 74

వ వధ్వాదిగా ౧, ౨, ౩, ౪, ౫, ౬, ౭, ౧౦, ౧౩, ౧౪, ౧౫, ౧౬, ౧౭,
౧౮, ౧౯, ౨౦, ౨౧, ౨౨, ౨౩, ౨౪, ౨౫, ౨౬, ౨౭ ఈ లెక్కలు
గల్గినట్లయితే స్త్రీదీర్ఘపొంతువులేదు గనుక కారాదు 75

ఇఁక [1]మహేంద్ర పొంతువులు రెంటికిన్ని

సీ కృత్యాది తారకుఁ గృతిపతి రిక్కకు
[2]నెంచి భావింప నాల్గేఁడు పదియు
పదిమూరు పదియూరు పందొమ్మి దిర్వది
రెండిర్వదైదునై యుండెనేని
మిగుల శుభమ్మునై మెలఁగుదు రిరువురు
నదిలేక యుండిన నశుభమగును
పతితార యోనియుఁ గృతిభంబు యోని దా
నేకమై యున్న ననేక జయము

తే నివియు మధ్యమం బెన్న వైర
మదియె మృత్యువు పురుషులు నతివ లమరు

---

73. [2]మనుజులపైన సిద్ధంబమృతము (కా) – ఈ పాఠము సరిగాదు.
74. [1]నేడు పదియూఁ – ల ౮ వ్రాఁత ప్రతి. గణభంగము, [2]నిర్వదేను (తి),
[3]భాను లొదవుడు హరి (కా)
76. [1]మహేంద్ర యోని (తి), [2]నెంచి (కా).

మఱియు నిరువురు స్త్రీలైన మధ్యమంబు
పురుష లిద్దఱు తమలోన నరులు కృష్ణ! 76

తత్పురుష స్త్రీయోని సంజ్ఞలు

తే. శ్రవణ మృగశిర రేవతి శతభిషములు
ప్రోష్ఠ మనిలోత్తరాభాద్ర పుబ్బ రుద్ర
ధాత్రి మిత్ర పునర్వసు చిత్ర హస్త
లరయ నివియెల్ల స్త్రీయోను లగును గృష్ణ! 77

తే అశ్విని ధనిష్ఠ భరణి పుష్య(మి) విశాఖ
జ్యేష్ఠ యుత్తర మఘలు నాశ్లేష మూల
స్వాతి ధాత్ర్యుత్తరాషాఢ సలిల భములు
పురుష యోనులు [1]నా ధాత్రిఁ బొదలుఁ గృష్ణ! 78

[1]ఇరువైయేడు నక్షత్రముల యోని వివరములు

చ హరి గజ మేష భోగి పవనాశన కుర్కుర మార్జ వాజి మా
ర్జర ఖర మూష గో మహిష *శార్దుల మాహిష *శార్దులీ మృగీ
హరిణ శునీ వనౌక నకులాధిప మర్కట సింహ వాజి కే
సరి నవకారిణీలు వరుసందగు నశ్విని పూర్వకంబుగా 79

---

78 [1]నాధాత్రిఁ బొదలుచుండు (కా)

79. [1]ఇరువై నక్షత్రముల (తి), [2]నవకారణల్ (తి)

"నవకారిణీలు, నవకారణల్" అను రెండు పాఠములును అర్థవంతములు కావు ఇందలి నక్షత్ర యోనులు గోవు, గజము కావలెను "నవగోగజాలు" అని సవరింప నగునేమో!

*శార్దూలమునకు రూపాంతరముగ 'శార్దులము' అని కవి ప్రయోగించెను.

[1]కవిరాజ గజాంకుశమున [ప. 58]

క. ఉరగంబును ముంగిసయును
హరిణంబును [2]గుర్కురంబు నావును బులియుఁ
దరుచరమును మేషంబును
దురగము మహిషమును [3]జెలిమి దొరయ(వు) మఱియుఁ 80

తే. వర్ణనక్షత్రయోనియు వరునితార
యోనియును గూడఁ [1]గుంటిన నొప్పదెందు
గణము యోనియుఁ గర్త నక్షత్ర యోని
యును మిగులఁ బొంతు లౌనఁగూడి యుండవలయు. అన్నారు. 81

ఇఁక రాశికూట పొంతువు

సీ. సమసప్తకములైన సకలసౌభాగ్యము
అష్ట షష్ఠములైన నందు సుతుల
షష్ఠాష్టకములైన సమయించుఁ బుత్త్రిలఁ
దొమ్మిది నైదునై తొడరుఁ గీడు
నైదు తొమ్మిదియైన నమరు నారోగ్యంబు
పదినాల్గు మిగుల శుభంబుచేయు
నాలుగు పదియునై చాల దుఃఖము నొందు
పదకొండు మూఁడును భవ్యసుఖము

తే. మూఁడు పదకొండు నయ్యును ముంచుశోక
మునను బండ్రెండు రెండు శోభన మొసంగు
రెండు పండ్రెండు నైనను మృత్యువగును
రాశికూటములవి కవిరాజు లరసి
జగతి రచియింపఁదగు నవశ్యంబు గృష్ణ! 82

80. [1]కవిగజాంకుశే (తి), [2]కుక్కుటంబు (క. గ. అం.), [3]చెలిమి బొరయక (తి).

81. [1]కుంటిన - కుంటు = మొక్కవోవు — అనఁగా మైత్రి కుంటుపడు; వైరము గలిగియుండు ననుట, [2]ఒప్పదండ్రు (కా).

విశ్వేశ్వరుండు (విశ్వేశ్వర చ్ఛందము)

ఆ. మీను [1]తూనెకోల మిథునంబు తేలును
ఎద్దు విల్లు మొసలి పెద్దమేకము
కుండ యెండ్రకాయ గొఱియయు గోతితోఁ
గూడెనేని మిగులఁ గూడ దండ్రు. 83

మఱియు [1]కవిసర్పగారుడమున

తే. రాశియరయక పలుక నేరాశియగును
రాశికృతి పతి దుఃఖ వారాశి మునిఁగి
... ...
రాశికెక్కుక పగఱ కరాపిఁ దూలు. 84

సీ. భువి మేష వృశ్చికంబులకుఁ గుజుండును
వృషభ తౌళులకును భృగుసుతుండు
మిథున కన్యకలకు బుధుఁడును గర్కట
మునకుఁ జంద్రుఁడు సింహమునకుఁ గమల
మిత్రుండు కోదండ మీనరాసులకు గీ
ష్పతియును మకరకుంభములకు శని
రాశ్యధిపతులు, కర్కట మీన వృశ్చిక
రాసులు భూసురుల్ కేసరి తుల

తే. ధనువు(లు) నృపకులము మేషమును ఘటంబు
మిథునమును వైశ్యులంగనా [1]మృగ పశుపతి
రాసులివి శూద్రు లీరీతి లక్షణంబు
వర్ణకూటంబు దెలియఁగా వలయుఁ గృష్ణ! 85

---

83. [1]'తూనిక' శబ్దమునకు 'తూనియ' రూపాంతరము కానోపును.

84. [1]కవిసర్పగారుడే (తి).

85. [1]మృగ - మకర రాశి - (మకరస్స్యా న్మృగో నక్రః — అని శాశ్వత నిఘంటువు.)

ఇఁక నందు గ్రహమైత్రి

సీ. రవిచంద్రు లినకుజు లవిగురు ల్గురు కుజుల్
సౌరి కవు ల్శుక్ర సౌమ్యు లెప్పు
డన్యోన్య మిత్రము, లాదిత్య భార్గవుల్
శశిరవు లన్యోన్య శత్రు లరయ
సౌమ్యరవు ల్గురు చంద్రులు కుజ శశుల్
శని బుధు ల్సమమైత్రి జరుగువారు
గురు భృగు ల్గురు బుధు ల్కుజ చంద్రసూనులు
శని కుజ భార్గవు ల్సౌరి చంద్రు

తే. లవని సమశాత్రవులు, తుషారాంశు బుధులు
శత్రు మిత్రులు, సురగురుశనులు శుక్ర
భౌము లన్యోన్య సములునై పరఁగువారు,
రుక్మిణీనాథ! హరి! దశరూప! కృష్ణ! 86

కవిరాజగజాంకుశమున [ప 27]

ఆ గ్రహము [1]పొంతు కలిమి కల గణ సంగతి
నుండి [2]క్రూరగణము నొసఁగు శుభము
గ్రహము [3]పొంతులేని గణముతోఁ బద్యాదిఁ
గూడి మంచి గణముఁ గీడుసేయు. 87

వ మఱియును, 88

[కవిరాజగజాంకుశము - ప 23]

క తొలుత గణగ్రహ మైత్రులు
[1]దలపోయనియట్టి కుకవి తరమే హరుషం

87 [1]పొత్తుకలిమి (ముద్రిత క. గ), [2]దుష్ట (ముద్రిత క. గ.), [3]పొత్తు లేని (ముద్రిత క గ)

89 [1]తలపోయని దుడుకుఁ గవుల తరమే హర్షం (ముద్రిత క గ. ప. 23)

బొలపిన మన ²దీపించినఁ
గలుషించినఁ ³బద్యమందుఁ గ్రాలఁగఁ దిట్టఁ 89

[కవిరాజగజాంకుశము ప 21]

క సన్నుత గణాధిదేవత
కన్న గణగ్రహము సత్త్వమౌ బలిమిఁ గదా
మున్ను ¹గవి భానుఁడని యెడి
పన్నగము గ్గనలి ఱాయి వగులం దిట్టెఁ 90

[సలక్షణసారము - ప 269]

క తలపోసి గద్య పద్యా
దులు గణముల్ గ్రహములకును దొరఁయగ మైత్రుల్
గలుగఁగఁ జెప్పిన హస్తా
మలకంబగుఁ గాదె ఫలము మహి నిర్వ్వరకుఁ 91

ఇఁక వశ్యపొంతువలు

సీ ఆరయ మేషసింహాళులు వృషతౌళి
కౌళిరములు యుగ్మ కన్యలకును
కర్కట ధను వృశ్చికములు కేసరి తులల్
వెలఁది మీనంబులు తుల మృగములు
వృశ్చిక కర్కట స్త్రీయు కోదండ మీ
నములజ మకరకుంభముయు కుంభ
మత్స్యరాసులు మీన మకరము లొండొంటి
కన్యోన్య వశ్యంబు లగుచు జగతిఁ
తే బరఁగుఁ గృతిపతి రాశికిఁ బద్యగణము
రాశికిని వశ్యకూటంబు దాపియున్న

89 ²దీపింపం (ముద్రిత క గ ప 23), ³బద్య పహిన్నఁ గొల్పఁగఁ దిట్టఁ (ముద్రిత క. గ).

90. ¹కవిభానుఁ డని యొడు, పన్న మతిం గినిశి (ముద్రిత. క. గ).

పతియుఁ గృతియును శాశ్వతప్రాభవములు
గలిగి మనుదురు లేకున్నఁ గాదు కృష్ణ! 92

ఇఁక రజ్జుపొంతువు

సీ. అశ్విని మఖయు పూషా శ్లేష శక్ర మూ
లలు పాదరజ్జువు [1]లణఁగఁ జేయు
పుష్య మ్యనూరాధ పుబ్బ పూర్వాషాఢ
భరణియు నుత్తరాభాద్ర లివియె
యూరులు ఫలము వియోగంబుఁ జేయుఁ బూ
ర్వాభాద్రయును బునర్వసు [విశాఖ]
యుత్తరాషాఢయు నుత్తర కృత్తికల్
నాభి రజ్జువు పుత్త్రినాశదంబు
తే. శతభిషంబును రోహిణి స్వాతి హస్త
శ్రవణ మార్ద్రియుఁ గంఠరజ్జువు ధనిష్ఠ
చిత్ర మృగశిరలివి భువి శీర్షరజ్జు
వగును నివి రెండు వర్జనీయములు కృష్ణ! 93

ఇఁక వేధపొంతువు

సీ. అశ్విని జ్యేష్ఠల *కనురాధ భరణుల
కగ్ని విశాఖల కనిల రోహి
ణులకిందు చిత్రవసుల కార్ద్రి విష్ణుల
కాశ్లేష మూలలకంబు పుష్య
తారకలకు శతభిష హస్తములకు
[1] ... ... ను పుబ్బోత్తరాభాద్రములకు

---

93. [1]నొగలఁజేయు (కా) అనఁగఁజేయు (తి) 'పాదే వియోగ దుఃఖంచ' — అని ముహూర్త రత్నావళి - శ్లో. 118. పాదరజ్జువు దుఃఖప్రదము 'అగలఁజేయు' అనియు సవరింపవచ్చు.

94. * "అనూరాధ" అనుటకు "అనురాధ" అను రూపాంతరము కలదు. (చూ. సూ. నిఘంటు), [1]......(?) అక్షరలోపము (?) ఛందోభంగము.

రేవతి మఖలకు పునర్వసు విశ్వ (?)
భములకు వసుధ మేల మెలయు (?)

తే వెలయు నొండొంటి కన్యోన్య వేధ లగుచు
వేధ పరిహారముగను గవీశ్వరుండు
కృతు లొనర్చినఁ గల్యాణ కీర్తు లొదవుఁ
గానిచో బాధ రెండైనఁ గలుగుఁ గృష్ణ! 9

ఇఁక నాడీ పొంతువు

సీ అశ్విని శతభిష మార్ద్రి మూలోత్తర
లజ పునర్వసు జ్యేష్ఠ హస్త లివియు
పార్శ్వ వాడన నొప్పు, భరణి పుష్యమి పుబ్బ
మృగశిరంబు ధనిష్ఠ మిత్ర చిత్ర
(ఉ త్తరాభాద్ర(యు) నొగి మధ్యనాడి, కృ
త్తిక మఖానిల రేవతీ విశాఖ
శ్రవణోత్తరాషాఢ సార్ప రోహిణులు ద
క్షిణ పార్శ్వనాడన [దక్షితిని] వెలయు

తే మధ్య నాడైనఁ గృతిపతి మతియుఁ బార్శ్వ
నాడిచేఁ [1]గావ్యమపుడె వినాశమగును
వద్యగద్యాది గణతార ప్రభువు రిక్క-
లెన్నఁగా భిన్న నాడైన నెసఁగు జయము
విర్వ్వరభివృద్ధిఁ జెందుదు రెపుడు కృష్ణ! 1

ఇఁక రాశికూట నక్షత్ర పొంతువ

సీ మహి మేషరాశితో మఖ వృషభంబుతో
హస్త మిథునముతో ననిల భంబు
డాసి కర్కాటక రాశితో ననురాధ
సింహంబుతో మూల చెలువతోఁడ

95. [1]కార్యమపుడె (తి), [2]జగతి (అ. శి. వ్రాఁత ప్రతి) యతిభంగము

శ్రవణము తుల తోడ శతభిష క్తారయు
వృశ్చికరాశితో రేవతీ భ
మరయ ధనుస్సుతో భరణి మకరముతో
రోహిణి ఘటముతో రుద్రతార

తే. కంబు మీనంబుతోఁ బుష్యభంబు గూడె
నేని మృతిఁ బొందుఁ బతియవమాని యగును
కలియు నీరీతి రాశినక్షత్రము లివి
దెలిపి రచియింపవలెఁ గృతుల్ చెలఁగి కృష్ణ! 96

[కవిరాజగజాంకుశమున - ప. 13]

సీ. అవని గణాలి గణావళి కధిదైవ
తములు వన్నియలు గ్రహములు వాని
కులములు ఫలములు కూర్మలు చెలులను
జుక్క పొంతువులు నచ్చుగ నెఱింగి,
పిదప మహాభూత బీజ చింతనములు,
వర్ణ వర్గ గ్రహ నిర్ణయంబు,
నక్షత్ర వేధయు నరిమిత్ర శోధన
క్రమము తత్ఫల విచారములు తెలిపి

ఆ. [తమకు నెదురులేక దర్పించి వసుమతీ
విభుల సభల బుధులు వివిధ విధులఁ
జెలఁగి పొగడఁ గవిత సెప్పెడి వారు స
త్కవులు పేరుసాటు కవులు గవులె?] 97

వ. అనుట. మఱియును, 98

[కవిరాజగజాంకుశము - ప. 66]

క. పతితారకుఁ బద్యముఖ
[1]స్థిత తారకు మేలుఁ గీడు చింతింపక దు

99. [1]స్థితి (తి).

ర్మతిఁ గవితఁ జెప్పఁ బూనిన
నతఁడు సుమీ కవిపిశాచ మారయ నుర్విన్. 99

గోకర్ణచ్ఛందస్సున

చ. కులమధిదైవమున్ గణము కోమలకాంతియు రాశికూటముల్
ఫలములు తారలున్ గ్రహము పన్నుగఁ దద్గ్రహ వర్ణముల్ ముద
మ్మలరఁగ యోనికూట మివి యష్టగణమ్ములకు న్నెఱుంగఁగా
వలయును సత్కవీశ్వరు లవశ్యము ¹(నాడిఁ) బ్రయోగవేళలన్. 100

వ. అన్నారు. గావునను, 101

క. మహి నేరికి గణవర్ణ
గ్రహరాసులు కూర్పవలయుఁ గవియవి యాయా
వహి సంగతి *రచియింపుడు
విహితము తా జాతి కటులు వెంకట కృష్ణా! 102

మఱియు దశవిధ పొంతువులకు భంగవచనములు

సీ. గణపొంతు హీనమై గ్రహమైత్రియును రాశి
పొంతువు లుండినఁ బొసఁగి యుండు
మాహేంద్ర పొంతు సామాన్యమై గ్రహమైత్రి
రజ్జు పొంతువలున్న రహిఁ జెలంగు
స్త్రీ దీర్ఘపొంతు రంజిల్లఁగ గ్రహమైత్రి
రాశి పొంతువులున్న రమ్యమగును
యోని పొంతువు లేక యుండినవశ్య పొం
తువు రాశికూటముల్ దొడర నెసఁగు

ఆ. రాసులెన్నకున్న రజ్జువేధాగ్రహ
పొంతుసమితియున్నఁ బొందదెందు

100. ¹నాడిఁ బ్రయోగ వేళలన్ (శా).

102. * రచియింపుడు అనఁగా రచియించుట. ఇందు ట వర్ణకమునకు మాఱుగా డు వర్ణకము ప్రయుక్తము.

గ్రహ విరోధమైన రజ్జునాడియు రాశి
పొందు యుక్త కృతులఁ బొదలుఁ గృష్ణ! 103

వ. మఱియును, 104

సీ. గోపాలబాల! నాడీపొంతు [1]వేమధ్య
మైన మహేంద్రగ్రహాదియోని
పొంతువులుండెనా పొందు సౌఖ్యమ్ముల
రాశి సంసప్తక రజ్జు యోని
గణకూటములు నైదు గలుగకుండినను నే
కాధిపత్యంబైన నన్నియొప్పు
రజ్జుపొంతువది విరహితమై స్త్రీదీర్ఘ
నాడి గ్రహ గణముల్ గూడియున్న

తే. నమర నౌనఁ గూర్పవచ్చుఁ బద్యాదులందు
గార్గ్య గురు శుక్ర వాక్య ప్రకార సరణి
పొసఁగు వివిధములగు నన్ని పొంతువులకు
భంగ వచనంబు లివియె గోపాల కృష్ణ! 105

వ. సమసప్తకములో షటసింహములు కారాదు. మిగిలినవి కావచ్చును. ఇఁక అవకహడచక్రక్రమము – చూ, చే చో, లా – అశ్విని. ఈ ప్రకారమున రేవతీ నక్షత్ర పర్యంతము నక్షత్ర పాదభేదములు తెలిసి రాసులేర్పఱచుట. ఇఁక అశ్వీభరణీకృత్తికాపాదం మేషం. ఈరీతిని పండ్రెండు రాసులు క్రమంబున నేర్పరింపవలయు. మఱియును, 106

సీ. షడ్వర్గశుద్ధి యక్షర ఋక్ష వేధలు
చంద్ర తారాబల స్వరబలములు
గ్రహదశావస్థ లాగ్రహ దృష్టి దోషముల్
పొంతువుల్ తత్త్వము లుప్రష్కారములు
లగ్న నిర్ణయము తల్లగ్న శుద్ధులు నరుల్
దుర్ముహూర్తములు తద్దోషములును

105. [1]నాడీపొంతు మధ్యమండైన (తి).

దగ్ధ జ్వలిత ధూమిత వ్యాధి నిర్జీవ
జీవ నక్షత్రముల్ క్షీణమధ్య

తే. పీత సంపూర్ణ కృష్ణ సత్శ్వేత రక్త
చంద్ర విధములు వేళలంశములు పంచ
కమ్ము లాదిగఁ దెలివిడిగాఁగ వలయు
జగతి రచియించు తఱి నవశ్యముగఁ గృష్ణ! 107

వ. అవి యెటువలె నంటేని పర్యాయంబునం దేట గావించెద నవధ
రింపుము. 108

అందు షడ్వర్గసంజ్ఞ

సీ. నక్షత్రములకును నాలుగు పాదముల్
పాదముల్తొమ్మిది పరఁగు రాశి
రాశి యర్ధంప హోర మఱి యారాశి భా
గత్రయం బైన ద్రేక్కాణమగును
తొమ్మిది భాగలై తొడరు నవాంశనఁ
బంద్రెండు భాగలౌ ద్వాదశాంశ
త్రింశ భాగమ్ములఁ ద్రింశాంశలనఁదగు
వరుసతో నివ్వి షడ్వర్గమరయ

తే. నిందుఁ గల పుష్కరాంశలు నిరువదొక గ
ణనయుఁ బద్నాల్గు నిర్వది నాలుగిళ్ల
లెక్క మేషాది నాల్గునాల్గేసి క్రమత
*గలుగు పంద్రెంటి యందును వఱలుఁ గృష్ణ! 109

---

109. * 'కలుఁగు - వఱలుఁ' ఇందు యతి విచార్యము. 'ర - ల' ప్రాసయతి యీ కవికి సమ్మతము గాని 'ఱ - ల' మైత్రి యంగీకృతము గాదు. 'వఱలు'ను మాఱు 'చెలఁగు' వంటి పాఠమేదేనుండునేమో! పాఠాంతరము మృగ్యము.

అందు లగ్న ఘటికా ప్రమాణములు

తే. మీనమేషములవి నాల్గు మిథున మకర
కన్య తులలైదునుం బావు కర్కి సింహ
చాపకీటములరయ పంచార్ధ వృషభ
కుంభములు నాల్గు నఱగడల్ గోప కృష్ణ! 110

ఇఁక నందు హోరాక్రమము

క. సమరాశికిఁ జంద్రుండు వి
షమరాశికి రవియు మొదలి సగమున [1]నడుచుఁగా
గ్రమమున హోరాధిపతుల్
సమవిషమాధిపులు హోరసంజ్ఞలు కృష్ణా! 111

అందు ద్రేక్కాణాధిపతిక్రమము

తే. ♦♦ కడఁగి లగ్నంబు మూరు(డు) భాగములఁ జేసి
క్రమము తోడుత లగ్నభాగములు మూఁటి
కరయ ద్రేక్కాణపతులు మేషాదిగాను
దేటఁ జేసిన నవధారు దేవ కృష్ణ! 112

సీ. మేషంబునకుఁ గుజమిత్ర వాచస్పతుల్
వృషభానకు శనికవి బుధులు, మిథు
నానకుఁ గవి భానుసూను చంద్రులు, క
ర్కాటకమునకుఁ జంద్రకుజగురులు,
సింహరాశికిఁ గుజ చిత్రభాను గురువుల్
కన్యకు సౌరి భార్గవ శశిజులు
తులకుఁ గవి శని బుధులు, వృశ్చికమునకు
శశి భౌమ గురువులు, చాపమునకు

111. [1]నగుచుఁగా - (తి).

తే. లోహితాంగ రవి గురువులు మకరమున
కుశని భార్గవ బుధులెన్నఁ గుంభమునకు
కవిశని బుధులు మీనానకు విధు భౌమ
గురు ల ద్రేక్కాణ పతులివి వరుసఁ గృష్ణ! 113

గ్రంథాంతరంబున —

శ్లో. స్వర్ద్రేక్కాణో లగ్న పంచనవ రాశీశ్వరాః క్రమాత్। — అనే రీతిని
జూతురు ఇది ద్రేక్కాణ ప్రకారము 114

ఇఁక నవాంశక్రమము

తే. మేషసింహ ధనువులకు మేషమాది,
తౌళి ఘట యుగ్మములకుఁ దత్తౌళియాది,
మకరవృషభాంగనలకుఁ దన్మకరమాది,
కర్కి మీనాళులకును దత్కర్కటాది
గాఁగ నడచు నవాంశసంగతులు కృష్ణ! 115

తత్క్రమలక్షణము

సీ. భువి మేష సింహ ధనువుకును బర్యాయ
మున మేష వృషభ మిధునకుళీర
సింహాంగనాస్త వృశ్చిక ధనురంశలు
[1]మఱి వృషకన్యకా మకరములకు
మెలఁగు మకర కుంభ మీన మేష వృషభ
మిధున కర్కాటక మృగపతి తను
కన్యాంశ సంజ్ఞలు గలుగును మిధున తు
లాఘటమ్ములకుఁ దులాళిచాప

తే. మృగ ఘటీ మేష [2]వృషభ మిధునములకుఁ
గ్రమతఁ గర్కట కాళి మీనముల కరయ

116 [1]మఱియును వృషభ మకరములకును (శా), [2]అక్షరలోపము.

కర్కాటక సింహ యువతి జూకాళికార్ము
క మకర ఘట మీన నవాంశ లమరుఁ గృష్ణ! 116

*ఇఁకనందు త్రింశాంశక్రమము

తే. కుజశని గురుబుధ కవులకు విషమముల
నైదునైదెన్మిదేశైదు నమరు వరుస
నవియె భువి సమరాసులై యైదు నేఁడు
నెనిమిదైదును నీక్రమంబునఁ జనుహరి! 117

విషమరాసులెవ్వియంటేని

తే. అజమిథున తౌళి కార్ముక హరి ఘటములు
బేసిరాసులు వాఁ దగుఁ బృథ్విలోన
వృషభ కర్కాటకాంగనా వృశ్చిక మృగ
మీనములు సమరాసులై మెలఁగుఁ గృష్ణ! 118

వ. ఇవి లగ్నహోరాద్రేక్కాణ నవాంశ ద్వాదశాంశ త్రింశాంశ లనఁదగు
షడ్వర్గక్రమ మిఁక. 119

నక్షత్రాక్షర వేధాలక్షణముల అంశచక్రక్రమము

సీ. అశ్వినీ ప్రథమ పాదాది రేవత్యంత
మనవాక్షరాంశ లింద్రాది దిర్వ
దేశేసి నల్గడ నిడి తొమ్మిదే నంశ
లొక్కొక్క రాశిగా నొనర మేష
రాశ్యాదిగా నన్నిరాసులు నూటెన్మి
దంశలా చక్రము నందు వరుస
నజ సింహ ధనువుల కజమాది కన్యగో
మకరమ్ములకును దన్మకరమాది

117. *ఇఁకనందు ద్వాదశాంశక్రమము (లి).

తే. తౌళిఘటీ యుగ్మములకుఁ దత్తౌళియాది
కర్కి మీనాళులకును దత్కర్కటాది
గాఁగ నాల్గేసి రేఖలు గలయఁ దిగిచి
యక్కడాదిగ నంశ గ్రహములు దెలిసి
రచన చేయఁగఁడగుఁ గవిరాజు కృష్ణ! 120

తత్ఫలములు —

తే. క్రూరవేధాక్షరములు సంహారకములు
[1]సౌమ్య వేధాక్షరములు సీఁజాలు శుభము
లిచ్చుఁ దత్ఫల సిద్ధులు నిరువురకును
కృతులొనర్చినచో నిదిరీతి కృష్ణ! 121

కవిసర్పగారుడమున —

ఉ. వర్ణము నిర్ణయించి కృతి వక్త్రమునన్ గదియింప నాయకుం
డర్ణవవేష్టితోర్విఁ గల యంతయు నేలుఁ గవీశ్వరుండు దాఁ
బూర్ణమనోరథుండగుచుఁ బొల్చు సుఖస్థితిఁ గావ్యమున్ బుధుల్
వర్ణనసేయనోపు దిశలన్ వసుధేశసభాంతరంబులన్. 122

అన్నారు. ఇఁకనందు చంద్రతారాబలంబులయందు చంద్రబలక్రమము

సీ. అన్నవృద్ధియు ధనహానియు ద్రవ్యనా
శనరోగకార్య నాశనము ధనము
నిఖిల లాభము మృతి నృ[ప]బాధ సౌఖ్య మా
దాయహానులివి పర్యాయమునను
జననరాశ్యాదిగాఁ జతురష్టభాను సం
గతుఁడయి బహుళపక్షమునఁ గాచు
ద్వినవ పంచస్థుఁడై తనరుచు శుక్ల ప
క్షమున వేఁజనిన చందమునఁ దోఁచు

121. [1]సౌమ్యవేధాంకసైనను జాలశుభము (తి).

తే. చంద్రబలమిది శుక్లపక్షమున బలిమి
బలిమి తారాబలము కృష్ణపక్షమునను
చంద్రతారాబలమ్ముల సరణు లిటులు
దెలియ వలయును గవివరుల్ దివిరికృష్ణ! 123

ఇఁక తారాబలక్రమము

సీ. జన్మ తారాదిగా సరవిఁ దొమ్మిది లెక్క-
ఫలములు నక్షత్ర పంక్తి వరుస
వహిఁజన్మ సంపద్విపత్క్షేమములును బ్ర
త్యక్సాధనములు నైధనముమిత్ర
పరమ మైత్రములనఁ బరఁగు తారాబల
ములు నిల వేర్వేఱఁ గలవు ఫలము
లారయ సర్వసాధారణరీతిఁ బ్ర
త్యగ్విపజ్జన్మ నైధనము లనఁగ

తే. నాల్గు తారలు చేయు దుర్నయము తక్కు-
నట్టి తారలు మిగుల శుభావహములు
గనుకఁ దారా బలమ్ములఁ గరణి దెలియ
వలయుఁ బ్రస్తుత మిదియు నెవ్వరికిఁ గృష్ణ! 124

ఇఁకనందు బాలాదిస్వరపంచక లక్షణము

సీ. బాలాద్యమౌ స్వరపంచకం బుదయాది
నాఱేపి గడియలు వేఱువేఱ
మక్కువ బాలకుమార రాజ్యస్వర
వృద్ధమృతంబులు వెలయు వరుస
ప్రాగ్దక్షిణమ్ముల బశ్చిమోత్తరముల
నీశాన్య దిశలందు నెలమితోడ

123. [1]బలమ్ముల కరణి.

లాభంబు ధనమును రాజ్యంబు జాడ్యము
సంహార ఫలముల సరణిదెలిపి

తే యట్టి వేళల నాదిక్కు లా ఫలమ్ము
లరసి కూర్చుండి కవికృతు లవనిఁ గూర్చి
యిచ్చువేనియు సంపదలెచ్చు నిచ్చు
ప్రకట [1]గుణజాల బాలగోపాలకృష్ణ! 12

*అనంతనగారు —

క బాలస్వర మొకలాభము
పోలింపఁ గుమార రాజ్యములు ధనరాజ్య
శ్రీలతి బాల్యము వృద్ధం
బాలమ్ము నఁగెడపు నైదు వది కృతికర్త్రా. 12

అన్నాఁడిఁక గ్రహదశావస్థ లక్షణము

కాలామృతే —

శ్లో ♦దీప్తః శాంతో ముదితః స్వస్థః శక్తః ప్రపీడితో దీనః
వికలః ఖలశ్చ భీతః ఏవం దశగ్రహావస్థాః 12

వ అన్నా రట్లగుటం జేసి గ్రహముల కవస్థలు తెలియవలయు, నట్టి క్రమఁ
బవధరింపుము 12

సీ ఉచ్చ యెందుండిన నొప్పు దీనావస్థ
స్వక్షేత్రగతుఁడైన స్వస్థుఁడగును
మొనయును హృద్గేహమున ముదితావస్థ
పరవి శుభాంశను శాంతుఁడగును

---

125 [1]గుణజాలగోపాల బాలకృష్ణ! (తి)

126 *ఈపద్యము అనంతన ఛందోదర్పణమునఁ గానరాదు

227. ♦ఇది కాలామృతమునఁ గానరాదు. కాలామృతములోనివి శార్దూల
వృత్తములు

సౌమ్యాంశగతుఁడైన జగతి శక్తావస్థ
తిలకింప నీచచే దీనుఁ డగును
కలుషగ్రహంబుతోఁ [1]గలియం ఖలావస్థ
యర్కాంశలుప్తుఁడై నపుడు వికలుఁ

తే. [2]దరి గృహ[స్థితు]ఁడై యున్న యపుడభీతుఁ
డగుచునుండుఁ బరాజితుఁడైనఁ బీడి
తుం డిటుల గ్రహావస్థ(ల) త్రోవలరసి
రచన చేసిన శుభమగు రామకృష్ణ! 129

తదవస్థాఫల లక్షణములు :

సీ. దీప్తగ్రహంబైనఁ దేజంబు లొనఁగూర్చు
స్వస్థగ్రహంబు నిశ్చలత నిడును
ముదిత గ్రహంబైన మోదంబు సిరి నిచ్చు
శాంతగ్రహ మొనర్చు సౌఖ్యతతులు
శక్తగ్రహంబైన జయ విక్రమము లిచ్చు
దీన గ్రహంబు నొందించు దైన్య
మరయ ఖలగ్రహమైన నిర్ధనుఁ జేయు
వికలగ్రహము మది వికలపఱచు

తే. ధరణి భీతగ్రహంబు [1]సాధ్వస మొనర్చు
పీడితావస్థచే బహుపీడ లడరు
తద్గ్రహావస్థ లివియు భేదంబులరసి
కవితఁ జెప్పినఁ గవి కవిగాక కృష్ణ! 130

కవిగజాంకుశమున - [ప. 24]

ఆ. ఏ యవస్థనుండి యేవేళ నేగ్రహ
మే శుభాశుభంబు లిచ్చుచుండు

---

129. [1]గలియుగ్రహావస్థ (శా), దరిగృహస్థుఁడైయున్న (శా) - అక్షర లోపము.

130. [1]సాధ్వసము నొసంగు (తి).

నా యవస్థనుండి యావేళ నా[1]గ్రహ
మా శుభాశుభంబు లందఁజేయు 131

అన్నారు ఇఁకనందు గ్రహదృష్ట లక్షణము

సీ వెలయఁగా గ్రహములు వీక్షించు లగ్నముల్
తేటగావించెద మూఁటఁ బదిట
పాతిక దృష్టిచే భాను సూనుఁడు చూచు
నైదిటఁ దొమ్మిది నర్ధదృష్టి
చే బృహస్పతిఁజూచుఁ జేరి నాలుగు నెన్మి
దింట ముప్పాతిక దృష్టిచేత
నంగారకుఁడు చూచు నాదిత్యచంద్రులు
బుధ దైత్యగురులు సంపూర్ణదృష్టి

తే చేతఁ జూతురు నేఁడింటి భూతలమున
నట్టిచూపులు బలవంత మట్టి చోట్ల
రెండునార్పదకొండు పండ్రెండు నాఁగ
నిట్టి నాలుగు రావుల నెట్టి గ్రహముఁ
జూడఁ దిటువలె గ్రహదృష్టజాడ కృష్ణ ! 132

ఇఁకనందు గ్రహదోషరాహిత్య లక్షణము

సీ తొలఁగును రాహువు దోషంబు బుధునిచే
చను రాహుసౌమ్య దోషములు *కవిచె
వొలియు విధుంతుద బుధ శుక్రదోషము
లంగారకునిచేత, నణఁగురాహు

---

131 [1] నాగణం [ముద్రిత క గ. అం పాఠము]

* కదిసె (అ శి లిఖితప్రతి) ఈ పాఠము సరిగాదు సందర్భమును బట్టి 'కవిచే' (=శుక్రునిచే) అనియుండునగు గణానురోధమున 'కవిచె' అని హ్రస్వాంతము గావలసివచ్చు

బుధశుక్రకుజ దోషములు సౌరిచేతను,
క్షీణమగును సైంహికేయ సౌమ్య
కవి భౌమ సౌరి దోషములు వాచస్పతి
(?) చేతఁ దీఱును ఫణి సౌమ్య భాను

తే. సూను గురుదోషములు చిత్రభానుచేత
సమయు మను సర్వదోషము ల్చంద్రుచేత
గార్గ్య సంయమి వచన ప్రకార సరణి
వలయుఁ దద్దోష రహితముల్ దెలియఁ గృష్ణ! 133

ఇఁక నందుఁ బంచతత్త్వ లక్షణము

సీ. మేదిని తత్త్వ మెన్మిది [1]గడియలు పొందు
కాండ తత్త్వము నాల్గు గడెలు చెందు
నగ్ని తత్త్వమునకు నాఱు గడియ లొప్పు
ననిల తత్త్వమునకు నైదు గడెలు
గగన తత్త్వము [2]కేళ గడియ లీరీతిగాఁ
గ్రమమునఁ బంచతత్త్వములు భాను
శశి కుజ బుధ దివసమ్ముల నీల జ
లానల మరుతము ల్నడచు మొదల

తే. ప్రాతరాదిగ గురు కవి భానుసూను
వాసరమ్ముల గగన తత్త్వములు మొదలు
గాఁగ నడుచును ఫలమెన్నఁ గలిమి సుఖము
మృతము శుభమును లేమియు మిగులఁ గృష్ణ! 134

---

133. (?) చేత – సౌమ్య – ఈ పాదమున యతిభ్రంశము కలదు. ఇందు 'చాత' అను వ్యావహారిక రూపమును కవి యుపయోగించియుండు నేమొ!

134. [1]ఘడియలు (తా), [2]నేళు (తా)

ఇఁక నందు *లగ్నశుద్ధి లక్షణము

శ్లో॥ ప్రవేశే ద్వాదశే శుద్ధి శ్శివస్యైకాదశ స్తథా
దశమ్యాం భోజనే శుద్ధి ర్నవమ్యాం క్షౌరకర్మణి ॥

ఉపనయనస్యాష్టమే శుద్ధి ర్వివాహే ఋతు సప్తమే
షట్సుదిర్నవ వస్త్రస్య జననే యాత్ర పంచమే ॥

విద్యారంభే చతుశ్శుద్ధి రౌషధం తు తృతీయకే
ద్వితీయే బీజ మాప్నోతి జన్మశుద్ధిస్తు సంగమే ॥ 135

వ. ఇందుకు వివాహే ఋతు సప్తమీ అన్నారు. కాఁబట్టి కృతులొసంగు లగ్నమునకు ఆఱింటి యేడింటి యీరెండు దావులను గ్రహములు లేనట్టుగాఁ జూచి కవితాకన్యక నీయ వలయును. 136

ఇఁక దుర్ముహూర్త ప్రవర్తక లక్షణము

సీ. నలినాది వారమ్మున బదునాలవ లగ్న,
ముడుప వారమ్మున నొకటి యవల
భాను సంజ్ఞలు రెండు పరఁగ లగ్నంబులు,
కుజవారమాది నాల్గో ముహూర్త
ములు, బుధవాసరముగ నెన్మిదో ముహూ
ర్తము, బృహస్పతి వాసరమున సూర్య
రస సంఖ్యలనఁ దగు లగ్నముల్ రెండును,
రాక్షసగురు వాసరమున నొక్క-

తే. పైదు పీరెండు, శనివారమాది రెండు,
దుర్ముహూర్తములని వీని త్రోవలరసి
పరఁగఁ గృతులిచ్చు వేళలు పరిహరించి
వసుధ నటు కావ్యకన్య నీవలయుఁ గృష్ణ! 137

135. *గ్రహశుద్ధి (శా).

ఇఁక నందు దగ్ధ జ్వలిత ధూమిత జీవ నిర్జీవ నక్షత్ర నిర్ణయము

సీ. రవిసూనుకుజ భాను రాహువు [1]లేఁరిన
తారక ల్జ్వలితము ల్కారణములు
తద్గ్రహంబు లివిరాఁ దలఁచిన రిక్కలు
ధూమితమ్ములివి మృత్యుభయదములు
తద్గ్రహ ముక్తము ల్దగ్ధ నక్షత్రము
ల్ధన ధాన్య చయము లత్తఱిన చెఱచు
రాహువున్నట్టి తారకును గ్రమంబుగాఁ
బదునాల్గు ననుభవింపంగఁ దొడరు

తే. నవియె నిర్జీవములు పుచ్ఛమాది యగుచుఁ
దనరుఁ [2]బద్మాకుఁడు జీవయుక్తములు వరుస
జీవయుక్తము లాయువు శ్రీ యొసంగు
మృతము లతికిన హతుఁడగుఁ బతియుఁ గృష్ణ! 138

*కవిరాజగజాంకుశమున —

క. పతి మృతుఁడగుఁ బద్యాదిని
మృత నక్షత్రంబు లిడిన మేదుర సౌఖ్యా
న్వితుఁడగు [1]నెప్పుడు జీవ
[2]ప్రతతములగు తారకములు పరువడి నిలువన్. 139

మఱియు నందె లక్ష్యము [కవిరాజగజాంకుశము. 65]

---

138. [1]ల్జేరిన (కా), [2]దనరు బద్మాగు (తి).

139. *ముద్రితప్రతిలో కానరాదు. కాని ఆనందరంగరాట్ఛందమునందును నీయది కవిగజాంకుశములోనిదిగ నొసఁగఁబడెను.

[రం. ఛం. 2 : 188].

[1]నమృతములన (రం. ఛం. 2 : 188), [2]న, ప్రతిమములగు తారకములఁ బద్యాదినిడన్ (రం. ఛం. 2 : 188).

ఆ. *ధనముఁ గోలుపుచ్చు దగ్ధనక్షత్రంబు
చావుచేటుదెచ్చు జ్వలిత తార
[1]ధూమితంబు మారితునిఁ జేయుచున్నట్లు
గాన మొదల విడఁగఁ గాదు వీని. అన్నారు. 140

ఇఁక నందు శవజీవరోగ నక్షత్ర లక్షణము

తే. ఇనుని నక్షత్ర మారంభ మేళ తార
లవియె శవములు పంద్రెండు నవియె జీవ
తా రలటు తొమ్మిదియె రోగతారకమ్ము
లెట్టివగు నట్టి ఫలమిచ్చు నెపుడు కృష్ణ! 141

ఇఁక నందు క్షీణ మధ్యమ పూర్ణ చంద్రుల చందంబులు

సీ. క్రమముగా క్షీణ మధ్యమ పూర్ణచంద్రుల
విధములు తేటగావింతు శుక్ల
పక్షాది పంచమీ పర్యంతమును క్షీణ
చంద్రుండు నవలి దశమి దనుక[ను]
మధ్యమ చంద్రుండు మహిశుక్ల పక్షాంత్య
మగు పూర్ణచంద్రుండు నట్లె కృష్ణ
పక్షాది పంచమీ పర్యంతమును బూర్ణ
చంద్రుండు నవలి దశమి దనుక[ను]
తే. మధ్య చంద్రుండు మఱియు *నమాస వఱకును
క్షీణ చంద్రుండు నిటుల నా చెలువు లరసి

140. *సులక్షణసారమున (ప. 257) రంగరాట్ఛందమున (2 : 193) నీ పద్యము అథర్వణచ్ఛందములోనిదిగఁ జేర్కొనఁబడెను. జీవితంబు పూరితునిఁజేయు నెప్పుడు (అ. శి. శా. వ్రాతప్రతి); ధూమితంబు మారితునిఁజేయు నున్నట్లు (శ. గ. ముద్రితప్రతి).

141. అమాస = అమవస. దీనికిఁ బ్రయోగములు - చూడు దశావతార చరిత్ర. 8-361, శశాంకవిజయము 2-136.

యెట్టి చంద్రుండు నైన దానట్టి ఫలము
లిచ్చుఁ గావునఁ గృతులీయ నెసఁగుఁ గృష్ణ! 142

ఇఁక నందు రక్తపీతశ్వేతకృష్ణచంద్రుల లక్షణము

తే. రవికుజులఁ గూడి నప్పుడు రక్తచంద్రుఁ
డవనిఁ గవితోన గలిపిన ధవళచంద్రుఁ
డుష్ణకరసూను ఫణులతోఁ గృష్ణచంద్రుఁ
డరయఁగా గురుజ్ఞులఁ బీతుఁడగును గృష్ణ! 143

కవిరాజగజాంకుశమున - (ప. 51)

ఆ. శ్వేత చంద్రుఁడైన సేమంబు గావించు
రక్త చంద్రుఁడైన రణమొనర్చు
కృష్ణ చంద్రుఁడైనఁ గెడయించు శుభములు
పీత చంద్రుఁడైనఁ [1]బ్రియ మొనర్చు. అన్నాఁడు. 144

ఇఁక సత్త్వ రజస్తమోవేళాఫల లక్షణములు

సీ. గురు శశి [1]వారాశి కుజ కవి దినముల
శని రవి సౌమ్య వాసరములందు
సరవితో సత్త్వ రజస్తమో వేళలు
నరుణోదయాదిగా వరుస నడచు
వాల్గేపి గడెలు కన్యాధనుర్మీన క
ర్కాట రాశి వారి కారయఁగ సత్త్వ
వేళయందును రజోవేళను వృషభాజ
తౌళి వృశ్చికరాశి వారలకును
ఘటి సింహ యుగ్మ మకరరాశి వారికి
వివరింపఁగాఁ దమోవేళ యందు

144. [1]ప్రీతినిచ్చు (సుల. సా. ప. 267).
145. [1]గురుశశివారలకు (తి) ['వారలు' — చరిత్రాది గణమునఁ జేర్ప నగును].

తే. [2]కృతి యొసంగిన నార్నెలల్ మితము మృతము
కవియు వారల పేరు నిక్కముగ నన్ని
నెలల కాకృతి శిథిలమై నేలఁ గలియు
తథ్య మింతయుఁ గవితావిధంబు కృష్ణ! 145

ఇఁక [1]శుభవేళలు

చ. [2]ఘటి మృగసింహ యుగ్మములఁ గబ్బము లీయఁగ సత్త్వవేళఁ గ
ర్కటి [3]తపమీన కన్యకల కావ్యములీయ రజోధివేళఁ దాఁ
బటుగతి మేష జూక వృషభావళి తామసవేళఁ బద్య సం
ఘటన మొనర్చి యిచ్చినను గర్త జయంబును బొందు నెప్పుడున్. 146

ఇఁక గణవేళలు

తే. జగతిఁ దగణంబు యగణంబు సత్త్వవేళ
రాజసపు వేళ నొగి మభరస గణములు
రవి గణంబు తమోవేళ కవిజనంబు
లొసఁగ వెసనేఁగుఁ బతియు నాకసమునకును. 147

ఇఁక నందు పంచక లక్షణము

సీ. తిథియు నక్షత్రంబు దినము లగ్నంబును
వేర్వేఱు రాశిగావించి పిదప
పదియేను పంద్రెండు పదియు నెన్మిది నాల్గు
క్రమమున వానిలోఁ గలయఁ గూర్చి

---

145. [2]కృతి యొసంగిన నాల్రేలు మితము మృతము (కా).

146. [1]ధేనువేళలు (కా), [2]ఘట (తి), [3]తపమీన — ధనుర్మీనములని యుండవలెను. తపమునకు ధనురర్థములేదు. 'ధను మీన' అను పాఠముండునేమో! 'ధను' నకారాంతమే కాక ఉకారాంతమును గలదు.

గ్రహసంఖ్య భాగింపఁగా నెన్మిదియు రెండు
[1](నట) నాల్గు నాఱు నొక్కటియు మిగుల
[2]రుగనల నృపచోర మృత్యువులనఁదగు
పంచకంబు లవి వర్జించి పేర్కొ-

తే. రచన చేసిన పంచక రహితముగను
శుభము లింపొందు నవియుఁ దాఁ జూడకెలమి
కవితఁ జెప్పిన యమదూత కాక కవియె
కామితప్రద! వేంకటరామ కృష్ణ! 148

వ ఇందు "వివాహో మృత్యు పంచక" — మన్నారు గాఁబట్టి మృత్యు
పంచకము పరిహరించి యీ వలయు 149

ఇఁక ఉచ్చనీచస్థానగణ లక్షణము

సీ. అజవృష మకర కన్యా లగ్నకంబులు
మేదిని కర్కట మీన తౌళి
రాసులర్కాదియౌ గ్రహముల కుచ్చముల్
గ్రమమునఁ దుల వృశ్చికము కుళీర
మీన మృగాంగనా మేషముల్ నీచలు
పరమోచ్చలతి నీచ లరయ వరుస
పదిమూరు పదినాల్గు పదియేను నైదిర్వ
దేశిర్వదియె భాగ లివియ యుచ్చ

తే. రాశితో నెన్న పరమోచ్చ వాసి గాంచు
నీచరాసులనివె యతి నీచలగును
తావుదప్పను నీచచేఁ దద్గ్రహమ్ము
లవియె జయమిచ్చు నుచ్చఁ జెన్నలరి కృష్ణ! 150

---

148. [1]నలు నాల్గు (కా, తి), [2]ఋగనల (కా) — ఇట రుగనల అను పాఠమే సముచితము. రుక్ = రోగము. ఆ పాఠము గ్రహించిన నిది 'రు - ఋ' వడి యగును. ఈ వడిని పాత్రపి పేర్కొనలేదు

అథర్వణాచార్యులు —

క. స్థానచ్యుతియగు నీచ
స్థానగణములైన మేలు దప్పించును నా
సీనగణంబులు పతికి మ
హానందముఁజేయు నుచ్చకమరిన గణముల్. అన్నారు. 151

సీ. పరమాత్మ! యిన్నియుఁ బరిశీలనమొనర్చి
తలమె బ్రహ్మకుఁ గవిత్వంబునుడువ
ధరణి దోష స్వల్పతయు గుణాధిక్యంబు
గాఁ జూచి రచియింపఁ గలుగు శుభము
బ్రాహ్మణులకుఁ బది రాజుల కెన్మిది
వణిజులకును నాఱు వరుసతోన
నాలవజాతికి నాలుగు పొంతువల్
వాలాయముగ నుండవలయుఁ జూడ

తే. నరయ నక్షర ఋక్షము లరులు మిత్ర
ములును శుభభద్రవాచకములును బీజ
ములును గణములు గ్రహములు దెలిపి కృతుల
రచన సేయఁగఁ దగుఁ గవిరాజు కృష్ణ! 152

క. అకలంక స్థితి నిన్నియుఁ
బ్రకటింపఁగ వశమె సుకవి రాజులకైనఁ
ఒకటర లటు గూర్పఁగఁ [1]జా
లకయున్నను గొదువగా దిలం గవికి హరీ! 153

ఈ దేవ శుభ భద్రవాచకములకు ప్రయోగలక్షణము —

క. కవిసాగర గిరివాణీ
భువిగౌరీ మేఘ విధు విబుధ కుశలారో
గ్య విజయ వాచకములు స
త్కవి మొదల న్నిలుప శుభము గలుగుఁ గృష్ణా! 154

---

153. [1]బోలకయున్నను (శా).

ఈ దేవశుభ భద్రవాచకములకు ప్రయోగ లక్ష్యములు :-

వ. ఏకావళియందు "ప్రాలేయాచల కన్యకా" యనుట; కల్పవల్లియందు "హేరంబ మవలంబే" యనుట; నందిసింగయ తిమ్మన త్రిస్థలీదండకము మొదల "విజయనగరి హేమకూట" యనుట; సోమయాజి విరాట పర్వము "శ్రీయన గౌరీనాఁబరఁగు చెల్వ" [1]కనుట — ఇవి దేవవాచక లక్ష్యములు.

ఇఁక శుభభద్ర వాచక లక్ష్యములు :- కాళిదాసు శ్యామలాదండకము మొదల "జయ మాతంగ తనయే" యనుట. 155

*[కవిసర్పగారుడమున —]

తే. దేవతా వాచకముల వర్తిల్లెనేని
భద్ర వాచకములఁ గూడి పరఁగెనేని
నగణ సంపర్క లబ్ధితోఁ దగియెనేని
క్రూర సంయుక్త రిపులైనఁ గూడు మొదట. 156

వ. అన్నారు గాఁబట్టి యివి తల్లక్ష్యములు. 157

ఇఁక సంహారవచన లక్ష్యములు

క. [1]కూలుఁ గాలుఁ రాలుఁ
జాలను వచనంబు లివియె సంహారము లా
కాలుని బారిఁ బడుదురు
వాలాయం బగుట విడువ వలయుఁ గృష్ణా! 158

---

155. [1]మనుట (శా).

156. *'అనంతనగారు' అని లక్షణశిరోమణి ప్రాతప్రతి. ఛం. ద. న నిదిలేదు. రం. ఛందము దీనిని కవిసర్పగారుడములోనిదిగ ఉద్ధరించెను (2 : 137).

158. [1]వాలుఁ (తి).

ఇఁక నందు కృతువొసంగు లక్షణము

సీ. పంచాంగ శుద్ధియై పరఁగు దినంబునఁ
	జంద్ర తారాబల స్వరము లరసి
పుష్కరయుక్తమై పొల్చు షడ్వర్గంబు
	గల శుభలగ్నంబుగా నెఱింగి
మృత పంచకము సప్త ఋతు శుద్ధులరసి(యు
	బాలస్వరాదులవేళఁ దెలిపి
ధారుణి నాచంద్రతారార్కముగఁ గవి
	తాకన్య నీయఁగాఁ దగును_సుకవి
తే. తగిన వరునకుఁ దగనట్టి మగువ చనదు
తగని మగనికిఁ దగినట్టి తరుణిగాదు
ఎలమి సలరక్షణ మొనర్చి యేలఁ జాలు
వరునిగాఁ జూచి కన్య నీ వలయుఁ గృష్ణ! 159

వ. ఇటుగావున, 160

సీ. ♦♦ మృదుపదంబులచేత మెలఁకువ విహరింప
	వృత్తోరు యుగళిచే వేడ్కఁగాంచి
పాకస్తనా భోగ పటిమచేఁ దనరారి
	వర్ణహారగుణాప్తి వరుసఁ బొదలి
భావజాలంకార భాసురంబై మించి
	న [1]వరుస విశ్రుత నటన మెఱసి
రీతి శయ్యాశబ్ద రేఖచేఁ జెలువంది
	నాకృతి స్ఫూర్తి యింపలర వెలిఁగి
తే. సకల విద్వత్కవీశ్వర సమితి వినుతి
కలిగి వర్ధిల్లు నక్కావ్య కన్య నిఖిల
లక్షణ గుణాఢ్య నీయందపేక్షఁ బూని
విన్నవించితిఁ గరుణింప వలయు గృష్ణ! 161

160 [1] వరస (తి).

అద్దంకి గంగాధరయ్యగారు [తపతీసంవరణము - 2 : 84]

క. [1]మనసా కన్యకఁ బెంచియుఁ
జెనఁటైన కురూపి పాలు చేయక భువిపై
ననువైన వరున కిచ్చిన
జననీ జనకులకుఁ గడుపు చల్లనగాదే. అన్నారు. 16.

నాచన సోముఁడు [చాటుధార]

క. కవితా కన్యక [1]కెందును
గవి జనకుఁడు, బట్టుదాది, గణుతింపంగా
నవరస రసికుఁడె పెనిమిటి,
యవివేకియె తోడఁబుట్టు వనవేమనృపా. 163

వ. అన్నారట్లగుటం జేసి మదీయ లక్షణ కావ్యకన్యకఁ జగద్విఖ్యాతిగా భవదర్పితంబుఁ జేసి సంపూర్ణమనోరథుండను, గృతకృత్యుండనునై వెండియు మెండగు కవితండమ్ముల దెందమ్ము(న) నుండు సంశయంబు గల దది విశదంబుగాఁ దేటఁ జేసెద నవధరింపుము. 164

ఆ. లక్కణమ్ములన్ని చక్కట్లు లెక్కించి
చెప్పవచ్చు రచన పేయఁ బోల
దనుచు నిందునందు ననుకొందు రందుఁ [1]ప్ర
త్యక్ష ఫణితినవి పరీక్షఁ గనుఁడు. 165

వ. అని వచియించి తదీయ లక్షణంబులు లక్ష్యముఖమ్ములఁ బరీక్షఁ జూపెద నవి యెటువలె నంటేని పంచాగశుద్ధియైన శుభదివసమున రాజ్య

---

162. [1]మనసార (తి) — 'మనసారఁ బెంచి కన్యను జెనఁటి యగు ... పాలుచేయక నీ కంటనువగు' (ముద్రితప్రతి) 'మనసా' — అను సంస్కృతవిభక్త్యంతప్రయోగము సవరింపఁబడి నట్లున్నది.

165. [1]ప్రత్యక్ష (కా).

163. [1]కన్యకకు నలుగురు. (చాటుపద్య మణిమంజరి. పుట, 32)

స్వరంబున సత్త్వవేళయందు వాగీశ్వరీ సరస్వతీ ధ్యానపూజలుచేసి,
కావ్యమారంభించి కృతిముఖంబున నిఖిల లక్షణములఁ జెన్నొందు
నాందీ పద్యంబునందు,

క. శ్రీరామారమణ జయ
శ్రీరమ్యగుణాభిరామ శ్రీవేంకట లో
కారాధ్య ప్రోవు మమ్ము ద
యారస సుమదామ వేంకటాచలధామా ! 167

వ. అని పద్యాదిని శ్రీకారంబు శ్రేయస్కరంబగు నట్లేను ; ఆ రెండవ వర్ణము రేఫ యీ రేఫకు గ్రహం చంద్రుఁడు మొదలిశ్రీకార మందలి శవర్ణరేఫలకు రెండింటికి గ్రహం చంద్రుఁడే గనుక పద్యాది రెండక్షరములకును గ్రహమిత్రంబు గలుగు నట్లేను ; శ్రీరామారమణ యీ మగణము గణము లన్నింటికిన్ని మొదలి ప్రధాన గణము గనుక మంచిదని నట్లేను ; ఈ మగణ జననము సూర్యోదయాదుపరి మొదలి జయ నామ యామము శుభమగు నట్లేను ; ఈ మగణస్వరం ప్రణవం ఫలం శుభప్రదమగు నట్లేను ; రమణ నగణం ఈ మగణ నగణములకు రెండింటికి గ్రహవైరములు మొదలుగాఁ గల దోషాదులు లేనట్లేను ; మఱియు, 168

తన్నగణ లక్ష్యములు శ్రీధరుండు [శ్రీధరచ్ఛందము]

క. మున్ను గ్రహమ్ముల గణముల
నెన్నుచు నగణంబు దడవరిది గావునను
....
.... 169

అథర్వణాచార్యులు —

తే. పర్వతములందు మేరువుభాతి యగుచు
[సర్వసుర(రు)లందు శంకరు చంద మగుచు

నరయ మృగములయందు సింహంబు కరణి]
గణములందెల్ల నగణంబు గరిమఁ [1]దాల్చు. 170

[*కవిజనాశ్రయము - సంజ్ఞ - ప. 51]

క. ఏగణముఁ గదియు నగణం
బాగణము సమస్త మంగళావాప్తంబై
రాగిల్లు [నినుము పరుసపు
యోగంబునఁ బసిఁడి వన్నెనూనిన మాడ్కిన్.] 171

వాదాంగ చూడామణియందు —

చ. గుణములకెల్ల [1]నాలయమగుం గృతులందున డాసియుండు దు
ర్గుణ గణదోషము ల్సెఱుచుఁ [2]గోరిన వస్తువు నూత్నమైన భూ
షణముఁ లిచ్చుఁ గావ్యముల సత్కవిశేఖరులెంచ సర్వల
క్షణములుగల్గి యొప్పు బుధసన్నుతమై నగణమ్ముశంకరా! అన్నారు. 172

కవిసర్పగారుడమున —

శా. పరమాత్మ్కుం డధినాయకుండు జయసౌభాగ్యైక సామ్రాజ్య పూ
జ్యరమా సంతతులీగి లబ్ధము నిజోపాంతస్థ దుష్టాక్షరో
త్కర దోషాఢ్య గణౌఘ ధూర్త [1]గుణ ముల్లంఘించు నాశీల మె
వ్వరికిం గాదసరాదు నా నగణ మవ్యాజస్థితిం బొల్పగున్. 173

---

170. [1]గరిమఁ గాంచు [రం. ఛం. 2 : 107]

171. *లక్షణశిరోమణి వ్రాఁత ప్రతిలో నీపద్యము 'గోకర్ణచ్ఛందంబునందు' అని కలదు. రం. ఛం. దీనిని 'భీమనచ్ఛందంబున' అని పేర్కొనెను (2 : 104).

172. [1]నాకరముకోరి కృతీంద్రుల డాసి (రం. ఛం. 2 : 98), [2]గోరిన వస్తు వినూత్న రత్నభూషణములనిచ్చుఁ గావున లసత్కవిశేఖరులెంచు (రం. ఛం. 2 : 98)

173. [1]గుణముల్ ఖండించుటల్ శీలమె (రం. ఛం. 2 : 99)

వ. అన్నారు కాఁబట్టి నగణయుతమైన మగణము సర్వశుభదాయియగు నట్లేను. 'శ్రీరామారమణ' దేవవాచకము. 'జయ' శుభవాచకము. 'శ్రీరమ్య గుణాభిరామ' భద్రవాచకము. ఈ దేవశుభభద్రవాచకములకు — 174

[గ్రకవిసర్పగారుడము —]

గీ. దేవతావాచకముల వర్తిల్లెనేని
భద్రవాచకములఁ గూడి పరఁగెనేని
నగణ సంపర్క లబ్ధితోఁ దగియెనేని
[క్రూర సంయుక్త లిపులైనఁ గూడు మొదల.] 175

వ. అన్నారు గావున నీ దేవశుభ భద్రవాచకములు జయసౌభాగ్యారోగ్యదాయి యగు నట్లేను;

"శ్రీరామా రమణ" యనే మొదలి పద్యాది శబ్దవిభక్తి సంబుద్ధికి జయపతి అధిదైవతం. ఈ ఫలం విభవమగు నట్లేను; "శ్రీవేంకట లోకాలాధ్య" యనిన వాక్యమునందును వేంకటశబ్దము మొదల శ్రీ తుద లకారము ఈ వేంకటశబ్దాది శ్రీ శకారరేఫ ఈకారములు త్ర్యక్షరాన్వితమైన యీ యక్షరమ్ములలో శకారరేఫలకు గ్రహం చంద్రుడు. ఈకారమునకు గ్రహం సూర్యుఁ డగును. వీరలిద్ద రన్యోన్యమిత్రులగు నట్లేను; ఈకారశకారములు రెండింటి కధిదైవతం లక్ష్మీదేవి. రేఫకధి దైవ మగ్ని "లక్ష్మీప్రదోవహ్నిః" అనే వాక్యముననున్ను "ప్రథమాం పిబతే వహ్నిః" అనే వాక్యమున చంద్రుని మొదటి [1]కళ దీసుకునె వాడున్ను అగ్నిహోత్రుఁడే గనుక మేలగునట్లేను —

ఆ వేంకటశబ్దము తుద లకారమునకు గ్రహం చంద్రుఁడు గనుక వేంకటేశ్వరునకుభయపార్శ్వ వర్ణగ్రహ మిత్రత్వము గలిగినట్లేను; కృతిపతి వేంకటేశ్వరుఁడు గనుక యీ స్వామినామ నక్షత్రంబు మృగశిర దేవగణము. పద్యాది మగణనక్షత్రం [2]చిత్ర స్వాభావికమైన దైవరాక్షస

---

174. గ్ర 'అనంతనగారు' — అని ల. శిరోమణి వ్రాఁత ప్రతి కవిసర్పగారు డములోనిదిగ (రం. ఛం. 2 : 167)

176. [1]మొదటి కల యిచ్చేవాడున్ను .... మంచిదగు నట్లేను (కా), [2]జ్యేష్ఠ ఇది రాక్షసగణం గనుక స్వాభావికమై (తి).

గణములగునన్లేను; మాహేంద్ర పొంతువు గలుగు నన్లేను; చిత్రా మృగశిరా నక్షత్రములకు స్త్రీదీర్ఘపొంతువు గలుగు నన్లేను; మృగశిర స్త్రీసర్పయోని, చిత్ర వ్యాఘ్రయోనియుఁ గనుక యోని పొంతువ గలుగు నన్లేను; వేంకటేశ్వరుని నామనక్షత్రరాశి మృగశిరా వృషభం, పద్యాది మగణ నక్షత్రరాశి చిత్రాకన్యారాసులకు పంచమ నవమంబు లగుటకు ఫలము సకల సౌభాగ్యారోగ్యంబులు చేయుఁ గావున రాశి పొంతువు గలుగు నన్లేను; కృతికర్త రాశి వృషభానకు గ్రహము శుక్రుఁడు, గణ నక్షత్రం కన్యారాశికి గ్రహం బుధుఁడు, వీరలిద్ద రన్యోన్య మిత్రులు గనుక గ్రహమైత్రి పొంతువలు గలుగు నన్లేను; మృగశిరా నక్షత్రమునకు నాడీరజ్జు పొంతువులు మధ్యమములైనను "రాశీశయోని సమతో యది చేన్నదోషః" అనే వాక్యప్రకారమున దోషరహితంబు గావున మంచివగు నన్లేను; మృగశిరా వృషభ చిత్రారాసులకు రాశికూట నక్షత్ర పొంతువులు గలుగు నన్లేను; దోషస్వల్ప గుణాధిక్యంబు లగుట కావచ్చును; మిగిలిన వన్ని పొంతువ లున్నవి గనుక ఒకటరలు లేకయున్నను గావచ్చు గనుక శుభకరమగునన్లేను; శకచటహాల నియ్యారు వర్ణములున్ను మొదటి మూఁటి నైదిటి పదనొకొంటికి పరిహరించి శ్రీసంయుక్త వర్ణములు గనుక స్త్రీలింగయోగములు మంచివిగా ప్రథమాక్షర శ్రీః జాతి వన్నె ఫలములు నక్షత్ర సురనర తిర్య గధోముఖోర్ధ్వముఖ పార్శ్వముఖ అమృత విష అల్పప్రాణ మహాప్రాణ స్నిగ్ధ రూక్షాంతస్థ [3]ఊష్మ లక్ష్య లక్షణములు నిర్ణయించుటకు సహజ వర్ణముఁగాదు గనుక శ్రీసంయుక్తాక్షరంబు గావున లక్ష్య మిందులకు — 176

*లింగమగుంట రామన్నగారు లక్షణతిలకంబున —

క. వినఁబడు దీర్ఘము విషమగు
ననునిది నిజముగను సంయుతాక్షరమైతే
మునుపటి గుణములు విడువడి
తనరఁగ వేతొక్క గుణముఁ దాల్చుమురారీ! 177

176. [3]యూష్మ (అ. శి. లిఖితప్రతి).

177. *రం. ఛం, నిది 'భీమన' పద్యముగ నుద్ధరింపబడెను (2 : 140).

వ. అన్నారు గావున పసుపున్ను సున్నమున్ను భిన్నవస్తువులై యున్న యపుడు తమ స్వీయగుణమ్ములచేత స్వప్రకాశంబగు ; నా పసుపున్ను సున్నమున్ను ఈ రెండున్ను ఏకముగాఁ గూడియున్న యపుడు తమ స్వరూప గుణంబు విడిచి వేఱొక గుణప్రకాశమై తేజరిల్లు చందంబగునట్లైగావున — 178

క. మొదలన్వయి క్తాక్షర
మదికిన నారెంటికి నిగ్రహమ్ముల మైత్రుల్
కుదురుపవలె...................
.... 179

వ. అనుట గాఁబట్టి శ్రీకారప్రధానము గనుక తత్పల నిదానములు చూడ వలయుఁగావున తత్ఫలంబు లున్నవి యవియును మంచివగునట్లేను ; రాహుగ్రహం ఉత్తరాషాఢా నక్షత్రముననుండుఁ గావున కృతికర్త నక్షత్రం మృగశిర, జీవనక్షత్రం మంచిదగు నట్లేను ; సూర్యాంగారక శశిరాహువు లుత్తరాషాఢా శ్రవణాశ్విని నక్షత్రముల నున్నారు గనుక జ్యేష్ఠా మృగశిరా నక్షత్రము దగ్ధ జ్వలిత ధూమిత శవరోగ తారలుగా నట్లుగా ఫాల్గుణ శుద్ధ ౧౦ శుక్రవారం పూర్ణచంద్రుఁడు కర్తరాశి గ్రహ గణగ్రహములైన శుక్రబుధులు ఉచ్చస్థానగతులై శుభావస్థల నుండఁగా చంద్రతారాబలోపేతమై ఏకవింశన్మహాదోషములు పరిహరించి పంచక రహితమైన సుముహూర్తాన మత్కావ్యకన్యను చతుర్దశ భువనాధీశుండైన ఐహికాముష్మిక ఫలప్రదాతయైన శ్రీ వేంకటేశ్వరునకు సమర్పితము చేసియున్నది. ఈ సకల లక్షణ లక్షితములు [1]జ్యౌతిషవిశేషజ్ఞులు సుకవిరాజులు పరిశీలనముచేసి యనుగ్రహింపవలయు నిందులకు లక్ష్యము. 180

గ్రలక్షణ తిలకంబునందు —

సీ. వినుత పద్యాది నిల్చిన వర్ణమునకు నా
ఘుని వర్ణమున కరి దొడరకుండ

---

180. [1]జ్యోతిష (శా).

181. గ్రఇది సులక్షణసారములోనిదని (రం. ఛం. 2 : 263) లో నుదాహృతము.

మొదలి రెండక్షరమ్ములు గణద్వంద్వంబు
గ్రహవైరములు [1]చేతఁ గదియకుండ
కృతి నాయకుని పేరికిని బార్శ్వ వర్ణముల్
క్రూరగ్రహ ప్రాప్తి గూడకుండ
దగ్ధజ్వలిత ధూమిత వ్యాధి నిర్జీవ
తారక లాదులు చేరకుండ

తే. గణ జనన యామములు తత్త్వగతులు రసము
[2]లొప్పఁగా వాని పొంతువ ల్దప్పకుండఁ
[3]గలుగు శబ్ద మొక్కటి చాలు గంపెఁడేల
లక్షణ విహీనము ల్జగద్రక్ష రామ! 181

వ. అన్నారు కాబట్టి 182

సీ. గ్రాస కర్మ్యార్తి [1]బేగ్మాదిగా కవిచేతఁ
బద్యమందినను ప్రాభవము చెడును
కాదు నానావిధ కష్టహేతువులకు
మూలంబు కవిదాఁకి మొఱఁగి తిరుగు
లాక్షణికుఁడు గాక లాఘవం బెఱుఁగక
యొరులు దాఁజెడుటయు నెఱుఁగలేక
యల్లనఁ బద్యంబు లందిన నుభయత్ర
నాపదవాటిల్లు టరిది మిగులఁ

తే. దెలిపి కృతులందు వలయుఁ దాఁ దెలివి కవిత
భువిని రచియింప వలయు నగ్గువ తరంబు
కవులు దాతలు గల్గుటఁగాదె చెన్ను
మీఱుటలు దాత కవులౌట మితమె కృష్ణ! 183

---

181. [1]తోడ (రం. ఛం.), [2]లొప్పఁగాఁ బొత్తువులు తప్పకుండఁ, [3]బలుకు శబ్ద మొక్కటియేచాలు (రం. ఛం.).

183. [1]సరియగు పాఠము తెలియరాదు.

క మిడుకుచుఁ జిడుముడి పడుచుఁ
తడఁబడుచుఁ దొడఁబడి విడిచి తడఁబడు పెదవుల్
దడుపుచు నెడనెడ సంధులు
చెడ నదుకుచు మొఱఁగి తిరుగు చెనఁటి న్గవియే! 184

తే పృథివి నెవ్వరి పెండ్లిండ్లు పెన్నఁ గలిసె
నేని తేవయ్యరూకన్న [1]సామెతగను (?)[1]
గ్రాస కర్కార్తి కృతిదరిచేసి కవులు
చావ నొల్లరు [2]బ్రతుకుపేక్షింవి కృష్ణ! (?)[2] 185

*లక్షణతిలకము —

క ధరపై గురకుర కవితల
నరసిన శుభలక్షణంబు లబ్బవు సుమ్మీ
పరిపరి గతుల మహాకవి
వరుల కవిత్వంబు నున్న వైఖరిరామా! 186

వ మఱియును, 187

[సులక్షణసారము] —

క [1]లక్షణ మెఱుగని కవి యవ
లక్షణుఁడు తదీయ కవిత లాఘవమగుఁ బ్ర
త్యక్షముగఁ గీడుఁ జూపఁ బ
రోక్షంబున స్వర్గసౌఖ్య మబ్బదు రామా! 188

[1][సులక్షణసారము] —

ఆ గ్రుడ్డియెద్దు జొన్నఁ బడ్డట్లు సన్మార్గ
మెఱుఁగలేక కవితలెట్లు చెప్ప

---

185 (?)[1], [2] యతిభంగము 1 నానుడిగను - సవరణ 2 బ్రతుకు పేక్షఁగోని - సవరణ

186 *ఇది 'సులక్షణసారము' లోనిదని (రం. ఛం 2 257)

188 [1]ఇది 'సులక్షణసారము' లోనిదని (రం ఛం 2 259)

189. [1]ఇది సులక్షణసారము లోనిదని (రం. ఛం 2 260).

నగును జెప్పెనేని హాస్యాస్పదము గావ
లాక్షణికుఁడు గావలయును [2]గృష్ణ! 189

క *తిట్టిన దీవించిన భువి
గట్టిగఁ దత్ఫలము లొసఁగుఁగద కబ్బంబుల్
నెట్టన లక్షణ మర్థిగఁ
బట్టుగ నేర్చినను దీనపాలన రామా! 190

శత్రువధోపాయలక్షణక్రమము

అరువడ చక్రంబు నందలి స్థానాక్ష
రములన్ని గగన బీజములు నిలిపి,
దగ్ధజ్వలిత ధూమిత వ్యాధి నిర్జీవ
శవతార లాదుల సంఘటించి,
శరసహాక్షశ మృత స్వరముల సంధించి
వృద్ధమృత స్వర వేళ లరసి,
[1]ఋ, ఌ, ౡ, ఱ, ఋూ త న ల శ చ ఛ ఝ ర ఢ ఫ
ధ జ ట (బ) అమ్మ షతతి విధించి

తే మొదటి పాశ్వోర్ధ్వముఖ మధోముఖ విధాక్ష
రములు విషదీర్ఘ సంగతి క్రమము దెలిపి
కటచశహలాది మూఁటనైదిట రసాద్రి
రుద్ర సంఖ్యల నిడుతత్స్వరూప మెంచి 191

సీ మగణ భగణములు మగణ రగణములు
మగణ తగణములు జగణ సగణ

---

189. [2]రామ (రం ఛం 2 260).

190. *రామ సంబుద్ధి గలదనుట సులక్షణసారములోనిదిగా నొప్పును.

191. [1]సాధుపార మూహ్యము.

రగణ భగణములు మగణ జగణములు
భగణ యగణములు సగణ యగణ
సగణ రగణములు రగణ తరణములు
యగణ తగణములు [1]యగణ (జ)గణ
యగణ భగణములు పగయొక్కొ టొకటికిఁ
గావున మగణ భగణము లందు
వెసనొప్పు భ్రమర విలసిత వృత్తము జల
ధరమాలికనెడు వృత్తంబు క్రౌంచ
పదము మందాక్రాంత విదిత వృత్తంబులు
మగణ రగణయుగమైన చంద్ర
లేఖయు స్రగ్ధరావృత్త సువదనముల్
మగణ తగణ యుక్తమైన శాలి
[2]నీ కుసుమితలతా వృత్తము రెండిట (?)
జగణ ద్వయమ్మునఁ జనెడు పృథ్వి
తగు రభరజగణ ద్వయములఁ గల పారి
జాత వృత్తము పాంచజన్య సింహ
విక్రమ వృత్తముల్ వేనిడి యిరువది
యాఱు ఛందమ్ముల వేఱు పఱచి
మఱియుఁ దక్కినయట్టి మజ, భయ, సయ, సర
రభ, రత, యర, యత, యభ గణములు
గల వృత్తములను సీకరణిరా నన్యోన్య
శత్రుగణగ్రహ సరణి నునిచి
అది దైన్య మృత దరిద్రావస్థ లొనఁగూర్చి
సంహార వచనము ల్సంఘటించి
కారాని పొంతువ ల్చేరికగాఁ జేసి
వృద్ధ మృత స్వరవేళ లరసి

192. [1]యగణ తగణ - లిఖితప్రతి — ఇది పునరుక్తి. యగణ జగణములకు విరోధము గలదని లక్షణదీపిక (40) - దానింబట్టి జగణమని సవరింపఁబడెను. [2]యతిభంగము.

సత్త్వ రజస్తమస్స్వరణులు మృతపంచ
కము లగ్ని వాయుతత్త్వములు [3]రక్త
శ్యామచంద్రులును నీచస్థాన గణములు
ప్రథమ వర్ణద్వయ బంధకములు
కృతిపతి పేరిటికిని బార్శ్వ వర్ణ ద్వి
తయమునఁ గల విరోధక్రమములు
శాపించి యీగతి సన్నిహితము గాఁగ
విరచించు వేళఁదా వెదకి మొదల
సన్నియుఁ జేరఁగా నిడఁ గూడ దనఁ గొన్ని
ముఖ్య ప్రయోగము ల్మొదటఁ గూర్చి
ప్రతినచే నొసఁగిన బ్రహ్మరుద్రాంతక
మృత్యువుల్గాచిన మృతము సతము

తే. కణఁగి యీగతి యిఁకఁ గొన్ని కంద విషయ
సీసగీతుల యందైనఁ జెప్పఁ దగును
నిటుల గణ వర్ణ విషమంబు లెన్నఁ బడిన
పద్యదోషంబు లెల్లను బరిహరంబు
మిమ్ము నుతియించు కతన నిజమ్ము కృష్ణ ! 192

*భీమనగారు —

సీ. తొలుత శత్రు గృహంబు లలవడ గాలించి
తుదమృత్యుగణముతోఁ గదియఁగూర్చి
వైరి నక్షత్రంబు వైరి నామంబును
మృత్యు బీజంబున మేళవించి
ఆ గణం బఱుతఁ దా నరి గణంబును నిల్పి
విషదగ్ధ వర్ణముల్వెనుక నునిచి

---

192. [3]రక్తశ్యామ — ఇందు 'క్త' లఘువుగా నెన్నవలెను, లేకున్న గణభంగమగును.

193. * ఈ పద్యము కవిజనాశ్రయమున లేదు.

హాకచటతపలైది టాటిట నేడింటఁ
బదునొకొండింటను బదిల పఱచి
తిలతైల మెక్కింత తలమీఁద నిడుకొని
మూఁడు శిఖలుగాను ముళ్లు వేసి
ఘానుదగ్ధములు కపాలంబు మోనిది (?)
దుత్తూర కలమునఁ దూలవ్రాసి

తే. గగన మార్గంబు గనుఁగొని పగతులడఁచి
కడఁగి యేడిచి పద్యంబు గాలవేయ
నజుఁడు [1]గాచిన హరిహరు లడ్డపడిన
చిచ్చుపడు మిత్త కైవడిఁ జచ్చు నరుఁడు. 193

వ. అన్నారు. ఏతల్లక్షణ లక్షిత దీక్షాదక్షుండై దక్షిణైశాన్యాభిముఖంబున రచియింపవలయు నిది బ్రహ్మాస్త్రప్రయోగమనఁబడు వీఁక నందు — 194

కవిరాజగజాంకుశమున - (ప. 8)

క. నక్షత్రగ్రహ రసభూ
తాక్షర గుణదోష నిర్ణయం బొనరింపకా
దక్షులుగా రిది గాదని
శిక్షించిన కన్ను లెట్టసేతురు కుకవుల్. 195

అన్నారిఁక మదీయము —

చ. గణము తుపాకి తారక చొకాటపు మందు విషాక్షరమ్ములకా
పెను కొడి త్రాడు రంజకము బీజము రాశి. గజంబు వర్ణ మా
యనలము వేళ బాదరగ్రహంబది సీసపు పట్టు గుండు దు
ర్జనుఁడు తదీయ లక్ష్య మటలాక్షణి కుండిల వేఁటకాఁడగుకా. 196

---

193. [1]గాంచిన (శా) - గాచిన (రా) 'కాపాడు' అను నర్థమున — ఇది నిర్బింధుకము.

193. (?) 'మోనిది' - అర్థము విచార్యము.

క. ఘటనా ఘటనాద్య[1](ఖిలం
బటు) మత్పటులక్ష్య లక్షణాబ్ధిగత ప్ర
స్ఫుటమతి(ని) జేయు భువిన
న్నిటఁ గల లక్షణము లిందు నిలుపుటఁ గృష్ణా! 197

తే. గ్రంథ విస్తరమగును లక్ష్యముల ననుచు
వ్రాయలేదిందు బహుఁగాను వసుధఁ గల్గు
లక్షణములున్న వన్ని పరీక్షఁ జూడుఁ
డఖిల లక్షణముల యందు నార్యులార! 198

తే. జగతి గతి నాలవాలమై సద్వివేక
జనన గుణగణ లక్షణ స్థాన మిదియుఁ
జక్కఁగాఁ జూడుఁ డీ! కవి చక్రవర్తు
లారా! వందనమిదె, కవిరాజులార! 199

మ. శరణార్థీకృతమౌని నిర్జర! జరాసంధాది భంగప్రదా
కరదీభూత సమస్త భూవర! వర గ్రైవేయ కేయూర నూ
పుర సత్కంకణ కింకిణీధర! ధరాపూర్ణ ప్రజాభార సు
స్థిరతా మోచన ధిక్కృతాదర! దరస్మేరాననాంభోరుహా! 200

పంచచామరవృత్తము.

ధరాధరా వరాపహాని ధైర్యధుర్య రుగ్ధరా
హరాహరాది వర్ణనీయ హర్యవార్య సంగరా
చరాచరాద్యనంత జంతు సంతతావనాదరా
పరాపరా పరాంబు రాశి బాడబీ భవత్సరా! 201

గద్య. ఇది శ్రీమ ద్వేంకట కరుణాకటాక్ష వీక్షణ సంప్రాప్త సహజ సారస్వతాక్రాంత విశ్రాణన సంతత సంతోషిత, అమందానంద కందళిత నిఖిల ధరాబృందారకబృంద నందవర వంశోత్తంస, సకలకవిరాజమిత్ర, పౌత్తపి వంశ పవిత్ర, గౌతమసగో త్రాశ్వలాయన సూత్ర, సుచరిత్ర,

---

197, [1]బలంబడు (శా).

పసిండి కొండ దుర్గరాజ వేంగనమంత్రి పౌత్ర, రామయామాత్య పుత్ర, మడూరి రఘునాథ ప్రధాన దౌహిత్ర, యశేష విద్వత్కవిజన కృతాదరణ పాత్ర, చతురుపాయధురీణ, కావ్యఖడ్గప్రవీణ, సకల కవిజనాంగీకృత నిశ్శంకలక్షణ చక్రవర్తి బిరుదాంక, వేంకటరమణాచార్యప్రణీతంబైన సకల లక్షణ సంయుత సుధాబ్ధి సంపూర్ణ చంద్రోదయంబగు లక్షణ శిరోమణియందు వర్ణగణవృత్త విశ్రమాధికారమ్ము లను చతుర్విధా శ్వాసముల విస్తరిల్లు నందు గణనిరూపణంబును, తదుద్భవలక్షణంబును, తజ్జన్యజనక క్రమంబును, తద్గణ నియమంబును, తత్సూర్యేంద్ర చంద్ర గణ నిర్ణయంబులును, తద్గణ సంఖ్యయు, గురులఘు వర్ణసంజ్ఞలును, తద్గణబోధక పద్ధతియు, తజ్జాతిరీతులును ఉపరిగణప్రవణయు, తన్మగణాది గణమ్ములకు ప్రణవాది సప్తస్వర ప్రకారంబును, తద్గణజనన యామ భేదమ్ములును, తత్కులగోత్రనామ యామ సుమగుణగణమణివార వర్ణ గ్రహ తద్గ్రహకాంతి రాశి రససాధనాధిదేవతా ఫల చందన తార యోని రాజ్య వస్త్ర లింగ సంగతులాదిగాఁ గలుగు వివిధ భేదమ్ముల విలసిల్లునట్టి యష్టగణాధికార ప్రకారంబును, అందు నగణగుణగణ మహిమయు, తల్లక్ష్య నిరీక్షణ లక్షణ విధంబును, తత్ప్రయోగ సరణి తెఱంగును, గణ బాంధవ సందర్భ శుభాశుభ విధానమ్మును, జ్యోతిష కవితావిశేషంబు లును, కవితా కన్యకా నాయకులకుఁ గూర్పును, దినగణ స్త్రీ దీర్ఘ మాహేంద్ర యోని రాశి రాశ్యధిపతద్గ్రహమిత్ర తచ్ఛత్రు తత్సమ తత్సమ మిత్ర శాత్రవ తత్ఛత్రు మిత్ర తదన్యోన్య సమత్వ రూపంబగు గ్రహ మైత్రియు, వశ్యరజ్జు వేధా నాడి కూటము లనఁదగు ద్వాదశవిధ పొంతు వుల పొందులును, రాశికూటాది నక్షత్ర సంగతులును, తద్భేదాది ప్రకా రంబులును, తదుదాహరణమ్ములైన మహాకవి ప్రయోగములును, తద్గుణ వర్ణగ్రహ రాశిసంధాన విధులును, అవకహడ చక్రరీతియు, రాసులేర్పఱచు కరణియు, మఱియు షడ్వర్గమార్గ పుష్కరగతులును, లగ్నఘటికా ప్రమాణంబులును, నక్షత్రాక్షర వేధా విధానమ్ములకు నంశచక్రప్రక్రియయు, తత్ఫలమ్ములును, తల్లక్ష్యంబులును, చంద్రతారాబల నిశ్చయంబు, బాల కుమార రాజ్యవృద్ధమృతస్వర పంచక సంచయంబులును, తల్లక్ష్యంబు లును, తద్దశాభిముఖ ఫలాఫలంబుల చొప్పును, తల్లక్ష్యంబులును,

తద్గ్రహదృష్టులును, తద్భూషణ విశేషభాషణములును, పంచతత్త్వ మహత్త్వ వృత్తులును, తత్ఫలమ్ములును, లగ్నవిశుద్ధులును, దుర్ముహూర్త ప్రవర్తనంబును, దగ్ధజ్వలిత ధూమితజీవ నిర్జీవ శవరోగ ఋక్షము లనందగు చుక్కలచక్కియు, రక్తశ్వేతపీత కృష్ణచంద్రుల చందంబును, తల్లక్ష్యంబును, సత్త్వరజస్తమోవేశా విధమ్ములును, తత్ఫలాఫలమ్ముల యొప్పును తద్గణకాలలీలలును, పంచకఫల ప్రకృతియు, ఉచ్చనీచస్థానగణ సంధానప్రాధాన్యమ్ములును, తదుదాహరణమ్ములగు మహాకవి ప్రయోగమ్ములును, అందు దోషస్వల్పతాగుణాధిక్య వియతియు, దేవభద్రశుభవాచక ప్రచుర రచనానిచయమ్ములును, తత్ప్రయోగమ్ముల జాతులును, సంహార [1]వచనరచనమ్ములును. కవితాకన్యక నొసంగు శుభలగ్నమునకు నిర్దేశమ్మును, తత్కన్యకా పరిగ్రహదక్షుండైన నాయకు విధంబును, కావ్య కన్యకా కన్యకోల్లేఖా కౌశలంబును, ప్రబంధాది నాందీ పద్యాది గణ గుణాదులు మొదలుగా సకల లక్షణంబులును బ్రత్యక్షంబుగా నుండఁ జూపుటయు, లక్షణ కవిత్వ లక్ష్యంబులును, కుకవి లోభి ప్రభు వ్యాపారంబులును, కుకవి నిరసనంబు లగు మహాకవుల లక్ష్యంబులును ఘటనాఘటనా లక్ష్యలక్షణ సంఘటనా చమత్కృతి పటిమయు సకలసుకవి రాజ లాక్షణికజన వినుతియుం గల్గు గణాధికారమను నిది ద్వితీయాశ్వాసము.

---

[1] వచనారచనమ్ము (వ్రాత ప్రతి).

శ్రీరస్తు

శ్రీ శారదాంబాయై నమః

లక్షణశిరోమణి

తృతీయాశ్వాసము

వృత్తాధికారము

క. శ్రీరామా రమణ జయ
శ్రీరమ్య గుణాభిరామ! [1]శ్రిత భక్తమునీం
ద్రారాధ్య! ప్రోవుమమ్మ, ద
యారస సుమదామ! వేంకటాచల ధామా!

క. విక్రమ నిర్వక్రగుణో
పక్రమ శుక్రప్రశిష్యబలధిక్కరణ
ప్రక్రమ నక్రాపహ చ
క్రాక్రమణక్రమణ! వేంకటాచల రమణా!

తే. తరుణివాయాన్వయాబ్ధి సుధాంశుఁడనఁగ
వెలయు మద్గురుఁ [1]జాతుర్య వివిధకవిత
శబ్దతర్కాది సకలశాస్త్ర ప్రవీణుఁ
గవిజన బ్రహ్మ నరసింహకవిఁ దలంతు.

వ. అని యిట్లు మదీయ గురువందనం బాపాదించి వెండియు నేతత్కృతిప
సంవిధానంబు విధించెద నవధరింపుము. తత్క్రమం బెట్టిదనిన,

---

1. [1]శ్రీవేంకటలోకారాధ్య (తి).
3. [1]చాతుర్యస్ఫూర్తికవిత (తి).

క. వృత్తమ్ములు కవిరచనా
యత్తమ్ములు కావ్యకన్యకాలంకరణో
దాత్తమ్ములు చిగురెత్తఁగఁ
జిత్తమ్ములు వరుసఁదేటఁ జేసెదఁ గృష్ణా! 5

వ. అది యెయ్యది యంచేని — 6

సీ. సమవృత్తగతులు, స్వస్థాన, పరస్థాన
విషమ, వృత్తోపరివృత్తములును,
షట్ప్రత్యయమ్ముల సంజ్ఞలు, గురులఘు
పరిణామములు, పంచపాదభేద
ములు, కందములు, గీతములు, సీసములు, షట్ప
ద, త్రిపద, ద్విపదములు, చౌప
దమ్ములు, రగడ పద్ధతులు, నార్యాప్రకా
రంబులు, శతక తారావళిని

తే. దానము లుదాహరణ సప్తతాళ వృత్త
గద్య తరోజ్వ పద యక్షగాన తురగ
శంఖ మండూక డింకిణీ చక్రవాళ
వృత్తభేదము లాదియై వెలయు మఱియు. 7

క. లలినిచ్చా వాక్యమ్ముల
కళికగతుల్ కుఱుచబోడ కందములు భువిఁ
గలవైతాళీయ [1][విధ]
మ్ములు [ను] జతుర్భద్రకాది ముఖ్యములు హరీ! 8

సీ. వెండియు న్మంజరి ద్విపదఁ గావళీ
మంజరి, కలియుగ మంజరియును,
గణపతి గతి బిరుదావళి(?) చతురుత్త
రము జయఘోషయు రంగఘోష

---

8. [1] శరం (అ. శి. వ్రాఁతప్రతి).

త్యాగఘోషయును జిహ్వచల జిహ్వచ
లోష్ఠ్య నిరోష్ఠ్యములు త్వకంద
మును బాదగోపనమును భద్రకాళివృ
త్తము పద్యగుణితంబు లటహిపటహి (?)

తే. వృత్తకమ్ములు చిత్రకవిత్వవృత్త
బంధరీతులు నల్లంట్ల పద్ధతియుఁ ద్రి
పాదసంఘట్ట నోత్కళికాది వివిధ
వృత్తరీతులు తేటగావింతుఁ గృష్ణ !

క. పదుమూఁడు కోటులును నలు
వదిరెండగు లక్ష లవలఁ బదియేడ్వేలా
తుద [మఱియు] నేడు నూఱిరు
వదియాఱును వృత్తజాతి వర్గము *భర్గా !

[సమవృత్తాధికారము]

వ. అన్న[రు.] అది యెటువలెనంటేని క్రమంబుగా నిరువదాఱు ఛందమ్ములం గల సమవృత్తమ్ములు ౧౩ కోట్ల ౪౨ లక్షల ౧౭ వే(ల) ౭౨౬ సమ వృత్తమ్ములు నాలుగేసి పాదమ్ములై యొక్క అక్షరమ్ము మొదలుకొని క్రమంబుగా నొక్క గణాక్షరమ్ములు సమానమై యిరువదాఱు ఛందంబులు వేఱువేఱ [1]విరచించియుండు నవియెయ్యవి యంటేని, ఉక్త, అత్యుక్త,

9. (?)అర్థము విచార్యము. యతిభంగము.

10. *ఈ పద్యము ల. శిరోమణికారుని పద్యముకాదు. దీని యాకరము తెలియరాదు. 'భర్గ' సంబుద్ధిగల] ఛందోగ్రంథములు కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహము, నైషధము తిమ్మకవి గరళపురీ చ్ఛందము. కూచిమంచికవి కృతిలో వృత్తప్రకరణము లేదు. గరళ పురీచ్ఛందమున వృత్తప్రకరణము గలదు. ఈ పద్యమా ఛందములోనిది కానోవును.

11. [1]వివరించి (తి).

మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అభికృతి, ఉత్కృతి, యను ఛందస్సు లిరువదాఱును, తదుపరి యిరువది యేడవ భూశ్ఛందస్సును, ౨౮ వ భువశ్ఛందస్సును, ౨౯ వ సువశ్ఛందస్సును, ౩౦ వ మహశ్ఛందస్సును, ౩౧ టో జనశ్ఛందస్సును, ౩౨ వ తపశ్ఛందస్సును, ౩౩ వ సత్యచ్ఛందస్సును, ౩౪ వ భూర్భువశ్ఛందస్సును, ౩౫ వ స్వరశ్ఛందస్సును, ౩౬ వ విరాట్ఛందస్సునుంగూడి ౩౬ ఛందస్సులన ని ట్లుత్త[రోత్తర]ముగ నూత్న ప్రయత్న వృత్తరత్నంబులు వర్తిల్లుట కాకరంబైన ఛందస్సముద్రంబునందునొందు వృత్తరత్న ప్రవర్తకంబులు వివిధమ్ములు వేఱువేఱ ప్రశస్తమ్ములై విస్తరితంబులై ప్రవర్తిల్లునవి యెట్లంటేని పర్యాయంబుగా తేటగావించెద నవధరింపుము 11

క. ఎక్కువ తక్కువ [1]లేకఁ
జక్కఁగ గణనియమ యతులు సమవృత్తములం
దొక్క సమంబుగ వచ్చుఁ
జక్కటి యా యిరువదాఱు ఛందములుహరీ! 12

అందు గురులఘుసంజ్ఞ

తే వసుధ గురులఘుసంజ్ఞ గవర్ణమునకుఁ
దెలియఁ దలకట్టు నొక గురు దీర్ఘమైన
వఱలు గురువులు రెండు లవర్ణమటులె
గణము లీరీతి సంజ్ఞ లీకరణిఁ గృష్ణ! 13

[నూతన కల్పిత సమవృత్తములు]

వ అందు క్రమంబున మొదలి ఉక్తాఛందస్సునందు ఒక్కొక్క యక్షరంబై యొక్క పాదంబుగా వృత్తమ్ములు పుట్టె నందు, 14

---

12. [1]'లేకఁ' — ద్రుతాంతముగఁ బ్రయుక్తము.

మొదలి శ్రీయను గురువృత్తము —

[1]శ్రీ, యుం, బ్రో, వుఁ

[గ] 15

అందు రెండవదియగు హారి యను లఘువృత్తము —

ము, ర, హ, రి

[ల] 16

వ అందు రెండవ అత్యుక్తా ఛందస్సునందు రెండేసి యక్షరమ్ము లొక్కొక్క-

పాదమ్ముగాఁ గలుగ వృత్తములు పుట్టినందు, 17

మొదలి శ్రీపెంపను గురువృత్తము —

శ్రీపెం, పోవుఁ, [1]ప్రాపుఁ, గావుఁ

[గ, గ] 18

అందు రెండవదియగు రమా యను వృత్తము —

రమా, యమా, నమో, నమో

[ల, గ] 19

వ అందు మూఁడవ మధ్యాఛందస్సునందు మూఁడేసి యక్షరమ్ము లొక్కొక్క-

పాదమ్ముగా ఆ వృత్తములు పుట్టి నందు, 20

మొదలి శ్రీకారయుక్త యను గురువృత్తము —

శ్రీకాంతా, లోకైకా, శ్రీకీర్తుల్, మాకిమ్మా

[మ] 21

అందు మూఁడవదియగు భారతి యను వృత్తము —

భారతీ, సారథీ, వేళమే, కోరితిఁ

[ర] 22

---

15. [1]శ్రీ, మం, బ్రో, వుఁ (తి)

18. [1]ప్రోవుఁ (తి).

వ. అందు నాలుగవ ప్రతిష్ఠాఛందస్సునందు నాలుగేసి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౧౬ వృత్తములు పుట్టె నందు, 23

నాలుగవదియగు [1] హేయగ మను వృత్తము —

జగతిఁ హే, యగమయ్యెఁ.
సగమింపుఁ, దగఁగృష్ణా!

[న, గ.] 24

అయిదవదియగు సుకాంతి యను వృత్తము —

జకారముఁ, గకారముఁ
బ్రకాశమౌ, సుకాంతికిఁ. [జ, గ.] 25

వ. అందు అయిదవ సుప్రతిష్ఠాఛందస్సునందు అయిదేసి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౩౨ వృత్తమ్ములు పుట్టె నందు, 26

౧౨ వదియగు కలహంస మను వృత్తము —

సలగమ్ములఁ, విలసిల్లగాఁ
నిలుపఁభువిఁ, గలహంసగుఁ.

[న, వ.] 27

అందు పదహారవదియగు మలహారి యను వృత్తము —

చెలువలరఁ, నలగములఁ
నిలుపవలెఁ, మలహారికిఁ.

[న, వ.] 28

వ. అందు ఆఱవదియగు గాయత్రీ ఛందస్సునందు ఆఱేసి యక్షరము లొక్కొక్క పాదమ్ముగా ౬౪ వృత్తములు పుట్టె నందు, 29

౧౬ వదియగు హయపద మను వృత్తము —

ప్రియగతితోడఁ, నయయుతమైనఁ
హయపదమొప్పుఁ, జయజయకృష్ణా!

[న, య.] 30

24. [1] సోమగ మను (తి).

అందు ౨౮ వదియగు ప్రసవంబను వృత్తము —

వసుధంగృతినిం, బొసఁగంబొసఁగన్
ససలింపొసఁగున్, బ్రసవంబునకున్.

[స, స.] 31

వ. అందు ఏళవ ఉష్ణిక్ఛందస్సునందు ఏళేసి యక్షరము లొక్కొక్క
పాదమ్ముగా ౧౨౮ వృత్తమ్ములు పుట్టె నందు, 32

౩౨ వదియగు కుసుమశర వృత్తము —

రసికవరులెన్నన్, బొసఁగుఁగృతులందున్
నసగయుతమైనన్, గుసుమశరముర్విన్.

[న, స, గ] 33

అందు ౪౦ దవదియగు సుధాధామ యను వృత్తము —

క్షితిని రంజిల్లున, తత్కృతులఁ బ్రఖ్యాతమై
నతగలింపొందుసం, తతసుధాధామకున్.

[న, త, గ.] 34

వ. అందు ఎనిమిదవ అనుష్టుప్ఛందస్సునందు నెనిమిదేసి యక్షరము
లొక్కొక్క పాదమ్ముగా ౨౫౬ వృత్తములు పుట్టె నందు, 35

౫౬ వదియగు షట్పద మను వృత్తము —

భాగగముల్ రచియింపన్, బాగగు షట్పదమయ్యెన్.

[భ, భ, గ, గ.] 36

అందు ౧౨౮ వదియగు కనకలతిక యను వృత్తము —

ఘనకృతుల నెనయన్, బెనఁగొనఁగ వరుసన్,
ననలగము లిడినన్, గనకలతి కమరున్.

[న, న, వ.] 37

వ. అందు తొమ్మిదవ బృహతీఛందస్సునందు తొమ్మిదేసి యక్షరమ్ము
లొక్కొక్క పాదమ్ముగా ౫౧౨ వృత్తములు పుట్టె నందు, 38

౧౮౪ గవదియగు రాజమరాళ వృత్తము —

నభరముల్ చెలువందు ది
క్పభల రాజమరాళకుఁ

[న, భ, ర] 39

అందు ౨౨౦ దగు మంజుల వృత్తము —

సగణత్రయముం బొసఁగిం
పఁగ మంజుల వృత్తమగుఁ

[స, స, స] 40

అందు ౨౫౧ దియదు సుధారసలహరి యను వృత్తము —

వాసవార్చిత ర, న సలుఁ
[[1]ఆసుధార] సలహరికిఁ

[ర, న, స] 41

తే ప్రాసగణములు నింత పర్యంత మిఁకను
విశ్రమస్థాన గణప్రాస వితతి నిలుప
వలయుఁ గావున నెయ్యెడ నిలుపఁదగిన
నయ్యెడన వాని నిలిపెద నరసి కృష్ణ! 42

వ అందు పదవ పంక్తిచ్ఛందస్సునందు ౧౦ పి యక్షరమ్ములు ఒక్కొక్క
పాదమ్ముగా ౧౦౨౪ వృత్తములు పుట్టె నందు, 43

౧౬ వదియగు ప్రియవచన మను వృత్తము —

నయమగము ల్పూ - ర్ణంబైయున్నఁ
ప్రియవచనంబఁ - పే రిద్ధాత్రిఁ

[న, య, మ, గ *6+] 44

---

41 వసుధప్రస (అ ళ ప్రాఁతపతి)

44 *సంస్కృత లక్షణానుసారము ప్రాచీనులగు తెలుఁగు లాక్షణికు లెన్నవ యక్షరము యతిస్థానమందురో, దాని తరువాతిది ప్రథమాక్షర మైత్రికలదిగ నుండవలెనని యర్థము దానిని సూచించుటకై యిందు యతిసంఖ్యపై '+' గుర్తుంచఁబడెను ఉదా 6 + = 6 అక్షరముల తరువాత వనఁగా 7-వ అక్షరము యతి.

అందు ౨౫ వదియగు భాసుర మను వృత్తము —

సంతత భా మ గ - సంయుక్తంబై
వింత[గ]భాసుర - వృత్తంబొప్పున్.
[భ, భ, మ, గ. 6+] 45

అందు ౪౩౯ దియగు గంధగజేంద్ర మను వృత్తము —

చేరును గంధగ - జేంద్రమునాఁగన్
సార భ భా గ గ - సంయుతమైనన్.
[భ, భ, భ, గ, గ. 6+] 46

వ. అందు ౧౧ వ త్రిష్టుప్ఛందస్సునందు ౧౧ పి యక్షరమ్ము లొక్కొక్క-
పాదమ్ముగా ౨౦౪౮ వృత్తమ్ములు పుట్టె నందు, 47

౨౦౮ దవదియగు కంఠీరవ మను వృత్తము —

రయమున కంఠీ - రవ మిద్ధాత్రిన్
న య స గ గ ల్ చె - న్నగు శ్రీకృష్ణా!
[న, య, స, గ, గ. 6+] 48

అందు ౧౩౩౨ ది యగు వనమాలి యను వృత్తము —

రహిఁజెందన్ స భ - ర ల్లగన్ దగున్
మహినెన్న న్వన - మాలి కందమై.
[స, భ, ర, లగ. 6+] 49

అందు ౮౨౩ దియగు గజరాజ మను వృత్తము —

రాజితమై గజ - రాజం బలరం
గాఁజను భా త ల - గ మ్ములెప్పనఁగన్.
[భ, భ, త, లగ. 6+] 50

వ. అందు ౧౨ వ జగతీ ఛందస్సునందు ౧౨ సి యక్షరమ్ము లొక్కొక్క-
పాదమ్ముగా ౪౦౯౬ వృత్తమ్ములు పుట్టె నందు,

౭౭౦ వదియగు మృగమద మను వృత్తము —

న గణము జా యగ - ణం బొనఁగూర్పన్
మృగమద వృత్తము - మేదిని నొప్పున్

[న, జ, జ, య 7+] 52

అందు వెయిన్ని తొమ్మిదివందలడెబ్బదియేనవది యగు* కోకనద మను
వృత్తము —

ప్రాభవమొప్పఁగ - భావజ జనకా
భాభసలిమ్ముగఁ - బద్మిని కలరున్

[భ, భ, భ, న 6+] 53

౫ అందు ౧౩ వ అతిజగతి యను ఛందస్సునందు ౧౩ యక్షరమ్ము
లొక్కొక్క పాదమ్ముగా ౮౧౯౨ వృత్తమ్ములు పుట్టెను అందు, 54

౩ వేల ౫౨౦ దియగు మత్తమయూర మను వృత్తము —

న న భ భ గురువుం - దగ నందమునన్
దనరఁగనిడ మ - త్తమయూర మగున్

[న, న, భ, భ, గ. 7+] 55

అందు ౪ వే ౪౭ వదియగు సలలిత మను వృత్తము —

జయయుతభాతిన్ - సలలితమనఁగాన్
నయననగ[1]ల్గి - న్నగఁదగును హరీ!

[న, య, న, న, గ 6+] 56

అందు ౭ వే ౯౫ వదియగు బలభిన్మణి యను వృత్తము —

---

౫౩. *శిరికలో "కోకనదము" అనియును, పద్యమున "పద్మిని" అనియును కలదు.

౫౬. [1]లిన్నఁగ - సార్ధబిందుకముగ అ. శి. వ్రాఁతప్రతి.

గ్రక్కున భ స నా - గ యుతములిడినన్
మక్కువ బలభి - న్మణి యనఁ దనరున్.

[భ, స, న, న, గ. 6+] 57

వ. అందు ౧౪ వ శక్వరీ ఛందస్సునందు ౧౪ పి యక్షరమ్ము లొక్కొక్క
పాదమ్ముగా ౧౬ వేల ౩౮౪ వృత్తములు పుట్టె నందు, 58

౪ వే ౯౬ వదియగు సురతరునికర మను వృత్తము —

గరిమను ననన(న) - గగయుతమైనన్
నిరతము సురతరు - నికరముకృష్ణా!

[న, న, న, న, గ, గ. 8+] 59

అందు ౮ వే ౧౩౬ వదియగు విద్రుమలత యను వృత్తము —

జగతినిడంగ న - జననగణములన్
లగమున విద్రుమ - లతయనఁదనరున్.

[న, జ, న, న, లగ. 7+] 60

అందు ౮ వే ౧౮౮ దవది యగు కలరవ మను వృత్తము —

సననాలగములఁ - జనునిడఁబడమిన్
గనకాంబరధర - కలరవమునకున్.

[స, న, న, న, లగ. 7+] 61

వ. అందు ౧౫ వ అతిశక్వరీ ఛందస్సునందు ౧౫ పి యక్షరమ్ము లొక్కొక్క
పాదమ్ముగా ౩౨ వేల ౭౬౮ వత్తమ్ములు పుట్టెనందు, 62

౧౦ వే ౯౨౩ ది యగు పారిజాత మను వృత్తము —

సారసాక్ష! వే[రజల్]ర - జల్ రసంయుతంబున
త్పారిజాతమొందు [1]విశ్రు - తం బదెన్మిదింటిపై.

[ర, జ, ర, జ, ర. 8+] 63

---

63. [1]"విశ్రుత" మనఁగా విశ్రమము = యతి. యతికి పర్యాయపదముగా విశ్రుతపదమును పొత్తపికవి పేర్కొనెను. (ల. శి. 4-15.) విశ్రుత శబ్దమునకు "విశ్రమము", (యతి) అను నర్థము లేదు. "విశ్రుత" మను

అందు ౧౫ వే ౭౮౮ వదియగు [బాల]కౌముది యను వృత్తము —

సదయాంతరంగ వి - న్సజభా సహితమై
ముదమొందు బాలకౌ - ముది సప్తవిరతితో
[స, జ, భ, భ, స 7+] 64

అందు ౧౬ వేల ౩౮౪ వదియగు కిసలయ మను వృత్తము —

సతతము నననన - సగణములిడ స
త్కృతులను వసుయతి - కిసలయమునకుఁ
[న, న, న, న, స 8+] 65

వ అందు ౧౬ వ అష్టిచ్ఛందస్సునందు ౧౬ వి యక్షరము లొక్కొక్క
పాదమ్ముగా ౬౫ వే ౫౩౬ వృత్తములు పుట్టెనందు, 66

౨౧ వే ౮౪౮ వదియగు చక్రవాక మను వృత్తము —

వనజనాభకృష్ణ [1]చక్ర - వాక నామధేయమై
చనునరజ్జరజ్జ[గల్]ర - సాఖ్య విశ్రమంబునఁ
[న, ర, జ, ర, జ, గ 8+] 67

అందు ౨౧ వేయి ౮౮౩ వదియగు చంద్రరేఖ యను వృత్తము —

చంద్రరేఖ రసయతి ౖన - సద్రహోభిరామతా
సాంద్రమై రనజరజల్గ - సంయుతంబుగానిడఁ
[ర, న, జ, ర, జ, గ 9+] 68

అందు ౧౦ వే ౯౨౩ వదియగు సింహావిక్రమ వృత్తము

శ్రీరమాధవా బుధేశ - సింహ విక్రమఁ బెడంగై
[యా]రజల్రజల్గల్ గ - జాఖ్యవిశ్రమం [బెసంగుఁ]
[ర, జ, ర, జ, ర, గ 8+] 69

యతికిఁ బర్యాయముగ లాక్షణికు లెవ్వరునుఁ జేర్కొనలేదు, ఇం దీ రూపము యతిస్థాన ప్రయుక్తమగుటచే నిర్ధారకము అ ౪ 3_168 పద్యమందును నిది ప్రయుక్తము.

67. [1]చక్రవాళ (తి).

అందు ౩౨ వే ౨౨౪ వదియగు హారిహాయ మను వృత్తము —

ఎనసి ననసల్ భనగ - లిమ్ముగను గృతులఁ
దనరువడి పద్మజయు - తంబు హారిహాయమై.
[న, స, న, భ, న, గ. 9+] 70

వ. అందు ౧౭ వ అత్యష్టిచ్ఛందస్సునందు ౧౭ వ యక్షరము లొక్కొక్క-
పాదమ్ముగా ౧ ల ౩౧ వే ౭౨ వృత్తమ్ములు పుట్టెనందు, 71

౪౩ వే ౭౬౮ వదియగు మేఘరంజి యను వృత్తము —

నభసము ల్జరలగము ల్వె - నంగ విశ్రమంబుస
ద్రభసమొందఁ బదిట మేఘ - రంజి భంజితాసురా!
[న, భ, స, జ, ర, లగ. 10+] 72

అందు ౪౪ వే ౨౭ వది యగు దేవదత్త మను వృత్తము —

దేవదత్త మనఁగఁబరఁగు - దిగ్విరామమొప్పఁ [1]గ
ల్క్యవతార, రననజరల - గమ్ము లిమ్ముగా నిడఁ.
[ర, న, న, జ, ర, లగ. 10+] 73

అందు ౬౪ వే ౫౧౨ వదియగు చమరివాల మను వృత్తము —

నననజనలగములఁబె - నంగిదశవడిగాఁ
వనజభవనుత చమరి - వాలమనఁబరఁగుఁ.
[న, న, న, జ, న, లగ. 10+] 74

అందు ౬౪ వే ౯౯౨ వదియగు గగనమణి యను వృత్తము —

గగనమణి వృత్తమనఁ - గాఁదగు ననసభనల్
లగయుతముగా విధివి - రామమిడఁ బుడమిలోఁ.
[న, స, న, భ, న, లగ. 9+] 75

---

73. [1]కల్కి + అవతార = కల్క్యవతార అనునది సాధురూపము. ఈ సాధురూపమును గ్రహించిన గణభంగ మగును.

వ. అందు ౧౮ వ ధృతిచ్ఛందస్సునందు ౧౮ ది యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౨ ల ౬౨ వే ౧౪౪ వృత్తములు పుట్టెనందు,

౧ ల ౨౫ వే ౯౧౨ వ పుష్పమాలిక యను వృత్తము —

♦♦పొసఁగుఁ బుష్పమాలికయనఁ - బొందు నందు నరనజల్
భసయుతమ్ముగాఁగ నిడినఁ - బద్మనాభ[1] దళయతిన్
[న, ర, న, జ, భ, స 10+] 77

♦♦అందు ౧ లక్ష ౩౦ వే ౪౨౩ వదియగు వేణునాద మను వృత్తము —

వేణునాద మనెడుపేర - వృత్తమలరు సభలలో
జాణలెన్న నిధి విరామ - సంఖ్య రనజభనసలున్
[ర, న, జ, భ, న, స 9+] 78

అందు ౧ ల ౩౧ వే ౬౨ వదియగు కవివినుత మను వృత్తము —

భువికవులు దళవిరమ - మున ననననసల్
కవివినుత మనఁదనరు - ఘనకృతుల నిడఁగాన్.
[న, న, న, న, న, స 10+] 79

వ. అందు ౧౯ వ అతిధృతిచ్ఛందస్సునందు ౧౯ సి యక్షరము లొక్కొక్క పాదమ్ముగా ౫ ల ౨౪ వే ౨౮౮ వృత్తమ్ములు పుట్టెనందు, 80

౨౦ ల ౯౬ వే ౯౯౧ వదియగు సింహానందన మను వృత్తము —

నందకధ[ర][1] సింహానందన - మున భసజననగల్
పొంది విరతి తొమ్మిదింటఁ - బొసఁగుననిరి కవివరుల్.
[భ, స, జ, న, న, న, న, గ 9+] 81

అందు ౨ ల ౬౨ వే ౧౨౩ వదియగు పాంచజన్య మను వృత్తము —

అంచతేజినెక్కి తిరుగు న - తని మితి నియతిదగున్
పాంచజన్య వృత్తమునకుఁ - [1]బరఁగు రజనననగల్.
[ర, జ, న, న, న, న, గ 9+] 82

---

82 [1]'పరంగు' - అనునది అ ౯ ప్రాంతప్రతి పాఠము ఈ శబ్దము సార్ధబిందుక మనుట కీ లేఖన సంప్రదాయము ప్రమాణము.

అందు ౨ ల ౬౨ వే ౧౪౪ వదియగు మణినిచయ మను వృత్తము —

మణినిచయ మనఁదగు - మహి నననననగల్
దనర దశవిరమణయు - తపుగ నిలిపిన హరీ!
[న, న, న, న, న, న, గ 10+] 83

వ అందు ౨౦ దియగు కృతిచ్ఛందస్సునందు ౨౦ వి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౧౦ ల ౪౮ వే ౫౭౬ వృత్తములు పుట్టెనందు, 84

౫ ల ౩ వే ౮౦౮ దవదియగు పంచబాణ మను వృత్తము —

ద్విరదవరద! శరధిశయన! - వేదవేద్య! మునిమనో
భరిత! నననవరనలగలఁ - బంచబాణ మినయతిన్
[న, న, న, న, ర, న, లగ 12+] 85

అందు ౫ ల ౨౨ వే ౨౩౯ వదియగు మురళి యను వృత్తము —

శౌరి! దనుజహరణ! భనన - సల్ ననలగములను గం
సారి! పదియునొకటి విరతి - నందమరయ మురళికిన్
[భ, న, న, స, న, న, లగ 11+] 86

అందు ౫ ల ౨౨ వే ౧౭౬ వదియ[గు] లలిత మను వృత్తము —

అమరవినుత శేషనగవి - హార ననభసననముల్
గ్రమతలగము రుద్రవిరతి - గల్గ లలిత మనఁదగున్
[న, న, భ, స, న, న, లగ 11+] 87

అందు ౭ ల ౮౬ వే ౧౧౯ దియగు *రతివిలసిత మను వృత్తము —

రామనామ! భవవిరామ! - రనజనననగలములన్ వి
రామ మబ్జభవగణాఖ్య - రతివిలసితమ[గును]శౌరి
[ర, న, జ, న, న, న, గల 9+] 88

---

88 *రతివిలసితము లఘ్వంత వృత్తము మతి యే తెనుఁగు ఛందోగ్రంథము నందును లఘ్వంత వృత్తప్రసక్తి గోచరింపదు, ¹మనఁగ (శా).

వ. అందు ౨౧ టగు ప్రకృతిచ్ఛందస్సునందు ౨౧ పి యక్షరము లొక్కొక్క-
పాదమ్ముగా ౨౦ ల ౯౭ వే ౧౫౨ వృత్తములు పుట్టె నందు, 89

౩ ల ౨౩ వే ౫౨౧ గు భూధర మను వృత్తము —

శ్రీలక్ష్మిప్రాణేశా - స్థితమమననభల్ - చెలువుమీఱఁ యయమ్ముల్
ఫాలాక్షస్త్రా షట్స - ప్తవిరమములభూ - ధరమనఁ వృత్తమయ్యెఁ.
[మ, మ, న, న, భ, య, య. 6+, 7+] 90

అందు ౬ ల ౭౨ వే ౧౦౪ వదియగు రతిరాజ మను వృత్తము —

క్రమమున న్రతిరాజరాజము - ఘనకృతులనిడఁగా న్రమా
రమణ రుద్రవిరామమైన భ - రననరయుతమై తగుఁ.
[న, భ, ర, న, న, న, ర. 11+] 91

అందు ౧౦ ల ౪౭ వే ౫౬౭ వదియగు మదగజ మను వృత్తము —

నలిననాభ! సుకవివరులు - నభననననసయుతమై
మలయు రుద్రవిరమణమున - మదగజమనిరి నృహరీ!
[న, భ, న, న, న, న, స. 11+] 92

వ. అందు ౨౨ వ ఆకృతిచ్ఛందస్సునందు ౨౨ పి యక్షరమ్ము లొక్కొక్క-
పాదంబుగా ౪౧ ల ౯౪ వేల ౩౦౪ వృత్తములు పుట్టె నందు, 93

౯ ల ౭౮ వే ౬౩౧ దగు సుగంధి యను వృత్తము —

నందకకరాభజస - నమ్ములుభజల్ సగగ - [ణ]మ్ములు చెలంగఁ
మందరధరా విరమ - ణమ్ములు గజాష్టగణ - నందగు సుగంధిఁ.
[భ, జ, స, న, భ, జ, స, గ. 8+, 8+] 94

అందు ౧౪ ల ౨౩ వే ౨౩౨ దియగు హల్లకమాలిక యను వృత్తము —

దినకరకులజ! మౌనినుత - దేవ! విరామము రుద్రసంఖ్యయుఁ
ననజససజగమ్ముల ఘ - నమ్ముగ హల్లకమాలికై తగుఁ.
[న, న, జ, స, స, స, జ, గ. 11+] 95

అందు ౨౦ ల ౯౭ వేల ౧౫౨ వదియగు కుసుమవిశిఖ మను వృత్తము —

నలినయన! తరణి విరమ - ణము, నననననననగల్
వెలయునిడఁగఁగవులు గుసుమ - విశిఖమనిరి తగహరీ!
[న, న, న, న, న, న, న, గ. 12+] 96

వ. అందు ౨౩ వదియగు వికృతి చ్ఛందస్సునందు ౨౩ పి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౮౩ ల ౮౮ వే ౬౦౮ వృత్తంబులు పుట్టె నందు, 97

౪౧ ల ౨౮ వే ౧౭౫ దవదియగు గజలీల యను వృత్తము —

శౌరి హరికృష్ణని - ర్జర వంద్యభజభభన - జల్నలగయుతమై
¹మీఱిగిరిధాతృని - ర్మిత విశ్రమములగజ - లీల యనఁబరఁగుఁజా.
[భ, జ, భ, భ, న, జ, న, లగ. 7+, 9+] 98

♦♦అందు ౪౧ [ల] ౯౩ [వే] ౭౮౪ వదియగు కుముద వృత్తము —

తరుచరార్చితచరణ సారస - తరణి! విరమము నభనభల్
వరుసనానలగములచేఁ గవి - వరులు కుముదమనఁగహరీ!
[న, భ, న, భ, న, న, న, లగ. 12+] 99

అందు ౪౧ ల ౯౪ వే ౨౩౨ వదియగు విజయశంఖ మను వృత్తము —

విజయశంఖమనంగఁదగు విన - విరతి నలవడి జగతిలో
భజనసేయఁగఁ గావ్యముల నభ - భననననలగ యుతముగాఁ.
[న, భ, భ, వ, న, న, న, లగ. 12+] 100

---

93. ¹ఇందు "గిరిధాతృయతి" యనఁగా 7+, 9+ : మీ - ర్మి - లీ. మొదటి యతిస్థానమున (మీ - ర్మి.) మకారమునకు, మకారమైత్రి సరియే. రెండవ యతిస్థానమున (ర్మి - లీ) ర - ల లకు యతి. ఇది సంయుక్తయతినియతికి భంగము. ఇందు 'ర - ల' ప్రాసయతి గానగును.

వ. అందు ౨౪ వ సంకృతి చ్ఛందస్సునందు ౨౪ పి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౧ కో ౬౭ ల ౭౭ వే ౨౧౬ వృత్తమ్ములు పుట్టె నందు, 101

౫౭ ల ౫౬ వే ౬౫౭ వదియగు జగద్ధిత మను వృత్తము —

[1] శ్రీవేంకటగిరి నిలయా - శ్రితపోషకవిధి విధా - తృసీమల వెల్ల
న్గావింపనమరు [తనము - న్సనముల్ ననజయముల - న్జ] గద్ధిత
మొప్పఁగా.

[త, న, స, స, న, స, జ, య. 9+, 9+] 102

అందు ౪౧ ల ౯౩ వే ౫౮౦ వదియగు ఆనంద మను వృత్తము —

జగదాధారా నిగమోదారా - సతయ
భనననయ - సహితములై నఁగ
దగు నానందం బొగినిద్ధాత్రిం - దళవను
విరతులఁ - దనరుచుఁ గృష్ణా!

[స, త, య, భ, న, న, న, య. 10+, 8+] 103

అందు ౮౦ ల ౭౪ వే ౧౯౨ వదియగు కలకంఠ మను వృత్తము —

గరుడతురంగా - కలితశుభాంగా
కలకంఠంబనఁ - గా ఋతుమతప
ద్భరితయతుల్లా - ర్పనయనయల్ సల్ -
భభసల్ చెల్వగు - బంధురతహారీ!

[న, య, న, య, స, భ, భ, స. 6+, 6+, .+] 104

అందు ౨౫ వ అభికృతి చ్ఛందస్సునందు ౨౫ పి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా [1] ౩ కోట్ల ౩౫ ల ౫౪ వే ౪౩౨ వృత్తములు పుట్టె నందు, 105

---

102. [1] ఈ వృత్తిగతినిబట్టి 9+, 10+ అను యతిస్థాననియతి రమ్యతరము.

105. [1] ౩, ౩౫, ౫౪, ౪౩౦ (తి).

౪౧ ల ౭౭ వే ౯౦౪ వదియగు సురభి యను వృత్తము —

వనభసతనలుఁ – నయగలిడఁ
　　శ్రీ – నాయక! ముని ఋతు – నగయు[క్తం]బై
తనరు విరతులం – దముగభువిఁ
　　జం – దమ్ముల సురభనఁ – దగు వృత్తంబై.
[న, న, భ, స, త, న, న, య, గ. 7+, 6+, 7+] 106

అందు ౧ కో ౬౬ ల ౪౪ వే ౩౧౧ వదియగు విభవ మను వృత్తము —

*పన్నగ శయనా పన్న శరణ్యా! –
　　భసభతననసల్ – పరఁగఁగ నగలఁ
జెన్నగు విభవం బెన్నఁ గవీంద్రుల్ –
　　శివనగముల రం – జిలు వడులిడఁగాఁ.
[భ, స, భ, త, న, స, న, న, గ. 11+, 7+] 107

అందు ౧ కో ౬౫ ల ౫౬ వే ౬౦౧ యగు జలరుహా మను వృత్తము —

పారావార విహారా కనకాం – బరధర హరి మస –
　　భభననననగల్
సారం బై యవతారాష్టయతుల్ – జలరుహామునకవి –
　　చదివిరి కృతులఁ.
[మ, స, భ, భ, న, న, న, న, గ. 10+, 8+] 108

వ. అందు ౨౬ వ ఉత్కృతి చ్ఛందస్సునందు ౨౬ సి యక్షరమ్ము లొక్కొక్క పాదమ్ముగా ౬ కో ౭౧ ల ౮ వే ౮౬౪ వృత్తమ్ములు పుట్టె నందు, 109

---

107. *విభవ వృత్తమునకు శివనగ యతి, అనఁగా 11+, 7+ యతులు. ఇందు క్రౌంచపదమునవలె 6 మీఁద ప్రాసయతి కనఁబడుచున్నది.

౩ కో ౨౩ ల ౩౦ వే ౪౯౬ వదియగు సురభూరుహ మను వృత్తము —

♦♦వననిధిశయనా - వారిజనయనా -
వరముని షడ్గిరి - వశ్ల నమరుచుఁ
ననతనభససల్ - [నల్గురు] యుతమై -
ననుసురభూరుహ - నామము వెలయుఁ
[న, న, త, న, భ, స, స, న, లగ 7+, 6+, 7+] 110

♦♦అందు ౩ కో ౩౫ ల ౪౮ వే ౨౯౫ వదియగు దినమణి వృత్తము —

పంకజ లోచన - భావజ జనకా -
భాభస భనసన - భరిత లగములఁ
[1]సంకలితంబగు - *షడ్రుతుమునిస -
త్పంజ్ఞల విరతులు - దగు దినమణికిఁ
[భ, భ, భ, స, భ, న, న, న, లగ 6+, 6+, 7+] 111

అందు ౩ కో ౬౫ ల ౫౪ వే ౪౩౨ ది యగు కవిజనముదిత మను వృత్తము —

నసన నసన నన లగలఁబె - నఁగ రవిమునిగ -
ణన యతులను బెం
పునను నునుపదనరి కృతులఁ - బొనఁగఁగవిజన -
ముదిత మనఁదగుఁ
[న, న, న, న, న, న, న, న, లగ 12+, 7+] 112

వ ఇవి యిరువైయాఱు ఛందస్సుల నూతన కల్పిత సమవృత్తములు 113
ఇఁక మొదలి యుక్తచ్ఛందస్సున రెండు వృత్తము లాదిగా నిరువది యాఱవ ఉత్కృతి చ్ఛందస్సు పర్యంతముగా నుద్భవిల్లిన,

---

111 [1]బహుయతి నియతి భంగము, *"షడ్రుతు" — వర్ణనుడికి పూర్వాక్షరము గురువను భ్రాంతిచే భగణముగ ప్రయుక్తము.

సమవృత్తసంఖ్య

క. చతు ఋతు వసు గజ ఖనిశా
పతిగిరి మతసంజ్ఞవృత్త పరిమితముక్త
ద్వితయాదిగఁదగు షడ్విం
శతి సమపాదాఖ్య వృత్తసంఖ్యగుఁ గృష్ణా! 114

[26 ఛందముల సమవృత్తసంఖ్య = 67103864]

మఱియు నుక్తాదిగా నుత్కృతి చ్ఛందస్సు పర్యంతంబైన యిరువదాఱు ఛందమ్ములంగల,

సర్వసమవృత్తసంఖ్య

క. ధర [[1]ఋతు]యుగగిరి నగశశి
కరవేద కృశాను చంద్రగణనఁ వృత్తా
కర షడ్వింశతి ఛందము
లరయఁగ సమవృత్తసంఖ్య నలవడుఁ గృష్ణా! 115

[సర్వసమవృత్తసంఖ్య = 134217726]

వ. ఇఁక పురాతనమైన భీమనగారు రచియించిన సమవృత్తాధికారమునందుఁ బ్రశస్తమైన వృత్తము లెవ్వియంచేని, 116

[భీమన ఛందమునందలి ప్రసిద్ధ సమవృత్తములు]

అందు ౧౧ వ త్రిష్టుప్ ఛందస్సునందు ౨౩౬ వదియగు ఇంద్రవజ్ర మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 42]
ఇత్తాజగా సంగతి - నింద్రవజ్రా
వృత్తంబగు [1]న్నన్నుత - వృత్తరేఖా!

[త, త, జ, గ, గ. 7+] 117

---

115. [1]గజ (ల. శి. వ్రాఁతప్రతి.)

అందు ౩౫౦ దియగు ఉపేంద్రవజ్ర మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 43]
స పద్మ పద్మా! జత - జల్గగంబుఁ
ఉపేంద్ర వజ్రాఖ్యము - నొప్పుఁజెప్పఁ.
[జ, త, జ, గగ. 7+] 118

అందు ౩౫౦ దియగు ఉపజాతి యను వృత్తము —

[కవిజనాశ్రయము - ప్రక్షిప్త పద్యము. 4]
ఈరెండు వృత్తమ్ములు - నిందుఁ గూర్పఁ
సరోజ నేత్రా! యుప - జాతి యయ్యెఁ.
[బేసి పాదములలో, త, త, జ, గగ, (ఇంద్రవజ్ర) 7+
సరిపాదములలో, జ, త, జ, గగ. (ఉపేంద్రవజ్ర) 7+] 119

అందు ౪౩౯ వదియగు [1]తోయద మను వృత్తము —

శ్రీయుత భత్రయ - సేవ్యగగంబుల్
తోయజలోచన! - [2]తోయదమయ్యెఁ.
[భ, భ, భ, గగ. 6+] 120

మఱియు ౧౨ వదియగు జగతీ ఛందస్సునందు ౫౮౫ వదియగు భుజంగప్రయాత మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 51]
జగద్గీత కీర్తీ! భు - జంగప్రయాతం
బగున్ నేచనా! యద్వ - య ద్వంద్వమైనఁ.
[య, య, య, య. 7+] 121

---

117. [1]సంగతి (ల. శి. ప్రాఁతప్రతి).

120. [1]తోటకమను వృత్తము (తి), [2]తోదరమయ్యెఁ (తి), తోదశమైత్రిఁ (శా).

అందు ౧౧౭౧ యగు స్రగ్విణీ వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 57]

వాగ్వధూ వల్లభా! - వార్ధిరేఫా వళుల్
స్రగ్విణీ వృత్త [1]వి - శ్రాంతమున్గా మహిన్.

[ర, ర, ర, ర. 6+] 122

అందు ౧౭౫౬ వదియగు తోటక మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 52]

తుదినాఁక సకార చ - తుష్కముగా
విదితమ్ముగఁ దోటక - వృత్తమగున్.

[స, స, స, స. 8+] 123

అందు ౧౪ వ శక్వరీ ఛందస్సునందు ౨౯౩౩ వదియగు వసంతతిలక మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 69]

సారమ్ముగాఁ దభజ - జంబు వసంత రాజా
కారా! వసంత తిల - కంబగు గాయుతంబై.

[త, భ, జ, జ, గగ. 7+] 124

అందు ౩ వే ౮౨౩ వదియగు వనమయూర మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 71]

నందితగుణా! భజస - నంబులు గగం బిం
పొంది చనఁగా వనమ - యూరమగు ధాత్రిన్.

[భ, జ, స, న, గగ. 8+] 125

అందు ౧౫ వదియగు అతిశక్వరీ ఛందస్సునందు ౪ వే ౬౭౨ వదియగు మాలిని యను వృత్తము —

122. [1]విశ్రాంతి యాతింటిపై (సు. ల. సా.)

[కవిజనాశ్రయము - ప్రక్షిప్త పద్యములు. 17]
ననమయయ యుతంబై - నాగ విశ్రాంతమై యి
ట్లనుపమగుణ! మాలి - న్యాహ్వయంబయ్యె ధాత్రిన్.
[న, న, మ, య, య. 8+] 126

అందు ౧౬ వదియగు అష్టిచ్ఛందస్సునందు అనంతనగారు ౨౧ వే ౮౪౬ వదియగు పంచచామర మను వృత్తము —

[ఛందోదర్పణము. 2-76]
జరేఫలన్ జరేఫలన్ జ - సంయుతమ్ముగా దగన్
గురూపరిస్థితిం బొసంగి - గుంభనం బెలర్పఁగా
విరించి సంఖ్యనందమైన - విశ్రమంబులం బ్రఘులన్
బ్రరూఢమైన పద్మనాభ - పంచచామరంబగున్.
[జ, ర, జ, ర, జ, గ. 9+] 127

అందు ౧౮ వదియగు ధృతిచ్ఛందస్సు [నందు] ౯౩ వే ౧౯ వదియగు మత్తకోకిల యను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 92]
శ్రావకాభరణాంక! వినస - జాభరేఫల దిగ్విరా
మావహంబుగ మత్తకోకిల - యండ్రు దీనిఁగవీశ్వరుల్.
[ర, స, జ, జ, భ, ర. 10+] 128

అందు ౧౯ దవ అతిధృతిచ్ఛందస్సునందు ౧ ల ౪౯ వే ౩౩౭ వదియగు శార్దూలవిక్రీడిత వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 95]
సారావారవిశారదా! యిన యతిన్ - శార్దూల విక్రీడితా
కారంబై మసజమ్ములిమ్ముగ సతా - గప్రాప్తమై చెల్వగున్.
[మ, స, జ, స, త, త, గ. 12+] 129

అందు ౧ ల ౮౬ వే ౪౦ దియగు తరళ మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 97]
ప్రవరరుద్రవిరామ యుక్తిన - భమ్ములుఁ రసజాగముల్
కవిజనాశ్రయ! పొందియందము - గా నిడం దరళంబగుఁ.
[న, భ, ర, స, జ, జ, గ. 11+] 130

అందు ౨౦ వదియగు కృతిచ్ఛందస్సునందు ౨ ల ౯౮ వే ౬౭౬ వది యగు మత్తేభవిక్రీడిత మను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 101]
స్మయదూరా! విలసత్త్రియోవళయతిఁ - మత్తేభవిక్రీడితా
హ్వయమయ్యెఁ సభరమ్ములన్నమయవ - వ్రాతమ్ములం గూడినఁ.
[స, భ, ర, న, మ, య, వ. 13+] 131

అందు ౩ ల ౫౫ వే ౭౯౯ దియగు ఉత్పలమాలికా వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 102]
భానుసమాన! విఁభరన - భారలగమ్ములఁగూడి విశ్రమ
స్థానమునందుఁ బద్మజయు - తమ్ముగ నుత్పలమాలయైవనుఁ.
[భ, ర, న, భ, భ, ర, వ. 9+] 132

అందు ౨౧ దియగు ప్రకృతిచ్ఛందస్సునందు ౩ ల ౨ వే ౯౯౩ వదియగు స్రగ్ధరా వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 106]
శ్రీమన్మూర్తీ! మకారా - శ్రిత రభనయయా - సేవ్యమైసానుమద్వి
శ్రామంబుఁ సానుమద్వి - శ్రమమునమరఁగా - స్రగ్ధరావృత్తమయ్యెఁ.
[మ, ర, భ, న, య, య, య. 7+, 7+] 133

అందు ౭ ల ౧౧ వే ౬౦౦ దియగు చంపకమాలికా వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 107]

నజభజజజ్జరేఫలఁబె - నంగి [1]దిశాయతితోడఁ గూడినన్
త్రిజగద [2]భీష్టదా! బుధని - ధీ! వినుచంపకమాలయైచనున్.
[న, జ, భ, జ, జ, జ, ర. 10+] 134

౨౨ వదియగు ఆకృతిచ్ఛందస్సునందు ౬ ల ౫ వే ౯౨౨ దియగు మహాస్రగ్ధరా వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 112]
లసదుద్యత్కీర్తివల్లీ - లలితగుణగణా - లంకృతాంగా! [1]సతానాం
తసరాగమ్ముల్ మహాస్ర - గ్ధరకు [2]వసుముని - స్థాన విశ్రాంతినొప్పున్.
[స, త, త, న, స, ర, ర, గ. (+, 7+] 1౦5

అందు ౧౭ ల ౯౩ వే ౫౫౯ వదియగు మానిని వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త. 114]
[1]కారకముల్ క్రియ - గన్గొననేడు భ - కారములొక్కగ - కారముతో
గారవమైచనఁ - గావళు [2]లన్నియుఁ - గల్గినమానిని - కామనిభా!
[భ, భ, భ, భ, భ, భ, భ, గ. 6+, 6+, 6+] 136

అందు ౨౩ వ వికృతి ఛ్ఛందస్సునందు ౩౫ ల ౯౫ వే ౧౨౮ దియగు కవిరాజవిరాజితము —

క్రమమున నొక్క న - కారము నాఱుజ -
కారములున్ బరఁ - గంగ వకా
రమును నొడంబడి - రాఁ గవిరాజ వి -
రాజిత మన్నది - [1]రాజనిభా!
[న, జ, జ, జ, జ, జ, జ, వ. 7+, 6+, 6+] 137

---

134. [1]దశాయతి (అ. శి. వ్రాఁతప్రతి), [2]త్రిజగదభిస్తుతా (క. జ. ఆ.)
135. [1]సతానస్థ (క. జ. ఆ), [2]వసుమతి (అ. శి. వ్రాఁతప్రతి).
136. [1]కారభభాల్గ్రియగా మన్నాభభ, గణములు నొక్కగకారములో (అ. శి. వ్రాఁతప్రతి), [2]యతి పంద్రెడట (క. జ. ఆ.)
137. [1]కామనిభా (క. జ. ఆ.) రామనిభా (సు. అ. సా.)

అందు ౨౪ వ సంకృతి చ్ఛందస్సునందు ౪౧ ల ౯౩ వే ౪౭౯ దియగు క్రౌంచపద వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త 119]

పంచశరాభా! సంచితపుణ్యా! -
భమసభనననయ - ¹పరివృతమైనన్
క్రౌంచపదాఖ్యం బంచిత మయ్యెన్ -
²గ్రమదశవసుయతి - కవితలుసేయన్

[భ, మ, స, భ, న, న, న, య *10+, 8+] 133

అందు ౨౬ వ ఉత్కృతి చ్ఛందస్సునందు ౧ కో ౫౬ ల ౫౮ వే ౭౩౫ దియగు మంగళమహాశ్రీ యను వృత్తము —

[కవిజనాశ్రయము - వృత్త 124]

శ్రీమహిత! ¹లోకనుత! - శిష్టజనసేవిత!
వి - శేషగుణ! మంగళమహా శ్రీ
నామమగు నబ్జభస - నమ్ములకడన్
భజస - నంబులు గగంబులు పెనంగన్

[భ, జ, స, న, భ, జ, స, న, గగ 8+, 8+, 8+] 139

[వృత్తరత్నాకరమునందలి ప్రసిద్ధ వృత్తములు]

వ ఇరువదాఱు ఛందమ్ముల నివి భీమనగారు రచియించిన సమవృత్తములందు ప్రసిద్ధ వృత్తములు మఱియును, 140 కేదార భట్టాచార్యుల వృత్తరత్నా

138 ¹పరిమితమైనన్ (క జ అ), ²గ్రమయతి దశవసు కలితము గాఁగన్ (క జ అ), *లక్షణమునఁ జెప్పఁబడలేదుగాని లక్ష్యమునఁ గ్రౌంచపదమునకు అయిదక్షరములపైఁ బ్రాసయతి గానవచ్చును.

139. ¹లోకహిత (క. జ అ),

కరమందు ౧౧ వ త్రిష్టుప్ఛందస్సునందు ౨౮౯ దియగు శాలిని యను వృత్తము. [*3-7]

మ, త, త, గగ లు. యతి ౫ టను.

అందు ౪౪౩ దియగు స్వాగత మను వృత్తము. [3-11]

ర, న, భ, గగ లు.

అందు ౪౮౭ వదియగు [1]మౌక్తికమాలా వృత్తము. [3-17]

భ, త, న, గగ లు.

అందు ౮౮౦ వదియగు సుముఖి యను వృత్తము. [3-5]

న, జ, జ, లగ లు.

అందు ౧౦౦౯ యగు భ్రమరవిలసిత మను వృత్తము. [3-9]

మ, భ, న, లగ లు. 141

ఇఁక నందు ౧౨ వ జగతీ ఛందస్సునందు ౨౪౧ వదియగు జలధరమాలా వృత్తము. [3-18]

మ, భ, స, మ లు. యతి ౫ టను.

♦♦అందు ౫౮౫ వదియగు వైశ్వదేవి యను వృత్తము. [3-1.]

మ, య, య, య లు. యతి [1]౫ టను.

అందు ౭౮౧ దియగు *పుష్పవిచిత్ర యను వృత్తము.

త, య, త, య లు.

అందు ౭౮౧ దియగు *మణిమాలా వృత్తము. [3-13]

---

141. *వృత్తరత్నాకరమున 3-వ అధ్యాయమున 11-వ ఛందస్సునందు 7-వ వృత్తము. ఇట్టిందలి రెండవసంఖ్య నా యా ఛందస్సులక్రిందఁ జూచుకొనవలయును. [1]మౌక్తికమాల (శా) శ్రీ (తి).

142. [1]5 మీఁదనని వృత్తరత్నాకరము, "పంచాశ్వైః" = 5+, 7+. ఇందు రెండవది సంస్కృతసంప్రదాయ పాదాంతయతిసూచకము. *"పుష్పవిచిత్ర, మణిమాల" యను రెండు వృత్తములు నొక్కటియ.

త, య, త, య లు యతి ౬ టను

అందు ౯౭౬ వదియగు కుసుమవిచిత్ర మను వృత్తము [3-8]

న, య, న, య లు.

అందు ౧౩౮౧ యగు [1]ఇంద్రవంశ మను వృత్తము [3 3]

త, త, జ, ర లు

అందు ౧౩౮౨ దియగు వంశస్థ మను వృత్తము [3-2]

జ, త, జ, ర లు

అందు ౧౬౭౨ దియగు మాలతి యను వృత్తము [3-21]

న, జ, జ, ర లు

అందు ౧౩౭౩ దియగు లలిత మను వృత్తము [3-1]

త, భ, జ, ర లు

అందు ౧౪౦౦ దియగు ప్రియంవద యను వృత్తము [3-14]

న, భ, జ, ర లు

అందు ౧౩౩౨ దియగు ప్రమితాక్షరా వృత్తము [3-15]

స, జ, స, స లు 142

ఇఁక నందు పదుమూఁడవదియగు అతిజగతిచ్ఛందస్సునందు ౧౧౭౪ దియగు చంచరీకావళి యను వృత్తము [3-1]

య, మ, ర, ర, గ లు

అందు ౯౪౦౧ యగు ప్రహర్షిణి యను వృత్తము [3-3]

మ, న, జ, ర, గ లు. యతి ౩ టను.

అందు ౨౩౭౦ దియగు *మత్తహాసిని యను వృత్తము

జ, త, స, జ, గ లు

---

143 *ఈ వృత్తము వృత్తరత్నాకరమున మృగ్యము.

అందు ౨౭౯౬ దియగు మంజుభాషిణి యను వృత్తము [3-6]

స, జ, స, జ, గ లు 143

ఇక నందు ౧౪ గవ శక్వరీ ఛందస్సునందు [1]౨౦౯౭ వదియగు [2]ఆలోల యను వృత్తము [3-6]

మ, స, మ, భ, గగ లు యతి ౭ టను

అందు ౮ వే ౧౨౮ వదియగు [3]ప్రహర్షణకలిత యను వృత్తము [3-4]

న, న, భ, న, లగ లు యతి ౭ టను 144

ఇక నందు ౧౫ అతిశక్వరీ ఛందస్సునందు ౪౬౨౫ దియగు చంద్రరేఖ యను వృత్తము [3-5]

మ, ర, మ, య, య లు యతి ౭ టను

అందు ౧౧ వే ౧౮౪ దియగు ప్రభద్రక మను వృత్తము [3-5 నాగరలిపి వృత్త - రత్న]

న, జ, భ, జ, ర లు

అందు ౧౬ వే ౩౮౪ దియగు మణిగణనికర మను వృత్తము [3-3]

న, న, న, న, స లు 145

ఇక నందు ౧౬ వ అష్టిచ్ఛందస్సునందు ౧౧ వే ౧౮౪ దియగు [1]సత్రీ వృత్తము [3-2]

న, జ, భ, జ, ర, గ లు 146

ఇక నందు ౧౭ వ అత్యష్టిచ్ఛందస్సునందు ౧౮ వే ౯౨౯ దియగు మందాక్రాంత మను వృత్తము [3-4]

మ, భ, న, త, త, గగ లు యతి ౬ టను ౪ టను

---

144. [1]౩౦౯౬ (తి), [2]‘ఆలోలము’ అని వృత్త - రత్న, [3]‘ప్రహర్షణ కలిక’ యని నాగరలిపి వృత్త - రత్న ‘ప్రహర్షణతిలక’ యని తెనుఁగులిపి వృత్త - రత్న

146 [1]‘వాణిని’ అని వృత్త - రత్న.

అందు ౩౮ వే ౭౫౦ దియగు పృథ్వీ యను వృత్తము. [3-2]

జ, స, జ, స, య, లగ లు. యతి ౯ టను.

అందు ౫౬ వే ౨౪౦ దియగు నర్కుటము మను వృత్తము. [3-6]

న, జ, భ, జ, జ, లగ లు.

ఇఁక నందు ౫౯ వే ౩౩౦ దియగు శిఖరిణి వృత్తము. [3-1]

య, మ, న, స, భ, లగ లు. యతి ౭ టను.

అందు ౬౪౯౮౩ దియగు వంశపత్రపతిత మను వృత్తము. [3-3. నాగరలిపి వృత్త - రత్న.]

భ, ర, న, భ, న, లగ లు. 147

ఇఁక నందు ౧౮ వ ధృతిచ్ఛందస్సునందు ౩౮౮౮౧ వదియగు కుసుమితలతా వృత్తము. [3-1. నాగరలిపి వృత్త - రత్న.]

మ, త, న, య, య, య లు. యతి ౫ టను, ౬ టను.

అందు ౭౪ వే ౯౪౪ దియగు నిశా యను వృత్తము. [3-2]

న, న, ర, ర, ర, ర లు. యతి ౧౦ టను. 148

ఇఁక నందు ౧౯ దవ అతిధృతిచ్ఛందస్సునందు ౭౫౭౧౪ దియగు మేఘవిస్ఫూర్జిత మను వృత్తము. [3-1]

య, మ, న, స, ర, ర, గ లు. యతి ౭ టను, ౭ టను. 149

ఇఁక నందు ౨౦ దియగు [1]కృతి యను ఛందస్సునందు ౪ ల ౬౬ వే ౮౯౭ దియగు (సు)వదన మను వృత్తము. [3-1. తెలుఁగులిపి వృత్త - రత్న. వ్యాఖ్య.]

మ, ర, భ, న, య, భ, లగ లు. యతి ౭ టను, ౭ టను. 150

---

150. [1]కృతియను ఛందస్సునందు ౪౬౬౮౯౭ వదియగు పదస మను వృత్తము — మ, ర, భ, న, య, భ, లగ లు (తి).

ఇఁక నందు ౨౧ వదియగు ప్రకృతి చ్ఛందస్సునందు ౧౦ ల ౪౮ వే ౫౭౬ దియగు *కనకలతా వృత్తము

న, న, న, న, న, న, స లు 151

ఇఁక నందు ౨౨ వ ఆకృతిచ్ఛందస్సునందు ౧౦ ల ౪౮ వే ౫౭౬ దియగు [1]ప్రభద్రక మను వృత్తము [3 1]

భ, ర, న, ర, న, ర, న, గ లు యతి ౧౦ టను 152

ఇఁక నందు ౨౩ వికృతిచ్ఛందస్సునందు ౩౮ ల ౬౧ వే ౪౨౪ వదియగు *అశ్వవిలసిత మను వృత్తము [3-1 నాగరలిపి వృత్త-రత్న]

న, జ భ, జ, భ, జ, భ, లగ లు 153

ఇఁక నందు ౨౪ వదియగు సంకృతి చ్ఛందస్సునందు ౪౧ ల ౯౯ వే ౩౬౩ దియగు తన్వి యను వృత్తము [3-2]

భ, త, న, స, భ, భ, న, య లు యతి ౫ టను, ౭ టను 154

ఇఁక నందు ౨౬ వ ఉత్కృతిచ్ఛందస్సునందు ౨ కో ౩౮ ల ౯౪ వే ౨౪౯ దియగు భుజంగవిజృంభిత మను వృత్తము [3-1]

మ, మ, త, న, న, న, ర, స, లగ లు [1]యతి ౧౧ టను 155

వ ఇవి వృత్తరత్నాకరమున కేదారభట్టాచార్యులు చేసిన [1]ప్రసిద్ధ వృత్తములు 156

---

151 *ఈ వృత్తము నేఁటి వృత్త-రత్న న మృగ్యము.

152 [1]'సుభద్రక' మని వృత్త-రత్న

153 *ఇది వృత్త-రత్నన లేదు అందిగణములతో 'అశ్వలలిత' మను వృత్తము కలదు

155 [1]8+, 11+ అని వృత్త-రత్న.

156 ప్రయోగ (కా).

క. ఎక్కువ తక్కువ లేకఁ
జక్కఁగ గణనియమ యతులు సమవృత్తములం
దొక్కసమంబుగ వచ్చుఁ
జక్కటి యా యిరుపదాఱు ఛందముల హరీ! 157

వ. ఇది సమవృత్తాధికారము. [సనయతినియమపద్ధతి]

ఈ సమవృత్తములకు యతులు నిలుచుటకు లక్షణము.

అనంతనగారు —

క. *వరగణ వర్ణము దీర్ఘ
స్వరమగుచును గణయుగంబు సనయతుల సుధా
కరకరగుణ గతి శరరుచి
గిరిగజ రంధ్రాది సంజ్ఞ కేశవనంతా! 158

వ. అని యీ పద్యార్థము — గణ నిర్ణయాక్షరము దీర్ఘస్వరాలై రెండు గణములని తెలియవలె ననుట. [1]సమయతులు సుధాకర ౧ కర ౨ గుణ ౩ గతి ౪ శర ౫ రుచి ౬ గిరి ౭ గజ ౮ రంధ్ర ౯, యీ సంజ్ఞప్రకారము మొదటి ఉక్త ఛందస్సునుంచి తొమ్మిదో బృహతీ ఛందస్సుదనుక నీ వ్రాసిన లెక్కప్రకారము క్రమముగా యతులు చెప్పవలెననుట. మొదటి ఛందస్సు వృత్తాన కీ మొదటి యక్షరమే యతి. రెండో ఛందస్సు వృత్తమునకు రండో అక్షరమే యతి. ఈ ప్రకారము ఎన్నో ఛందస్సయితె అన్నో అక్షరమే తొమ్మిదో ఛందస్సు పర్యంతము యతులని తెలియవలెను. ఈ లెక్కలన్ని కూడితే యెన్ని అవుచున్నవో అన్ని యతులని యతి నిర్ణయము తెలియవలె ననుట. ఉక్తాది బృహతీ ఛందస్సు దనుక తొమ్మిది ఛందస్సులకు యతి నియమప్రకారము లక్షణకారకులు చెప్పలేదు.

యతులు నిలుపుటకు సనయతులు అన్నాడు గనుక సా ౭ నా ౧౦ అనే సంకేతము.

---

158. * ఈ పద్యము నేఁటి ముద్రితచ్ఛందోదర్పణమునఁ గానరాదు.

159. [1] సనయతులు (తి).

ఇఁక ౧౦ పంక్తిచ్ఛందస్సునుంచి యతులు నిలుపుటకు నిర్ణయం ౯౦ న్ని అనే సంకేతము. ఆ పదో పంక్తిఛందస్సునుంచి మొదలుగా ఏడోది అయిన ౧౬ అష్టిచ్ఛందస్సుదనుక ౭ టను ౮ టను ౯ టను పదింట ౧౧ టను ౧౨ టను ౧౩ డింటను యతిరాఁ జెప్పవచ్చుననుట.

ఇఁక నా అనెడి అత్యష్టి అనెడి ౧౭ వ ఛందసారభ్య. తక్కిన ఉత్కృతి అనే ౨౬ వ సా అనే ఛఁదస్సు పర్యంతము ౧౦ ఛందస్సులకు ఈ క్రిందటి సా అనే సంకేతమునవైన మఱియు ౧౪ ట ౧౫ ట ౧౬ ట ౧౭ ట ౧౮ ట ౧౯ ట ౨౧ టను మఱి యేఱు లెక్కలు హెచ్చించి యతులఁ జెప్పవచ్చును. ఇరువదాఱు ఛందస్సుల మీఁదటి ౭ ఛందస్సులకున్ను ఈ సంఖ్యప్రకారము యతుల నిర్ణయము.

ఇఁక ద్వంద్వయతులు వస్తున్నవి గనుక మొదటి ౨ ఛందస్సుల సంజ్ఞ రావచ్చుననుట. తొమ్మిదో బృహతీ ఛందస్సునుంచి సనా తక్కిన ౧౮ ఛందస్సులలో సనా ౧౦౮ వృత్తములకు ఈ యతి నియమ మనుట. ఈ యతి నియమం చేసిన ౧౦౮ వృత్తములకు వివరము, 10 దో పంక్తి ఛందస్సునందు మయూరసారణి యను వృత్తము — త్రిష్టుప్ఛందస్సునఁ గల శాలిని, వాతోర్మి, ఇంద్రవజ్రము, ఉపేంద్రవజ్రము, ఉపజాతి, తోదక, స్వాగత, రథోద్ధత, చంద్రికా, కాంతా, మందారదామ అనే వృత్తములు ౧౧. జగతీ ఛందస్సున విశ్వదేవి, జలధరమాలా, భుజంగ ప్రయాతము, దోదక, చంద్రవర్త్మ, హయరచితప్రభా, ఇంద్రవంశ, పుట, కుసుమవిచిత్ర, ప్రియంవద, కలహంస, ప్రమితాక్షర, జలోద్ధతము లనియెడి వృత్తములు ౧౩. అతి జగతీఛందస్సునందు ప్రభాత, ప్రహర్షిణి, మత్తమయూర, మంజుభాషిణి, రుచిర, జలద, ప్రీతి, క్షమా అనెడి వృత్తములు ౮ ; శక్వరీ ఛందస్సున అసంబాధా, వసంతతిలక, సింహోద్ధత, మధుమాధవి, ఉద్ధర్షిణి, భూనుత, వనమయూర, సుందరి, అపరాజిత, ప్రహరణకలిత, పుష్పదామము లనియెడి వృత్తములు ౧౧ ; అతిశక్వరీ ఛందస్సున మాలిని, సుకేసరి, మణిభూషణ, మనోజ్ఞ, మణిగణనికర, ప్రభద్రకము లనియెడి వృత్తములు ౬ ; అష్టిచ్ఛందస్సున చంద్రశ్రీ, మేదిని, ప్రియకాంత, పద్మ, పంచచామర, మదనదర్పణ, అశ్వగతి అనెడి

వృత్తములు ౭; అత్యష్టిచ్ఛందస్సున మందాక్రాంత, శిఖరిణి, పృథ్వీ, ఫలసదన, త్వరితపదగతి, హరిణి, సుగంధి, నర్కుటి, వంశపత్ర, పతిత, పలాశదళ, సరసిరుహము లనియెడి వృత్తములు ౧౨; ధృతిచ్ఛందస్సున కుసుమితలతావేల్లితము, మత్తకోకిల మను రెండు వృత్తములు; అతిధృతి చ్ఛందస్సున [1]మేఘవిస్ఫూ[ర్జిత], శార్దూలవిక్రీడిత, భూతిలక, తరళ, చంద్రకళ లనెడి వృత్తములు ౫; కృతిచ్ఛందస్సున మత్తేభవిక్రీడిత, ఉత్పలమాలిక, అంబురుహ, ఖచరప్లుత, [సువదన], భుజగవృత్తము లనెడు వృత్తములు ౬ ను; ప్రకృతిచ్ఛందస్సున స్రగ్ధర, లాటీవిట, చంపకమాలిక, వనమంజరి, మణిమాలిక, భ్రమరకూజిత, కరిబృంహితము లనెడి వృత్తములు ౭; ఆకృతిచ్ఛందస్సున మహాస్రగ్ధర, అష్టమూర్తి, మానిని, చంద్రిక, మృగనాభి, తురగ, విచికిలస్తబకము లనెడి వృత్తములు ౭;

*వికృతిచ్ఛందస్సున కవిరాజవిరాజిత, పద్మనాభ, అశ్వలలితము లనెడి వృత్తములు [౩];

సంకృతిచ్ఛందస్సున క్రౌంచపద, సరసిజవృత్తము లనెడి వృత్తములు ౨; అభికృతిచ్ఛందస్సున బంధుర, భాస్కరవిలసితము లనెడి వృత్తములు ౨; ఉత్కృతిచ్ఛందస్సున భుజంగవిజృంభిత, మంగళమహాశ్రీ యను వృత్తములు ౨; అందు ౧౦ దో పంక్తి ఛందస్సు మొదలుగా ఇరువదాఱవది యగు ఉత్కృతిచ్ఛందస్సు పర్యంతము ఛందస్సులు ౧౭ంట వృత్తములు ౧౦౭ న్ను, సనయతి నియమప్రకారము యతులు గలుగు ననుట. మఱియు నుంగల కవికల్పిత ప్రక్షిప్తవృత్తములు ఈ సనయతులనే వృత్తములు రచియింపవలెననుట. మఱియు గణసమక నిబద్ధములైన వృత్తములకున్ను మాత్రాసమక నిబద్ధములైన కంద, గీత, సీస, రగడ, చౌపదాదులు మొద లయిన జాతులకున్ను ఈ సనయతి నియమప్రకారమే కృతుల యతులు రచియింప వలయుఁగావున మూలమర్మభేదంబులు తెలిసి, యతులు నిలుప వలయును. 159

---

159. [1]మేఘవిస్ఫూర్తి (అ. శ. వ్రాఁతప్రతి).

160. *ఈ పద్యము నేఁటి ముద్రిత ఛందోదర్పణమునఁ గానరాదు.

అనంతన్నగారు —

క. *యతికందసీసవృత్త
ప్రతతికి సన సంజ్ఞ మొదలిబ్రహ్మాచ్ఛంద
స్థితి శశికర [1][పు]ర [బ]ల శర
ఋతుగిరి కరి రత్నశోభ నేర్పడుఁ గృష్ణా! 160

ఈ సనయతులకే భీమనగారు,
[కవిజనాశ్రయము - సంజ్ఞ. 75]

క. హిమకరకరవైశ్వానర
సముద్రబాణర్తుముని భుజంగమనందా
ద్యమిత గణితోక్తి సంజ్ఞా
క్రమ మెఱుఁగఁగవలయు నెన్నఁగాఁ దగునెడలన్. 161

వ. అన్నారు. ఇది సనయతి నియమపద్ధతి. ఇఁక నందు, 162

[ప్రాసభేద వృత్తప్రకారము]

మలహరి వృత్తము

వ. ధృతిచ్ఛందస్సున నాలుగు పాదములకు ప్రాసము ప్రత్యేకము వచ్చిన మ, జ, భ, ర, భ, ర. గణములును, యతి పదింటను నిలుచును. ఇది మలహరి వృత్తలక్షణము. ఇఁక, 163

---

160. [1]ఖర జల (ఆ. శ. వ్రాఁతప్రతి). ఈ పాఠము అర్థవంతము కాదు. ఇందు, '3, 4' అను సంఖ్యల యర్థముండవలయును. సవరణలోని 'పుర, బల' ములకు త్రిపురములు, చతురంగబలము అని యర్థము. 'ఖర జల' అను పాఠమును సహితము గ్రహింపవచ్చును. ఖర = అగ్ని - త్రేతాగ్నులు [ఖరా రుద్రాగ్ని గర్దభాః - నానార్థ రత్నమాల] జల - జ్యోతిశ్శాస్త్రమున లగ్నమునకు చతుర్థస్థానమని యర్థము కలదు. (సూర్యరాయాంధ్రనిఘంటువు.)

తురంగ వృత్తలక్షణము

తే. దళమునకుఁ [1]బంచవర్ణము(ల్భ)లల యుక్తి
పరఁగునట్టి దళంబులు పదియు నాలు
గూర్చి తుద మూఁడు లఘువు[2](ల) గుచ్ఛమ.నుప
ఏకప్రాసంబునఁ దురంగ వృత్తమంద్రు 13

[పంచవర్ణములగు భలల గణమొక దళము అట్టి దళములు పదునాలు వ్రాసి, తుద మూఁడు లఘువులు గుచ్ఛముగాఁ గూర్చి యేకప్రాసముగా వ్రాయవలెనని పై లక్షణము దెల్పుచున్నది ఇందు లక్ష్యము గానరాదు లోపించెనేమో ఈ లక్షణ మస్పష్టము

గణపవరపు వేంకటకవిప్రణీత ప్రబంధరాజవేంకటేశ్వర విజయ విలాసమున[3] తురంగవృత్తమొకటి కలదు

(808 వ పద్యములోని సీసగర్భితమైన తురంగవృత్తము - పుట 256) అది యిట్లున్నది

సారస సమనేత్రయుగళ నారదరుచికాంతి నరఘనపనిత
ధీర విశద పీనతురగ భైరవ భవజైత్ర భరశుభకర
హారవిసరచారణహరి సారసహితచంద్ర శరజజయనుత
నారదవరపూజితపద గౌరవకటిఖడ్గ గరళపఖ

పై లక్షణమునకు నీలక్ష్యమున కించుక భేదమున్నది ఈ లక్ష్యమునుబట్టి లక్షణ మిట్లుండవలెను పాదమునకు భలల గణములు నాలుగు వరుసగా నిలిపి, తుద మూఁడు లఘువులు (నగణము) గూర్పవలెను ఇట్లు నాలుగు పాదములు వ్రాసి, ప్రతిపాదమున రెండు సగములలో ప్రాస ఘటింప వలెను దీనికి యతి నియతి లేదు]

ఇది ప్రాసభేద వృత్తప్రకారము

---

164. [1]పంచవర్ణము తలలయుక్తి (తి) వర్ణము త్రలలయుక్తి (శా), [2]లఘువులు (శా), [3]ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ ప్రచురణము - 1977.

క. ♦♦ఎక్కువ తక్కువ లేకఁ
జక్కఁగ గణనియమగతులు సమవృత్తములం
దొక్క సమంబుగ వచ్చుఁ
జక్కటియా యిరువదాఱు ఛందములందుఁ. 165

వ. ఇది సమవృత్తాధికారము. ఇఁక నందు, 166

విషమ వృత్త లక్షణము

క. సమవృత్తము లేతద్వి
దములందలి యతులు వ్రాయఁదప్పక క(వు)లా
క్రమమునఁ బెనఁచిన యవియ వి
షమవృత్తములయ్యెఁ గృతుల జగతిని గృష్ణా! 167

వ. అట్టి విషమ వృత్తముల లక్షణంబు లెటువలె నంటేని — అసమ సమ విశేష విషమ వృత్తమ్ములు నొక్కటి మొదలుగా లెక్కింప త్రిదశసంఖ్య లెక్కనెక్క స్థాన సంజ్ఞలకెక్కుడై, కొలందికి మిక్కుటంబులై పరిమిత రహితంబులై వివిధ విధంబుల వర్తిల్లు; విషమ వృత్తమ్ముల మొత్తమ్ములు లెక్కింప నప్పరమేష్ఠికి నశక్యంబైయుండునది; యట్లుండె వెండియుఁ దద్విషమ వృత్తమ్ములయందు ప్రశస్తమ్ములై విస్తరిల్లు స్వస్థాన పరస్థాన విషమ వృత్తమ్ములన రెండు విధమ్ములై పరంగునవి యెయ్యవి యంటేని, స్వస్థాన విషమ వృత్తమ్మును పరస్థాన విషమ వృత్తమ్మును నాఁదనరు. అందు నొక్క స్వస్థానమ్మున వృత్తమ్ములు చతుర్విధములయ్యె. అవి యెయ్యవి యంటేని స్వస్థానైకపాద విషమ వృత్తంబును, స్వస్థానార్ధ సమ విషమ వృత్తంబును, స్వస్థానత్రిపాద విషమ వృత్తంబును, స్వస్థాన సర్వచతుష్పాద వృత్త విషమంబనాఁ దనరు. అందు ఏకపాద విషమ వృత్తంబన్నది ఉక్తాది షడ్వింశతి ఛందస్సులలో నొక్క ఛందస్సునం దొక్క వృత్తంబున ప్రథమ తృతీయ చతుష్పాదములును, ఆ చెప్పిన ఛందస్సునందే మఱియు నొక వృత్తంబున రెండవ పాదంబును గల్గఁజెప్పిన నది స్వస్థాన ఏకపాద విషమ వృత్తంబనం బరఁగును.

మఱియు నందు స్వస్థానార్ధ సమ విషమ వృత్తంబన్నది ఉక్తాది షడ్వింశతి చ్ఛందస్సులలో నొక్క ఛందస్సునందు ♦♦ప్రథమ తృతీయ పాదంబులున్ను ఆ చెప్పిన ఛందస్సునందె మఱియు నొక్కొక్క వృత్తంబున ద్వితీయ చతుష్పాదంబు గలుగంజెప్పిన స్వస్థానార్ధ సమ విషమ వృత్తంబనం బరఁగు.

మఱియు నందు స్వస్థాన త్రిపాద విషమ వృత్తంబన్నది ఉక్తాది షడ్వింశతి చ్ఛందస్సులలో నొక్క ఛందస్సునందు ఒక్క వృత్తంబున ప్రథమ ద్వితీయ తృతీయ పాదంబులును ఆ చెప్పిన ఛందస్సునందె మఱియు నొక వృత్తంబున నాలుగవ పాదంబును గలుగంజెప్పిన నది స్వస్థాన త్రిపాద విషమ వృత్తంబనం బరంగు.♦♦

మఱియు నందు వేర్వేఱ నాలుగు వృత్తముల నాలుగు పాదమ్ములు గలుగఁజెప్పిన నది స్వస్థాన సర్వ చతుష్పాద విషమ వృత్తంబనఁ బరంగు. అట్టి తల్లక్షణంబు లక్ష్యంబునుం గ్రమంబుగా తేటఁజేసెద నవధరింపుము. 163

అందు తొమ్మిదవ బృహతీ ఛందస్సునందు ౧౮౬ [వ] వృత్తంబున ప్రథమ తృతీయ చతుష్పాదములున్ను, ఆ చెప్పిన బృహతీ ఛందస్సునందే ౨౫౧ [వ] వృత్తంబున రెండవ పాదంబునుం గలుగు చిత్రమను స్వస్థాన ఏకపాద విషమ వృత్తము —

చిత్రమొప్ప రనరల్ హరీ, ధాత్రియందు రనసలిడఁ
మిత్రవంశ రఘురామయే, కత్రిపాద విషమంబగుఁ.

[పా. 1, 3, 4. ర, న. ర.
పా. 2. ర, న, స.] 169

అందు స్వస్థానార్ధ విషమ వృత్తంబన్నది ౧౯ వ అతిధృతిచ్ఛందస్సునందు ౧ ౧ ౮౦ వే ౨౫౦ వృత్తంబున ప్రథమ తృతీయ పాదంబులున్ను ఆ చెప్పిన అతిధృతి చ్ఛందస్సునందే ౧ ౧ ౮౬ వే ౪౩ వ వృత్తంబున ద్వితీయ చతుష్పాదంబులం గలుగు

బిరుదాంక మను స్వస్థానార్ధ విషమ వృత్తము

సారసద్గుణ దిగ్వడిఁ రస - జనజజల్ గురువొందినఁ
గారవమున భ నర్సలుఁ జజ - గంబు రుద్ర విరామముఁ
సారసాక్షసురాధి వాసవ - సకలలోక విహార ఘో
రారి మదగజకేసరీ బిరు - దాంక వృత్తమనందగుఁ.

[పా. 1, 3. ర, స, జ, న, జ, జ, గ. 10+
పా. 2, 4. భ, న, ర, స, జ, జ, గ. 11+] 170

అందు స్వస్థాన త్రిపాద విషమ వృత్తంబన్నది ౧౦ డో పంక్తి ఛందస్సునందు ౧౬ వ వృత్తంబున ప్రథమ ద్వితీయ తృతీయ పాదంబులున్ను ఆ చెప్పిన పంక్తిఛందస్సునందే ౧౮౦ వృత్తంబున నాలవ పాదంబునుం గలుగు,

మదేభక్రీడ యను స్వస్థాన త్రిపాద విషమ వృత్తము

జయహరి మూఁటి - న్సాంగత్యంబై
నయ మగము న్సం - ధా నింపఁ స
త్క్రియను మదేభ - క్రీడాఖ్యం బౌ
రయమొప్పఁ సభ - రల్గమొందఁ.

[పా. 1, 2, 3. న, య, మ, గ. 6+
పా. 4. న, భ, ర, గ. 6+] 171

మఱియు నా త్రిపాద విషమ వృత్తమె ౧౬ వ అష్టిచ్ఛందస్సునందె ౨౧ వే ౭౭౩ వ వృత్తంబున ప్రథమ ద్వితీయ తృతీయ పాదంబులున్ను ఆ చెప్పిన అష్టిచ్ఛందస్సునందే ౩౧ వే ౪౦౩ వ వృత్తమున నాలుగవ పాదంబునుం గలుగు.

చకోర మను స్వస్థాన త్రిపాద విషమ వృత్తము

శ్రీగౌరివంద్య! రనజరల్ జ - గంబులొందు వైరి సం
హార! విశ్రమము పితామ - హాఖ్యతోఁ దగుఁ [ధరఁ]

---

172. శ్రీ యందు ర - ల ప్రాసము.

వేఱు వేఱ నిడఁ జకోర - వృత్తమంద్రు మూఁటిపై
వే రజల్ రజల్ నగల్గ - వీంద్రు లష్టవిరతిలోఁ.

[పా. 1, 2, 3. ర, న, జ, ర, జ, గ. 9+
పా. 4. ర, జ, ర, జ, న, గ. 8+] 172

అందు స్వస్థాన సర్వచతుష్పాద విషమ వృత్తంబన్నది ౧౬ వ అష్టి చ్ఛందస్సునందు ౨౨ వే ౪౪౩ వ వృత్తంబున మొదలి చరణంబును ఆ చెప్పిన అష్టిచ్ఛందస్సునందే ౨౪ వే ౨౩౫ వ వృత్తంబున రెండవ చరణంబును ఆ చెప్పిన యష్టిచ్ఛందస్సునందే ౨౧ వే ౭౦౩ వ వృత్తంబున నాలుగవ పాదంబునుం గలుగు ౨

తురంగి యను స్వస్థాన సర్వచతుష్పాద విషమ వృత్తము

రామనాగ విక్రమంబు - రజభసల్ జగంబులుఁ
ప్రేమదంతి విశ్రుతంబు - రేఫ జరనజల్గురుల్
రామకృష్ణ నిధి [1]విరామ - రన్నజల్ రజల్గ వి
శ్రామ మబ్జజాఖ్య రజన - రల్ జగల్ దురంగికిఁ.

[పా. 1. ర, స, భ, స, జ, గ. 8+
పా. 2. ర, జ, ర, న, జ, గ. 8+
పా. 3. ర, న, జ, ర, జ, గ. 9+
పా. 4. ర, జ, న, ర, జ, గ. 9+] 173

♦♦అందు అనుష్టుప్ఛందస్సున సర్వచతుష్పాద విషమ వృత్తంబగు,

శ్లోక లక్షణము

తే. శ్లోకలక్షణ మనిరి ప్రస్తుతము కవుల
[1]కరయఁ దల్లక్షణంబు లేర్పఱుతు వరుస

173. [1]'విరామము' అనుటకు 'విరామ' అను రూపము ప్రయుక్తము దీనిని చరిత్రాది గణమున సంగ్రహింపనగును.

174. [1]కలర (శా) ఇందు 'ర - ల' ప్రాసము.

నెనయ నిన్నూట యేఁబదాఱనఁగఁ గృతులఁ
దనరనుష్టుపు ఛందవృత్తములు కృష్ణ! 174

తే. పదచతుష్టయ మందలి తుదల గురువు
వరుస లఘువగు నైదవ వర్ణమెన్న
తత్ప్రథమ తృతీయాంఘ్రి సప్తమము గురువు
తద్ద్వికము చతుర్థము లఘుల్దనరుఁ గృష్ణ! 175

వ. వెండియు, 176

సీ. శ్లోకలక్షణ మనుష్టుపు ఛందమున సర్వ
వృత్తంబు లిన్నూట యేఁబదాఱు
వెలయునీ స్వస్థాన విషమ వృత్తంబులే
శ్లోక పాదంబు సుశ్లోకమయ్యె
తల్లక్షణంబు పాదాంతమ్ములను గురు
వైదవ వర్ణంబులవి లఘువులు
ప్రథమ తృతీయ చరణము నేళింటవి
దితమౌ గురు [వుమటి] ద్వికచతుర్థ

తే. పదయుగంబున లఘువు సప్తమమునందుఁ
దనరు నిట్లు [1](సు)బోధాభిదాన కాళి
దాసకృత లక్ష్యలక్షణోదాహరణముల
నమరసింహాది సకల కావ్యములఁ గృష్ణ! 177

తే. ధరసమ విషమ వివిధ వృత్తములఁ గవిత
లమరఁ గృతులఁ దత్తల్లక్షణములఁ జేయ
నదియె బుధులు వృత్తశ్లోకమంద్రు దీని
రాజగోపాల! గోపికారమణ! కృష్ణ! 178

శ్లో. శ్లోకే షష్ఠం గురుజ్ఞేయం, సర్వత్రలఘు పంచమమ్,
ద్విచతుష్పాదయోర్హ్రస్వం, సప్తమం దీర్ఘమన్యయోః. 179

---

177. [1]సంబోధా (అ. శి. వ్రాఁతప్రతి). కాళిదాసకృత చ్ఛందస్సునకు 'శ్రుతబోధ' మను పేరు ప్రసిద్ధము.

వ. అన్నారు. ఇది స్వస్థాన విషమవృత్తాధికారము.

[పరస్థాన విషమ వృత్తములు]

మఱియు నిఁక నందు పరస్థాన విషమ వృత్తమ్ముల విధమ్ము లెటువలె నంటేని పరస్థానంబు వృత్తమ్ములు నాలుగు విధములయ్యె నవి యెయ్యవి యంటేని పరస్థాన ఏకపాద విషమ వృత్తంబును పరస్థానార్ధ సమ విషమ వృత్తంబును, పరస్థాన త్రిపాద విషమ వృత్తంబును, పరసా౯న సర్వ చతుష్పాద విషమ వృత్తంబనా నందు మున్ను స్వస్థాన విషమ వృత్తంబులకు చెప్పఁబడిన చొప్పున ఉక్తాది షడ్వింశతి చ్ఛందస్సులలో నొక్క ఛందస్సునందలి యొక్క వృత్తంబున ప్రథమ తృతీయ చతుష్పాదము బున్ను ఆ చెప్పిన మీఁది ఛందస్సునందు మఱియొక్క వృత్తంబున రెండవ చరణంబునం గలుగఁజెప్పిన యది పరస్థాన ఏకపాద విషమ వృత్తంబన నొప్పును.

మఱియు పరస్థానార్ధ సమవిషమ వృత్తంబన్నది ఉక్తాది షడ్వింశతి చ్ఛందస్సులలో నొక్క ఛందస్సునందలి యొక్క వృత్తంబున ప్రథమ తృతీయ చరణములున్ను ఆ చెప్పిన మీఁది ఛందస్సునందలి వేరొక్క వృత్తంబున ద్వితీయ చతుర్థ చరణమ్ములుం గలుగఁజెప్పన నది పరస్థానార్ధ సమ విషమ వృత్తంబన నొప్పు,

మఱియు పరస్థాన త్రిపాద విషమ వృత్తంబన్నది. ఉక్తాది షడ్వింశతి చ్ఛందస్సులలో నొక్క ఛందస్సునందలి యొక్క వృత్తంబున ప్రథమ ద్వితీయ తృతీయ చరణమ్ములున్ను ఆ చెప్పిన మీఁది ఛందస్సు నందలి యొక్క వృత్తంబున నాలుగవ చరణంబునుం గలుగఁజెప్పిన నది పరస్థాన త్రిపాద విషమ వృత్తంబన నొప్పును.

మఱియు పరస్థాన సర్వచతుష్పాద విషమవృత్తం బన్నది ఉక్తాది షడ్వింశతి చ్ఛందస్సులలో క్రమంబుగా నాలుగు ఛందస్సులయందలి నాలుగు వృత్తమ్ములను నాలుగు చరణమ్ములుం గలుగఁజెప్పిన నది పరస్థాన సర్వచతుష్పాద విషమ వృత్తంబన నొప్పును. 180

మఱియు నందు క్రమంబున పరస్థాన ఏకపాద విషమ వృత్త లక్ష్యము ౧౭ అత్యష్టిచ్ఛందస్సునందు ౪౩ వే ౭౬౮ వ వృత్తంబున ప్రథమ తృతీయ చతుర్థ చరణమ్ములున్ను ఆమీఁదటి ౧౯ వ అతిధృతిచ్ఛందస్సునందు క్రమంబున ౨ ల ౬౨ వే ౧౨౩ వ వృత్తంబున రెండవ చరణంబునుం గలుగు.

బంధుర మను పరస్థాన ఏకపాద విషమ వృత్తము

భవవిదూర ! లలిత భాతి - బంధు రాహ్వయంబనఁ
రావణారి ! తొమ్మిదిట వి - రమము రజననననగల్
దివిజవంద్యపదయుగాబ్జ ! - దిగ్విరామయుక్తమై
కవిజనుల్ నభసజరల్ల - గల్ పెనంగఁ బల్కఁగన్.

[పా. 1, 3, 4. న, భ, స, జ, ర, లగ. 10+
పా. 2. ర, జ, న, న, న, న, గ. 8+] 181

అందు పరస్థానార్ధ సమ విషమ వృత్తము ౧౮ వ ధృతియను ఛందస్సునందు ౧ ల ౩౦ వే ౪౨౭ వ వృత్తంబున ప్రథమ తృతీయ చరణములున్ను ఆ మీఁదటి ౧౯ దవ అతిధృతిచ్ఛందస్సునందు ౨ ల ౫౬ వే ౭౬౭ వ వృత్తంబున ద్వితీయ చతుర్థ చరణమ్ములుం గలుగు.

మందర మను పరస్థానార్ధ సమ విషమ వృత్తము

చక్రహస్త ! వడి విరించి - సంఖ్య రనజభనసలుఁ
శక్రవినుత ! భనసజల్భ - నల్గ దిగ్విరమణముని
ర్వక్ర విక్రమమున నక్ర - రాజు గళము దునిమి భూ
చక్రమునను వెలయు శేష - శాయి ! మందరమనఁదగుఁ.

[పా. 1, 3. ర, న, జ, భ, న, స. 8+
పా. 2, 4. భ, న, స, జ, భ, న, గ. 10+] 182

అందు పరస్థాన త్రిపాద విషమ వృత్తము ౧౩ వ అతిజగతిచ్ఛందస్సునందు ౭ వే ౫౨ వ వృత్తంబున ప్రథమ ద్వితీయ తృతీయ చరణము

బున్న ఆ మీఁదటి ౧౪ వ శక్వరీఛందస్సునందు ౯ వే ౧౭౬ వ వృత్తం
బున నాలుగవ చరణమ్మును గలుగు.

[1]చక్ర మను పరస్థాన త్రిపాద విషమ వృత్తము

ధరధరనిగమో - ద్ధరణాకరణా
కరశర[ని]ధిశ్రీ - కర ! చక్రమనం
బరఁగు ననభభల్ - వరుసన్ గురువున్
మరుజనకా ! దగు - నజననలగలన్.

[పా. 1, 2, 3. న, న, భ, భ, గ. 7+
పా. 4. న, జ, న, న, లగ. 7+] 183

అందు సర్వపరస్థాన విషమ వృత్తము ౧౦ వ పంక్తిఛందస్సు నందు ౪౫ వ వృత్తంబున మొదలి చరణంబు ౧౧ వ త్రిష్టుప్ఛందస్సునందు ౨౦ వ వృత్తంబున రెండవ చరణంబును ౧౨ వ జగతీఛందస్సునందు ౧ వే ౧౫ వ వృత్తంబున మూఁడవ చరణంబును ౧౩ వ అతిజగతీ ఛందస్సునందు ౪౬౨ వ వృత్తంబున నాలుగవ చరణంబునుం గలుగు.

సన్మాని యను సర్వపరస్థాన విషమ వృత్తము

పూవిక భా[భ]గ - ముల్ చె[లఁగం]
గను నయసల్గాఁ - గలితంబై స
న్మాని యనన్ భభ - నయ గణముల్ సొం
పూ వినఁదనరున్ - భువి[భ]సననగల్.

[*పా. 1. భ, భ, భ, గ. 6+
పా. 2. న, య, స, గగ. 6+
పా. 3. భ, భ, న, య. 6+
పా. 4. భ, స, న, న, గ. 6+] 184

183. [1]చక్రవాళ (తి).

184. *పొత్తపికవి పేర్కొనిన క్రొత్త వృత్తము.

వ. ఇది పరస్థాన విషమ వృత్తాధికారము.

మఱియు స్వస్థాన పరస్థానార్ధ సమ విషమ వృత్తములు భీమన గారు రచియించిన ప్రకారము, చిత్రకవి పెద్దనగారు రచియించిన ప్రకారము. అందు, 185

స్వస్థానార్ధ సమవృత్తములన్నవి

[లక్షణసార సంగ్రహము 2 - 7]

తే. నిశియు, విపరీత సంజ్ఞయౌ నిశి, రతిప్రి
య, మఱితప్రతా, బోప చిత్రాఖ్యలైన
యవియు, నారీప్లుతంబన నాఱుగతుల
జరుగుచుండు స్వస్థానార్ధ సమములగుచు. 186

అందు క్రమంబున నిశి యను స్వస్థానార్ధ సమ వృత్తంబు

[లక్షణసార సంగ్రహము [2 - 8]

బేసింద్ర వజ్రంబునఁ - బేర్చిరాఁగా
నెసంగఁగా సర్లను - పేంద్రవజ్రఁ
భాసిల్లఁగాఁగూర్చియు - బాగుమీఱ
న్వెసన్నిశీనామను - వృత్తమయ్యెఁ.

[పా. 1, 3. ఇంద్రవజ్ర.
పా. 2, 4. ఉపేంద్రవజ్ర.] 187

వ. *ఇదియె ఉపజాతి యను వృత్తము. [1]దీనికే మఱిన్ని, 188

[లక్షణసార సంగ్రహము 2 - 9]

ఈవింతతో బేసుల - నింద్రవజ్రం
బివుర్వఁగా సర్లను - పేంద్రవజ్రం

188. *'నిశికే' ఉపజాతి యను నామాంతరము. [1]దీనికే మఱియా నామాంతరము.

బీపై ఖరిన్ రెండును - నిట్లు గూర్పన్
సవజ్రదేహా! యుప - జాతియయ్యెన్. 189

అందు విపరీతనిశి యను స్వస్థానార్ధ సమవృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 10]

ఇరస్తుతా! బేసిను - పేంద్రవజ్రన్
హీరాంగ సర్లిందును - నింద్రవజ్రన్
ధరాధిరాజా! యిది - దాధరిత్రిన్
శ్రీకీతి నొప్పు న్విప - రీతపూర్వన్.

[పా. 1, 3. ఉపేంద్రవజ్ర.
పా. 2, 4. ఇంద్రవజ్ర.] 190

అందు రతిప్రియ మను స్వస్థానార్ధ సమవృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 11]

ఖ్యాతి న్బేసుల సంప్ర - హర్షిణిం దలిర్పన్
యుతంబుగా రుచిరము - యుక్పదంబులన్
నీతిం గూర్పఁగను న్మ - నీషులైన కావ్య
రతిప్రియం బనుచుఁ ద - లంతురౌ కృతిన్.

[పా. 1, 3. ప్రహర్షిణి. 7+
పా. 2, 4. రుచిర. 8+] 191

అందు అజితప్రతాప మను స్వస్థానార్ధ సమవృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 12]

అజరస్తుతాంగ ప్రమి - తాక్షరతో
నజమతి స్ఫుట ప్రి - యంవదాఖ్యతో
నజిత ప్రతాపమన - నయ్యెనయా
సుజన కల్పకము - సూపలెంచఁగాన్.

[పా. 1, 3. ప్రమితాక్షరము. 8+
పా. 2, 4. ప్రియంవద. 7+] 192

అందు ఉపచిత్ర యను స్వస్థానార్ధ సమవృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 13]

అసమంబుల సాసవ - లంది యా
ర్యాసుత దోదక - మయ్యెను సర్ల
న్రసిక స్తుత సద్గుణ - రత్న ఘో
రాసురభంజన - యాయుపచిత్రకా.

(పా. 1, 3. స, స, స, వ. 8-
పా. 2, 4. భ, భ, భ, గ. 6+ (దోదకము) 193

అందు నారీప్లుత మను స్వస్థానార్ధ సమవృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 14]

బేసుల్ శాలిన్యాఖ్య - వృత్తంబుగాఁగా
నీసూటితో సర్లను - నింద్రవజ్రం
బైసేయు న్నారీప్లు - తారూఢ నామం
బో సత్యనంగా! లస - దుజ్జ్వలాంగా!

(పా. 1. 3. శాలిని - మ, త, త, గగ. 6+
పా. 2, 4. ఇంద్రవజ్ర. - త, త, జ, గగ. 7+] 194

వ. ఇవి యాఱు స్వస్థానార్ధ సమవృత్తములు. ఇంక నందు, 195

స్వస్థాన విషమ వృత్తము లన్నవి

[లక్షణసార సంగ్రహము 2 - 30]

తే. ధరణియు, వరాంగి, యంగజాస్త్రము, నదీప్ర
ఘోషమన, నాల్గుపేరులఁ గొమరు మిగిలి

ఛందమొక్కటఁ దగిలి ప్రశస్త మగుచుఁ
దనరు స్వస్థాన విషమ వృత్తంబులనఁగ. 196

అందు క్రమంబున ధరణి యను స్వస్థాన విషమ వృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 32]

మను నిల్చును, దోటక - ముణ్ మతిపై
జానుగాఁ దర్క - వి - శ్రాంతిరా రసముల్
సనయతి ననస - సలొ మమ సా
ల్రానేనింట న్వ - ళ్లిగ్నలుగు న్ధరణిణ్.

[పా. 1. స, స, స, స. 8+ (తోటకము)
పా. 2. ర, ర, ర, స. 6+
పా. 3. న, న, స. స. 7+
పా. 4. మ, మ, స, స. 5+] 197

అందు వరాంగి యను స్వస్థాన విషమ వృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 33]

ఇరన్నృధుల్ మెచ్చ ను - పేంద్రవజ్ర
న్మరుత్తనూజా! ప్రథ - మద్వితుర్యల్
పేరాశమై యుండఁగ - నింద్రవజ్రణ్
వరాంగికిణ్ త్ర్యంఘ్రికి - వైపుమాపుణ్

[పా. 1, 2, 4. ఉపేంద్రవజ్ర.
పా. 3. ఇంద్రవజ్ర.] 198

అందు అంగజాస్త్ర మను స్వస్థాన విషమ వృత్తము

[లక్షణసార సంగ్రహము 2 - 34]

రూపయి మించ - స్రుగ్నవతిన్మణ్
దీపితమై యుం - డెణ్ యరగాఁగాల్

ప్రాపై శుద్ధవి - రాట్టు నన్మితం
బైపై నర్ధము - నంగజాప్తమా.

[పా. 1, 2. భ, మ, స, గ. 5+ (రుగ్మవతి)
పా. 3, 4. మ, స, జ, గ. 5+ (శుద్ధవిరాట్టు)] 199

అందు నదీప్రఘోష యను స్వస్థాన విషమవృత్తము
[లక్షణసార సంగ్రహము 2 - 35]

చాలనాద్యంఘ్రికిఁ - స్రగ్విణీ వృత్తముం
దలంపఁగాఁ దక్కిన - తత్త్రియాంఘ్రులం
జెలంగ వంశస్థను - జిత్రరీతి నం
ధిలంగఁ గూర్పంగ న - దీప్రఘోషమా.

[పా. 1. ర, ర, ర, ర. 6+ (స్రగ్విణి)
పా. 2, 3, 4. జ, త, జ, ర. 7+ (వంశస్థము)] 200

వ. ఇవి నాలుగు స్వస్థాన విషమ వృత్తములు. ఇది స్వస్థానార్ధసమ స్వస్థాన విషమ వృత్తాధికారము. ఇఁక నందు 201

పరస్థానార్ధ సమ వృత్తము లన్నవి

[*లక్షణసార సంగ్రహము 2 : 16 - 28]

తే. కేతుమతి, వేగవతి, వియోగిని, పరావ
తియును, ధృతమధ్యయును, గోమలియును, మణివి
తానకాంతి, మనోహర దనరుఁబుష్పి
తాగ్ర, భద్రవిరాట్టును, నపరవక్త్ర. 202

క. శ్రీనాయక భృత్యపర
స్థానార్ధ సమంబులివియుఁదగుఁ బదునొకఁడై

*ఇటనుండి (ల. శి. 202 - 214) లక్షణసారసంగ్రహములోని (2 : 16 - 28) పద్యములు సంగ్రహింపఁబడినవి.

పూని ప్రసిద్ధములైనవి
గానెఱుఁగఁగ వలయు వీనిగతులు కవీంద్రుల్. 203

అందు క్రమంబున కేతుమతి యను పరస్థానార్ధ సమవృత్తము

చను బేసుల న్స - జసగాప్తి
న్పాను సమా! సరిఁ - భ్రనగగంబుల్
తనరం గవీంద్ర - తతి యెన్నం
దోనమరింపఁగే - తుమతి మించుఁ.

[పా. 1, 3. స, జ, స, గ, 6+
పా. 2, 4. భ, ర, న, గగ. 6+] 204

అందు వేగవతి యను పరస్థానార్ధ సమవృత్తము

తగు బేసుల స - త్రయగంబు
ల్బాగుగ దోదక - పాటిలుసర్లం
బొగడొందఁగ [1]నో - ప్పునఁగూర్ప
న్వేగవతీవర - వృత్తము మించుఁ.

[పా. 1, 3. స, స, స, గ. 6+
పా. 2, 4. భ, భ, భ, గగ. 6+ (దోదకము)] 205

అందు వియోగిని యను పరస్థానార్ధ సమవృత్తము

అసమంబుల - యందు సాజగల్
పససర్లందు స - భ్రలవంబులిం
పెసఁగన్రచి - యింపఁజేల్వమ
య్యు సమర్థించు వి - యోగినిందగఁ.

[పా. 1, 3. స, స, జ, గ. 5+
పా. 2, 4. స, భ, ర, వ. 6+] 206

---

205. [1] నేర్పున (ల. సా. సం. 2 - 19).

అందు *పరావతి యను పరస్థానార్ధ సమవృత్తము

బేసులందు హంబు లాఱు - పెట్టియోల
దెసల్లగంబు లాఱు గంబ - దిన్పరిన్రాఁ
జేసిరేఁ బరావతిప్ర - సిద్ధసంజ్ఞఁ
బొసంగుపేరి వృత్తమౌను - భూరికీర్తీ.

[పా. 1, 3. ఆఱు హగణములు 8+ (12 వ ఛందస్సు)
పా. 2, 4. ఆఱు లగములు, గ. 9+ (13 వ ఛందస్సు)] 207

అందు ధృతమధ్య యనే పరస్థానార్ధ సమవృత్తము

ఆరయ దోదక - మంటును బేసు
ల్పరులను దోదక - లక్షణమొందుఁ
మారుతి ! యాధృతి - మధ్యకునెందు
స్సరస కవీంద్రులు - సమ్మతిఁ గూర్చఁ.

[పా. 1, 3. భ, భ, భ, గగ. 6+ (దోదకము)
పా. 2, 4. న, జ, జ, య. 7+ (తోదకము)] 208

అందు కోమలి యను పరస్థానార్ధ సమవృత్తము

అనిలజ ! దోదగ - మౌ విషమాంఘ్రు
ల్జనస్తుతా రుచిర యె - సంగు [1]సర్గలోఁ
ఘనతరమై తగుఁ - గావ్యములందుఁ
వినంగఁగోమలి యను - వృత్తమొప్పగుఁ.

---

*అప్పకవి యీ పరావతికి బేసులందు ర. జ, ర, జ, గ సరులందు జ, ర, జ, ర, గ అను గణములను జెప్పెను. ఇందన్నిపాదము లేకచ్ఛందో జాతము అగుటచే (13 వ ఛం.) నియ్యది పరస్థానార్ధ సమవృత్తము కాఁజాలదు. అప్పకవి లక్షణము ప్రమాదము. చిత్రకవి బేసుల 12, సరుల 13 ఛందస్సులను గ్రహించెను. ఇది వృత్తరత్నాకరమతము. ఇందు బేసి పాదములు అభ్యంతివృత్తములు.

209. [1]యుక్కులఁ (ల. సా. సం. 2 - 23)

[పా. 1, 3. న, జ, జ, య. 7+ (తోదకము)
పా. 2, 4. జ, భ, స, జ, గ. 8+ (రుచిర)] 209

అందు మణివితానకాంతి యను పరస్థానార్ధ సమవృత్తము

రంగొ శుద్ధ వి - రాట్టు బేసుల
న్వంగతిన్సరులఁ - జాల్రథోద్ధత
న్రంగత్సార ధు - రంధరాభ్రమా
తంగ విన్మణి వి - తాన కాంతికిఁజా.

[పా. 1, 3. మ, స, జ, గ. 5+ (శుద్ధవిరాట్టు)
పా. 2, 4. ర, న, ర, వ. 6+ (రథోద్ధతము)] 210

అందు మనోహర మను పరస్థానార్ధ [సమ]వృత్తము

బేసిఁగవికాంతను - బేర్చియు నిం
పెసఁగ న్సరితోటక - వృత్తముతో
భాసిల్ల నొనర్చిన - భవ్యయశో
విసరాఢ్య మనోహర - వృత్తమగుఁజా.

[పా. 1, 3. త, జ, జ, వ. 7+ (కవికాంత)
పా. 2, 4. స, స, స, స. 8+ (తోటకము)] 211

అందు పుష్పితాగ్ర యను పరస్థానార్ధ సమవృత్తము

[1]పరఁగ వసమమందు - భద్రికాగ
ల్సరులఁ ప్రభాత యె - సంగుఁ బుష్పితాగ్రఁజా
హరికులమణి యంజ - నాత్మజాతా
శరనిధిలంఘన - శౌర్యసత్యసంధా!

[పా. 1, 3. న, న, ర, య. 8+ (భద్రిక)
పా. 2, 4. న, జ, జ, ర, గ. 7+ (ప్రభాతము)] 212

---

212. [1]పరంగ (ల. శి. వ్రాఁతప్రతి).

అందు భద్రవిరాట్టను పరస్థానార్ధ సమవృత్తము

తాఁజెందసమాన - తత్ప్రజగాప్తి
న్రాజిల్శుద్ధ వి - రాట్టుగంబు సర్లం
దేజోవిజితార్క - తేటగాఁగఁ
భ్రాజద్భద్ర వి - రాడ్విధంబు మించఁ.

[పా. 1, 3. త, జ, ర, గ. 6+
పా. 2, 4. మ, స, జ, గగ. 5+

శుద్ధవిరాట్టుగంబు = శుద్ధవిరాట్గణములమీఁద (మ, స, జ, గ.) ఒక గురువు.] 213

అందు అపరవక్త్ర యను పరస్థానార్ధ సమవృత్తము

అనఘ! యెసమ - మందు భద్రిక
న్జనఁబదమాలిని - సర్లయందు ని
ల్పనది యపర - వక్త్రవృత్తమా
నను చును సత్కవు - లంద్రు మారుతీ.

[పా. 1, 3. న, న, ర, వ. 6+ (భద్రిక)
పా. 2, 4. న, జ, జ, ర. .+ (పదమాలిని)] 214

వ. ఇవి పరస్థానార్ధ సమవృత్తములు. ఇఁక నందు క్రమంబున — 215

పరస్థాన విషమవృత్తములన్నవి

[లక్షణసార సంగ్రహము 2 : 37 - 40, 42 - 46]

క. క్షమ శరభక్రీడయు, శ్రీ
రమణ, రథగమన మనోహరమనియనెడు వృ
త్తములీత్రయంబు విదళిత
విమత! పరస్థాన విషమ వృత్తములయ్యెఁ. 216

అందు క్రమంబున శరభక్రీడ యను పరస్థాన విషమ వృత్తము

కృతిశా చంద్రశ్రీ ప్రథమమున - రెండింటి యందుఁ
జతుర్థాంఘ్రిఁ రాఁగా మభసయ య - చంవ్చల్లిగంబుఁ
జాతుర్యంబొప్పఁగ సువి - శాలరీతిఁ దృతీయాంఘ్రిరా
ప్రతిజ్ఞా వాక్పాలా ! వినుము శర - భక్రీడ యయ్యెఁ

[పా 1, 2, 4 య, మ, న, స, ర, గ 11+ (చంద్రశ్రీ)
పా 3 మ, భ, స, య, య, లగ 8+ (విశాల)] 217

అందు శ్రీరమణ మను పరస్థాన విషమ వృత్తము

రూపయి యాది - రుగ్మవతి రా
నాపయి దోదక - మంఘులమూఁటఁ
దీపితమైనను - ధీరులు మెచ్చఁ
శ్రీపతి సేవక ! - శ్రీరమణంబౌ

[పా 1 భ, మ, స, గ 5+ (రుగ్మవతి)
పా 2 3, 4 భ, భ, భ, గగ 6+ (దోదకము) 218

అందు రథగమనమనోహరమను పరస్థాన విషమవృత్తము

ప్రథనసరజగాప్తిఁ - బాటిలంగ నయ్యెఁ
ప్రథమ తృతీయ చతుర్థ - పాదముల్ జయోద్య
త్ప్రధనజజరయల్ ద్విపాదయుక్తిఁ జెందఁ
రథగమన మనోహ - రంబగుఁ సునీతి !

[పా 1 3 4 న, న, ర, జ, గగ 8+
పా 2 న, జ జ, ర, య 9+] 219

వ ఇవి పరస్థాన విషమ వృత్తములు ఇఁక నందు 220

సర్వపరస్థాన విషమవృత్తము లన్నవి

తే తనర వీణారచన, యుద్గతంబు, మధుర
యనఁగ, మణిదీపకయు నన, నమరు నాల్గు

పేర్లు గలిగిన వృత్తముల్ పృథులశౌర్య!
వినుము సర్వపరస్థాన విషమము లగు. 221

అందు క్రమంబున వీణారచన యను సర్వపరస్థాన విషమ వృత్తము

స్ఫారంబుగ నాదిఁ దయ - సాగురువుల్రా
నారెండవ యంఘ్రి తజన - భాస్తిగగంబై
భారంజిత మూఁట తజన - భల్ సగణము వీ
ణారచనకగు భనసజ - నల్గురువు తుదన్.

[పా. 1. త, య, స, స, గ. 8+
పా. 2. త, జ, న, భ, గగ. 9+
పా. 3. త, జ, న, భ, స. 9+
పా. 4. భ, న, స, జ, న, గ. 10+] 222

అందు ఉద్గత మను సర్వపరస్థాన విషమ వృత్తము

జగతి స్సజ - జ్జ గణంబు
నగణసజగ - ల్నవీనధీ
నాగభనజవగ - ణంబులతో
నొగి మంజుభాషిణిగ - నుద్గతంబగున్.

[పా. 1. స, జ, జ. 5+ (లఘ్వంతము)
పా. 2. న, స, జ, గ. 6+
పా. 3. భ, న, జ, వ. 7+
పా. 4. స, జ, స, జ, గ. 8+ (మంజుభాషిణి)] 223

అందు మధుర మను సర్వపరస్థాన విషమ వృత్తము

పరఁగఁగ మున్ను ప్ర - భాత వృత్తమయ్యెన్
స్థిరమతి మణి యుల్ల - సిల్లఁ బరాజితన్
స్మరరిపుసుత! మూఁటన్ - మాలినీ వృత్తరీతిన్
సరవిమధురన్ నసజ్జ - జ జంబుగమోఁదుదన్.

[పా 1 న, జ, జ, ర, గ 7+ (ప్రభాతము)
పా 2 న, న, ర, స, లగ 8+ (అపరాజితము)
పా 3 న, న, మ, య, య 8+ (మాలిని)
పా 4 న, స, జ, జ, గ 9+ (కల్పితము)] 224

అందు మణిదీపిక యను సర్వపరస్థాన విషమ వృత్తము

పరఁగు నాదిపదమున - భత్రయ సగణబంధుర మయిరా
గరిమను నననలును సజభల్ప - కారముగా ద్విపదమగుం
బొరిని మూఁడవ యంఘ్రి నభ్రస - మున్ననయుగముజోడును
దగునిదం
దరళ నాల్గవ పాదమొందుచుఁ - దానగున్మణి దీపికగా

[పా 1 న, భ, న, భ, న, భ, స 9+
పా 2 న, న, న, స, జ, భ, స 13+
పా 3 న, భ ర, స, న, స, న, స 11+
పా 4 న, భ, ర, స, జ, జ, గ 11+ (తరళము)] 225

వ ఇవి సర్వపరస్థాన విషమవృత్తములు

ఇది స్వస్థానార్ధసమ, స్వస్థానవిషమ, పరస్థానార్ధసమ, పరస్థానవిషమ, సర్వపరస్థానవిషమ వృత్తాధికారము మఱియు నందు, 226

ఉపరివృత్త లక్షణము

క ఇల నిరుపదియాఱక్షర
ములకెక్కుడ లిడెడి వర్ణములుగల చరణ
మ్ముల వృత్తములీ గతులన
నలువగు దరలలిత ఘననినదములు మొదలై 227

అందు క్రమంబున [౩౦ యగు] ఓం మహః అనే ఛందస్సున ౫౩ కో
౩ వే ౬౬౨ వదియగు దరమను ఉపరి వృత్తము

నసన, నలాను నన - ననలును భసలఁబె -
నఁగొనఁగ వసుగజ - నాగ విరమముల్

దనరిన దరమనఁ - దగు ధరదశరథ -
దశరథ తనయుఁబు - ధస్తుత నృహరీ!

[న, న, న, న, న, న, న, న, భ, స. 8+, 8+, 8+] 228

అందు ३౬ వదియగు విరాట్ఛందస్సున [1]లలిత మను ఉపరివృత్తము

మొదలను నెనిమిది గణ - ములు నవల నొక సగణ -
మును తుద నగణ ద్వయ - మును యగణమున్విం
గదిపి దశదిశ నిధులఁ - గలుగు యతుల నిడివర -
కవులు లలిత కందము - గ నిలిపినఁ గృష్ణా!

[న, న, న, న, న, న, న, న, స, న, న, య. 10+, 10+, 9+] 229

అందు ३౬ విరాట్ఛందస్సున ఘననినద మను ఉపరి వృత్తము

ననన జనజనములు - ననభసల్దళ విరమ -
ణమ్ము నవనిధి యతుల - నలువొప్పఁగవివరుల్
ఘననినదమనఁ గృతి న - గణిత సత్కవి వినుతి -
గల్గి చెలువలరు [1](నురు) - గతులందముగ హరీ!

[న, న, న, న, జ, న, జ, న, న, న, భ, స. 10+, 9+, 9+] 230

మఱియు నందు [३० వదియగు] మహాశ్ఛందస్సున భీమనగారు

లయగ్రాహి యను ఉపరి వృత్తము

[కవిజనాశ్రయము - వృత్త. 127]

ఇంబడరఁగా భజస - నంబులకడన్ భజస -
నంబులు భకారము నొ - దంబడి లయగ్రా
హింబరఁగఁ జెప్పఁగల - శం బిడినయట్ల యగ -
ణంబు కృతిమీఁద నమ - రుం బరహితార్థీ!

---

229. [1]సలితమను (తి).

230. [1]రుద్ర (అ. తి. వ్రాఁతప్రతి).

[భ, జ, స, న, భ, జ, స, న, భ, య 8+, 8+, 8+
ఇవి ప్రాసయతులు] 231

అందు ౩౪ వ భూర్భువః ఛందస్సున,

లయవిభాతి యను ఉపరి వృత్తము

[కవిజనాశ్రయము - వృత్త 128]
ననననసనంబులును - ననననసగంబులును -
నెసఁగఁగ్గృతి పాదముల - రసికతను జెప్పఁగా,
గుసుమశరవత్సుభగ ! - యసదృశగుణా ! వినుత -
రస ! లయవిభాతి యని - రసమసుకవీంద్రుల్

[న, స, న, న, స, న, న, స, న, న, స, గ 9+, 9+, 9+
ఇవి ప్రాసయతులు] 232

అందు ౩౪ వ భూర్భువశ్ఛందస్సున,

త్రిభంగి యను ఉపరి వృత్తము

[కవిజనాశ్రయము - వృత్త 129]
ననలును ననలును - ననలును ససభమ - లును
సగయుక్తములైనఁ గా మృదువైనఁ గా బ్రస్తుతమైనఁ గా
వనరుహభవ నిభ ! - మనమలరఁ ద్రిభం - గిని
జెప్పఁ గా వడిదప్పఁ గా బ్రాసము లొప్పఁ గా*

[న, న, న, న, న, న, స, స, భ, మ, స, గ 8+, 8+ ఇవి ప్రాస యతులు 23-27-32 అక్షరములపై అంత్యానుప్రాసము] 233

---

233 *కవిజనాశ్రయము మొదలుకొని యెల్లఛందములందును 37 అక్షరములుగల లయహారి వృత్తలక్షణము చెప్పఁబడియున్నది. లక్షణశిరోమణి దానిని సంగ్రహింపకుండుటకు కారణము దురూహము. శిరోమణికారుని మతమున 36 ఛందస్సులే కలవు. 37 వ దగు లయహారి నతఁ డుపేక్షించెనేమో !

అందు ఉపరి వృత్తమను దండకము

[కవిజనాశ్రయము - వృత్త. 131]

అమరఁగ ననహంబులం దాదిగా నొందెఁ, [1]గాదేవి యాదిన్ దకారంబుగా నొందె, లోనన్ దకారంబు లిమ్మైఁ గకారావసానంబు గాఁ జెప్పినన్, దండకంబండ్రు దీనిం గవీంద్రుల్. అన్నారు.

[తొలుత వరుసగా న, న, హ గణములు, తర్వాత నిచ్చవచ్చినన్ని తగణములు, తుద గురువు నిల్పిన దండక వృత్తమగును. మొదట తగణములనుంచి, తుద గురువు నిల్పిన దానిని తగణ దండక మందురు.] 234

వ. మఱియు నీ యుపరివృత్తమ్ములందు దండకమను వృత్తమ్ములు దశవిధ ములై యుండు; నవి యెయ్యవియంటేని వివరించెద నందు: చండవృష్టి యను దండకమ్మును, శంఖమను దండకంబును యగణ దండకంబును, తగణ దండకంబును, అర్ణమను దండకంబును, అర్ణవమను దండకం బును, వ్యాళమను దండకంబును, జీమూతమను దండకంబున, లీలాకర మను దండకంబును, ఉద్దామమను దండకంబును, నిట్లు దండకమ్ములు దశవిధములై సిద్ధమ్ముగా ప్రసిద్ధమ్ములై కబ్బమ్ములందు నొందు; నందుఁ గ్రమంబున ౨౭ అక్షరమ్ములు మొదలుగా నొక్కొక్క గణంబు నెక్కువగా నెక్కుచు తత్పర్యాయమ్మునం గలుగు దండకమ్ములందు మొదలి, 235

చండవృష్టి యను దండకము

మొదలను నగణ ద్వయంబావలన్
రేఫలేడొందినన్ జండ[1]వృష్టిం (ద)గున్ శ్రీహరీ!

[న - న - 7 రగణములు.] 236

---

234. [1]కాదేని నాదిన్. (క. జ. ఆ.)

236. [1]వృష్టంబగున్. (అ. శి. వ్రాఁత ప్రతి)

అందు అర్ణమను దండకము

మొదలను నగణ ద్వయం బావల (నేఫలందెన్మిదో
నర్ణమన్దండకాఖ్యందగుణా.

[న - న - 8 రగణములు.] 237

అందు అర్ణవమను దండకము

మొదలను నగణ ద్వయం బావలణా రేఫలం దొమ్మిదో
నర్ణవాఖ్యందగుణా దండకంబుల్ చెలంగుణా హరీ!

[న - న - 9 రగణములు.] 238

అందు వ్యాళమను దండకము

మొదలను నగణ ద్వయం బావల (నేఫలొప్పంబదై
వ్యాళమన్దండకాఖ్య (నమానాథ శ్రీగోపికావల్లభా.

[న - న - 10 రగణములు.] 239

అందు జీమూతమను దండకము

మొదలను నగణ ద్వయం బందు రేఫల్ పదొక్కొంటి
జీమూత మన్దండకం బొప్పు నిప్పాట లోకైకవీరా! క్రమంబైహరీ!

[న - న - 11 రగణములు.] 240

అందు లీలాకరంబను దండకము

మొదలను నగణద్వయం బందుఁ బం(డెండురేఫల్
క్రమంబైన లీలాకరాఖ్యన్దగుణా దండకంబం(డ్రు
వైకుంఠ ధామా! రమా వల్లభా!

[న - న - 12 రగణములు.] 241

అందు ఉద్దామమను దండకము

మొదలను నగణద్వయం బందుఁ బద్మూరు రేఫల్
గ్రమంబైన నుద్దామనామంబుదా దండకంబయ్యె నో
పుండరీకాయతాక్షా! క్షమాభూసమా!

[న - న - 13 రగణములు.] 242

అందు శంఖమను దండకము

మొదలను నగణద్వయం బందుఁ బద్నాల్గు రేఫల్
క్రమంబొప్పఁగాఁ జెప్పిన న్శంఖమన్దండకం
బండజారాతిపర్యంక పంకేరుహాక్షా నమస్తే హరీ!

[న - న - 14 రగణములు.] 243

అందు యగణ దండకము

మొదలను నగణద్వయంబంటి యాజంట రేఫల్
క్రమం బొప్పనేళాది యొక్కొక్క పాదంబునన్ దగ్గణంబందు
నొక్కొక్క పెక్కింపఁగాఁ జండ వృష్ట్యాది యౌ దండకంబుల్
చెలంగు, న్గవుల్ వీనియొక్కొక్కటిన్మాని, నూఱున్నటి
న్వేయునుం జెప్పఁగా నొప్పు నొక్కొక్క పాదానఁగాదేని
నాల్గేసి పాదమ్ములన్నేర్పుగాఁ గూర్పఁగా వచ్చు, నీరీతి
నద్వంద్వమాదిన్ [[1]వినిర్మించి యాపై] యకారమ్ములన్
బొందుగా నొందు నందమ్ముగా నొందఁగావించి యే
ళాదిగా మున్నుగావించు చందమ్మున న్పాద మం
దొక్క పెక్కించి యీరీతి నేకోనమైనట్టి నూఱు న్సహ
స్రాఖ్య సంఖ్యం దగం జేయఁగా నొప్పు నొక్కొక్క
పాదానఁగాదేని నాల్గేసి పాదమ్ములన్ దండకంబుల్ క్రమంబై

244. [1]గురిద్వాపలందున్. (అ. శి. వ్రాఁతప్రతి)

భువిఁ జండ వృష్ట్యాది నామంబులంజేసి యానేర్పుగా
గూర్పఁగా వచ్చు, నింకన్ హరీ; యాదిన ద్వంద్వముల్ లేక
యందున్ తకారాదిగాఁ దద్గణంబుల్ ఘనం బొప్పఁగా నిల్పితా
స్వేచ్ఛగా గాంత మందుం దగం జెందఁ బొందింపఁగా వచ్చు;
వింకొక్కటౌ దండకంబున్ మహిన్; దగుహరి ననహమ్ములం
బాది యందొందఁ గీలించి యామీఁద నైనైన్న నిచ్చా
గతిన్ గబ్బమందున్ తకారమ్ములంతంతకున్ దండకాం
తంబునన్ గాంతమై యుండఁగా నిట్లుగావింపఁగా వచ్చు
నో పచ్చ²రాచిల్క తేజీవజీరుం దగం గన్న యాలచ్చితో
ముచ్చటన్ గొన్న యో యచ్యుతా పాహిమాం పాహిమాం
పాహి లోకేశ సర్వాపరాధాన్ క్షమస్వాఖిలేశా జగద్వం
ద్య గోపాలకృష్ణా నమస్తే నమస్తే నమః. 244

వ. ఇది ఉపరి వృత్తాధికారము. ఇఁక నందు 245

గురులఘు పరిమాణసంజ్ఞ

క. గురు లఘు పరిమాణములవి
ధరనంగుళమెద్దియెంత దగునిడ మణియున్
గురువమరు విదియ చందురు
కరణి న్లఘు వమరు నంబకముగతిఁ గృష్ణా! 246

ఇఁక నందు షట్ప్రత్యయ లక్షణము

తే. అరయఁ బ్రస్తారము దిష్టమధ్వవృత్త
సంఖ్య [నష్ట] లగక్రియా చక్రమనెడి
యాఖ్యలవి యాఱు షట్ప్రత్యయములనంగ
వెలయఁ గవులివి తెలియఁగా వలయుఁ గృష్ణ! 247

---

244. ²రాజిల్క. (ల. శి. వ్రాఁతప్రతి)

అందు క్రమంబునఁ బ్రస్తారప్రత్యయ లక్షణము

సీ. అరయఁగా గురువ్రాలు నడ్డచాలుగ నొడ్డి
నిడు చాలు లాక్రింద నిలుపవలయు
నెట్లన్నఁ దగ మొదలింటి యాగురు వాది
నొక్కొక్క గురు లఘు వొనరఁబెనఁచి
యవని రెండవ చాలునందు రెండేసి గు
రువులును రెండులఘువులు మూఁట
నారెట్టి నాల్గేసి యమరికగాఁజేర్చి
యీరెట్టి [నాల్గిట] నెనిమిదేసి

తే. వ్రాయ నిటువలెనిడు చాల వరుసలన్ని
సర్వలఘ్వంతమైనఁ బ్రస్తారమగును
ఎన్ని ఛందమ్ములకు గురులన్నియొడ్డి
ప్రస్తరించిన గోపాల బాలకృష్ణ! 248

[ఒక ఛందమున నేయే వృత్తములు పుట్టునో విస్తరించి చెప్పుట ప్రస్తారము. ప్రస్తారమునకు రెండు పద్ధతులు గలవు.

మొదటిపద్ధతి పై సీసమున వివరింపఁబడినది.

ఎన్నవ ఛందమునకుఁ బ్రస్తార మడుగుదురో, యన్నిగురువుల నడ్డముగా, వరుసగా వ్రాయవలెను. నిలువుగా మొదటి గురువుక్రింద నొక లఘువు, నట్లే దానిక్రింద నొక గురువు, ఒక లఘు వను క్రమమున వ్రాయవలెను. రెండవ నిలువుచాలున రెండేసి గురువులు, దానిక్రింద రెండేసి లఘువులను క్రమముననను, మూఁడవ నిలువుచాలున దానికి రెట్టింపు అనఁగా నాలుగేసి గురువులు, నాలుగేసి లఘువులను క్రమముననను, నాలుగవ నిలువుచాలున దానికి రెట్టింపు అనఁగా ఎనిమిదేసి గురువులు, ఎనిమిదేసి లఘువులను క్రమముననను, నిట్లే తరువాతి యడ్డచాలులోని గురువులక్రింద గురులఘువులు రెట్టింపుగ తుది యడ్డచాలు సర్వలఘ్వంతమగువఱకు ననఁగా నన్నియు లఘువులగునంత వఱకు నిలిపినఁ బ్రస్తారమగును.

ఉదా 4-వ ఛందమునకుఁ బ్రస్తారము —

U	U	U	U
I	U	U	U
U	I	U	U
I	I	U	U
U	U	I	U
I	U	I	U
U	I	I	U
I	I	I	U
U	U	U	I
I	U	U	I
U	I	U	I
I	I	U	I
U	U	I	I
I	U	I	I
U	I	I	I
I	I	I	I

[*అనంతనగారు, ఛందోదర్పణము 3 - 66]

క చాలఁగ సర్వగురువులిడి
లాలితముగ గురువుక్రింద లఘువు వలపటన్
ఓలి సమంబై దాపలి
వ్రాలకు మఱి గురువులిడినఁ బ్రస్తారమగున్ [1] అన్నారు 249

మఱియును వృత్తరత్నాకరమున కేదారభట్టాచార్యులు.

[అధ్యా 6 శ్లో 2, 3]

---

249 *భీమనగారు (తి). [1] వ్రాలను గురువులను నిలుపఁ బ్రస్తారమగున్. (ఛం ద.)

శ్లో. పాదేసర్వగురా వాద్యాల్లఘుంన్యస్య గురోరధః
యథోపరి తథాశేషం భూయః కుర్యా దముం విధిమ్.
ఊనే దద్యాద్గురూ నేవ యావ త్సర్వలఘుర్భవేత్
ప్రస్తారోఽయం సమాఖ్యాత శ్ఛందోవిచితివేదిభిః. అన్నారు. 250

[ఎన్నవఛందమునకుఁ బ్రస్తారమువలయునో యన్నిగురువులు వరుసగాఁ బెట్టుకొని, యావరుసలో మొదటిగురువుక్రింద లఘువువ్రాసి, దానివలపటఁ బైవరుసలో నున్నవానినే — యనఁగా దానిప్రక్కనున్న గురువులక్రింద గురువులే నిల్పుకొనఁగా రెండుబంతు లేర్పడును. ఆ రెండవవరుసలో మొదటిగురువు ఎద్దియో దానిక్రిందఁ దిరుగ లఘువుంబెట్టికొని, వలపల నున్న గురువులక్రింద గురువులంబెట్టి, దాపలనున్న లఘువుక్రింద గురువు వలయు. ఇట్లేర్పఱచుకొని యేవరుసలోనైనను, మొదటిగురువుక్రింద లఘువుపెట్టుకొని వలపలఁ బైవరుసలోనున్నవానికి సమముగా గురువు క్రింద గురువును, లఘువుక్రింద లఘువునుబెట్టుకొని దాపలనున్న లఘువులక్రింద గురువులు పెట్టుకొనవలయును. ఈ ప్రకారము సర్వము లఘువులగువఱకును వ్రాయవలయును. ఇది ప్రస్తారమున 2 వ పద్ధతి.]

వ. ఇది ప్రస్తార ప్రత్యయము. ఇఁక నందు 251

ఉద్దిష్టప్రత్యయము

సీ. ఏవృత్త మడిగిన నావృత్త చరణంబు
నొక్కటఁ గలిగిన యక్కరములు
నడ్డచాలుగ నొడ్డి యందుఁ గ్రమ్మఱఁ ద ద
క్షరముల గురులఘు ల్పంఘటించి
గురులఘువుల యెడుగులు నొక్కటాదిగా
మితిరెండు నాల్గునెన్మిది పదాఱు
నలర ముప్పదిరెండు నఱువదినాల్గు నూ
టిరువదెన్మిది యిట్టి కరణి రెట్టి
తే. లెక్కలిడి యందు గురువ్రాలలెక్కలుడిపి
లఘువు క్రిందివి యా లెక్కలకును నొక్క

[1](పె)క్క నుద్దిష్టమిది సర్వవృత్తములకు
నిట్టిదియె సంజ్ఞ దేవకిపట్టి కృష్ణ! 252

[ఉద్దిష్టమనఁగా — ఈ గణములు గల వృత్త మేఛందములో నెన్నవది యని యడుగఁగాఁ జెప్పెడువిధము. ఆ వృత్తగణములందలి గురులఘువుల వరుసగా వ్రాసికొని, వానిక్రింద ఒకటిమొదలుకొని లెక్క లినుమడించి వ్రాసి, వానిలో లఘువులక్రింద లెక్కలన్నిటిని మాత్రము కలయఁ గూడి, యా సంఖ్యతో నొక్కటి కలిపిన, నెన్నియగునో యయ్యది యన్నవ వృత్తమగును; గురులఘువు లెన్నియుచ్చిరో యన్నవ ఛందమగును.

ఉదా॥ I U U I U U — ఇది యెన్నవఛందమున నెన్నవవృత్తము

I U U I U U } లఘువులక్రింద సంఖ్యలు 1 + 8 = 9 దానితోఁ
1, 2, 4, 8, 16, 32 } ఒకటి కూడఁగా 9 + 1 = 10 వృత్తము.

గురు లఘువు లాఱుండుటచే నీవృత్తము 6-వ ఛందమున 10-వ వృత్త మనవలెను. (తె. ఛం. కి. 1962. పుట 370-371).]

ఇఁక నందు అధ్వప్రత్యయ లక్షణము

సీ. ఎన్నిఛందంబుల కన్ని వర్ణాంగుళ
ద్విగుణంబు నొక్కటి దిగిచి నిలిపి
నది పరిణాహమై యలరుఁ దదుద్భవ
వృత్తాంగుళమ్ముల నినుమడించి
యొక్కటి దివియఁగాఁ దక్కిన తత్సంఖ్య
తిలకింప నదియదా దీర్ఘ మట్టి
పరిణాహమున దీర్ఘపదము గుణింపఁగా
వచ్చు లబ్ధం బది వరుసతోన

తే. వెడలుపు నిడుపు వృత్తనివేశనంబు
లలిత ప్రస్తార మార్గాంగుళములసంఖ్య

252. [1]లెక్క. (ల. శి. వ్రాఁత ప్రతి).

తేటపడు సిద్ధమార్గంబు ధీరమతులు
తెలియనిది యధ్వయోగమై వెలయుఁగృష్ణ! 253

[*అనంతనగారు. ఛందోదర్పణము. 3-76]

క. తిరముగ ఛందోఽక్షరములు
నరుతరముగ వృత్తసంఖ్యయును ద్విగుణములై
పొరి నొక్కఁడు దొలఁగినచోఁ
బరిశిష్టాంగుళము లధ్వభాగము [1]హనుమా! 254

వృత్తరత్నాకరమున కేదారభట్టాచార్యులు [అధ్యా. 6. శ్లో. 9.]

శ్లో. సంఖ్యైవ ద్విగుణైకోనా సద్భిరధ్వా ప్రకీర్తితః
వృత్తస్యాంగుళికీ వ్యాప్తి రధః కుర్యా త్తథాంగుళిమ్. 255

వ. అన్నారు. సంఖ్యాన ప్రమాణంచేత లబ్ధమయినసంఖ్య ద్విగుణించిన లెక్కలో ఒకటి దివిచిన నది యధ్వ[1]సంఖ్య. వృత్తాక్షరముల తదంతరాళ మొక్కొక్క యంగుళమున్ను కూడ కూడిన నందు ఒక్కటి తీసి వేయఁగా వృత్తాక్షరాంగుళ ద్విగుణమగును. ఇది అధ్వయోగ ప్రత్యయము. ఇఁక నందు, 256

[అధ్వమనఁగా నిన్నవఛందము ప్రస్తరించుట కెన్నియంగుళముల పొడవు వెడల్పు గల భూమి కావలె నని యడిగినఁ జెప్పెడివిధము. అడిగిన ఛందోక్షర సంఖ్యను రెట్టించి యొకటి తీసివేయఁగా నెంతయైనదో యన్ని యంగుళముల వెడల్పును, ఆ ఛందమునందు జనించు వృత్తసంఖ్యను రెట్టించి యొకటి తీసివేయఁగా వచ్చినన్ని యంగుళముల పొడవునుగల భూమి తచ్ఛందఃప్రస్తారమునకుఁ గావలయునని చెప్పవలెను.

---

254. *'చిత్రకవి పెద్దనగారు' అని ఆ. శి. వ్రాఁతప్రతి.

[1]భాగముపేంద్రా: (ఛం. ద.) "హనుమ" అనునది చిత్రకవిపెద్దన లక్షణసారసంగ్రహమందలి సంబోధనము. ఇట "ఉపేంద్ర" కు బదులు "హనుమ" అనునది పొత్తపికవి కల్పితమేమో!

256. [1]సంజ్ఞ. (ఆ. శి. వ్రాఁతప్రతి).

ఉదా 4 వ ఛందము ప్రస్తరింప నెంత భూమి కావలెను ?

ఛందస్సంఖ్య 4 X 2 = 8 - 1 = 7 అం వెడల్పు

వృత్తసంఖ్య 16 X 2 = 32 - 1 = 31 అం పొడవు

(తె ఛం రీ 1962 పుట 376)]

వృత్తసంఖ్యాప్రత్యయ లక్షణము

సీ. సరవి నిర్వదియాఱు ఛందాలలోఁ దన
కిష్టమౌ ఛందాన కిందుకెన్ని
వృత్తము లిపుడు తెల్విడి చేయుమాయని
యడిగినఁ దొడిఁబడ కపుడె కడఁగి
[1]ఇరువదాఱనఁ గల్గు నిట్టి ఛందముల దా
రడిగిన ఛందమెయ్యదియొ యన్ని
గురువక్కరము లిడికొని యొండురెండు నా
లుగునెన్మిది పదాఱు జగతినిటుల
తే. నొక్కటాదిగ రెట్టించి లెక్కలిడియు
[2]నందు రెట్టైనఁ దుదగుర్వు క్రిందలెక్క
నినుమడించిన లబ్ధంబు వృత్తసంఖ్య
యనెడు ప్రత్యయ మవధారు[3] వినుతకృష్ణ ! 257

[వృత్తసంఖ్య యనఁగా ఇన్నవ ఛందమున ఎన్నివృత్తములుపుట్టె నని యడుగఁగా సరిచెప్పెడి విధము ఎన్నవ ఛందమడుగుచున్నారో యన్ని గురువులు వరుసగా నిలిపి వానిక్రింద నొకటి మొదలుగా రెట్టించుచు వ్రాసి తుది గురువుక్రింది లెక్కను రెట్టింపఁగా నెన్నియగునో యన్నివృత్తము లాఛందమునఁ బుట్టినవని చెప్పవలెను

ఉదా 6 వ ఛందమునఁ బుట్టిన వృత్తము లెన్ని ?

U U U U U U

1 2 4 8 16 32 X 2 = 64 వృత్తములు

257 [1]ఇరువదాఱును (తి), [2]నందు రెంటైన (తి), [3]వినుఁడు (తి)

ఆంగ్ల గణితపద్ధతిని దీనిఁ గనుఁగొనుట కీ క్రింది సులభమార్గ మొకటి గలదు మొదటి ఛందములో 2 వృత్తములు పుట్టును రెండవ ఛందము నుండి యెన్ని ఛందములకుఁ గావలయునో యన్నిసార్లు రెంటిని గుణిం పఁగా నెంతవచ్చునో యన్నివృత్తములని చెప్పవలెను

ఉదా 6-వ ఛందములోఁ బుట్టెడు వృత్తముల సంఖ్య —

2 X 2 X 2 X 2 X 2 X 2 (= 2^6) = 64

ఇట్లే 26-వ ఛందములోఁ బుట్టెడు వృత్తముల సంఖ్య - 2^{26}

(రెంటికి 26-వ ఘాతము) = 67108864

తె ఛం కీ 1962 పుట 371]

సీ. అవధరింపుము[1] యిర్వదాఱు ఛందములలో
నిష్టమౌ ఛందాన నింతవఱకు
మొదటి ఛందము వృత్తములు రెండు మొదలుగా
నన్నియుందుల కెన్నియయ్యెననిన
అడిగిన ఛందాన నామీఁది ఛందంబు
వృత్తసంఖ్యను రెండు వీడఁదిగిచి
మిగిలిన విన్నని తగనొప్పఁగాఁ జెప్పు
కాదేని యొఁక నొక క్రమము గలదు

తే. అడిగి నందలి వృత్త సంఖ్యలును వ్రాసి
యవియు రెట్టించి మునుపటియట్ల రెండు
దిగిచి నిలిచిన నిన్నని తేటసేయ
మహినదియె వృత్తసంఖ్యాక్రమమ్ముకృష్ణ !

వ మఱియును, 259

క [1]కడపటి వృత్తంబుల యను
మడిలోపలఁ బ్రథమ వృత్తమండలిఁ దీర్పఁ గా

---

258 [1]అవధరింపుము నిర్వదాఱు (అ శి వ్రాఁతప్రతి)

260 [1]వృత్తము రెట్టినం, మడిలోన ప్రథమవృత్తమందలి దింపఁగా, (అ శి. వ్రాఁతప్రతి)

వడి నిష్టచ్ఛందంబులఁ
బొడమిన వృత్తముల వెరసు [1]పొందుపగుఁ గృష్ణా! 260

[మొదటి ఛందము మొదలుకొని యిరువదాఱు ఛందములలోఁగోరిన ఛందమునకు ఎన్నివృత్తములని యడిగిన సరిజెప్పెడివిధము వృత్తసంఖ్య ఎన్నవఛంద మడుగుదురో యా ఛందమునఁబుట్టిన వృత్తసంఖ్య నిరుమడించి యా వచ్చిన సంఖ్యలో రెండు దీసివేయఁగా నెంత లెక్క యేర్పడునో యన్నివృత్తములు పుట్టెనని చెప్పవలెను

ఉదా మొదటి ఛందమునుండి యాఱవ ఛందమునకుఁ బుట్టిన వృత్తముల మొత్తమెంత ?

6-వ ఛందమునఁ బుట్టిన వృత్తసంఖ్య - $2^6 = 64$ దీనిని రెట్టింపఁగా $64 \times 2 = 128$ అగును అందు రెండు దీసివేయఁగా $128 - 2 = 126$ అగును

ఛందము లిరువదాఱు మాత్రమే గ్రహింపఁబడును ఇది ఉక్తాదిజ వృత్తసంఖ్య

మొదటి ఛందమునుండి 26 వఱకుఁగల ఛందములలోఁ బుట్టిన సర్వసమ వృత్తసంఖ్య మొత్తము ఉక్తాదిజ వృత్తసంఖ్య యందురు

ఆ సంఖ్య = 13,42,17,726 — తె ఛం రీ పుట ౧72]

ఇఁక నందు నష్టలబ్ధి ప్రత్యయ లక్షణము

సీ ఈఛందమందున నెన్నవయది గల్గు
శిష్టవృత్తం బది నష్టమెందె
[నా] వృత్తమెటులుండు నదియు నెప్పటి యట్లు
నుద్ధరింపుమటన్న, నుర్వివార
లడిగిన వృత్తంబునది బేసియైనచో
నొక్కటి కలిపి యా లెక్కనగము

---

260 [1] బొల్పగుశౌరి (తి).

చేయుచు గురువునుంచి సరియే నర్థించి
లఘువు నిల్పుచు నిట్టులనె మతెన్ని

తే. లెక్క లొక్కటి పర్యంత మక్కజముగ
వ్రాసి యటుమీఁద నావృత్తవర్ణసంఖ్య
లెన్ని యన్నియు గురుసంజ్ఞలేర్చి నిల్పి
నదియె నష్టలబ్ధియను ప్రత్యయము కృష్ణ! 261

[నష్టలబ్ధి ప్రత్యయమనఁగా ఇన్నవ ఛందమున ఇన్నవ వృత్తమునకే యే గణంబులని యడుగఁగాఁ జెప్పెడివిధము. ఎన్నవ వృత్తమడిగెదరో యా లెక్క నర్థింపవలయును. సరిసంఖ్య నర్థించుచో లఘువును, బేసిగా నుండిన నొకటి గూడికొని యర్థించి గురువును వ్రాసికొనునది. ఎన్నవ ఛందములోని వృత్తమడుగఁబడునో యన్ని యగునట్లు గురులఘువులు వ్రాసి యవి గణములుచేసి (త్రికములుగా విభజించి) చెప్పవలయును.

ఉదా: 6-వ ఛందమునఁ బుట్టిన 10-వ వృత్తమునకు గణములేవి?

2 | 10
5 — I (ల)
1
2 | 6
3 — U (గ)
1
2 | 4
2 | 2 — U (గ)
1 — I (ల)
1
2 | 2
1 — U (గ)

ఆఱవ ఛందములోని వృత్తమున కా అక్షరము లుండునుగాన నందలి పది యవ వృత్తము లక్షణము (గణములు)

{ I U U , I U U }
{ య య }

ఈరీతిగా నుండును. ప్రస్తరించి సరి చూచుకొనునది.

1
2 | 2
1— U (గ) —తె ఛం రీ పుట 370]

అందు లగక్రియా చక్రప్రత్యయ లక్షణము

సీ. అతినైపుణీ విచిత్ర మవధాన మవధారు,
చక్రి! లగక్రియా చక్రమార్గ
మర్ధమేరువు మేరువనఁ గల్గుచక్రంబు
లాది నొక్కటిఁ బెట్టియందుఁ గ్రింద
రెట్టించి లెక్కలు రెండు నాల్గెన్మిది
పదియాఱిటుల నిడి పంక్తి (నిడుపు
టిండ్లను) ద్విగుణంబులెల్ల నొక్కటిచేసి
నిలిచిన యొద్ది పంక్తులు లిఖించి

తే. మొదలినిడి పంక్తితుదలెక్క కధికమైన
నిలిచి కడమకుఁ బైపంక్తిఁ గలుగు కుఱుచ
లెక్క లినుమడు లిడిమఱిలెక్క మునుప
టట్ల నొక్కటి తిగిచివ్రాయఁగను గృష్ణ 262

సీ. క్రమముతోఁ జక్రాదిఁ గల యడ్డపంక్తిలో
సర్వ [1]గురుల వృత్తసంజ్ఞ గలవి
యాక్రిందియోలియం దమరిన లెక్క న
లరిన వృత్తము లొక్కలఘువు గలవి
యా [వెన్కచాలి]లో నందిన వృత్తము
లవియె రెండేసి లఘువులు గలవి
యా నాలుగవ వీధియందుండు వృత్తము
లవియ మూఁడేసి లఘువులు గలవి

---

263. [1]గురువుల వృత్త (అ. శి. వ్రా-తప్రతి).

తే. ఇటులఁ గల పంక్తులన్నిటి కిట్టి కరణి
సంజ్ఞ తుదపంక్తి వృత్తముల్ సర్వలఘువు
లవి లగక్రియాప్రక్రియ యనఁగఁ బరఁగు
ప్రత్యయములీల బాలగోపాలకృష్ణ! 263

[ఇన్నవ ఛందమునందు ఒకలఘువాదిగాను ఎన్నేసి లఘువుల వృత్తములు ఎన్నవ యెన్నవయని యడిగిన తెలుపునట్టి చక్రము లగక్రియా చక్ర ప్రత్యయము.

ఈ చక్రము నిర్మించు పద్ధతి :

అడిగిన ఛందము వృత్తసంఖ్య నిర్ణయించుకొని ముందుగా నొకయిల్లు వ్రాసి యాయింట నొకటి (సంఖ్య)నుంచి దానిక్రింద నిలువుగా నిల్లువ్రాసి యందుఁ బైసంఖ్యను రెట్టించివచ్చిన యంకెను (రెండు) నిలిపి, యా రెండవయింటి కడ్డముగా నిండ్లు వ్రాసికొంచు నందు ఆ చాలులోని మొదటియింటిలోని యంకెను (రెండు) ఇనుమడించుచు నొక్కొటి త్రోసి మిగిలిన లెక్కను సారెసారెకు వేయుచుండవలెను. ఆ ఛందములోని వృత్తసంఖ్య కా లెక్క మించునేని మానవలెను. మఱల నిలువునఁ గ్రింది యింటఁ బైలెక్కను రెట్టించివచ్చిన సంఖ్యనుపెట్టి యడ్డముగానున్న యిండ్లలో దానిని రెట్టించుచు నొక్కటొక్కటి తీసివైచి మిగిలిన లెక్కను మునుపటివలె వ్రాయుచు, వృత్తసంఖ్యకు మించునేని యడిమాని పైచాలులో రెండవయిల్లుమొదలుకొని యున్నవానిలోని లెక్క నొక్కొక్కటిని రెట్టించి తొలుత వ్రాసి తరువాత రెట్టించి యొకటితీసి వ్రాయవలయు. ఆ లెక్క వృత్తసంఖ్య కెక్కువ యగునపుడు విడిచిపెట్టవలయు. పై చాలు లోని యంకెలలో దేనినైనను దొలుత నినుమడించునపు డెంతవచ్చునో యట్లే వ్రాయుచు నటనుండి మఱల ఆయంకెల నెన్నిమాఱులు రెట్టించినను ఒక్కటొక్కటి తీసివేసి మిగిలినలెక్క వ్రాయవలెను. పై చాలులోని యంకెలన్ని రెట్టించినమీఁదట నా క్రిందటి చాలులోని యంకెల మునుపటి యట్లే గుణించి లెక్క దానిక్రింది చాలున నిలుపునది. ఎన్నవఛంద ముడుగుదురో యా ఛందస్సంఖ్యకన్న నొకటి యెక్కువ యిండ్లునిలువున నుండును. ఇందొకయింట వచ్చిన యంకె మఱల నెందును రాదు.

ఈ చక్రమున మొదటిబంతిది సర్వగురు వృత్తము. రెండవబంతి యిండ్లలోనివి యొంటిలఘు వృత్తములు. మూఁడవచాలుననున్నవి రెండేసి లఘువుల వృత్తములు. నాల్గవచాలుననున్నవి మూఁడేసి లఘువుల వృత్తములు. ఇట్లే తక్కినవి. కడబంతిలోనిది సర్వలఘు వృత్తము.

1	—సర్వగురువృత్తము (1)									
2	3	5	9	17	—ఒంటిలఘువుగల వృత్తములు (5)					
4	7	13	25	6	11	21	10	19	18	—రెండేసిలఘువులవి (10)
8	15	29	14	27	26	12	23	22	20	—మూఁడేసిలఘువులవి (10)
16	31	30	28	24	—నాల్గేసి లఘువులవి (5)					
32	—సర్వలఘువృత్తము (1)									

లగక్రియాప్రత్యయములో మేరువు, అర్ధమేరువు, శకటమేరువు అని మూఁడురకముల చక్రములను శిరోమణికారుఁడు పేర్కొనెను. కాని యొక్క లక్షణమునే చెప్పెను. ఆ చెప్పిన లక్షణము శకటమేరువునకు సంబంధించినది. అప్పకవి దీనినే శకటచక్రమని పేర్కొన్నాఁడు. శిరోమణి కారుఁడు వివరింపని మేరుచక్ర నిర్మాణపద్ధతి అప్పకవీయమునఁ గలదు.

మేరుచక్రము వేయుపద్ధతి :

మొదలనడ్డవీథిగా రెండిండ్లువ్రాసి యాక్రింద 3 ఇండ్లు అడ్డముగా నేర్పఱచి యాక్రింద 4 ఇండ్లు ఈవిధముగా నొక్కొక్క యిల్లధికముగాఁ గ్రిందఁ గ్రింద వ్రాయవలెను. మొదటిబంతి మొదటిఛందమును దెల్పును. రెండవ బంతి రెండవఛందమును దెల్పును. ఇట్లే యిరువదాఱుబంతు లిరువదాఱు ఛందములకని యెఱుంగునది. ఏఛందమున కడుగుదురో యా ఛంద స్సంఖ్యకు నొకటి యెక్కువయగు నిండ్లు ఆ ఛందమును దెలుపు బంతిలో నుండును. ఉభయపార్శ్వములందలి కడపటియిండ్లు రెంటియందును ప్రతిచాలున ఒకటి సంఖ్య వ్రాయవలెను. అట్లు వ్రాయఁగా మొదటి వరుసలోఁగల రెండిండ్లలో ఒక్కట్లసంఖ్య లుండును. రెండవవరుసలోఁ

గడ యిండ్లలో నొక్కొట్లు సంఖ్యయుండును. తరువాత మొదటివరుసలో రెండిండ్లలోని సంఖ్యలఁగూడిన మొత్తమును రెండవవరుసలో రెండవ యింట వ్రాయవలెను. తరువాత మూఁడవ వరుసలో నీవలావలఁగడ యిండ్లలో నొక్కొక్కట్లు సంఖ్యలు వ్రాసి, రెండవ వరుసలోని మొదటి రెండిండ్ల సంఖ్యలఁగూడిన మొత్తమును, రెండు మూఁడిండ్ల సంఖ్యలఁ గూడిన మొత్తమును మూఁడవ వరుసలోని రెండవ మూఁడవ యిండ్లలో వ్రాయవలెను. ఇట్లే క్రిందివరుసలలోఁ బైవరుసలలోని రెండేసి సంఖ్యలఁ గూడఁగా వచ్చిన మొత్తమును వరుసగా నిలుపవలయును. ఈ మేరు చక్రమందుఁ బ్రతి వరుసలో మొదటి యిండ్లనున్న యొక్కటొక్కటి సర్వగురు వృత్తములు; తుది యిండ్లనున్న యొక్కొక్కటి సర్వలఘు వృత్తములు. రెండవయిండ్ల నెన్నియుండిన అన్ని ఒంటిలఘు వృత్తములు; మూఁడవయిండ్లవి రెండేసి లఘువుల వృత్తములు; నాల్గవ యిండ్లవి మూఁడేసి లఘువుల వృత్తములు. ఈ ప్రకారమే తక్కిన యిండ్ల కరయునది. మఱి యా బంతిలోనున్న యంకెల నన్నిటిఁ గలయఁ గూడిన ఆఛందమునఁబుట్టిన వృత్తసంఖ్య వచ్చును.

ఈ క్రింది చక్రమున నిది స్పష్టమగును.

5-వ ఛందమునకు మేరుచక్రోద్ధారము :

ఛం.						
1	1	1				
2	1	2	1			
3	1	3	3	1		
4	1	4	6	4	1	
5	1	5	10	10	5	1

ఇందుఁ గడపటిబంతి యైదవ ఛందమును తెల్పును. ఈ బంతి మొదటి యింటిలోని యొకటి సర్వగురు వృత్తము, రెండవయింటి 5 ఒంటి లఘువుల వృత్తములు (ఒంటి లఘువనుటచే 4 గురువులు గల వృత్తము లని ప్రకారాంతరమున నెన్ననగును), మూఁడవయింటి 10 రెండేసి లఘువుల వృత్తములు, నాలుగవయింటి 10 మూఁడేసి లఘువుల వృత్త

ములు, అయిదవయింటి 5 నాలుగేసి లఘువుల వృత్తములు. కడపటి యింటి యొకటి యయిదు లఘువుల వృత్తములు అనఁగా సర్వలఘు వృత్తము 5-వ బంతిలోని యంకెలఁ గూడఁగా 5-వ ఛందములోని వృత్త సంఖ్య 32 అగును. —తె. ఛం. కీ. 1962 పుట. 37?-3 4]

వృత్తరత్నాకరమున కేదారభట్టాచార్యులు. [అధ్యా. 6. శ్లో. 4-7]

శ్లో. వర్ణాన్ వృత్తభవా నైకా నౌత్తరాధర్య తస్థితాన్
ఏకాదిక్రమశశ్చైతా నుపర్యుపరి నిక్షిపేత్.
ఉపాంత్యేతో నివృత్తేతాన్ త్యజన్నేకైక మూర్ధ్వతః
ఉపర్యాద్యాద్గురో రేవమేకద్వ్యాది లగక్రియా
లగక్రియాంక సందేహో భవేత్సంఖ్యా విమిశ్రితే. 264

వ. ఇది షట్ప్రత్యయాధికారము. ఈ లగక్రియా చక్రమున మేరువు అర్ధ మేరువు శకటమేరువు వ్రాసి ఉన్నవి. సరిచూచుకొనేది. 265

ఛందస్సులకు గురులఘువులు గల క్రమము

వరకవి వెంకట్రామన్నగారు. లక్ష్యము —

సీ. *సోములు(1), వేదము(2), లూర్వ్యులు(3), రాగముల్(4)
గ[గ]నేభములు(5), కరగ్రహవసుమతు(6),
లష్టాబ్ధి(7) సింధువు, లబ్ధి లోచన(8) శూన్య
వసుమతు, ల్గతి (శూన్య) వహ్నియుగము(9),
గగనాక్షి(10) శశిసాయకములు, నంబు[ని]ధి శా
ప్తకరచంద్రమశకుల్(11), దర్శనాద్రి(12)
శరవేదనేత్రముల్(13), కరవేదలోచన
పావకబాణముల్(14), వసు భుజంగ

15
ఆ శాస్త్రవేద చంద్రశశులు సంబరఋతు
16
తురగ పంచవేదకరము లష్ట
17
కరికరాబ్ధి బాహు శరములు నయనాబ్జ
చంద్రగతి ధరాబ్జశశులు దనరు 266

వ మఱియు 267

18
సీ *షణ్ణవకర రంధ్రశరవహ్నికరములు
19
రసరామగిరిశూన్యవసునిధిగతు
20
[1]లంబరాంగాగాస్త్రయహివేదగగనాబ్జు (2)
21
లంగ పద్మ[భవ]శూన్యాం[౦బ]రాక్షి
22
గగనాక్షికరములు నిగమాబ్ధిలోకాశ్వ
23
వహ్నిమేదిని శాస్త్ర వార్ధు లక్షి
24
నిధిరంధ్ర గజశాస్త్ర నిగమాంగ నిధులక్షి
గ్రహ (శర) ఋతునేత్రకాలచంద్ర

25
తే. గగన బాహులు శూన్యగగనగతిన [భ]
26
పుర జల [ధి]నిధి శశిగతుల్, కరగుణాక్షి

2౦8 (2) సిద్ధసమాసమధ్యమున యడాగమము. 1 అంతరాజాగొ (శా). అంబరాంగాశాస్త్రయహి వేదగగనాంబు, అంగ పద్మజశూన్యయాంబూక్షి (అ శి. వ్రాతప్రతి).

2౦6 & 268 *మీఁది సంఖ్యలు ఆయా ఛందస్సంఖ్యల సూచించును.

బాణ శశివర్ణ నేత్రాది ఫణులు నిరువ
దాఱు ఛందముల గురువులమరు [చుండు] 268

సీ. అమరఁగా నిరువదియాఱు ఛందమ్ముల
సర్వగురువులు ప్రస్తారఫణితి
కమలారి [1]గగన(ర్తు) హిమకర కరవాజి
శైలాద్రి దర్శన శశులఁ దనరు
నన్నియే లఘువులో నన్నిగురులఘుల
లోచనాంబర * * * *లోక జలధి
వర్ణత్రి రర లోకవహ్నుల సంఖ్యాను
సర(ణి) లగక్రియాచక్రముననను } (?)

తే. తెలిపి యీ రీతిఁ జేసితిఁ దేటపడఁగ
చందములకెన్ని గుర్వుల సంఖ్యగలదో
లఘువు లన్నియుఁ గలవందు లాలితముగ
వేంకటాచలధామ! పవిత్రనామ! 269

వ. అన్నారు. ఇది గురు లఘు సంఖ్య. [1]మఱియును ఛందస్సులకు. 270

[1]గురులఘు సంఖ్యాక్రమము

క. ఎన్నవ ఛందంబడిగిన
నన్నిటి దారన్నిమాఱు లవి రెట్టిడఁగో
నెన్నగు నన్నియె గురువులు
నన్నియె లఘువులగు నిరువదాఱిటికి హరీ! 271

---

269. [1]గగనాద్రి. (ల. శి. వ్రాఁత ప్రతి). (?)సాధుపాఠము తెలియకున్నది.

270. [1]మదీయ ఛందస్సులకు (ల. శి. వ్రాఁత ప్రతి).

271. [1] (i) గురు లఘు సంజ్ఞాసంఖ్య, (ii) గురు లఘు సంజ్ఞా సంఖ్యాక్రమము. (తి. తి1. తి2.)

సీ. ఒకటికి నొండు, రెంటికి నాల్గు, మూఁటికిఁ
బం(డ్రెండు, ముప్పదిరెండును [1]నెను
బదియును, నూట తొంబదిరెండు, నన్నూట
[2]నలుబదెన్మిది, వేయి నిరువదియును
నాలుగా, ద(ట) రెండువేలు మున్నూట నా,
ల్గేను వేలును నూట యిరువదియు మ
ఱియుఁ బదకొండు వేలిన్నూట యరువది
నాలు గిర్వది నాల్గువేలు నైదు
నూఱులు డెబ్బది యాఱు, నేఁబదిమూఁడు
వేయి నిన్నూటిపై వెలయు (నలువ)
తే. దెనిమి దీరీతి పదుమూఁటి కెన్నఁదగును.
గురువు లెన్నియొ లఘువులన్నిరువదాఱు
ఛందములకెల్లఁ దెలియఁ దత్సంఖ్యలిటులె,
రాజగోపాల! రాధికారమణ కృష్ణ! 2.2

వ. (1) మఱియు నా క్రమంబున నడిగిన ఛందో(ద్భ)వ సర్వవృత్త సంఖ్య అర్థింపఁగా నిలిచిన లెక్క ఆ యడిగిన ఛందస్సంఖ్య ఎన్నోదో అన్నిటను గుణింపగా వచ్చిన లబ్ధసంఖ్య గురువులు, అన్ని లఘువులని తెలిసేది.

(2) మఱియు నొకక్రమము అడిగిన ఛందస్సు ఎన్నోదో ఆ ఛందస్సు క్రిందటి ఛందస్సునఁ బుట్టిన సర్వ వృత్త సంఖ్య బెట్టుక ఆ అడిగిన ఎన్నో ఛందస్సో [అన్నిటి] చేత హెచ్చింపఁగా వచ్చిన లబ్ధ సంఖ్య అన్ని గురువులు, [అన్ని లఘువులు అని తెలిసేది].

(3) [మఱియొక క్రమము. అడిగిన ఛందస్సు ఎన్నోదో అన్ని గురువులు] పెట్టి ప్రస్తరింపఁగా నెన్ని నిడిపంక్తులగుచున్నవో ఆ నిడిపంక్తుల యాదట నిడిపంక్తిగల గురువులెంచి ఆ గురువుల ప్రకారం నిడి పంక్తు లెన్నియగునో అన్నిటిచేత ఆ మొదటి (అడ్డ) పంక్తి గురువులు

272. [1] నెనబది (అ. శ. వ్రాఁతప్రతి). [2] ఇందు ' ర - ల ' ప్రాసయతి.

హెచ్చింపఁగా వచ్చిన లబ్దసంఖ్య అన్ని గురువులున్ను అన్ని లఘువులని తెలిసేది. ఇదియొక ఛందస్సునఁగల గురులఘు సంఖ్యాక్రమము. ఇఁక. 273
[న్యాసము.

(1) 4-వ. ఛందస్సునకు న్యాసము—

4-వ. ఛందస్సు సర్వవృత్త సంఖ్య	=	16
ఛందస్సంఖ్య	=	4
వృత్తసంఖ్య నర్ధింపఁగా	=	$\frac{16}{2} = 8.$

అర్ధించిన వృత్తసంఖ్యను ఛందస్సంఖ్యచే గుణింపఁగా = 8 X 4 = 32.
.·. 4-వ. ఛందమ్మున 32 గురువులు + 32 లఘువు లుండును.

(2) అడిగిన ఛందస్సు	=	4
దాని క్రిందటి ఛందస్సు	=	3
ఆ 3-వ. ఛందస్సులోని సర్వవృత్త సంఖ్య	=	8

అడిగిన ఛందస్సంఖ్యను పై సర్వవృత్త సంఖ్యచే హెచ్చింపఁగా
= 4 X 8 = 32

.·. 4-వ. ఛందమున 32 గురువులు + 32 లఘువులు.

(3) 4-వ. ఛందఃప్రస్తారమున మొదటి అడ్డపంక్తిలోని

గురువుల సంఖ్య	=	4
ప్రస్తరింపఁగా వచ్చు నిడి పంక్తులు	=	4
ప్రతి నిడిపంక్తిలోఁగల గురువులు	=	8
నిడి పంక్తిలోని గురువుల సంఖ్య X మొదటి అడ్డ పంక్తిలోని గురువుల సంఖ్య	=	8 X 4 = 32.

.·. 4-వ. ఛందమున 32 గురువులు + 32 లఘువులు. ఈ లెక్కయు 4 వ ఛందపుఁ బ్రస్తారము నందు సరిచూచుకొనునది.]

అర్ధసమ విషమవృత్త సంఖ్య

ఆ. వసుధ వృత్తసంఖ్య వర్గించి యందుఁ ద
ద్వృత్తసంఖ్య దీసివేయ నదియె

క్రమతఁ దనరు నర్ధసమవృత్తసంఖ్యయౌ
నిరువదాఱిటికివి నిటులె కృష్ణ! 274

ఇఁక నందు విషమవృత్త సంఖ్య

ఆ. జగతి నిట్టి యర్ధసమవృత్త సంఖ్యచే
వర్గు చేయఁగాను వచ్చు సంఖ్య
నమరు నందు నర్ధసమవృత్తసంఖ్య దిం
చఁగను విషమవృత్తసంఖ్య కృష్ణ! 275

వ. ఏ ఛందస్సుకు అడిగితే ఆ ఛందస్సునఁ బుట్టిన సర్వవృత్త సంఖ్యచే వర్గింపఁగా అయిన వృత్త సంఖ్యలో ఆ అడిదిన ఛందస్సు[న] పుట్టిన సర్వవృత్త సంఖ్య తీసివేయఁగా మిగిలిన సంఖ్య అవి అన్నీ అర్ధ సమ వృత్తములని తెలిసేది. ఆ అడిగిన ఛందస్సునఁ [బుట్టిన వృత్త సంఖ్యా వర్గమును వర్గింపఁగా వచ్చిన వృత్త సంఖ్యలో ఆ మొదటి సమవృత్త సంఖ్యా వర్గమును] తీసివేయఁగా నిలిచిన వృత్తసంఖ్య ఆ ఛందస్సునఁ బుట్టిన విషమ వృత్తములని తెలిసేది. 276

ఇందుకు భాస్కరాచార్య విరచిత లీలావతీ గణితసూత్రము — [గణో త్తర శ్రేఢీ. సూ. 11].

శ్లో. పాదాక్షరమితే గచ్ఛే
గుణవర్గఫలంచయే ద్విగుణే
సమవృత్తానాం సంఖ్యా
తద్వర్గో వర్గవర్గశ్చ
స్వస్వపదో నౌ స్యాతా
మర్ధసమానాంచ విషమాణామ్. 277

[అత్రోదాహరణమ్]

సమానా మర్ధతుల్యానాం విషమాణాం పృథక్పృథక్,
వృత్తానాం వీదమే సంఖ్యామనుష్టుప్ఛందసి ద్రుతమ్. 278

ఇందుకు సూత్రము [లీలావతి గణితము. గుణోత్తర శ్రేఢి. సూ. 10]

విషమే గచ్ఛేవ్యేకే గుణకస్స్యాత్సమే ఽర్ధితే వర్గః
గచ్ఛ క్షమాంతమాంత్యా, ద్వ్యస్తం గుణ వర్గజం ఫలం యత్తత్,
వ్యేకం వ్యేక గుణోద్ధృత, మాది గుణం స్యాద్గుణోత్తరే గణితమ్. 279

[సమవృత్త సంఖ్య]

వ. గచ్ఛక్షయాంత మనఁగా నిలిచిన ౧ అనుట. గచ్ఛ అంటే యిష్టమైన లెక్క సంఖ్య అనుట. ద్విగుణోత్తరం అంటే రెండెట్టి గుణించు టనుట. తొమ్మిదో బృహతీ ఛందస్సు గచ్ఛ. తొమ్మిది విషమ సంఖ్య గనుక వకటి తీసివేస్తే నన్నిగచ్ఛ గుణకమని వ్రాసేది. పిమ్మట ౮ ఆ ౮ గచ్ఛసమము గనుక అది అర్ధించగా ౪ సమము గనుక ఆ గుణము క్రింద వర్గము అని వ్రాసేది. ఆ ౪న్ను సమము గనుక అది అర్ధించగా ౨న్ను సమము గనుక ఆ క్రింద తిరిగి వర్గమని వ్రాసేది. ఆ నిలిచన ౨ సమము గనుక అర్ధించగా ౧ నిలిచె గనుక ఆ క్రింద వర్గమని వ్రాసేది. ఆ నిలిచిన ౧టిన్ని గుణోత్తరము. రెంటిచేత గుణించి వానిచేత ఆ వర్గ ములసంఖ్య వర్గించగా ౨ వి. వర్గము - వర్గము - వర్గము - గుణము గనుక ఆ వ్రాసిన ప్రకారము ౨ వర్గించగా ౪. ఆ ౪ వర్గిస్తే ౧౬. ఆ పదహారు వర్గిస్తే ౨౫౬. ఆ ౨౫౬న్ను గుణము ౨ గనుక ఆ గుణమునే ౨ చేతను గుణించఁగా ౫౧౨. ఇది తొమ్మిదో బృహతీ ఛందస్సునఁ బుట్టిన సమవృత్త సంఖ్య - ౫౧౨. 280

[వృత్త సంఖ్యను గనుకొను విధానము :

I సమవృత్తసంఖ్య - న్యాసము :

ఇందు అర్ధించునపుడు బేసి సంఖ్య అయినచో నొకటి తీసివేయవలయును. బేసి సంఖ్యను గుణమని, సరిసంఖ్యను వర్గమని గుర్తించుకొనవలెను. గచ్ఛ యనగా ఇష్టసంఖ్య.

ఉదా ॥ (i) బృహతీ ఛందస్సు = 9 వ. ఛందస్సు.

9 - గచ్ఛ. ఇది గుణము.

```
    9
—   1                     256 X 2  =  512
2 | 8 - వర్గ               16 X 16  =  256
2 | 4 - వర్గ                4 X 4   =  16
2 | 2 - వర్గ                2 X 2   =  4
    1 X 2
```

9 వ. ఛందస్సున సమవృత్త సంఖ్య = 512

(ii) 13 వ. ఛందము గచ్ఛ. ఇది గుణము.

```
     13
—    1                    4096 X 2  =  8192
2 | 12 - వర్గ              64 X 64  =  4096
2 |  6 - వర్గ               8 X 8   =  64
     3 - గుణము              4 X 2   =  8
—    1
2 |  2 - వర్గ               2 X 2   =  4
     1   X 2
```

13 వ. ఛందస్సున సమవృత్త సంఖ్య = 8192]

[అర్ధసమవృత్త సంఖ్య]

వ. ఈ ౨౫౬ వర్గిస్తే వచ్చిన ౬౫ల ౫౩౬ వేళ్ళన్ను ఈ అయిన లెక్కలో బృహతీ ఛందస్సునఁ బుట్టిన ౨౫౬ సమవృత్త సంఖ్య తీసివేయగా నిలిచిన ౬౫ల ౨౮౦ వే ౨౮౦న్ను అర్ధసమవృత్తములని తెలిసేది. 281

[అర్ధసమవృత్త సంఖ్య:

సమవృత్తసంఖ్యను వర్గించి, వచ్చిన లెక్కలో ఆ సమవృత్తసంఖ్యను తీసివేయగా లభించు సంఖ్య ఆ ఛందస్సునఁ బుట్టిన అర్ధసమవృత్తసంఖ్య.

ఉదా॥ 9 వ ఛందస్సు సమవృత్తసంఖ్య = 512

దానిని వర్గింపఁగా = 512 X 512 = 2, 62, 144

ఆ ఛందస్సునఁ బుట్టిన సమవృత్తసంఖ్యను తీసివేయఁగా

= 2,62, 144 − 512 = 2, 61, 632

పై గణన పద్ధతికి సూత్రము = $(512)^2$ − 5 2 = 2, 61, 632

9 వ ఛందస్సున అర్ధసమవృత్తసంఖ్య = 2, 61, 632

[విషమవృత్త సంఖ్య]

వ ఆ మొదటి ౬ల ౫౫౩౬వే ౧౩౪లన్ను వర్గిస్తే అయిన లెక్క ౪ అర్బుదరా శంఖ ౨౯ కోట్లా ౪౯ల ౬౭వే ౨౯౬ ఈ లెక్కలో ఆ మునుపటి ౬ల ౫౫౩౬వే ౧౪౪ తీసివేస్తే నిలిచిన ౪ అర్బుదరా శంఖ ౯౦ కోట్లా ౬ల ౧౪వే ౩౫౨న్ను, ఇవి విషమవృత్తసంఖ్య అని తెలిసేది 282

[విషమవృత్త సంఖ్య

సమవృత్తసంఖ్యయొక్క వర్గమును వర్గించి దానిలోనుండి సమవృత్త సంఖ్య వర్గమును తీసివేయగా లభించు సంఖ్య విషమ వృత్తసంఖ్య 9 వ ఛందస్సునందలి విషమవృత్త సంఖ్యావర్గము = 512 X 512

= 2, 62, 144.

పై సంఖ్యను వర్గింపఁగా = 2,62,144 X 2,62,144 = 6,8,71,94 76 736.

పై సంఖ్యనుండి సమవృత్త సంఖ్యావర్గమును తీసివేయగా

= 6,8,71,94,76 736 − 2,62,144 = 6,8,71,92,14,592

∴ 9 వ ఛందస్సున విషమవృత్తసంఖ్య = 6, 8, 71, 92, 14, 5 2]

వ ఈ ప్రకారమే ఇరువదాఱు ఛందస్సులకు సమవృత్త [అర్ధ సమవృత్త] విషమ[వృత్త] సంఖ్యలు తెలియవలెను ఇది షట్ప్రత్యయాధికార లగ క్రియాచక్ర మేరువు, శకట మేరువు, సవ్యాపసవ్య అర్ధమేరువులు గురు లఘు ప్రకార నిర్ణయములున్ను ఇందుఁగల సమ విషమవృత్త సంఖ్యా ప్రకార లక్షణములు సమాప్తము.

ఇఁక నందు పంచపాదవృత్త లక్షణము

క. సమవృత్తముః సీసము గీ
తము లీమూఁటందుఁ జెప్పఁదగుఁ గవిత లక్ష్
బ్బములందుఁ బంచ పాదము
లమరాధిప విబుధనుత పదాంబుజ! కృష్ణా! 284

పంచపాదికి లక్ష్యము —

ఉ. వారక నారకర్థి(?)కవి వల్లభులెంచఁగఁ బంచపాదికల్
పేరచియింతు రేర్చి సమవృత్తము సీసము గీతమెందు శృం
గార రసోక్తియుక్తి నవకంబుగఁ గూర్చుతఱిన్ మనంబులో
నీరసమూని యన్య నిరసించు నెడన్నతిసేయు చోటనా
రీరతి రాజవైఖరీ వృత్తకాంతి ఝరీ హరీ. (?) 285

దీపికయందు వార్తాకవి [1]రఘునాథయ్య గారు —

క. స్తుతి యెడ శృంగారరస
స్థితి పట్టునఁ దివిరియొరలఁ దెగడెడు చోటన్
చతుర కవు లచియింతురు
వితతంబుగఁ బంచపాదవృత్తము పేర్మిన్. 286

మఱియు నందే లక్ష్యముగా —

ఉ. శ్రీసతిఁ బేరురమ్మున ధరించిన భోగి చతుర్ముఖుండు నా
భీ సరసీరుహంబునకు బిడ్డఁడుగా విలపిల్లు మేటికై
లాసనగాన నుండు జడల న్నవరించినయట్టి పట్టియిల్
ఖాసుర పాదపద్మమని బల్లిదుఁడే విభుఁడంచు నన్నుతుల్
చేసిరి సన్మునీంద్రులనఁ జెన్నగు వృత్తము పంచపాదియై. అన్నారు. 287

---

285. (?) గణభంగము. అర్థము విచార్యము.

286. [1] రామయ్య. (క).

మఱియు లక్ష్యము పెద్దనగారు విష్ణుచిత్తీయము. పాం(డ్య)రాజు కొలువు వర్ణనము. పంచపాది సీసము. లక్ష్యము. [ఆముక్త. 4 - 58].

సీ. పసిఁడిగ చ్చమర సోపానముల్ మూఁటఁ దుం
గిత విశాలితయుఁ జిత్రితయునైన
[సభమహాకుథముపై శార్దూల చర్మకం
ధావృతుల్ జటిలులు నైన జరఠ
మాహేశ్వరులు చుట్టిరా హార సంధిరు
ద్రాక్షయుతముఁ దాల్చి యశిక భూతి
సురటిగాడ్పులఁదాల నరుణాయతాక్షుఁడై
కుఱు గద్దె బిల్లఁ బ్రకోష్ఠము నిచి
నంది ముద్రితపాణియందుఁ జెక్కూఁది యా
గమములు వినుచు హేమము పొదివిన

తే. యలఁతి రుమరాకగమి కుట్టులందు మెఱయ
వెలిదపారంబు మించ దువ్వలువ గప్పి
యడపమును వాఁడివా లొక్క యతివ దాల్ప
భార్య వింజామరిడ నొప్పు పాండ్యుఁ గనియె] 2౮౮

వ. అనే సీసము పంచపాది లక్ష్యము. ఇవి పంచపాదివృత్త లక్షణ లక్ష్యములు.

ఇఁక నందు మఱియు కందపద్య లక్షణంబును, గీతపద్య విధంబును, సీసపద్యరీతియు, ద్విపద భాతియు, చౌపదంబుల యొప్పును, మంజరుల చొప్పును, రగడలవగలును, కందగీత వృత్త సీసమాలికల తెగలును, ఉదాహరణ కళికోత్కళికల తెఱంగును, తారావళి కొలందులును, చాటు ప్రబంధ నిబంధన గతియును, ఆర్యాప్రసిద్ధ పద్ధతియును, నవ్య గతియును, యక్షగానాష్టక నానావిధ పద విధానంబును, తర్వోజయందంబును, ఉపజాతి వృత్తంబుల చందంబును, తురంగ శంఖ మండూక డింకిణీ లటహ పటహోత్తమ్మట భద్రక వృత్తాది విశేష వృత్త వృత్తులను సూళాది సప్త తాళ వృత్తముల గతియు, రంగఘోష, జయఘోష, త్యాగ

ఘోష విశేషంబులును. భోగావళియు, గుణావళి, బిరుదావళి, త్రితయ జతులును, మఱియు చతురుత్తరంబును, చక్రవాళంబును, చతుర్భద్రిక మొదలైన కవికల్పిత వృత్త విధంబును, మఱియు వైతాళీయ వక్త్రి వృత్త భేదంబులును ఇవి మొదలుగా నొదవు వాని వాని లక్షణ లక్ష్యంబులును, విశదంబుగా వివరించెద నవధరింపుము.

[కంద భేదములు]

అవి యెట్లంటేని — అందు క్రమంబున కందంబులు పదునాల్గు విధంబులఁ బ్రసిద్ధమ్ములై వెలయు - నవి యెయ్యవి యంటేని సమ కందంబును, విషమ కందంబును, ఆర్యా కందంబును, కుఱుచ కందంబును, నిడుద కందంబును, ద్వివిధ కందంబును, చతుర్విధ కందంబును, నల చతుష్కందమును, జగణ చతుష్కందంబును, వృత్తగర్భిత కందంబును, భాస్కర విలసిత కందద్వయంబును, క్రౌంచపద కందద్వయంబును, ప్రమితాక్షర కందద్వయంబునా నిట్లు పదునాల్గు విధమ్ముల విలసిల్లు; నందు క్రమంబున. 289

సమకంద లక్షణము

క. భనల జగానలు కందము
లను మూఁడైదు గణముల నలజములు నాఱిం
టను దుదగురువును వడిమూఁ
టను దగు బేసుల జగణమిడఁ జనదు కృష్ణా! 290

[సమకందమున గగ, భ, జ, స, నల అను చతుర్మాత్రా గణములే ప్రయోగ్యములు. బేసి పాదములందు మూఁడు గణములు, సరిపాదము లందు అయిదు గణములు, రెండు సగములందును 6 వ గణము నలమో, జగణమో కావలయును. తుదలందు గురు వుండవలయు. బేసి గణము లందు జగణము రాదు. 2 వ, 4 వ పాదములందు మూఁటిపై యతి.]

అందు విషమ కంద లక్షణము

క. సమకంద కుఱుచ పదముల్ ।
క్రమముననిడి [యవల] నార్యకంద నిడుద పా

[దములను నిలుపంగఁ దగును]
గమలాధిప యదియె విషమ కందము కృష్ణా !

[సమ కందముయొక్క కుఱుచ పాదము లోకవరుసగఁ దరువాత నిడుద పాదము లోకవరుసగఁ గూర్చిన విషమకందము. 1, 2, కఱుచ పాదములు. 3, 4, నిడుద పాదములు.] 291

అందు ఆర్యా కంద లక్షణము

క. కందము నిడుద పదమ్ముల
యందుల తుద లఘువులిడిన నది భువి నార్యా
కందంబగుఁ [సమ కందము
నందుం] గల లక్షణముల నమరున్ గృష్ణా ! 292

[కందము నిడుద పాదముల తుదలందు లఘువు లిడినచో నార్యాకందము.]
లక్ష్యము —

క. *యదుకుల పావన రాధా
హృదయ వ్యాకోచజలజ భృంగర మాధవ
సదయాంతరంగ దితిజా
మదభంగా దళతురంగ మహినార్యయగును. 293

అందు కుఱుచ కంద లక్షణము

క. ఈ క్షితిఁ గృతి ముప్పది నా
ల్గక్షరములఁ గుఱుచ కందమగు నఱువది రెం
డక్షరములు గలిగినఁ గమ
లాక్షా ! యది నిడుదకంద మనఁదగుఁ గృష్ణా ! 294

[కుఱుచ కందమునందలి యక్షరము లన్నియు గురువులు. 6 వ. చోట మాత్రము జగణముండును. దీనికి మొత్తము 34 అక్షరములు.]

293. *ల. శిరోమణి లక్ష్య లక్షణములలో ఆర్యాకందము లఘ్వంతముగ నున్నది. గుర్వంతముగ నితర లాక్షణికులు నిర్దేశించిరి.

లక్ష్యము, - చిత్రకవి పెద్దనగారు [లక్షణసార సంగ్రహము. 2-87]

లంకాగ్రావప్రోద్య
ట్టంకా, రక్షోవనీకుఠారా, జేజే
శంకాదూరా, దుష్టా
తంకాంభోదానుగా యుదంచత్కీర్తీ! 295

అందు నిడుద కందము

[లక్షణసార సంగ్రహము. 2-88]

కపిమసఁగి మెసవఁ దలఁచిన
మొసలిని దునిమితివి బళిర మునినుత చరితా
బిసరుహభవముఖరులకు [1]న
వసమగు భవదసమ బలము; వసుమతిఁ బొగడన్. 296

[నిడుద కందమునందు నక్షరములన్నియు లఘువులు. నిడుదపాదముల తుదలందు గురువులుండును. దీనికి మొత్తము 62 అక్షరములు].

[ద్వివిధ కంద లక్షణము

లక్షణసార సంగ్రహము. 2-89

క. చదువఁగ నేయర్థమువలె
నది మొదలుగఁ జదువఁ గ్రియకు నమరెడుక్రియకై
తుదయర్థము మొదలర్థము
కదియక వేఱైన ద్వివిధ కందమనఁదాగున్.] 297

[పూర్వోత్తరార్ధములు విడివిడిగనుండి, ముందువెనుకలు చేసి చదువుట కనువుగ నుండునది ద్వివిధ కందము]

---

296. [1]ను (ల. సా. సం.) అ. శి : 'అవసము' - దుష్టసమాసము. "అవశమగు" నన్నచో సాధుసమాసము; కాని "స - శ" ప్రాసయగును.

అందున చతుష్కంద లక్షణము

క [నలజములం దొక్కటి వ
ర్తిలి కుఱుచదుగలను గగము రెండవయదిగా
వెలయఁ జతుష్కందం బది
యలఘు పదము పంచమగణమాదిగఁ జదువన్] 28

[ఒక కందమునే నాలుగు కందములుగాఁ జదువ వీలగునది చతుష్కం దము ఉన్నదున్నట్లు చదువుట మొదటి కందము ఉత్తరార్ధముతో నారంభించి చదువుట రెండవ కందము పూర్వోత్తరార్ధములందలి పంచమ గణములాదిగాఁ జదువ నేర్పడునవి 3 వ, 4 వ కందములు ఇది గర్భ కవితావిశేషము "గగము రెండవ యదిగా వెలయ" అని లక్షణమున నున్నది కాని యీ 'గగ' గణ ప్రసక్తి యనవసరము ఈ నియతి లక్ష్యములందును కనిపించుటలేదు]

[నల చతుష్కందమును, జగణ చతుష్కందమును లక్షణము

[లక్షణసార సంగ్రహము 2-91]

నలమది రెండవ గణమై
తొలఁగక యఱనున్న నలచతుష్కందమగుఁ
వెలయఁగ నటువలె జగణము
తొలఁగక యుండిన జగణ చతుష్కందమగుఁ] 29)

[కుఱువ పాదములందు 2 వ గణమున నలము గలది నల చతుష్కంధము జగము కలది జగణ చతుష్కందము]

[అందు నల చతుష్కంద లక్ష్యము

లక్షణసారసంగ్రహము 2-92

క తనర వ్వినుతులు చేసెద
ఘనునిఁ బలసహిత వజ్రకాయు న్నలదుఁ

వినయుఁడు జయనయ భద్రుఁడు
హనుమఁడు దశితాసురేంద్రు నధిపుం జెలువుఁడు.] 300

[దీనిని చతుష్కందములుగ విడఁదీయు విధానము :—

పైపద్యము ప్రథమ కందము.

ద్వితీయ కందము :

వినయుఁడు జయనయభద్రుఁడు
హనుమఁడు దశితాసురేంద్రు నధిపుంజెలువుఁడు
తనర న్వినుతులు చేసెద
ఘనునిఁడు బలసహిత వజ్రకాయు న్ఫలదుఁడు.

తృతీయ కందము :

బల సహిత వజ్రకాయుఁడు
ఫలదుఁడు వినయుఁడు జయనయభద్రుఁడు హనుమఁడు
దశితాసురేంద్రు నధిపుం
జెలువుఁడు దనర న్వినుతులు చేసెద ఘనునిఁడు.

చతుర్థ కందము :

దశితాసురేంద్రు నధిపుం
జెలువుఁడు దనర న్వినుతులు చేసెద ఘనునిఁడు
బలసహిత వజ్రకాయుఁడు
ఫలదుఁడు వినయుఁడు జయనయ భద్రుఁడు హనుమఁడు.]

అందు జగణ చతుష్కంద లక్ష్యము

[లక్షణసారసంగ్రహము. 2–93]

తే. కొలుతుం గపీంద్రు సొంపునఁ
దలఁతుఁడు శ్రీరామభక్తిధనుని స్థిరుఁడు
నలినాప్తకోటి తేజః
కలితున్మేరూపమానకాయుఁడు శూరుఁడు. 301

[ఇందలి చతుష్కందములు :

పై లక్ష్యమే మొదటి కందము.

2 వ. కందము :

నలినాప్తకోటి తేజః
కలితు న్మేరూపమాన కాయుఁ శూరుఁ
గొలుతుం గపీంద్రు సొంపునఁ
దలఁతుఁ శ్రీరామభక్తి ధనుని ధీరుఁ.

3 వ. కందము :

శ్రీరామ భక్తి ధనునిఁ
ధీరుఁ నలినాప్తకోటి తేజఃకలితుఁ
మేరూపమానకాయుఁ
శూరుఁ గొలుతుం గపీంద్రు సొంపునఁ దలఁతుఁ.

4 వ. కందము ;

మేరూపమాన కాయుఁ
శూరుఁ గొలుతుం గపీంద్రు సొంపునఁ దలఁతుఁ
శ్రీరామభక్తి ధనునిఁ
ధీరుఁ నలినాప్త కోటితేజః కలితుఁ.]

[లక్షణసారసంగ్రహము. 2-84]

క. కందంబులు బహుగతులను
నందంబగుఁ గుఱుచకందమన నిడుదయనే
కందంబు ద్వివిధకందము
నందుఁ జతుష్కందమాదియైనవి పెక్కుల్. 362

వ. అన్నాఁడు. మఱియు నందు ద్వివిధ కందంబును, చతుర్విధ కందంబును, వృత్తగర్భిత కందంబును, భాస్కరవిలసిత కంద ద్వయంబును, క్రౌంచ

పద కంద ద్వయమును, మణిగణనికర కందంబును, ప్రమితాక్షర కందంబును నానివి చిత్రకవిత్వంబునం బ్రవర్తిల్లు. అవి విశ్రమాధికారంబునం జిత్ర విధంబునం దేటపఱుతు.

ఇది యార్యాకంద భేదము లాదిగాఁగల్గు కదంబుబు పదునాల్గు విధమ్ముల విలసిల్లును. 303

[కంద గురు లఘు సంజ్ఞా క్రమము]

వ. అందు సమకందాది కందముల గురు లఘువుల సంజ్ఞా క్రమంబెటువలెఁ దెలియునంటేని కందపద్య ధ్రువము ౬౪ కి కందపద్యాక్షరము లెన్నఁగ ఆ ధ్రువానకు తక్కువైన సంఖ్య గురువులు. ఆ పద్యాక్షర సంఖ్యలో ఆ గురు సంఖ్యాక్షరము - పోఁగా ని(లిచి)న యక్షరములు. ఈ గురు లఘు వర్ణములు కలియఁ గూడఁగా ఆ కందాక్షర సంఖ్యలఁ గూర్చునది.

[కందపద్యమునకు 64 మాత్రలు. అనఁగా 64 లఘ్వక్షరములు. ఈ 64ను కంద పద్యమునకు ధ్రువమగును. కంద పద్యమునందలి అక్షర సంఖ్యను ధ్రువమున తీసివేయఁగా మిగిలినసంఖ్య గురువులు.

ఉదా ॥ కం. "ఈ క్షితిఁ గృతి ముప్పది నా". [ల. శి. 3-294]

ఈ పద్యమునందలి యక్షర సంఖ్య = 52
ధ్రువసంఖ్య = 64
ధ్రువ సంఖ్యలో నక్షర సంఖ్యపోఁగా = 64 - 52 = 12.

ఈ శేషము గురువులు. పై పద్యమునందు గుర్వక్షరములు 12. కలవు. పద్యాక్షర సంఖ్యలో గుర్వక్షరసంఖ్య పోగా = 52 - 12 = 40. ఈశేషము లఘ్వక్షరములు. పై పద్యమునందు లఘ్వక్షరములు 40 కలవు. ఈ గురు లఘు సంఖ్యాక్షరములు కలియఁగూడఁగా పద్యాక్షరసంఖ్య వచ్చును.

∴ 12 + 40 = 52.]

[సీస గీతంబుల విధంబులు]

వ. మఱియు నిఁక నందు సీస గీతమ్ముల విధమ్ములు వివరించెద నవధరింపుము. ఉపరివృత్తంబులు ఇరువది యేళాదిగా భూః, భువః, సువః, మహః,

జనః, తపః, సత్య, భూర్భువః, స్వరః అనియెడి ఉపరిచ్ఛందస్సులు తొమ్మిదియును గూడి ౩౭ ఛందస్సులలో *లయగ్రాహి యను వృత్తంబు 30 వ. మహాశ్ఛందస్సునందును, లయవిభాతి, త్రిభంగి యను వృత్తంబులు ౩౪ వ. భూర్భువశ్ఛందస్సు [న]ను; లలిత దండకాదులవి కొన్ని తదుపరి వృత్తములనంబరఁగు; నందు తదుపరి విరా[1]ట్ఛందోద్భవంబగు సీస గీతుల లక్షణము. 304

ఋగ్వేద బ్రాహ్మణమునను :

విచ్ఛేదంగొ । ప్రాసంద్విః । దివస్పతి షడార్కాయుగొ ।
చత్వారింశోత్తరశతలశ్చతుః । ప్రసన్నవద్యుతా సమా ।
చతుః పంచాధికో లః విషమా । జాతిరిత్యాహ ।
మహర్షి । స్సీసావదేతి । విరాట్ఛందో భవేతి । నాగాకలత్రపు
మనోజ్ఞాపశలి భేవః పంచాశత్ ॥

విచ్ఛేదమ్మనే యతి ఏదో గణానను ప్రాసము. ద్వీః - రెండో గణము మీఁద ప్రాసయతి రావలెను. ద్వివస్పతి షడార్కాయుగే - ఇంద్రగణము లాఱున్ను అర్కగణము రెండున్ను ఒక చరణాన కనుట. చత్వారింశోత్తర శతలశ్చతుః - చతుః - నాలుగు చరణాలకున్ను చత్వారింశోత్తర శతలః - నూట నలభై లఘువులనుట. ప్రసన్నవద్యుతా సమా - ప్రసన్నవతి అనేపేరు గలిగిన ఆటవెలఁది గీతితో కూడినదై, సమా - సమసీస మనిపించును. చతుఃపంచాధికో లః విషమజాతిరిత్యాహ - నూట నలభై లఘువుల మీఁద నాలుగైదు లఘువులెక్కువైనది విషమ సీసమనిపించు కొనును. ఈ సీసముపేర్లు జాతులనిన్ని, మహర్షిః సీసావదేతి - సీసములని మహర్షులు పలుకుదురు. విరాట్ఛందోభవేతి - ఈ సీసములు విరాట్ఛందో

304. *ల. శి. అందు 37. అక్షరముల 'లయహారి' పరిగ్రహింపఁబడలేదు. చూ. పీఠిక.

[1] ఛందస్ + ఉద్భవము = ఛందోద్భవము అని కాఁజాలదు. ఛందోభవమనుట సాధురూపము.

ద్వివములు, నాగ కల త్రపు మనో జ్ఞాపళలి భేదాః పంచాశత్ - ఈ సీసములు 'నాగ' అనిన్ని 'కల' అనిన్ని 'త్రపు' అనిన్ని 'మనోజ్ఞ' అనిన్ని 'అపళలి' యనిన్నియు అయిదు భేదములు. ఈ అయిదున్ను ఒక్కొక్కటి పదేసి భేదములై యేఁబది సీసంబులయ్యెను. ఇది సీసజాత్యధికారము. 305

ఇఁక నందు గీతా నిర్ణయము

గభస్తిత్రిః ద్వేంద్ర పంచార్కార్ధా ద్ర్యర్ణ విచ్ఛేదః షట్ సమానటీ ప్రసన్నపదాహంసేంద్ర గభస్త్యేక ద్వౌ ద్వౌ శుభ్రగీతా సీసాన్వితా కేచిద్గాగ [య]తిః పవళిః ఇంద్రాదిత్య గణైక్యతాః మనోజ్ఞాయుతేతి బ్రహ్మ వాదినో గీయతాం గీతాభవన్తి.

టీక ॥ జగస్త్రిద్వేంద్ర పంచార్కార్ధాద్ర్యర్ణ విచ్ఛేదషట్.

సమానటీ ప్రసన్నపదా - 'ప్రసన్నది' అనే పేరు.

గలిగిన సమగీతికి 'నటి' అనే పేరుగలదు. కావున నటి యనఁగా తెలుఁగున ఆటవెలఁది గీతియనుట. ఆగీతికి గభస్తి త్రిః - సూర్యగణములు ౩న్ను, ద్వేంద్ర - ఇంద్ర గణములు ౨న్ను, పంచార్కార్ధా - సూర్యగణములు ౫న్ను కూడా పద్యార్ధానకు అనఁగా రెండు చరణముల కనుట. మొదటి చరణానకు సూర్యగణములు ౩, ఇంద్రగణములు ౨న్ను, రెండో చరణానకు ౫ సూర్యగణములనుట. అద్ర్యర్ణ విచ్ఛేదః - అంటేను ఏడో అక్షరం యతి యనుట. మూఁడవ గణము మీఁద నాలుగో గణము మొదలి వర్ణము యతి గనుక అద్ర్యర్ణ విచ్ఛేదః అన్నాఁడు. సూర్యగణములు నగణ హగణములు రెంటిలో హగణమే శాస్త్ర సమ్మతమనుట. ఈ ప్రసన్నపది అనేది గీతిక - షట్ - ఆఱు భేదములని తెలియఁదగినది. హంసేంద్ర గభస్త్యేక ద్వౌ ద్వౌ శుభ్రగీతా సీసాన్వితా కేచిద్గా గ [య]తిః ప వళిః - పవళి యనే గీతిక, శుభ్రగీతా - శుభ్రగీత అనేపేరు గలుగుట చేతను తెలుఁగున తేటగీతి యనఁబడెను. సీసాన్వితా కేచిత్ - ఈ పవళి యనే గీతికి, కేచిత్ - కొన్ని మతముల సీసంతో కూడుననుట. ఆ పవళి గీతికి హంసేంద్ర గభస్త్యేక ద్వౌ ద్వౌ - హంస - సూర్యగణము, ఏక -

ఒకటిన్ని, ఇంద్ర - ఇంద్రగణములు, ద్వౌ - రెండున్ను, గభస్తి - సూర్య గణములు, ద్వౌ - రెండున్నుకూడ ౫ గణములు చరణమున కనుట గాగ [య]తి - గా మూఁడు గురువులు, ఆఱు లఘువులు గనుక ఏడో అక్షరము యతి యగుననుట ఏడు గురువు లనఁగా సూర్యగణానికి మూఁడు లఘు వులున్ను, ఇంద్రగణములు -కిన్ని ౧౦ లఘువులుకూడ ౧౩ లఘువు లాయెఁ గనుక రెండు లఘువులు ౧ గురువు గనుక ౧౨ లఘువులు ౬ గురువులు గనుక ఒక్కిన ౧౪ లఘువుల యతి నిలుపవలెను గావున "గాగయతిః" అన్నాఁడు గ - అంటే గురువున్ను, అగ - అంటే ఏడనుట ఇంద్రగణములలో నగ, నల ర గణ, త గణములు అయిదేసి లఘువులు గలవి గనుక నీ గీతికి ఈ శాస్త్ర పద్ధతి సంకేతము ఇంద్రగణ ముతే కూర్చవలెను ఇంద్రాదిత్య గణైక్యతాః మనోజ్ఞాయుతేతి బ్రహ్మ వాదినో గీయతాం గీతా భవంతి - సీస గీతులయందు వచ్చే గణములు సూర్యేంద్ర గణములు వినాగా మఱి యితర గణములు రావు గనుక యీ సంబంధమున గీతుల యందు వచ్చే గణములు సూర్యేంద్ర గణములు. మనోజ్ఞాయుతేతి 'మనోజ్ఞ' అనే గీతి సీస భేదము గనుక సీసపద్యముల తోనే గీతులు గూర్చవలె ననుట బ్రహ్మ వాదినః - వేదాంత వేత్తల చేత, గీయతాం - పలుకఁబడినది గనుక, గీతా భవన్తి - గీతమనే పేరు గలిగినది ఈ సీస గీతులకు మాత్రలతోఁగూడిన నియమములున్నవి గనుక నివి మాత్రా సమక నిబద్ధములయిన జాతి భేదములని జ్ఞాపకము చేయుట కాఁబట్టి వృత్త గీత కంద సీసములకు ననయతులనే వాక్యముచేత, సా - యేడిం టనే యతి సిద్ధమగుననుట ఇవి సీస గీత లక్షణ ప్రకారములు 306

గీతులు

తే రవులు మూఁ(డి)౦ద్ర యుగ భాస్కర శర గణము
లెన్న [1]గిరి వర్ణయతులు ప్రసన్న పదికి
[2]కరిగురుల వడియొక దివాకరుఁడు నింద్రు
లిరుగు రిను లిర్వురై పవడినగుఁ గృష్ణ! 307

307. 1 & 2 "గిరివర్ణ, కరి గురులు" - ఇందు వీని యర్థము దురూహము

వ. ఆటవెలఁది గీతము ప్రసన్నపది, నటి యనఁబడును. తేటగీతియె పవడి, శుభ్రగీతి యనఁబడును. ఇవి గీత సీస జాత్యధికార లక్షణములు. 308

సీసక్రమము

వరకవి వెంకటరామన్నగారి లక్షణమునను —

సీ. దివిజేంద్ర షట్కంబు రవి యుగ్మమును గూడి
యష్టగణంబు *లొక్కొర్తు కమరు
నలుపదంబులు నూట [1]నలుపది మాత్రలై
యలరారు నాలుగై దధికమైన
లేకున్న(ను) [2]సమాంఘ్రి గాకున్న విషమమౌ
యతి సప్తగణముల నతిశయిల్లు
రెండో గణంబుపై నుండుఁ బ్రాసము తుద
పవడి నాఁగఁ బ్రసన్నపదియు నాఁగఁ

తే. జెలఁగు గీతుల నొకటున్న సీసమగును
జాతులగు సీసములు [3]విరాట్ఛందజనిత
భేదముల నేఁబదై యొప్పు విషమ సీస
మవని నృపతికిఁ జెప్పరావహిగిరీశ ! 309

వ. అన్నారిది విషమసీస జాత్యధికారము.

మఱియు నందు గీతుల లక్షణము లవధరింపుము. విరాట్ఛందోద్భవంబులగు ప్రసన్నపది, నటి యని ఆటవెలఁది రెండుపేరుల విలసిల్లు. పవళి, శుభ్రగీతి అని రెండుపేర్ల తగు తేటగీతిన్ని; యీ రెండు గీతులను తద్భేదంబులేళు విధంబులుం గూడి గీతులు తొమ్మిది భేదంబులం బ్రవర్తించు నవియెయ్యవి యంటేని. సమగీతి ద్వయంబును, విషమగీతి

---

309. *యతి భంగము.

309. [1] నలుబది (అ. శి. వ్రాఁతప్రతి). [2] సమయాంఘ్రి (అ. శి. వ్రాఁత ప్రతి. [3] 'ఛందోజనిత' అను సాధురూపమును గ్రహించిన గణభంగమగును.

త్రయంబును, ఆర్యాగీతి చతుష్కంబును అని యిట్లు గీతులు తొమ్మిది రీతుల విలసిల్లు; నవి యెయ్యవి యంటేని ఆటవెలఁదియు, తేటగీతియు నానివి సమగీతిద్వయంబునఁ దనరు; మఱియు ఎత్తుగీతియు, పవళ గీతియు, మలయగీతియన నివి విషమగీతిత్రయంబన వెలయు; రెండియు గీతియు, ఉపగీతియు, ఉద్గీతియు, ఆర్యాగీతియునన నివి ఆర్యాగీతి చతుష్టయంబనఁ బరఁగును. ఇట్టి గీతులు తొమ్మిది విధమ్ములఁ బ్రసిద్ధంబులయ్యెం గావున నట్టి గీతుల రీతులు క్రమంబునఁ దేట చేసెద; నందు సమగీతులగు ఆటవెలఁది తేటగీతు లన్నింటికిన్ని అర్ధ అర్ధంబున లక్షణంబును లక్ష్యంబును గానుపింప వివరించెద నవధరింపుము. 310

[సమగీతి ద్వయ లక్షణము]

గీ. *రవి గణత్రితయము దివపతి ద్వయమును
నర్కులైదుగు రగు నాటవెలఁది
కినునిపై నిద్దఱింద్రులు నిరువురినులు
తేటగీతికి వడిమూఁటఁ దెలియఁ గృష్ణ! 311

వ. ఇది సమగీతి ద్వయ లక్షణము. ఇఁక నందు, 312

విషమగీతిత్రయ లక్షణము. ఆ విషమగీతి త్రయంబునందు మొదలి

ఎత్తుగీతి లక్షణము

యతి రెంటఁ బ్రాస - మమరు
శతమన్యు [1]గణము - జలజ
హితులిర్వుర నిడ - నిటుల
కృతి నెత్తుగీతి - కృష్ణ! 313

---

311. *ఇందు పూర్వార్ధము ఆటవెలఁది. ఉత్తరార్ధము తేటగీతి. కాన నిది గీతద్వయ సమ్మేళనము.

313. [1] గణోర్ధ్వ (ల. శి. వ్రాఁతప్రతి). ఈ పాఠమును గ్రహించిన గణభంగము.

[ఎత్తుగీతి - 1 ఇం + 2 సూ ; రెండు గణములపై యతి ; ఇట్లు నాలుగు పాదాలు].

అందు పవడగీతియు, మలయ గీతియు నను నీ విషమ గీతులు రెండిటికిన్ని అర్ధార్ధంబున లక్షణంబును, లక్ష్యంబును -

ఆ. అటవెలఁది పదము - లందుఁ బ్రాసములు న
ప్పాట నిలుపనదియె - పవడ గీతి,
నగణ యుగళ మొకటి - నలయుగమిడ వడు
లడరు గతుల మలయ - మలరుఁ గృతులహరి! 314

[ప్రాస సహితమైన ఆఁటవెలఁది పవడగీతి.

మలయగీతి - 3 నగణములు + 2 నలలు. మూఁటిపై యతి. ప్రాస నిర్బంధము లేదు. ఈ గీతి యితరచ్ఛందములలోఁ జెప్పఁబడలేదు.

విషమగీతి త్రయమున నితర లాక్షణికులు 'మేలనగీతి'ని జెప్పిరి. శిరోమణికారుఁ డద్దానిని సంగ్రహింపఁ డయ్యెను. మేలనగీతికి మారు మలయగీతిని చెప్పఁగా వలయు].

వ. ఇది విషమగీతిత్రయ విధమ్ము. ఇఁక నందు. 315

ఆర్యాగీతి చతుష్టయరీతులందు, గీతి లక్షణము

తగఁబథ్యార్యా పూర్వా
ర్ధగరిమ రెండర్ధములను దారంజి
ల్లఁగఁ జెప్పిన గీతియ నా
జగతిందగుఁ గృతుల నిదియె శార్ఙ్గధరా! 316

[పథ్యార్య పూర్వార్ధ లక్షణమే పూర్వోత్తరార్ధములందుఁ గలిగినది గీతి. గీతి. ఇందు పథ్యార్యాపూర్వార్ధ లక్షణ ప్రకారము 6 వ. గణము నల జగణములలో నొక్కటిగా నుండును].

అందు ఉపగీతి లక్షణము

తగఁబథ్యార్యా చరమా
ర్ధ గణన రెండరల రారంజి
ల్లఁగఁ జెప్పన నుపగీతియ
నఁగఁ బరఁగుఁగా గృష్ణ! నలినాక్ష! 317

[పథ్యార్య ఉత్తరార్ధ లక్షణమే పూర్వోత్తరార్ధములందుఁ గలిగినది ఉప గీతి ఇందు 6 వ గణ మేకలఘువు మాత్రమే]

అందు ఉద్గీతి లక్షణము

మొదలి(టి) పథ్యార్యార్ధము
తుద తుదయర మొదట దొరసినచో
నదియుద్గీతియ నాఁదగు
యదుకుల [1]జల (నిధి సుధాంశు) హరికృష్ణా! 318

[పథ్యార్యాపూరార్ధమునను గలది ఉద్గీతి]

అందు ఆర్యగీతి లక్షణము

క మొదటరపైఁ దుద యరపై
వదలక నొక్కొక్క గురువు వాలాయము(గా)
గదియించి పద్యముఁటెనె
నది యార్యాగీతి కంద [మగు] హరి కృష్ణా! 319

[రెండు సగములందును పథ్యార్యపూర్వార్ధ లక్షణము కలిగి తుదనొక గురువధికముగాఁ గలది యార్యాగీతి ఇదియే తెలుఁగు సహజకంద మగును]

వ ఇది ఆర్యాగీతిచతుష్టయ లక్షణ లక్ష్యము, లిది గీతి జాత్యధికారము. ఇఁక నందు 320

318 [1] జలధి సుధాకర (అ శి వ్రాఁతప్రతి)

సీస లక్షణములు

వ. అందు విరాట్ఛందోద్భవంబులైన ఉపరివృత్తములందు ఋగ్వేద బ్రాహ్మణమున గీత సీస విధమ్ముల లక్షణములు తేఁటజేసియుండు నందు సీసమ్ము లేడింటికి నాంధ్రకృతులందు సీసములు ద్వాదశవిధమ్ములఁ జెలఁగు నవియెయ్యవి యనిన తల్లక్షణంబులును లక్ష్యంబులును దేటఁ జేసెద నవధరింపుఁడు. 321

క. సురపతి గణషట్కంబును
బరువడి రవి గణయుగంబుఁ బదపదము(న) కీ
కరణిఁ దుదగీతి కృతులన్
బరఁగన్ రచియింప సీసపద్యము కృష్ణా! 322

[సీసమునకుఁ బ్రతిపాదమున 6ఇం + 2 సూ. గణములుండును. ఇట్టి నాలుగు పాదములఁ దుద గీతియొకటి (ఆటవెలఁది, తేటగీతి) చేర్పవలయును. పాదముయొక్క రెండు ఖండములందు రెండేసి గణములపైఁ బ్రత్యేక యతులుండును. యతిగాని, ప్రాస యతిగాని చెల్లును. పాదాది ప్రాస నియతి లేదు.]

అట్టి ద్వాదశవిధ సీసము లెవ్వియంటేని,

సీ. దైత్యసంహార! వృత్త ప్రాస సీసంబు,
సర్వతః ప్రాససీసంబు, సర్ధ
సమసీస, మవకలి సమసీస, మవకలి
వడిసీస, మవకలిప్రాస సీస,
మురు సర్వలఘు సీస, ముత్సాహ వేదండ
విషమ సీసంబు, భువి సమనామ
ప్రాససీసము, సమసీసంబు, గీత ర
హిత [1]చతుష్ప్రాస సహిత సుసీస

323. [1] చతుఃప్రాస. (ల. క. వ్రాఁత ప్రతి).

తే ము, వడి సీసంబు నా ద్వాదశవిధ సీస
ములను రంజిల్లఁ గృతులందు మోదమలర
వాటి వాటికి పేర్వేఱఁ దేట సేతు
తగ నుదాహరణంబు లందముగఁ గృష్ణ! 323

వ అందు క్రమంబున, 324

(I) వృత్త్యప్రాస సీస లక్షణము

సీ శ్రీ క్షేమ శుభనామ, సింధు బంధన రామ,
జితదానవస్తోమ, శిష్టనామ,
రాక్షసకులనాశ రాజిత భువనేశ,
రవికోటి సంకాశ, రహితపాశ,
పక్షిరాజ తురంగ, పావన రుచిరాంగ,
భరిత కృపాపాంగ, భవ విభంగ,
దాక్షాయణీస్తోత్ర, ధరణీ వరకళత్ర,
తతధర్మ చారిత్ర, ధవళనేత్ర,

తే. పంచశరవేష, సంతత భక్తపోష,
దనరు ప్రాసమ్ము నాల్గు పాదముల నిటులఁ
జేరనిడిన వృత్త్యప్రాస సీసమనఁగఁ
బరఁగు జయశీల బాలగోపాలకృష్ణ! 325

[సీసము పెద్దపాదముం నాల్గింట నాదిదో వృత్త్యమునకు వలెఁ బ్రాసము గలది వృత్త్యప్రాససీసము]

అందు (II) సర్వతఃప్రాస సీసము

సీ నిరుపమ చారిత్ర, సరసిజదళనేత్ర,
పురహరసన్మిత్ర, తరణిగోత్ర,
శరనిధిబంధన, శరణాగతత్రాణ,
నిరతభక్తాధీన, గరుడగమన,

వరకౌస్తుభ విభూష, పరిచితాశ్రిత పోష,
పరమాత్మదళవేష, పరమపురుష,
పురుహూత వందిత, పురుషోత్తమ ఖ్యాత,
ధరణీసుతానేత, సురసమేత,

తే. విరచితాచర కిన్నర గరుడ ఖచర (?)
నరవరావన! యిట్లన్ని చరణములను
జరపఁదగు సర్వతః ప్రాసపరస సీస
మరయ జయతృష్ణ, కంస సంహరణ కృష్ణ! 326

[గీత సహితముగ సీసము నన్ని పాదములయందుఁ బ్రాసయతి నియమము గల సీసము సర్వతః ప్రాససీసము. ఇందు 24 చోటులం దొకటే ప్రాసాక్షరము.]

అందు (iii) గీతరహిత చతుష్ప్రాస సీసము

సీ. శతపత్త్రి దళనేత్ర, శతపత్ర హితగోత్ర,
శతపత్త్రి భవపుత్ర, తతచరిత్ర,
దశరథనందన, దశవరస్యందన,
దశకంఠలుంఠన, కుశధిశయన,
శతకోటి రవితేజ, శ్రితకోటి సురభూజ,
తతరూపరతిరాజ, నతబిడౌజ,
విహిత చతుష్ప్రాస సహిత చరణగీత
రహిత సీసమ్మిది మహిని గృష్ణ! 327

[గీతములేని సీసము గీతరహిత చతుష్ప్రాస సీసము. ఇందు సీసము పెద్దపాదములు నాల్గుమాత్రముండును. మఱియందుఁ బ్రతిపాదములో వేర్వేఱ నేకప్రాస నియతి గలదు.]

---

326. (?) అర్థము దురూహ్యము.

అందు (IV) సర్వవడి సీసము

సీ॥ కమలామనోహర, కనకాద్రిసమధీర,
కారుణ్యరసపూర, [1]కంసహార,
కలితమేఘశరీర, కర్బురలయకార,
కౌస్తుభమణిధర, కలుషదూర,
కమలాసనాధార, కంజాప్తకులవర,
కనకాక్షసంహార, కదనశూర,
కంధిసద్గంభీర, కమనీయగుణహార,
కంబుకంధర, త్రిలోకైకవీర,

తే కమలలోచన యదువీర, కాంతిసార,
కపటనాటక సంచార, కవులు [2]దనర
కవిత లిట్లన్ని పదములకడల [3](వడులు)
గలుగ వడిసీసమగు శుభాకార కృష్ణ! 328

[సర్వత్ర ఏకాక్షర వడినియతిగలది సర్వవడి సీసము]

అందు (V) ఉత్సాహ వేదండవిషమసీసము

శ్రీహరీ రమాంక! హానుఁజెల్లు నేఁట నొకగురుఁ
మోహనాంగ! పదపదమున ముదముతో నిరంతరో
త్సాహ విరతి నాలుగింటఁ జనునిడంగఁ దనరును
త్సాహమనఁగ రుక్మిణీశ చక్రపాణి పాహిగో

ఆ పాలబాల (శౌరి) ప్రౌఢకవుల్ దుదం
దాటవెలఁది గీతమమర నిలువ
నుర్వియందుఁ గృతుల నుత్సాహవేదండ
విషమసీసమనఁగ వెలయుఁ గృష్ణ! 329

---

328 [1]కంసకహర (శా), [2]తనరు=సంతసించు, [3]పదగ (అ శి. వ్రాఁత ప్రతి).

[ఉత్సాహపై గీతముచేర్చి వ్రాసినది ఉత్సాహవేదండ సీసము. ఇందు సీసము పెద్దపాదములకుమాఱు ఉత్సాహపద్యపాదములు నాలుగుండును.]

అందు (vi) అర్ధసమసీసము

సీ. కమలామనోహర, కనకాద్రి సమధీర,
కారుణ్య రసపూర, కంసకహర,
కలితమేఘశరీర, కర్పూరలయకర,
కౌస్తుభమణిధర, కలుషదూర,
నిరుపమచారిత్ర, సరసిజదళనేత్ర,
పురుహూత సన్మిత్ర, తరణిగోత్ర,
శరనిధి బంధన, శరణాగతత్రాణ,
నిరతభక్తాధీన, గరుడగమన,

గీ. *కమలనయన, మోక్షకారణ యీరీతిఁ
జెలఁగి కృతుల విదిత సీసగీతు
లర్ధమొకటందు నర్ధమొక్కందు నునుప
నవియ దా యర్ధసమసీసమగును కృష్ణ! 330

[సీసము తొలిరెండు పాదముల యతి, మలిరెండు పాదముల ప్రాసయతి నియమము, మఱియు నెత్తుగీతియందుఁ బూర్వార్ధమున ఆటవెలఁది, ఉత్తరార్ధమున తేటగీతి లక్షణముగలది అర్ధసమసీసము.]

అందు (vii) సర్వలఘుసీసము

సీ. వనచర కమఠ కిటి నరహరి వటు ద
శశతకరమథన దశరథసుత
హలధర జినముని హయతనుధర, తర
ణి శశినయన, జలధిశయన, హరి

330. *ఇందు పూర్వార్ధమున ఆటవెలఁది. ఉత్తరార్ధము తేటగీతి. ఇది ఉభయగీతి సమ్మేళనము.

శుచి తరణి జరజని చర వరుణపవ
న నవనిధిప గిరిశనుతచరణ,
నగధర, మదనజనక, యదుకులతిల
క, మురదనుజహర, గరుడగమన,

తే. వరవితరణ, కరివరద, పరమపురుష,
కపట నటన విహరణ, సకనకపట, వి
లసిత గుణగణ, జలజ సదృశముఖ (యిది)
సకల లఘుగతికృతిఁ జను జగతివిహారి! 331

[గీతసహితముగ సీసపాదములన్నియు లఘువులతోఁ గూర్పఁబడినది సర్వలఘుసీసము.]

అందు (viii), (ix) సమసీస, అవకలిసమసీసము

రెంటికిన్ని భీమనగారు [కవిజనాశ్రయము. జాతి. 15.]

సీ. పాదముల్ నాలుగు పాదముల్గాఁజేసి
మొదటి మూఁటను లోకవిదితమైన
నలనామ గణములు నిలనిరుమూరిడి
మానుగాఁ దక్కిన వానియందు
నగణముల్ రెండిడి తగఁగూడ పాదముల్
నాలుగు నిప్పాట లీలనిలిపి
సమసీసములు చెప్పఁడమరంగ రెంటికిఁ
బ్రాసముల్ వేఱుగాఁ జేసియొనర

గీ. సలలితమ్ముగాఁగ విలసత్పదంబుల
[1]రసికమైన రచన లెసఁగి యుండఁ

---

332. [1]రసికమైనరేచ! లొసఁగియుండు
కవిజనాశ్రయాంకుఁ డవకవి సమసీస
పాటికిదియె కృతులఁ దేటపడఁగ. (ల. శి. వ్రాఁతప్రతి).

శవిజనాశ్రయాంకుఁ డవకలిసీస మి
ప్పాటఁజెప్పఁ బనిచెఁ దేటపడఁగ. 332

[సామాన్య సీసము సమసీసము.
అన్నిచోట్లనుఁ బ్రాసయతి నియమముగలది అవకలిసమసీసము.]

అందు (x) సమనామప్రాససీసము

అనంతన్నగారు. [ఛందోదర్పణము. 3-27]

సీ. భామిని చేనున్న పట్టు [1]తోరము చూచి
ప్రల్లదమ్మునఁ దెంచి పాఱవైప
నామహాద్రోహ మత్యంతమై కనుపట్టఁ
యతిదరిద్రుమనిఁ జేయ నార్తినొంది
భూమి వెల్వడి పోయి పురపురఁ బొక్కుచు
పుండరీకాక్ష యో భువనవంద్య
స్వామి! నాయపరాధశతసహస్రంబులు
సైరింపవే కృపా జలధియనుచు

ఆ. ప్రేముడించు కౌండిన్యుని భీతిఁబాపి
పృథుల సౌఖ్యంబు లొసఁగు గాంభీర్యమమర
పాముపైఁ బవ్వడించిన ప్రభుఁడవనినఁ
బ్రాససీసంబు విలసిల్లుఁ బద్మనాభ! 333

[సీసము నాల్గు పెద్దపాదములలోను గీతి బేసి పాదములలోను నేకప్రాసాక్షరముగలది సమనామసీసము.]

అందు (xi) *అవకలిప్రాససీసము

[ఛందోదర్పణము. 3-30]

సీ. ఉరగతల్పునిఁగాని యుల్లంబులోఁగొల్వ
శరధియల్లునిఁగాని సంస్మరింప

333. [1]దారము (అ. శ. వ్రాఁతప్రతి).
*"అక్కలి" అని అనంతుఁడు.

మురఘస్మరునిఁగాని మ్రొక్కుల గుడిచేయ
నరమృగేంద్రునిఁగాని నమ్మికొల్వ
గరుడవాహను పేరెగాని వీనులఁ జొన్పఁ
బురుషోత్తమునిగాని పూజసేయ
హరిప్రసాదమెకాని యర్థిఁ గైకొన నొల్లఁ
బరమాత్ము పనిఁగాని భక్తిఁబూన

తే. ధరణి నివియెల్ల నియతవర్తనములనుచుఁ
బరఁగు వ్రతిఁగాని నీవు చేపట్టవనిన
జరగు నవకలి ప్రాససీసంబు కృతుల
పరభృతా తపి పుష్పాభ! పద్మనాభ! 334

[సీసపాదముల రెండు ఖండములలోను గీతి నాల్గుపాదములలోను అనఁగా 12 చోట్ల నొకటే ప్రాసాక్షరముగలది అవకలిప్రాససీసము.]

అందు (xii) అవకలివడిసీసము

[ఛందోదర్పణము. 3-32]

సీ. పద్మాక్షి! యీతఁడే బలి రసాతలమేలు
మని పంపనేర్చిన యధిక బలుఁడు
హరిణాక్షి! యీతఁడే యల విభీషణు లంక
పట్టంబుగట్టిన బల్లిదుండు
తొయ్యలి! యీతఁడే ధ్రువుని నున్నతపదం
బునఁ బ్రతిష్ఠించిన భూరి యశుఁడు
[1]ధవళాక్షి! యీతఁడే ధనువు ద్రుంచిన యట్టి
రఘువంశ తిలకుండు రాఘవుండు

తే. బాణబాహావిఖండన ప్రౌఢుఁ డితఁడు
నీలగళసుప్తికరబాణ నిపుణుఁ డితఁడు

335. [1]తగమర్త్యస్వర్గపాతాళలోకంబులు. నితఁడిచ్చిన ట్లెవ్వఁ డీయనోపుఁ (అ. శ. ప్రాఁతప్రతి).

ననుచు నవకలివడి ²సీసము ననువేల్పు
పడఁతులు నుతింతురౌ విన్నుఁ బద్మనాభ! 335

[అన్నిచోట్లను వడినియమముగలది అవకలివడిసీసము.]

వ. ఇది సీసజాత్యధికారము. మఱియు నందు ద్విపద లక్షణములు వివరించెద నందు ద్విపదలు నాల్గురీతుల విలసిల్లు నవి యెయ్యవి యంటేని షట్పదము, త్రిపదము [ద్విపదము], ఏకపదమంజరీ ద్విపదయు నన నాల్గురీతుల వర్తిల్లు నందు క్రమంబున — 336

షట్పద లక్షణము

వాసవులార్గురి
పై [సుధాంశుఁ] డొకండు
[చేసిన] యర్ధపదంబునకు
ప్రాసమ్ములొందు రెం
డేసి గణమ్ముల
భాసిల్లు షట్పదనా శ్రీకృష్ణ! 337

[6 ఇంద్రగణములు + 1 చంద్రగణము గలది సగము షట్పది పద్యము. ఈ 7 గణములు, 3 పాదములుగఁ గూర్పఁబడును. 1, 2, 4, 5 పాదములలో రెండేసి ఇంద్రగణములుండును. 3, 6 పాదములలో 2 ఇంద్రగణములపై నొకచంద్రగణముండును. మొత్తము పాదము లాఱు. ఈ ఆఱింటికి ప్రాసముగలదు. దీనికి యతిలేదు.]

అందు *త్రిపద లక్షణము

1. సరవి మొదల పురం - దర గణములు నాల్గు
పరఁగ రెండవ మూరు పదము
అ రచియింపఁదగు నింద్రులిరు

335. ²సీసమమర. (ఛం. ద.)

*త్రిపద లక్ష్యమును లక్షణకర్త త్రిపద త్రిశతమున సమకూర్చెను.

2 వురు రవియొక్క రుం - డిరవుగా నొక్కొక
చరణంబునకును బ్రాసములు
జరుగువడుఁ లేకకృతులు,

3 మొదలి పదమునకుఁ - గుదురుపవలె రెండు
ముదమునఁ బ్రాసము లీలఁ
గదియింపఁ ద్రిపద శ్రీకృష్ణ! ౩౩౮

[త్రిపదమునకు మూఁడు పాదములు ఇందలి గణము లిట్లుండును
పా 1 — 4 ఇంద్రగణములు రెంటిపై ప్రాసయతి
పా 2, 3 — 2 ఇంద్రగణములు + 1 సూర్యగణము యతిలేదు.
దీనికి పాదాది ప్రాసగలదు]

అందు ద్విపద లక్షణము

శ్రీవేంకటేశ ల - క్ష్మీహృదయేశ
దేవకీనందన - దేవాధిదేవ
లలితమై నవరసా - లంకారముగను
జలజాక్ష యొక్కొక్క - చరణంబునకుఁ బా
రందరుల్ మువ్వురు - రవి గణంబొకటి
సందర్భముగను బ్రా - సంబులు రెండు
పదములఁ గల్గ ద్వి - పదనామ మొకటి
విదితముగా జగద్విఖ్యాత చరణ
చరణమ్ములందు విశ్రమము రెంటి
తెరఁ గొప్పనిడఁగఁదా ద్విపద శ్రీకృష్ణ! ౩౩౯

[ద్విపదకు రెండేసి పాదములు పాదమునకు 3 ఇంద్రగణములు +
1 సూర్యగణము రెండు గణములపై యతి ప్రాసకలదు]

అందు ఏకపదమంజరీ ద్విపద లక్షణము

శ్రీ విలసిత వక్షత్రిభువనాధ్యక్ష!
సారసద్గుణ హార! జగదేకవీర!

వాసవుల్మువ్వురు వనజాప్తుఁడొకరుఁ
డొక్కొక్క పదమున నొనరి ద్వివిధమున
కవివరుల్ [1](వడి) రెండు గణములయందు
తగనిడిప్రాసముల్ దప్పించి కృతుల
నటు ప్రతిపదము క్రియాపదాంతముగ
నలరించి యందు నంత్యప్రాసమొంది
సమసంఖ్య పదముల జరుగు నీరీతి
దీపింప మంజరీ ద్విపదయై పరఁగె
బంధుర పదనిగుంఫనల రంజిల్లు
చరణమ్ములందుఁ బ్రాసమ్ములు విడని
దొక్కటి తక్కఁగా నుర్వి (వి) ద్విపద
తిలకింప మంజరీ ద్విపద శ్రీకృష్ణ! 340

[ప్రాసములేని ద్విపద ఏకపదమంజరీ ద్విపద. ఏపాదమున కాపాదము విడివిడిగా నుండును.]

వ. ఇది ద్విపద జాత్యధికారము. ఇఁక నందు పదలక్షణము. మఱియు నందు చౌపదమ్ములు త్రివిధమ్ములై పరఁగు; నవియె మహానవమి పద్యమ్ములన వెలయు, నవియెయ్యవియంటేని శుద్ధచౌపదంబును, [1]కర్ణాట చౌపదంబును వితాళచౌపదంబును నాఁ ద్రివిధంబులయ్యె, నందు క్రమంబున, 341

శుద్ధ చౌపద లక్షణము

నలగగభసల గణమ్ములఁ జెందుచు
సలలితముగ నొక చరణమునందుచు
విరమము తెంటచు వెసఁ[1]బ్రాలొందుచు
ధరఁ జౌపదములఁ దగఁ గృతులందుచు. 342

---

340. [1]పది (అ. శి. వ్రాఁతప్రతి).
341. [1]కర్నాట - అని అ. శి. వ్రాఁతప్రతి.
342. [1]బ్రాసమొందుచు - అను అ. శి. వ్రాఁతప్రతి పాఠమును గ్రహించిన గణభంగమగును.

[శుద్ధచౌపదమునకుఁ బ్రతిపాదమున చతుర్మాత్రాగణములు (నల, గగ, భ, స) నాలుగుండును. రెంటిపై యతి. అంత్యానుప్రాసగలదు.]

అందు కర్ణాట చౌపద లక్షణము

జరుగు నగ నలల తల - సలభలరలొందుౝ
దురితహర ! చరణంబు - తుదగగముఁజెందుౝ
ధరఁబ్రాసములు ; (రెంటఁ) దగియతి [1]సహిష్ణా
పరఁగుఁ గర్ణాట చౌ - పదమిదియె కృష్ణా ! 343

[ప్రతిపాదమున పంచమాత్రాగణములు (నగ, నలల, తల, సల, భల, ర) మూఁటిపై రెండు గురువులుండును. రెంటిపై యతి.]

అందు వితాళ చౌపద లక్షణము

చిత్రకవి పెద్దనగారు [లక్షణసార సంగ్రహము. 2-122].
రవియుగము చతు - ర్లఘు గణయుగము
నవలను నొక లఘు - వై పదపదము
దవిలిన నదియె వి - తాళము క్రమము
జవరనౌను వి - శ్రమమీవిధము. 344

[వితాళ చౌపదమున పాదమునకు 2 సూర్యగణములు + 2 చతుర్మాత్రా గణములు + 1 లఘువుండును. 8 మాత్రలపై యతి.]

వ. ఇది చౌపదాధికారము. 345

ఇఁకనందు మంజరీ లక్షణము

వ. మంజరులు రెండువిధములై పరఁగు, నవి యెయ్యవి యంటేని శుద్ధ మంజరియు, కలియుగమంజరియు నాఁగ రెండు విధములై వెలయు నందు — 346

---

343. [1]సహిష్ణూ - అని యుండవలెను. అప్పుడది యానుప్రాసనియతికి భంగము.

శుద్ధమంజరీ లక్షణము

శ్రీ యదుకుల వర - సింధు సుధాకర!
మాయా మృగహర! - మందర గిరిధర!
[1]గగనల భ స జ ల - గణములు నాల్గిడఁ
దగుప్రాసములు ప - దమ్ముల నలవడ
చతుర [2](గతిఁ) వి - శ్రమములు రెంటను
వితత దయాంబుధి - వెలయును జంటను
రంజిలు మంజరి - [3]క్షవిపక్ష
కింజదళాక్ష స - కౌస్తుభవక్ష! 347

[శుద్ధమంజరి యందు పాదపాదమునకు చతుర్మాత్రాగణములు (గగ, నల, భ, స జ) నాలుగుండును రెంటిపై యతి రెండు పాదముల కేకప్రాస లక్ష్యమున నంత్యానుప్రాస గలదు]

అందు కలియుగ మంజరీ లక్షణము

శ్రీవల్లభ! రం - జిత వరకౌస్తుభ
దామ! దయారస - ధామ! హనలు నల
గ గ న గ భ స ర జ - గణముల నొక్కొక
చరణం బందును - జను నాల్గేనిడఁ
దనరు విశ్రమములు - దగు రెంటను గృతి
ప్రాసములు నుపక - పరిపరి విధముల
ధరిత్రియందు మో - దంబుగఁ జెప్పిన
మలయును గలియుగ - మంజరి నృహరి! 348

347 [1]గగ నగ భస నల గల నగణమునిడ (అ శి ప్రాఁతప్రతి)
[2]గణమ్ములు (అ శి ప్రాఁతప్రతి)
[3]రక్షోవిపక్షా - అనునది సాధురూపము అట్లు గ్రహించిన నింగు
గణభంగమగను

[కలియుగమంజరి యందు గగ, నగ, భ, స, ర, జ అను గణములలో ప్రతిపాదమున నాలుగు గణములుండును. రెండు గణములపై యతి. దీనికి ప్రాసనియతి లేదు.]

వ. ఇది మంజరి లక్షణము. ఇఁక నందు, 349

రగడ జాత్యధికారము – రగడ లక్షణములు

వ. మఱియు నందు రగడలు వైతాళీయ భేదంబులఁ బెక్కు రీతులు గల, వవి యెయ్యవి యంటేని - హయప్రచార రగడయు, తురగవల్గనంబను రగడయు, విజయమంగళయను రగడయు, ద్విరదగతి రగడయు, జయభద్ర రగడయు, మధురగతి రగడయు, హరిగతి రగడయు, వృషభగతి రగడయు, హరిణగతి రగడయు. నన రగడలు తొమ్మిది విధమ్ములఁ బ్రసిద్ధములై యుదాహరణాది చాటుప్రబంధంబులఁ బ్రవర్తిల్లు (చు, నుండు నందు క్రమంబున — 351

[రెండేసి పాదములకు ఆదిప్రాసయుఁ నంత్యప్రాసయుఁ గలిగియుండుట రగడ సామాన్య లక్షణము.]

(i) హయప్రచార రగడ లక్షణము

సురవరేణ్య - సుజనమాన్య
నిరత పుణ్య - నిగమ గణ్య
పాహి గోప - బాల రూప
పాహి భగ్న - భర్గచాప
అమరు [1]రె(ంట) - యతులు ప్రతి ప
దమున నాల్గు - దనరు నగణ
హగణములు హ - యప్రచార
రగడ పొగడ - రచన మీఱ
భాసురముగఁ - బ్రాసమొందు
వాసుదేవ - వాటియందు

351. [1]రెట్టి. (అ. శి. వ్రాఁతప్రతి.)

నెటులఁబటు హ - యప్రచార
ఘటన పటిమ - కలుషదూర. 351

[ఇందు పాదమునకు 4 సూర్యగణములు (3 మాత్రల గణములు). 6 మాత్రలపై యతి.]

అందు (ii) తురగవల్గన రగడ లక్షణము

శరదనిభ శరీర! హనలు - జరగుఁ జరణ చరణములకు
విరతి శరధి సంఖ్యమీఁద - వెలయుఁబాద పాదమునకు
నా సురారి శౌరి కేశ - వాష్టగణ విరాజితంబు
ప్రాసముల్పదంబులందుఁ - బరఁగుఁ దురగ వల్గనంబు.

[హయప్రచారమునకు రెట్టింపు. అనఁగా 8 సూర్యగణములు; 4 గణములపై యతి.] 352

అందు (iii) విజయమంగళంబను రగడ లక్షణము

[1]శ్రీధరా (ధరా) ధరాబ్జ - చిత్రభాను నేత్ర దేవ!
దేవరుక్మిణీ ధవాది - దేవసత్ప్రభావభవసు
రాధిపస్తవాంఘ్రి నీర - జాద్రి జాత పరిత దురిత -
యాహవోగ్ర జాగ్రదాసు - రాగ చక్రపాణిగోప;
రమణ తరణి హనగణములు - గ్రమతఁజెల్లు జలధియుగళ -
రధుల విరమణములు దగుతు - రంగవల్గన (ద్వయాప)
దముల నొక పదమ్ము సమ్మ - దమ్ము లిమ్ముగా నిడంగఁ -
దనరు విజయ మంగళాభి - ధానమొందుఁ గృతులయందు.

[తురగవల్గనమునకు రెట్టింపు. పాదమునకు 16 సూర్యగణములు. నాల్గేసి గణములపై మూఁడుచోట్ల యతులు.] 353

అందు (iv) ద్విరదగతి రగడ లక్షణము

శ్రీరమణ సుర శరణ - సేవింతు మీ చరణ
నీరేజముల రుక్మి - ణీధవ! కృపాభరణ

---

353. [1] ఇందు మొదటిపాదము ఏకాక్షరయతి నియతికి భంగము.

విరతి రెండిట డాసి - వెలయు యతినాగ్గేసి
చరణమున గణములిడఁ - జనుఁబ్రాసములు సల, ర,
త, స. గ, భల, నలల, ములఁ - దనరు నీ ద్విరదగతి
యనఁ బరఁగు రగడ కా - వ్యముల మృదురచనగతి. 354

(పాదమునకు పంచలఘు గణములు (సల, ర, త, నగ భల, నలల) నాల్గు. రెంటిపై యతి.]

అందు (v) జయభద్రరగడ లక్షణము

జయభద్ర రగడ (యది) - చను నలల, త, నగ. భల, -
సల, రగణముల నొక్క - చరణమునకె(న్మి) దతి
నియతి యతి రెండింట - నిలుచు నా ద్విరదగతి -
నెళవుగా [1]జంటింప - నెగడు జయభద్రగతి. 355

[ద్విరదగతి రెట్టింపు. పాదమునకు 8 పంచమాత్రాగణములుండును. రెండేసి గణములపై మూఁడుచోట్ల యతులు.]

అందు (vi) మధురగతి రగడ

సిరి యురమున రం - జిలు యదునందన
కరుణాకర వర - కంధి నిబంధన
నల, గగ, భ, సముల - నాలుగు ముదమున
చెలువడరఁగ నిడఁ - జెల్లాక పదమునఁ
జను పదములు ప్రా - సంబులు రెంటను
దనరు విరతి యం - దంబుగఁ జెప్పను
తిరముగ మధురగ - తిరగడ వినుతిగా
బరఁగుగా గనకాం - బర మధురగతిగా. 356

[చతుర్మాత్రాగణములు నాలుగు. రెంటిపై యతి. ఇందు గా, భ, స, నల గణముల వాడుదురు. జగణము లక్షణమున నిషిద్ధము.]

---

355. [1]జంటించు = జోడించు, కూర్చు.

అందు (vii) హరిగతిరగడ లక్షణము

శ్రీకాంతా హృదయాబ్జేందిందిర - చెలువగు నల, గగ, భ, స గణముల లో
కైకగుణాకర ! వడినాల్గిటిపై - నిడఁజెల్లొక్కొక పదమున కిలనెని
మిది గణములు ప్రాసములొందును గా - మిత ఫలదాయక ! రాధానాయక !
యదుకులభూషణ ! క్రతుభుక్పోషణ ! - హరిగతి రగడజగతి హరికృష్ణా !

[మధురగతి రెట్టింపు. అనఁగా నాలుగుమాత్రల గణము లెనిమిదుండును.
4 గణములపై యతి.] 357

అందు (viii) వృషభగతిరగడ లక్షణము

శ్రీరమాధవకృష్ణ! యాదవ - సింహగా భ స నలల దారిడి
సారెసారెకు నినగణముపైఁ - జనునిడంగను గణములెన్మిది
క్రమషః తోడుతఁ బదపదమ్మునఁ - గలుగ నిడి వడి నాల్గుగణముల
నమరఁజేసిన నొప్పు వృషగతి - నార్యులెన్నఁ గలటులఁ గృతులఁ.

[1 సూర్యగణము + 1 చతుర్మాత్రాగణము. (వెరసి 7 మాత్రలు) ఇట్టి
గణద్వయ మొకపాదమున నాలుగేసియుండును. అనఁగా పాదమున
కెన్మిది గణములుండును. నాలుగు గణములమీఁద యతి.] 358

అందు (ix) *హరిణగతి రగడ

నిషధి కన్యా ! - వినుత సార్ధము
వృషభ గతిలో - వెలయు నర్ధము
నినునితోడను - నిర్వురిర్వురుఁ
దనరుఁ గ్రమమునఁ - దాము నల్వురు
పదపదమునకుఁ - బ్రాసమొందును
విదితయుగమున - విరతిఁ జెందును

* హరిణగతి గణములకు రెట్టింపు వృషభగతి రగడ. కాన హరిణగతి
తరువాత వృషభగతిని చెప్పుట యితరచ్ఛందోగ్రంథకర్తలు పాటిం
చిన క్రమము.

న, ల, భ, స గగ గ - జములు చెల్వగు
సలలితమ్ముగ - జగతిఁ బొల్పగు
హరిణగతి కృతి - యందమై (హరి)
ధరణిఁదగు యా - దవ నృకేసరి 359

[వృషభగతిలో సగము హరిణగతి అనఁగా 1 సూర్యగణము + 1 చతుర్మాత్రాగణము చేరిన గణద్వయము పాదమునకు రెండేసి యుండును రెండు గణములమీఁద యతి]

వ ఇది రగడ జాత్యధికారము మఱియు, 360

రగడ చౌపద తాళభేదచాటుప్రబంధలక్షణము

సీ ప్రబలు హయప్రచారంబును దురగవ
ల్గనము విజయమంగళ రగడలవి
రూపకంబునఁ జెందు రూఢిచే మధురగ
తిరగడ [1]యేకతాళి దివిరి నడుచు
రహిమించఁ గాంచు ద్విరదగతి జయభద్ర
రగడలు ఝంప తాళమున మెలఁగు
హరిగతి రగడయు నటతాళమునఁ బొందు
వృషభ హరిణగతుల్ వెలయుఁ ద్రిపుట

తే చౌపదమ్ములు మూరును ఝంపదరువు
మంజరులరెండు నెకతాళి మార్గమిటుల
భవ్యకావ్యాది చాటు ప్రబంధ యక్ష
గాన కృతులందు నిడినను గవులుగృష్ణ ! 361

మఱియు పెద్దనగారు, [లక్షణసారసంగ్రహము 2-141]

సీ వృషభగతి త్రిపుటరేకంప్రియుగమగు
దుదనేడు లఘువులు తొలఁగఁజేయ

361 [1]' ఎకతాళి, ఏకతాళి ' అని ద్వైరూప్యము కలదు ' ఏకతాళి ' కి
చూ. ప 362

ఝంపరేకునకు లక్షణము ద్విరదగతి
యగుఁగాన నొకలఘు వందుమాన
రచ్చరేకగును దురగవల్గనము గతి
మఱి యేకతాళియౌ మధురగతివి
అటతాళమున మాత్ర లంఘ్రి కిర్వదినాల్గు
నాల్గిట విరతి పద్యాలుగింట

తే. నిలుచు నర్ధంబు నర్ధచంద్రికలు దీన
యక్షగానాది కృతులలో నార్యులెన్న
రగడ భేదంబులివి యౌను రమ్యచర్య!
యవిత నిజదాససముదాయ! యాంజనేయ! 361

అందు మహానవమి పద్యలక్షణము

శ్రీధరచ్ఛందస్సున -

క. సురుచిరముగ ద్విరద (గతిఁ)
జరణము పందొమ్మిదేసి సరసపుమాత్రల్
పరఁగిన డిండిమ వృత్తమె
యరయ మహానవమి పద్యమదియె ధరిత్రిఁ. 363

[ద్విరదగతిచ్ఛాయలోఁ జరణమునకుఁ బందొమ్మిదేసి మాత్రలుగలది మహానవమి. ద్విరదగతికి 20 మాత్రలు.]

వ. ఇవి లక్షణములు. గణశ సమనిబద్ధములుగాఁ జెప్పినారు. గనుక నీరీతి గణబద్ధములని చెప్పినవి యీ రగడలు సూళాదులఁగూడిన మాత్రాసమక నిబద్ధములని కవిరాక్షస యక్షగానాది కృతినిర్ణయములు చేసిరి గనుక ఆరీతిన్ని తెలిసేది అన్నారు. 364

ఇఁకనందు కందవృత్త సీసమాలిక లక్షణము

వ. మఱియు నందు కందమాలికయు, వృత్తమాలికయు, సీసమాలికయు త్రివిధమ్ములై వెలయు నీ మూఁటికివి లక్షణము. 365

[సీసమాలిక లక్షణము]

క. పది, పదిరెండును, బదునెని
మిది సీసములందు గీతిమితి సరిపదముల్
గుదురుపఁదగు నవి దితిసుత
మదగజ హర్యక్ష సీసమాలిక కృష్ణా! 366

[10, 12, 18. ఇంకను నిచ్చవచ్చినన్ని పాదములతో మాలికగా రచింపఁ బడినది సీసమాలిక. పాదములు సరిసంఖ్యరో నుండవలెనను నియమము గలదు.]

మఱియు శతకతారావళి చాటుప్రబంధ సంధానాభిధాన లక్షణము -

ఆ. శశికరపుర శరగజ విధాతృ సంఖ్యసం
జ్ఞలవి ముక్తక ద్వికత్రికములు
పంచరత్నము లనఁబరఁగు గజావళి
రత్నమాలికలన రామకృష్ణ! 367

తే. తరణి తారక పన్న శతాష్టయుతశ
తాఖ్య నామావళియనఁ దారావళియన
జరుగుఁ బంచశతాభిఖ్య శతకమనఁగ
నలరు నష్టోత్తర శతకమనఁగఁ గృష్ణ! 368

వ. మఱియు నుదాహరణంబును, చక్రవాళంబును, చతుర్భద్రికయు, రంగ ఘోషయు, త్యాగఘోషయు, భోగావళియు, గుణావళియు, బిరుదావళియు, నివి మొదలగు కృతులు కవి కల్పితములు. లక్ష్యముఖమ్మున విశదంబుగాఁ బ్రసిద్ధమ్ములై యుండు నవి యట్లుండె; వెండియునందు, 369

ఉదాహరణ లక్షణము

పెద్దనగారు, [లక్షణసారసంగ్రహము. పుట 73. 2 వ ఆ.]

క. వీరావళి మొదలైనవి
యారయఁగాఁ గలవు పెక్కుదాహరణంబుల్

ధీరు[1]లివి దెలిపి సేతురు
సారాలంకార శాస్త్ర సరణిన్ ధరణిన్. 370

[లక్షణసారసంగ్రహము. 2 : 142-143]

సీ. సప్తవిభక్తులు సంబోధనంబునఁ
గలుగు నెన్మిది విభక్తులఁ గ్రమమున
బతిపేరితోఁ గూడఁ బద్యమొక్కొక్కటి
రచియించి రగడమార్గముల జాడఁ
గళికకు నెనిమిది దళములుగాఁ జెప్పి
తత్పదార్ధమున నుత్కళికఁ జెప్పి
యదియు నేక సమాసమై యేఁబదళముల
కొన విభక్త్యర్థంబు గనఁగఁ జేసి

తే. దానికెనగాఁగ నెన్మిదో దళముఁ గూర్చి
పద్యమొక్కటి సార్వవిభక్తికముగ
నందు తుదఁ గూర్ప నది యుదాహరణమగును
ధీర! యోయాంజనేయ! సుధీవిధేయ! 371

[ఉదాహరణమనఁగా సంబుద్ధితోఁ గూడ నెన్మిది విభక్తులతో నెనిమిదేసి పద్యములును, రగడ భేదములగు కళికలును, ఉత్కళికలును గలుగునట్లు చెప్పఁబడిన ప్రబంధభేదము.

దీని వివరణము - సంబోధనముతోఁ గలిపి యెన్మిది విభక్తులు గలవు. ప్రథమావిభక్తిక్రమమున నొక్కొక్క విభక్తి తుదిలో వచ్చునట్లు మొదట నొక పద్యము (వృత్తము) తరువాత రగడ చ్ఛాయలో నెన్మిది పాదములుగల యొక కళికయుఁ, దదనంతరము కళిక పాదము సగము మాత్రాసంఖ్యలోఁ గూర్పఁబడిన పాదము లెన్మిది గల యుత్కళికయు రచింపవలెను. ఇట్లే ప్రతివిభక్తికి మూఁడు పద్యములు వ్రాసి, తర్వాత సార్వవిభక్తికమగు వృత్తమొకటియుఁ, దుదిలోఁ గవిపేరు, కృతిపేరు

370. [1] లెఱిఁగి రచియింతురు. (ల. సా. సం.)

లేదా కృతిపతిపేరు దెల్పుపద్యము చేర్పవలెను. ఇట్లు వ్రాసిన, మొత్తము
26 పద్యములగును. ఇదియే మధురకవితాభేదమగు నుదాహరణకృతి.

— తె. భా. ఛం. పుట. 185]

సీ. అన్నియుత్కళికల నటు విభక్త్యాభాస
రాఁజేసి చెప్పిన రహిపహింపుఁ
గాదేని షష్ఠి నుత్కళికనేనిఁ జతుర్థి
నేని రాఁజెప్పిన నెసఁగియుండుఁ
బ్రథను వీరావళి ప్రబల ద్వితీయఁ గీ
ర్తిమతిరా సుభగ తృతీయ నలర
మఱి చతుర్థికి భోగమాలినియును బంచ
మికి గళావతియు షష్ఠికిని గాంతి

ఆ. మఱియు సప్తమికిఁ గమలయును సంబోధ
నమునకు జయవతియు నమరఁగూర్ప
ఫల ముదాహరణ విభక్త్యధి దేవతల్
కరుణ నిడుదురయ్య కపికులాఢ్య! 372

వ. అన్నాఁడు గాఁబట్టి యుదాహరణలక్షణ మిఁక నందు; 373

ఆర్యాప్రకార లక్షణము

అనంతనగారు, [ఛందోదర్పణము. 3-5]

ఆ. *సరవిఁ బథ్య, విపుల, చపలార్య, ముఖ, జఘ
నాఖ్యచపల లనఁగ నార్యలైదు. 374

పెద్దనగారు, [లక్షణసారసంగ్రహము. 2-73]

క. కపివర! పథ్యయు, విపులయుఁ,
జపలయు, ముఖచపల, జఘనచపల, లిప్డైదు
చ్చపుటార్యలు 375

373, 374. *ఈ పద్యములందు ఉత్తరార్ధమున గీతిభేదములు పేర్కొనఁ
బడెను. భేదములు ముందే చెప్పఁబడెను.

(అ. శి. 3-315-318).

వ అన్నా రందు లక్షణ లక్ష్యమ్ములు తేటఁజేసెద నందు క్రమంబున, 376

పథ్యార్యా లక్షణము

క ఆది పదంబున రెండవ
పాదమ్మున రెంట నాలుపై గురువుగా
ఆదట నాలవ గణమునఁ
బాదుకలఘు విడినఁ [1]బథ్యయగుగా 377

వ మఱియును, 378

క కందగణమ్ములె పథ్యకుఁ
బొందగు నటులుందు వడులు పూర్వార్ధం
బందునఁ జరమార్ధంబునఁ
[1]జెం[దును యతులిల్లై] శ్రీకృష్ణా! 379

క ఆదిపదంబున [నేడిటి]
పైఁదగు నిడనొక్క గురువు [1][పరికింపగా]
ఆదటఁ జరమార్ధమునం
దై [ది]టిపై లఘువునగుఁ బథ్యగా 380

[ఆర్యలు కందపద్యముల వంటివి ఆర్యల కన్నింటికి సామాన్యముగా పూర్వోత్తరార్ధములందును నేడు చతుర్మాత్రాగణములపై (గా, భ, జ, స, నల) నొక గురువుండును

పథ్యార్యకు పూర్వార్ధమున 6 వ గణమున నలముగాని, జగణముగాని యుండును ఉత్తరార్ధము 6 వ గణమున నొక్క లఘువు మాత్రమే యుండును నాలుగు పాదములందును నాదిప్రాసము సమపాదములందు మూఁటిపై యతి]

377 [1]విడిన నడియే పథ్యయగుగా (అ 2 వ్రాఁతప్రతి)

379. [1]జెండె నిట్టి యతులు (అ 2 వ్రాఁతప్రతి), ఈ పాఠమును గ్రహించిన గణభంగము

380 [1]పై గణముగా (అ, 2 వ్రాఁతప్రతి).

అందు విపులార్యా లక్షణము

క అమరఁగఁ బథ్యను జొరు ప్రా
సములను సమపదముల నచ (న) సేయఁగా
కమలాధిప ! విపులార్యా
క్రమమిదియగునంద్రు కవులు హరీ ! 381

[పథ్యార్యాలక్షణముగలదై బేసిపాదము కడిపటిపదము సరిపాదముఁ
జొచ్చియుండును 1-2, 3 4, పాదముల సంధిలో నేకపదముండవలెనని
భావము]

అందు చపలార్యా లక్షణము

క సమపద మాదిం జగణం
బమర్చి రెండరలను విపులార్యా రూ
పమునన్నిడఁ జపలార్యా
ఖ్యమాధవ ! దగుభువి హరికృష్ణా ! 3?2

[ఆర్యయొక్క సమపాదములలోఁ దొల్తటి గణము జగణముగా నుండ
వలయు]

అందు ముఖచపలార్యా లక్షణము

క చపలార్యా రూపమునఁగా
గృపాబ్ధి ! ప్రథమార్ధమున నృకేసరి ! ప
థ్యపరార్ధంబగుఁ దుదముఖ
చపలార్యకు నిటులఁ జనుఁ గృష్ణా ! 383

[మొదటి సగమున ననఁగా ముఖమందు చపలార్యా లక్షణము, రెండవ
సగమునఁ బథ్యార్యా లక్షణముగలది ముఖచపలార్య]

అందు జఘనచపలార్యా లక్షణము

పెద్దనగారు, [లక్షణసారసంగ్రహము 2-79]

ముసు పథ్యా పూర్వార్ధము
గమ మొదలర్ధమయి చపలగలతుదయం

టును జఘన చపలకుఁదుదం
[1]గన ద్వచో(వి)జిత కద్రూజా! 384

[పూర్వార్ధమునఁ బథ్యాలక్షణము, ఉత్తరార్ధమునఁ జపలాలక్షణముకలది జఘనచపలార్య.]

వ. ఇది ఆర్యాజాత్యధికారము. ఇఁక, 385

అక్కరజాతి వృత్తలక్షణము

వ. మఱియు అక్కరజాతి వృత్తమ్ము లైదువిధమ్ములై వెలయు; నవి యెయ్యవి యంటేని, 386

పెద్దనగారు, [లక్షణసారసంగ్రహము. 2-102]

క. అక్కర లనఁదగు నైదు మ
హాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, మఱియ
ల్పాక్కర [యు, నంతరాక్కర,
యెక్కువ సత్కవులు కృతుల నిడుదురు వీనిఁ.] 387

వ. అన్నాఁడు. క్రమంబున వివరించెద, 388

మొదలి మహాక్కర లక్షణము

మొదల సూర్యుండు పిమ్మటనే గురు -
పురుహూతు లందుపైఁ జంద్రుఁడొందు
పదపదమ్మున కీరీతి నాల్గిటి -
పై యతి దగుఁ బ్రాసములు దనరుఁ
గదియు నొక్కొక తఱి రెండు నాలుగు -
గణముల చోట్లను వినగణంబు
ముదముతో నెడసొచ్చు మహాక్కర -
మొనపి కావ్యములందు విడఁ(గ) గృష్ణ! 389

384. [1]గనద్వచో జితకద్రూజా (ల. సా. సం.) ఈ పాఠమున లక్షణాను సారము 6 వ గణమగు లఘువు లోపించెను.

[1 సూర్య + 5 ఇంద్ర + 1 చంద్ర = 7 గణములు. 4 గణములపై యతి]

అందు మధ్యాక్కర లక్షణము

శ్రసుర (పతి) ద్వయముపై నొక్క - సూర్యుండు పిమ్మట నిటుల
వరుసతోఁ జెప్పింపఁగఁ గవి - వరులిట్లు పాదపాదమున
కిరవుగా నాజేపి గణము - లెనఁగించి మూఁటిపై విరతి
(వి)రచించి ప్రాసము లునుప - వెలయు మధ్యాక్కరనుహరి ! 390

[2 ఇంద్ర + 1 సూర్య + 2 ఇంద్ర + 1 సూర్య = 6 గణములు. 3 గణములపై యతి.]

శ్రఅందు మధురాక్కర (లక్షణము)

రవిగణమొకటి పిదప పు - రందరుల్ మువురు [1]హిమక
రవి యట నొకఁడు నిటులఁ జ - రణమునకు గణములైదు
భువిఁ దగుఁ మూఁటిపై వడిఁ - బొసఁగించి ప్రాసముల్ స
రవి నిడఁ గృతులు మధురాక్క - ర దనరు రామకృష్ణ ! 391

[1 సూర్య + 3 ఇంద్ర + 1 చంద్ర = 5 గణములు. 3 గణములపై యతి.]

అందు అంతరాక్కర లక్షణము

అనంతనగారు, [ఛందోదర్పణము. 3-43]
ఇనుఁ డొకండును నింద్రు - లిద్దఱు నొక్క
వనజవైరియుఁ గూడి - వైభవ మొనర్ప
గనకవస్త్రుని గృత్త - కైటభుని గొలుతు
రనుచుఁ జెప్పుదు రంత - రాక్కర బుధులు. 392

[1 సూర్య + 2 ఇంద్ర + 1 చంద్ర = 4 గణములు. 3 వ గణము కడపటి వర్ణము యతి.]

---

391. [1]హిమకరవి = చంద్రుఁడు. ఇందిది చంద్రగణమనుట.

అందు

అల్పాక్కర లక్షణము

వాసవద్వయము జై - వాతృకుండు
ఖాసిల్లువడి రెంటి - పైఁ బాదాన
కేసూటి మూరేసి - యొసఁగుఁ గృష్ణ
ప్రాసమ్ము లొప్పన - ల్పాక్కరకుఁ. 393

[అనంతనగారు, ఛందోదర్పణము. 3-44]

ఒకరిద్దఱింద్రులు - నొకవిధుండు
జగతీధపుని పదా - బ్జములు గొల్తు
రగణితభక్తి నం - చభినుతింప
నెగడు నల్పాక్కర - నియతితోడ. 394

[2 ఇంద్ర + 1 చంద్ర = 3 గణములు. 2 గణములపై యతి.]

వ. ఇది అక్కరజాత్యధికారము. మఱియు నందు, 395

తరువోజ లక్షణము

హరిహయ త్రయముపై - నాదిత్యుఁడొకరుఁ -
దరయఁగా నిరు[1]టర - లందులఁగూడి
చరణం[2]బనా నొప్పు - జరణంబునకును -
జరుగును రెండు వి - శ్రమములు నిట్టి
కరణిఁ జెందును రెండు - గణముల మీఁదఁ -
[3]గ్రమమున వడినొప్పుఁ - బ్రాసంబులొనరు
ధరణిఁ దర్వోజప - ద్ధతి యిది కృతులఁ -
దగియుండుఁ గృష్ణ! యా - దవవంశతిలక. 396

[ప్రతిపాదమున 2 ఇంద్ర + 1 సూర్య + 2 ఇంద్ర + 1 సూర్య గణము లుండును. రెండేసి గణములపై యతులు.]

---

396. [1] 'ఇరుతురలు' (అ. శి. వ్రాఁతప్రతి.) ఇందు యడాగమము అసాధువు. [2] 'అనన్' అనుటకు 'అనా' అని ప్రయోగము. [3] ఈ పాతమున బహుయతి నియతిభంగము.

ఇఁకనందు వైతాళీయ వృత్తలక్షణము

వ. వెండియు వైతాళీయ భేదంబులు పెక్కురీతుల విలసిల్లునందు, వైతాళీయం బను ఔపచ్ఛాందసంబును, ఆ పాతళికయు, దక్షిణాంతికయు, ఉదీచ్య వృత్తియు, ప్రాచ్యవృత్తియు, ప్రవర్తకంబును, పరాంతికయు, చారుహాసిక యననిట్లు తొమ్మిది విధమ్ములై ప్రవర్తిల్లునందు క్రమంబున తద్భేదంబులు వివరించెద నవధరింపుము. 397

వృత్తరత్నాకరమున. [2 అధ్యా. వైతాళీయ ప్రకరణము. శ్లో. 1.]

శ్లో॥ షడ్విషమేష్టౌ స మేకలా, స్తాశ్చ
సమేస్యుర్నో నిరంతరాః ॥
నసమాత్ర పరాశ్రితా కలా
వైతాళీయే ఒంతేరలౌగురుః. 398

వ. ఇది వైతాళీయ వృత్తము. వైతాళీయమునకు చేసిన చరణములకు ఆఱు మాత్రలమీఁదటనున్ను సరిచరణములకు ఎనిమిది మాత్రల మీఁదటనున్ను రగణ వగణములు రావలెను. విచ్ఛేదమున్ను ఈ రీతిగానే రావలెను. తెలుఁగునకైతే బేసి చరణములకు ఆఱుమాత్రలమీఁదట సరిచరణములకు ఎనిమిది మాత్రలమీఁదటను యతి గలిగి రగణ వగణము లుండవలెను. నాలుగు చరణములను ప్రాసల న్నిలుపవలెను. ఇవి మాత్రాసమక నిబద్ధ ములు. 'కళా' - అట్టి మాత్రయనుట. తెలుఁగు సంస్కృతములకు నాలుగు చరణంబులకు గురు లఘువులు గలిసియుండఁ జెప్పవలెఁగాని అన్నిన్ని గురువులున్ను అన్నిన్ని లఘువులుగాను జెప్పరాదు. రెండు నాలుగు ఆటో అక్షరములు గురువులై అవలి యక్షరాన కలియరాదు. అవి లఘు వక్షరములైతే కలియదనుట. ఇవి వైతాళీయ వృత్త లక్షణములు. ఇందులకు చిత్రకవి పెద్దనగారు చేసిన వైతాళీయ వృత్తములు. 399

*[లక్షణసారసంగ్రహము. 2 : 109 - 120.]

*ఇటనుండి. (ల. శి. 400 - 418) లక్షణ సారసంగ్రహములోని (2 : 109 - 120) పద్యములు సంగ్రహింపఁబడినవి.

తే. జరగుఁ గృతుల వైతాళీయ జాతులందు
రగడ భేదంబులంచు నేర్పడుచియున్న
గురులు రెండేసి లఘువులుగాఁ గూర్పవలయు
లక్షణజ్ఞుల సంజ్ఞచే [1]నక్ష (హారి!) 400

తే అసమ పదముల లఘుషట్కమైన మీఁద
సమపదంబుల లఘ్వష్టకమున కవలఁ
బెనుపవలయు వైతాళీయమునను పల్లి
ప్రకటకరుణానివాస! శ్రీరామదాస! 401

తెలుఁగున వైతాళీయ వృత్తక్రమము

[1]బుతుగజయతి - రేఫసంబు లా
యతమై యసపస - పాంక్తులంటి స
మ్మితమైలలు - మీఁద రాక పా
[2]లితయశ వైతా - ళీయ వృత్తమౌ 402

[బేసి పా 6 లఘువులు + ర, వగణము 6 లఘువులపై యతి
సరి పా 8 లఘువులు + ర, వగణము 8 లఘువులపై యతి]

వ ఈ మొదట వ్రాసిన శ్లోకార్థము ఈ వైతాళీయ వృత్తమునకు సరిచూడ
కానేది ఇఁక నందు. 403

ఔపచ్ఛందసి యను వృత్తము

ధర లఘువుల్ - దప్పకఁ రయంబుల్
చరణంబులపై - సంధిలఁ గవీంద్రుల్
విరచింపఁగ - వింతలై తలిర్పఁ
[1]సరవి(ని) నౌప - చ్ఛందసంబు మించుఁ 404

---

401 [1]నక్షహారి (ల శి వ్రాఁతప్రతి) నక్షయారి (ల సా సం) ఇవి రెండును నపపాఠములు

402 [1]బుతుగజఁ రేఫసంబు లా (ల సా సం), [2]పాలితమై (తి)

404 [1]సరవితో (ల శి వ్రాఁత ప్రతి) దీనిని గ్రహించిన మాత్రాధిక్య మగును.

[బేసి పా. 6 లఘువులు + ర, యగణము. 6 లఘువులపై యతి.
సరి పా. 8 లఘువులు + ర, యగణము. 8 లఘువులపై యతి.]

వ. ఈ ఔపచ్ఛందసవృత్తానకు వైతాళీయ వృత్తంవలెనే యతులు ప్రాసము లుండి ఆ వృత్తంవలెనే లఘువుల సంకేతములన్ని గలిగియుండి రగణ వగణములు వచ్చేచోట రగణ యగణములు నాలుగు చరణములకువస్తే అది ఔపచ్ఛందసి వృత్తము. ఈ పద్యాననే సరిచూచేది. ఇఁక నందు, 405

[1]ఆపాతళిక వృత్తలక్షణము

అవుఁ దల్లఘు - లట్లు భకారం
బవలన్ గాతో - నంటుకొనన్ ద
ర్కవిరతి నా - గస్థయతుల్ రా
భువి [2]నాపాతళి - పొల్పగు హన్మా! 406

[బేసి పా. 6 లఘువులు + భ, గగ. 6 లఘువులపై యతి.
సరి పా. 8 లఘువులు + భ. గగ. 8 లఘువులపై యతి]

వ. దీనికి వైతాళీయ వృత్తమునకు వలెనే యతులు ప్రాసములు లఘువులుండి రగణ వగణములు వచ్చేచోట భగణ గగములుంటే అది ఆపాతళిక వృత్తము. ఈ పద్యాననే లక్ష్యము సరిచూచేది. ఇఁక నందు, 407

దక్షిణాంతిక వృత్తలక్షణము

వశల్ [1]లముల్ - వచ్చుటట్లనై
రలన్ గముల్ పై - రాన్ [2]ద్వితీయల
మ్ములన్ [3]ద్రిలన్ - బూన్చునం(?)ఘులన్
దలిర్చు మారుతి - [4]దక్షిణాంతికన్. 408

---

406. [1] ఆపతాళిక (ల. శి. వ్రాఁత ప్రతి). [2] భువినాపతాళి. (ల. శి. వ్రాఁత ప్రతి). పవనసుతా యాపాతళికాఖ్యన్. (ల. సా. సం.)

408. [1] లఘుల్ (ల. శి. వ్రాఁతప్రతి). [2] ద్వితీయంబులం. (ల. సా. సం). ఇందు మాత్రాధిక్యము. [3] ద్రిలము (ల. సా. సం.) 2 _ వ. 3 _ వ. మాత్రలుచేరి గురువై యుండవలయును. ఈ పాఠమున నట్లు లేదు. [4]దక్షిణాంతికాఖ్యన్. (ల. సా. సం.) ఈ పాఠమునమాత్రాధిక్యము.

[జేసి పా. 6 లఘువులు + ర, వగణము. 6 లఘువులపై యతి.
సరి పా. 8 లఘువులు + ర, వగణము. 8 లఘువులపై యతి.
వైతాళీయ లక్షణము గలిగి ద్వితీయ, తృతీయ మాత్రల సంయోగము గలది దక్షిణాంతికము.]

వ. వైతాళీయ వృత్తరీతిని యతులు, ప్రాసములు, గణములు, లఘువులు నుండి రెండోచరణమున నాలుగోపాదాన నక్కరనైనా మూరేసి లఘువు లుండఁ జెప్పితె దక్షిణాంతిక వృత్తము. ఈ పద్యాననే లక్ష్యము సరిచూచు కొనేది. ఇఁక నందు, 409

ఉదీచ్యవృత్తలక్షణము

తగఁ దుమునఁ - దక్షిణాంతికా
ఖ్యగ యుక్పద మది - [1]యంటకుండు రీ
తిగా నగు ను - దీచ్యవృత్తి మె
చ్చుగ వాతాత్మజ! - సూరి సన్నుతా! 410

[వైతాళీయ లక్షణముతో విషమపాదములందు మాత్రము ద్వితీయ, తృతీయ మాత్రా సంయోగము గలది.]

వ. ఇందుకు దక్షిణాంతిక వృత్తమువలెనే సరిచూచుకొనేది. ఇఁక నందు, 411

ప్రాచ్యవృత్తిలక్షణము

అయిదవ లఘు - వంటి క్రిందమా
త్రయెసఁగ న్సరులఁ - బ్రాచ్యవృత్తిఁ బో
ల్చియు వైతా - ళీయ జాతి నొం
ది యిది యొప్పుగుఁ - దేవమారుతీ! 412

[వైతాళీయ లక్షణముతో సమపాదములందుఁ జతుర్థపంచమమాత్రా సంయోగము గలది ప్రాచ్యవృత్తి.]

---

410. [1]యంటుకున్న (అ. శి. వ్రాఁత ప్రతి.) ఇది యపపాఠము.

వ ఇది వైతాళీయ వృత్తమువలెనే యతిప్రాసగణలఘు సంకేతములుండి సరిచరణముల అయిదు మాత్రలమీఁద నొక లఘువుండఁ జెప్పనది (2) ప్రాచ్యవృత్తి ఇఁక నందు, 413

ప్రవర్తకము

స్థిర న్మోద యు - దీచ్యవృత్తియుం
[1]బరఁగ సర్లఁదగఁ - బ్రాచ్యవృత్తియుఁ
జొరంగ యతిఁ - జూడ నిట్లయై
వరుసతో నిడఁ బ్ర - వర్తకంబగుఁ 414

[బెసులందు ఉదీచ్యవృత్తిలక్షణము, సరిలందు ప్రాచ్యవృత్తి లక్షణము కలది ప్రవర్తకము]

వ బేసి చరణము లుదీచ్యవృత్తివలెనే, సరిచరణములు ప్రాచ్యవృత్తివలెనే యుంటే అది ప్రవర్తక మనఁబడును ఇఁక నందు, 415

పరాంతిక వృత్తలక్షణము

[1]వన్నెమీఱఁగఁ బ్ర - వర్తకాఖ్యతో
నున్నదాఁ సర్ల - నుండు లక్షణం
[2]బన్నియంఘ్రులను - నంటఁగూర్పఁ దా
నెన్నఁగాఁ దనకు - నీ పరాంతికఁ 416

[ప్రవర్తక సమపాదలక్షణము నాల్గుపాదములం గలది ఇట్లనుటచే నాల్గుపాదములలోను దొలుత ఎన్మిది మాత్రలుండునని యెరయనగు]

---

413 2 అయిదు మాత్రలమీఁద నొక లఘువనుట సరికాదు 4, 5 మాత్రల సంయోగ ముండవలయును

414 1 పరంగ (అ. శి వ్రాఁత ప్రతి.)

416 1 వన్నెగాఁ బ్రవర్తకాఖ్యతో (అ శి వ్రాఁతప్రతి)

2 బన్నియంఘ్రులంటి గూర్పఁదా (అ శి, వ్రాఁత ప్రతి),

వ. ప్రవర్తక వృత్తము సరివరణములవలెనే నాలుగు చరణములకు నుండే యది పరాంతిక వృత్తము. ఇఁక నందు, 417

*చారుహాసిని యను వృత్తము

కవులొప్పగడఁ - గాఁ బ్రవర్తకా
ఖ్య వృత్తమునఁ - గల్గుచేసి పా
దవైఖరు - ల్దాల్చు సంభ్రమలన్
జవాంచితా - చారుహాసినిన్. 418

[ప్రవర్తక విషమపాదలక్షణమే నాల్గుపాదములం గలది చారుహాసిని.]

వ. ప్రవర్తక వృత్తము చేసి చరణములవలె నాలుగు చరణములు సమముగా యతులు ప్రాసములు గణలఘు సంకేతములు ఉంటే అది చారుహాసినీ వృత్తమనఁబడును. (ఇవి) తొమ్మిది వైతాళీయ వృత్తభేదముల లక్షణ లక్ష్యప్రకారములు. ఇఁక నందు, 419

వక్త్రవృత్తములు

అనుష్టుపులయిన వక్త్రివృత్తములందు వక్త్రియు, పథ్యావక్త్రియు భవిపులయు, మవిపులయు, రవిపులయు, యవిపులయు, నవిపులయు, తవిపులయు ననఁదగు వక్త్రివృత్తమ్ము లెన్మిదియు లక్ష్యముఖంబునం దెలియవలయు నవి యెట్లుండె నిఁక నందు, 420

గద్యలక్షణము

మఱియు నందు గద్యము నైదు భేదమ్ముల విహరించునవి యెయ్యవి యంటేని - గద్యము, బిరుద గద్యము, చూర్ణికయు, వచనంబును, [1]విన్నపంబు నన గద్యభేదమ్ము లైదును బ్రమోదమ్మున వివిధ విధమ్ముల నొందించునందు గద్యక్రమం[2]బెటు వలెనంటేని —

418, * చారుహాసిని, చారుహాసిక పర్యాయనామములు. (చూ. ౩ - 396).

421. [1]విన్నపంబులన (అ. శి. వ్రాఁత ప్రతి.)

[2]బెట్టు. (అ. శి. వ్రాఁత ప్రతి.)

గద్యయను కరణశబ్ద యుక్తంబై యొప్పు, నందు బిరుద గద్యసంబోధ
నాంత పదబంధురంబై వర్తిల్లు, నందు చూర్ణిక లేక వచన ద్వివచన
బహువచన సందర్భంబులుగ విభక్త్యనుశాసనిక సమాసాదిత కల్పనానల్ప
జల్పితంబై వెలయు, నందు వచనంబులు బహుప్రకార రచనానిచయ
ప్రాచుర్యమ్ములై సంచరించు, నందు విన్నపంబులెన్నఁ దిన్ననై ఋజు
మార్గంబుల ననుగమించు, నీ పంచవిధమ్ములు మితరహితమ్ములై స్వేచ్ఛా
కల్పనా గౌరవమ్ముల కొలందుల విలసిల్లు ; నందు — 421

క్రమంబున గద్యలక్షణాదు లనంతనగారు, [ఛందోదర్పణము 2 : 2]

క. కనుఁగొనఁ బాదరహితమై
పనుపడి హరిగద్దెవోలె బహుముఖరచనం
బున మెఱయు [1]గద్యయది దాఁ
బున మెఱయు గద్యయది దాఁ
దెనుఁగు కృతుల వచనమనఁగ దీపించు [2]హరీ ! 422

అందు బిరుదు గద్దె లక్షణము – భోజరాజీయము.

చూర్ణిక. *శ్రీమదఖిల జగజ్జేగీయమాన నిజకథాసుధాధార సారస వాహినీ మానస
సరోవర విహారహార హీర పటీర ప్రహాసన పటుయశః పూరపూరితభువన
భువనైక భవ భవ నళిన భవశతమఖముఖ సురవరనికర మకుటతటఘటి
తనిజ కిరణ విఘటిత గరిమ తరుణతరణి కిరణ వికచదరుణ చరణాంభో
రుహ భోజరాజా పర్వశార్వరీ వనితానుకృత లీలామదనగోపాలాదివైభవ
విభైవా. 423

అందు మదీయ చూర్ణిక లక్షణము

శ్రీమదఖిలసురవరనికరమకుటతటఘటిత చటుల మణిఘృణి పరికల్పితా
నల్పాలంకృత పరిష్కృత నిజచరణ సరసిజ యుగయుగయుగ తత్త్వవిహి
తమహిత రూపాటోపా పాదానశీలగోపాలబాల రమణీయ రుక్మిణీరమణీ
రమణ పాహిపాహిత్వాం వందే. 424

---

422. [1]గద్యమది. (ఛ. ద.) [2]దుస్. (ఛం. ద.)

423. * ఈ చూర్ణిక నేఁటి ముద్రిత ప్రతియందు గానరాదు.

మఱియుఁ బ్రబంధమ్ములఁ గలుగు వచనంబులును, విన్నపంబులును, నెల్లవారికిం దెల్లంబగు నవి, యట్టిదై వెండియు యక్షగానాష్టక పదాష్టపదు లివి నాలుగు విధములు నొక్కొక్కటి పెక్కు విధమ్ములై యష్టకంబులు, పదంబులు అష్టపదులును వివిధరీతుల నానానామమ్ముల విహరించు, నివి సంగీత తాళనిర్ణయముల గీతనష్టి గీతపుష్టి మాత్రాధిక్యమాత్రాలోపమ్ముల రాగతాళమ్ముల, పదమ్ముల (న)ర్జున భరతమ్మున ఏలలని వాని లక్షణమ్ములు చెప్పఁబడియుండు. నందు, 425

శ్లో. కార్ణాట లాట గౌ ళాంధ్ర ద్రవిళానాంతు భాషితం
ఏళా స్సప్తవిధా జ్ఞేయా ప్రోక్తా మ(ర్యా)ది తాళతః. 426

వ. అన్నారు గావున నీదేశభాషల పదములు చెప్పవచ్చుననిన్ని, ఏళలనఁగా పదములనిన్ని, మూఁడు చరణములకు ఖండికాత్రయము అని పేరుగల దనిన్ని, పల్లవము, ఉపపల్లవము అనిన్ని, యివి మాత్రాసమక నిబద్ధములైన షగణాదులతోఁ గూర్చవలెననిన్ని సూళాదుల (క)నుగు (ణ)ముగా నుండవలెననిన్ని, సంగీతరత్నాకరము మొదలయిన గ్రంథము(లు) అర్జున భరతాది వేళాప్రకారంబున షగణాదుల రాగతాళమ్ముల సంగీతరీతిని తేటపడియుండుఁగాన నీ సాహిత్యమార్గంబున లక్షణంబునఁ జొర వవి యట్లుండె, మఱియు తురంగవృత్తంబును, శంఖవృత్తంబును, మండూక వృత్తంబును, డింకిణీవృత్తంబును, లటహావటహావృత్తంబును, తమ్మట వృత్తంబును, భద్రకాళివృత్తంబును, నివిమొదలుగాఁగలుగు విశేషవృత్త భేదమ్ములును,

[చిత్రకవితానిర్దేశము]

వెండియుం జిత్రకవిత్వంబును, పాదభ్రమకంబును, సౌగంధికకుసుమ మంజరీ గర్భితోత్పలమాలికావృత్తంబును, కందగర్భిత చంపకమాలికా వృత్తంబును, వృత్తకందఖడ్గగర్భితసీసంబును, వృత్తకందగర్భితసీసం బును, మంగళమహాశ్రీ వనమయూరగర్భితలయగ్రాహియు, మణిగణనికర నవాక్షరకందత్రయషడ్విధగర్భిత సరసిజవృత్తంబును, గీతగర్భితవృత్తం బును, ఖడ్గగర్భితసుగంధివృత్తంబును, హ్రస్వకందంబును, [అత్యకందం

బును, ఇత్వకందంబును] ఉత్వకందంబును, ఏత్వకందంబును, ఔత్వ కందంబును, పద్యగుణితంబును, ఓష్ఠ్యనిరోష్ఠ్యంబును, జిహ్వాచల జిహ్వాం బును, శంఖబంధంబును, చక్రబంధంబును, గదాబంధంబును, ఖడ్గబంధం బును, శారఙ్గబంధంబును, ఛత్రబంధంబును, చామరబంధంబును, యక్ష యంత్రబంధంబును, గోమూత్రికాబంధంబును, మఱియు నౌకఖడ్గబంధం బును, కంకణబంధంబును, నాగబంధంబును, పద్మబంధంబును, కాలచక్ర బంధంబును, హారిబంధంబును, మహాబంధంబును, హాలబంధంబును, మణిబంధంబును, పుష్పమాలికాబంధంబును, పుష్పగుచ్ఛబంధంబును, పంచావరణచ్ఛత్ర బంధంబును, రథబంధంబును, మహామేరుచ్ఛత్ర బంధం బును, క్షురికాబంధంబును, దశావరణచక్ర బంధంబును, పాదగోపనంబును ఇవి మొదలగు బంధపద్ధతులును, ఇచ్ఛావాక్యరీతియు, నల్లంటి విధంబును, త్రిపాద సంఘట్టన, ద్విపాద సంఘట్టన ఏకపాద సంఘట్టనలను సంఘటన త్రితయ చమత్కృతి మార్గంబులును కల్పిత కల్పవల్లియనా నివి మొదలుగాఁగల చిత్రకవితాప్రకారమ్ముల సుకవిరాజానుమతంబున వాని వాని మతమ్ముల లక్షణంబులును లక్ష్యమ్ములును విశదమ్ముగా విశ్ర మాధికారమను నాలుగవ యాశ్వాసంబునఁ జిత్ర విచిత్ర రీతులఁ దేటఁజేసి యుండుదు నవధరింపుము 427

అందు

అష్టపది లక్ష్యము

జయదేవుఁడు [అష్టపది దశమసర్గము - 19]

ఇతి చటుల చాటుపటు చారు మురవైరిణో
రాధికా మధువచన జాతమ్,
జయతు పద్మావతీ రమణ
జయదేవకవి భారతీ భణిత మితిగీతమ్
చారు శీలే ప్రియే చారు శీలే 428

[అష్టపది లక్షణము గీతగోవింద కావ్యమున

అష్టపదులు 4 మాత్రలు, 5 మాత్రలు, 7 మాత్రలు గల గణములచే వివిధ రీతులఁ గూర్పఁబడియున్నవి

శిరోమణికారుఁ డుదాహరించిన అష్టపదిలో నాలు పంచమాత్రాగణములపై
నొక గగము కల పాదములు రెండున్నవి.]

వ. ఇటువలెనె అన్నింటికిఁ దెలియవలెను. 429
భీమనగారు [కవిజనాశ్రయము. సంజ్ఞ. 8]

క. కమనీయ సమస్త కళా
గమములకును జన్మభూమి కావ్యము, కావ్యా
గమవిదుఁడు సర్వవిదుఁడని
సమయ చతుష్టయమునందుఁ జదివిరి మొదలన్. 430

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 9.]

క. కావునఁ గవిత్వతత్త్వము
భావలయమునందుఁ వద్ద పూజ్యం (బగు) న
ద్భావమునఁ జెప్పఁ గావ్యక
[1]శావేదులు పొగడఁ గావ్యలక్షణ మహిమన్. 431

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 6.]

క. అతిశయముగఁ జెప్పిన స
త్కృతి కవుల కుదాత్తఫలముఁ గీర్తియుఁ జేయున్;
[1]మతిఁ దెలియక చెప్పిన దు
ష్కృతి కవుల కుదాత్తఫలముఁ గీర్తినిఁ జెఱుచున్. 432

వ. అన్నారు గావున, 433

క. అరుదొక్కొక కవి యిపు డిరు
గురు ముప్పురు నలుగురైదుగురు నార్వు(రు) నే

---

431. [1]క, శా వేదులు పొగడఁ గావ్య లక్షణము మహిన్. (క. జ. అ.)

432. [1]మతి నెఱుఁగక. (క. జ. అ. పా) మతి మఱచిఁ జెప్పినన్. (తి. తి. 1257).

డ్గురు తొమ్మండ్రు పదుగురై
ధర [1]కైతరులింట నింటఁ దఱచగుఁ గృష్ణా! 434

వార్తాకవి రఘునాథయ్యగారు,

క. క్షితి కవులిరువుర రోచికి,
సత్కృణాభ్యవహారి నాఁగ జరుగుదురు కవుల్
మతిరుచి వెదకు నరోచికి
సత్కృణాభ్యవహారి పశువుచాటున మెలఁగుఁజా. అన్నారు. 435

చిత్రకవి పెద్దనగారు, (లక్షణసారసంగ్రహము. 1-4.)

క. లక్షణ మెఱుఁగక కావ్యము
లీక్షణమునఁ గూర్తుమనుచు నెగిరాడు కుక
వ్యక్షకుమారుల నదలిచి
లాక్షణికులు [1]మెచ్చ వారి లా వణఁగింతుఁజా. 436

క. *కవితా కన్యక గుణములు
కవికున్నత సంజ్ఞఁ దెలుగుఁగామిని సురతో
త్సవము పసతండ్రితెలియునె
చవిఁ గొనుపతి తెలియుఁగాక సౌజన్యనిధీ! 437

వ. అన్నారగుటంజేసి, 438

తే. జగతి గతి నాలవాలమై సకల వృత్త
జనన లక్షణ ఖని కవిసార్వభౌము
లార! చాతుర్యలక్షిత లక్షణజ్ఞు
లార! రతిఁజూడుఁడిది కవిరాజులార! 439

వ. అని విన్నవించి, 440

---

434. కైతగు. (ల. శి. వ్రాఁత ప్రతి). కైత + అరి = కైతరి = కవి.

436. [1]మెదిచి. (ల. సా. సం.)

437. *ఈ పద్యము నేఁటి ముద్రిత లక్షణసారసంగ్రహమున కానరాదు.

క ¹దెసగురు నిడుకొని మన్మా
ససమున మీకృపను గృతియొనర్చితిఁగాకీ
యసహాయ సాహసంబిది
వసమగునే యొకని కెంత వానికిఁ గృష్ణా! 441

మ కనకక్ష్మాధరధీర! ధీరవాతరక్షః శిక్షణానూనచ
క్రనిశాతాత తధార! ధారణ గుణద్రాఘిష్ఠ సన్మౌని రా
డన(ఘ) స్వాంతవిహార! హారమకుటాద్యాబద్ధ భూషాకన
ద్ఘనగోభా సుకుమార! మారశతరాకాచంద్ర సాంద్రద్యుతీ! 442

చక్రవాళ వృత్తము

ఉ. కైరవ మిత్త్రమిత్త్రయుగ గౌరవినేత్ర వినేత్ర (విత్ర) సం
చారణచైత్ర (చైత్ర) కృత సమ్మత పుత్రవపుత్రయాతనూ
కారణ చిత్రచిత్ర కళికాయిత విత్ర సువేత్ర కౌస్తుభ
శ్రీరత గోత్రగోత్రధర చిత్రపవిత్ర విశేషవిత్రకా 443

*కంధరనుతస్ఫురణ కంధిశయనా జలజకంధర ఖగేంద్ర
స్కంధలగితా నిభృతగంధవహసంభవ సుగంధి వదనాబ్జా
సైంధవ వధాకలితసంధ విజయార్ధ ¹పరిసంధిత సముద్య
ద్బంధుర రథాంగహిత (బం)ధిత హరి(ధ్వజస్రు) బాంధవముకుందా 444

గద్య ఇతిశ్రీమద్వేంకట రమణ కరుణాకటాక్షవీక్షణ సంప్రాప్త సహజసారస్వత
విశ్రుతాక్రాంత విశ్రాణన సంతత సంతోషితామందానంద కందలిత నిఖిల
ధరాబృందారక బృంద నందవర వంశోత్తంస, సకల కవిరాజమిత్ర,
¹పౌత్తపివంశపవిత్ర, గౌతమగోత్రాశ్వలాయనసూత్ర, సుచరిత్ర,

---

441 వెస (కా)
444 *"సుగంధి" పౌత్తపికవి 22 వ ఛందమున నూతన కల్పిత వృత్తము (3-
¹పరిపథిత (అ శి వ్రాఁత ప్రతి)
గద్య ¹పాత్తపు

పసిండికొండ దుగ్గరాజు వెంగనమంత్రిపౌత్ర, రామయామాత్యపుత్ర, మడూరి రఘునాథయ్య ప్రధానదౌహిత్ర యశేషవిద్వత్కవిజనకృతాదరణ పాత్ర, చతురుపాయ ధురీణ, కార్యఖడ్గప్రవీణ, సకల సుకవిజనాంగీకృత దత్త నిశ్శంకలక్షణచక్రవర్తి బిరుదాంక, వేంకటరమణార్య ప్రణీతంబైన సకల లక్షణ సంయుత సుధాబ్ధి సంపూర్ణ చంద్రోదయంబగు లక్షణ శిరోమణియందు వర్ణగణవృత్తవిశ్రమాధికారమ్ము లను చతుర్థాశ్వాసమ్ము లను విస్తరిల్లుచునుండు, నందు క్రమంబున ఇష్టదేవతాప్రార్థనంబును మదీయ గురువందనంబును కార్యసంవిధానంబు నాపాదించి వెండియు సకలవృత్త వివిధనామధేయంబుల జాడ చూపుటయు తద్వృత్త నియమో పాయంబును గురులఘు పరిమాణసంజ్ఞలును, మఱి యిరువదాఱు ఛందంబు లందుఁగలుగు సమవృత్త సంఖ్యయు, ఛందోనామభేదంబులం బ్రత్యేకానేక ప్రకారంబులం బ్రకాశించు తచ్ఛంద స్సందోహంబులం గ్రమముగా నుద్భ విల్లు వివిధ వృత్తభేదంబుల వెలయు నూతన వృత్తంబుల మొత్తంబుల వృత్తులను, ఇరువదాఱు ఛందంబుల నొందు సర్వవృత్తసంఖ్యాపరంబును, అందు భీమనగారు మొదలగు మహాకవులచే విస్తరింపఁబడిన ప్రశస్త వృత్తలక్ష్యంబు లను స్వస్థాన పరస్థాన విషమవృత్త భేదశోధన ప్రకారంబు లకు తదుపరి వృత్తంబుల తెఱంగును, అందు చండవృష్ట్యాది దండకంబు లుండు పర్యాయంబులును, షట్ప్రత్యయ ప్రవణలును, పంచపాదంబులం బొంకింపందగు పద్యంబుల సంకేతంబులును, మఱియు వివిధ నామధేయం బులం బ్రవర్తిల్లు వృత్తంబు లుగ్గడింపుటయు నందు క్రమంబున కందం బుల చందంబేర్పరించుటయు, గీత జాతి రీతులును, సీసవిశేషకౌశలంబును, ద్విపదమార్గంబులును, చౌపదలక్షణంబును, మంజరుల యందంబును, రగడతెగ లలితములును, తద్రగడ చౌపదతాళభేద విధానంబులును, కంద వృత్తసీసమాలికల కొలందులును, శతకతారావళి చాటుప్రబంధ సంధా నంబులును, ఉదాహరణ లక్ష్యంబులును, చతురుత్తరంబును. చక్రవాళం బును, ఆర్యామర్యాదలును, అక్కరజాతి వృత్తంబుల వృత్తులును, తరువోజయు, వైతాళీయ వైఖరులును, వక్త్రవృత్తవృత్తులును. గద్య గతియును, తద్భేదంబులగు బిరుదగద్య, చూర్ణిక, వచన విన్నపంబుల మార్గంబులును, యక్షగానాష్టక పదాష్టపదుల పథంబులును, తురంగశంఖ

మంథూకాది విశేషవృత్తములును, [2]చిత్రకవిత్వంబునంగల పద్యపాద భ్రమకగానాది వృత్తంబులును, తద్గర్భిత వృత్తంబులును, శంఖచక్ర బంధాది చిత్రకవితారీతు లేర్పఱచుటయు, కావ్యకవిత్వమహత్త్వంబును, కవిసంజ్ఞలును, లక్షణ విహీన కవిలక్ష్యంబులును లక్షణపరీక్షకుఁగాను సుకవి లక్షణ లాక్షణికుల పేఁడుటయుంగలుగు వృత్తాధికారమను నిది తృతీయాశ్వాసము.

మంగళమహత్ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

---

[2] ఈ చిత్ర కవితారీతులను చతుర్థాశ్వాసమున విశదీకరింతునని కవి పేర్కొనెను. (అ. శి. 3 - 424). కాని చతుర్థాశ్వాసము తుదిభాగము లుప్తము. అయిదాఱు పద్యములు మాత్రమే లభ్యములు. వాని నా యాశ్వాసమునఁ జూచునది.

శ్రీరస్తు

శ్రీ శారదాంబాయై నమః

లక్షణశిరోమణి

చతుర్థాశ్వాసము

విశ్రమాధికారము

క. శ్రీరామారమణ, జయ
శ్రీరమ్య గుణాభిరామ! శ్రితభక్తమునీం
ద్రారాధ్య, ప్రోవు మమ్ము ద
యారస సుమదామ, వేంకటాచలధామా! 1

క. శ్రీధర! రాధాదివ్య ప
యోధరయుతగంధహృదయ, హుతభుఙ్నయనా
రాధితపదసాధితపద,
వేధోముఖ విబుధభరణ, వేంకటరమణా! 2

తే. తరణివాయాన్వయాబ్ధి సుధాంశుఁ డనఁగ
వెలయు మద్గురుఁ జాతుర్య వితత కలిత
శబ్దతర్కాది సకలశాస్త్ర ప్రవీణుఁ
గవిజనబ్రహ్మ, నరసింహకవిఁ దలంతు. 3

వ. అని యిట్లు మదీయ గురువందనం బాచరించి వేంకటేశ్వరా భవదీయకృతి
విధానంబు సావధానంబుగా విధించెద నవధరింపుము. 4

సీ. జగతి విరతులు ప్రాసస్థాన సంజ్ఞలు
వడులు ప్రాసములుఁ దత్ప్రాసవిధులు

[1]రేఫ) ఱకారముల్ [2]వైభక్తికక్రమ
సంధి సమాస విచారములును
దశవిధదోషభేదంబులు నవరస
సంగతుల్ చజయవస ర లనియెడి
వర్ణసంకేతముల్ వట్రువల్ క్రారలు
కవికల్పితములైన కవులకృతులఁ
తే. చిత్ర లక్షణ కవితా విశేషములును
మఱియు రచనలఁగల యన్నిమార్గములును
కవుల కృపచేత నిత్యాదికంబులన్ని
తేటఁ జేసెద నవధారు దేవ! కృష్ణ! 5

క. వివిధగతి నవ్యకావ్య
ప్రవిమల హృద్యానవద్య పద్యమ్ముల స
త్కవితలు నుడివెడు (ప్రౌ)ఢు
లివి మున్నుగఁ దెలియవలయు నెంతయుఁ గృష్ణా! 6

క. గాథలు ద్రవ్వక మిక్కిలి
మాధురిగాఁ బూర్వసుకవి మతములు పెక్కుల్
శోధించి [1]తెలియఁ జెప్పెద
సాధనముగ సకల యతుల సంజ్ఞలు కృష్ణా! 7

తే. అమర మున్నుగ యతి లక్షణములు నొడివి
జత పురాతన కవుల సమ్మతులు వ్రాసి
లాక్షణిక దక్షులెల్ల [1]భళాయనంగ
రచన చేసెద యతులేను రామకృష్ణ! 8

---

5. [1] రేఫఱకారముల్ (శా.) ప్రాసయతి నిర్వాహణ కొఱకు 'రేఫ' అను రూపము గ్రహింపఁ బడినది. రేఫ శబ్దమును గూర్చిన సమీక్షకు చూ. పీఠిక.

[2] బహువిభక్తిక (శా).

7. [1] తెలియఁ జేసెద (తి).

8. [1] 'భళా' అనురూపము. యతిస్థానఘటికమగుటచే నిర్ధారక ప్రయోగము.

వ అట్టిక్రమం బెట్టిదనిన నెఱింగించెద నవధరింపుము 9

విశ్రమస్థాన సంజ్ఞలు

తే జరగుఁ జరణాది విశ్రమస్థాన మనఁగ
పరఁగు రెండవ వర్ణంబు ప్రాసమనఁగఁ
దనరుఁ బ్రాసంబు నాల్గుపాదములఁ బెనుప
వలయు యతులన్ని పదముల న్నిలుపఁ గృష్ణ ! 10

క గురులిడిరేనియు నాల్గుం
జరణాదులనెల్ల గురులె చను నిడ, మొదలన్
ధర లఘు విడిరేనియుఁ ద
చ్చరణాదుల నెల్ల లఘువె చనునిడఁ గృష్ణా ! 11

[*అనంతుని ఛందోదర్పణము - 1 129]

క ఎన్నిట యతిరావలెనని
రన్నిట సంస్కృతమునందునగు విచ్ఛేదం,
బెన్నిట యతి రావలెనని
రన్నిటఁ దెలుఁగునకు మొదటి యక్షర మమరున్ 12

వ అన్నారీక గుణితప్రకారంబున నక్షరంబునకు యతులు
నిలుచునట్టి లక్షణము, 13

తే అరయఁ దలకట్టు దీర్ఘంబు నైత్య మౌత్వ
మొనరు నొండొంటికిం గొమ్ము నోత్వమునకుఁ
దనరుఁ దమలోన గుడుసు కేత్వంబు సుడులు
తమతమకు విల్పఁదగు విస్తృతముగఁ గృష్ణ! 14

యతులపేళ్ళు

క యతి విశ్రాంతి విరమము వి
రతి విశ్రమ విరమణము విరామము వడి వి

---

2 *వార్తాకవి రఘురామయ్యగారి దీపికయందు అని వ్రాఁతప్రతి. (శా).

శ్రుత విశ్రామము లనునివి
యతులకుఁ బదిపేళ్ళఁ జెల్లు నారయఁ గృష్ణా! 15

వ. అట్టి యతుల నామధేయంబులను [1]నక్కాలఁదుల తెలుంగును వివరించెద నది యెట్టం డేనియు —

సంస్కృతంబునకు యతి పాదచ్ఛేదసంజ్ఞఁ దనరు, నాంధ్రభాషా కవనంబున వర్ణోత్పత్తిస్థాన ప్రయత్నంబున ప్రత్యాహార ప్రయుక్త సూత్రంబున నాంధ్రప్రాకృత శాస్త్రోద్భవ తద్భవ తత్సమ వర్ణ నిరూపణ సామ్యంబునంజేసి వర్ణంబుల కన్యోన్య సంబంధంబులగుటచేత నాదిమ కవులు వివరించిన యతులలోఁ దెలుఁగున మొదటి యక్షరంబునకు విచ్ఛేదస్థానంబున రావలయుఁ గావునఁ దద్వర్ణోత్పత్తి క్రమంబు వివరించెద నవధరింపుము. అప్పరమేశ్వరు వలన వాయువును నా వాయువు వలన నాదంబును సంపన్నంబయ్యె; నన్నాదంబు హృత్కంఠ ముఖాంచితంబై కంఠతాలవ్యాద్యష్టస్థానజనితంబై యక్షరస్వరూపంబయ్యె; నయ్యష్టస్థానములెయ్యవి యనిన వివరించెద; నందు కంఠంబునందు అ ఆ లును కవర్గంబును హకారంబును విసర్జనీయంబులుం బొడమె; తాలువులను ఇ, ఈ లును చవర్గంబును యశలుం గడంగె; ఓష్ఠంబున ఉ ఊ లును పవర్గంబును ఉపధ్మానీయంబులుం బొడమె; మూర్ధంబున ఋ ౠ లును టవర్గంబును రషలును జెలంగె; దంతమ.న ఌ ౡ లును తవర్గ సలలును మెలంగె; కంఠతాలువుల ఏ ఐ లును, కంఠోష్ఠముల ఓ ఔ లును దంతోష్ఠముల వకారంబును, జిహ్వామూలంబున జిహ్వామూలీయమును, నాసిక ననుస్వారంబు నుద్భవించె; నందు తెలుంగున స్వరములతోఁ గూడిన స్వరయతుల యందలి అకార ఆకార ఐకార ఔకారములు కంఠస్థాన జనంబులు కావునను, ఇకార ఈకార ఏకారములు తాలుస్థాన జననంబులు కావునను ఉకార ఓకారంబులు ఓష్ఠస్థానజననంబులు గావునను ఏకస్థాన సామ్యంబు గలిగి అకార ఆకార ఐకార ఔకారముల కున్ను ఇకార ఋకార ఌకార (ఏకారము)లకున్ను, ఉకార ఓకారముల కున్ను ఇవి యొండొంటి కన్యోన్యంబులగుట స్వరయతి యనవలసి

16. [1] అక్కాశదుల (అ. శి. వ్రాఁతప్రతి).

వచ్చుటఁజేసి యివి స్వరయుక్తంబైనవి ; గనుక స్వరయతి యనఁబరఁగు ఈ స్వరములు బహుభేదంబులఁ బ్రవర్తిల్లు ; నవి యెయ్యవి యంటేని— స్వరయతి[యన],గూఢస్వరయతి[యన],కాకుస్వరయతియన, ఋకారస్వర యతియన, శకంధ్వాదియతియన, భిన్నయతియన, అఖండయతియన, నిత్య సమాసయతియన, దేశ్యయతియన, విభాగయతియన, ప్రభునామాంత యతి యన, ఆదేశయతియన, ప్రాదియతియన, ప్లుతయతియన, వృద్ధియతియన, తవల్కారయతియన, స్వరవిరామయతియన, ఘఞ్ యతియన, నఞ్ సమాస యతియన, అలుగ్విరతియన నిన్నిభేదముల స్వరయతులయందు నంతర్భా వమేయని ప్రౌఢకవులు వాడుదురు. మన్మతంబున నందుఁ గొన్నిగ్రహించి, స్వరయతియే ముఖ్యముగా నెంచినార ; మిఁక నందు — వర్గయతికి — కంఠమున కవర్గువున్ను, తాలువున చవర్గువున్ను, మూర్ధంబున టవర్గు వున్ను, దంతమ్ముల తవర్గువున్ను, ఓష్ఠంబుల పవర్గువున్ను జనించెఁ గావున ఆయావర్గ చతురక్షరమ్ములకు నన్యోన్య సంబంధమ్మున వర్గయతి యనం బరఁగె. ఇఁక నందు సరసయతి — శకార చవర్గులు తాలుస్థాన కమ్ములుగావునఁ బ్రాకృతాంధ్ర సూత్రముల శవర్ణసామ్యంబు సవర్ణంబు నకుఁ గావున శకార షకార సకారమ్ములు ఏకప్రత్యాహారసూత్రప్రయుక్త మ్ములై సరసమగుటయున్ను, అకార హకారమ్ములు కంఠస్థాన జననమ్ము లగుటను, హకార(యకార)మ్ములు ఏకప్రత్యాహార యుక్తములగుటకు అయహాలన్యోన్య సరసంబులయ్యె. ణకార నకారమ్ములకుఁ బ్రాకృత సూత్రాదులచేత సారూప్యంబున సరసంబయ్యెఁ గావున శషసలకు చఛ(జ) ఝులును, అయహాలును, నణలును, అన్యోన్యసంబంధంబులగుట సరస యతులనఁ బరఁగె. అభేదయతి — పవర్గ వకారమ్ములు, ఓష్ఠస్థాన జని తమ్ములు గావున పఫబభలకు వకారము అభేదయతియనఁ బరఁగె. సంయుక్తయతి — ఈ యతులు వర్ణంబుల కియ్యక్రారవత్తు గిలక వట్రు వలవలన సంయుక్తంబైయున్నకతన సంయుక్తయతియనఁ బరఁగె. ఇవి కారణంబులుగా వర్ణంబులకు సారూప్య సామీప్య ప్రత్యాహార ఏకస్థాన సంబంధబాంధవంబులు విచారించి యతులు నిర్ణయించి నిలుపవలయు. ఈ సంబంధ వివరణంబులు పూర్వకవివరులు నిగూఢంబు చేసిరి గావున నవి వివరించి తేటఁ జేసితి నవధరింపుము.

యతులు కవితామాహాత్మ్యంబునందాది భీమన్నగారి మతంబున దశవిధము లనఁబడియె. తదనంతరంబ యనంతన్న శ్రీధరాథర్వణాచార్యాదులైన లాక్షణిక దక్షుల లక్షణమ్ముల [2]పదియే నిరువది నాలుగన నెన్నఁజెన్ను వహించె వెండియు వార్తాకవి [3]రఘునాథయ్యగారి దీపికయందును, ఛందస్సార సంగ్రహాది మహాకవుల లక్షణమ్ముల నిరువదేశ(డ)నఁ జాలప్రసిద్ధిచే గణనకెక్కె మఱియు నుభయకవి లక్కాభట్లు, తాతంభట్లుగారు రచింపఁ వెలయు ఛందమ్ముల [4]నేఁబదైదనఁ దగిల యతులు కృతులం బ్రకాశముగాక నిగూఢంబైయుండె; నిన్నిమతంబులం బ్రబంధంబులం బ్రసిద్ధమ్ములై ప్రకాశించునట్టి యతులు ముప్పదెన్మిదనంగలిగి వెలయు; నవి యెయ్యవియంటేని తల్లక్షణమ్ములను నన్నయభట్టు, సోమయాజి, యెఱ్ఱాప్రెగ్గడనందగు ప్రబంధపరమేశ్వరుండును, భాస్కరుండును, సూరపరాజు, ఆంధ్రకవితాపితామహుండగు [5]అలసాని పెద్దనాది మహాకవి ప్రయోగలక్ష్యమ్ములును విశదంబుగాఁ దేటతెల్లమై యుండు; నట్లు [6]ముప్పదెన్మిదగు నతుల యతుల నామధేయమ్ములును దల్లక్షణమ్ములును లక్ష్యమ్ములును వివరించి ప్రపంచమ్మున సంచరింపఁగల వన్నియుఁ గ్రమంబుగ వివరించెద నవధరింపుము. — 16

---

16. [2] అనంతిన ఛందోదర్పణమున 24 యతులున్నవి. శ్రీధరాథర్వణచ్ఛందము లుపలబ్ధములు కావు. అథర్వణచ్ఛందమున 29 యతులు, శ్రీధరచ్ఛందమున 30 యతులున్నట్లు రంగరాట్ఛందమునఁ జెప్పఁబడెను. (3-11, 14).

[3] రఘునాథయ్య దీపికలో 36 యతులున్నవి. (మదరాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయములోని వ్రాఁతప్రతి. D. No. 1329). ఛందస్సార సంగ్రహము. అలభ్యము.

[4] లక్కాభట్ల ఛందము అలభ్యము. తాతంభట్ల కవిచింతామణియందు 15 యతులే కలవు.

[5] 'అలసాని' అని లక్షణశిరోమణి వ్రాఁతప్రతి.

[6] 'ముంబదెన్మిది' అని ల. శి. వ్రాతప్రతి.

సీ. స్వర, వర్గ, సరస, దేశ్య, జ్ఞో, భయా, ఖండ,
 బిందు, భిన్న, ప్రా, ద్యభేద, వృద్ధి,
మా, ప్లుత, నిత్యసమాస, గూఢస్వర,
 వ్యంజన, ఋత్వ, విభాగ, కాకు,
సావర్ణ్యములు, ననుస్వారోష్మ, [1]ఋత్వాను
 నాసికా, దేశముల్ ప్రాస విరమ
ణము, వికల్ప, ప్రభునామ, సంయుక్త, శ
 కంధులును, యశవర్గ ద్వయంబు,

తే. చక్క, టెక్కటి, పోలికల్, సరవిరివడి,
యన మఱియు సవర్ణప్రాసయతి, యలుక్స
మాసయతి(యును) షుఞ్, నఞ్ సమాసము లన,
యతులు [2]ముప్పదియెన్మిదౌ నన్ని సుకవి
రాజు లెన్న నౌన ర్తు(ను) రామకృష్ణ! 17

క. భువి యతి ప్రాసము లెఱుఁగని
కవి కవితలు వితలు, వెతలుగాక కవితలా?
భువి యతుల ప్రాస(ము)లగతి
కవి దెలిపి రచింపవలయుఁ గబ్బము కృష్ణా! 18

క. తెలియని వన్ని యబద్ధ
మ్ములని(యుఁ)గని పదరి దిద్దఁబోకుఁడు కవితా
కలనాపరులగు లాక్షణి
[1]కులవలనఁ దెలియవలయుఁ గుమతులు కృష్ణా! 19

---

17. [1]ఋత్వాను (ల. శి. వ్రాఁతప్రతి). [2]ఇందు "ముప్పది తొమ్మిదా" అని ల. శి. వ్రాఁతప్రతి పాఠము. కాని 16 వ. వచనమున, 25 వ పద్యమున "ముప్పది యొనిమిది" అను పాఠమే కలదు. ఈ గ్రంథమున వివరింపఁబడిన యతి భేదములు ముప్పదియొనిమిదే.

19. [1]కులవలనం దారు తెలిసికొఁదగుఁ గృష్ణా! (తి).

సీ. మార్జాల మొకటి నెమ్మదిఁ దెచ్చి యందిడ
నాలుగు పాదాలు నడచుఁ గడఁగి
తుదనెత్తుగీతనఁ దోఁక లేవఁగఁ బట్టి
పరువడిఁ బరువడిఁ దఱుమఁదఱుమ
వడి నీవు మీతాత వచ్చిన యంటినా
బొమ్మని యదలింపఁ బోవ యతులు
మునులు, సన్యాసులు పనుపఁ బద్యంబు ప
ద్యస్య లక్షణమనునదియె కాక

తే. వడిగలుగ రాట్నమున నాలుగడుగులందు
ప్రాసములు గల్గునే క్రిందఁ బైనఁ గలవఁ
టనుచుఁ బలికెడు సర్వజ్ఞులైన కవుల
కిట్టి లక్షణ లక్ష్యము లేల కృష్ణ ! 20

ఆంధ్రభాషాభూషణము - (ప 10)

క. గుణదోషంబు [1]లెఱింగిది
గుణ మది దోషమని పూజఁ గొందురు సుకవుల్
[2]గుణములు దోషములని దు
ర్గుణములు గుణములని పూజఁ గొందురు కుకవుల్ 21

వ. అనినారటుగావున లక్షణహీనుండయ్యును లక్షణజ్ఞుండైన విధంబున మేధావిహీనుండయ్యును క్షుద్బాధార్థ నిమిత్తంబుగా డాంబికాడంబర నామధేయంబు లిడికొని వేషంబులు గైకొని సంచరించు కించిజ్ఞుల కిందలిలక్షణంబులుం జవులు సొరవు వదన గహ్వరంబులం జొచ్చి వెడల వవియట్లుండె వెండియు లక్షణ కవితా విశేషజ్ఞులకు వలయుఁ గావునఁ దద్విశ్రమ బోధకంబులు తేటగా నిరూపించెదను సావధానంబుగా [1](నవ)ధరింపుము 22

21 [1] లెఱిఁగి యిది గుణమిది [2] గుణదోషము లెఱుఁగక దుర్గుణములె గుణములని పూజఁ గొందరు కుకవుల్ (ముద్రితప్రతి పాఠములు)

22. [1] సాధరింపుము (కా).

తే. అచ్చులనఁగా స్వరములన నాదులొప్పు
హల్లులన వ్యంజనములనఁ గాదులొప్పు
నమరు ననునాసికలనఁగ ఙ మ ఞ ణ న లు
భువిని నంతస్థలన యరలవలు చెలఁగు
నూష్మలనఁ జెల్లు శషసహ [1]లొనరఁ గృష్ణ! 23

వ. మఱియు, 24

యతుల నామధేయముల

సీ. స్వర వర్గ సరసదేశ్యజ్ఞోభయాఖండ
బిందు భిన్న ప్రా ద్యభేద వృద్ధి
మా ప్లుత నిత్యసమాస గూఢస్వర
వ్యంజన ఋత్వ విభాగ కాకు
సావర్ణ్యములు ననుస్వారోష్మ [1]చుత్వాను
నాసికాదేశముల్ ప్రాసవిరమ
ణము వికల్ప ప్రభునామ సంయుక్త శ
కంధులును యశవర్గ ద్వయంబు

తే. చక్కటెక్కటి పోలికల్ సరవి రివడి
యన మఱియు సవర్ణప్రాసయతి యలుక్స
మాస యతియును ఘఞ్ నఞ్ సమాసములన
యతులు ముప్పది యెన్నిదౌ నన్ని సుకవి
రాజు లెన్న నొనర్తు(ను) రామకృష్ణ! 25

క. ♦♦ధర సహజ స్వర గూఢ
స్వరకాకు వ్యంజనములు చను నెల్లెడలన్
స్వరయతులు నాల్గు తెలుఁగులు
పరువడి తద్విధము తేట [1]పఱపెదఁ గృష్ణా! 26

23. [1]ఒనరు (ల. శి. వ్రాఁతప్రతి పాఠము).
25. [1]ఋత్వాను (ల. శి. వ్రాఁతప్రతి).
26. [1]తేట బఱపెద (ల. శి. వ్రాఁతప్రతి పాఠము).

వ. అట్టి, స్వరయతులు చతుర్విధము, అందు మొదలి (1) సహజ స్వర
యతి లక్షణము. 27

తే. పద్యచరణాది నచ్చు(లు) పరఁగ నిలిచి
యచ్చు హల్లులపై స్వరమందు సంధి
యదియె సహజస్వర విరామ మండ్రు సుకవి
వరులు స్వరయతుల(ందు గోపాల) కృష్ణ! 28

*(అనంతుని ఛందోదర్పణము - 1-92)

తే. ప్రాది నిత్యసమాస శబ్దములు గాక
పెఱ పదంబులపై నచ్చు బెరసినప్పు
డన్నియును స్వరయతులగు సాంబగురుఁడు
శ్రీశుఁ డమరాన్వయాబ్ధి పూర్ణేందుఁ డనఁగ. 29

[కవిజనాశ్రయము - సంజ్ఞ - ప. 63]

క. అఆఐఔలకు మఱి
ఇఈలు ఋకార సహిత మె ఏలకునై
ఉఊల్ దమలో నొడఁబడి
ఒఓలకు వళ్ళగు న్నయోన్నత చరితా! 30

అనంతనగారు - [ఛందోదర్పణము - 1-82]

ఆ. అగు నకారమునకు నైత్వౌత్వములు వడి
ఈకి ఋత్వమునకు నేత్వ మమరు
నుత్వమునకుఁ దనరు నోత్వ మీగతి స్వర
యతులు విస్తరిల్లు నబ్జనాభ! 31

తత్ప్రయోగ లక్ష్యములు - [*కావ్యాలంకారచూడామణి - 7-33]

---

29. *ఇత్యాది "రఘునాథయ్యగారి దీపికయందు" - అని అ. శి. వ్రాఁత ప్రతి (కా).

తే. అవని ధర్మజుఁ బోలు నిత్యార్య చర్య
నాదిరాజుల దొరయు నిత్యేంద్రభూతి
నరులఁ బ్రహసించు బాహు దండాపమునను*
విధుకులాగ్రణి చాళుక్య విశ్వవిభుఁడు 32

వ. మఱియును — 33

[కావ్యాలంకారచూడామణి - 1-34]

ఆ. ఇనజుఁ[1] డీగి భారత్రీశుండు చతురత
నేకవీరుఁ డాజి బుజూతయందు
[2]బుూజరిపుఁడు సిరి, నహీనుండు భూవహ
నమున [3]విశ్వమనుజనాథ విభుఁడు 34

చిత్రపు భీమన సీసముతో గీతి —

తే. భృగు వసిష్ఠాది (ముని) మనోభీష్టఫలద
ఋగ్యజుస్సామ నుతపద యీశ భక్త
సమితి రక్షింపు మనియెడి సంజ్ఞలెల్లఁ
గూడఁ జెప్పిన నీగతి గుణకమైత్రి 35

♦భాస్కరుఁడు —

తే. ఉర్వి నగ్రజభక్తుఁడై యోర్పు గలిగి
ఊర్మిళానాధువలె మఱియొక్క పురుషుఁ

---

32 *"శ్రీధరుఁడు" అని ల. శి. వ్రాఁతప్రతి

34 [1]"ఈఁగి" సారబిందుకముగా శా. ప్రతి [2]ఋక్షవిభుఁడు సిరి
నృపేంద్రుఁడు భూవహ (వ్రాఁతప్రతి పాఠము) [3]విశ్వనాథనృప
వరుండు (వ్రాఁత ప్రతి పాఠము దీనిని గ్రహించిన యతిభంగమగును)

36 ఈ పద్యము భాస్కర రామాయణమునఁ గానరాదు భాస్కర
చ్ఛందములోనిది కానోపును గణపవరపు వేంకటకవిగారి ఆంధ్ర
ప్రయోగరత్నాకరమునందు భాస్కరచ్ఛంద ముదాహృతము

ఘురు శరముఁ బూన నేర్చునే యొనరననుచు
సన్నుతించిరి సాకేత జనము లెల్ల. 36

శబ్దశాసనుఁడు - ఆదిపర్వము చంపకము ౧-వ పాదమున సహజస్వర యతి ప్రయోగ లక్ష్యము — [1-15]

చ. అమల సువర్ణశృంగఖురమై కపిలంబగు గోశతంబు ను
త్తమ బహువేద విప్రులకు దానముఁ జేసినఁ దత్ఫలంబు త
థ్యమ సమకూరు భారతకథాశ్రవణాభిరతి న్మదీయ చి
త్తము ననిశంబు భారత[1]కథాశ్రవణప్రవణంబు గావునన్. 37

సంకుసాల నరసన్న కవికర్ణరసాయనము చం. నాలుగుపాదాల లక్ష్యము [5-122]

చ. అడుగని యండజాదులకు నాఁకలి దీఱక యున్నె, దీనుఁడై
యడిగెడివాఁడు నెంత ఘనుఁడైనను హీనుఁడు గాఁడె, హీనుఁడై
యడిగెడివాఁడు తృప్తిపరుఁడౌనె, యతృప్తుఁడు సౌఖ్యమొందునే,
యడుగుట యెన్నిజన్మముల కాఱడి నెవ్వగవో తలంపఁగన్. 38

*అచ్చవెల్లి రంగన్నగారు రామాయణము ద్విపద ౧ పాదార్ధమున సహజ స్వరయతి లక్ష్యము —

ద్విపద. ఎనఁగి దివ్యులఁ బెంప ఋషుల మన్నింప
నసురుల శిక్షింప నవనిఁ బాలింప. అన్నారు 39

వ. ఇవి సహజస్వరయతికి లక్షణప్రయోగలక్ష్యములు. ఇఁక నందు — 40

---

37. [1] కథాశ్రవణంబు గావుతన్ (తి).

39. * ఈ ఆశ్వాసమునందలి 220 పద్య శీర్షిక యందు 'అచ్చవెల్ల రంగ నాథుఁడు' అని లిఖితమై యున్నది. ఇందు "అచ్చవెల్ల - వెల్లి" అను నుభయరూపములు గానవచ్చెడు.

(2) వర్గయతి లక్షణము

సీ. కరతలాంచిత దర గాంభీర్య సాగర
ఖగరాజకేతు రంగ ఘన నిభాంగ
చక్ర నందక పాంచజన్యాది సాధన
ఛత్ర గోవర్ధన ఝుష శరీర
టంకారి చాప కుఠార శోభితకర
డంభప్రపంచనాటక విహార
తలఁప నన్నియును మిథ్యయు నీవ తథ్యంబు
దక్షారి వినుత సంధా నిధాన

తే. పరమ కరుణాలవాల వైభవ విశాల
ఫాలలోచన సఖ గోపబాల యిటులఁ
జను కచటతప వర్గ లఙ నజణమలు
దక్కఁ దక్కిన యీ నాలుగక్కరముల
యందు నిలిచిన నది వర్గయతులు కృష్ణ! 41

భీమనగారు [కవిజనాశ్రయము - సంజ్ఞ ప 65]

క. నిక్కువమయ్యెడి వర్గుల
యక్కరముల వళ్ల నిలుపనగు ఙఞణనమల్
దక్కఁ బెఱ నాలుగింటను
దిక్కరి సన్నిభుఁడ! రేచ! ధీజన వినుతా! 42

అనంతనగారు - [ఛందోదర్పణము - 1-105]

క. [1]నెలకొని కచటతపంబుల
తలకొక్కక వ్రాయి దొలఁగఁ దమ తమ నాల్గున్
విలసిల్లు వర్గయతులనఁ
గలికల్మషతిమిరహరణ ఘననిభ వర్ణా! అన్నారు 43

---

43 [1]తలకొని (ఛం. ద. పా.)

ఇందుకు ప్రయోగము శబ్దశాసనుఁడు ఆదిపర్వము ఉ. ౪-వ పాదమున లక్ష్యము [1-22]

ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁ జేసి ఘోర సం
సారవికార సంతమసజాల విజృంభముఁద్రోచి సూరిచే
తో రుచిరాబ్జ బోధన రతుండగు దివ్యపరాశరాత్మజాం
భోరుహ మిత్రుఁగొల్తు మునిపూజితు భూరియశోవిరాజితున్. 44

వ. అన్నారు. ఇది వర్గయతికి ప్రయోగ లక్ష్యము. ఇఁక నందు — 45

(3) సరసయతి లక్షణము

సీ. అయహ లొండొంటితో నమరును, మఱి ఙనల్
చను నొక్కొటొకటితో సరవితోన,
చ ఛ జ ఝ ములఁ జెందు శషసలు దమలోన
నవియెట్టులన నుదాహరణ లివియె
ఆశ్రితామరభూజ యాదవకులరాజ
యమిత సంతతభోగ హరియనఁగ
నవనీతచోర గుణాఢ్య సర్వే(శ్వర)
సకలలోకాధీశ జానకీశ

తే. శాశ్వతోదారధీర కచ్ఛప శరీర
చక్రధర నక్రహర సుభాషావిశేష
సర్వ కారుణ్య రస వినిర్ఝర సమూహ
యనఁగ నీరీతి సరసవ ల్లమరుఁ గృష్ణ! 46

అనంతనగారు [ఛందోదర్పణము 1-107]

ఆ. ఙనలు చెల్లుఁ గమలనాభ యొండొంటికి
నయహ లొనరి యుండు హస్తి వరద

శషస లొనరి యుండు [1] చఛజఝమ్ములతోడ
సరస వర్ణనంగ జలధి శయన! 47

ఇందుకు ప్రయోగ లక్ష్యము - శబ్దశాసనుఁడు ఆదిపర్వము కందము ౨-వ పాదమున యకారహకారములకు లక్ష్యము - [1-16]

క జననుత కృష్ణద్వైపా
యనముని వృషభాభిహిత మహాభారత బ
ద్ధ నిరూపితార్థ మేర్పడఁ
దెనుఁగున రచియింపు మధిక ధీయుక్తి మెయిన్ 48

మఱియు నందే యీ వడికే అకార హకారములు యతి నిల్చినందుకు ఉత్ప లము ౪-వ చరణముననునన్నయభట్టు ప్రయోగ లక్ష్యము [ఆది 6-111]

ఉ ఇమ్ముల నాత్మరక్ష విధియించు విధమ్మున మంత్రరక్ష య
త్నమ్మునఁ జేయఁగా వలయుఁ దత్పరిరక్షణశక్తి నెల్ల కా
ర్యమ్ములు సిద్ధిఁబొందుఁ బరమార్థము మంత్రవిభేదమెన్నఁ గా
ర్యమ్ములు నిర్వహింపఁగ బృహస్పతికైనను నేరఁ బోలునే 49

మఱియు నందే ఙకార సవర్ణంబులకు కం ౨-వ పాదము లక్ష్యము. [ఆది 6-112]

క పలుమఱు శపథమ్ములు నం
జలియును నభివాదములును సామప్రియ భా
షలు మిథ్యావినయంబులు
గలయవి దుష్టస్వభావ కాపురుషులకున్ 50

మఱియు అకార హకారములకున్ను, ఙకార నకారములకున్ను కృష్ణ గోపికాలంకారమున - ఉత్పలము ౧-వ పాదమున ౽-వ యడుగున ౪-వ చరణంబున ప్రయోగ లక్ష్యము —

47 [1] ఒనరియుండుఁ జఛజఝ - అని ముద్రితముపై సరళాదేశము చేయవలెం. లిఖిత ప్రతిలో సరళాదేశము లేదు స్పష్టార్థము ఇందును జశారాదేశము చేయఁబడలేదు.

ఉ. హారము లున్నత స్తనములం దొడఁ గూర్చు రచింపఁ బెక్కులం
కారములన్ గరమ్ములఁ దగన్ దనలీలల నింపొనర్చు శ్రీ
గౌరుచిఁ జూపు మాత్సరతి నైపుణ భేదములం బెనంగు నీ
శ్శౌరి లతాంగి యౌవనము సర్వము నీవిభుచేతఁ జిక్కదే. 51

వ. ఇవి సరసయతికి ప్రయోగలక్ష్యములు. ఇఁక నందు — 52

(4) దేశీయయతి లక్షణము

తే. అ ఇ ఉ ఏ ఓ లు మొదలైన యచ్చులందు
హల్లులొక్కొక్క యెడఁ జెల్లు యతులు కృతుల
నోషధీశార్క నేత్ర! భాసుర చరిత్ర!
యనఁగ దేశీయ సంజ్ఞలఁ దనరి కృష్ణ! 53

తే. అవని దేశీయ పదగత హల్లులకును
అ ఇ ఉ ఏ ఓ లు మొదలై యచ్చులకును
నెలమి దేశీయ సంజ్ఞలై కృతులఁ జెల్లు
నెలమి రాణించి వీచె తెమ్మెరలు చాల
ఇలను సుకవులు మెచ్చఁ గ్రిక్కిఱిసెఁ గృష్ణ! 54

వ. మఱియును, 55

తే. అఖిలకాంతయుఁ బ్రియము నెత్తమ్మ లనఁగ
నీశ్వరుఁడు మౌళిదాల్చెఁ గ్రొన్నెల యనంగ
నచ్యుతు భజింపు మీవు గ్రన్నన యనంగ
నమరు నీరీతి దేశీయ యతులు కృష్ణ! 56

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము - 1-19]

తే. అచ్చుతోఁ గూడి దేశీయ మనెడి విరతి
యెన్న నొక్కొకచోటఁ గ్రిక్కిఱియుఁ గృతుల
సరస లక్షణ కవులు గ్రచ్చుఱ నొనర్ప
ఖండితాసుర సముదాయ! యాంజనేయ! — అన్నారు. 57

ఇట్టి దేశీయపదంబు లెట్టి వంటేని —

సీ *మక్కువ, యెక్కటి, చక్కటి, సూడిద,
యేడ్తెఱ, పుయిలోట, యెల్లిదంబు,
గ్రచ్చఱ, మచ్చిక, పుచ్చడీక, బిడారు,
(వెుుతురు), రవణము వెరవు, నెమ్మి,
గారడము, వెడ, వెక్కసమును, వెద, వెన్ను,
వీనులు, (సా)మే(ను), వీసె, లగ్గు,
అలుక, రజ్జులు, వంత, యాబిడ, యీబిడ,
విరు, (డో)గిరంబును, వింగి, కడిఁది,
ఎఱుకువ, యెసకము, నఱిముఱి, కఱకటి,
యోహరిసాహరి, యుల్ల, మలఁతి,
బమ్మెర, నెమ్మోము, ప్రబ్బ, కట్టిఁడి, టక్కు,
కైలాటమును, లలి, గాలి, కడిమి,
అకు, విలాతి, సయ్యాట, ముంగడ, యెల్లి,
చిదురుట, పదరుట, ఎదరు, లులివు,
వాలాయ, మక్కటి, వరకువ, వేనలి,
వాఁగు, పొక్కుడు, మేటి, వాఁక, తోఁట,

తే కనలు గదురుట, తివురుట, కసవు, క్రేణి,
పొలఁతి, కోరలు, వి(సుగు), వందురి, రవంబు,
(చేను), మన్నన, చొప్పు, లొచ్చెము లనంగ
నవని దేశీయభాషలై యలరుఁ గృష్ణ! 58

వ (దీనికి వివరము) మక్కువ, ఎక్కటి, చక్కటి, సూడిద, ఏడ్తెఱ = భయము, పుయిలోట, ఎల్లిదము = జాగ్రత్త, గ్రచ్చఱ, మచ్చిక =

58 *ఇది వ్రాఁతప్రతిఁ బద్యరూపమున లేదు క్రింది పదచ్ఛేదరూపమునను నటనటఁ డీఁలతోను నున్నది తేటగీతి తుదిపాదము గలదు ఇందలి పదక్రమము కూర్చి సీసపద్యము రూపొందింపఁబడినది

పరిచితి; పుచ్చడీక, బిడారు = గని, [1]వెలుతురు - కాంతి, రవణము = ఒరుసుకొనేది, వెరవు, నెమ్కి, గారడ, వెక్కసము, వెడ = దూరము, వెద, వెన్ను, పీనులు, హరమేరు, లఘువ, పీశ, వెర, లగ్గు, యోగి, మాగి, వెసలు, అలుక, రజ్జులు, వంత = దుఃఖము, సొగసు, ఆబిడ, ఈబిడ, నిరుఓగిరంబు = అన్నము, నింగి = ఆకసము, కడింది, ఎఱుకువ = తెలివి, ఎసకము = హేళనము, మాడ్కి, అరిమురి, కటకటి, ఓహరి సాహరి = బోవుట వచ్చుట, ఉల్ల = తక్కువ, మలంతి, బమ్మెర = ఇంటిపేరు, నెమ్మోము, తగుల్నది, ప్రబ్బ, కట్టిఁడి, టక్కు = చేతిదుడుకు, కైలాటము, లలి, గాలి, కడిమి, ఆకె, విలాతి, సయ్యాట, ముంగడ = సామీప్యము, ఎల్లి, చిదరుట, వదరులు, ఉలివు = మణిగేది, వాలాయము, అక్కటిక, వరకువ = కోపము, వేనలి, వాఁగు, సొక్కుడు, మేటి, వాఁక, తోఁట, కనలు, గదురుట, తివురుట, కసువు, శ్రేణి = సమూహము, పొలఁతి, కోరలు, విసుగు, వందురి, రపంబు, ఆలమన్నన, చొప్పు లొచ్చెము — 59

వ. (ఇవి) దేశీయ యతికి లక్షణ లక్ష్యములు. 60

(5) జ్ఞయతి లక్షణము

సీ. యజ్ఞంబునకు జన్న మాజ్ఞప్తి కానతి
యాజ్ఞ కానయు సంజ్ఞకరయ సన్న
విజ్ఞాపనమునకు విన్నపంబను నివి
జ్ఞాకు నాతెలుఁగుల జరగు తద్భ
వములనఁ గలిగిన వానిలో జ్ఞయతినాఁ
జను నిల్పిన జసలు జ్ఞాకు వడులు
క్రమమున, దదుదాహరణలు దెల్పెదను సు
జ్ఞానాదికులు సర్వసములు నాఁగ

తే. జ్ఞానహీనులు దుష్టమానవు లనంగ
జ్ఞాతి హితుఁ డనరాని నిజంబు నాఁగ

---

59. [1]వాతిరి. (ల. శి. ప్రాఁతప్రతి.)

నళిన నాభుఁడు వచ్చె యజ్ఞమున కనఁగ
జ్ఞయతు లీగతిఁ జెల్లును ౘగతిఁ గృష్ణ! 61

అనంతనగారు [ఛందోదర్పణము 1-113]

తే. అప్రసిద్ధముల్ ౙ ఞ లు శబ్దాదులందు
[1]ఞాజ సంయుక్తి తద్భవ వ్యాజమునను
నజలతో నొంది విరతి యాజ్ఞప్తియనఁగ
జలరుహోదరాశ్రితుఁడు [2]సంజ్ఞాను లనఁగ 62

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1-22]

తే. జ్ఞాకుఁ దెనుఁగు తద్భవమయ్యు నా దలిర్చు
దాన భువి [1]నావడి జ్ఞాకుఁ దగు నిడంగ
ౘవ యశోజిత చంద్ర! ప్రజ్ఞా ఫణీంద్ర!
భంజితాసుర సముదాయ! యాంజనేయ! 63

భీమన ప్రార్థనాపంచకము - ఉత్పలము 2-వ పాదాన నకారజ్ఞకారములకు జ్ఞయతి ప్రయోగము లక్ష్యము

ఉ. శ్రీలలనా తనూభవ (విశేష) జగజ్జయ మూలఁ, మన్మథా
జ్ఞాలతికాలవాలఁ, రతినాథ [1]కరాళ మదాంధ గంధ శుం
డాల విలో(ల) బాహు విలురత్కరవాలఁ, విశాలఁ, మంచవా
తూలఁ, మదీయ కాంత ధృతి దూలఁగ నేపునవీవకుండుమీ. 64

---

62. [1] జ్ఞాఖ సంయుక్తి (ల శి వ్రాఁతప్రతి)
[2] సుజ్ఞానులనఁగ (ఛం ద)

63 [1] నావడిజ్ఞాఖ — ఈపాఠమే ల సా సం ముద్రితప్రతిలోను నున్నది. ఇందు వడిలోని 'డి' గురువు కావలసివచ్చును భిన్నపదములు గాన గురువు కాఁజాలదు. అప్పటున గణభంగమగును 'దానభువిని నావడి జ్ఞాఖ' అని సవరింపనగును.

64. [1] మరాళ (సులక్షణసార పాఠము).

మఱియు సోమయాజి ప్రయోగము - శాంతిపర్వము - కందము ౪-వ పాదమున న వర్ణమునకు జ్ఞాయతి లక్ష్యము [5-90].

క. జ్ఞానంబు వడయుటకు వా
జ్మానసములను నియతములు గావింతురు స
న్మానిత శాంతి కొఱకు వి
జ్ఞానంబున నాత్మనియతి సలుపుదురు బుధుల్. 65

మఱియు వరాహము ఉ. ౩-వ పాదమున నకారమునకు జ్ఞయతి ప్రయోగ లక్ష్యము [1-95].

ఉ. ఆనలినాక్షి నవ్వుటయు నంతన నామహిమంబు దూలెనో
కాని వసుంధరాధిప! వకావకలై పడిపోయి బ్రహ్మ వి
జ్ఞానము, వేదశాస్త్ర పఠన ప్రతిభా విభవంబు గానవి
ద్యా నిపుణత్వమున్, దపము, ధర్మవిధిజ్ఞతయున్, వివేకమున్. 66

జ్ఞకారమునకు అల్లసాని పెద్దనగారు సత్యావధూప్రణయప్రబంధమున మత్తేభము ౧-వ పాదము లక్ష్యము.

మ. కనువిందై యభిషిక్తుఁడైన విభునాజ్ఞం గొల్వులో సీత యి
చ్చిన ముక్తామణిహారమెవ్వఁడు ధరించెన్ మేరుకూటంబుఁ జు
ట్టిన మిన్నేఱనఁగా మెడన్ బెడఁగుఁ బుట్టింపంగ నయ్యాంజనే
యు నజేయున్ గరుణావిధేయు నిరపాయుం గొల్తు వాంఛారతిన్. 67

వ. ఇది జ్ఞయతి లక్షణము. ఇఁక నందు, 68

(6) ఉభయయతి లక్షణము

తే. వెలయు యుష్మదస్మచ్ఛబ్దముల దకార
[1]హల్లుతో నచ్చు యుతములై చెల్లు విశ్రు

69. [1] హల్లులతో నచ్చు — అని లిఖితప్రతిపాఠము తృతీయావిభక్తి ప్రత్యయము 'తో' దీర్ఘాంతము. ఈ హ్రస్వాంతరూపము అసాధువు. కాన సవరింపఁబడినది.

త మ్ముభయయతియన యుష్మదంఘ్రియుగళ
మాశ్రయించెద మతి నస్మదవన కృష్ణ! 69

*అనంతనగారు—

ఆ. [1]యుష్మదస్మదనెడి యుభయంబునకుఁ [2]బొల్ల
నచ్చుగూడి ద్వివిధమయ్యె విరతి,
తరమె కృష్ణ! యుష్మ దవతార కథనమ్ము
లభినుతింప నస్మదాదులకును. 70

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1-15]

తే. జగతి యుష్మదస్మచ్ఛబ్ద యుగళమునవె
తగునుభయరూపయతి యస్మదలఘు సుకృతి
యనవి వెలయుటయది యుష్మదతిశయమన
భంజితాసుర సముదాయ! యాంజనేయ! 71

ఇది లక్షణ; మిఁక నన్నయభట్టు ఆదిపర్వము సర్పయాగము పట్టుఁ
క. ౨-వ పాదమున ఉభయయతి ప్రయోగము లక్ష్యము [2-216].

క. ప్రస్తుత ఫణి [1]సత్త్రిభయ
త్రస్తాత్ములమైన యస్మదాదుల కెల్లఁ జా
స్వస్తియొనర్పఁగ నవసర
మస్తికునకయ్యె నిప్పు డంబుజనేత్రా! 72

వ. ఒక్కొక్కదిక్కున వికల్పయతిన్ని ఈ ఉభయయతిన్ని ఒకతీరై కనఁ
బడును. ఇది ఉభయయతి లక్షణము. ఇఁక నందు, 73

---

70. * ఈపద్యము నేఁటి ముద్రిత ఛం. ద. న కానరాదు.

[1] యుష్మదస్మదనెడి - యుష్మదస్మత్తనెడి - అని యుండవలెను. మూలపాఠములోని అనుకరణసంధి విలక్షణమైనది.

[2] పొల్పు (పా).

(7) అఖండయతి లక్షణము

తే ఉక్కు అన గ్రచ్చు అన నేపతో లమాస
గ్రక్కదల తెమ్మెరనఁగ నారాయణాఖ్య
నాకలోకైకము లఖండనామయతుల
కిరవు హల్లులపై స్వరమిడినఁ గృష్ణ! 74

అధర్వణాచార్యులు [అధర్వణచ్ఛందము]

క ఆనారాయణ లోకే
శానేక పదమ్ము లచ్చు లక్షరములు రూ
పైన తదక్షరమేవడి
గానిడిన నఖండ నామకంబగుఁ గృతులన్ 75

దీపికయందు వార్తాకవి రఘునాధయ్యగారు —

తే ద్వీపనాక నిత్యప్రభు దేశ్యయతులు
వ్యంజన స్వర గూఢస్వరాది యతులు
వృద్ధియతులు నిజాఖ్యల వెలయు నివియె
నగు నఖండముల్ యతులకు హల్లులిడఁగ 76

మఱియు రఘునాధయ్యగారు —

క [1] అలనిత్యసమాసములో
పలఁజుమ్మీ దేశ్యయతులు ప్రభునామయతుల్
తలఁపఁగ నిత్యసమాసమె
యలరు నఖండంబనంగ నయ్యెయెడలన్. 77

చిత్రపు భీమనగారు —

ఉ ఉక్కు అనాఁగఁ దెమ్మెరన నొప్పుగ నేపఅ నోలమాస నా
గ్రక్కదలంగనా మఱియు గ్రచ్చుఅనాఁ జనునిట్టివన్నియున్

72. 1 భయాయస్తా (సం॥ భా॥ పాఠాంతరము)

77 1 అలినిత్ం (తి.)

నెక్కొను దేశ్యపున్యతులు నిత్యసమాసములట్ల వచించినా
రొక్కమతంబునం దివియు నుర్వి నఖండములంద్రు సత్కవుల్. 78

వ. మఱియును, 79

♦♦క. *ఉక్కఱ దెమ్మెర లేపఱ
గ్రక్కద లన నోలమాస గ్రచ్చఱ లనఁగా
పెక్కుపదము లిరుదెఱఁగుల
నిక్కమని యఖండయతి గణించిరి సుకవుల్. 80

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము

తే. ఒక్క వర్ణంబె స్వరమూఁద నొకట స్వరమ
గలియకుండఁగఁ గూర్తు రఖండయతుల
[1]రామపదపద్మసేవా వరాళియనుచు
భంజితాసురసముదాయ! యాంజనేయ! 81

[*కవిజనాశ్రయము. సంజ్ఞ. 66]

ఉ. మానుగ విశ్రమాక్షర సమన్వితమై స్వరమూఁదినం దదీ
యానుగుణాక్షరంబె కొనియైనను జెప్పఁగనొప్పు నీక్రియట్ల
భానుసహస్రభాపి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
[1]పూనికతో నఖండవడి పొల్పగు నాదికవిప్రణీతమై. 82

వ. మఱియుఁ బాఠాంతరమున — 83

ఉ. *మానుగ నింద్రచంద్రగణ మధ్యమునందు యతి ప్రయుక్తమై
కానఁగఁ బడ్డఁ దత్స్వర వికల్పముసేయక యక్షరంబకాఁ

---

80. * ఇది యేలక్షణగ్రంథము లోనిదో ?

81. [1] రామ పదపద్మలోల వరాళి. (తి; ల. సా. సం.)

82. * 'పాలుకురికి సోమేశ్వరుఁడు' అని ల. శి. వ్రాఁతప్రతి.

[1] పూనినచో నఖండయతి (క. జ. అ.)

84. * ఆంధ్రప్రయోగరత్నాకరము దీనిని ఛైరవచ్ఛందములోనిదిగఁ జేర్కొనెను.

బూన నఖండనామవడి పొల్పగు నాదికవి ప్రణీతమై
భాను సహస్రభాసి వృషభాధిపుఁడన్నటు లర్థయుక్తమై 84

కవిలోకసంజీవనియందు ముద్దరాజు రామభద్రయ్యగారు [1-89]

మ సుకవిస్తుత్యముగా నఖండవడి నిల్పు న్విశ్రుతంబై యొకా
నొకచోటన్ జలజాతజాతశతమన్యుల్ సన్నుతుల్సేయఁగా
సకలోర్వీవలయంబుఁగాచుటకుఁ గంసాదిప్రమత్తాభియా
తికులంబెల్ల నడంచినాఁడు జితదైత్యేంద్రుం డుపేంద్రుండిలన్ 85

వ అన్నారు మఱియును — 86

క ఛందస్సూత్రంబులలోఁ
బొందైన యఖండయతులు బుధనుతముగఁ బెం
పొంద లిఖించితి నింకొక
ఛందంబున వళ్ళఖండసంజ్ఞను జెల్లున్ 87

క అవి కొందఱు మెచ్చరు మే
లవునని కృతులందు సుకవులయ్యె యెడలన్
దివిరి రచించిరి గావున
వివరింతున్ దత్క్రమంబు విశ్రుతఫణితిన్ 88

ఆ. ఈయఖండయతి మహితబుద్ధిఁ దెలియని
వారు చెల్లదనుట కారణమునఁ
జతురబుద్ధిఁ దెలియ సమ్మతుల్ వ్రాయుదు
నిచ్చ సుకవి వరుల మెచ్చుగాఁగ. 89

సోమయాజి కర్ణపర్వము చం ౩-వ పాదమున 'అక్కఱు' యనుటకు
అఖండయతి ప్రయోగము లక్ష్యము [3-304]

చ మఱియు [1]నతండు సూరసుతు మర్మవిభేదన [2]మాచరింపఁగ
న్మెఱుఁగులు గ్రమ్మ నమ్ముల వినిశ్చల ధైర్యముపేర్మి నాతఁడు

90 [1] నరుండు సూతసుతు (సంశో భా)

[2] చరింపఁ గ్రొమ్మెఱుఁగులు. (ఆ. శి. వ్రాఁతప్రతి) ఇందు యతి చెల్లదు.

క్కఁబగఁ బెనంగినట్టియెడ నగ్గలికన్ వెస నమ్మహాభుజుం
డఱిముఱి చీఁకటిం గవియునట్లుగ రోదసినించె నమ్ములన్. 90

'గ్రచ్ఛల' యనుటకు సోమయాజి ఉద్యోగపర్వము చం. ౪-వ పాదమున అఖండయతి ప్రయోగము. లక్ష్యము [1-176]

చ. తఱియగునంతకున్ రిపునదగ్రత సైఁచుట నీతి, నీవు నా
కఱపినయట్లు చేయుము తగం జనియాతనిఁగాంచినన్ను నే
తెఱఁగుననైనఁ బొందఁగ మదిం దలఁతేనియు నింకనేల గ్ర
చ్ఛల మునివర్గవాహనుఁడవై చనుదెమ్మనునంత దీటెడున్. 91

'ఓలమాస' యనుటకు సోమయాజి అనుశాసనికము కందము ౨-వ పాదమ్మున అఖండయతి ప్రయోగము. లక్ష్యము [1-68]

క. అతిథి నినుఁగోరెనేనియు
మతిఁగింకిరిపడక యోలమాసగొనక నీ
వతనికిఁ బ్రియంబు సలుపుము
సతికిన్ బతిపనుపుచేఁత సద్గతి గల్గున్. 92

'గ్రక్కదల' యనుటకు [ఎఱ్ఱన] నారసింహపురాణము, చం. ౩-వ పాదమున అఖండయతి ప్రయోగము. లక్ష్యము [3-34]

చ. చదువులు గోలుపోయి యొకజాడయుఁగానక బమ్మరించు న
మ్మదునలివేల్పుదేర్చి వెసమ్రుచ్చుబడిన్ బ్రళయాబ్ధినీటగ్ర
క్కదలకదాడి వెట్టిన [1]సగర్వభవత్తిమిరూప[2]మడ్డు స
మ్మద మలరారియుండు మునిమానస పూరముల న్జగన్నిధీ. 93

'తెమ్మెర' యనుటకు సర్వదేవుని ఆదిపురాణము, చంపకము, ౪-వ పాదమున అఖండయతిప్రయోగము లక్ష్యము —

చ. మరువముఁ బొందిపొంది విరిమల్లియపూవులఁ జెంది చెంది వే
సరములు గ్రోలిక్రోలి జలజాత పరాగము దోలితోలి క

93. 1 యఖర్వ (ముద్రిత నృసిం. పురా.)
2 మిప్పుడున్ మదరుచిగ్రోలుచుండు (ముద్రిత నృసి. పురా.)

ప్పురముల నెంచియెంచి సురపొన్నల తావుల నందియుంది తె
మ్మెరలు నిరంతరంబును భ్రమించుచునుండు వనాంతరంబులన్. 94

'నారాయణ' శబ్దమునకు ఎఱ్ఱాప్రెగడ ఆరణ్యపర్వ ఉత్పలము ౪-వ పాదమున అఖండయతి ప్రయోగము లక్ష్యము [7-౧72]

ఉ. నీయభిలాషయేను మదినిక్కమెఱుంగుచు నుగ్రశౌర్యుఁడే
జోయుతుఁ బార్థు నోర్తునని మాచెద నీకటులేల తీఱు, రా
ధేయ దయావిధేయుఁడు విధేయజగత్త్రియుఁ డవ్యయుండు నా
రాయణుఁ డమ్మహాత్మునకు రక్షకుఁడేరికి వాఁడు సాధ్యుఁడే? 95

'నాక' శబ్దమునకు సోమయాజి విరాటపర్వము కందము ౨-వ పాదమున అఖండయతి ప్రయోగము లక్ష్యము [5-124]

క. మును వెఱతునేయ మీరలు
నను నేసినఁగాని యనుడు నాకేశసుతున్
ధనురాచార్యుఁడు నిరువది
సునిశిత బాణములనేసెఁ జూపఱు పొగడన్. 96

'లోకైక' శబ్దమునకు వృద్ధియతియు న్యును అఖండయతియైనందులకు లక్ష్యము భాస్కరరామాయణము విభీషణవాక్యము ఉత్పలము ౨-వ పాదము ప్రయోగ లక్ష్యము [యుద్ధకాం. 165]

ఉ. ఓకపివీరులార! కరుణోదధి నీ రఘురాము సర్వలో
కైక శరణ్యునిన్ గొలువఁగా నిటువచ్చితి నొండుగాదు నా
రాక, మహాపరాధియగు రావణు తమ్ముఁడ, నే విభీషణా
ఖ్యాకుఁడ, వీరు నాసచివు లర్కకులాగ్రణి! చిత్తగింపవే. 97

ఇఁక 'ఏక' శబ్దమునకు ఏకభీమనగారు కందము ౨-వ పాదమున అఖండయతి ప్రయోగము లక్ష్యము —

క. [1]భీమకరకామక్రోధా
నేకానల విస్ఫులింగ నిర్ఘాతహతిన్

98. [1] భీకర భీమక్రోధా. (తి.)

గాకపకారాగారము
ప్రాకటధూమాగ్నివటు పరావృతమయ్యెన్. 98

ఇఁక సహజ హల్లులకు అఖండయతి ప్రయోగలక్ష్యము.

శబ్దశాసనుఁడు ఆదిపర్వము కందము ౪-వ పాదమున అఖండయతి ప్రయోగము. [5-131]

క. నావచనమున నపత్యము
గావించుట గుంతి నీకుఁ గడు నెయ్యముతో
నీ వగచిన యీ యర్థముఁ
[1]జూవె మనంబునను దలఁచుచుండెద నేనున్. 99

భీమనగారి చంపకము మూఁడవపాదమున హల్లుకు అఖండయతి ప్రయోగము లక్ష్యము.

చ. వెలవెలఁబాఱి తాల్మి గడు వేగెద వగ్గముడింగి దీధితుల్
[1]బొలుపఱికుందికంది ననుబోటియబోలెను వాసినూచి చం
చలగతిఁ బొంది చిక్కితిఁ గృశాంగుఁడ వైతి శశాంక ! నీవునున్
గళిత సురంగమంగళ వికాస విభాసిని కుందభాషితే. (?) 100

భాస్కరుఁడు రామాయణము విభీషణవాక్యము ఉత్పలము ౨-వ పాదమున అఖండయతి ప్రయోగము లక్ష్యము [యుద్ధకాం. 142]

చ. అన్నవు తండ్రియట్ల విను మంతియకా దటమీఁద రాజ వే
మన్నను లెస్సయౌను [1]మణిమండనముఖ్యములైన కానుకల్
మున్నుగ సీతనిచ్చి జనలోకహితుంగని మమ్ముఁబ్రోవుమీ
సన్నపుకార్యముల్ వలదు సంధియ మే లటుగాక తక్కినన్. 101

---

99. [1] నూవె మనంబునఁ దలంతు సుందరి యెప్పుడున్. (అప్ప. 3-204)
99. 101 పద్యములలో అప్పకవి అఖండవడి పాఠమును దొలఁగించెను.

100. [1] పొలుపరికందిఖంది. (తి.)

101. [1] మణిహారములాదిగఁ బెక్కు కానుకల్. (అప్ప. 3-207).

క్షేమేంద్రుఁడు కందము ౨-వ పాదమున హల్లుకు అఖండయతి ప్రయోగ లక్ష్యము —

క. ఒకమతమున మ ధ్యానా
మికలను నిరువ్రేల సవ్యమిడి మఱియపస
వ్యకరముగ నిడఁ ద్రిపుండ్రము
ప్రకటమహాపాతకప్రపంచముఁ జెఱుచున్. 102

సూరపరాజుగారు రాఘవపాండవీయము ద్వితీయాశ్వాసమందు కందము ౨-వ పాదమున హల్లుకు అఖండయతి ప్రయోగ లక్ష్యము [4-153]

క. వేమఱు మన గుర్వశ్వ
త్థామలకీ ఘోరవీరతరుబాణకదం
బామిత వర్షము దుస్తర
మై మెఱసెఁ దదప్రభేద్యుఁడయ్యె నితండున్. 103

శబ్దశాసనుఁడు అరణ్యపర్వము చంపకము ౪-వ పాదమున హల్లుకు అఖండయతి ప్రయోగము లక్ష్యము [6-357]

చ. ఉరమునయందుఁ గన్నులు పృథూదరదేశమునందు నోరుఁ బ్ర
స్ఫురిత భుజద్వయంబునను భూమి ధరోన్నతభావమున్ గరం
బరుదుగ నుగ్రమైన వికృతాకృతితోడ నశేషసత్త్వ[1]ఘ
స్మరుఁడగుచున్నవాని [2]దివిజారిఁ గబంధునిఁ గాంచి రచ్చటన్. 104

సోమయాజి భీష్మపర్వము ప్రథమాశ్వాసము మొదల కందము ౪-వ పాదమున అఖండయతి ప్రయోగము లక్ష్యము [1-6]

క. కాలం బగుటయు నృపులకు
నాలము సమకూరె దీని కథలకు మదిలో

104. [1] ఘస్మరుఁడగు ...... దివిజారి. (అఖండపడికాని పాఠము. అప్ప. 3-210).

[2] బటుసత్త్వ. (సం॰, ఛా॰)

నాలోకింపఁగ వలసిన
[1]నీలోనికి దివ్యదృష్టి నిచ్చెదఁ బుత్త్రా! 105

సోమయాజి విరాటపర్వము ధర్మరాజు వాక్యము. ఆయుధ నిక్షేప సమయము. చంపకము ४-వ పాదమున అఖండయతి ప్రయోగము లక్ష్యము. [1-160]

చ. ఇది పెనుపాముచందమున నెంతయు భీషణమై జనంబులన్
బెదరఁగఁజేయు నట్లగుటఁ బెట్టిచనన్వలయుం దలంచి నా
హృదయము దీనిఁబాయుటకు నియ్యకొనంజన దెట్లు చెప్పినన్
దుదినొకచోట [1]వైచుట యథోచిత కార్యము నయ్యెడుంగదా. 106

వ. అన్నారు. ఇటువలె మహాకవి ప్రయోగములు అఖండపడికి వెదకి వ్రాసియున్నది. ఇఁక నందు — 106

(8) బిందుయతి యనఁబడు అనుస్వారయతి లక్ష్యలక్షణములు

సీ. వరుసఁ గచటతప వర్గవులేనింటి
తుద ఙ ఞ ణ న మ లు దొడరు ఙ ఞ లు
నప్రసిద్ధములు శబ్దాదుల యందలి
తక్కిన ణనమలు దనరు మూఁడు
తమతమ పూర్వోత్తరముల నాల్గేసి య
క్కరములు బిందువుల్ గదియ నిడినఁ
జన బిందుయతులన స్వరయతులన నిరు
విధములై కృతులలో వెలయు విరమ

తే. ణములు బొజ్జను గమలజాండములు నిలిపి
నాటకముఁ బూని నందనందనుఁడవయ్యు
మహినివర్తిల్లు నిను నుతింపన్వశంబె
యనఁగఁజెల్లు ననుస్వారయతులు కృష్ణ! 108

105. [1] నీలోనికి (సంశో. భా.)

106. [1] వైచుటయు తోఁచిన కార్యము (సంశో. భా.) ఇది యఖండపడిలేని పాఠము.

అనంతనగారు [ఛందోదర్పణము 1-116]

తే భువి ననుస్వారయతి బిందుపూర్వకముగ
ణాకునిట నాల్గుఁజెల్లుఁ బాండవసహాయ!
నాకు నిట నాల్గుఁ జెల్లుఁ గంధర్వజనక!
మాంకు నిట నాల్గుఁజెల్లు సంపదలరాజ! 109

భాస్కరుఁడు రామాయణము శార్దూలము ౩-వ పాదమున బిందుయతి ప్రయోగము లక్ష్యము [యుద్ధకాం 143]

శా జ్యాఘోషంబు నిరంతరం (బగుచు) మ్రోయం[1] బెల్లిదంభోశిధా
రాఘోరాస్త్ర పరంపరల్ తరఁగలై [2]రంజిల్ల నాపూరితా
మోఘావృష్టిఁ దనర్చు రామధనురంభోరాశిదోర్విక్రమ
శ్లాఘా[3]పుంజము నేఁడు ముంచుఁ బెలుచన్ లంక పురీద్వీపమున్ 110

మఱియు నందే భాస్కరుఁడు పవర్గునకు బిందుయతి చంపకము ౪-వ పాదమున ప్రయోగ లక్ష్యము [యుద్ధకాం 372]

చ కనియెద[1] రెల్లరక్కసులు కన్నులపండువుగాఁగఁ బైపయిన్
కనదురురత్నపుంఖ కలికాదుచిజాల నిరంతరంబులై
కనలుచు లంకపైఁ [2]దొరుఁగెఁగా దశకంఠ కఠోరకంఠఖం
డనచణ చండ మార్గణగణ స్ఫురణస్ఫుట విస్ఫులింగముల్ 111

భీమనగారు చాటుధార, తవర్గు, చంపకము ౨-వ పాదమున బిందుయతి ప్రయోగ లక్ష్యము —

చ మనసిజు మాఱుమామ యభిమాన మణంచిన మేటిమామ నం
దనుని విరోధి నందనుని నందని సుందరి మేనమామఁ ద్రుం

---

110 [1] జెల్లు (శా)
[2] రాజిల్ల వారి పూరితామోఘావృత్త (ముద్రిత భా, రామా,)
[3] శ్లాఘాగాథము (తి, ముద్రిత భాస్క రామా)

111 [1] కనియెద రెల్లి (ముద్రిత భా రామా)
[2] నిగుడఁగా (ముద్రిత భా రామా)

చిన జగజెట్టిపట్టి పడనేసిన శూరుని తండ్రి తండ్రి సూ
నుని నిజనాథుఁ బొక్కిలి తనూభవునాయువు మీకు నయ్యెడుఁన్. 112

విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణియందు టతప వర్గువులు మూఁటికి చంపకము ౨-వ పాదమున ౩-వ చరణమున ౪-న యడుగున విశ్రమంబుగా బిందు లక్ష్యము. [7-58]

చ. కినుకఁ జళుక్యవిశ్వనృపకేసరి చేసిన సత్కృపాణ దం
డనమున నబ్బుఁబో సురగణత్వము, తత్పదపారిజాత వం
దనమున నబ్బుఁబో మనుజనాథపదత్వము, దర్శనావలం
బనమున నబ్బుఁబో గహన మధ్యగృహత్వము వైరికోటికిన్. 113

వ. మఱియు నీబిందుయతియందే విశేషము. ‘జ్ఞా’కు ‘నా’ తద్భవంగనుక ‘జ్ఞా’కల తవర్గునకు బిందుయతి ప్రయోగము. 114

వరాహపురాణము మత్తేభము ౪-వ పాదమున లక్ష్యము.

మ. *అని గౌరీపతికిన్ భవానికిని నాహ్లాదంబుగాఁ బల్కి వే
చని లోకైక పితామహు న్నలువ నాస్థానంబులో నుండఁగాఁ
గని దేవా శశిఖండమౌళికి నుమం గల్యాణి నాకూర్మినం
దన నీనాత్మఁ దలంచి దేవరకు విజ్ఞాపింప నేతెంచితిన్. 115

వ. అన్నాఁడు. ఇది విశేషము. 116

శ్రీధరుఁడు —

తే. అరయ ననునాసికా పూర్వమగుచు వర్గ
పంచకములాది తత్తద్విభాతినున్న
చెల్లు ననునాసికల మీఁదఁ జేర్చిరేని
వినుతి కెన్నంగఁ బిన్న భూవరుని సోమ. అన్నాఁడు. 117

సోమయాజి *ఉద్యోగపర్వము ఉత్పలము ౩-వ పాదము బిందుయతి ప్రయోగము లక్ష్యము —

---

115. * ఈపద్యము నేఁటి ముద్రిత వరాహపురాణమునఁ గానరాదు.

ఉ ఆలము చేసి న న్గెలువ నన్నలినాక్షున కైనఁగాని కు
త్కీలవిభేదనందనునితోఁ జనునే లఘువృత్తిఁదాల్చి మా
[1]పాలికి వచ్చిరేని వినుమావనమాలి కొసంగువాఁడ నేఁ
బోల సమస్త వస్తువులు ముందుగ ధర్మజు యజ్ఞవాహమున్ 118

వ ఇది నిర్బిందుయతి విశేషము మఱియు — 119

సోమయాజి ఉద్యోగపర్వము కందము [1-226]

క సవరణల నొప్పు యనిఁ బాం
డవ బలముల మార్కొనంగ [1]నడచుచు నత్యు
త్సవమునఁ బేర్చిన సేనల
నవకాశము లేదు విడియ హస్తిపురమునన్ 120

విష్ణుచిత్తీయము శార్దూలము ౩-వ పాదమున లక్ష్యము [ఆముక్తమాల్యద 1-84]

శా ఆనిష్ఠానిధిగేహసీమ నడురే యాలించినన్మ్రోయు నెం
తేనాగేంద్రశయాను పుణ్యకథలుం దివ్యప్రబంధానుసం
ధాన ధ్వానము 'నాస్తిశాక బహుతా, నాస్త్యుష్ణతా, నాస్త్యపూ
పో, నాస్త్యోదన సౌష్ఠవంచ, కృపయాభోక్తవ్య' మన్పల్కులున్ 121

మనుచరిత్ర మత్తేభము ౨-వ పాదమున లక్ష్యము [1-7]

మ వనజాక్షోపము వామలూరు తనయున్ ద్వైపాయనున్ భట్టబా
ణుని భానున్ భవభూతి భారవి సుబంధుల్ బిల్హణున్ గాళిదా
సుని మాఘున్ శిభద్రు మల్హణకవిన్ జోరు న్మురారి న్మయూ
రుని సౌమిల్లిని దండిఁ బ్రస్తుతులఁ బేర్కొందున్ వచస్సిద్ధికై 122

---

118 * భారతము సంశోధిత ముద్రణమున నిది కానరాదు

[1] ఇందు కేవల పకారమునకు మకారముతో యతి గలదు బిందుపూర్వక పకారము మకారముతోఁ జెల్లుట లక్షణవంతము. లక్షణకారుఁడే దీనిని నిర్బిందుయతివిశేష మనుచున్నాఁడు

120. [1] గడంగుచు. (సంశో. భా.)

పరావృతము అప్పన బృందాసంభవము ఉత్పలము ౨-వ పాదమున లక్ష్యము —

ఉ. లేజవరాంధ్ర చూపు చితికి న్మెఱఁగెక్కిన కల్కిరేకు జం
డా జలిపించి తత్కృపిత నాథుల తాల్మిచిరాలు వచ్చతే
జీ జగరౌతుకంఫె వడిఁజించి హళాహళిసేయఁగాని యం
దే జగడంబులేదు భటులెన్న నలంకరణార్థ సాధకుల్. 123

రాఘవపాండవీయము మత్తేభము లక్ష్యము. [1-11]

మ. జవవస్ఫోటకపాటితక్షితిరజస్సంక్రాంతిచే నింకు పిం
ధువులం గ్రమ్మఱ నుర్వికిఁ దివికిఁ దోడ్తోనించెఁ దన్నాగముల్
నవనిర్యన్మద నిర్ఝరౌఘమున శుండాశీకరోర్ధ్వ ప్రవ
ర్షవిధిం దాననుజేసె సింధురములన్ ప్రఖ్యాతిఁ గాంచెంగరుల్. 124

వ. అన్నారు. ఇవి బిందుయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నంయు 125

(9) భిన్నయతి లక్షణము

తే. ఇలను హరిధరించెను ధరియించె, గిరిభ
రించె భరియించె ననియెడి రీతి జగణ
మధ్యయతివగు, వడి యట్టిమధ్యరేఫ
విరళమై యిత్వమౌ భిన్నవిరతిఁ గృష్ణ! 126

అనంతన్నగారు [ఛందోదర్పణము 1-122]

క. అంచిత తిలకము శౌరి ధ
రించెననఁ జగణమధ్య రేఫ విరతి యౌ
నంచిత తిలకము హరిధరి
యించెననఁ భిన్నవిరతి కిత్వమువచ్చుఁన్. 127

వ. మఱియు, 128

[ఛందోదర్పణము 1-123]

తే అట ఇకారాంతపదము మీఁదటిదికార
మది యనంగ నవ్వల భిన్నయతికిఁజెల్లు
ద్రివిజ విభవంబు శౌరిచేత్రిది యనంగ
నసుర నాశంబు హరిచేతియ్యదియనంగ 129

మ *ఘనతం దర్పినలేఖ నిల్పిశతసంఖ్యంబెంచి యిచ్ఛార్థముఙా
వనధిఙా హెచ్చ గుణించి రాశి భజియింపఙా గల్గు లబ్ధంబు ***
*** లేదా *** వంబుఁజేయనగు సుశ్రీయూధనాధుండు మీ
కినయంబుండగ నిమ్ముఁగాత (శుభ) సౌఖ్యావాప్తి భాగ్యోన్నతుల్ 130

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 1-12]

తే ప్రేమచే నీవు మమ్ము భరింతువనిన
జగణ మధ్యంబు భిన్న విశ్రమము దనరు
వీననిత్వంబు విరళమై వూనఁగనుక
భంజితాసురసముదాయ ! యాంజనేయ ! అన్నారు 131

శ్రీరంగమాహాత్మ్యము ఉత్పలము ౨-వ పాదమున భిన్నయతి ప్రయోగము లక్ష్యము —

ఉ గంధపుఁగొండనెత్తములఁ గందువ నేలకి తీవయిండ్లలోఁ
గొందలిరాకు పాన్పున సుఖించి నితాంత రతిశ్రమంబునుం
జెందిన చెంచుగుబ్బెతల చెక్కులఁజిమ్ము జవాదివాసనల్
విందులు సేయుచు న్మెలఁగె వేఁకువఁ గోమలగంధవాహముల్ 132

వ ఇవి భిన్నయతిప్రయోగ లక్ష్యములు ఇఁక నందు, 133

---

130 * ఈ పద్యమున శాకరము తెలియరాదు ఈ పద్యపాఠము సరిగా లేదు అర్థముకూడ దురూహము మఱి యిందు భిన్నయతి లక్ష్యమును గానరాదు 'గుణించి, భజియించు' శబ్దములున్నవిగాని యవి యతి స్థానస్థితములుగావు ఈ పద్యమున కింకఁగల ప్రయోజన మవగతము గాదు

(10) ప్రాదియతి లక్షణము

తే. ప్రాదులిరువదిలోనన ప్యాఙ్మాలనఁగ
వెలయునుపసర్గలివి రెండు తెలుఁగుకృతులఁ
జొరవు మిగిలిన వానిపై స్వరములూన
అచ్చులకు హల్లులకుఁ బ్రాదియతులు కృష్ణ! 134

వ. ప్ర, ఉప, ఉత్, అభి, నిర్, (దుర్), సమ్, వి, అను, అప, అతి, అనఁ
బడిన యీ ఉపసర్గలకు క్రమంబుగా ప్రాదియతులకు ఉదాహరణ
లక్ష్యము — 135

సీ. అంభోజ భవముఖ ప్రార్థిత చరణాబ్జ
యిందిరాకౌస్తుభోద్భాసిత వక్ష
దానవ భీకరోదగ్ర చక్రాయుధ
యిహపరముఖ సుఖాభీష్టఫలద
అణుమహత్పూర్ణ నిరంతర వైభవ
రావణాద్యఖిల దురాత్మదూర
ముచికుంద వరద సముల్లసద్భ్రహ్మరు
ద్రేంద్రాది సురబృంద (వీడ్య) చరణ

తే. అమిత సద్భోగమౌని మనోనురాగ
భక్తలోకైకపోష యపాస్తదోష
అసమగుణ సీమరాజితా త్యధికమహిమ
యనఁగఁ బ్రాదుల కివి యుదాహరణబుహరి! 136

భీమన్నగారు [కవిజనాశ్రయము. సంజ్ఞ. 67]

క. ప్రపరాపసమనుసుప్ర
త్యపి నిర్దురధిన్యుపాభ్యుదా జ్వ్యత్యవప
ర్యుపసర్గ వింశతికి వ
ళ్లుపరి స్వరయుక్తమైన నుభయముచెల్లున్. 137

[ప్ర - పరా - అప - సమ్ - అను - సు - ప్రతి - అపి - నిర్ - దుర్ - అధి - ని - ఉప - అభి - ఉత్ - ఆఙ్ - వి - అతి - అవ - పరి — ఇవి యిరువది యుపసర్గలు]

అనంతన్నగారు [ఛందోదర్పణము 1.93]

క. ధర నుపసర్గలు ప్రాన్వవ
దురపాభిప్రతి సువిన్యుదుప పర్యధిసమ్
నిరతిపరాఙపు లిరువది,
పరాఙపులు చొరవు తెలుఁగు [1]శాసను నెందుఁ. 138

చిత్రకవి పెద్దన్నగారు [లక్షణసార సంగ్రహము 1.3]

తే. ప్రాదు లిరువదిలోఁ బరాఙపులు దక్క
నన్నియుపసర్గలు స్వరసమన్వితముగఁ
బ్రాదియతులగుఁ గీర్తివైభవుఁడనంగ
భంజితాసుర సముదాయ! యాంజనేయ! 139

వ. భీమన్నగారు ఇరువది ఉపసర్గలకున్ను ఉపరిస్వరయుక్తమైన నుభయముఁ జెల్లునన్నారు. అనంతన్నగారు, పెద్దన్నగారు, పరా, ఆఙ్, అపి యనఁ బడు ఈ మూఁడు ఉపసర్గలు తెలుఁగునఁ జొరవు. మిఁగిలిన ౧౭ ఉపసర్గయుఁ జెల్లునన్నారు గాఁబట్టి అందులకుఁ గ్రమంబున ప్ర - అవ - సమ్ - అను - సు - ప్రతి - నిర్ - దుర్ - అభి - ని - ఉప - అధి - ఉత్ - వి - అతి - అప - పరి - యనంబడు పదునేడు ఉపసర్గలకు శబ్దశాసన సోమయాజులు మొద లగు మహాకవి ప్రయోగంబులు వివరంబులుగాఁ దెలియ లక్ష్యంబులు వ్రాసెద, నవధరింపుము. 140

అందు మొదలి 'ప్ర' అనే ఉపసర్గకు [భాస్కరుఁడు, రామాయణము] కందము ౨-వ పాదమున ప్రాదియతి ప్రయోగ లక్ష్యము [భాస్కర రామాయణము. బాల. 518]

---

138. [1] శాసన (ల. శి. వ్రాఁతప్రతి.)

* ఈ పుణ్యాశ్రమ వనమును
బ్రాపించి యనేక శతసహస్రాబ్దము లు
ద్దీపిత తప[1]మంచిత వి
ద్యాపరుఁడై గౌతముం [2]డహల్యయుఁ జలుపన్ 141

'సమ్' అనే ఉపసర్గకు శబ్దశాసనుఁడు, ఆదిపర్వము కంద ౪-వ పాదమున ప్రాదియతి ప్రయోగము హల్లులకు లక్ష్యము [4-40]

క చల్లని దక్షిణ మారుత
మల్లన వీతెంచి తగిలి యాలలనాథ
మ్మిల్ల కుసుమాంగ రాగ స
మ్ముల్లసన సుగంధి యగుచు మునివరు మీఁదన్ 1 2

'అను' అనే ఉపసర్గకు శబ్దశాసనుఁడు ఆదిపర్వము కందము ౨-వ పాదమున ప్రాదియతి ప్రయోగము లక్ష్యము [4 68]

క గురునాశ్రమంబునను [1]న
న్నరుదుగఁ బతి పిల్వఁగనిన *యనురాగము నా
దరణము ననుగ్రహంబును
గరుణను సంభ్రమము నపుడు గానక [2]యుంటిన్ 143

'సు' అనే ఉపసర్గకు సోమయాజి ఉద్యోగపర్వము చతుర్థాశ్వాసము చంపకము ౪-వ పాదమున ప్రయోగము లక్ష్యము [4-426]

---

141 * శబ్దశాసనుఁడు, ఆదిపర్వము అని ల శి వ్రాఁతప్రతి
[1] మంత్రతి (ల శి వ్రాఁతప్రతి)
[2] అహల్యంజొనిపెన్ (ల. శి వ్రాఁతప్రతి)

143 * ఇది ప్రాదియతికి లక్ష్యముకాదు చూ పీఠిక
[1] మున్నరుదుగ (సంశో భా)
[2] రొండలోన్, (సంశో భా.)

చ కమలభవాండ దైవతముఖస్ఫుట నిర్గళిత ప్రశస్తవా
గమృత రసప్రసార కవితాంచిత [1]శేఖర విప్రకర్షసం
గమనము దీక్షితోల్లసన కందళిత ప్రహసద్దయాలతా
*సుమహానుపాశ్రయా ప్రమదశోభిత విశ్వజగన్మధు[2]వ్రతా 144

'నిర్' అనే ఉపసర్గకు శబ్దశాసనుఁడు ఆదిపర్వము సౌపర్ణోపాఖ్యానము కందము ౪-వ పాదమున ప్రాదియతి ప్రయోగము హల్లుకు లక్ష్యము [2-122]

క ఈ సౌపర్ణాఖ్యానము
భాసురముగ వినినఁ బుణ్యపరులకు నధిక
శ్రీసంపదలగు దురిత ని
రాసంబగుఁ బాయుమరగ రక్షోభయముల్ 145

మఱియును 'నిర్' అనే ఉపసర్గకు సోమయాజి విరాటపర్వము భీముని వాక్యము సీసములో గీతి రెండవపాదమున ప్రయోగము లక్ష్యము [2-204]

తే వారు [1]ప్రేరణచేసె దుర్వారమైన
*నిరతిశయ దుఃఖభారంబు [2]నిస్తరించి
సౌఖ్యమొందరె నీవు నాచందమునను
నాపదలకోర్చి సంపద లనుభవింపు 146

'దుర్' అనే ఉపసర్గకు భీమనగారు శివస్తుతి కందము ౨-వ పాదమున ప్రాదియతి ప్రయోగము హల్లుకు లక్ష్యము

---

144 [1]సేకవిధిప్రకర్ష (సం॥ శో॥ భా॥)
[2]వ్రజా (అ॥ శి॥ వ్రాఁతప్రతి)

146 [1]పైరణసేసి (సం॥ శో॥ భా॥)
[2]విస్మరింప (అ॥ శి॥ వ్రాఁతప్రతి) ఇందు యతిభంగము

144, 146 *ఇవి ప్రాదియతికి లక్ష్యములు కాఁజాలవు.

క. ఎంతయును దుస్తరంబు దు
రంతము సంసారవారిరాశియిది వెస౯
గంతుకొన మాపు కొండక
యింత శివస్మరణ చేసి యేచిన భక్తి౯. 147

'అభి' అనే ఉపసర్గకు విజయసేనము నాంది విఘ్నేశ్వర స్తుతి ఉత్పలము ౪-వ పాదమున ప్రాదియతి ప్రయోగము హల్లుకు లక్ష్యము.

ఉ. అల్లనఁ దుండమెత్తి శివునొౘదల యేటి జలంబువుచ్చి సం
పుల్లతఁ బాదపీఠకము పొంతనయున్న సహస్రనేత్రుపైఁ
జల్లి శివార్చనా కమలసంహతిఁ బ్రోక్షణసేయునట్లు శో
భిల్లు గజాననుండు మదభీప్సిత సిద్ధికరుండు గావుత౯. 148

'ఉప' అనే ఉపసర్గకు సోమయాజి భీష్మపర్వము కందము ౪-వ పాదము ప్రాదియతి ప్రయోగము లక్ష్యము. [1-298]

క. శాంతనవుఁడు తేజో దు
ర్దాంతుండై వెలుఁగ బ్రహ్మధరకెల్లను జా
లింతు వినుఁడస్త్రశైలో
పాంతమునకుఁ జనిన నేమియనినట్లుండె౯. 149

మఱియు *నందే కందము ౪-వ పాదమున హల్లుకు లక్ష్యము. [సభా. 2-155]

క. ఇంద్రప్రస్థంబునకు సు
రేంద్ర గురుప్రతిముఁ డరిగి యింద్రసమాను౯
[1]రుంద్రయశు ననుజ సహితు ను
పేంద్రుఁడు ధర్మజునిఁగాంచి యెంతయుఁ బ్రీతి౯. 150

'పరా' అనే ఉపసర్గకు పురుషార్థసారము, ఉత్పలము ౨-వ పాదమున ప్రాదియతి ప్రయోగము లక్ష్యము.

---

150. *ఇది భీష్మపర్వములోనిదని ల. శి. వ్రాఁత ప్రతి.
[1]చంద్ర. (సంశో. ఛా.)

ఉ. రాజుల సమ్మతిం దరతరమ్ముగ బ్రాఁతల భక్తియుక్తులన్
రాజిత శస్త్రపాణులఁ బరాక్రమవంతుల నప్రమత్తులన్
భోజనహేమవస్త్రపరిపుష్టులు తుష్టులునైనవారిఁగా
నోజ నొనర్పఁగావలయు నొద్దన పాయకయుండ భృత్యులన్. 151

అన్నారు.

ఇఁక 'ఆఙ్' అనే ఉపసర్గకు వీరభద్రారెడ్డికిఁ జేసిన కంద శతకములో భాస్కరుఁడు చెప్పిన కందము లక్ష్యము.

క. [1]పేకేటి మృగాంకుఁడు జడి
[2]సాకులపాటొందఁ గల్పమాదికి నొందన్
కాకోదరపతి నీయశ
*మాకలితద్యుతులుమీఱ నల్లయవేమా! అన్నారు. 152

'అవ' అనే ఉపసర్గకు భీమన్నగారు మిత్రపద్ధతి. కందము ४-వ పాదమున ప్రాదియతి ప్రయోగము అచ్చుకు లక్ష్యము.

క. భువిలో మిత్రుండగు వాఁ
డవిరతమును వేఱులేక యాత్మీయ మహో
త్సవ ముఖకృత్యమ్ములన
*వ్యవసాయం బెఱుక వరుసనగు సుప్రీతిన్ 153

'ఉత్' అనే ఉపసర్గకు శబ్దశాసనుఁడు ♦♦ఆరణ్యపర్వము. ఈశ్వరార్జునుల వెంట పట్టున, చంపకము ४-వ పాదమున ప్రాదియతి ప్రయోగము హల్లుకు లక్ష్యము. [1-305]

♦♦చ. పటు విశిఖంబునం ద్రిదశపాలతనూజుఁడు పందినేసె తో
నట పరమేశ్వరుండును రయంబున దానినయేసె నిట్టు లో

152. [1]వేంకటి (తి).
[2]సాకుల పాట్పొంద (తి).

152, 153. *ఇవి ప్రాదియతికి లక్ష్యములు కానేరవు.

క్కొటఁ బడియుండఁగ హరార్జునుల ఘోరశరంబులు పందిపైఁగుభృ
త్తటముపయిఁగ వడింబడు నుదగ్రమహాశనులట్లు మ్రోయుచుఁగ. 154

♦♦'వి' అనే ఉపసర్గకు శబ్దశాసనుఁడు సభాపర్వము, కందము ౨-వ పాదమున ప్రాదియతి ప్రయోగమున హల్లుకు లక్ష్యము. [1-36]

♦♦క. ఉపధా శుద్ధులఁ బాప
వ్యపగత బుద్ధుల వినీతివర్తుల సములఁగ
సుపరీక్ష నియోగించితె
నిపుణుల నర్థార్జనాది నృపకార్యములఁగ 155

♦♦'అతి' అనె ఉపసర్గకు సోమయాజి భీష్మపర్వము ఉత్పలము ౪-వ పాదము ప్రాదియతి ప్రయోగము హల్లుకు లక్ష్యము. [3-246]

ఉ. శాంతనవుం డనేకబలసంతతి నుద్భట శౌర్యసారదు
ర్దాంత పరాక్రమస్ఫురణఁదాఁకి సముజ్జ్వలశాతసాయకా
క్రాంత పరీత [1]నిర్మథిత కంపితపాతిత మూర్తిఁజేసి య
త్యంత రయంబునం దనరథంబు గతుల్ మెఱయం బ్రదీప్తుఁడై. 156

వ. ఇవి ప్రాదియతులు. ఈ తక్కినవి, ప్రతి - ని - [1]అవ - పరి - అనే యీ ఉపసర్గలకు నిట్లు వలయు. ఇవి ప్రాదియతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 157

(11) అభేదయతి లక్షణము

సీ. రలయోరభేదంబు రళయోరభేదంబు
లళయోరభేదంబు లడలభేద
వర్ణములనఁజెల్లు వపయోరభేదాఖ్యఁ
దనరు నిందులకు నుదాహరణలు
*రల రళ (లళ) లడల్ వపలు నొండొంటికిఁ
జనునిడ వడులు ప్రాసములు గృతుల

156. [1]నిర్మిత వికంపిత (శా).

157. [1]అవ - పర - పరి - అనెడి (తి).

రాజిల్లు సప్తతాళములు ద్రెవ్వఁగనేసి
లలితమౌ లవణ వారాశిఁగట్టి
లంకశోధించి వైళమె రావణునిజంప
లక్ష్మణార్కజ కపుల్ డాసికొలువ

తే. వనితతోఁజేరె సాకేత పట్టణంబు
ప్రేమ రఘువీరుఁడనఁగ నభేదయతులు
దళము దడమన జలధినా జడధినాఁగ
జరుగు నిటువలె నన్ని ప్రాసములు కృష్ణ! 158

చిత్రపు భీమన ఉత్తమగండచ్ఛందస్సునందు —

క. 'లడయోరభేద' యనుచును
నుడివెడి వచనంబు గలుగ నూతన భంగిన్
వడి నిట్టిటదే కృతులం
దొడఁబడి ప్రాసములుఁ జెల్లుచుండుట గలుగున్ 159

వ. మఱియు నందే, 160

తే. లలిత వీణారవంబుతో [1]ఢక్కసరియె
రమ్యమణిరాజ రాజితో లక్కసరియె
భరిత భువనార్ణవంబుతో పంకసరియె
యనఁగఁజెల్లు నభేదనామాదియతులు 161

---

258 *రల రళ లడ ళడ వప లొండొంటికి (అ శి వ్రాఁతప్రతి) ఈ పాఠమున యతిగణభంగములు కానవగును పొత్తపికవి మతమున దీనిని యశవర్గద్వయ యతి (ర-వ) యని సమర్థింపవచ్చును కాని యీ యతికిఁ బ్రామాణిక లక్ష్యలక్షణములు చూపట్టవు కాన సవరింపఁబడినది సవరణ పాఠమున 'ర-ల' యతి కలదు అయ్యది పొత్తపి ప్రభృతి లాక్షణిక సమ్మతము.

161 [1]డక్క సరియె (సు. ల. సా. 130).

'[1]వ - భ' లకు నన్నయభట్టు ఆదిపర్వము మత్తకోకిల ౩-వ పాదమున అభేదయతి ప్రయోగము లక్ష్యము. [8-29]

మత్తకోకిల. ధీరులీ ధృతరాష్ట్రపాండు లతి ప్రసిద్ధగుణుల్ ప్రశ
స్తోరు కీర్తులు నాకు [2]నందను లొక్కరూప తలంపఁగా
వీరు వారనునట్టి బుద్ధి [3]విభేదమెన్నఁడు లేదుగాం
ధారి పుత్త్రశతంబునందుఁ బృథాతనూభవు లందిలన్. 162

మఱియు సోమయాజి ద్రోణపర్వము కందము ౪-వ పాదమున వ - బ లకు అభేదయతి ప్రయోగము లక్ష్యము. [5-51]

క. తురగము తురగముఁ గరికరి
[1]నరునరునిన్ దేరుతేరు నలిఁదాకినయ
ప్పరుసఁ దనమేమి సెప్పుదుఁ
బోరి మిడుఁగుఱు లెగసెఁ గైదువుల వొడిరాలెన్. 163

మఱియు శ - డ లకు ప్రాసము నిలుచుటకు సోమయాజి ఉద్యోగపర్వము కందము ౨-వ పాదమున అభేదప్రాస ప్రయోగ లక్ష్యము. [1-220]

క. కొడుకును దానును గుఱ్ఱపు
[1]దళములు కరిఘటలు భటరథ వ్రాతములున్
పుడమి చలింపఁగ ద్రుపదుఁడు
కడువేగము తోడు నూపెఁ గౌంతేయులకున్. 164

మఱియు ల - డ లకే సోమయాజి భీష్మపర్వము కందము ౩-వ పాదమున ప్రయోగము లక్ష్యము. [1-93]

క. కొడుకులుఁ దమ్ములు గుఱ్ఱపు
దడములు పెక్కైన బలవితానము తగుమైఁ

---

162. [1]వ ప ల భ (ల. శి. వ్రాఁత ప్రతి).
[2]నిద్దఱు (సంశో. భా.)
[3]వివేక మెన్నఁడు (కొన్ని ప్రతులని సంశో. భా.)

163. [1]నరుఁడు నరుఁడు (సంశో. భా.)

164. [1]దడముల (సంశో. భా.)

దలపింపుచు మేలపు సం
గడములతో నడుచు శకునికడు నొప్పారెన్ 165

ల - ళ లకు భాస్కరుఁడు తోటక వృత్తము ౨-వ పాదమున అభేదప్రాస ప్రయోగము లక్ష్యము

తోటకము చెలువార గజాజిన చేలముతో
గళ నీలిమతో నహికంకణుడై
తల చంద్రకళం గలదైవము మా
కులదైవము దైవతకోటులలోన్ 166

మఱియు ల - డ లకు ప్రబంధపరమేశ్వరుఁడు ఆరణ్యపర్వము దారువన క్రీడ పట్టు తోదకవృత్తము రెండవ పాదమున అభేదప్రాస ప్రయోగము లక్ష్యము

తోదకము *తాలిమి దూలిన తాపస పత్నుల్
వ్రీడవసంబుల వీడ్కొని చేరన్
లోల మదాలస లోచన పంక్తిన్
చాలఁగ నొప్పెను శంకరు లీలన్ 167

మఱియు ల - డ లకు సోమయాజి ఉద్యోగపర్వము కందము ౧-వ పాదమున అభేదప్రాసము ప్రయోగము లక్ష్యము [1-126]

క [1]వెడ్డలె బలరిపుఁడు చలమునఁ
[2]గలహమునకుఁ జొచ్చె వృత్రు ఘనబాహుబలం
బలవికి మీఱెను దండ్రివి
మల తపమునఁజేసి సురలమనములు దలఁకన్ 168

165 [1]నడపించుచు (సంశో భా)

167 * నేఁటి ముద్రిత భారత ప్రతులందుఁ గానరాదు

168 [1]వెలలి (సంశో భా)
[2]కలహము బోరగ (తి)

మఱియు ద - డ లకు నందే కందము ౩-వ పాదమున ప్రయోగము లక్ష్యము [1-237]

క గాండీవధరుని యాహవ
పాండిత్యముఁ దలఁప నతని ఖండనమున మా
[1]ర్కాండునని యొకఁడు గడఁగుట
కొండంగని తగరు దాఁకఁ [2]గోరుటగాదే! 169

మఱియు ర - ళ లకు [1]కేతరాజుగౌరన్న హరిశ్చంద్రకథ ద్విపద ౨-వ పాదము అభేదయతి ప్రయోగము లక్ష్యము

ద్వి చీఁకటి విరియించుఁ జిఱునవ్వు పసిఁడి
[2]రేకులతో మురాళించు చెక్కుళ్లు 170

మఱియు వ - బ లకు సోమయాజి ఉద్యోగపర్వము ఉత్పలము ౨-వ పాదమున అభేదయతి ప్రయోగము లక్ష్యము [4-201]

ఉ మాయలు నింద్రజాలములు మాధవుఁడిందును గొన్నిపన్నినన్
బాయక రజ్జులెప్పుడు నవారణ నీవిటులాడితేనియున్
వేయునునేల పార్థులును విష్ణుని వెంబడి వీటవచ్చినన్
జేయుదుమేము కయ్యమొక చీరికి సంపదఁ బంచియిత్తుమే 171

మఱియు వ - బ లకు సోమయాజి ఉద్యోగపర్వము కందము ౪-వ పాదమున అభేదయతి ప్రయోగ లక్ష్యము [2-245]

క పరిజనులకు నీకును వి
ద్ధరలోన సగంబె చాలుఁ దక్కిన సగమున్
కర ముచితమ్ముగఁ బాండవ
వరుఁడగు ధర్మజునకిచ్చి బ్రతుకుము పుత్త్రా! 172

---

169 [1]మార్కాండునని (సంశో భా)
[2]కీడఁగుటకాదే (కా)

170 [1]పోతరాజు గౌరన్న (తి)
[2]రేకులతో నెదిరించు చెక్కులును (అప్ప)

మఱియు ప-వ లకు శబ్దశాసనుఁడు ఆరణ్యపర్వము చంపకము ౨-వ పాదమున అభేదయతిప్రయోగము లక్ష్యము [3-78]

చ సతత [1]కృతోపవాసముల శాకఫలోదక మూలపారణ
వ్రతముల [2]దేవపూజల నపార జపంబులఁజేసి నిష్ఠతో
నతుల తపంబుచేసె నమరాపగనుర్వికిఁదేర వేడ్కతో
ధృతియుతుఁడై దిలీపకులదీపుఁడు దివ్యసహస్రవర్షముల్ 173

మఱియు ప-వ లకు [*శబ్దశాసనుఁడు ఆది]పర్వము కందము ౨-వ పాదమున అభేదయతిప్రయోగము లక్ష్యము [7-109]

క [1]వీరుండగు నరుఁదేము న
పారశరావళుల నడుమ వారింపంగా
నేరక యేటుడిగి మహా
శూరుఁడు రాధేయుఁ డింద్రజున కిట్లనియెన్ 174

మఱియు ప-వ లకు ఆంధ్రకవితాపితామహుండు ఆముక్తమాల్యదయందు చంపకము ౨-వ పాదమున నభేదయతిప్రయోగము లక్ష్యము [4-85]

చ ఎడపకమున్ను మింటిపయి నే తగులంబును లేక మూర్ఛతన్
వెడలెడుచోఁ గఠోరఘనబృందము లడ్డమువడ్డ, వానిమే
యిడియె జవోర్మిఁ బాఱెడు రవీందుల దట్టపు బండికండ్ల చ
ప్పుడుగతిమ్రోసె [1]రేవగలు భూరిభయంకర గర్జలత్తఱిన్ 175

వ ఇవి యభేద యతిప్రాస ప్రయోగ లక్ష్యములు ఇఁక నందు, 176

---

173 [1]కృతోపచారముల (శా)
[2]దేవపూజల నపారజలంబులనిల్చి నిష్ఠతో (శా)

174 *సోమయాజి విరాటపర్వమని అ శి వ్రాఁతప్రతి
[1]వీరుఁడగు నరుని యేయఁ (సంశో భా)

175 [1]రేఁబగలు అని అ శి వ్రాఁతప్రతి.

177 [1]నియమమున అని అ శి వ్రాఁతప్రతి

(12) వృద్ధియతి ప్రయోగ లక్ష్యములు

క. లోకైకపద బిడౌజో
నాకౌకశ్శబ్దములకు [1]నయముగవృద్ధుల్
చేకుఱును నకారేకా
రోకారములెనయు యతుల నొక్కొకటహరీ! 177

వ. మఱియును, 178

సీ. ఉగ్రారిశైల బిడౌజుఁడౌ శ్రీహరి
యనుజుఁడై కలిగె బిడౌజునకని
యుత్సుకులగుచు నాకౌకసుల్ వినుతింప
నభయంబులిచ్చె నాకౌకసులకు
నింద్రోపమాన భోగైక పరాయణుం
డక్రూరుఁ బ్రోచె లోకైక నుతుఁడు
ఈశజన్మకతార్క్ష్యకేతనోహరణ యన్న
నతఁడు హరించు జన్మైనసములు

తే. ఉదధిశయనుండు వాంఛితార్థౌఘదాయి
యస్మదీయ మనోవాంఛితౌఘ మెలమి
నిచ్చుశరవహ్ని దగ్ధాసురైధసుఁడన
నవని నీగతి వృద్ధివళ్లమరుఁ గృష్ణ! 179

*అనంతన్నగారు —

క. లోకైక ముఖ్యపదములు
నాకౌకః ప్రభృతులును జనస్తుత! వృద్ధుల్
[1]ఓక నికారము కారము
గైకొనఁదగు వడసయతి నకారము చెల్లున్. 180

---

180. *ఇది నేఁటి ముద్రిత ఛం. ద. నలేదు.
[1]జోకన్ ఇకారము ఉకారము, గైకొన ... యతిన్ అకారము.

ముద్దరాజు రామభద్రయ్యగారు కవిసంజీవనియందు. [1.69]

క. ఏకృతులయందు నేకా
రైకారంబులును వృద్ధియతి యిడఁజెల్లున్
కాకోల ధురంధర [1]విధి
త్రైక పరాక్రముఁడు హలధరానుజుఁ డనఁగన్. 181

చిత్రకవి పెద్దనగారు [ల. సం. యతులు. 1.9]

తే. ఏకమోజంబు మొదలుగా నెసఁగు సంధి
వృద్ధియతులగు దేవలోకైక మాన్య
యున్నతాహితశైల విద్యౌజ యనఁగ
భంజితాసుర సముదాయ! యాంజనేయ! 182

రఘునాథయ్యగారు దీపికయందు ఆంధ్రకవితాపితామహాని అలంకారమున గీతి లక్షణముగా ప్రయోగము వ్రాసినది. [ల. దీ. ప. 339]

తే. ఇందురేఖాకలాప లోకైకసేవ్య
ఉరగకంకణనుత విబుధౌఘ యనిన
నెఱుఁగ నివి వృద్ధియతులయ్యె నరయవీని
నెలవున నకారమైనను నిలుపవచ్చు. అన్నారు. 183

ఇఁక సోమయాజి విరాటపర్వము ఉత్పలము ౨-వ పాదమున వృద్ధియతి ప్రయోగము లక్ష్యము. [3-33]

ఉ. ఆకమలాక్షి రూపమహిమాతిశయంబు మనోహరంబు భో
గైక పరాయణుల్పురుషు లంగజుఁ డప్రతికారచేష్టిత
స్వీకృతసర్వలోకుఁ డటు చేటు పురంబున వారికిమ్మెయిన్
గాకెటులుండు నిట్టియవగాఢపువొత్తు మనంగవచ్చునే? 184

భాస్కరుఁడు రామాయణము విభీషణవాక్యము శార్దూలవృత్తము ౨-వ పాదమున ఓకళ్ళబ్దమునకున్ను వృద్ధియతి ప్రయోగము లక్ష్యము. [సుందర కాం. ప. 449]

---

181. [1] శిథిలైక. (క. జ. నీల.)

శా నీకంఠార్పిత కాలపాశము శిరోనిర్ఘాతపాతమ్ము లం
క్లాకస్పంచయ కాలరాత్రి [1]కరబద్ధోదగ్ర కాలాహిక
వ్యాకారాగతమృత్యు వి జనకకన్యన్వేగ మొప్పించి లో
[2]కైక క్షత్రాణుని రాముని0గనుము నీకీబుద్ధిగాకుండినన్ 185

సూరపరాజుగారు రాఘవపాండవీయము తృతీయాశ్వాసము కందము ౪-వ పాదమున ఏకశబ్దమునకు వృద్ధియతి ప్రయోగము లక్ష్యము [3_9]

క జనులందఱు నీయం ద
త్యనురాగము కలిమి నెఱపెదరు [1]పత్యమహా
త్త్వ నిరూఢిఁ బొప్పనఁగు నీ
యనుజులు భవదీయ శాసనైకాయత్తుల్ 186

వ ఇది వృద్ధియతి ప్రయోగ లక్ష్యము ఇఁక నందు, 187

(13) మకార బిందుయతి లక్షణము

తే యరలవల యందు శషసహాక్షరములందు
నాదిబిందు[1]యుతమునై మయతి (యెసంగు)
యరలవ శషసహల బిందులందుఁ గదియ
విడకయుండిన యశవర్గవడులు కృష్ణ! 188

ఈ మకారయతి కుదాహరణము మదీయము

సీ మదన గోపాల! సంయమిజాలనుతశీల!
మదగజత్రాణ సంరంభ నిపుణ!
మారుక్మిణీ స్వయంవర విశేషామోద!
మదనారివంద్య సంశ్లాఘ్యపాద!

---

185 [1]గళ (భాస్క రామా)
[2]లోక + ఏక . నీప + ఈ ఇందు సహితము వృద్ధియతి యున్నది.
186 [1]సత్త్వ (రా పాం)
188. [1]యుతిమ్మునై మయతి యగును. (ల. శి వ్రాఁతప్రతి)

మధు విరోధి! యదువంశ పవిత్ర! [1]హరమిత్ర
మహిత భూభరణ దంష్ట్రాధురీణ!
మాధవ! దుష్టకంసహర! దైత్యాంతక!
మానినీ కలుషసంహరణ చరణ!

తే. యనిన నీరీతిఁ గృతులందు య ర ల వ శ ష
స హ ల కొండొంటి తోఁ దదక్షరములందుఁ
గదియబిందువులిడిన మకారబిందు
యతులనఁగఁజెల్లు సుకవిసమ్మతిని గృష్ణ! 189

అనంతనగారు [ఛం. ద. 1-117]

తే. య ర ల వ ళ శ ష స హ లను నాదిబిందు
యుతములై మకార విరామయుక్తిఁదనరు
నూరుతాత్మజుఁ దరిసెసంయమి యనంగ
మదనజనకుఁడు దనుజసంహారుఁ డనంగ. 190

భీమనగారు చంపకము ౪-వ పాదమున మకారయతి ప్రయోగము లక్ష్యము [చాటుధార]

చ. గరళపుముద్ద లోహ, మవగాఢ మహాశనికోట్లు సమ్మెటల్,
హరునయనాగ్నికొల్మి, యురగాధిపుకోఱలు పట్టుకార్లు, ది
క్కరటి శిరంబు దాయి, లయకాలుఁడు కమ్మరి, వైరివీరసం
హరణ గుణాభిరాముఁడగు మైలమభీమన ఖడ్గవృష్టికిన్. 191

వ. అన్నారు. ఇవి మకారయతిప్రయోగ లక్షణములు. ఇఁక నందు, 192

(14) ప్లుతయతి లక్షణము

క. ప్లుతయతుల గతులు తెలియఁగ
నతులిత కృతులందు నాలుగనఁబడుఁ గవిసమ్మతముగ దూరాహ్వానం
బతిరోదన గీత సంశయములనఁ గృష్ణా! 193

ఈ నాలుగు తెఱఁగుల కుదాహరణములు —

సీ. సరవి దూరాహ్వాన సంగీత సంశయ
రోదనమ్ముల నాఁగ రూఢి నాల్గు
తెఱఁగులై ప్లుతము దీపించు సంగీత
మున ... ...
గాన సాహిత్యమార్గములలేను నిజంబు
తక్కిన మూఁటి [1]కుదాహరణలు
ఏమినాస్వామి రా కేయన నొప్పు దూ
రాహ్వాన మనెడి ప్లుతాహ్వయంబు

తే. ఆశ్రితుల నేఁచ నీకు మేఁగా సురారి
యనఁగ రోదన ప్లుతమగు నంబుజాక్ష!
ఎటులఁ బ్రోచెద వానతీ కే యటన్న
సంశయప్లుత మనఁజను జగతిఁ గృష్ణ! 194

భీమనగారు [క. జ. ఆ. సంజ్ఞ. పుట. 21. అధస్సూచి. 1917]

క. ప్లుతమనఁబరఁగుఁ ద్రిమాత్రా
న్వితవర్ణము దానిమీఁద వితతస్వరముల్
గృతిపై యక్షరమునఁ జనుఁ
జతురానన [1]సదృశ వల్లి చక్కటిఁ జెల్లున్. అన్నారు. 195

దూరాహ్వాన ప్లుతానకు సోమయాజీ ఆనుశాసనికము ఉత్పలము ౪-వ పాదమున ప్రయోగము లక్ష్యము. [1-53]

ఉ. ఆనరనాయకుండొక మహాధ్వర మెంతయు వేడ్కఁజేయఁగా
బూని మహీసురావళికిఁ బూజయొనర్పఁగఁ దాను బ్రాహ్మణుం
డై నయమారఁగా ననలుఁ డాతని పాలికివచ్చి నాకు నీ
వే నృపనీదు పుత్త్రి ప్రియ మేర్పడ దానముగాఁగ నావుడున్. 196

---

194. [1]ఉదాహరణలు - చరిత్రాది గణమున గ్రహింపనగును.

195. [1]జతురానన చతుర (యతులు) (క. జ. ఆ.)

రోదనప్లుతానకు భాస్కరరామాయణము ఉత్పలము ౨-వ పాదమున ప్లుత యతి ప్రయోగము లక్ష్యము. [యుద్ధ. కాం. ప. 41]

ఉ. ఏజనకాత్మజన్ దశరథేశ్వరు కోడల రాముభార్యఁ జేఁ
డో జనులార! యడ్డపడరో సురలార! సురారి కంచు నం
భోజదళాక్షి శైలవనభూములు దాఁటుచు భీతినేఁగుచో
నీజలరాశిఁజూచి మదినెంత దలంకెనొ యేమిసేయుదున్. 197

సంశయప్లుతమునకు సోమయాజి ఉద్యోగపర్వము ఉత్పలము ౪-వ పాదమున ప్లుతయతి ప్రయోగము లక్ష్యము. [2-162]

ఉ. ఒక్కఁడొకం డనేక విధ యుద్ధజయంబులు గొన్నవారు దా
రెక్కడ నేమిసేసెనితఁ డీతని తమ్ముని వాజిఁగూల్చి యు
క్కెక్కిన పార్థుపైఁ గవిసెన్నపపి నాతఁడు గ్రమ్మఱింపఁగా
నక్కడ లేఁడె వీడు భవదాత్మజుఁగోల్పడె ఘోషయాత్రలో. 198

మఱియు సంశయప్లుతమునకు సోమయాజి ద్రోణపర్వము ౫-వ ఆశ్వాసమందు అశ్వత్థామ వాక్యము ఉత్పలము ౪-వ పాదమున ప్లుతయతికిన్ని, ౨-వ పాదమున వ-బ ల అభేదయతికిన్ని ప్రయోగము లక్ష్యము. [5-336]

ఉ. చావులు లేవెయందు ననిఁజచ్చుట యొప్పదె యిట్లు లోకసం
భావితు నమ్మహాత్ముఁ దలవట్టి నొకండను [1]వాఁడిమాట య
మ్మైవడి దాఁకి చిత్తమునకార్తి యొనర్చ సహింపరాదుగా
క్షేవిన నున్కి వాఁడెఱుఁగఁడే నను నిమ్మెయి భంగపెట్టునే. 199

మఱియు సంశయప్లుతము సోమయాజి కర్ణపర్వము ౩-వ ఆశ్వాసము చంపకము ౨-వ పాదమున ప్లుతయతి ప్రయోగము లక్ష్యము. [3-188]

చ. హయములఁజంపి, మువ్వది శితాస్త్రములం దెగటార్పఁజూచి, తం
డ్రియముని చందమై [1]తెగితినేఁటని వీరుఁడనంచు వేయుడున్

198. [1]వారిమాట. (అ. శి. వ్రాఁతప్రతి).

200. [1] తెగితిరే. (సంశో. భా.)

భయదమహోగ్రతన్ నిగుడ నారసమున్ నడుమన్ శిలీముఖ
త్రయమునఁ ద్రుంచి మేనఁ బదర త్రితయంబు శిఖండి గ్రుచ్చినన్. 200

వ. ఒక్కొకదిక్కున ఈప్లుతయతిన్ని కాకుస్వరయతిన్ని ఒక్కరీతిగా కనఁబడును. ఇవి ప్లుతయతి లక్షణ లక్ష్యములు. ఇఁక నందు, 201

(15) నిత్యసమాసయతి లక్షణము

సీ. శబ్దముల్ విభజింపఁ జనరాక నన్యశ
బ్దంబుఁజేకొని చెప్పఁబడిన యక్ష
రము లు సమాస మధ్యమమునఁ గనుపట్టి
నాస్తి నారాయణానంత పదము
లేపలు నుక్కలు లెన్నఁగఁ బిన్నది
రూపలు చూపలు కాపదియనఁ
గ్రిక్కిటించెను ధిక్కరించెఁ దెమ్మెర ప్రస
శించెఁ గట్టిఁడి యలరించె ననెడి

తే. శబ్దములు పోల్కిగలయన్ని శబ్దములకు
వచ్చుహాల్లైన సంధిసేయంగఁ గృతుల
మహిని రంజిల్లు నిత్యసమాసయతులు
సకల లక్షణములు దీనిజాడకృష్ణ! 202

తే. మఱియుఁ బ్రభునామ నిత్యసమాసవిరతు
లొక్కవిధముననుండు నొక్కొక్కయెడల
నట్టి తద్భేద వాదము లరసి విశ్చ
యింపవలెఁ జూపె యవి విభజించికృష్ణ! 203

వార్తాకవి రఘునాథయ్యగారి దీపికయందు

తే. ఒరుల నమ్మయ్యయనుచోట నూఁదఁబడక
ద్వివిధమైనట్టి ప్రభునామ విరమణంబె
యూఁదినను రెంట నూఁదక యున్న రెంట
డాపి యతులొంద నిత్యసమాసమగున్. 204

గోకర్ణచ్ఛందంబునందు —

క [1][సుకవుల్] పిన్నక్కను బి
న్నకయనగా రన్నగార(నన్) గృతుల(ను) నొ
క్కొకచో నిత్యసమాసము
లకు నీగతి వళ్లఁ జెల్లు లక్షణమహిమన్ 205

*మఱియు నంద, [కావ్యాలంకారచూడామణి 7-70]

క చెన్నక్కకుఁ జెన్నకమా
చన్నన మాచన యనంగ నచ్చట వళియై
చెన్నగు నకారమార్యుల
మన్నన హల్లేని గలుగు మఱియొక్కొకచోన్ 206

అనంతన - ఉక్కఱ - ఏపఱ లను నీరెంటికి లక్షణ లక్ష్యములు [ఛందోదర్పణము 1-101]

తే [1]అఱయనుట పోవుటయె యర్థమరయ నట్టి
సంధి నిత్యసమాసోక్తి జరుగు రెండు
నసురవీరులనెల్ల నుక్కఱ వధించె
భానుకులుఁడు రావణుని నేపఱిచె ననఁగ 207

మఱియు ననంతనగారు [ఛందోదర్పణము 1-103]

ఆ ఏనియను పదంబుతో నాది పదమంది
సంధి నిత్యయతులు జరుగురెంట
నెట్టి క్రూరకర్ముఁడేని సద్గతి నొందు
నిన్ను నాత్మఁ దలఁచెనేని కృష్ణ! 208

205 [1]సుకలాపిన్నక్కను బి
న్నక యనగా రన్నగారన యనఁగృతుల (అ ళ వ్రాఁతప్రతి).

206 *ఇది గోకర్ణచ్ఛందములోనిదిగ అ ళ వ్రాఁతప్రతి.

207. [1]అఱయనంగను బోవుటకర్థమైన (ఛం. ద.)

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము. 1-5]

తే. పదము లేర్పాటుగాఁజేయ బాగుగాని
సంధి నిత్యసమాస విశ్రమము దనరు
నవ్య సద్గుణరత్న రత్నాకరయన
భంజితాసురసముదాయ! యాంజనేయ! 209

ముద్దరాజు రామభద్రయ్యగారి కవిలోకసంజీవనియందు. 1-98]

క. చను నాపోశన వాతా
శన వాతాయనములను వెసం గృతి రామా
యణము పరాయణ నారా
యణ నిత్యసమాసములకు యతులిరుదెఱఁగై. 210

*విక్రమార్కచరిత్ర [సింహాసన ద్వాత్రింశిక. 4-208]

క. ఇది చేతిది పోచకపి
న్నది [1]కట్టఁడి దానికంటె [2]నల్లన యను నీ
పదములు నుభయము గొనను
న్నది [3]నిత్యసమాసమగును నరలోకేంద్రా! 211

వ. ఇవి [నిత్యసమాసయతి] లక్షణములు. ఇఁక నందుకు లక్ష్యములు. 212

గోకర్ణచ్ఛందస్సునందు —

తే. ఇనుఁడు పూర్వాచలం బలరింపఁజేసె
మించె వనరాజి కమ్మఁ దెమ్మెరల చేత

---

211. *ఇయ్యది జక్కన విక్రమార్కచరిత్రలోనిది కాదు. కొఱవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికను విక్రమార్కచరిత్రయన్నది నామాంతరమని యెన్ననగును. [సింహా. ద్వా. 1-59]

[1]కట్టెఁడు. (సింహా. ద్వా.)

[2]నల్లల. (సింహా. ద్వా.)

[3]బల్లవ ననుమతంబు. (సింహా. ద్వా.)

ఇంతి చనుదోయి దాఁ గ్రిక్కిఱించె ననఁగ
మనుజవర! యొప్పు నిత్యసమాసయతులు. 213

నాస్తి. నారాయణ, అనంత, రసాయన శబ్దములు. నిత్యసమాసయతికి లక్షణమున్ను లక్ష్యమున్ను. [*ఛందోదర్పణము. 1-97]

ఆ. నాస్తియనక మహిననంత సంపదలు నా
రాయణుం డొసంగు రమ్యముగ ర
సాయనంబు బుధుల కతఁడన్న నిత్యస
మాసయతులు రెంట నంటియుండు 214

మఱియు వామనచరిత్ర నాస్తి శబ్దంబునకు కందము ౪-వ పాదమున అచ్చునకు నిత్యసమాసయతి ప్రయోగము లక్ష్యము.

క. స్వస్తియని పలుకుచుం గను
లాస్తన కస్తూరికాప లాంఛనునగు శ్రీ
హస్తంబు సాఁచి వేఁడిన
నాస్తి యనం బలుకనగునె యాదిమ పురుషుల్. 215

మఱియు నారాయణ, పరాయణ శబ్దములకు ప్రబంధపరమేశ్వరుఁడు అరణ్యపర్వం నాంది కందము ౨-వ పాదమున ౪-వ చరణంబున హల్లునకు నిత్యసమాసయతి ప్రయోగము లక్ష్యము. [5-1]

క. శ్రీయువతీ ప్రియనృప నా
రాయణ! బిరుదాంక భీమ! రమణీయ గుణ
శ్రీయుత! నిర్మలధర్మ ప
రాయణ! రవితేజ! రాజరాజ నరేంద్రా! 216

మఱియు నేకాంత శబ్దమునకు శబ్దశాసనుఁడు ఆదిపర్వము గీతి ౧-వ పాదమున నిత్యసమాసయతి ప్రయోగము. హల్లునకు లక్ష్యము. [8-74]

214. *లక్షణసారము అని ల. శి. వ్రాఁతప్రతి.

తే. కామదేహంబులకును నేకాంత గృహము
పొలిచెఁబో మోక్ష ధర్మార్థములకు నిదియె
యాస్పదంబన వర్గత్రయానిరుద్ధు
లైన జనులకెంతయు నొప్పు నప్పురంబు. 217

జనార్దన శబ్దమునకు ప్రబంధ పరమేశ్వరుఁడు అరణ్యపర్వము చంపకము ౧-వ పాదమున నిత్యసమాసయతి ప్రయోగము లక్ష్యము. [4-396]

చ. నగినగియేనియుఁ విను జనార్దన యెన్నఁడు బొంకుఁబల్క మ
త్యగణిత విక్రమోరు బలధైర్య సమగ్రుల మట్లుగాక కా
లగతి తొలంగఁద్రోవఁగఁ దలంబగునే యగుఁగాక నీకు మె
చ్చగ నిదె ప్రాణ మిచ్చెదము స్రుక్కక చావున కాత్మనేమియున్. 218

వార్తాకవి రఘునాథయగారి దీపికయందు,

తే. సరవిమించు విశ్వామిత్ర శబ్దమునకు
అప్పుహల్లైన యతియయ్యెనాది కృతుల
నదియె నిత్యసమాసంబయండ్రు బుధులు
ధీనిధులు వీనిఁ జెప్పగాఁ దెలియవలయు. అన్నారు. 219

విశ్వామిత్ర శబ్దమునకు భాస్కరుఁడు రామాయణము మత్తేభము ౨-వ పాదమున నిత్యసమాసయతి ప్రయోగము హల్లుకు లక్ష్యము. [సుందర. కాం. 263]

మ. హరకోదండ విఖండనుండు జనకక్ష్మాధీశజామాత భా
స్కరవంశాగ్రణి జానకీప్రియుఁడు విశ్వామిత్రయాగాహితా
సురసంహారి విరాధకాలుఁడు ఖరాసుధ్వంసి మారీచ సం
హరుఁ డన్యప్రమదాపరాఙ్ముఖుఁ డయోధ్యానాయకుం డావటన్. 220

అప్పవెల్ల రంగనాథుఁడు రామాయణము, ద్విపద. విశ్వామిత్ర శబ్దమునకు రెండవ యర్ధచరణాది అప్పుకు నిత్యసమాసయతి ప్రయోగలక్ష్యము.

ద్వి. ఎక్కడా గురుఁడని యెఱుఁగని నీకు
అక్కటా, గురుఁడు విశ్వామిత్రుఁడయ్యె. 221

వ. అనుట నివి నిత్యసమాసయతి లక్షణ ప్రయోగములు. ఇఁక నందు, 222

(16) గూఢస్వరయతి లక్షణము

తే. తగు విసర్గలు దొలఁగు నోత్వంబుతోడ
హల్లుపై స్వరమందిన యట్టి సంధి
యదియె గూఢస్వరయతినాఁ బొదలుఁగృతుల
నెన్న గూఢస్వరవిభేద మిటులఁ గృష్ణ! 223

[ఛందోదర్పణము. 2-86]

తే. స్వరము తుదనుండ లుప్తవిసర్గ కోత్వ
మైన స్వరవిరామంబు దాసోఽహమనఁగ
అచ్యుతాశ్రితు లుర్వి నన్యోన్య మిత్రు
లనఁగ నమ్ముకుందుండు యశోఽర్థి యనఁగ. 224

(*అథర్వణచ్ఛందంబున - రం. ఛం. 3-119)

తే. అరయ నన్యోన్య శబ్దపరోక్షములకు
న్యోరు వర్ణంబులగు నుర్వినుతచరిత్ర
వినుము గూఢస్వరములగు వీనియందు
అచ్చులకు హల్లులకు వళులగునటంద్రు. 225

సర్వదేవుఁడు ఆదిపురాణము కందము ౪-వ పాదమున పరోక్ష శబ్దమునకు అచ్చుకు గూఢస్వరయతి ప్రయోగము లక్ష్యము.

క. శిక్షణము ధృతియు నాప
ద్రక్షణమును జేయు తల్లిదండ్రులు నను ప్ర
త్యక్షపు దైవములుండఁ బ
రోక్షపు దైవములఁ గొలువ నలజడి యేలా? 226

---

225. *మతియును రఘురాఘవయ్యగారి దీపికయందె - అని ఆ. శి. వ్రాఁతప్రతి. ఇది దీపిక వ్రాఁతప్రతిలోఁ గానరాదు. (మద్రాసు ఓరియంటలు లైబ్రరీ. డి. 1319)

అన్యోన్య శబ్దమునకు పెద్దిరాజు అలంకారము ఉత్పలము ౩-వ చరణమున ౪-వ అడుగునను, గూఢస్వరయతి ప్రయోగము లక్ష్యము. [కావ్య. చూడా. 7-68]

ఉ. ధన్యుఁడు విశ్వభూవిభుఁడు ధారుణినేలఁగ భూజనంబు అ
న్యోన్య హితత్వ సంపదల నొందిరి, దంపతులింపునింప న
న్యోన్య సుఖానుకూలతలనోమిరి, విప్రులు పేర్పుఁబిండు న
న్యోన్య సుపుష్టితుష్టికుశలాదులఁజెందిరి నాఁడు నాఁటికిన్. 227

ఇఁక నందు, (17) వ్యంజనస్వరయతి లక్షణము

తే. వ్యంజన స్వరమున నధికాదులైన
హల్లులందులఁ బైస్వరమందెనేని
యదియు దా వ్యంజన స్వరయతి యనఁజను
వ్యంజన స్వరయతిభేద మదియు కృష్ణ! 228

అనంతనగారు [ఛందోదర్పణము. 1-91]

క. స్వరములు కాదుల నొందిన
నరయఁగ స్వరయతులె నిజచుఁ బ్రాములఁగాకు
స్వరముల నిత్యసమాసా
క్షరసంధుల రెండునగు భుజంగమ శయనా! 229

భీమనగారు, కందము ౨-వ పాదమున వ్యంజన స్వరయతి ప్రయోగము లక్ష్యము.

... ...

(సోమయాజి భీష్మపర్వము ఉత్పలము ౨-వ పాదమున వ్యంజన స్వర యతి ప్రయోగము లక్ష్యము.) [1-71]

ఉ. ప్రాంశుపయోదనీలతనుభాసితు నుజ్జ్వల దండధారుఁ బిం
గాంశు జటాచ్ఛటాభరణు నాగమపుంజ పదార్థతత్త్వని
స్సంశయకారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయుఁ గొల్చెదన్. 230

*భాస్కరుఁడు రామాయణము కందము ౨-వ పాదమున వ్యంజన స్వర యతి ప్రయోగము లక్ష్యము.

క. ఓ కాకుత్థ్సపతీ నీ
కాకపివరుతోడి సఖ్యమర్హము సుమ్మా
నాకుం దోఁచిన విధమిది
నీకార్యంబతఁడె తీర్చు నిక్కము కడిమిన్. అన్నారు. 231

వ. ఇది వ్యంజన స్వరయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు. 232

(18) ఋత్వయతి లక్షణము

తే. గరిమ స్వరరూపమైన ఋకారమునకు
రేఫతోఁగూడ వడి యొనరించిరేని
ఋత్వయతియన నదియొప్పుఁ గృతులయందు
ఋషిమనోంబుజ మత్తద్విరేఫ కృష్ణ! 233
చిత్రపు భీమన్నగారు —

క. అచ్చులలోని ఋకారం
బచ్చుపడన్ రేఫతోడ ననువైన యెడన్
చెచ్చెర వడిగా నిలుపుట
మెచ్చెము గా దావికావ్యముల మున్ను నికిన్. 234

అనంతన్నగారు. [ఛందోదర్పణము. 1.87]

తే. క్షితి ఋకారరూప స్వరయతులు జరుగు
ఋగ్యజుస్సామ వినుతుండు కృష్ణుఁడనఁగ
వృష్ణికులజుండు కరుణాసమృద్ధుఁడనఁగ
హేమపీతాంబరుఁడు దేవ[1]వృషభుఁడనఁగ. 235

కవికంఠపాశమున చంపకము ౧-వ పాదమున రెండవ చరణమునను ఋత్వయతిన్ని నాల్గవ పాదమున రివడికిన్ని ప్రయోగము లక్ష్యము.

---

231. * ఈ పద్యము నేఁటి ముద్రిత భాస్కరరామాయణమున మృగ్యము.

235. [1] ఋషభ (ఆ. శి. వ్రాఁతప్రతి).

చ. *కృతిపతి నామ [1]తార (గణ) ఋక్షములంగల రెంటియందుఁ ద
త్కృతిముఖపద్య ముఖ్యగణ ఋక్షమునన్ మెలఁగంగఁజూచి త
త్కృతి ముఖమైన పద్యమునఁ గీలితవర్ణము తారఁ బొందుత
త్కృతిపతినామఋక్ష మరర్క్షకృతభంగిగఁజెప్పు పెంపుగన్. 236

శబ్దశాసనుఁడు సభాపర్వము రాజసూయ యాగము పట్టున సీసము ౨-వ పాదమున ఋత్వయతి ప్రయోగము లక్ష్యము. [2-11]

సీ. ఈతని వృద్ధని యెఱిఁగి పూజించితే
వసుదేవుఁడుండంగ వసుమతీశ
ఋత్విజుండని విచారించి పూజించితే
ద్వైపాయనుండుండ ధర్మనియతి
[యాచార్యుఁడని వినయమునఁ బూజించితే
కృతమతుల్ ద్రోణుండుఁ గృపుఁడునుండ
భూనాథుఁడనియెదు బుద్ధిఁ బూజించితే
యాదవుల్ రాజులే యవనిమీఁదఁ

ఆ. బూజనీయులైన పురుషులలోపల
నెవ్వఁడయ్యెఁ గృష్ణుఁ డిట్టులేల
పూజ్యులయిన వారిఁ బూజింప నొల్లక
భీష్మపనుపుఁజేసి బేలవయితి.] 237

వరాహపురాణము గీతి ౧-వ పాదమున ఋత్వయతి ప్రయోగము లక్ష్యము. [5-10]

తే. ఋషికులైక వతంస నిస్స్పృహుఁడనైన
నిను విచారించుకొని మేదినీజనావ
నానుభావ ధురంధరుఁడైన దుర్జ
యుని విచారించి దయతోడ నెనయవలయు. 238

---

236. *ఇందు ఋత్వయతికి, రివడికి రెంటికి లక్ష్యములు గలవు. ఋత్వయతి రివడి - ఇవి వేర్వేఱు యతిభేదములు. చూ. రివడి.
[1] తారతిని. (అ. శి. వ్రాఁతప్రతి).

మఱియు నందే కందము ౨వ పాదమున ఋత్వయతి ప్రయోగము లక్ష్యము. [1-138]

క. మీరెఱిఁగినంత యెఱుఁగుదు
[1]నీరాజీవాక్షమహిమ - ఋషులార! వినం
గారా దిదిగో శ్రీమ
న్నారాయణుఁబోల వచ్చునా యెవ్వరికిన్. 239

వ. ఇవి ఋత్వయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు 240

(19) విభాగయతి లక్షణము

తే. సంఖ్య కొలఁదులు నొడివెడి శబ్దవితతి
పై విభాగోక్తి పరఁగు శబ్దముల తుద వి
ధించిన విభాగయతులు [1]రెండేసి కృష్ణుఁ
డిదె కలికి మాడలిడు [2]జాలెఁడేసి యనఁగ. 241

మఱియు [అనంతన్నగారు. ఛందోదర్పణము. 1-121]

తే. సంఖ్యకును బరిమాణ సంజ్ఞలఁ దనర్చు
శబ్దములపై విభాగోక్తి సరణి సంఘ
టించు నప్పుడు యతులు రెండేసియగు ను
పేంద్రుఁడిచ్చు నర్థము మోపెఁడేసి యనఁగ. 242

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము. యతులు. 1-2]

---

239. [1]ఇది (ఏ - ఋలకు మైత్రి) అ. శిరోమణి మతమున సహజస్వరయతి యగును. ఋత్వయతిక్రిందఁ జెప్పుట సరిగాదు.

241. [1]విధించిన ... రెం*డేసి - ఇందు ఇంచులోని ఇకారమునకు యతిలోని ఏకారమునకు మైత్రి.

[2]జాలెఁ డేసి - జాలె = వలవంటి సాధనములుంచు సంచి అని సూ. ని; జాలె + ఎఁడు = జాలెఁడు.

తే. సంఖ్యయందును బరిమాణసంజ్ఞసంఘ
టిల విభాగాఖ్య యతులు రెండ్రేసి యగుఁ గ
వీశ్వరుల కర్థమీ గంపెఁడ్రేసి యనఁగ
భంజితాసుర సముదాయ! యాంజనేయ! 243

వ. ఇవి విభాగయతి ప్రయోగ లక్షణ లక్ష్యములు. ఇఁక నందు, 244

(20) కాకుస్వరయతి లక్షణము

వ. కాకుస్వరయతియును వ్యంజన స్వరయతియును నొకవిధంబునై కానఁబడును గావున తద్భేదంబులు వివరించెద; నందు కాకుస్వరయతి సంబోధనాంత పరమయ్యును దీర్ఘవర్ణంబై స్వరముగాన్వించు నదియే కాకుస్వర యతి యగుఁగాని కాదులైన హల్లులపై స్వరమందిన అదియు కాకుస్వర యతి యనఁబడు, కాదులపై స్వరమందిన యది వ్యంజనస్వరయతియై సిద్ధంబగుఁ గావున నట్టి కాకుస్వరయతికి లక్షణము, 245

అనంతనగారు. [ఛందోదర్పణము. 1-97]

తే. వరుస దీర్ఘాంత సంబుద్ధి వచన [1]రచన
కమరుఁ గాకుస్వర [2]విరామమై సహస్ర
నామశోభిత గోపకృష్ణాయనంగ
(నమర వందిత గోప కృష్ణాయనంగ.) 246

వార్తాకవి రఘునాథయ్యగారు దీపికయందు [లక్షణదీపిక. 321]

తే. [1]తుదల దీర్ఘంబు లందినఁ దోఁచు నిడుద
[2]యచ్చు ప్రశ్న కాకుస్వరయతికి రెండు
వర్ణములు చెల్లు హరిఁ జూడవాలతాంగి
యతివ చూచితె లెస్సవాఁడా యనంగ. 247

---

246. [1]యతులు (ఛం. ద.)
[2]స్వరంబు పరమసహస్ర. (ఛం. ద.)

247. [1]తొలుత. (ల. శి. వ్రాఁతప్రతి).
[2]అచ్చు హల్లు కాకుస్వర. (ల. శి. వ్రాఁతప్రతి).

[*అనంతన్నగారు ఛందోదర్పణము 1-96]

ఆ ఏలదు కృష్ణయొఋఁగవా నన్ను నిది తగ
వా విరుద్ధ భాషలాడనేల
లోననెట్టి యలుకలో నాఁగఁగాకుస్వ
రోక్తి వెంటఁజెల్లు నొగిధరిత్రి 248

వెండియు ననంతనగారు [ఛందోదర్పణము 1-95]

క కాకుస్వరయతి యగు నిత
డేకద జలనిధిని బవ్వడించె ననం బ్రి
న్నాకలిత దీర్ఘమున నిత
డేకవ్వడి రథము గడపె నిమ్మల ననఁగన్ 249

ఇందుకు ప్రయోగము సోమయాజి ఉద్యోగపర్వము కందము ४-వ పాదమున కాకుస్వరయతి ప్రయోగము లక్ష్యము [2-250]

క నీచెప్పిన వీరలు ద్రో
ణాచార్యులు మొదలుగాఁగ నని కొల్లని వా
రైచన్నవారలం గని
యేం చక్కఁంబెట్టు వాఁడ నే పాండవులన్ 250

భాస్కరరామాయణము కైకసి వాక్యము గీతి ४-వ పాదమున కాకుస్వర యతి ప్రయోగము లక్ష్యము [యుద్ధ కాం 156]

ఆ అన్ననీవు బుద్ధులన్నకుఁ జెప్పుచు
నున్నమాటనేను విన్నఁగోలె
పొగులుచున్నదాన మొగమొప్పకున్నది
యేమి తెలుఁగుఁ జెప్పవే కుమార! 251

శ్రీనాథుఁడు నైషధము శార్దూలము ४-వ పాదమున కాకుస్వరయతి ప్రయోగము లక్ష్యము [2-32]

---

248. *మటి సూరం రఘునాథయ్యగారు. (అ కి ప్రాంత్యప్రతి).

శా. కాలాంతఃపుర కామినీ కుచతటీ కస్తూరికా సౌరభ
శ్రీలుంటాకము చందనాచలతటీ శ్రీగంధసంపుష్పిత
వ్యాళస్ఫారఫణాకఠోరవిష నిశ్వాసాగ్నిపాణింధమం
బ్రేలా నాపయి దక్షిణానిలము పక్షీ చేయు దాక్షిణ్యముల్. 252

వ. ఒక్కొక్క దిక్కున ఈకాకుస్వరయతిన్ని ప్లుతయతిన్ని ఒక్కతీరుగాఁ గానఁబడు; నివి కాకుస్వరయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 253

(21) సావర్ణ్యయతి లక్షణము – అందు సమయములు

ఇందుకు సమ్మతులు - ఆంధ్రకవితాపితామహుఁడు ఆముక్తమాల్యద ఉత్పలము ౧-వ పాదమున ట - త వర్గలకు సావర్ణ్యయతి ప్రయోగము లక్ష్యము. [5-122]

ఉ. డిగ్గిన యంచదూఁడు కొని క్షీర వనేక్షువు వంకమీఁదుగా
నగ్గెడ పుల్లకేసరము [నందు వసింపఁగ నెక్కునాలిను
న్పృగ్గమునం దనారత మరంద సర స్యరవిందగోష్ఠికిన్
వెగ్గలమాడుతేంట్లు మరువింటికిఁబూనె గుణద్వయత్వముల్.] 254

సోమయాజి ఉద్యోగపర్వము ఉత్పలము ౧-వ పాదమున త - ట వర్గలకు సావర్ణ్యయతి ప్రయోగము లక్ష్యము. [2-52]

ఉ. దక్కను రాజ్యమంచు నకటా యిటు దమ్మునిభాగమీక నీ
వెక్కడ మ్రింగఁజూచెద వదేటికి (దక్కను మీనులోలతన్
గ్రక్కున నామిషంబుచవి గాలము మ్రింగినచాడ్పునూవె యి
ట్లుక్కివుఁడైన నీకొడుకు నుల్లమునున్నటు లాడఁగూడునే.) 255

మఱియు సోమయాజి ద్రోణపర్వము, అభిమన్యువాక్యము, చంపకము ౪-వ పాదమున లక్ష్యము ద - ట లకు ప్రయోగము లక్ష్యము. [2-11]

చ. ఇదియొక పిన్నవాఁ డదరి యెక్కుడు మూఁకల క్రందుదోలెడున్
గదుపులవెల్పు గోపకునికై వడినంచు జనుల్నుతింపఁ (జే
సెద వినిమామప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు సంతసిల్లఁ) బె
ట్టిదుఁడగు కౌరవేంద్రునకు [1] దెప్పరమయ్యెడు భంగిఁబేర్చెదన్. 256

256. [1] దెప్పర (సంశో. భా.)

మఱియును సోమయాజి ద్రోణపర్వము ద - ఢ(ఢ్ణ?)లకు సావర్ణ్యయతి ప్రయోగము చంపకము ౩-వ పాదమున లక్ష్యము. (1-109)

చ. అకట యజాతశత్రుఁడను నప్పలు కిప్పుడు నిక్కమయ్యె వా
నికిఁ గురునాథ! యిట్టులతనిం దెగఁజూచుట [1]గోరకాజి నో
డ్డి కొనఁగఁ గోరితీ విధము [2]దెప్పరమెంతయు నీతెఱంగు గో
ర్కికిఁ గతమేమొ పాండవులగెల్చి ధర న్నగమీఁ దలంచితే. 257

మఱియు సోమయాజి విరాటపర్వము ధర్మరాజ వాక్యము. ఉత్పలము ౩-వ పాదమున ద - డ లకు యతిప్రయోగము లక్ష్యము. [1-92]

ఉ. ఒప్పెడు మేనుఁ బెంపుగల యుల్లము నాగరికంపుఁ జందముం
జెప్పక చూపకీతని విశేషముఁ దెల్పెడుఁ గొల్చుటెంతయుం
దెప్పర మేమిసేయుదుఁ గడింది విచారము పుట్టె, నెట్లితం
డప్పురి సంచరించునొకొ యన్యులెఱుంగక యుండునట్లుగన్. 258

ప్రబంధ పరమేశ్వరుఁడు ఆరణ్యపర్వము మత్తేభము ౩-వ పాదమున కవర్గ తవర్గులకు బిందు సావర్ణ్యయతి ప్రయోగము లక్ష్యము,

మ. *వెలఁదింగానక బోటులయ్యెడల నన్వేషించు రారాజు మం
జుల కుంజంబులఁ గమ్మపుప్పొడుల సంక్షోభించి కల్హార జాం
గల దేశంబుల మాధురీ ఘుసృణకాంతారాటవీ క్షోణులన్
గల సు ...డిత చక్రచక్రముల సత్కాసారాంతరాంతమ్ములన్. 259

మఱియు నాంధ్రకవితాపితామహుఁడు మనుచరిత్ర శా. ౪-వ పాదమున బిందుసావర్ణ్యయతి ప్రయోగము లక్ష్యము. [1-55]

శా. శీలంబుం గులముం శమంబు దమముం జెల్వంబు లేఁబ్రాయముం
బోలంజూచి యితండు పాత్రుఁడని యేభూపాలుఁడీ వచ్చినన్
సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు మాన్యక్షేత్రముల్ పెక్కు చం
దాలంబందు నొకప్పుడుం దఱిఁగదింటం బాఁడియుం బంటయున్. 260

---

257. [1]సౌరకాంతి. (అ. శి. వ్రాఁతప్రతి).
[2]డెప్పర. (సంశో. భా.)

259. *ఈపద్యము నేఁటి ముద్రితభారతమున మృగ్యము.

రాయన భాస్కరుని చాటువాక మత్తేభము ౧-వ-పాదమున టవర్గ
తవర్గులకు బిందు సావర్ణ్యయతి ప్రయోగము లక్ష్యము

మ సరిబేసై రిపుదేల భాస్కరుఁడు భాషాధవ! పుత్రా! వసుం
ధర నందొక్కఁడు మంత్రియయ్యె వినుకొండన్ రాయనామాత్య భా
స్కరుఁడో యొ, నయితే సహస్రకరశాఖల్లే, వదే యున్నవే
తిరమై దానముసేయుచో, రిపులహేతిన్వ్రేయుచో, వ్రాయుచో 261

శ్రీనాథుఁడు నైషధము, ఉత్పలము ౧-వ పాదమున టవర్గ తవర్గవుల
కున్ను సావర్ణ్యయతి ప్రయోగము లక్ష్యము [2-137]

ఉ రాకసుధాంశు మండలము రాహువుమూఁడు మొగంబుఁ బట్టుచో
డ్డీకొని వచ్చు దండధర దిక్పవమాన మదక్షిణంబవుం
గాక వియోగికిన్ గుసుమకార్ముకశృంగము వంగఁజేయునీ
కీకరపంకజాతము రతీశ్వర! దక్షిణమైన నాఁటికిన్ 262

*సారసంగ్రహము —

క వర్గాక్షర విపరీత మ
వర్గశ బిందు ప్రశస్త మనికిన తగుచో
వర్గములకు సావర్ణము
భర్గప్రణిపాత చరణ పంకజనాభా! 263

వ అన్నారు డిగ్గి-[దిగ్గి], డక్కెను-దక్కెను, డీకొని-దీకొని, అవి
యిట్లు రెండు ప్రయోగములు గలవని యందురు. రూఢి పదములు డిగ్గి,
దక్కెను, డీకొని యనునివి ప్రశస్తముగా వాడికి పదములు ముఖ్యముగాఁ
దెలియు నట్లగుటంజేసిన నివి సావర్ణ్యయతి ప్రయోగ లక్షణ లక్ష్యములు.
ఇఁక, 264

(22) అనుస్వారోష్మయతి లక్షణములు

తే శషసహలునాఁగ నవని నూష్మలు దనర్చు
బిందుయుతమైన శషసలఁ బెనఁచి యిడిన

---

263 *ఛందస్సారసంగ్రహము శానో పుస.

నవి గృతుల ననుస్వారోష్మయతులనంగఁ
దనరు నూష్మల నాల్గింటఁ బెనుపఁగృష్ణ! 265

ఉదాహరణము —

తే. *శరధి నిభగాత్ర వినత [1]సంగత చరిత్ర
సర్వగీర్వాణ మిత్ర పంకజ[2](వి) నేత్ర
హంస వంశ పవిత్ర సంభరిత గోత్ర
యనఁగఁదగు ననుస్వారోష్మయతులు కృష్ణ 266

ఛందస్సార సంగ్రహమున —

క. మిగుల ననుస్వారోష్మల
కగువళ్లు ఘటింప శషసహలు మాలతుకన్
బిగిగొని బిందువు గూర్పం
దగునది మవిరామ మసుర సమర విరామా ! అన్నారు. 267

లక్ష్యము రామాయణము ౩-వ పాదమున సవర్ణమునకు అనుస్వారోష్మ యతి ప్రయోగము.

మ. సమరాగ్రమ్మున రాముఁడమ్ముఁదొడిగెన్ జాపంబునన్నాటిగా
నమరారిద్రుమరాజ దావదహన వ్యాలోల కీలచ్ఛటా
సమరోషోగ్రకషాయితేక్షణము[1]లం బ్రధ్వస్తదిక్పాలుఁ బం
క్తిముఖున్ దుర్వీరసాభిదానమదసంకేతంబు లక్షించుచున్. 268

266. *ఈ యనుస్వారయతిమైత్రీ విశేషమునుగూర్చి పీఠికను చూచునది.
[1]సంకత (అ. శి. వ్రాఁత ప్రతి).
[2]వినేత్ర. (అ. శి. వ్రాఁత ప్రతి).

268. [1]అస్ఫురిధ్వస్త. (అ. శి. వ్రాఁత ప్రతి).
*ఈ పద్యము నేఁటి ముద్రిత భాస్కరరామాయణమున మృగ్యము. లక్షణశిరోమణికిఁ బూర్వికములైన కవిచింతామణి, లక్షణదీపిక, ఆంధ్ర ప్రయోగ రత్నాకరము పై పద్యమును రామాయణములోనిదిగ నుదాహరించినవి. అందలి పాఠములెల్ల భిన్నభిన్నములై పొంది పొసఁగకున్నవి.

వ. అన్నారు. ఇవి అనుస్వారోష్మయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 269

(23) ᐩచుత్వానునాసిక యతిలక్షణము

తే. మత్ త్వత్ భవత్ యుష్మదస్మద్యత్ తత్ (?)
ఇవియు యుష్మదస్మ ద్విధములను గృతుల (?)
చజల ననునాసికల సంధి సంఘటింప
నవియె చుత్వానునాసిక యతులు కృష్ణ! 270

ఉదాహరణము —

తే. తలమె బ్రహ్మాదులకు నుద్వచ్చరణ మహిమ
దలఁప నేరికిఁ దీఱు మజ్జనక! సంత
తమును భజింయింతునే భవచ్చరిత లనిన
నటులు చుత్వానునాసిక యతులు కృష్ణ! 271

చుత్వానునాసిక యతిప్రయోగము లక్ష్యము. ఛందస్సారసంగ్రహమున —

తే. యుష్మదస్మత్ప్రకారమై యొనరు విరతి
చుత్వమనునాసికము పూనుచో ఘటింప
ధాత్రి నుభయము కృష్ణ మన్మానసాబ్జ
ధామమున నిల్పికొల్తుఁ ద్వచ్చరణమనఁగ. అన్నారు. 272

ఇందుకు శాకుంతలము కందము ౨-వ పాదమున లక్ష్యము.

....

(24) ఆదేశయతి

మఱియు నాక శబ్దమునకు *గౌరన ఉత్పలము ౪-వ పాదమున ఆదేశయతి ప్రయోగము హల్లులకు లక్ష్యము.

ᐩబుత్వానునాసిక (ల. శి. వ్రాఁతప్రతి) 270, 271, 272. పద్యముల లోను వ్రాఁతప్రతులందు 'బుత్వ' అనియే లిఖితమై యున్నది. (చూ. పీఠిక)

(?) ప్రథమపాదమున గణభంగము. ద్వితీయపాదమున యతిభంగము.

273. *ఇది గౌరన చాటుధార. (అప్ప. 3-158).

ఉ ప్రాకటదర్పులై సకలరాయని లక్కనృపాలునాజిలోఁ
దాఁకు విరోధి సైన్యము ముదంబొదవ న్వరియింప వచ్చుచొ
నాకసమెల్ల నందుకొను నంచిత దివ్యవిమాన సంచర
న్నాక విలాసినీ చరణ హంసక భూరి ఝణంఝణధ్వనుల్ 273

ముద్దరాజు రామభద్రయ్యగారు కవిలోకసంజీవని యందు ఆదేశయతి ప్రయోగము

మ *కృతులం గల్గుటఁజేసి ద్వీపాంతరుపసర్గభోపస ఈత్వ్రిక్రియా
న్వితులౌటన్ యతు లచ్చు హల్లులనగన్ ద్వీపాంతరీపంబులన్
హితుఁడై ధర్మజుఁబ్రోచి జాంబవమహాద్వీపంబొసంగెం గురు
క్షితిపవ్రాతము నెపడంచె గుణరోచిష్ణుండు కృష్ణుండనన్ 274

వ ఒక్కొక్కదిక్కున ఈ ఆదేశయతి నిత్యసమాసయతి అఖండయతిన్ని ఈ మూఁడున్ను ఒక్కరీతిగా కనఁబడును రఘునాథయ్యగారు ఆదేశయతి నిత్యసమాసయతిలో భేదమగుఁ గనుక నాకశబ్దము అఖండయతి యనవచ్చు నన్నారు ఇవి ఆదేశయతి ప్రయోగలక్షణ లక్ష్యములు ఇఁక నందు, 275

(25) ప్రాసయతి లక్షణప్రయోగ లక్ష్యములు

తే పదములను సీసముల గీతపద్యములను
వృత్తములలోన నొక కొన్ని వృత్తభేద
ముల లయగ్రాహి రగడల నిలుపఁగాని
యితరములఁ జెల్లదిడఁ బ్రాసయతులు కృష్ణ! 276

వ ప్రాసయతి యనునది - యిరువది ప్రాసభేదము(లు) సమనామ విషమ మొదలుగాఁ బ్రాసమ్ములు పదగీత సీసమ్ములయందును ఉపరివృత్తాదులలో లయగ్రాహి మొదఁగు కొన్నివృత్తములను రగడభేదములను,

---

*ప్రాకటవర్గులై (అ శి వ్రాఁతప్రతి)

274. * ఈ పద్యము కోఁటి ముద్రిత క జ, సం అందు లుప్తము.

మఱియు సమవృత్తభేదములలోఁ గొన్ని వృత్తంబులను బ్రాసయతి చెల్లు నింతియేకాని తక్కినవానియందు ప్రాసయతులు చెల్లకుండుటను బ్రసిద్ధంబు లగు నిది ప్రాసయతి లక్షణము. ఇఁక నందు, 277

(26) వికల్పయతి లక్షణము

తే. హల్లులందు [1]హకారంబునందు సంధిఁ
జేపిన వికల్పయతి (యనఁ) జెల్లు జ ఞ ఞ
నమలనఁగ గల్గు ననునాసికములు గూర్చ
నదియె యనునాసిక వికల్పమయ్యెఁ గృష్ణ! 278

వ. మఱియును, 279

తే. హయుతమైనట్టి హల్లులయందు మఱియుఁ
గాకు బిందువుతోడి జకారమునకుఁ
గలిసి యొక్కొక తఱిని వికల్పయతులు
దనరు నాదిమకవి సమ్మతమునఁ గృష్ణ! 280

అనంతనగారు [ఛందోదర్పణము, 1-124]

తే. హయుత వర్గహల్లు వికల్పయతుల జరుగు
దేవకీనందనుఁడు జగద్ధితుఁ డనంగ
హలధరుఁడు సంగరాంగణోద్ధతుఁ డనంగ
నవనిమోచినయవి కకుబ్భాస్తులనఁగ. 281

చిత్రకవి పెద్దనగారు. [లక్షణసారసంగ్రహము. యతులు. 1-14]

తే. సంధులను రెండు రూపముల్ జరుగు వర్ణ
మున వికల్పాక్షర యతులు దనరుఁ గృతుల
తలఁపు హరిపైన నిడిన సన్మతివి యనిన
భంజితాసురసముదాయ! యాంజనేయ! 282

278. [1]ఘకారంబు (అ. శి. వ్రాఁతప్రతి).

జకారమునకు వికల్పయతి లక్షణము

[*ఛందోదర్పణము. 1-125]

తే. నలిజకార హ ల్లితరానునాసికాఖ్యఁ
గదిసి తత్పంచమముగా వికల్పయతులఁ
గలుగుఁ జక్రి వల్లవసుదృఙ్ఞ్నాదనుఁడనఁగఁ
గమలనేత్రుఁడు సకల దిఙ్ఞ్మహితుఁడనఁగ. 283

ఇందుకు సోమయాజి శాంతిపర్వము, కందము ౧-వ పాదమున జకారమునకు వికల్పయతి ప్రయోగము లక్ష్యము. [5-90]

క. జ్ఞానంబు పడయుటకు వా
జ్ఞ్మానసములు సునియతములు గావింతు రొగి
న్మానితశాంతికొఱకు సు
జ్ఞానంబున నాత్మనియతి సలుపుదురు బుధుల్. 284

వ. ఈ వికల్పయతిన్ని, ఉభయయతిన్ని, ఙ్ఞయతిన్ని ఒక్కొక్కచిక్కున ఒక రీతిగాఁ గనఁబడును. ఇవి వికల్పయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 285

(27) ప్రభునామయతి లక్షణము

తే. ఏకశబ్దంబె ద్వివిధమై యూఁదఁబడక
యూఁదఁబడియున్న తెఱఁగున నొనరఁ గృతుల
విరతి పదములఁ బ్రభునామ విరమణంబు;
వీనిలక్ష్యంబు తేటగావింతుఁ గృష్ణ: 286

తే. అవనినాథుఁడు గోపకృష్ణయ యనంగ
జలజనేత్రుఁడు గోపకృష్ణయ యనంగ
అతనిపామెను రాము,*మాయమ యనంగ
హరికి గారాపురాణి *మాయమ్మ యనఁగ. 287

---

283. *వార్తాకవి నను గాఢ వ్యాఖ్యాన దీపకము (అ. శే. వ్రాఁతప్రతి).

287. *ఈ యూఁడు, నాలుగు పాదములలోని ప్రభునామయతికి లక్ష్యములు కాఁజాలవు.

వ. మఱియును, 288

తే. అహిగిరి నివాసుఁడవని వెంగన్న యనఁగ
గరుడగమనుఁడు పుడమి వెంగన యనంగ
కలిమి కల యలమేలు మంగమ్మ యనఁగ
అరయ సిరి యలమేలు మంగమ యనంగ 289

అనంతన్నగారు. [ఛందోదర్పణము. 1-120]

తే. ఒరుల నన్నమయనుచోట నూఁదఁబడక
ద్వివిధముగఁజెల్లుఁ బ్రభునామ విరమణంబు
మహిన యోధ్యకు రాజు రాముఁ డనంగ
నతని పట్టపుదేవి సీతమ్మ యనంగ. 290

వ. ఇది ప్రభునామయతి లక్షణము. 291

(28) [సంయుక్తయతి లక్షణము]

తే. (క)షల సంయుక్తికాక్షర గణన నొంది
[1](చఛజఝల కఖగఘల శషసలనందు)
కియ్యవచ్చునక్షరములు గిరుకఁ బలుకఁ
బడిన సంయుక్తయతుల కాస్పదము కృష్ణ! 292

భీమనగారు [కవిజనాశ్రయము సంజ్ఞ. 71. అథర్వణి]

క. వెలయఁగ సంయుక్తాక్షర
ములలో నేదానినైన మునుకొని వడిగా
నిలుపఁదగుం బాదమ్ముల
నలఘుపరాక్రముఁడ! దేవ! యసదృశ విభవా! అన్నాఁడు. 293

వార్త్తాకవి రఘునాథయ్యగారు దీపికయందు —

క. వసుమతి కషయోగజమై
యెసఁగిన క్షతోడి యతికి నెనయును శషసల్

292. [1]నజల కబలాలిగా పాఠాంతరంబు పోతు. (ల. శి. వ్రాఁతప్రతి).

వేసఁగల కఖగఘ చఛ(జ)ఝ
(అ)స దృశగతి నాదికవుల యనుమతి వలనన్ 294

వ మఱియును, 295

[*ఛందోదర్పణము 1-110]

క వడి నెలవులలోఁ జేరువ
యెడ నొకసంయుతమునొలయెడ నొకటినిఁ దా
రిడిరేని కవులు తప్పట
యొడఁబడదు పృథగ్యతి ప్రయోగముల హరీ! 296

[ఛందోదర్పణము 1-109]

ఆ ఒక్కడుగున విశ్రాంతులు
పెక్కడుచో సంయుతములు పెనుపకమును జ
డ్డక్కరమునఁ దానెత్తిన
యక్కరమే యనుపవలయు నన్నిటను హరీ! 297

[1]లక్ష్యము శ్రీరంగమహత్త్వము రగడ సంయుక్తమైన క్షకారమునకు ప్రయోగము [ఛందోదర్పణము 1-111]

క్ష్మావలయమంతయు విషాణముననెత్తు కిటి
మహామదిలపోయ నక్కజ మనుచు నిట్లిడక
క్ష్మావలయమంతయు విషాణముననెత్తుకిటి
సత్త్వమధుదన నొప్పు సంయుక్తవడి చెడక. 298

---

296. *దీపికయందే (అ శ వ్రాఁతప్రతి)

298 [1]ద్విరదగతిరగడ కుదాహరణముగ ఛందోదర్పణమున నీపద్యము కలగు [1-111] అనంతుఁడు స్వీయలక్ష్యములనే యొసఁగెను గాని యితరులవి గ్రహింపలేదు మఱి యీ పద్యము సంయుక్తయతి లక్ష్య లక్షణములఁ దెలుపుచున్నది గాన నిది శ్రీరంగమహాత్త్యములోనిది గా నేరదు.

*మఱియు నొకరగడ లక్ష్యము [ఛందోదర్పణము 1-112]

రంపముల వ్రచ్చుగతి వ్రచ్చె నఖముల రిపుని
వక్షము నృసింహుఁడన రావడియుఁ [1]జొరదుకృతి
ఱంపముల వ్రచ్చుగతి వ్రచ్చెనఖముల రిపును
రమ్మ నరసింహుఁ డన[2]వ్రాయ సంయుక్తయతి 299

భాస్కరుఁడు రామాయణము శా. [1]౪-వ పాదమున సంయుక్తయతి ప్రయోగము లక్ష్యము [యుద్ధకాం. 79]

శా. రక్షోనాయక మమ్ముమిమ్ము సచివవ్రాతంబు నీసేనలా
రక్షింప న్వలతేని పుచ్చుమరల న్వైదేహి నీవెన్నడా
జక్షోణి స్థలినల్పుఁడే [2]ఖరుఁడు ప్రస్ఫీతోగ్ర [3]కీలామరు
త్ప్రేక్షంబైన రఘుక్షితీశ శరవహ్నిం ద్రోపు గంటేగదా! 300

వ ఇవి సంయుక్తయతి లక్షణప్రయోగ లక్ష్యములు ఇఁక నంత్య 301

---

299 * 'అట్లు మఱియొక విధంబగు రగడ" అని అనంతుఁడు దీని నుదాహరించెను (ఛం. ద 1-112).

[1] సొంపగుఁగృతి (అ శి వ్రాఁతప్రతి).

[2] గ్రాలు. (ఛం ద)

300 ఇందు నాలుగు పాదములందును సంయుక్తయతులు గలవు.

300 [2] పరుఁడు (అ శి వ్రాఁతప్రతి)

[3] కీలానల, ప్రేక్షంబైన (అ శి. వ్రాఁతప్రతి) ఈ పాఠమును గ్రహించిన "ప్రేక్ష్యంబైన" అను రూప ముండవలెనని వచ్చును. అప్పుడు ప్రాసభంగమగును. నుఁ, దుస్సులకు పరమైన ధాతువునకు యప్రత్యయము రాదు. దుర్ + ఉత్ప్రేక్ష్య = దురుత్ప్రేక్ష. కాన దురుత్ప్రేక్షను పాఠము సమీచీనము.

(29) శకంధుయతి లక్షణము

తే. ప్రౌఢకవు ల(చ్చు) హల్లులు భవ్యకావ్య
ములఁ బ్రయోగింతు రొకతఱి ముఖ్యకృతుల
యతులు చెల్లుటఁజేసి వేదండ వరద
([1]యవి శకంధ్వాది గణయతులగును గృష్ణ!) 302

వ. అట్టి శకంధు గణశబ్దంబులెట్టి వంటివని, 303

సీ. గణుతింపఁగ శకంధు కర్కంధు లాంగలీ
షాహలీ షా (మనీషలు నలక్త)
కులటాపతంజలి కుద్దాలకుత్కీల
సారంగసీమంత నారికేళ
మందార వేదండ మార్తాండ కర్పటి
ద్వీపాంతరీప ప్రతీప నాక
మంజీర కోష్ణిష మస్తిష్క ముఖములౌ
శబ్దంబులు శకంధు సంజ్ఞకములు

తే. తనరునిందులఁ గొన్నిశబ్దము లఖండ
యతులు నిత్యసమాసంబు లంద్రుగృతుల
విరతు లొనరించుచోటఁ గవీంద్రులరయ
ధరశకంధ్వాది గణముల కరణిఁగృష్ణ! 304

మఱియు నిందు కుదాహరణము —

సీ. అరయఁగా సిరికి మందారదామముచేత
దయమీఱభక్త మందారుఁడనఁగ
ఇందిరారమణు మనీషనర్చింతురు
నిరతంబు భక్తి మనీషులనఁగ
ఇష్టసిద్ధికి నారికేళార్పణం బా(ఖు)
క్షేత్రమున కు నారికేళమనఁగ

---

302. [1]యును శకంధ్వాది గణయతులనఁగఁగృష్ణ! (అ. శ్రీ. వ్రాఁతప్రతి).

అభవుఁడు వితత సారంగ చర్మాంబర
రతుఁడన భరితసారంగుఁడనఁగ

తే. ఈశ్వరుఁడు దాల్చెమంజు మంజీరమొకటి
జితదితిసుతుండు వేదమంజీరుఁడనఁగ
నవని నిట్లు శకంధ్వాది యతులు కృతుల
నచ్చునకు హల్లునకుఁ జెల్లునండ్రు కృష్ణ! 305

[*కవిచింతామణి 3-24]

సీ. అరయ శకంధు కర్కంధు సీమంత మ
[1]నీషలుగా బెరసి హలీషలవట
కుర్కుల లాంగలీ షోష్ఠీషకులటలు
తెలియమంజీర మస్తిష్కములును
పరఁగంగఁ గుద్దాల [2]ప(ర్కటా)లక్తకం
బాదిగా నివి శకంధ్వాది గణము
మఱియు వేదండమ్ముగా మందారనాకముల్
ద్వీపాంతరీప ప్రతీపములును

తే. నారికేళము లివియాదిగా [3]రసజ్ఞు
లన్వితములును, నిత్యఘమాసములు, న
ఖండములునన వడులొప్పుఁ [4]గావ్యవళత
దగ్గరించిన స్వరమఖండంబుగాదు. 306

మఱియు నందే శకంధుయతి ప్రయోగము లక్ష్యము, [కవిచింతామణి 3-26]

---

306. *'లక్షణసారము - లింగముగుంట రామన్నగారు' అని అ. శి. వ్రాఁత ప్రతి. 305, 307 కవిచింతామణిలోనివి.

[1]'నీషపతంజలి హలీష అవట' అను అ. శి. పాదమున గణభంగము.

[2]పర్కగా అక్తకము. (శా.)

[3]గాఁగ సంజ్ఞ (అ. శి. వ్రాఁతప్రతి, యతిభంగము).

[4]గావ్యమమర. (అ. శి. వ్రాఁత, పతి.)

సీ.-కుత్కీల కన్యక కుధరాజధరుఁడిచ్చెఁ
గుత్కీల మంజులకుంజ విహృతి
హిమభూమి భర్త కుక్షిషంబు గంగగ్రో
న్నలపువ్వు పన్నగోష్ణిష(1తల)కు
(నిర్జరాచార్య మనీషమించిన యామ
నీషి వాగ్వైఖరు లెన్ననేల)
హరిరాణి పదము సీమంతినీ నివహా సీ
మంత్ర రేఖాధార్య మణి విశేష

తే. మెద్దినరివచ్చు జాంబవద్ద్వీపమునకు
వివిధ వస్తుచయంబు లీద్వీపమందె
నాకపతి తమ్మునిం దనయాత్మఁదలఁచు
నరుల కబ్బును గొబ్బున నాకసుఖము 307

ముద్దరాజు రామభద్రయ్యగారు కవిలోకసంజీవనియందు. [1-55]

తే. స్వాంత వేదండ మార్తాండ శబ్దములకు
యతులు నుభయంబునగు బుధస్వాంతములకు
అతిసుఖావహుఁడెపుడు వేదండ వరదుఁ
డనఁగ హరిదైత్య తిమిర మార్తాండుఁడనఁగ 308

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము యతులు 1-24]

తే. అలకకంద్వాది గణమున కచ్చుహల్లు
యతులొనర్తురు సుకవి వేదండ రచిత
నిఖిల కృతులను జూచి మనీషివరులు
భంజితాసురసముదాయ! యాంజనేయ! 309

307 1అరవ (అ శ వ్రాఁతప్రతి)

శబ్దశాసనుఁడు ఆదిపర్వము [1]ఆశ్వాసగర్భము మత్తకోకిలలో ౪-వ పాదమున వేదండ శబ్దమునకు శకంధుయతి హల్లుకు ప్రయోగము లక్ష్యము [3 228]

మత్తకోకిల దండితాహితవీర! సూరినిధాన! దానవినోద! కో
దండపార్థ! పరాక్రమప్రియధామ! దిక్పరిపూరితా
ఖండ పాండుయశోనిధీ! పరగండభైరవ! వైరివే
దండ గండ విదారి ఘోరతరాసి భూరిభుజార్గళా! 310

సోమయాజి విరాటపర్వము స్వాంత శబ్దమునకు ఉదాహరణము - ఉత్పలము ౧-వ పాదమునను హల్లులకు శకంధుయతి ప్రయోగ లక్ష్యము [2-331]

ఉ స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధముగాఁగ శంకయా
వంతయులేక కీచకుఁడ హంకృతి ముంగలిగాఁగ మండపా
భ్యంతరసీమఁజొచ్చి తఱియంజని యారసి సెజ్జఁగాంచి య
త్యంతముదావహాంబగుడు నంతరయంబునఁ గేలుసాఁపఁగా 311

ఈ స్వాంత శబ్దమునకు శ్రీనాథుఁడు నైషధము గీతి ౧-వ పాదమున అచ్చునకు శకంధుయతి ప్రయోగము లక్ష్యము [2-82]

తే అధికరోషకషాయితస్వాంతుఁడైన
నరపతికి విన్నవింపకు నాయవస్థ
పైత్యదోషోచ్ఛ్రయంబునఁ బరుసనైన
జిహ్వకును బంచదారయుఁ జేఁదుగాదె. 312

మఱియు నీ స్వాంత శబ్దమునకే [1]షష్ఠంలో ఉత్పలము ౩-వ పాదమున అచ్చుకు శకంధుయతి ప్రయోగము లక్ష్యము

---

310. [1]ఆశ్వాసగర్భమున ఆశ్వాసాంతమని కవి భావము కానోపును

313 [1]శృంగారషష్ఠమని స. ల. సా సం. 2-262 దీనినే కవుల షష్ఠమని లాక్షణికులు వ్యవహరించిరి.

ఉ సంతత భక్తియుక్తి కొనసాఁగకయుండినచుండ నిమ్ము దై-
త్యాంతక పాదపద్మముల(యందు) నొకానొకయప్పుడే నిజ
స్వాంతము తద్గుణాభి[2]నుతుఁడై నరుఁడెప్పుడు గొలుకొల్పువాఁ
[3]డంతక తద్భటాకలననైనను జూడఁడు భూవరోత్తమా! 313

మఱియు నందే మత్తేభము, ౧-వ పాదమున శకంధుయతి ప్రయోగము 'స్వాంత' శబ్దమునకు అచ్చుకు లక్ష్యము

మ అని యీ విద్యగురుప్రపన్నుఁడు పృథు స్వాంతుండునౌ చిత్రకే
తు నృపాలాగ్రణికిచ్చి నారదమునీంద్రుం డంగిరోయుక్తుఁడై
చనియెఁ బంకజగర్భగేహమున కాసర్వంసహాభర్త్రదా
(నినుపాడించి) చరించెనేకహములఁ విద్యాధరా దక్షతఁ. 314

'మార్తాండ' శబ్దమునకు సోమయాజి ద్రోణపర్వము మత్తేభము ౧-వ పాదమున హల్లుకు శకంధుయతి ప్రయోగము లక్ష్యము [5-378]

మ ధరణీచక్రము దిద్దిరందిరిగె మార్తాండుండు కుంఠీభవ
త్కిరణుండయ్యె దిశావితానము వడంకె న్వి[1]న్న దల్చెన్మహీ
ధర సంతానముకోలి గ్రక్కదలె నుద్భ్రాంతంబులై యంబుధుల్
వొరలెం గట్టులమీఁదఁ [2]జేయిఁడుగుఁ మ్రోసె న్మహోగ్రంబుగఁ 315

మఱియు నీమార్తాండ శబ్దమునకే షష్ఠంలో గీతి ౪-వ పాదమున అచ్చుకు శకంధుయతి ప్రయోగము లక్ష్యము

తే వఱవదు భయంబు వారెంత వారలైన
నట్టివారలు మనకర్హమైనవారు

---

313 [2]రతుఁడై నరుఁడెవ్వఁడు (సు. ల సా. సం)
[3]డంతకుఁద్భటాలిఁగలనైనను (సు. ల సా. సం)

314 [1]నినుభావించి (ల శ వ్రాఁత ప్రతి)

315 [1]మిన్నదిర్చెఁ (సం శో భా)
[2]బిట్టపిడుగు (సం శో భా)

వారు నీరయంబునకుఁ గాపునచ్చువార
లనుచు బుద్ధిగఁజెప్పె మార్తాండ[1]సుతుఁడు 316

మఱియు వేదండ శబ్దమునకు సోమయాజి భీష్మపర్వము - ఉత్పలము ౪-వ పాదమున హల్లుకు శకంధుయతి ప్రయోగము లక్ష్యము [1-234]

ఉ పాండు నృపాలనందనులుపావని మున్నుగ నేచియిట్లు భీ
ష్మండు కడంకమై నడచుచోటికిఁ జక్కటిగాఁగఁ ద్రోచియొం
డొండకడంగి సేనతన యుబ్బునకుబ్బఁగ నన్యసైన్య వే
దండముఖాంగముల్ తృణవితానముగాఁగొని నిర్వికారులై 317

వ అన్నారు ఇవి శకంధుయతి లక్షణప్రయోగ లక్ష్యము(లు) ఇఁక నందు, 318

(30) యశవర్గద్వయయతి లక్షణము

తే యరలవశషసహల బిందులాదినిడక
యున్న యశవర్గయుతయతు లొప్పుఁగృతుల
యరలవలయందు శషసహాక్షరములందు
వాదిబిందుయుతములైమయతియుఁగృష్ణ! 319

శ్రీధరుఁడు —

క యశవర్గద్వయ యతికిఁ
విశదముగఁ దదక్షరముల వెలయఁగ వఱలొ
కుశలత లమరును సంపద
శశినొఁదలఁ దాల్చునతఁడు హరుఁడను మాడ్కిన్ 320

ఎఱ్ఱాప్రగడ అరణ్యపర్వము గీతి ౧-వ పాదమునకు యశవర్గద్వయ యతి ప్రయోగము లక్ష్యము,

తే *యతులతోఁగూడి యతులిత్రశమముతోడ
లలితమైపొల్చు నొకసరోవరమదెంత

---

316 [1]నిభుఁడు (అ ౭ వ్రాఁతప్రతి).

321. *ఈపద్యము నేఁటి ముద్రిత భారత ప్రతులందుఁ గానరాదు దీని తీరు నరయనిది యొక లక్షణగ్రంథములోనిదిగాఁ దోఁచుచున్నది.

రమణఁజూపుట విశ్రమస్థలమునందు
... ... 321

శబ్దశాసనుఁడు నన్నయభట్టు చంపకము ౨-వ పాదమున యశవర్గద్వయ యతి ప్రయోగము లక్ష్యము. [ఆది. 8-232]

చ. జలరుహనాభ రమ్యగిరి సానువనమ్ముల వేఁటలాడుచున్
[1]సలుపుద మీ నిదాఘ సమయమ్ముల నీవునునేను నెమ్మదిన్
(నలినరజస్సుగంధియమునాహ్రదతుంగతరంగసంగతా
నిలశిశిరస్థలాంతర వినిర్మితనిర్మల హర్మ్యరేఖలన్.) 322

వ. అన్నారు. ఇటువలెనే తెలియవలెను. ఇవి యశవర్గద్వయయతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 323

(31) చక్కటి యతి లక్షణము

తే. మునుల కభయంబులిడు పూర్వ పురుషుఁడనఁగ
మోక్షమీఁజాలు నీచతుర్భుజుఁడనంగ
మూఁడు మూర్తులు నీవండ్రు బుధులనంగ
మొనయుఁ జక్కటి యతు లతి స్ఫురణఁగృష్ణ! 324

[*సులక్షణసారము. ప. 101]

క. నిక్కంబుగ పుఫుబుభులకుఁ
జక్కటి వడి యయ్యె శృంగ సహితమకారం
బక్కమల జాది దివిజుల
మ్రొక్కులు గైకొను సమస్త భువనాధీశా. 325

---

322. [1]జలుపుదమీ నిదాఘ దివసంబుల నీవును నేను నున్నిష — ఇది సం. శో. భా. పాఠము. ఇది సమయతి పాఠమగును. ఇందు అ. శి. లోని యశవర్గద్వయయతి పాఠము కానరాదు. (చూ. పీఠిక).

325. *"అనంతవగారు" అని అ. శి. వ్రాఁతప్రతి పాఠము.

వసంతవిలాసము - కందము ౪-వ పాదమున చక్కటియతి ప్రయోగము లక్ష్యము.

క. అత్తఱి విటనాగరికుల
చిత్తముల వసంతకేళి చిగురొత్తంగా
మొత్తముగఁ గట్టి తెచ్చిరి
ముత్తెపు ఝల్లరులతోడి బుఱ్ఱట కొమ్ముల్. 326

వ. ఇవి చక్కటియతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నంత్య 327

(32) ఎక్కటి యతి లక్షణము

తే. మహిత మాయాచరిత్రుఁ డీ మాధవుండు
రక్కసులఁద్రుంచు యాదవరాజనంగ
లవణజలనిధి లోనుండు లంకనంగ
వఱలుఁజన నిట్టి లెక్కటివడుట కృష్ణ! 328

అనంతనగారు. [ఛందోదర్పణము. 1-118]

క. ధరనెక్కటి వళ్ళై తగు
ళరమఱవలు వానిలోఁ [1](జెలంగును) లాకున్
సరి ళాయన విశ్రమమే
ళ రమాధిప రెండునుం గలసి వర్తించున్. 329

సోమయాజి అనుశాసనికము మత్తేభము ౧-వ పాదమున మకారమున కున్ను ఈ మూఁడింటికిన్ని ఎక్కటియతి ప్రయోగము లక్ష్యము. [1-44]

మ. మనువంశంబునఁబుట్టి సర్వజనతా మందారమైనేల యె
ల్లను బాలించి జగత్త్రయీప్రణుత లీలంబొల్చె దుర్యోధనుం
డను రాజద్విపుఁడోపు నర్మదకుఁగామావేశమున్ జేసినన్
వనితారూపముదాల్చి పుచ్చెనతనిన్ వద్ధర్థ మూహింపఁగన్. 330

329. [1]దలంగక. (అ. ౯. వ్రాఁతప్రతి).

మఱియు మకారమునకుఁ బరతత్త్వరసాయనము చంపకము ౧-వ పాదమున ౨-వ చరణమున ౪-వ యడుగునను ఈ మూఁడంఘ్రులను మకార యెక్కటియతి ప్రయోగ లక్ష్యము

చ *ముదసలి గద్దియక్షరము ముక్షము వేల్పులలావు మేనిలో
మొదలి వెలుంగునెత్తి తుదమోవఁగుఁజేయుటచెర్చు జంత్ర మ
ధ్యుదిత తనూసరోజములనూనిన గాడ్పులయాటపట్టు సం
మదమలరారఁగా ప్రణవమంత్రము మాకుఁ బ్రసన్నమయ్యెడున్ 331

భీమనగారు కవిజనాశ్రయమను ఛందంబున కందము ౪-వ చరణమున రేఫకు ఎక్కటియతి ప్రయోగ లక్ష్యము [సంజ్ఞ ప 5]

క కడుఁ గవితా మహిమకుఁ దివి
[1]రెడుకవి కిచ్చదువు తెఱఁగెఱింగినఁగా కె
క్కడనుండి వచ్చు బెడఁగడ
రెడు కబ్బము సెప్ప నురు పరిజ్ఞానమిలన్ 332

వ అన్నాఁడు ఇవి యెక్కటియతి లక్షణ ప్రయోగ లక్ష్యములు ఇఁక నందు, 333

(౩౮) పోలిక యతి లక్షణము

తే పోలు దేవర లీదైవమునకు సరియె
పోలు పురములు వైకుంఠమునకు సమమె
భువిని మఱి విద్యలు కవిత్వమునకు సరియె
యనెడి పోలిక పోలికయతులు కృష్ణ! 334

---

331 *ఈ పద్యము నేఁటి ముద్రిత పరతత్త్వరసాయనమునఁ గానరాదు (1941 Madras University Publication)

332 [1]ఇందు 'ర - ఱ' యతిమైత్రి కానవచ్చుచున్నది. పాఠాంతరము మృగ్యము.

[*భీమన కవిజనాశ్రయము. సంజ్ఞ. ప. 73]

క. పోలుఁగ పుభుబుభులకు మూ
పోలికవడి శీలముల్లమున మోతురనఁగ
శీలమ్ము మలమ్మనఁగా
భూలోకంబమర లోకమున(కు) సమమనఁగ. 335

శబ్దశాసనుఁడు ఆదిపర్వము కందము ౪-వ పాదమున పోలికయతి ప్రయోగము లక్ష్యము. [2-38]

క. దారుణ కల్పాంత మరు
త్ప్రేరిత [1]హవ్యవహాశిఖల పెల్లిదియని బృం
దారక ముని బృందస్తుతి
బోరనఁగా నగ్నిసూక్తములతో నెగసెఁగ. 336

మఱియు నందే కందము ౨-వ పాదమున పోలికయతి ప్రయోగము లక్ష్యము. [ఆది. 5-58]

క. ఎట్టి విశిష్టకులంబునఁ
బుట్టిన సదసద్వివేకములు గలిగియు ముఁగ
గట్టిన కర్మఫలమ్ములు
నెట్టన చొప్పడకయుండ నేర్తురె మనుజుల్. 337

మఱియు నందే కందము ౪-వ పాదమున పోలికయతి ప్రయోగము లక్ష్యము. [శాంతిపర్వము. 4-3]

క. రాజోచిత ధర్మంబుల
[1]యోజవిశదభ భంగిఁజెప్పి తుజ్జ్వల విలస

---

335. *"అనంతనగారు" అని అ. శి. వ్రాఁతప్రతి.

336. [1]హావ్యవహా శిఖాకలాప మిదియే యని బృం. — అని అ. శి. వ్రాఁత ప్రతి. ఈ పాఠమును గ్రహించిన గణాధిక్యమగును.

338. [1]యోజనుదగు విశదభంగినుజ్జ్వల. (అ. శి. వ్రాఁతప్రతి).

త్తేజోధన నాకు సకల
భూజన వరమహిత ధర్మములు సెప్పు గృపణ. 338

[*కావ్యాలంకార చూడామణి] గీతి ४ పాదములను పోలికయతి ప్రయోగము లక్ష్యము. [7-46]

తే. పుడమి విశ్వవిభుని భుజమునకుఁ దొడవు
ఫుల్ల పద్మాలయ వితీర్ణమునకు కోటి
బుధులు విద్యావివేచనమునకు సాక్షి
భువనములు కీర్తికి నివాసములు దలంప. 339

వ. ఇవి పోలికయతి ప్రయోగము లక్ష్యములు. ఇఁక నందు, 340

(34) ఋవడి లక్షణము

తే. ఋత్వమును వట్రువల్ వడిరీకినిడిన
గృతమహాకవి మతముల ఋవడి యదియు
... ... వలయేలు ఋత్వమునకు
నిడినవడి ఋత్వ(యతి) యనునిదియె కృష్ణ! (?) 341

వ. మఱియును, 342

తే. ... ... వట్రువ లొండొంటి రీకి విరతి
గృతుల నిడఁజెల్లుఁ గవివ(రుల్) ఋవడి యనఁగ
మృతుల ధారాళియు మురారియే యనంగ (?)
ఋషనాథార్క నేత్రుఁడీ కృష్ణుఁడనఁగ. 343

అనంతనగారు [ఛందోదర్పణము. 1-87]

క. [1]వెలయంగ ఋకారము వ
ట్రిలు రీవిరమణము శౌరి ఋషులకు శశ్వ

---

339. *ఆంధ్రభాషాభూషణమని. అ. శి. వ్రాఁతప్రతి.

344. [1]విలసద్రికారమును వ, ట్రిల రీవిరమంబు (ఛం. ద.)

త్సలఖండనఁగ ఇ, ఈ లకు
దలపఁగ రీతోడి విరతి ²దలకొనదెందుఁ. 344

*వరాహపురాణము గీతిపాదమున ¹వట్రువకు రివడి ప్రయోగము లక్ష్యము.

గీ. పృథివి యిట్లను యజ్ఞమూర్తి స్తుతి ప్ర
కారమానతియిమ్ము భూదారవర్య
వినఁగవలెనన్న దేవుండు ఘనఘనా ఘ
నార్భటీ విస్ఫుటోక్తి నిట్లని వచించె. 345

అథర్వణాచార్యులు శార్దూలము ౨-వ పాదమున రివడి ప్రయోగము లక్ష్యము.

శా. తృష్ణాతంతు నిబద్ధబుద్ధులగు ¹రాధేయాదులన్మించి శ్రీ
కృష్ణంగేవల మర్త్యుఁగాఁ దలఁచి మర్దింపంగ నుత్సాహ వ
ర్ధిష్ణుండయ్యె ²భవత్తనూజుఁడటు ధాత్రీనాథ యూహింపుమా
యుష్ణీషంబునఁగట్ట వచ్చునె మదవ్యాఘ్రోగ్ర శుండాలముఁ. 346

[*మనుచరిత్రము సీస.] ౪-వ పాదమున ఋకారమునకు రివడి ప్రయోగము లక్ష్యము. [2-36]

సీ. (వదనప్రభూత ... ...)

---

²తలకొను నెందున్. (ల. శి. వ్రాఁత ప్రతి).

345. *ఈ పద్యము ముద్రిత వరాహపురాణమునఁ గానరాదు. ల. శి. వ్రాఁత ప్రతియందు దపపాఠములతో నసమగ్రముగనున్నది. తిరుపతి ప్రా. వ. సంస్థలో మానుమచ్ఛందస్సునను సాధుపాఠ ముపలబ్ధము.

¹వట్రువునకు (ల. శి. వ్రాఁత ప్రతి).

346. ¹రాధేయాదులున్వచ్చి (స. ల. సా. సం. 2-224) రాధేయాదులున్ గూడి (రం. ఛం. 3-294).

²సుయోధనుండకట. (స. ల. సా. సం ; రం. ఛం.)

347. *వారాహపురాణము. (ల. శి. వ్రాఁత ప్రతి)

ప్రతిఘటించు చిగుళ్లపై నెఱ్ఱఁబారిన
రీతి నున్నవి వీని మృదుపదములు. 347

ఉభయకవి లక్కాభట్లు శతపక్షిసంవాదము శార్దూలము ౨-వ పాదమున రివడి ప్రయోగము లక్ష్యము.

శా. సీవీబంధము వీడుమోవియదురుఁ నేత్రంబు లల్లాడు చఁ
గ్రీవల్ గానఁగవచ్చుఁ గ్రొమ్ముడి విరుల్ పృథ్వీస్థలిఁ జెందు స
ద్భావాగారములోను చెమ్మగొనుఁ జిత్తంబుత్తలంబొందు నా
నావిభ్రాంతులు పుట్టు నింతులకుఁ జెంతన్వింత వారుండినఁ. 348

వ. ఇవి రివడి లక్షణ ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 349

(35) సవర్ణప్రాసయతి లక్షణము

తే. చనఁగ వర్గాది వర్గ పంచకములందు
దొరసి వర్గ ద్వితీయ చతుర్థవర్ణ
విరతి నిర్బిందులెన్న సబిందులైన
ప్రాస మొనరింపఁ గృతుల భూభరణకృష్ణ! 350

వ. మఱియును, 351

తే. కవులు వర్గువులైదగు కచటతపలఁ
గూడియున్నట్టి తద్వర్గ ఘోష వర్ణ
యమళములు సవర్ణప్రాసయతికిఁ గృతుల
నిడుదు రొక్కొక్కచోట(ను నెలమిఁ) గృష్ణ! 352

వ. మఱియును, 353

తే. రఘుకులుఁడుద్రుంచె నాదశముఖుని నాఁగ
([1]స్వచ్ఛ) దైత్యారి పది లూవి (య)జ్ఝరియన
దృఢ మనోభీష్టములు భవత్ప్రథన చేత
సఫలమగు ([2]నందఱ)కు యమప్రభవ కృష్ణ! 354

354. [1]వచ్చె దైత్యారి. (అ. శి. వ్రాఁతప్రతి).
[2]సెనదఱ. (అ. శి. వ్రాఁతప్రతి).

తే. ఘోషవర్ణ ద్వితీయాప్తి కొమరు మిగుల
ప్రాసవడి గూర్పఁ రిపుజనప్రాణ హరణ
వైఖరిఁ జెలంగు నితని యమోఘ బాణ
సాధు వనఁగ నీతఁడు ప్రజానాథుఁ డనఁగ. 355

ఇందుకు సోమయాజి ప్రయోగము విరాటపర్వము మత్తేభము ౩-వ పాదమున తవర్గ ద్వితీయ చతుర్థ వర్ణములగు థకార ధకారములకు సవర్ణ ప్రాసయతి లక్ష్యము. [3-155]

మ. రథముల్ మంచివిగాఁగ నాలు గతిశీఘ్రవ్యాప్తి సత్త్వంబులున్
ప్రథితంబైన తురంగమోత్కరము సంగ్రామార్హ చాపంబుల
[1]శ్లథవర్మంబులు వీరికిమ్ము రణలీలాదక్షత న్మన్మనో
రథముల్ దీర్పఁగ [2]వీరలోపుదురు దోర్గర్వంబఖర్వంబుగన్. 356

మఱియు నందే కందము, ౩-వ పాదమున థ - ధ లకు సవర్ణ[ప్రాస] ప్రయోగము లక్ష్యము. [4-148]

క. *పృథయను పేరు మదంబకుఁ
బ్రథితంబై యునికిఁజేసి పార్థుఁడనైతిన్
వృథయనఁ బలుకుదునే యవి
తథ వచనుండైన ధర్మతనయు ననుజుఁడన్. 357

*ముద్దురాజు రామభద్రయ్యగారు కవిలోకసంజీవనియందు. [1-5]

తే. ప్రాసమొనరింప బిందు పూర్వకముగాఁగఁ
గలుగఁజెల్లు ధకార థకారములకు

356. [1]'శ్లత' పాఠము థ - ధ ప్రాసకు లక్ష్యము కాఁజాలదు. పొత్తపికవి దీనిని 'శ్లథ' గా గ్రహించుట ప్రమాదము.
[2]వీరలొప్పుదురు. (ఆ. శి. వ్రాఁతప్రతి).

357. *ఈ పద్యమునందలిది థకార సమప్రాసమగునేకాని థ - ధ ప్రాసము కాదు.

358. *'ముద్దరాజు' అనుటకు 'ముద్దురాజు' అనునది యిప్పట్టున వ్రాఁతప్రతి పాఠము.

సింధు మథన శిలోచ్చయ స్యందనునకు ధు
రంధర పదంబు మామక గ్రంథమనఁగ. 358

మఱియు (*ఎఱ్ఱాప్రెగ్గడ) ఉత్పలము ౩-వ పాదమున థకార సవర్ణప్రాస ప్రయోగము లక్ష్యము. [అరణ్య. 4_159]

ఉ. అంధక వృష్ణి భోజకుకురాన్వయ భూపతులెల్ల నీదెసన్
బాంధవ సౌహృదప్రణయ భవ్య విశేషములొప్పనీ మనో
గ్రంథి యడంగఁజేయ నెసకంబునఁ బూనినవారు లోభమో
హాంధులు ధార్తరాష్ట్రులు నయంబు మెయిన్ మనకుర్వియిత్తురే. 359

వ. రామభద్రయ్యగారు బిందుపూర్వకము చెల్లునన్నారు. అయినను సబిందు నిర్బిందువులకు సవర్ణప్రాస ప్రయోగములు చెల్లుటకు మహాకవి ప్రయోగములు లక్ష్యములు వ్రాసియున్నవి. ఇవి సవర్ణప్రాసయతి లక్షణ లక్ష్యములు. ఇఁక నందు 360

(౩౬) అలుక్సమాస యతి లక్షణము

తే. రహిని సప్తమికిని లుక్కురాక యొకట
మహిని సమసించిన నలుక్సమాసమయ్యె
సరవి యతిచెల్లు నయ్యలుక్స్థానమునకు
అచ్చుహల్లు(ల)కును గృతులందుఁ గృష్ణ! 361

ఇందుకు లక్ష్యము —

క. పాకారి వంద్యుఁడని కం
శేకాల సహాయుఁడని సురేశ్వరుఁ డనినన్
లోకులు వర్ణింతురు పా
కౌకృత కమలుఁడని (నిను) జనార్దన! కృష్ణా! 362

ఈ యలుక్సమాసయతి కుదాహరణ సూరపరాజు రాఘవపాండవీయము షష్ఠ్యంతములలో కందము, ౪-వ పాదమున అలుక్సమాసయతి లక్ష్యము. [పీఠిక. 41]

---

౩59. *శబ్దశాసనుఁడని అ. శి. వ్రాఁతప్రతి.

క లోకైక స్తుత్యునకు ని
[1]రా[2]కృతనతజన జను ర్వరామృత్యునకుఁ
ద్వైత్రికాల్య సత్యునకుఁ
[3]నౌ కృతగిరిరాడపత్యునకు నిత్యునకుఁ 363

వ ఇందె ఋకారప్రాసమున్ను ఈ రెండవ పాదమున ప్రాదియతిన్ని ఇఁక నందు, 364

(37) ఘఙ్ యతి లక్షణము

క తోఁచు 'లపివ్యక్తాయాం
వాచి' యనే ధాతువునను [1](వచ్చు) ఘఙంతం
బై చెలఁగిన యాలాపం
బౌచితి ఘఙ్ స్ఫూర్తి యతికి నంబుజనేత్రా! 365

ఇందుకు ప్రయోగము విష్ణుచిత్తీయము, ఉత్పలము 3-వ పాదమున ఘఙ్ యతి లక్ష్యము [ఆముక్తమాల్యద 6-95]

ఉ. గోపురకందరాళికడకు న్మశిపుష్కరిణీ కణార్ద్రి సం
తాపహరానిలంబుఁ [1]వితాన రణన్మణి కింకిణీ కలా
లాపముల న్సుఖంబడుగ నాఁటిఁజొచ్చి యకాండగాహనా
చాపల కృన్మరుద్గణముఁ జండుఁడదల్చెడుకోని వాకిటన్ 366

మూర్తి వసుచరిత్ర ఘఙ్ యతి ప్రయోగము గీతి 1-వ పాదమున లక్ష్యము

తే *అంచితంబైన కోకిలాలాపనంబు — అన్నాఁడు, 367

---

363 [1]ప్రాదియతి,
[2]ఋక్ప్రాసము
[3]అలుక్సమాసయతి

365 [1]వసువు (కా)

366 [1]పతాక. (వావిళ్ల ప్రతి)

367 *వసుచరిత్రలో నిది మృగ్యము.

వ. ఇవి ఘఞ్ యతి ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు, 368

(38) నఞ్ యతి లక్షణము

క. నసమాస నఞ్ సమాసము
లసమంబున (న)చ్చు హల్లులన్వడిఁ జెల్లున్
లసదుదర సరోరుహామధు
రసజలకేళీధురంధర మరాళహయా! 396

ఇందు నఞ్ సమాసయతికి సూరపరాజు రాఘవపాండవీయము మహాస్రగ్ధరావృత్తము ౪-వ పాదమున లక్ష్యము. [2-13]

మహాస్రగ్ధర. తలపి ట్లుత్సాహమొందం దనయజనపరిత్రాణమర్థించియక్కాం
దళితాపత్యానురక్తిన్ మహిపుననుగతిం దానురాఁబూనకుండన్,
వలనొప్ప [1]న్మార్చిస్వస్థానమునకుఁ జనియెన్ రామునాత్మేశుఁబ్రేమా
త్యలఘుశ్రేయస్సుమిత్రానవరతనయయోగాఢ్యుఁ దోడ్కొంచు
[2]వెంటన్. 370

వ. అన్నారు. ఇది నఞ్ యతి లక్షణము. ఇఁక నందు, 371

నసమాస యతి లక్షణము

విష్ణుచిత్తీయము, పురవర్ణనము, చంపకము ౪-వ పాదమున నసమాస యతి లక్ష్యము. [1-52]

చ. (మలఁచి పయోజ కోశములమాడ్కి నొనర్చిన పద్మరాగపుం
గలశపుబెట్టుడాల్పొమిడికంబులతో నపరంజియోడు బి
ల్లల నలవై జయంతముఁ జలంబునఁ గెల్వఁగ దంశితంబులై)
[1]నిలిచినయట్లమాడుగు లనేకములుండుఁ బురంబు లెన్నఁగన్. 372

---

370. [1]మాన్చి. (వావిళ్ల రా. పాం. ప్రతి).
[2]వేడ్కన్. (వావిళ్ల).

372. [1]నిలిచినయట్లు మాడువుల నేకము లుల్లసిలన్ బురంబునన్. (వావిళ్ల

వ. అన్నాఁడు. ఇది నసమాసయతి లక్షణము. ఈ యతులకున్ను మహాకవి
ప్రయోగ లక్షణ లక్ష్యములు వ్రాసియున్నవి. 373

తే. తెలిపినంతయు యతులన్ని తేర్చి యేర్చి
కూర్చి వ్రాసితినే నేర్చుకొలఁది నవియు
([1]సురుచిరంబుగఁ) గైకొని చూచి తీర్ప
వలయు నిది విన్నపము కవివర్యులార! 374

యతులు పుట్టుటకు *వార్తాకవి రఘురామయ్యగారు దీపికయందు —

శా॥ శ్రీదేవా స్వరసంధిభేదమొదవన్ రీ యెక్కటి న్పుట్టె కా
క్వాదేశ ప్రభునామముల్ ప్లుతము నిత్యాఖండ [1]భిన్నోభయ
ప్రాదుల్ వృద్ధి విభాగముల్ స్వరజముల్ మానుస్వరంబుల్ విక
ల్పాదుల్ సంయుతజాతి వర్గమహలాద్యా వొల్కి చక్కట్లనన్. (?) 375

వ. మంగళం మహత్ శ్రీశ్రీశ్రీశ్రీశ్రీం జేయున్. శుభమస్తు.
ఇఁక నందు, 376

ప్రాస లక్షణము

తే. *జరుగుఁ జరణాది విశ్రమస్థానమనఁగ
పరఁగు రెండవ వర్ణంబు ప్రాసమనఁగఁ
దనరు యతులన్ని పదములఁ జొనుప నిలుప
నమరుఁ బ్రాసంబు నాల్గు పాదములఁ గృష్ణ! 377

వ. అట్టి ప్రాసంబు లెట్టివనిన, 378

---

374. [1]సురుతరంబుగ. (శా)

375. *ఈ పద్యము వార్తాకవి లక్షణదీపికయందు కానరాదు. అందుకు మాఱుగ వేరొక సీసపద్యమున్నది (523) ఈ పద్యపాఠము సరిలేదు. సవరింప ననువుగాకున్నది.

[1]భిన్నోదయ. (ల. శి. వ్రాఁతప్రతి).

377. *ఈ యాశ్వాసాది 10-వ పద్యమే యించుక మార్పుతోఁ గూర్పఁబడినది.

క. ద్వాదశ విధములు షడ్విధ
భేదమ్ములు మఱియు రెండుఁ జెప్పఁగఁ దత్త
ద్భేదములు పూర్వ సత్కవి
వాదమ్ముల లక్ష్యములును వ్రాసెదఁగృష్ణా! 379

అట్టి ప్రాసనామధేయమ్ములు

[*అనంతనగారు. ఛందోదర్పణము. 1-35]

క. సమనామ ప్రాసము ప్రా
సమైత్రి ఋత్రిలును బ్రాదిసమలఘువు విక
ల్పము బిందువర్ధ బింద్వా
ఖ్య ముభయ సంయుక్త సంధిగత సంజ్ఞకముల్. 380

వ. అనఁగలుగు ప్రాసంబులు ద్వాదశవిధంబులయ్యె నందు మొదలి, 381

(1) సమనామప్రాస లక్షణము

క. *అరసున్నలు నెఱసున్నలు
నొరసిన వర్ణములు జడ్డయును బ్రాసములై
బెరసినచో సమవర్ణము
లరసి తగన్నిలుపవలయు నంబుధిశయనా! 382

అనంతనగారు, [ఛందోదర్పణము. 1-37]

క. [1]పరువడిఁ బ్రాసములు సమా
క్షర సంశోభితములయినఁ, జాలును మఱి త
త్స్వర వైసాదృశ్యంబులు
పరిహరణీయంబులందుఁ బంకజనాభా! 383

---

380. *వార్తాకవి రఘునాథయ్యగారు అని అ. శి. వ్రాఁతప్రతి.

382. *ఈ పద్యమునకును ఛందోదర్పణమునందలి పద్యమునకును (1-36) ఇంచుక భేదము కలదు.

383. '[1]పరిహారణీయములుగావు' అను అ. శి. వ్రాఁతప్రతి పాఠము అర్థ వ్యతిక్రమము.

లక్ష్యము. [ఛందోదర్పణము. 1-31]

ఆ. కుట్రిల కుంతలములు నిటలంబుపై వ్రాల
నోటలేక ధేనువాటమునకు
నడ్డె యశోదపట్టి గదలెఁ బొమ్మనినఁ బ్రా
సాది తేటపడును మోద మెసఁగ. 384

♦♦మఱియు కంకంటి [1]పాపరాజు ఉత్తరరామాయణము సప్తమాశ్వాసములో లవణాసురవధ అయిన వెనుక వాల్మీకులు శత్రుఘ్నుని స్తోత్రము చేసిన తావున కకారానుకు బిందుయతి ప్రయోగము. [7-159]

♦♦ఉ. ఇంకొక నాఁటికిన్ లవణుఁడీల్గునె లోకులబాధ దీఱునే,
శంక దొరంగి వీని నవిఁ జంపెడి శూరుఁడు భూమిఁబుట్టునే,
యంకిలి లేకయుండుదురె యంచుఁ దలంపుదు మాతలంపునీ
వంక ఫలించె నేఁడు బుధవత్సల! నిన్ను నుతింప శక్యమే. 385

♦♦మఱియు [శంబు]కాఖ్యుని వధచేసిన తావున పకార లకారమునకు ఉత్పల ౪ పాదముల లక్ష్యము. [ఉత్తరరామాయణ. 7-213]

♦♦ఉ. విప్లవముల్ హరించి పృథివీభర మీవుభరింప శోక పా
రిప్లవతా వికారములు రీణములయ్యె భవత్కృపాణధా
రాప్లవపూతుఁడై వృషలుఁ డంగముతో దివికేఁగెడిన్ సురా
నుప్లవవృత్తి వాఁడదె కనుంగొనుమయ్య దశాననాంతకా. 386

♦♦మఱియు నందె ఖ - ఖ లక్ష్యము. [ఉత్తరరామాయణము. 7-216]

♦♦చ. శిఖికడుఁ జల్లనైన నుడుశేఖరుఁ డుష్ణగుణంబుఁ బొందినన్
[1]నిఖిల శరణ్య! మీరనెడు నిశ్చయవాక్కుల బొంకుసెందునే

385. [1]పాపిరాజు (శా).

387. [1]నఖిల (ల. శి. వ్రాఁతప్రతి).

స్వఖరకరాసి శంబుకునిఁ జంపినయప్పుడె ప్రాణవంతుఁడై
సుఖముననున్నవాఁడు ద్విజసూనుఁడు సూనుఁడుగాక [2]భూవరా! 387

వ. ఇది సమనామప్రాస లక్షణము. ఇఁక నందు, 388

(2) ప్రాసమైత్రిప్రాస లక్షణము

[అనంతుఁడు. ఛందోదర్పణము. 1-40]

తే. లళలు రెండును నొండొంటఁ గలసివచ్చు
[1]నమరు [ఋఱయుతాయుతము లన్యోన్యముగను]
బిందు పూర్వమై తమలోనఁ బొందు బమలు
ప్రాసమైత్రికి నిది స్వరూపంబు కృతుల. 389

ఈ పద్య(ము) క్రమంబుగా ల - ళ, బ - మ, [1]ఋ - ఱ యుతము ౩ కి,
గీతి మూఁడవ పాదమున లక్ష్యము [ఛందోదర్పణము. 1-41]

ఆ. [1]నీలవర్ణు గర్భగోళంబు నందు లో
కంబు లెల్లనుండు నెమ్మితోడ
శ్రీకి నొడయఁడుజ్జ్వలాకృతి యితఁడన్నఁ
బ్రాసమైత్రి యిట్లు పరఁగుఁ గృతుల. 390

మఱియును. [ఛందోదర్పణము. 1-42]

తే. తగ ఋకారాన్వితంబు ద్విత్వంబు గాఁగఁ
బరఁగు నచ్చపు జడ్డతోఁ బ్రాసమైత్రి

---

387. [2]వేడుకన్. (ల. శి. వ్రాఁతప్రతి).

389. [1]నమరు నన్యోన్యమును ఋ యు తా యుతములు (ముద్రిత. ఛం. ద.)
[2]నమరు నన్యోన్యముగను ఋ ఱ యుతములు. (ల. శి. వ్రాఁతప్రతి. ఇందు అక్షరలోపము, యతి భంగము).

390. ఈ పద్యమున 3వ. పాదమున ఋ యు తా యు త ప్రాసకు లక్ష్యమున్నది. గాని ఋ - ఱ యుతమునకు లేదు.

యక్కృపానిధి హరిఁగని మ్రొక్కి కరనఁగ
సంభృతాశ్రితుఁ డతిశయోజ్జృంభుఁడనఁగ. 391

సోమయాజి (భీష్మపర్వము 2-246) కందము ౩-వ పాదమున బ - వ
యీ రెండు వర్ణములకు ప్రాసమైత్రి ప్రాసప్రయోగము లక్ష్యము.

క. అమ్ముల నేనుఁగు కొమ్ముల
నమ్మత్తగజంబు నొంప నఱిముఱి మన పై
న్యం బెల్ల జడియఁబఱచె భ
యమ్మున మొనవిఱిగె దిక్కులద్రువ నొరులుమ౯. 392

మఱియు ఋకారాన్వితప్రాసమునకు సోమయాజి ఉద్యోగపర్వము కందా
నను లక్ష్యము. [3-351]

క. ఈకృష్ణుని సారథ్యము
నాకృష్ణుని గాండివంబునై తోఁచక ము
[1]న్నీకొలఁదిం జక్కంబడి
యీకురువంశంబు గావు మిభపురనాథా! 393

మఱియు సావర్ణ్యప్రాసము

"ఋ ౦ వర్ణయో ర్మిథ స్సావర్ణ్యం వాచ్యమ్" అనే శబ్దసూత్రము చేతను
ఋకారసంయుక్తప్రాసము వలెనే ౦కార సంయుక్తప్రాసము గలుగుటకు
సూరపరాజు రాఘవపాండవీయము ప్రథమాశ్వాసము శార్దూలవృత్తము
౨-వ పాదమున లక్ష్యము. [పీఠిక. 3]

శా. లోకత్రాణరతిం దదాదిమ మహీలోకప్రవేశోత్క భా
షాక్లప్త ప్రథమ ద్వితీయపదగుంజన్మంజు మంజీర గ
ల్జాకల్పామల రామ భారతకథా సర్గంబుల౯ మించు వా
ల్మీకి వ్యాసులఁ గొల్చెదం దదుభయశ్లేషార్థ సంసిద్ధిక౯. 394

393. [1]న్నీ కొలఁదిఁ జక్కఁబడి నీ, పిఱరు, (సంశో. భా.)

ఇఁక నందు (3) ఋప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-43]

క. ఆరయ స్వరగణమయ్యు ఋ
కారము ఋప్రాస మనఁగఁ గదియును రేఫన్
జేరి తనయురముఁ దన్నిన
యాఋషిపాదంబుఁబిసికె నచ్యుతుఁ డనఁగన్. 395

మఱియును, [ఛందోదర్పణము. 1-44]

తే. తెల్లమిగ ఋకారము యణాదేశవశత
రేఫ యగుటఁ బ్రాసంబయ్యె రేఫకిట్టు
లిదియె పరవర్ణయుతమయ్యెనేని ప్రాస
మైత్రియగుఁగాని రేఫసంబంధిగాదు. 396

శబ్దశాసనుఁడు ఆరణ్యపర్వము కందము ౧-వ పాదమునను ప్రయోగము లక్ష్యము. [3-104]

క. ఆ ఋషికుమారు కట్టిన
చీరలు మృదులములు నవ్యచిత్రములు మనో
హరములు నతని పృథుకటి
భారంబున నొక్క కనక పటమున్ వ్రాలున్. 397

లక్షణము

తే. తగు ఋకారాంత శబ్దముల్ ద్వంద్వమైన
యపుడు మీఁదటి ఋత్వంబు లణఁగి రేఫ
లగును దద్వర్ణమిత్రంబులగు మహేంద్ర
ధాత్ర శంకరనుత పద్మనేత్ర కృష్ణ! 398

శబ్దశాసనుఁడు ఆదిపర్వము, ఉత్పల ౪-వ పాదమున ద్వంద్వసమాసం బగుట ఋకారాంతము రేఫయగుటకు ప్రయోగము లక్ష్యము. [2-175]

ఉ. క్షత్రియ వంశ్యులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియ వైశ్య శూద్రులనఁగాఁ దగు నాలుగు జాతులన్ సుచా
రిత్రము దప్పకుండఁగఁ బరీక్షితుగాచినయట్లు రామ మాం
[1]ధాత్ర రఘుక్షితీశులు ముదంబునఁగాచిరె యే యుగంబునన్. 399

వ. ఇవి ఋకారప్రాస లక్షణ లక్ష్యప్రయోగములు. ఇఁక నందు, 400

(4) త్రికారప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-45]

తే. సంఖ్యఁ బలుకు త్రికారంబుఁ జనుఁ దకార
సదృశమై త్రికారప్రాస సంజ్ఞ గలిగి
ఆత్రివిక్రముఁ డభయప్రదాత యనఁగ
వాక్త్రిపథగోజ్జ్వలులు విష్ణుభక్తు లనఁగ. 401

మఱియును [ఛందోదర్పణము. 1-47]

తే. ఇ ఉ ఋ ఌ ల కచ్చు పరమయ్యెనేని సంధి
యవర లాదేశమగునట్టి యవరలకును
నడరి ఇ ఉ ఋ ఌ లాదేశమయ్యెనేని
అదిగృతుల సంప్రసారణ మండ్రు బుధులు. 402

మఱియును [ఛందోదర్పణము. 1-46]

తే. ఈత్రికారంబునకుఁ దీయ యొసఁగఁ గ్రింద
రేఫ సంప్రసారణమున ఋత్వముగఁ దృ
[1]తీయ యగు నీ త్రికారశక్తికిని జూడ
నాత్రికారంబునకుఁ బ్రాసమైత్రి నిచట. 403

---

399. [1] మాంధాతృ. (ల. శి. వ్రాఁతప్రతి.) ఇట లక్షణ ప్రకారము ఋత్వము రేఫ కావలయును. కాన ‘ధాతృ’ అను పాఠము సరికాదు.

403. [1] తీయయగు నీ త్రికారమర్థించి చూడ, నాతకారంబునకుఁ బ్రాసమయ్యె వచట. (ముద్రిత. ఛం. ద.)

ఇఁక నందు, (5) ప్రాదిప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-48]

తే. ప్రాదియై యనశబ్దంబు ప్రాణమగుటఁ
బరఁగు ణన లకు వేర్వేఱఁ బ్రాసమగుట
క్షోణిధరుఁ డెత్తె నేనుఁగుప్రాణమనఁగ
దానవారాతి ప్రేతలప్రాణ మనఁగ. 404

మఱియును [కాశీఖండము. 5-296]

క. ప్రాణాపాన వ్యానో
దానసమానములు దృప్తి దలకొనఁ జేయం
గా నోఁపెడునది యన్నమ
ప్రాణంబన నన్నమనఁగఁ బర్యాయంబుల్. 405

రామభద్రయగారు [కవిజనసంజీవని. 1-49]

క. చను ణత్వ విధాయక సూ
త్రనిమిత్తాగత ణకారరాజి నకారం
బునకుఁ బ్రాసముగా నిడఁ
బ్రణుతి యొనర్చెద మురారి పదముల కనఁగన్. 406

'ణ - న' లకు ప్రాసము *త్రికవుల షష్ఠము కందము ౪-వ పాదమున లక్ష్యము.

క. అనుటయుఁ గృష్ణద్వైపా
యనతనయుం డిట్టులనియె నవహితమతియై
వినుమతి గుహ్యము నారా
యణ కవచము భక్తవాంఛితార్థప్రదమున్. 407

---

407. *శృంగార షష్ఠమని క. జ. సం. (1-51), అప్ప. (3-338).

*మదనసేనము కందము ౨-వ పాదము ప్రాదిప్రాస ప్రయోగము లక్ష్యము.

క. పోనుద్యోగముఁ జేసిన
ప్రాణంబా యింక నీకుఁ బాథేయంబీ
మానిని మందస్మిత మధు
రానన చంద్రికలు గ్రోలి యరుగుము పిదపన్. 408

వ. ఇవి ప్రాసలక్షణ ప్రయోగ లక్ష్యములు. 409

లఘువుల మీఁద అర్ధబిందుప్రాస ప్రయోగము. ద్రోణపర్వము మత్తేభము ౪-వ పాదమున లక్ష్యము. [5-114]

మ. కడకన్నెఱ్ఱని చెల్వుదాల్ప నరుఁ డుగ్రస్ఫూర్తి విల్ద్రుంచి యె
క్కుడు కోపంబున సూతు మస్తకముతోఁగూడన్ దురంగంబులన్
కడిఖండంబులుచేసి యారథికుపై గాఁడంగఁ బెక్కమ్ములే
[1]యుఁడు నప్లేపటిపాటి యెక్కెఁ గృపుతే రుర్వీశ నిర్లజ్జుఁడై. 410

మఱియు నందుకె వాదాహము కందము ౪-వ పాదాన లక్ష్యము. [8-65]

క. మృగుఁడన్ ధాత్రీపతి మృగ
మృగయార్థము వాహినీ సమేతుండై పో

408\. *ఈపద్యము 'మదనసేనము' నందలిదని అప్ప. (3-337). స. ల. సా. సం. (2-64) పేర్కొన, రం. ఛం. లో, నిది 'పరాంతము అప్పన్న బృందావసంభవము' లోనిదిగ ఉదాహృతము. (3-37).

410\. [1]ఇందు నాలుగవ పాదము అర్ధ బిందు ప్రాసమునకు లక్ష్యముగ నొసఁగఁబడెను. అందలి "ఏయుఁడు" నను నానంతర్యార్థక 'డు' ప్రత్యయము సబిందుకముగ పొత్తపికవి భావించెఁగానోపును. ఆనంతర్యార్థక "డున్" ప్రత్యయము సబిందుకముగ ప్రాచీన వ్యాకర్తలు ప్రదర్శింపలేదు. కాని వైకృత చంద్రికలో దీని కాకరము లభించు చున్నది. (చూ. పీఠిక)

యి గహన భాగంబునఁ జెం
పై [1]గవయ శార్దూల సింహ భేరుండములఁ — అన్నారు 411

ఇఁక (6) వికల్పప్రాస లక్షణము

[ఛందోదర్పణము 1-50]

తే సానునాసికలౌ వర్గహల్లులకుఁ దృ
తీయలగు వికల్పప్రాసమై యెలర్చు
బ్రాఙ్నగంబుపై రవి దోఁచె నగ్నివోలె
ప్రాఙ్ముఖుండయి వినుతించె వాగ్మియనఁగ 412

*క్షేమేంద్రుఁడు కందము ౩-వ పాదమున వికల్పప్రాస లక్ష్యము

క పద్మాసమానయగు మన
పద్మావతిఁ జూచి ధరణిపాలసుతుండు
ద్యన్మోదంబునఁ దనముఖ
పద్మము నలరించె ననుచుఁ బరిజను లలరన్ 413

వ ఇది వికల్పప్రాస లక్షణము 414

ఇఁక నందు (7) సమలఘుప్రాస లక్షణము

[ఛందోదర్పణము 1-49]

తే ఓలిరేఫతోఁగూడియు నూఁదఁబడక
తేలి తెనుఁగులఁ దమయట్టి వ్రాలతోన

411 [1]ఇందు నాలుగవ పాదమున, 'చంపెగవయ' అనుచోట అర్ధబిందు వుండుట కవకాశము లేదు ఈ పాఠమే ముద్రిత వరాహపురాణము నందును గలదు అట్లైని యీయది లక్ష్యము కాఁజాలదు దీనిని "చెంపెఁగవియు (= చంపెన్ + కవియు) అని సవరించుట లక్ష్యానుగుణము.

413. *దీనిని 'అనంతచ్ఛందము' లోనిదిగ రం ఛం (3-110) ఉదాహరించెను, కాని యిది అనంతచ్ఛందమునఁ గనఁబడదు

సమలఘుప్రాసమగు జెక్కలమరఁబట్టి
విద్రిచె నసురఁ గృష్ణుఁడు విక్కలద్రువ నవఁగ. 415

(8) బిందుప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-51]

తే. పేర్చి పొల్లనకారంబు బిందు వగుచు
మీఁదనున్న ధకారంబునూఁది ప్రాస
బంధ మగుఁ గృష్ణుఁడుదయించినంధరిత్రి
యంతయును నిరుపద్రవంబయ్యె ననఁగ. 416

ముద్దరాజు రామభద్రయ్యగారు [కవిజనసంజీవని. 1-32]

తే. అమరఁ గృతులందు నాంతపదములమీఁద
క చ ట త ప వర్గవర్ణముల్ గలయఁ బలుక
పిఱుఁదనున్న నకారంబు బిందువగుచు
కచటతప లెవ్వియైనను గ జ డ ద బ లు. 417

కచటతప వర్గువులకు మఱియు నంచే లక్ష్యము. [కవిజనసంజీవని. 1-33]

తే. అంగజగురుండు కరుణఁగాచెంగజంబు
కంజదళలోచనుండుప్రోచుం జగంబు
అండజహయుండు దనుజశక్తిం డిగించు
నన ప్రయోగింపఁదగుఁ గాళియాహిదమన. 418

మఱియును [కవిజనసంజీవని. 1-34]

తే. నందనందనుఁ డారగించెందవంబు
నంబుజాక్షుండు మదమడంచెం బలీంద్రు
తమ్మియిమ్మగు కొమ్మ దాల్చు [1]మ్మురారి
యనఁగ వర్తిల్లు నంబుదశ్యామ! రామ! 419

---

419. [1]ఇందలి లక్షణప్రకారము "దాల్చుంమురారి" అని పొల్లునకారమునకు బిందుపూఙ ముండవలెను.

నాచనసోముఁడు చకారంబు జకారమైనందుకు కందము ౪వ. పాదాదులను బిందుప్రాసప్రయోగము లక్ష్యము. [ఉత్తర హరివంశము 1-75].

క. అంజెదవుగాక ననుఁ జెం
తంజేరఁగనీక యెంత తడిసిన మిరియా
లుంజొన్నల సరిపోవే
లంజెతనములందుఁ గొమరెలన్ గెలువ[1]వశే. 420

ఆంధ్రకవితాపితామహుఁడు ఆముక్తమాల్యద చకారము జకారమై ప్రాస న్నిలుచుటకు ఉత్పలము [4-వ పాదాన] నకారము బిందువై నందుకు 3 పాదాల ప్రయోగము లక్ష్యము [2-28]

ఉ. అంజనమాన వాయుగణమంతయు ఖంజతఁ జిక్కి నజ్జవో
ష్మంజనియించు చిక్కని సమానపువాయువులో నొకండుగ
ల్మంజనియించు దుర్యశము మేల్కని లేహనవేళ వాజు లూ
ర్పం జెడుమాణిబంధముకురంబుల కాళిమ పేరఁ గార్కొనన్. 421

మఱియు నకారము బిందువై నిలిచినందుకు శబ్దశాసనుఁడు ఆదిపర్వము లయగ్రాహి ౧-వ పాదమున రెండవ ప్రాసము ప్రయోగము లక్ష్యము. [5-138]

లగ్రాహి. కమ్మని లతాంతములకు [1]మ్మొనసివచ్చు మధు
పమ్ముల సుగీతనినదమ్ము లెసఁగఁ జూ
తమ్ముల లసత్కిసలయమ్ముల సుగంధి కుసు
మమ్ములను నానుచుముదమ్మొనర వాచా

420. గెలువ నోకో. (అ. శి. వ్రాఁతప్రతి.)

422. [1] ఇందు లక్షణప్రకారము 'లకుం బొనసి' అని బిందురూప ముండ వలెను.

లమ్మలగు కోకిలకులమ్మలును భాసుర [1]ర
వంబుగను [2]వీచెననిళంబు సుమనో భా
రంబున నశోక నికరమ్ములును టంపక చ
యంబులును గింశుకవనమ్ములును నొప్పెఁ. 422

వ. ఇదియే బమలకు ప్రాసమైత్రిప్రాస లక్ష్యము. ఇవి బిందుప్రాస ప్రయోగ లక్షణ లక్ష్యములు. ఇఁక నందు, 423

(9) అర్ధబిందు ప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-52]

తే. సార్ధబిందువై తేలినయట్టి పటల
కరయఁ బ్రాసంబు నిర్బిందువైనఁ జెలు
వీఁపు మూఁపులు మఱి తలమోపులయ్యె
మాట లేఁటికి ధాత్రి తా మేఁట్రి కనఁగ. 424

మఱియును [కవిజనసంజీవని. 1-9]

తే. అర్ధబిందువు నిర్బిందువగు పదముల
ప్రాసములు దీర్ఘములమీఁదఁ బలుకఁజెల్లు
మ్రోఁడు మూర్తులు నేకమై కూడె ననఁగ
నోఁకు మూఁకల నణఁచె నిక్ష్వాకుఁడనఁగ. 425

మఱియుఁ గుఱుచలమీఁద సున్నలకు, [ఛందోదర్పణము. 1-34]

ఆ. కుఱుచమీఁది సున్న మఱి తేలవాయఁ బ్రా
సద్వయాపె నిట్లు జరుగు నచ్యు

---

422. [1]రవంబు - అనిళంబు - భారంబు - చయంబు అను శబ్దములందు ద్వితీయ మకార రూపములే - రవమ్ము ఇత్యాదిగా - ముద్రిత భారత ప్రతులం దెల్లఁ జూపట్టుచున్నవి. అట్టిచో 'బ - మ' ప్రాస ప్రసక్తి యనవసరము.

[2]విచ్చెం. (సంశో. భా.)

తుఁడు సమస్త వల్లభుఁడు నాఁగ నయ్యచ్యు
తుండు సకలవల్లభుం డనంగ. 426

మఱియును [ఛందోదర్పణము. 1-39]

తే. ఆయుపేంద్రుని బొడఁగాంచుటే యుపాయ
మనెడి దీర్ఘాదు లచట [1]హ్రస్వాదు లయిన
అయ్యుపేంద్రుని బొడఁగాంచు టెయ్యుపాయ
మన సమప్రాసమగు నూఁదఁజనదు రహాల. 427

అరసున్నలు, నెఱసున్నలు, జడ్డలు, అర్ధబిందు నిర్బిందులకు గీతి ౪ గు చరణములను ప్రయోగము లక్ష్యము, అనంతనగారు. [ఛందోదర్ప ణము. 1-38]

ఆ. వీఁ డుపేంద్రుఁ డల్లవాఁడె ప్రలంబారి
కొండయెత్తె నితఁ డతండు ద్రవ్వె
నడ్డగెడవు పడఁగ దొడ్డరా జేలెడి
వీఁడనంగఁ బ్రాస మీఁడు వచ్చు. 428

శబ్దశాసనుండు ఆదిపర్వము కందము ౨-వ పాదమున అర్ధబిందు నిర్బిందు వులకు ప్రయోగము లక్ష్యము. [2-44]

క. ఆ పన్నగముఖ్యులఁ దన
వీఁపునఁబెట్టుకొని పఱచి విపినములు మహా
ద్వీపములు గిరులు సకల ది
శాపతిపురములును జూపెఁ జని వారలకుఁ. 429

మఱియు నందే కందము ౪-వ పాదమున అర్ధబిందు నిర్బిందువులకు ప్రయోగము లక్ష్యము. [ఆది. 8-200]

క. [1]వీఁకఁ బఱతెంచి నలుగడఁ
దాఁకినఁ గడు నలిగి ఘోరతరశరహతి న

427. [1]ప్రాసాదులైన. (అ. శే, వ్రాఁతప్రతి).

430. [1]వీంకఁ బఱతెంచి ... ... దాంకిన. (అ. శే. వ్రాఁతప్రతి).

[2]మ్మ్రోఁకలు విరియఁగ నర్జునుఁ
డాకరముగ నేసె నుగ్రుఁడై రణభూమిన్. 430

వ. ఇవి అర్ధబిందు నిర్బిందు ప్రాసప్రయోగ లక్షణ లక్ష్యములు. ఇఁక నందు, 431

(10) ఉభయప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-53]

క. చూడఁగ లకార రేఫలఁ
గూడియు వేర్వేఱఁదా నకుంఠిత గతితోఁ
దోడన యుభయప్రాసము
[1]జాడఁబడును సంయుత ప్రసంగతిఁ గృష్ణా! 432

లక్ష్యము. [ఛందోదర్పణము. 1-54]

ఆ. పాఁడి మరగి బ్రతుకువాం డ్రిల వ్రేతలు
వాం డ్ర వెన్నలేల తండ్రి [1]నీకు
వీండ్ర కొలకు నోరుల యిండ్లకుఁబోకు కృ
ష్ణుండ నీకు బ్రాఁతె పండ్లు లిచట. 433

మఱియు నొక ప్రకారము, [ఛందోదర్పణము. 1-55]

తే. రలయు లాయుత ప్రాసమార్గము దలంప
వాండ్ల లేఁజూపుమోములఁ దీండ్ర లమరె

---

430. [2]'మూకలు' అని 3-పాదమున నిర్బిందుకముగా అ. శి. వ్రాఁతప్రతిలో నున్నది. దీనికిచ్చిన నిర్దేశ వచనములో 4-పాదమున నిర్బిందువని సూచితము. కాన 'మూఁక'లో అరసున్న యుండవలెను.

432. [1]'జాడఁబడును' అనునది అ. శి. వ్రాఁతప్రతి. ఈ పాఠమును గ్రహించిన యతిభంగ మగును.

433. [1]యనఁటి, పండు కొలకు వింతయిండ్లకు. (ఛం. ద.)

వనుచు రెండును గూర్చిన ననువు దప్పు
నంద్రు నిఖిలార్థ విదులైన దండికవులు. 434

వ. ఇది ఉభయప్రాస లక్షణము. ఇంక నందు, 435

(11) సంయుక్తప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-56]

ఆ. పాదునూరు(బ్రోలు బహువచనమ్ములై
([1]పరగు)చుండ నూదబలికినపుడ
తేల బలికినపుడు దీపించు సంయుత
ప్రాస మిరు దెఱగుల బద్మనాభ! 436

లక్ష్యము [ఛందోదర్పణము. 1-57]

ఆ. పొల్లు మనుజులెక్క నూళ్లుగా [1]దొణగిన
నూళ్లు మిగుల బలసి ప్రోళ్లుగాగ
[2]భాగ్యవంతులేలు పాళలు నూళలు
ప్రోళులయ్యె బ్రాతె కూళులిచట. 437

మఱియు [ఛందోదర్పణము. 1-58]

ఆ. [1]తెనుగునందులేదు మును క్రిందసుడి, గ్రుచ్చె
గ్రుమ్మెననగ [2]గ్రారకొమ్ము గాని
ప్రాసమైత్రి చొరదు, దాసంయుతప్రాస
మగును రేఫయుతము ననుసరించి. 438

---

436. [1]పలుకు (అ. శి. వ్రాతప్రతి).

437. [1]దొడగెన. (ఛం. ద.)

[2]భాగ్యవంతుడేలు. (ఛం. ద.)

438. [1]తెలుగునందు లేదు అవి. (ఛం. ద.)

[2]రేఫ కొమ్ముగాని (ఛం. ద.)

లక్ష్యము [ఛందోదర్పణము. 1-59]

క. ఈక్రిందటి రేఫలు సమ
మ్మై క్రాలుచుఁ దేలిప్రాసమగు సంయుక్తం
[1]బ్రాక్రూర నక్రభయమున
వాక్రువ్వదె గజము భక్తవత్సలు ననఁగన్. 439

వ. ఇది సంయుక్తప్రాస లక్షణము. ఇఁక నందు, 440

(12) సంధిగతప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-60, 61]

క. ధ్రువముగ సంధి జనిత రూ
పవిశేషప్రాసమగుచుఁ బరఁగు పకారం
బవిరళ వకారమగు, న
య్యవదాలవ పాలెఱుంగ ననఁగ ముకుందా! 441

వ. అది యెట్లంటేని, 442

[ఛందోదర్పణము. 1-62]

క. ప్రథమాంత విభక్తులపైఁ
గధితములగు కచటతపలు గసడదవలగున్
పృథివి నవి గ జ డ ద బ లగుఁ
బ్రథమపు సున్న లగు నాంతపదముల మీఁదన్. 443

లక్ష్యము [ఛందోదర్పణము. 1-63]

తే. వాఁడు గనువాఁడు సేకొనువాఁడు డెక్కు-
లాడువాఁడు [1]దపోనిధి వాఁడు వెద్ద

---

439. [1]బ్రైక్రూర నక్రభయమున, వాక్రువ్వఁడె గజము భక్తవత్సలుఁడనఁగన్. (అ. శి. వ్రాఁతప్రతి).

444. [1]వాఁడు + తపోనిధి = వాఁడు దపోనిధి – ఇందు సంధియందుఁ దెలుఁగు పిఁదిది సాంస్కృతిక తకారమునకు దకారాదేశము.

చిక్కెఁ గరిమ్రొక్కెఁ జెలివాక్కుఁ దక్కువెట్టె
శౌరిఁ దలఁచె[2]నిఁక లిబిచె నాసంధు లిట్లు. 444

వ. ఇది సంధిగతప్రాస లక్షణము. ఇవి ద్వాదశవిధప్రాసలక్షణ ప్రయోగ లక్ష్యములు. ఇఁక నందు శబ్దాలంకారములంగల షడ్విధప్రాసవిశేషమ్ము లెట్టివనిన, 445

[శబ్దాలంకార ప్రాసములు]

[ఛందోదర్పణము. 1-70]

క. అమరఁగ దుష్కరమును ద్వం
ద్వము త్రి[1]చతుష్ప్రాసములును దగనంత్యప్రా
సమును ననుప్రాసము ననఁ
గ్రమమున షడ్విధములయ్యెఁ గంసారాతీ! 446

ఈషడ్విధములందు మొదటి (1) దుష్కరప్రాస లక్షణము
[ఛందోదర్పణము. 1-71]

క. దోఃకీలిత మణికటక, యు
రఃకేళి రమాభిరామ, రంజితసుజనాం
తఃకరణ, ఖండితారి శి
రఃకందుక యనిన దుష్కరప్రాస మగుఁ. 447

మఱియును [కవిజనాశ్రయము. సంజ్ఞ. 80]

క. స్వఃకాంతాసమయోషిదు
రఃకృతరతి చిహ్నదుష్కర ప్రాసంబా
విఃకృతముగ నిట్లు సుపు
త్రః కులదీపక యనంగఁదగును మహాత్మా! 448

---

444. [2]నింబిలిచె - అని ఛం. ద. పాఠాంతరము.

446. [1]చతుఃప్రాస. (అ. శి. వ్రాఁతప్రతి).

అందు (2) ద్వంద్వప్రాస లక్షణము

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 82]

క. దోసంబులేక వస్తు వి
వాసం బై వెలయఁ జెప్పవలయును ద్వంద్వ
ప్రాసంబు చిత్రాక్షర వి
న్యాసంబుగఁ గృతుల దేవ! నయతత్త్వనిధీ! 449

[ఛందోదర్పణము. 1-72]

క. కంజనయన భవభీతి వి
భంజన శుకశౌనకాది బహుముని చేతో
రంజన ద్వంద్వప్రాస మ
నంజను నిప్పాటఁ బల్కినం గృతులందున్. 450

అందు (3) త్రిప్రాస లక్షణము

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 84]

క. దానమున సత్యమున నభి
మానమునం బోల్ప నీసమానులు ధరణిం
గాన మనం ద్రిప్రాసము
దానమనోహరమగును బుధస్తుతచరితా! 451

మఱియును [ఛందోదర్పణము. 1-73]

క. తా నవనీత ప్రియుఁడన
దానవ నిర్మూలనైక తత్పరుఁడన స
న్మౌని వినుతుఁడన శ్రితసుర
ధేను వనఁగఁ గృతులయందుఁ ద్రిప్రాసమగున్. 452

అందు (4) [1]చతుష్ప్రాస లక్షణము

[ఛందోదర్పణము. 1-73]

క. వారణ వరద నిశాట వి
దారణ వీరావతార ధరణీ వలయో
ద్ధారణ విరచిత సత్యవ
ధూరణవరవిజయ యనఁ జతుష్ప్రాసమగుఁగా. 453

అందు (5) అంత్యప్రాస లక్షణము

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 38]

క. జనమత భీమతనూజా!
సునయార్జిత విభవ! దేవ! సుభగమనోజా!
వినుత విశిష్టసమాజా!
యన నంత్యప్రాస మి ట్లుదంచత్కీర్తీ! 454

అందు (6) అనుప్రాసము

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 86]

క. చిత్రస్తోత్ర పవిత్ర చ
రిత్రజిత త్రిదశ వరధరిత్రీనుత స
న్మిత్రాంబుజ మిత్రాలయ
మాత్రయనుప్రాస మదియ మల్లియరేచా! 455

వ. ఇవి షడ్విధప్రాస లక్షణ లక్ష్యములు. మఱియు నేక సుకర ప్రాసంబును
అర్ధబిందు ప్రాసంబన నిరువిధమ్ము లందు, 456

సుకర ప్రాసము

[కవిజనాశ్రయము. సంజ్ఞ. 78]

క. పరమోపకార ధరణీ
సురవర సురభూజ సుగుణసుందర తరుణీ

453. [1]చతుఃప్రాస (ల. శి. వ్రాఁతప్రతి).

¹స్మరనిభ సుకరప్రాసం
బరుదుగఁ గృతులందుఁజెందు నభినుతచరితా! 457

అందు

అర్ధబిందుప్రాసము

క. ¹తొలఁకుచునుండిన తామర
కొలఁకులకడ కరిగి హంసకులమెల్లను నా
కొలఁకుల నాడుచునున్నను
దలఁకక యన నర్ధబిందు తగుప్రాసమగున్. 458

వ. మఱియు నందు విశేషమ్ములగు లాటానుప్రాస, ఛేకానుప్రాస, వృత్త్యను
ప్రాస, సమపదప్రాసమ్ము లనందగు చతుర్విధమ్ములయందు. 459

లాటానుప్రాస లక్షణము

[కావ్యాలంకారచూడామణి. 6_17]

క. పాటిగఁ జెప్పిన శబ్దమ
చాటుగతిన్ సొరిదిఁబల్కు చక్కఁదన మర్థా
ఘాటోత్కర్షము చేసిన
లాటానుప్రాస మనఁగ లలితంబయ్యెన్. 460

లక్ష్యము, కావ్యాలంకారచూడామణి, *విన్నకోట పెదిరాజు [illegible]8]

చ. ధరణిఁ జళుక్య విశ్వవిభుదానము దానము, కీర్తి
కరమగు వాలువాలు, రణగర్వము గర్వము, గాక; కల్పితే
తరనృపనామధారకుల దానము దానమె, కీ ర్తి కీర్తియే,
కరమున వాలువాలె, రణగర్వము గర్వమె పౌరుషక్రియన్. అన్నారు. 461

---

457. ¹మరు. (ల. శి. వ్రాఁత ప్రతి).

458. ¹అర్ధబిందు ప్రాసమున అర్ధబిందువు ప్రాసాక్షరమునకుఁ బూర్వ మందే వలయును. ఇట పరమునను న్నది.

461. *వీర్ణకోట పెద్దిరాజు (ల. శి. వ్రాఁతప్రతి).

ఇఁక నందు ఛేకానుప్రాస లక్షణము

నరసభూపాలీయము, మూర్తి. [4-70]

తే. అం దనుప్రాస భేదంబులైన శబ్ద
భవదలంకారముల మున్ను ప్రస్తుతింతు;
నడర నెడలేక రెండు రెండక్షరంబు
లెనయు నియమంబు ఛేకమౌ నెట్లటన్న. 462

[నరసభూపాలీయము. 4-75]

పంచచామరము. స్ఫురత్కృపా బలప్రతాప భూతిధైర్య భూధరా
ర్చి రంగదాన బుద్ధివైఖరి న్హరిన్హరిన్సుధా
హరున్హరు న్గిరిన్గిరి న్మహానలు న్నలుబ్రమా
గురున్గురు స్జయింతువౌఁ; దగు న్నృసింహ భూవరా. 463

అందు వృత్త్యనుప్రాస

[నరసభూపాలీయము. 4-76, 77]

తే. ఒక్క వర్ణంబు కడదాఁక నుద్ధరింపఁ
బరఁగు జృంభణ వృత్త్యను ప్రాసమయ్యెఁ;
దలఁపఁ బునరుక్తియయ్యుఁ దాత్పర్యభేద
మెనయు నియమంబు *లాటమౌ; నెట్లఁటన్న. 464

చ. సమద విపక్ష శిక్షణ విచక్షణ దక్షిణదోరనుక్షణ
భ్రమదసిదుర్నిరీక్ష సమరక్షపితక్షితపక్షతక్షర
త్సమధిక శోణితక్షర కృతక్షణరక్షిత పక్షిలోక నీ
గమలదళాక్షఁడేలు బలగౌరవసింహ! నృసింహభూవరా! 465

వ. అన్నారు. మఱియు సమపదప్రాసంబును యమకంబును పాదాంతపాదాది
ముక్తపదగ్రస్తమ్ము లనఁదగు నివి ప్రాసభేదమ్ముల ప్రకారమ్ములు. మఱియు
నీఁక తత్ప్రాసిస పద్ధతి. అందు, 466

464. * ఈ క్రింది 465 పద్యము వృత్త్యనుప్రాసకు లక్ష్యము. లాటానుప్రాస
ములకు లక్ష్యము ఇందు కానరాదు. గ్రంథపాతమేమో!

వర్గప్రాస లక్షణము

తే. వర్గములు ప్రాసములఁ గూర్పవచ్చునంద్రు
స్నిగ్ధరూక్షాక్షరములఁ బ్రసిద్ధకృతుల
బుధులు గొలుతురు కాంచన రథనివాసు
నాద్రితేయులు పద్మినీ నాథులనఁగ. 467

లక్ష్యము శబ్దశాసనుఁడు ఆదిపర్వము ఉత్పలము ౨-వ పాదమున ద - ధ లకు ప్రయోగము లక్ష్యము. [1-124]

ఉ. కావన కిట్టిపాటి యపకారము తక్షకుఁ డేకవిప్రసం
బోధనఁజేసి చేసె నృపపుంగవ ! నీవు ననేక భూసురా
పాదిత సర్పయాగమున భస్మము సేయుము తక్షకాది కా
కోదర సంహతిన్ హుతవహోగ్ర సమగ్ర శిఖాచయమ్ములన్. 468

వెన్నెలగంటి సూరప్పగారు - విష్ణుపురాణము, కందము ౪-వ పాదమున ద - ధ లకు ప్రాసప్రయోగము లక్ష్యము. [3-85]

క. ఆదీవిఁ దిరిగియుండును
స్వాదూదక జలధి దాని సమవిస్తృతమై
భూదేవ యిట్లు సప్తప
యోధుల యందొక్క కొలఁది [1]నుండు జలంబుల్. అన్నాఁడు. 469

[శబ్దరూప భేదములు]

మఱియు ఐ - ఔ లకు, హ్రస్వదీర్ఘపదములకు లక్షణ లక్ష్యములు రెంటి కిన్ని కందము. [ఛందోదర్పణము 1-75]

క. క్రియనై ఔలకు హ్రస్వ
ద్వయము నమరు నాంధ్రభాషితప్రకరములో
నయిదనఁ దగు నైదనుచో
జయకీర్తులు నవునసంగఁ జను నౌననుచోన్. 470

---

469. [1]నోనరు (విష్ణు. పురా.)

'వసియించు - వసించు' ననుటకు భారతము, సోమయాజి. [ఉద్యోగ. 2-326]

తే. ఎల్లయందును దాన [1]వసించు పెల్ల
యదియుఁ దనయందు వసియించు (నంద్రు) వాసు
దేవుఁడనుపేరి యర్థంబు దెల్లమింత
యెఱుఁగు జనులందుఁ దగ వసియించు శుభము. 471

'ర - ల' లకు ప్రాసము నిల్చుట సోమయాజి శల్యపర్వము ఉత్పలము ౧-వ పాదమున రేఫకున్ను కడమ మూఁడు చరణమ్ములను లకారములు గల లక్ష్యము. [1-322]

ఉ. [1]వార్రి యెలుంగు చూచి కృతవర్మఁడు సైన్యము నిల్వరించి యు
న్మీలిత విక్రముండగుచు మేమెయి నాతనిఁ దాఁకె నస్త్రవి
ద్యాలసితుండు సాత్యకి యదగ్రత వారలు వారివారి దో
ర్లీలలు చూచిరోటు పడిరెండు బలంబుల[2]యొద్ద వీరులుఁ. 472

అన్నారు. ముద్దరాజు రామభద్రయ్యగారు కవిలోకసంజీవనియందు. [1-12]

తే. సంధిఁ గూర్పంగఁ బ్రథమాంత శబ్దవితతి
పైఁ గచటతపలకు వికల్పంబు చెల్లు
కాకు సంబోధనావ్యయ కర్మధార
యమ్ముల నచేతనమ్ముల నబ్జనాభ! 473

మఱియును [ఛందోదర్పణము. 1-64]

ఆ. ఆయచేతన ద్వితీయతానిజరూప
మయ్యునుండుఁ బ్రథమయట్లనుండు

471. [1]వసియించు. (సం. శో. భా.)

472. [1]వాలి (సంశో. భా.) ఈపాఠమున ర - ల ప్రాసకుఁ బ్రసక్తియుండదు.
[2]యోధ. (సంశో. భా.)

[1]క్రతువుగాచె దాశరధి క్రతువుంగాచె
ననఁగ నిట్లు రెండు నమరుఁ గృష్ణ ! 474

అందుకు లక్ష్యము [కవిజనసంజీవని 1-13]

సీ నుతిసేతుమనగూడునె తలంప వశమగు
నెదమోవిదూరనీ పదయుగంబు
రచియింతుఁ గృతులు కృష్ణచరాచరాది దే
వసిరంత[1]నో(క్రి) నీకసదృశముగ
అపరాధి నగుదునైన పదాశ్రితుఁడఁగావు
న[2]పవిత్రుఁ జేయుననఁ భువన వినుత
మకరేంద్ర చకితుఁడైన కరీంద్రుఁ బాలించి
న [3]కృపానిధివి నీవు జగదజేయ

తే కోవిదులు నీదు పదభక్తిచే వడినను
పాకశాసనుపదమైనఁ జేకొనంగఁ
గోరుదురె వారు నారద శారదాభ్ర
చంద్రనిభకీర్తి ! దేవతా చక్రవర్తి ! అన్నారు 475

మఱియు నవు - నగవు, పువు - పూవు లన్నందుకు లక్ష్యము

క నవు నవ్వ నగవు నగునా
పువు పువ్వనఁ బూవనంగఁ బూదగుఁ దిగిచేఁ

474 [1]గ్రతువు కాచె దాశరథి కృష్ణుఁడొక పర్వ,
తమును గొడుగుభంగిఁ దాల్చెననఁగ (ఛం ద)

475 [1]నోౖద (అ శి ప్రాఁతప్రతి)
[2]కావున + పవిత్రు - అవ్యయముపై గసడదవాదేశమని కజసంజ్ఞ
వని మతము కావునన్ - ద్రుతప్రకృతికమని కొందఱు
[3]పాలించిన + కృపా - తత్సమక్రియపైఁ దత్సమ పరుషమునకు గసడద
వాదేశము.

దివిచెను బగడము పవడము
దగిలించెఁ దగిల్చె నాఁగఁ దగునిడఁగృష్ణా! 476

క. పువు పువ్వు పూలనంగాఁ
బువుఁదీఁగనఁ బువ్వుఁదీఁగ పూఁదీఁగనఁగా
దవు దవ్వనఁగాఁ దగు స
త్కవి సమ్మతి యతులు ప్రాసగతులిడఁ గృష్ణా! 477

[*కవిచింతామణి. 2-13]

ఆ. ఆదిలఘులమీఁద నర్ధబిందువునిల్వ
దొంటె పైఁ డకారమున్నఁ గలుగు;
నరయఁ దఱచుగా ననాది వకారంబు
కవిత (నొ)ప్పఁగా గకారమగును. 478

అది యెట్లంటేని,

[కవిచింతామణి 2-14]

క. పవడము పగడము వేఁకువ
నివతాళించును జలంబు లిగతాళించుఁ
దివిచెను దిగిచెను చేతం
(దవిలిచెఁ దగిలించె) నన నుదాహరణంబుల్. 479

లక్ష్యము - సోమయాజి శాంతిపర్వము రెండవాశ్వాసము పురోహిత పద్ధతి. కందము ౨-వ పాదమున ప్రయోగము లక్ష్యము. [2-308]

క. వివిధోత్పాతంబులకును
నవల్లోఁ దోఁచు కీడునకుఁ దోడ్తో శాం
తివిధానంబున నిరసన
మవును బురోహితుని చేత ననవద్యముగాఁ. అన్నారు. 480

---

478. *రామభద్రయ్యగారు అని అ. శి. వ్రాఁతప్రతి.

ఇఁక 'పువు' అన్నందుకు నైషధము కందము ౪-వ పాదమున లక్ష్యము.
[శృంగార నైషధము. 1-80]

క. శ్రవణావతంసమయ్యెన్
ధవలాక్షి గుణంబు లపుడు ధరణీంద్రునకున్
శ్రవణా వతంసమయ్యెన్
బువ్వువింటి గుణంబులపుడు పుష్పాస్త్రునకున్. 481

'పూవు' అన్నందుకు ఆముక్తమాల్యద ఉత్పలము ౨-వ పాదమున లక్ష్యము. [1-62]

ఉ. వేవిన మేడపై వలభి వేణికజంట రహించియింపుగాఁ
బూవులు గోటమీఁటుతఱిఁ బోయఁడు తీఁటులమ్రోఁతగామి శం
కావహమౌఁ గృతాభ్యసనలౌటను దంతపుమెట్లవెంబడిన్
జేవడివీణమీఁటుటలు చిక్కఁడలించుటలున్ సరింబడన్. 482

మఱియు రెట్టనగారు. [*రెట్టమతశాస్త్రము. ఆ. 1. పుట. 10]

ఉ. పూవులు నక్షతంబులును బొందుగదోయిటఁబట్టి వానకై
భావములోన మానవుఁడు ప్రశ్నయొనర్పఁగఁ బక్షియయ్యెడన్
[1]వావిరి బేసిగాఁ బలికినన్ బహుళంబుగ వచ్చువాన, గో
త్రావలయంబునం దొకమతం బిది వేంకటరాజశేఖరా. 483

'దవు' అన్నందుకు సూరపరాజుగారు రాఘవపాండవీయము ౩-వ పాదమున సమాసమధ్యంబునను లక్ష్యము. [2-69]

మ. అనయంబున్ మదనామితాస్త్రకలనాత్యంతార్తి రాకుండఁ బ
య్యనమౌనిత్వకృతేష్టసిద్ధితఁ దిరంబైపోయె దేదీప్యమా

483. *కన్నడమున రెట్టన రచించిన శకున శాస్త్రమును అయ్యల భాస్కర కవులు ఆంధ్రీకరించిరి. ఈ జంటవులు క్రీ. శ. 16వ. శతాబ్దాంతమున నుండినవారు. ఈ గ్రంథము కనకరాయ మొదలారి వారి జీవరక్షామృత ముద్రాక్షరశాలయందు, చెన్నపట్టణమున క్రీ. శ. 1906వ. సం. న ముద్రితము.

[1] వావిరి బేసిగాఁ బలుక వారిద వృష్టియుఁ గల్గునండ్రు (ముద్రితప్రతి.)

ప నిరూఢిం బయిఁబడ్డ యాదవుల నానావీరధర్మప్రవృ
త్తినిరర్థం బనిపించి యాత్మపురికిం దేవేరితోఁగూడఁగన్. 484

[*కవిచింతామణి. 2-10]

క. భిన్నపదప్రథమలపై
నున్నపకారంబు వత్వమొందును వళికిన్
[1]మున్న(న్ని)టి రూపముప్రాసము
నన్నవ రూపముననుండు నాళీకాక్షా! 485

అన్నారు. పకారము వకారప్రాసమైనందుకు (*శృంగారశాకుంతలము) శార్దూల వృత్తము ౪-వ పాదమున ప్రయోగము లక్ష్యము. [2-188]

శా. ఆ వాలుంగనుదోయి యానగుమొగం బాగుబ్బుపాలిండ్ల పెం
పా వేణీరుచి యాతనూవిలసనం బాయొప్పు లేచూచినన్
గైవారంబగుఁగాని యెయ్యెడ శిరఃకంపంబుతోఁగూడ నా
హావృట్టింపదె యిక్షుధన్వునకు నయ్యబ్జాక్షి వీక్షించినన్. 486

ఇఁక 'కర్మ్మవు - ధర్మ్మవు' లనుటకు —

క. కర్మ్మవు కర్మమనంజను
ధర్మ్మవు ధర్మంబునాఁగఁ దగు నీకృతులన్
కర్మ్మవులు గలఁచి మీకృప
ధర్మ్మవు లోనఁగూర్చు భక్తతతికనఁ గృష్ణా! 487

'కర్మ్మవు' అన్నందుకు శబ్దశాసనుఁడు ఆదిపర్వము చంపకము ౨-వ పాదంబున ప్రయోగము లక్ష్యము. [4-250]

చ. అకని యరాజకంబయినయత్తఱి భూప్రజలందు సర్వ క
ర్మ్మవులు దొలంగు దేవముని ముఖ్యులు వాయుదు రోలి వృష్టితే

485. *రామభద్రయ్యగారు అని అ. శి. వ్రాఁతప్రతి.
[1] మున్నిటి. (అ. శి. వ్రాఁతప్రతి.)

486. *భాస్కరరామాయణము అని ల. శి. వ్రాఁతప్రతి.

దవు, మఱి [1]యర్థముఁ దఱుఁగునందురు గావునఁ గాలయాపనం
బవితథవాక్య ! చేయక నయంబున నిల్పుము రాజ్యమిత్తఱిన్. 488

'ధర్మవు' అన్నందుకు సోమయాజి శాంతిపర్వము చంపకము ౩-వ పాదమున ప్రయోగము లక్ష్యము. [1-1]

చ. భువనభయంకరమ్ములగు పోరులఁదమ్ములతోడఁగూడ నీ
వువెడలుటొప్పు లెస్స యలవుఁ బలముఁ వెలయించుచోట ధ
ర్మవున కొకింతయుఁ దొలఁగఁ ద్రొక్కమి యెంతయు మేలు దీనఁ గౌ
రవకులముఖ్య! యుమ్మలికఁగ్రాచితె చిత్తము శాంతిఁబొందెనే? 489

వ. మఱియును, 490

క. కనుకన్ను కన్నుఁగవ నాఁ
గనుఁగవ కన్గవ యనంగఁ గన్నుంగవనన్
కనుదోయి కన్నుదోయనఁ
జనుఁ గందో యనఁగ సుకవిసమ్మతిఁ గృష్ణా! 491

వ. మఱియును, 492

క. చివురనఁగఁ జిగురనంగను,
నెవమన నెపమనఁగ, నేతు నేత్తుననంగన్,
భువిఁ దగుఁ దీవనఁ దీఁగనఁ
గ వెలలె వెడలె ననిచెప్పఁగాఁ జనుఁగృష్ణా! 493

మఱియు చను – కను – చివు ర నేందుకు లక్షణము —

క. చను చన్ను చన్నుఁగవనాఁ
జనుఁగవ చన్గవ యనంగఁ జన్నుంగవనన్
గను చందోయి యనంగను
చనుదోయనఁ జన్నుదోయి చనునిడఁగృష్ణా! 494

488. [1]యర్థవుల్ (సంశో. భా.)

'పువు - పువ్వు' అన్నందుకు ప్రయోగము *(సు)భద్రాపరిణయము ౧-వ పాదమున, చివురన్నందుకు ఆరెండవ పాదమునను లక్ష్యము [1-84]

ఆ నువ్వుఁ బువ్వు నవ్వు జవ్వని నాసిక,
చివురు సవురు జవురు నవిదమోవి,
మబ్బు నుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి,
(మెఱపు నొఱపుఁ బఱపుఁ దెఱవమేను) అనుట. 495

'నెపము' - అన్నందుకు శబ్దశాసనుఁడు (*ఆదిపర్వము) కందము ౪-వ పాదమున లక్ష్యము [8-112]

క. విపరీతగతిని సుందుఁడు
నుపసుందుఁడు దాఁకి పోరి రొండొరులు మహా
కుపితాత్ములై తిలోత్తమ
నెపమున దృఢఘోరముష్టి నిర్ఘాతములన్ 496

'నేతు' - అన్నందుకు సోమయాజి విరాటపర్వము కందము ౨-వ పాదమున లక్ష్యము [1-196]

క ద్యూతక్రీడకుఁ గొందొక
నేతుఁ గపటమునకు నోపని జనమ్ములు నా
చేతి ధనమెల్లఁగొని పరి
భూతి యొనర్చిన విరక్తి పుట్టి వెడలితిన్ 497

'చివు'రన్నందుకు మఱియును ప్రయోగము, శ్రీనాథుఁడు, నైషధము మత్తేభము ౧-వ పాదమున లక్ష్యము [శృంగారనైషధము 3-34]

మ పవిసంగంబునఁ దాపమొందిన శచీప్రాణేశు కెంగేలికిం
జివురుం గైదువుజోదు వైద్యముపదేశించెన్ రహస్యంబుగా

---

495 *చేమకూర వేంకటకవి విజయవిలాసమునకు 'సుభద్రాపరిణయ' మని నామాంతరము

496 *సభాపర్వమని ల శి. వ్రాఁతప్రతి.

నీవనీహారపయోమిళన్మలయజ స్నానార్ద్రపర్యంతమై
యివతాళించు విదర్భరాజతనయా హృద్యస్తన ద్వంద్వముల్. 498

‘వెలలె’ నన్నందుకును మఱియు నందే శ్రీనాథుఁడు చంపకము ౨-వ పాదమున లక్ష్యము. [శృంగార నైషధము. 4-24]

చ. చిలుకలు గూయునో చెవులు చిల్లులువోవఁగనంచు నెన్నఁడున్
వెలలఁడు నందనోపవనవీథులకై; యటు మౌళిభాగని
ర్మలశశిరేఖ సేయు నపరాధము నంగజదైత్యశాసనుం
గొలువఁడు పాకశాసనుఁడు కోమలి, నీదెసఁగూర్మియెట్టిదో! 499

‘జలజాత’ శబ్దము ‘జడజాత’ మనినందులకు ప్రౌఢకవి మల్లనగారు రుక్మాంగద చరిత్ర సంఖ్యావళి వాక్యము పంచమాశ్వాసము కందము, ౩-వ పాదమున ‘జడజాత’ శబ్దప్రయోగ లక్ష్యము. [5-47]

క. *పడఁతీ, నీతలిదండ్రుల
కడకున్ గొనిపోమనిన్నుఁ, గలఁగకుమని యా
జడజాత నేత్రిఁ బద్మిని
నొడఁబడఁగా గారవించి యుచితప్రీతిన్. 500

‘చన్నుఁగవ’ అన్నందుకు ప్రయోగము సోమయాజి విరాటపర్వము కందము ౪-వ పాదమున లక్ష్యము. [1-291]

క. వలపలి చెక్కు నొకించుక
మలఁగంగాఁ దుఱిమి తుఱుము మాపుడుపుట్టం
బలవడఁ గట్టి జరతవ
ల్కలముల [1]నెఱిమల్కి చన్నుఁగవఁ గప్పితగన్. 501

---

500. *వావిళ్ల ప్రతిలో ‘జలజాత నేత్రి’ అని అ-డ ప్రాసమున్నది. ఇది పరిష్కర్తల కార్యము కానోపును. అ. శి. లో ‘నేత్రి’ అను రూపమున్నది.

501. [1] నెవ్వఁగుఁ జన్నుఁగవ (సంశో. భా.)

'కన్నుఁగవ' అన్నందుకు ప్రయోగము సోమయాజి *శల్యపర్వము గీతి ౨-వ పాదమున లక్ష్యము. [1-230]

తే. నెరయు కినుక పెన్నెడఁదయై నిప్పులురల
కన్నుఁగవ శల్యుఁజూచిన యున్నయునికి
నతఁడు నీఱుగాకుండుట యరిది యయ్యె
మాకుఁ జూడంగ నప్పుడు మనుజనాథ! 502

[శ ష స ప్రాస]

మఱియు శ ష స లు ప్రాసము చెల్లుటకు కౌస్తుభాభరణాంకుఁడు లక్షణము.

క. అసదృశ శషసలు సాతో
సుషమంబుగఁ బ్రాసమా శషోస్పషయనఁగా
విశదముగ సూత్రసమ్మతి
నసమాయుధ జనక కౌస్తుభాభరణాంకా! 503

అన్నాఁడు. ఇందుకు ప్రయోగము [*వేములవాడ భీమకవి చాటుధార] చంపకము ౧-వ పాదమున శ - స లకు ప్రాస ప్రయోగము.

చ. బిసరుహగర్భువ్రాఁతయును విష్ణువు చక్రము వజ్రివజ్రముం
బసకపుఁబాము కాటును గుమారుని శక్తియు[1] మౌని కోపముం
దశరథసూను బాణమును ధర్మజు వాక్యము [2]కర్ణునీతియుం
పశుపతి కంటిమంటయును [3]బ్రహ్మణశాపము రిత్తవోవునే? 504

502. *కర్ణపర్వమని అ. శి. వ్రాఁతప్రతి.
504. *శబ్దశాసనుఁడు ఆదిపర్వము అని అ. శి. వ్రాఁతప్రతి.
[1]మౌని రోషమున్ కాలుఁదండము. (అప్ప. 3-91).
[2]మౌనిశాపము. (అప్ప. 3-91).
[3]పండితవాక్యము. (అప్ప) 'బ్రాహ్మణ' అనుటకు 'బ్రహ్మణ' అని ప్రయోగించెను.

'బీభత్స' శబ్దము 'బీబచ్చుం' డన్నందుకు బ - భ లు ప్రాసము చెల్లుటకు సోమయాజి ఉద్యోగపర్వము కందము ౧-వ పాదమున లక్ష్యము. [1-238]

క. [1]ఆ బీబచ్చుని భూరి భు
జాబలమును దుర్నివారశౌర్యము శరవి
ద్యా బహూలతయును బందికి
నై బవరము సేసినట్టి హరుఁడ యెఱుంగున్. 505

డ - ఢ లు ప్రాసము చెల్లుటకు ప్రయోగము సోమయాజి కర్ణప(ర్వము) ప్రథమాశ్వాసము గీతి ౪-వ పాదమున లక్ష్యము. [1-30]

తే. శక్తులను దోమరమ్ముల సరభసముగఁ
బోరుచో భీమసేనుని పేరురమున
క్షేమధూర్తి సముజ్జ్వలతోమరమ్ము
లేదు నాటించె దర్పమ్ము [1]రూఢికెక్క. అన్నారు. 506

ఇఁక రామభద్రయ్యగారు. [కవిజనసంజీవని. 1-40]

క. ఏవాఁడెవ్వాఁ డెవ్వఁడు
నావర్తిలుఁ గృతులయందు నళినాక్షు గుణ
శ్రీ వర్ణింపఁగ సురలం
దేవాఁడు గలాఁడు ననఖగేశతురంగా. 507

'ఏవాఁడ' న్నందుకు ప్రయోగము సోమయాజి (*శాంతి)పర్వము కందము ౧-వ పాదమున లక్ష్యము. [1-52]

---

505. [1]ఆ బీభత్సుని (సంశో. భా.) కవి నిర్దేశించిన ట్లిందు బ - భ ప్రాస లక్ష్యము గానరాదు.

506. [1]రూఢికెక్క. (భార. వావిళ్ల.)

508. *విరాటపర్వమని అ. శి. వ్రాఁత ప్రతి.

క. ప్రవాసి బంధుమిత్రులు
జీవధనంబులను నొంపఁ జెందుదురు గృశం
గా వాని నెన్నఁగాఁ దగుఁ
గేవల తనుకార్శ్యయుతుఁడు కృశుఁడే తలఁపన్. 508

మఱియు నందేకందము ౪-వ పాదమున లక్ష్యము. [విరాట. 2-256]

క. [1]నీవాకతేల మఱిం బది
వేవురనే [2]వెదకి పట్టి వేఁడిన నడ్డం
బైవచ్చిన వలదన నిం
దేవాఁడు [3]గలాఁడు నీవు నెఱుఁగవు గంటే. 509

ముద్దరాజు రామభద్రయ్యగారు. [కవిజనసంజీవని. 1-45]

క. [1]పూంచెన్ మంచెన్ బంచె న
టంచుఁ బ్రయోగింపఁ జెల్లు నమరశ్రేణిన్
మంచె మనోరథసుకరము
[2]పూంచె రమాధవుఁడు భక్తపోషణుఁడనఁగన్. 510

[1]'పూంచె' ననుటకు ప్రయోగము సోమయాజి విరాటపర్వము ౩-వ పాదమున లక్ష్యము. [4-45]

క. కాంచనమాలాలంకృత
చంచత్తనులీలమెఱయ జవనాశ్వములన్
[2]బూంచి రథమ్మున మణిమయ
పంచానన కేతువెత్తె బంధురభంగిన్. 511

---

[1]నీవాకత వేల యిల. (సంశో. భా.)
[2]వలచి పట్ట వెదకిన (సంశో. భా.)
[3]మగండు దీని. (సంశో. భా.)

510. [1]పూంచెం బూనిచెఁ బూన్చె. (క. జ. సం.)
[2]'పూన్చె' అని ఎ. శి. వ్రాఁతప్రతి.

511. 1, 2 'పూన్చె' అని ఎ. శి. వ్రాఁతప్రతి. ఈ సంయుక్తరూపమును గ్రహించిన ప్రాసభంగమగును.

[1]'మంచితి' నన్నందుకు శబ్దశాసనుఁడు ఆదిపర్వము ఉత్పలము ౨-వ పాదమున లక్ష్యము. [2-200]

ఉ. పెంచితి ధర్మమార్గములఁ బ్రీతియొనర్చుచు ధారుణీప్రజన్
మంచి తనేకయాగముల మానుగ దక్షిణలిచ్చి విప్రులన్
నించితి సజ్జనస్తుతుల నిర్మలమైన యశంబు దిక్కులన్
సంచితపుణ్య సర్వగుణసంపద నెవ్వఁడు నీసమానులే? అన్నారు. 512

సోమయాజి శల్యపర్వము చంపకము ౩-వ పాదమున లక్ష్యము; శల్యవధార్థము ధర్మరాజు పరమేశ్వరుని వేఁడుట. [1-265]

చ. స్ఫురితషడర్ధనేత్రునిఁద్రిశూల సముజ్జ్వలు నిర్గుణున్ గుణా
దరసముదాత్తమూర్తిఁ గలితప్రభవస్థితి సంహృతిక్రియా
నిరత వివర్తిత త్రిభువనీ మహనీయుని దైత్యమర్దన
స్ఫురుషవరున్ జతుర్భుజు విభుత్వమహోజ్జ్వలు నాశ్రయించెన్.
అన్నారు. 513

[అగస్త్య వ్యాకరణ విషయము]

వ. మఱియు నందు నిఁక నగస్త్యవ్యాకరణంబున అగస్త్యప్రోక్తంబైన వికృతివ్యాకరణంబునందు ఆంధ్ర మైదువిధంబుల వర్తిల్లు; నవియెయ్యవి యంటేని - తత్సమంబనియు, తద్భవంబనియు, శుద్ధాంధ్రంబనియు, అపభ్రంశమనియు నైదు(?)విధంబులఁ బ్రవర్తిల్లు. అందు తత్సమంబనునది సంస్కృత ప్రాకృత శబ్దములతో సమానంబైయుండు, నదియెట్లంటేని యందులకు వికృతి వ్యాకరణసూత్రములు.

సూ. మహతోఽత ఉత్॥ వృ. మహతః అతః ఉత్.

---

512. [1]'మన్చితి' అని ల. శి. వ్రాఁతప్రతి. ఈ రూపము గ్రహించిన ప్రాస భంగమగును.

514. (?)అయిదవ విధము పేర్కొనఁబడలేదు. ప్రతిలో ఆదర్శము లుప్తమై యుండును. ఇచట దేశ్యమను విభాగముండవలయును.

సూ. మహతస్సోర్డుజ్॥ వృ. మహత స్సుప్రత్యయపరే డుజ్ స్యాత్. అన్నారు.
ఇందుకు శబ్దశాసనుఁడు ఆంధ్రశబ్దచింతామణియందు

గ్యావృత్తము, ‘ స్త్రీపశుజడాన్వినాన్యేమహదాఖ్యా
స్త ద్విశేషణా శ్చాపి।
మహతోఽత ఉద్విభక్తౌ
మహతస్సోర్డుజనితో భవేత్పుంసి.’ (అజంత. శ్లో. 33)

అన్నాఁ డిందుకు స్త్రీవాచక పశువాచక జడవాచకములైన శబ్దములు వినాగాఁగల పురుషవాచక శబ్దములున్ను వాటికి విశేషణములున్ను మహత్తులనే సంకేతము కాఁబట్టి ‘మహతోఽత ఉత్’ అనే సూత్రంచేతను మహత్తైన పురుషవాచకశబ్దముయొక్క, అతః అత్తుకు, ఉత్ ఉత్వము వచ్చును. ఎటువలెనంటేని - రామః అనే శబ్దము పురుషవాచకము గనుక మహత్తైన పురుషవాచకశబ్దము తుదనుండే విసర్గలకు లోపము వచ్చి ఆ మకారము మీఁదనుండే అత్తుకు ఉత్తువచ్చును. ‘రాము’ అని యుండును. ‘మహతస్సోర్డుజ్’ అనే సూత్రముచేత ఆ మహత్తైన ‘రాము’ అనే శబ్దముయొక్క సోః - సు ప్రత్యయమైన ప్రథమైక వచనమునకు డుజ్ వచ్చును. ‘రాము డుజ్’ అని యుండును. ‘అనుక్తమన్యతః’ అను శబ్దానుశాసనము అనుటచేత శబ్దశాస్త్రమున ‘హలన్త్యం’ అను సూత్రముచేత జిత్తుకు లోపము వచ్చును గనుక డుకారముమీఁద ఉండే జాకు లోపము వచ్చి ‘రాముఁడని’ ఉండును. ఈ ప్రకారంగానే కృష్ణుఁడు, పురుషుఁడు, ఇవి మొదలైన పురుషవాచక శబ్దముల కన్నిటికిని సరిచూచుకొనేది. “సువర్ణదండైక సితాత పత్రిత జ్వలత్ప్రతాపావళి కీర్తిమండలః” అనే నైషధ కావ్యమందు (1 - 1) నుండే ‘మండలః - మండలుండు’ అని తెలుఁగున తత్సమమేలాగయ్యెనంటేని - యీ రీతి కీర్తిప్రతాపములు గల నలునికి విశేషణం గనుక, అనల శబ్దము పురుషవాచక మహత్తు గనుక ఆ పురుషవాచక శబ్దానకు విశేషణము గనుక ‘మండలః’ అనే విసర్గకు లోపము వచ్చి లకారము మీఁద అత్తుకు ఉత్తువచ్చి ఆ ప్రత్యయమైన ప్రథమైక వచనానకు డుజాదేశము వచ్చి జిత్తుకు లోపము వచ్చి ‘మండలుఁడు’ అని అర్ధానుస్వారంతో నిలచెను. పూర్ణానుస్వార అర్ధాను

స్వారములు తెలుఁగున ముఖ్యముగా వచ్చును గనుక 'మండలుండు' - మండలుఁడు' అని యుండును. "హ్రస్వోవా ఖండః. పూర్ణోవాఖండః. ఖండఏవ దీర్ఘం స్యాత్." అనుటచేత నీలాగ తత్సమశబ్దములకు వాటి విశేషణములకున్ను సరిచూచుకోవలయును.

ఇఁక నందు తద్భవ శబ్దములకు —

తద్భవమనఁగా సంస్కృత ప్రాకృత శబ్దములంబుట్టిన తెలుంగు అనుట. 'త్రిలింగ' శబ్దమున 'తెలుఁగు' అనే శబ్దము నటువలెనె పుట్టె. అది యెట్లంటేనియు — శ్రీ పర్వత కాళేశ్వర ద్రాక్షారామ మధ్య దేశం త్రిలింగాకారమ్ గనుక, ఆంధ్రదేశానకు సంస్కృతాన త్రిలింగరాజ్యం అనే పేరుగలది. ఆ త్రిలింగ అనే పేరు ఒక 'త్రి' అను మొదల వర్ణమునకు — "రవలామధశ్చ - అధో వర్తమానానాం రేఫ వకార లకారాణాం లోపస్స్యాత్" అనే అగస్త్య వ్యాకరణసూత్రం చేత తకారం క్రిందగా నుండే రేఫకు లోపం వచ్చును. 'త్రిలింగా' అనేటప్పుడు 'త్రిలింగ' అని యుండును. 'ఇనైచావనోన్యం' అనే సూత్రంచేత 'ఇన్ను' కల 'ఏచ్చు'కు 'ఉన్ను'ను, కావలసినచోట తెనుఁగుల కూడివచ్చును గనుక తకారంమీఁద ఇనైన ఇకారానకు ఏజైన ఏకారం వచ్చెఁ గనుక తెలింగా అని ఉంటేను 'ఉదితశ్చ' అనే సూత్రంచేత ఇకారానకు ఉకారం, ఉకారానకు ఇకారం వచ్చెఁ గనుక లకారంమీఁద ఉండే ఇకారానకు ఉత్వము వచ్చు గనుక 'తెలుఁగా' అని యుండెను. 'అచః ప్రతిపదం కాత్యాయనశ్చ' అనే సూత్రంచేత తెలుఁగున అచ్చునకు ప్రతిపదం కద్దు గనుక 'తెలుగు' అని ఉండెను. హ్రస్వాక్షరంమీఁద పూర్ణానుస్వారం వికల్పంగనుక 'తెలుంగు' అని ఉండెను. 'తెలుఁగు' అని అనవచ్చును.

"నణ డలా మిహో న్యాన్యం" — అనే సూత్రంచేత యీ తెలుఁగులో నకార ణకార డకార లకారములకు అన్యోన్యం కద్దు గనుక 'తెలుగు' అనే పదములో ఉండే లవర్ణమునకు నకారం వచ్చి 'తెనుగు' అని యుండును. త్రిలింగ శబ్దముమీఁద తద్భవమై పుట్టిన తెనుఁగుశబ్దం. ఇది సుశబ్దం ఆ తెలుఁగు శబ్దానకు అభేదముగాఁబుట్టిన శబ్దం 'తెనుఁగు'

అనే శబ్దం కాఁబట్టి 'తెలుఁగు' అనే మాట ముఖ్యమైన తద్భవమనుట. 'తెనుఁగు' అనే శబ్దం కేచిత్పక్షం.

మఱియు, "మనయా మధోవర్తమానానాం - అధోవర్తమానానాం మకార, నకార యకారాణాం లోపస్స్యాత్" అనే సూత్రంచేత నీ తెనుఁగున ద్విత్వములైన మకార నకార యకారములకు లోపము వచ్చును. అది యేప్రకారమున నంటేని 'ముత్యం' అనేటప్పుడు ఆ క్రిందనుండే ద్విత్వయకారమునకు లోపంవచ్చి 'ముత్తెం' అని యుండును. 'కన్య' అనేటప్పుడు యకారానకు లోపంవచ్చి 'కన్న' అని యుండును. 'భగ్నం' అనేటప్పుడు ద్విత్వనకారమునకు లోపంవస్తే చతుర్థ భకారం తృతీయ వర్ణం బకారంవచ్చి 'బంగ' అని యుండెను. 'బంగపాటు' నటువలెను. ఈరీతి సకల శబ్దములకు తెలియవలెను. ఇది అగస్త్య వ్యాకరణసూత్రప్రకారము. *అధర్వణాచార్యులు, 'ఆంధ్రశబ్దచింతామణి' వ్యాఖ్యానం మొదటను,

"వాచా మాంధ్రమయీనాం యః
ప్రవక్తా ప్రథమో భవత్
ఆచార్యం తం కవీంద్రాణామ్
వందే వాగనుశాసనమ్."

అన్నాఁడు. కాఁబట్టి ఆంధ్రకవనమునకు శబ్దశాసనుఁడే ముఖ్యం డనుట. మఱియు నింక నందు, 514

రేఫ ఱకార లక్షణములు

తే. పరఁగు రేఫకురేఫయే ప్రాసమగు (ఱ)
కారమైన ఱకారంబ (గలుగు)ఁ గృతుల
కవిత రేఫ ఱకారసంకలితముగను
జెల్లవిడ, మూఁటి కొక్కటి చెల్లుఁగృష్ణ! (?) 515

---

514. * ఈ శ్లోకము బాలసరస్వతీయము లోనిది. (సంజ్ఞాపరిచ్ఛేదారంభము).

515. (?) ఈ పాదభాగార్థము స్పష్టము గాదు.

వ. మఱియు నెట్లంటేని, 516

తే. సంస్కృత పదమ్ములందుఁ దత్సమములందుఁ
దద్భవములఁ గ్రియాపదాంతాక్షరములఁ
గల్గు రేఫలు కృతుల నిక్కముగ వీని
మీఁద బండి ¹ఱకారము లేదు కృష్ణ! 517

తద్రేఫ ఱకార ప్రకారము

సీ. అద్వయి ఋద్వయి ఉద్వయి ఏ ఓ లఁ
గలుగును రేఫఱకారములు, ¹ఋౠ
ఌౡ ఐ ఔ ల రేఫలు గలిగినఁ
గలుగును లేదు ఱకార మరయఁ
జను హల్లులను క గ చ జ త ద న ప బ మ
[ర వ స ల] లనెడి వర్ణములపైన
రేఫఱకారముల్ వెలయును ఖ ఘ ఛ ఝ
ట ఠ డ ఢ ధ ఫ భ య శ ష హ క్ష

తే. లనెడి వ్రాలందు రేఫలే దనరుఁ గాని
ధర ఱకారంబు లేదు సిద్ధంబుఁ గృతుల
జూపె నన్నయభట్టాది సుకవి వరుల
కవితలం దెల్ల వెదకినఁ గడఁగి కృష్ణ! 518

వ. మఱియు ఋ, ౠ, ఌంబులు శబ్దములయందలివి యప్రసిద్ధంబులగుట నెల్లవారికిం దెల్లంబగు నది యట్లుండె వెండియు తద్రేఫ ఱకార ప్రకారంబులు ప్రకాశంబగు తెఱంగెఱింగించెద నవధరింపుము 519

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 3-4]

---

517 ¹రకారము (ల శి వ్రాఁతప్రతి).

518 ¹ఋ, ౠ, ఌ, ౡ లు సంస్కృతాక్షరములు శుద్ధాంధ్రమున నుండవు వీనిపై ఱకారము లేదని చెప్పుట యనవసరము.

తే. పృథివి జీవుఁడిశుఁడను నభేదవాది
వలెనె వాదించి కుకవి దుర్వాది సభల
తాను రేఫకఱాకు భేదమెయున్నది
కృతులఁజెప్పుట సుకవి సమ్మతముగాదు. ౫20

[ల సా సం 3-౯]

క ఇడఁదగు రేఫకు రేఫయె
యడరఁగఁ బ్రాసము ఱకారమైన ఱకారం
బిడఁదగును గాని రెండును
[1]బడిఁగలయఁగఁ జెప్పరాదు పావనివింటే! ౫21

[ల సా. సం 3_10]

సీ సంస్కృతార్ణములఁ దత్సమమగు తెలుఁగుల
యందుఁ గ్రియాపదాంతాక్షరములఁ
బలుకుచో రేఫలు గలుగు నింతియకాని
కలుగదు బండి ఱకార మరయ
అద్వాయి ఇద్వాయి ఎద్వాయి ఓ ఓ లు
[2]క గ చ జ త ద ప బాక్షరములెన్న
శ మ ర వ స ల లిన్ని ఖ్యాక్షర నిర్వదిరెండు
వీనిపై తారేఫ ఘిత్తత్తు లౌదవు

తే వాని వర్గులచేఁ దేర్త వరుసతోడఁ
గడమ ఘధవడి తొమ్మిదక్కరముల తుదఁ-
గదిసి రేఫలు గలిగినఁ గలిసెఁగాని
మఱి ఱకారంబు లేదెందు మారుతిసుత! ౫22

[లక్షణసారసంగ్రహము 3-౪1]

---

521 [1]బడి (ల శి వ్రాఁతప్రతి).

532 [2]క గ చ జ ద ప బాక్షరములెన్న (ల సా సం వ్రా)

వ (ఇందు) సంస్కృత పదమ్ముల తత్సమమగు తెలుఁగు పదమ్ముల రేఫము గలవు అకారంబులు లేకుండుట సుప్రసిద్ధమగు క్రియాపదాంతాక్షరములపై వచ్చు రేఫ వర్ణంబు లెట్టివనిన, 523

తాళ్లపాక [*తిరుమలయ్య]గారు [రేఫ ఱకార నిర్ణయము. 3]

క ఇచ్చిరి తెచ్చిరి యనియెడు
యచ్చ [1]తెనుంగులఁ గ్రియాపదాంతంబులపై
వచ్చినవి యెల్ల రేఫలు
రచ్చల చెడలవిర, ధలల రచనలు కృష్ణా! (2) 524

చిత్రకవి పెద్దనగారు [లక్షణసారసంగ్రహము 3-12]

క వ్రాసిరి తెచ్చిరి యోపిరి
సేసిరి వచ్చిరి యనంగఁ జెన్నగుక్రియలం
డాసిన తెలుఁగులఁ గలయవి
భాసురముగ రేఫలయ్యెఁ బవనతనూజా! 525

[లక్షణసారసంగ్రహము 3-13]

తే రేఫక్రిందట ద్విత్వమౌ రేఫలేదు
ఘనఱకారంబె ద్విత్వ ఱకార మగును
అఱ్ఱునను నల్పునొకయిఱ్ఱి మఱ్ఱినీడ
నఱ్ఱగుఱ్ఱంబు గలవానికుఱ్ఱ వినుము 526

వ మఱియు పెద్దనగారు అకారాదులపై వచ్చు రేఫ ఱకారంబులు వర్గక్రమంబున (వివరించిరి) అందు అకారంబుపై వచ్చు రేఫలు ఎట్టివనిన సావధానంబుగా విన నవధరింపుము 527

[లక్షణసారసంగ్రహము 3-15]

---

524 *చిన్నన్నగారు (ల ి వ్రాఁతప్రతి)

[1] తెనుంగుల క్రియాపదాంత తురపై. (ల ి వ్రాఁతప్రతి)

సీ. అరిగొన నరదాన నరిగెను నరవాయి
గొనకరుదరగంటఁగనియె నరయ
నరపి చల్లారఁ గన్నార నారెడు నన
నారంగ ధర్మంబు నారఁగూడె
నారఁగాఁగిన పాలు నారెకు లారాట
మారటం బారనియగ్గి యారె
నారయ నట్లు పొంగారె నారంగ న
ద్వయిమీఁద రేఫ లిర్వదియు రెండు

తే. ఇరవు నిరువురు నిరువది యిరుగెలఁకులు
నిరుము నిరవార నొల్లఁబోయి రసపీరె
నీరి కలుపుట్టె నీరేడు నీరెలుఁగనఁ
బదునాకొండ్రేఫ లిద్వయిపయిని హనుమ! 528

మఱియు నీఁక ఉకారంబుపై రేఫ లెట్టివనిన —

[లక్షణసారసంగ్రహము. 3-17]

సీ. ఉరవట యురవణిం చురిమెడి యురులఁద్రో
యుట డెందమురియాడ మరియు ననఁగ
నురుళింప నూరకయుండుట నూరార్చు
టూరట పుచ్చుట యూరనుండి
యన నుద్వయంబుపై నొకరు రేఫలు పదు
నొండివి కృతులలో దండిమెఱయు
నుఱవుగ రిపులపై నుఱుకుడు బలిముఱి
యుఱుముచు నుఱుకఱి నుఱుకచేతు

తే. లూఱడిల నూఱు ననఁగను నూఱుగడన
నూఱె నన నుద్వయంబుపై నుప్పతిల్లు
బండిఱా లివి పదియయ్యేఁ బరఁగఁ దెలుఁగుఁ
గృతులఁ గవు లీఁకఁ బొలుపొందఁ గీశనాథ. 529

[లక్షణసారసంగ్రహము. 3-13]

సీ. ఎరగలి కెరువది యెరగాఁగ నెరియంగ
నెరికె యేరికెయన నెరవిడుమన
నేమీఁదిరేఫ లివేడగు నొండొరు
లొరు లొరసిలఁగ మిన్నొరయ నొరిమె
నొరల కొరిచి తొరి యనఁగ రేఫ
లెన్మిది యామీఁద నెసఁగె నింక
నె(ఱ)కలు నెఱచియు నెఱు[1](కు)లు నెఱుకయు
నెఱసంజ యెఱుపును నెఱగు చెఱువ

తే. ఎఱుఁగుటనఁ దొమ్మిదేమీఁద నెనయుఁ ఱాలు
యెఱువ దొఱవుల నొఱగాలు నొఱిగెననిన
నొఱపుగలకత్తి యెఱలోన నొఱలు టనఁగ
[2]ఏడుఁఱాలివి ఓమీఁద నేనయు హనుమ! 530

వ. ఇఁక కవర్గమీఁదఁగల రేఫ లెట్టివనిన, 531

[లక్షణసారసంగ్రహము. 3-19]

సీ. కారుక్రొమ్మొగులు తొల్కాఱిఁగర మొప్పంగఁ
గురియఁ గరిసెన మొక్కరుఁడు చేపి
కోరప్పనంబు చేకూర నిడుకరణి
కూర కారాకులు కూరుటయును
గరకరఁ గాలంగఁ గరఁగి కరువుఁబోపి
కోరికి కూరిమి కోరఁజేసెఁ
గరవాలు కరువలి కారింప కూరుకు
కూరుతు కారాట కారనంగఁ

ఆ. గూరనాటినమ్ము కొరప్రాణ మనఁ గారి
యంబును గరి గోరునది కరకరి

---

530. [1]ఎఱుకలు. (ల. సా. సం.)

[2]సప్తసంఖ్య ఱాలోమీఁద జరగు నభవ. (ల. సా. సం.)

కౌరులు కెర లనఁగ కారాది రేఫలు
ముప్పదియును రెండు ముఖ్యచరిత 532

ఇఁక కకారాదిపై ఱకారములు [లక్షణసారసంగ్రహము 3-20]

సీ. కుఱుఁగట కొఱమాలి కొఱఁతవడి కుఱుచ
కఱువునఁ గొఱగాదు కొఱవి యనఁగఁ
గఱటిఁ దెల్పఁగరాదు కాఱియ కఱకంఠ
కొఱలి కొఱలువచ్చెఁ గెఱయ ననఁగ
గఱకులు కుఱుకొని కాఱుడు కొఱపంబు
కొఱగల్గు కుఱుమాపు కుఱకుఱయన
కొఱడల కొఱుకు కాఱులక్కాఱు
దవతికఱపెను కఱపతి[1]

తే. కఱతల కలికి కఱదులు కఱుకటిగొన
కొఱికి కఱుకేకి కొఱుగుట కఱకఱయన
గలకకారాది [2]బండి ఱకారసంఖ్య
తెన్ను ముప్పది నాల్గయ్యె వినజమంత్రి 533

ఇఁక నందు గకారముమీఁదఁగల రేఫ లెట్టివనిన, [ల సా సంగ్రహము 3-21]

సీ. గురువులు పారఁగ గరుదాల్చె మేఱగొర
గరువతనము గఱఁగిరి గురువుగ
గురుసులు గురుగు లెగిరివడి గిరగిర
గురుసు పింగారము గరగ గరిత

---

533 1 పాఠము సరిలేదు. పోల్చుకొనుటకు పాఠాంతరము ఉపలబ్ధము కాలేదు లక్షణసారసంగ్రహమున 3 పాదములే కలవు, ఎత్తుగీతిలోఁ గడపటి రెండు పాదములు మాత్రము కలవు.

533, 2 పెద్ద ఱకారసంఖ్య (ల సా సం, పాఠము) బండి రకారసంఖ్య. (అ. శి. వ్రాతప్రతి)

గౌరాము ప్రగ్గిరి గరిసెఁడు బంగారు
గురుగులు గరువము గోరమనఁగ
నిరువదియొక రేఫ లివి గకారముమీఁద
గఱుపుట కొఱియల గిఱిచి పగఱ

తే. గుఱుతు, గీఱుట గఱి గుఱి గొఱక గొఱిజ
గిఱుక గఱుగులు గుఱుగుఱు గుఱుగు గఱిసె
గఱులు డగ్గఱి గిఱుమెట్లు గుఱుక గిఱికొ
నె నన నొలిరువది గోపరిని ననిలజ. 534

ఇఁక చకారముపై రేఫ లెట్టివనిన —

[లక్షణసారసంగ్రహము. 3-22]

సీ. చేరువ తెచ్చిరి చెచ్చెర చేరిరి
చెఱుపుటచ్చెరువును జోరకయనఁగఁ
జొరవ యచ్చరలనఁ జూరెయచ్చరియము
చిఱిమేనవచ్చిరి చెరిపిరి యనఁ
జిరుగని చెరఁగుల చీరలు నిచ్చిరి
యనరేఫలివి పదునెనిమి దయ్యెఁ
జిచ్చఱపిడుగును జిచ్చఱకును జొఱ
చిఱుకొట్టు చిఱిమి ముచ్చిఱుతనంబు

తే. చూఱ విడుచుట క్రచ్చఱ చుఱచుఱ యనఁ
గఱులు చఱచుట చిఱుపులి గట్లచఱులు
చెఱలుటయు వేలచఱచుట చెఱనిడుటయుఁ
జెఱిసగము చుఱుపుచ్చుట చెఱిగొనుటయుఁ. 535

వ. మఱియును, 536

[లక్షణసారసంగ్రహము. 3-23, 24]

ఆ. చెఱకు విల్లు చెఱపుసేయుట చెఱుచుట
చెఱువు చిఱునగవును జిఱుత యనఁగఁ

ఝుఱుకు ముట్టెననఁగ క్షోణి నిర్వదియైదు
దపరమైన ఱాలు శంభు తనయ. 537

వ. ఇఁక ఝకారంబుపై రేఫలు లేవు. 538

ఝకారము లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-25]

తే. ఝఱఝి ఝెఱిపోతు ఝఱఝఱ ఝాఱెననఁగ
ఝఱిగొనియె ఝుఱుపుచ్చుట ఝిఱిఝిఱియన
ఝొఱఝొఱ యనంగ [1ఝుంఝుఱు నెఱులనంగ]
తొమ్మిదివి ఝకారంబుపై దొడ్డఱాలు. 539

ఇఁక నందు తకారమ్ముపై రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-26]

సీ. తరిచాడె తరిమిడి తరుపఁగాఁ దరచుట
తిరుగుట తిరియుట తిరము తెరువు
తెరలుట తరలఁగ తరఁగ తరతరము
నేర్తురు తోరమ్ము నెత్తురనఁగఁ
చెకతేర వత్తురు తేరా సుగంధంబు
తొరుగుట తరమించి తొరలిక యనఁ
దూరుపునాఁటను సేరంగనేర్తురు
తీరనికిన్కఁబట్ తెరఁగుపనులు

తే. తెరలఁగాఁగాఁచు నెయ్యి కస్తురికి సమము
తీరుపైఁ జిత్తరువు బొమ్మ తారు గనిరి
తెరయఁ దొరితొరి వాండ్రరుదెంతు రనఁగఁ
దపరరేఫ లీక్షణమరుద్బంధులు హరి! 540

ఇఁక తకారంబుపైఁ గల ఱకారంబు లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-27]

సీ. తెఱవలు వాతెఱల్ తెఱచిరి యేత్తెఱ
తెఱఁగుగల్గుటయును దెఱపు లనఁగ

539. 1 ఈ భాగము ముద్రిత లక్షణసారసంగ్రహమున లుప్తము.

దఱుగుట తక్కువ తఱుగుట వెత్తియుఁ
దఱుగుట ఛేదనార్థంబు నయ్యెఁ
దఱియగు నత్తఱిఁ దఱచగు తఱిఁగొని
తొఱఁగుపడుటయును దుఱఁగలింపఁ
దఱిమిచుఁ దొఱఁగమిఁ దొఱఁగులు వోవుచుఁ
దొఱఁగిన తావియుఁ దొఱఁగె ననఁగఁ

తే. దఱగు తుఱుమును డిఱియును దాఱుటనఁగఁ
దూఱు తఱముచుఁ దఱలనఁ దేఱుదురనఁ
దేఱికనుఁగొనఁ దఱలనఁ దేఱమి యనఁ
దఱియఁ జొఱుమనఁ దీఱుగఁ దఱికి ననఁగ. 541

వ. మఱియును, 542

[లక్షణసారసంగ్రహము. 3_28]

తే. తిఱుగఁజేయుఁడు తొఱలను దఱగదీర్ఘ
కన్నుతెఱచుట మఱితెఱగన్ననంగఁ
దఱిమి యనిసేసెఁ దెఱఁగొప్పఁ దఱిగొలుపనఁ
దపదములఱాలు దృక్సముద్రము లనిలఱ. 543

ఇఁక దకారముమీఁది రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3_29]

సీ. దురదుర జూదరి దొరలెల్లఁ గుదురుగ
దొరకోలు దురమాట దొరయుఁడనుటు
దురపిల్లు పెదురుట దొరకొల్పు దొరకొంట
దూరుట దరిద్రొక్కి దొరసి రనఁగ
దరికొనె ననఁ బంచదశరేఫ లవియయ్యె
ముందఱ కాలంబు ముందఱెదురు
నం దొఱలించెద రందఱ మిద్దఱ
మెందఱు వదఱుట కొందఱనఁగ

ఆ నెద్దిఱా యనంగఁ బెద్దఱికం బన
[1]నందఱెన్నఁగాను నిందఱనఁగ
బండిఱాలసంఖ్య పదుమూఁట నగునెన్న
దపరమునను గల్గి తరుచరాఢ్య 544

ఇఁక నకారముపై రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-30]

సీ నరములు నరలును నారులు నేరమి
పేరును నోరును నారసములు
నెరసులు విలునారి నేరుపులున్నారు
నేరేరనంగఁ గన్నార మనఁగ
నేరేళ్లు నురుగులు నెరయంగఁ జల్లుట
నేరక యన వివిన్నియు నవర్ణ
పరము సప్తదశరేఫలు నఱినొప్పుట
వఱయంగ నెఱిదప్పి నఱిగొనెనన

తే నెఱియు నెఱసియు నెఱమంట నెఱఁకులనఁగ
మఱుముగా మఱుమాడెను నెఱసరి యన
నెఱవు నెఱకూరె మఱుపాడె నెఱపె ననఁగ
పేఱుపైఁ గవిసిన విప్పు మాఱు పదులు 545

వ మఱియును, 546

[లక్షణసారసంగ్రహము 3-31]

తే నాఱు విడుచుట నెఱిలేక మూఱటనఁగ
నీఱుగాఁజేయు నెమ్మేలు నెఱపకనుట
నెఱపుగను నెఱివెండ్రుకల్ నెఱమొగమన
నెఱబిరుదు నెఱవాదులు నెఱిచెడ కన 547

వ మఱియును, 548

---

544 [1]నందఱు నెన్నంగ నిందఱనఁగ (ల సా సం, పాఠము గణ భంగము)

[లక్షణసారసంగ్రహము. 3-32]

తే. నెఱికెగట్టుట నిఱుపేద నెఱవువిడిచి
నెఱికె నెఱనారసము నాఁటె నఱుజుపేను
అదిగో నెఱత్రోవ నుఱుమయ్యె నన నవర్ణ
పరము. ఱాలు [1]ముప్పదియాఱు పవనతనయ. 549

ఇఁక పకారముమీఁది రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-33]

సీ. పరఁగనఁ బరువడి పరికింపఁ బురుడిడు
పురుడు సూతక మగుఁ బొరక యనఁగ
బరిమార్చిరి యన దెప్పర మిప్పరుసనఁగఁ
బొరిపొరి పరుసనఁ బొరిగొని రనఁ
బురపురఁ బొక్కుంగఁ బొంపిరి వోరఁగాఁ
బెరిఁగె వర్ధిలె ననఁ బెరుఁ గనంగఁ
బరిచనుదెంచె నేర్పరి పెనుపరి పోరి
పోరితం బనఁగను బొరలితి మనఁ

తే. బరపుగలచోటఁ బరపులు పరుసములును
బేరునామంబు పరుసంబు పోరచి యనఁ
బెరడనఁగ దొడ్డి పరితేనె పెరయనంగ
బేరె నెయ్యనఁ బరిగొనె బేరుర మన. 550

వ. మఱియును, 551

[లక్షణసారసంగ్రహము. 3-34]

తే. పొరుగు చప్పరంబును బొరపొచ్చెము పురి
కొల్పుపోరామి పొరిగడుగు పిరిగొనుట
పొరయ నీపవర్ణోపరిఁ బొలుచు రేఫ
లెన్న నలువదిరెండయ్యె నినజమంత్రి. 552

---

549. [1]ముప్పదిరేడు. (ల. శి. వ్రాఁతప్రతి. శా.)

ఇఁక ఱకారము లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-35]

సీ. పఱచెను వేగంబ పఱపెద పఱపితి
పఱివోయెఁ బఱచిన పాట్లనంగఁ
బిఱికితనమును నంపఱ పఱియలనఁగఁ
బఱిగొని పఱిమార్చెఁ బిఱుపని యనఁ
బఱివఱిగాఁ జేయఁ బిఱుఁదనఁ జొచ్చెను
బెఱమూఁక పెఱచేతఁ బఱపనోపఁ
బిఱిఁదికిఁ బాఱెఁ జూపఱ పఱివోయెను
బెఱిగినచందంబు పిఱుఁదు అనఁగఁ

తే. బఱవక పఱచు పాఱించుఁ బఱువుటనఁగఁ
బాఱుఁడన విప్రుఁడంబులు పాఱుటయును
బొఱకవురియలు తెప్పఱ పఱిపఱియలు
పెఱికెఁ గోఱలు పెంపఱు పొఱయనంగ. 553

వ. మఱియును, 554

[లక్షణసారసంగ్రహము. 3-36]

తే. పెఱిగె నట్లనఁ బిఱిపెడి పెఱికివచ్చెఁ
బఱపయినపట్ల బఱచిరి పఱవ నవఁగఁ
బఱిక గఱుపాఱెఁ జిక్కులుపఱచి రనఁగ.
ప[1]పరములు ఱాలు గతిగతుల్ పవనపుత్ర. 555

ఇఁక బకారంబుమీఁది రేఫ లెట్టివనిన [లక్షణసారసంగ్రహము. 3.37]

సీ. బూరుగుచెట్టగు బూరుగ వాద్యంబు
బేరంబు [1]బురదయు బేరజములు
బరిగట్టె బారెఁడు బరవసంబును బారు
బారమ్ము లేసిది బాదివడియె

---

555. [1]పపరమయిన ఱాల్కగతిసతుల్ పవనతనయ (అ. శ. వ్రాఁతప్రతి.)

556. [1]బురడయు. (ల. సా. సం)

బూరెలు బోరలు బోరగిలంబడె
బోరని ²మ్రోసెను బూరటిల్లె
బురుజులు ³గజ్జెలు బెరసెనుబీరమ్ము
బరిమైని బరులుబ్బె బరువు బరడు

తే. బిరుదు బురబురఁ బొంగె నిబ్బరము నబ్బు
రం బనఁగ నివి యీ బవర్ణంబుపైని
సప్తవింశతి రేఫలు జరుగునయ్య
⁴అనిలసుత ! సేవకవిధేయ ! ఆంజనేయ ! 556

ఇఁక ఱకారమ్ములు, [లక్షణసారసంగ్రహము. 3-38]

తే. బిఱుసుముట్టించె బిఱుసులు బిఱులులెందు
బఱ¹బిఱ నెఱపివైచె దబ్బఱ లనంగ
బఱబఱన నీడ్చె బిఱుపోయెఁబనియన నివి
బపరముల ఱాలుగిరి సంఖ్యఁబరఁగె హనుమ ! 557

ఇఁక మకారముమీఁది రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-39]

సీ. మురిసెను దొండ మామరదంతికిని నన
మొరపటాలును దేంట్లు మొరసె ననఁగ
మారట మూర్తులు మేరలు దప్పిరి
మారిమసఁగుటను మోర లనఁగ
మురియలు తునుకలు మరియాదగ్రుమ్మరి
మరిగించుకొనుట వేమా రనంగ
మరలుట మది మేర మెరమెరవసమరె
మురిపెంబు తామరల్ మురమురయన

---

556. ²పోకను.
³గజ్జాలు. (ల. శి. వ్రాఁతప్రతి పాఠములు]
⁴యాజిసుత సేవకవిధేయ యాంజనేయ. (ల. సా. సం.)

557. ¹బఱనఁద్రిప్పివైచె. (ల. సా. సం.)

ఆ. మరులుడుపుట మొరడు మారేళ్ల మిరియంబు
సుమ్మర యనఁగల్గె సొరిది నున్న
మపర దేశలోను మఱి యెంచి చూడంగ
నిరువదియును నాల్గు హరకుమార! 558

మఱియు మకారముమీఁది ఱకారములు, [లక్షణసారసంగ్రహము. 3-40]

సీ. మఱి మేఘపుమెఱుఁగు మెఱచునొకోయని
మఱతుఱు మెఱుఁగెక్కు మొఱసి యింక
మాఱట నోళ్లను మఱచి దిక్కులుసూచి
మఱతును నేనును మాఱడుగుట
ముఱిమొండె మనుటయు ముమ్మాఱు వేమాఱు
మెఱములు వైచెను మొఱయిడిరన
మొఱఁగుచు మఱచిన మఱువక మఱియును
మిఱుమిట్లు గొనియును మెఱయు మెఱసి

తే. మీఱు మీఱియు మెఱములు మెఱుఁగులనఁగ
మఱపు ముఱిముఱి చీఁకటి మఱఁగు మఱఁది
మఱలఁ గ్రమ్మఱి పల్మఱు మాఱియనఁగ
మాఱుమొగమును మఱపు నేమఱియనంగ. 559

[లక్షణసారసంగ్రహము. 3-41]

తే. మాఱుపడుటయు పెడమఱి మఱఁదలనఁగ
మొఱకు మఱునాఁడు మిఱుచూపు మఱఁపుకొనుట
మఱుమఱువులును మఱతేక మఱకు వనఁగ
మపరమున ఱాలు మునిగతుల్ మారుతసుత. 560

ఇఁక రేఫ మెట్టిదనిన [లక్షణసారసంగ్రహము. 3-42]

ఆ. రేయి రిచ్చ రిత్త రేయెండ రెండన
రూఢిరేకు రాదు రూపు రమణ
రమ్ము రార రోఁజు రాగిల్లి రాచూలి
రవ్వ రాయిడియును రాలుటయును. 561

[లక్షణసారసంగ్రహము. 3-43]

తే. రారు రాయంచ రాయుచు రాయుటయును
రక్కసియు రోయు రూపింప రంకెలనఁగ
రూపెదను (రేపు) రాతిరి రుచియనంగ
*ముప్పదర్ణముల్ రేఫాది నొప్పు హనుమ. 562

ఇఁక ఱకారములు, [లక్షణసారసంగ్రహము. 3-44]

ఆ. ఱేఁడు ఱెప్ప ఱాచ ఱివ్వన ఱంపిల్లు
[1]ఱిక్క ఱెక్క ఱేసు ఱేపు ఱేవ్వు
ఱవిక ఱట్టు ఱంకు ఱాఁగ ఱంకించుట
యనఁ బదేను ఱాదులయ్యె హనుమ. 563

ఇఁక వకారముమీఁది రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము. 3-45]

సీ. వారించు వారికి వారకంబుగ విరుల్
వారక యిందు నెవ్వరికి నీకు
వరిపంట తలవరుల్ వరుస నార్వురు గాచి
పేరంబు వెరపున వెరసు లిడిరి
వరవళ్ళ విరవిర వారనిసేసల
విరియంగఁ జల్లిరి విరియుటయును
గాఱ్వురు నిరువురు పల్వురు నెవ్వరు
వీరల వరిటంబు వారువములు

---

562. * "రూపెదను రాతిరి రుచియనం" అను ల. సా. సం. పాఠమును గ్రహించిన 29 పదములే వచ్చును. ల. శి. సవరింపఁబడిన "రూపెదను (రేపు) రాతిరి రుచియనంగ" అను పాఠమును గ్రహించిన ముప్పది పదములు వచ్చును.

563. 1 ఱెక్క ఱేక ఱేను ఱేవు అవిక
ఱట్టు అంకు ఱాఁగ అంకించు తోయున. (ల. శి. వ్రాఁతప్రతి)

తే వరుజు గట్టిరి యోవరి వారకులన
వీరలన దేవరన సాటి వేరియనఁగ
వరుసనంగను నిన్ని వవర్ణపరము
రేఫ లివియయ్యె ముప్పదిరెండు హనుమ 564

[లక్షణసారసంగ్రహము 3-46]

తే వఱలె ననఁగను వేడుక విఱిగె విల్లు
వెఱఁగుపడి యాజి విఱుఁగుట విఱిచెననఁగ
వెఱమృగంబులు వెఱవెఱ వెఱచఱవఁగ
వఱడు గూసెను వేఱొక వెఱగుతోడ 565

తే వఱుతఁ ద్రోవఁగ విఱివిది వెఱచి వఱచి
వఱద యనఁగను నెండిన వఱుగనంగ
నమరు చిఱిగాలి విఱిపొల్లు ననవవర్ణ
పరము ఱాలివి యిరువదో పవనతనయ! 566

ఇఁక సకారముమీఁది రేఫ లెట్టివనిన, [లక్షణసారసంగ్రహము 3-48]

తే సరకు సెరబడి సైరణ సరులనంగ
సరుకు సేయక సురిఁగిరి సొరిది యనఁగ
సురియ సోరనగండ్లును సూరెలనఁగ
సారెసారెన సొగటాల సారెలనఁగ 567

[లక్షణసారసంగ్రహము 3-49]

తే సిరియనంగను లక్ష్మియౌఁ జేపరనఁగ
నేసరుల నెక్కి తనసరి నేపిరనఁగ
సప్తదశరేఫలయ్యె సాక్షరముమీఁద
జానకీ జాని చరణాబ్జ చంచరీక 568

[లక్షణసారసంగ్రహము 3-50]

క మును నన్నయభట్టాదులు
మునుకొని రేఫలు ఱకారములు కృతులం గూ

ర్చిన పలుకులేర్పరించితి
ఘనులిఁక మఱి గలిగెనేని గ్రక్కొనఁగఁదగుఁజా. 569

అన్నారిఁక మదీయము —

తే. రేఫలు, ఱకారములు చెప్పలేక కాదు
చిత్రకవి పెద్దనార్యుండు చేసినట్టి
లక్షణమె యేను లక్ష్యంబుఁ వ్రాసినాఁడ
ఘనుల లక్షణములు వ్రాయఁ జనుటఁగృష్ణ! 570

మఱియు నీరేఫ ఱకారంబులకు నన్నభట్టుగారు ఆంధ్రకవిచింతామణి యందు శ్లోకము —

శ్లో. †రలఘువశ్శిఖి శైలాగ్న యోఽన్యేఱ గజబర్హిషః
లఘుర్నాస్తి ఱకారస్య లఘుస్సస్య క్వచిత్ క్వచిత్. 571

శ్లో. *తత్సమగస్తద్భవగో దీర్ఘైకాక్షర గశ్చరేఫస్స్యాత్;
నాన్యేషాం ద్వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యంస్యాత్. 572

వ. టీక - శిఖిశైలాగ్ని = 3౹3 తేలుఁగున రేఫలున్ను, ఱగజ బర్హిషః = 3౹౦ ఱకారములున్ను కలిగియుండును. ఱకార పరాన రేఫ లేదు. సకార పరాన బండి ఱకారము లేదు. తద్భవ తత్సమ పదములతోనున్ను, దీర్ఘ ఏకాక్షర పరాననున్ను బండి ఱకారము రాదు. రేఫ ఱకారములకు యతిప్రాసశ్లేషలకు విరుద్ధము అన్నారిది రేఫ ఱకారపద్ధతి. సమాప్తము.

శ్రీశ్రీశ్రీశ్రీ శ్రీఁజేయునా. 573

571. †ఇది అధర్వణకారికావళిలోనిది. [సంజ్ఞ. 24]

572. *ఇది యార్యావృత్తపాదమేకాని ఆంధ్రశబ్దచింతామణి ముద్రితప్రతి యందుఁ గానరాదు. బాలసరస్వతి యాహోబలపండితీయములలో వ్యాఖ్యాతముగాదు. 'నాన్యేషాం' అనునది ఆం. శ. చిం. లోఁ గలదు. [సంజ్ఞ. శ్లో. 10]

ఇఁక నందు,

విభక్తి పద్ధతి లక్షణము

క. వెలయు నిడఁ బులక లలకలు
పులకము లలకములు హంసములనఁగ హంసం
బులు నా హంసలనఁ దరం
గలనఁ దరఁగములనఁ దరఁగలనఁగ కృష్ణా! 574

పులకలన్నందుకు ప్రయోగము [1]ప్రబంధ పరమేశ్వరుఁడు, అరణ్యపర్వము గీతిపాదమున లక్ష్యము. [7-33]

ఆ. ఆ మనోజ్ఞరత్న మక్కునఁ గదియించి
పులక లెగయఁగొంత ప్రొద్దు విభుఁడు
జానకీకుచాగ్ర సంగమ సుప్తుఁడై
నట్లయుండె ముకుళితాక్షుఁడగుచు. 575

'తరగల' న్నందుకు ప్రయోగము భాస్కరరామాయణము శార్దూల వృత్తము ౨-వ పాదమున లక్ష్యము, [యుద్ధ. ప. 142]

శా. జ్యా ఘోషంబు నిరంతరం బగుచు మ్రోయం బెల్లుదంభోళి ధా
రాఘోరాస్త్ర పరంపరల్ దరఁగలై రాజిల్ల నాపూరితా
మోఘావృత్తిఁ(దనర్చు రామధనురంభోరాశి దోర్విక్రమ
శ్లాఘాగాథము నేఁడు ముంచుఁబెలుచన్ లంకాపురీ ద్వీపమున్.) 576

అందు హంస లన్నందుకు శబ్దశాసనుఁడు, అరణ్యపర్వము కందము ౨-వ పాదమున లక్ష్యము, [2-18]

క. దమయంతికి నలునకు నం,
గమ కారణదూతయైన కలహంస మనో
జ్ఞ మనుష్య వాక్యముల న
ద్దమయంతికి హర్షమెసఁగఁ దానిట్లనియెన్. 577

575. [1]శబ్దశాసనుఁడు. (ఉ. శి. వ్రాఁతప్రతి)

'హంసలు' అన్నందుకు సోమయాజి కర్ణపర్వకందము ४-వ పాదమున లక్ష్యము, [2-60]

క బలశాలియైన హంసముఁ
బిలిచితి పురుడించి పారె బేలుఁ దనమునన్
[1]గలవేయింతకుమును హం
సలతోఁ బురుడించు వాయసంబులు జగతిన్ 578

రామభద్రయ్యగారు, [కవిజనసంజీవని 2-1]

తే స్విత్వము విసర్గలోపంబు వెలయుచోటఁ
జను సుకారాంతశబ్దంబు తెనుఁగుసేయ
రఘు రఘువు బాహు బాహువు రాహు రాహు
వూరు వూరనమఱి మేరు మేరువనఁగ 579

అందు రఘువన్నందుకు ఆదిపర్వము శబ్దశాసనుఁడు మత్తేభము ३-వ పాదమున లక్ష్యము, [2-221]

మ రజనీనాధకులైక భూషణుఁడవై రాజర్షివై ధారుణీ
ప్రజనెల్లన్ దయతోడ ధర్మచరితన్ బాలించుచున్ దొంటి ధ
ర్మజు నాభాగు భగీరధున్ బృధుగయున్ మాంధాతృరామున్ రఘుఁ
విజయున్ బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాత పారీక్షితా 580

'బహు' శబ్దమునకు ప్రయోగము సోమయాజి విరాటపర్వము గీతి ३-వ పాదమునను లక్ష్యము, [2-7]

తే నేల నాలుగు చెఱఁగుల నృపుల కొలువు
లందు నేను వర్తించితి నవనినాధ!
అగ్గలించి నాయెదుట బాహుప్పళించి
కడఁగఁ జాలిన మల్లులఁగాన నేను 581

578. [1]కలదే (అ శి వ్రాఁతప్రతి పాఠము)

'రాహు' శబ్దమునకు ప్రయోగము సోమయాజి (*శల్య)పర్వము శార్దూలము ౪-వ పాదమున లక్ష్యము, [2-240]

క ఉర్వీచక్రము వడఁకెన్
ఒర్వము లేకయును రాహు భానుని బట్టెన్
పర్వతములురిలెవరభుయి
సర్వదిశలనటిచెనభము శర్కర గురిసెన్ 58?

'ఊరు' అన్నందుకు ప్రయోగము సోమయాజి కర్ణపర్వము శార్దూల వృత్తము ౪-వ పాదాది లక్ష్యము, [3-210]

శా లీలన్ గేల నమర్చు మత్తగజకేళీ సుందరోల్లాసమా
భీలత్వం బొనరంగఁ ద్రిప్పుఁజదలన్ బృథ్వీస్థలిన్వైచు ముం
గాలన్ ద్రొయు మొగంబుఁ ద్రేయు దిశలుఁగస్ఫూర్తి వీక్షించు మోఁ
కాలూరుల్ పయిఁ గ్రమ్మఁ లేచు మెడ విక్కన్ ద్రొక్కు నిల్చున్నగున్ 583

'మేరు' అన్నందుకు ప్రయోగము పాండురంగమహాత్మ్యము శార్దూలము ౧-వ పాదమున లక్ష్యము, [1-8]

శా మీఁదం దారధరాధరంబుగల యా మేరున్నగంజాలి త
త్తాదృక్తుండ రుచిం దలిర్చు ఖగయూథస్వామి హేమప్రభా
ప్రాదుర్భావ శుభప్రభుండు మనుచున్ రామానుజామాత్యశ్రీ
వేదాద్రీశు విరూరి మందిరు జగద్విఖ్యాత [1]చారిత్రునిన్ 584

రామభద్రయ్యగారు లక్షణము, [కవిజనసంజీవని 2-15]

క పరఁగున్ గొన్నిటఁ దిర్య
క్స్వరమైన పదంబు పురుషపదవాచకమై
యురగులు సముద్రుఁడనఁగా
నురగములు సముద్రమనఁ బయోజదళాక్షా! 585

---

582 *కర్ణపర్వము అ ౩ వ్రాఁతప్రతి

584 [1]కీర్తిశ్వరున్ (పాండు రంగ)

'ఉరగు' లన్నందుకు ప్రయోగము శబ్దశాసనుఁడు ఆదిపర్వము చంపకము ౨-వ పాదమున లక్ష్యము, [1-105]

చ. అరిది తపోవిభూతి నమరారుల బాధలు పుట్టకుండఁగా
నురగుల నెల్లఁగాచిన మహోరగ నాయకుఁడున్న మత్సురా
సుర మకుటాగ్ర రత్నరుచిశోభిత పాదునకద్రినందనా
వరునకు భూషణంబయిన వాసుకి మాకుఁ [1]బ్రసన్నమయ్యెడుఁన్. 586

పన్నగులన్నందులకు ప్రయోగము ఎఱ్ఱాప్రగడ అరణ్యపర్వము కందము ౩-వ పాదము లక్ష్యము. [4-100]

క. మృగయార్థమరిగి హిమవ
న్నగములయందు నను బవననందనుఁడొక ప
న్నగు చేతఁ జిక్కువడి యి
మ్మగ ధర్మజు చేతఁ దాను మోచితుఁడయ్యెన్. 587

[కవిజనసంజీవని. 2-20]

క. చరితము చరిత్రమొక యెడఁ
బరఁగున్ స్త్రీలింగరీతిఁ బద్మాక్షభవ
చ్చరిత జగన్నుతమగునా
చరిత్ర శక్రాది దివిజ సంసేవ్యమనన్. 588

చరిత యన్నందుకు ప్రయోగము సోమయాజి ఉద్యోగపర్వము గీతి ౨-వ పాదమున లక్ష్యము. [2-50]

తే. హితవు కర్తవ్య మెఱిఁగించితీవునాకు
ధర్మపుత్రు చరిత విదితంబు నీకు
అట్లు గావున వినిపింపు మఖిల వాక్య
జాలములయందుఁ జిత్తోపశమముగాగ. 589

686, [1]ప్రసన్నుఁడయ్యెడుఁన్. (సంశో. భా.)

లక్షణము, [కవిజనసంజీవని. 2-31]

ఆ. పంచమీ విభక్తి [1]పరఁగిన మధ్యన
కారలోపమగు వికల్పముగను
విష్ణుభక్తుఁడొకఁడు [2]విష్ణునకంటెను
గలఁడె వేల్పు కృష్ణుకంటె ననఁగ. 590

ఇందుకు ప్రయోగము సోమయాజి కర్ణపర్వము సీసము నాలుగు పాదము లను లక్ష్యము. [2-24]

సీ. ధాత్రీశ్వరుఁడు కిరీటముఁ జోరి మగఁటిమిఁ
బాపిన యంగారపర్ణుకంటె
ఘోషయాత్రా విధిఁ గురురాజుఁ జెఱవట్టి
మానమేదిన చిత్రసేనుకంటె
ఖాండవోద్యానంబుగావనేరక సిగ్గు
పడిచన్న నిర్జర ప్రభువుకంటె
క్రీడాకిరాతుఁడై క్రోధంబునకుఁగొంగఁ
బెనఁగి చిక్కిన త్రిలోచనునకంటె

ఆ. [నెక్కుడైన వీరుఁడే నర్జునునితోడఁ
బోడుతు నొడుతుననినఁ బోలుఁగాక
వినుము సూత తనయ! మనబోఁటు లాతనిఁ
జెఱుతుమనుట నోరి చేటుగాదె.] అన్నారు. 591

[కవిజనసంజీవని. 2-2]

తే. ఏకవచనంబె కేలున కిరులకెల్ల
బహువచనమై తగుముఖాది బాణుకేలు
దునిమెనన సమ్మహాత్మ భక్తులు జయింతు
రిరులడఁచు సూర్యుకైవడి దురితమనఁగ. 592

590. [1]పట్టున. (క. జ. సం.)
[2]విష్ణుని. (క. జ. సం.)

[కవిజనసంజీవని 2-33]

క పలుకంజెల్లు విశేషణ
ములు మఱి షష్ఠికిని బ్రథమము ల్పరలందుఁన్
గలరా భువనానఁ దో
హలబాహా బలుఁడు [1]నీరజాతునికన్నన్ 593

ఇందుకు ప్రయోగము సోమయాజి, భీష్మపర్వము కందము. [2-392]

క అపరాహ్ణ సమయమున న
ట్లుపమాతీతాతి ఘోరయుద్ధంబయ్యెన్
విపుల భుజబలుఁడు భీముని
కపరిమిత బలుండు కౌరవాధీశునకున్. 594

[కవిజనసంజీవని 2 36]

క తెనుఁగు కృతుల స్త్రీలింగం
బునకు విశేషణము పున్నపుంసకములచే
తనములఁజెల్లు యశోదా
తనయ కృపాదృష్టి సౌఖ్యయుతఁ జూనఁగన్. 595

ఇందుకు ప్రయోగము శబ్దశాసనుఁడు సభాపర్వము కందము. [1-70]

క వరుణసభసర్వలోకో
త్తరముజ్జ్వల మణిమయము సితప్రభమతి సు
దర మందుండును వరుణుఁడు
వరుణానీ సహితుఁడై ధ్రువంబగ నెమ్మిన్. 596

[కవిజనసంజీవని 2-37]

క తెలిఁగింపఁగ బహువచనం
బులకైనను నేకవచనము విశేషణమై

---

593 [1] నీరజాతునకనఁగన్ (క జ సం)

నిలుచుఁ బ్రాణపదమ్ములు
వెలిగా హరికీర్తితతులు విఖ్యాతమనన్ 597

ఇందుకు ప్రయోగము శబ్దశాసనుఁడు ఆదిపర్వము, మాలిని వృత్తము లక్ష్యము [2-81]

మాలిని సురపతి సభఁ జూడన్ జూడ నంగార వృష్టుల్
గురిసె గులిశధారల్ కుంఠితంబయ్యె దిక్కుం
జరమదములడంగెన్ సర్వదిక్పాలకాంతః
కరణములు భయోద్వేగమ్ములై సంచరించెన్ 598

వ ఇది విభక్తి పద్ధతి ఇఁక నందు, 599

విభక్తి సంధిక్రమ లక్షణము

రామభద్రయ్యగారు [కవిజనసంజీవని 4-1]

క చెన్నగు నకార పొల్లుల
కున్నచ్చులతోడి సంధిగూర్పఁగ నొకటన్
పన్నగ శయనుఁడు హరియిం
చున్నఘములు భక్తులైన సుజనుల కనఁగన్ 600

నకారపొల్లుమీఁద అచ్చుసంధిచేసియు ప్రయోగించినందుకు శబ్దశాసనుఁడు, అరణ్యపర్వము చంపకము ౨-వ పాదమున లక్ష్యము, [1-321]

చ వరదుఁడు పార్థశౌర్యవిభవంబున నాతనిధైర్యవృత్తికి
న్నరుదుగమెచ్చి సన్నిహితుఁడయ్యె జటామకుటేందురేఖయున్
గరమున శూలమున్ గరళకాల గళంబు బృహద్గజాజి నాం
బరముఁ దృతీయలోచనముఁ బన్నగహారము లొప్పుచుండఁగన్ 601

మఱియు శబ్దశాసనుఁడు ఆదిపర్వము, మత్తకోకిలము ౪-వ పాదమున నకారపొల్లుమీఁద అచ్చుప్రయోగము లక్ష్యము, [7-142]

మత్తకోకిలము మానితంబగునాతపంబుక్రమంబులోక పరాభవం
బేనుసేయఁగఁబూని చేసితి నిట్టియొక్క ప్రతిజ్ఞ, మున్

దీనినెట్టులఁ గ్రమ్మఱింతు మదీయ [1]భాషణ మెన్నఁడు
న్నే(న)మోఘము[2]సుమ్ము దిగ్ధరణీందుభాను తెలుంగఁగన్ 602

(ఇందుకు) లక్షణము, [కవిజనసంజీవని 4-3]

తే. అచ్చుపై నచ్చు సంధిసేయంగఁ జెల్లు
సకల శుభములు శౌరిచ్చు జనులకనఁగ
నతని నుతియించు భక్తులే యధికులనఁగ
కినుకుడుఁగఁ గంసు నడఁగించెఁ గృష్ణుఁడనఁగ. 603

వ. మఱియును, 604

[ఆంధ్రభాషాభూషణము ప 79]

క. అచ్చుగఁ బెఱ యచ్చులపై
నచ్చు యకారంబుఁ దాల్చు నదెలా యేఁతే
యిచ్చె యపూర్వమొకో యంది
యచ్చెరువై యూనికి నానుదాహరణంబుల్. 605

క. క్రియలును విభక్తులును న
వ్యయములు సంస్కృత పదంబులైనను నొకచో
శ్రేయమై తెనుఁగునఁ దగు దు
ర్జయ దైత్యచమూ విభంగ! శార్ఙ్గ రథాంగా! 606

ఇందుకు లక్ష్యము —

క. మనసా భజింతు సతతం
బున నో దేవా! నమోస్తు మురదానవ భం
జన! శరణు, శరణ్యంబో
జనార్దన! యనంగ వికచజలజదళాక్షా! 607

---

602 [1]భాషణ మెన్నఁడుఁగా ఏని మోఘము సుమ్ముల (అ శి వ్రాఁతప్రతి).
[2]న్నెని మోఘము గాదు దిగ్ధరణీ రపింపు తెలుంగఁగన్. (సం. శో. భా.)

ఇందుకు ప్రయోగము సోమయాజి, విరాటపర్వము, నాంది, ఉత్పలము ౪-వ పాదమున లక్ష్యము, [1-1]

ఉ శ్రీయన గౌరినాఁబరఁగు చెల్వకుఁ జిత్తము పల్లవింప భ
[1]ద్రాయతమూర్తియై హరిహరంబగు రూపముదాల్చి "విష్ణురూ
పాయ నమశ్శివాయ!" యని పల్కెడు భక్తజనంబువైదిక
[2]ఘ్యాయిత కిచ్చమెచ్చు పరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్ 608

మఱియు ప్రౌఢకవి మల్లనగారు రుక్మాంగదచరిత్ర సీసము, లక్ష్యము, [3-179]

*సీ దంభోళి ధరసతీ తాంబూలపేటీషు
దహన బింబాధరా స్తనభరేషు
శమన శుద్ధాంత యోషా ఫాల భాగేషు
నిర్‌ృతి సాధ్వీముఖ నీరజేషు
కంధి నాయకి బాలికా కర్ణపత్రేషు
గంధ వాహాంగనా కచభరేషు
రాజరాజాన్తః పురస్త్రీ కరాగ్రేషు
గరకంఠకామినీ కటితటేషు

తే చంద్ర శకలంతి హారన్తి చందనన్తి
విశద హాసన్తి హీరన్తి విచికిలన్తి
దర్పణన్తి దుకూలన్తి తవయశాంసి
క్లేశభవభంగ! యిష్టకామేశలింగ! 609

608. [1]భద్రాయిత (అప్ప 3-1౬8)
[2]"ధ్యాయత" అని ● శి వ్రాఁతప్రతి

609 *అ శి వ్రాఁతప్రతియందలి సీసపాదములలో "కంధి, గంధ" ఇత్యాదులందు బిందువు, గీతిపాదములలో "శకలన్తి, హారన్తి" అను పదములందు పరసవర్ణానునాసికముగ లిఖింపఁబడెను

క. రాజశ్శబ్ద జకారము
రాజిల్లఁగ నణఁగియుండు రాయంచన రా
రాజన వలరాయఁడన స
భాజననుత యనఁగఁ గృతుల భాసిలుఁ గృష్ణా! 610

వ. ఇది సంధిక్రమ పద్ధతి. ఇఁక, 611

షట్సంధులు

అనంతనగారు, [*ఛందోదర్పణము. 4 : 37-122]

క. క్రమమున[1] నేఁ జెప్పిన దో
షములం దత్యుత్కటము విసంధికమని రా
ది మునులు దత్పరిహారా
ర్థముసంధి సమాసములు [2]దిరంబునఁ దేర్తుౘ. 612

[1]నిటు. (ఛం. ద.)

[2]దిరంబుగఁ జేర్తుౘ. (ఛం. ద.

తే. సంధిఁ దెలిపెడుచో సూత్రసమ్మతముగఁ
దొలుతఁ బల్కఁ జూపెడు వర్ణముల విసంధి
నాఁటుకొనదు శ్లిష్టోచ్చారణంబుఁజేసి
చూపునదియె నిశ్చయసంధి సూచకంబు. 613

తే. పరఁగుఁ దుక్సంధి స్వరసంధి ప్రకృతిభావ
సంధి వ్యంజనసంధి విసర్గసంధి
[1]స్వాది సంధియునైన షట్సంధులందుఁ
బ్రకృతి యనుసంధి యదియాంధ్రభాష పొరదు. 614

---

612. *ఇటనుండి (ల. శి. 610-696.) ఛందోదర్పణములోని పద్యములు [4 : 37-122] సంగ్రహింపఁబడినవి.

614. [1]స్వాది సంధి నా షట్సంధులందులోనఁ
బ్రకృతిసంధియన్నది యాంధ్రభాషఁజొరదు. (ఛం. ద.)

[తుక్సంధి]

క. పదమధ్య దీర్ఘలఘువును
బదాంతలఘువును ఛకారపరమై యూఁదున్
మదిమ్లేచ్ఛుఁడు తుచ్ఛుఁడనన్
ద్రిదశచ్ఛత్రమన నీగతిన్ దుక్సంధిన్ 615

తే. లలిఁబదాంత దీర్ఘము వికల్పంబుపొందు
పుత్రికాచ్ఛత్ర మాత్మజాఛత్రమనఁగ
నటఁబదాంత దీర్ఘంబయ్యు నాఙ్ప్రయుక్తి
నిత్యమాచ్ఛాదనంబని నెఱయమూఁదు 616

అందు

స్వరసంధి

క ధర అ ఇ ఉ ఋ ఌ సవర్ణము
పరమగుచో దీర్ఘమగు సువర్ణాద్రియనన్
శరదీంద్రుఁడన బహూదక
సరపియనఁ బితౄణములు వెసందీర్ఘమనన్ 617

క చెచ్చెర ఇ ఉ ఋ ఌ మూఁటికి
నచ్చుపరంబైన యవరలాదేశమగున్
హెచ్చుగ దధ్యన్నంబనఁ
బెచ్చుగ మృద్వన్నమనఁగఁ బిత్రర్థమనన్ 618

తే. సరవి నీనాల్గుపదమధ్య సంధులందు
నప్రసిద్ధ మేకారాంత, మైత్వమునకు
నోత్వమునకు నౌత్వమునకు నొగిఁబదాంత
సంధినగు విశేషంబు లేచందమునిన 619

క గోశబ్దముపై నవజా
దేశమున గవాక్షమనఁగ దీపించు నవా

దేశము ద్యోశబ్దముపై
నాశక్రుండు దవధీశుఁడ[1]న చ్ఛంధిన్ 620

క. వైశిఖరాచ్ఛన కాయా
దేశంబగు సంధి రాయధీశ్వరుఁ డనఁగా
గ్లౌశిఖరాచ్ఛన కావా
దేశంబగు సంధి గ్లావుదీర్ణ యనంగన్ 621

క. మొదలి అకారము ఇ ఉ ఋ ఌ
పొదలిన నేత్వమును నోత్వమును రేఫయుఁ బెం
పొదవు సురేంద్రుఁ డనఁగ నీ
రదోత్కరంబనఁగ సంధి బ్రహ్మర్షులనన్ 622

తే. ఇత్వ ముత్వ మోత్వం బైత్వ మౌత్వ మైదు
నాదియై ఋకారము పరమైనచోట
మహితకవ్యృద్ధి మన్వృద్ధి మఱిద్యవృద్ధి
యద్ది రాయ్యృద్ధి గ్లావృద్ధి యనఁగఁ బరఁగు 623

క. వశగతి ఋణపద మధికపు
దశఁబ్రవసన కంబళార్ణదశ వత్సతరా
ఖ్యశిఖరిసంఖ్య పదంబులు
రశిరస్కార మొంది ప్రార్ణాదులగున్ 624

క. ఐలగునే ఐలోబా
లౌలగు నాద్యంతమునకు నఖిలైక విభుం
డా లలితైశ్వర్యుఁడు స
త్యాలాపౌదనుఁడు భవమహౌషధ మనఁగన్. 625

తే. అత్వమున కోతు వోష్ఠమంత్యమునఁ గదియఁ
గలుగు నోత్వోత్వయుగ్మ వికల్పసంధి

620. [1]సత్సంధిన్ (ఛం ద)

అరయనల్పోతు మఱియు నల్పొతువనఁగ
నాఁగె బింబోష్ఠి నొక్క బింబౌష్ఠి యనఁగ. 626

ఆఙ్ప్రియోగ చతుష్టయము

క. అందముగ నీషదర్థము
నం దాతుద నుత్వ మోత్వమై యోష్ణమగుఁ
జెంది క్రియాయోగము తుద
యందలి యత్వ మది యాత్వ మావన మనఁగన్. 627

క. ఇల మర్యాదాదులయం
దలి యత్వం బాత్వమై పొదలు నాద్రియనన్
లలి నభి విధ్యాదుల యం
దలి యత్వము నాత్వమై పొదలు నాద్రియనన్. 628

తే. ఈషదర్థమనఁగ నించుక [1]యనఁ గ్రియా
యోగమనఁగ [2]సత్క్రియోపయుక్తి
అంతదాఁక ననుట యైనమర్యాద
[3]ఆవియనుట యర్థ మభివిధికిని. 629

క. ఈనాల్గిట నుపసర్గయ
కౌనఁగలిగె సంధి యట్లుగావు ప్రకృతిభా
వానుగతాకారము లవి
జానుగఁ దెలుఁగునకుఁ జొరవు సంధికలియమిన్. 630

క. ప్రతిషేధాకారోత్తర
గతశబ్దాద్యచ్చులవి నకారము లగునా
శ్రితులకుఁ బంకజనేత్రుఁడ
నతిదూరుం డనఁగ నతఁ డనాద్యంతుఁ డనన్. 631

---

629. [1]యుగ. (ఛం. ద.)
[2]సత్క్రియోపయుక్తి. (ఛం. ద.)
[3]ఆవియనుట వనుట. (ఛం. ద.)

అందు

వ్యంజనసంధి

క. పొడవగు దిగిభ మజంతము
షడంగములు జగదరిష్టశాంతి సుబంతం
బడరె ననఁ దృతీయము లల
వడు వర్గవ్యంజనములపై నచ్సంధిన్. 632

తే. షడృతు ధర్మభూషిత తరుషండలక్ష్మి
నిర్మలాబ్వృద్ధ దీర్ఘిక నిజవిశిష్ట
వాగృజుత్వంబు భవదృషిత్వమున కనరె
నాఁగ ఋత్వవర్గ వ్యంజనముల సంధి 633

తే. ఆదిజఞణనముల పోల్లు లచ్చులంట
స్వస్వరూపంబు యగు ఋత్వసంధినైన
నడఁగు గూడి హలంతము నాఁదిజంతమన వి
కోయణచి నా నన్నృజువనఁగూడుఁగాను 634

క. పన్నగ మకార హల్లగు
సున్న మకారమగు నచ్చునోక సమగ్రం
బన్నమన ఋకారం బొ
సన్నమ్మగ మృత్వమగు రసపమృద్ధి యనన్. 635

క. తమతమ వర్ణంబుల ద్వి
త్వములగుఁ దత్తరణి తత్తదర్థము తద్ధా
నము తద్ధనంబు తన్నయ
నము నా నిటు వర్గములఁ దనరు వ్యంజనముల్ 636

సీ. వర్గహల్లుల చేరువను హకారము చతు
ర్థాక్షరంబై సంధి నడఁగు నొండె
మూఁడవవ్రాలతోఁ బోఁడిగ దీపింప
స్రగ్ధార మనఁగ నఘుల్లు లనఁగ ౼

షడ్దలంబులునాఁగ సకలజగద్ధిత
ప్రౌఢిమ నాఁగ కుబ్బస్తుల నఁగ
నవియస్రగ్ హారంబు లనఁగ నజ్ హల్లు ల
నంగ షడ్ హలములు నాజగద్ హి

తే. తాను వర్తను లనఁగకుబ్ హస్తులనఁగ
శపరమైన వాక్ శాంతి వాక్ఛాంతి యట్ల
చపట హల్లులు మూఁటను జను విభాష
ఛత్వమగుఁ దకాలమునఁ దచ్ఛాఖయనఁగ. 637

తే. [1]లలిత తద్వ్యంజనంబుపై లత్వమునకు
ద్విగతి తల్లీల యనఁగఁ దల్లీల యనఁగ
సంచిత సకారమడఁగును నడఁగకుండు
నుత్థితం బుత్స్థితం బననుండుఁగాన. 638

క. అనునాసిక వర్గవ్యం
జనముల నిజరూపమొండె జరగుఁదృతీయం
బునఁ బ్రాఙ్ముఖంబు ప్రాగ్ముఖ
[1]మన వాఙ్నియమంబు వాగ్నియమ మనుచోటఁ. 639

తే. కచటతపహల్లు పంచవర్గద్వివర్ణ
సలనిజాకృతి మీఁది యక్షర యుగముల
యరలవలఁ దృతీయంబు వాక్తరుణి వాక్ప
రంబు లనఁగ దృగ్దీప్తి దృగ్గ్రావత మనఁగ. 640

తే. కపల ప్రథమయుగ్మ సకారగతులఁదాన
అపరయుగ యరలవ తృతీయంబు తత్కృ
తంబు తత్పుత్రి [1]తత్సఖి తద్గతియు జ
గద్గురుఁడు సద్యశము నాఁదకారహల్లు. 641

---

638. [1]లలిని. (ఛం. ద.)
639. [1]మన వాఙ్మయమంబు వాఙ్మయంబమరనొగిఁ. (ల. శి. వ్రాఁతప్రతి).
641. [1]తత్సతి. (ఛం. ద.)

తే. తచ్ఛమత్కృతి తచ్ఛాయ తజ్జలంబు
తజ్ఝషము తట్టణాంకృతి తట్ఠకార
ఘనత తడ్డోల తడ్ఢక్క యనఁగ రెండు
వర్గములు ద్విత్వమొందుఁ దద్వ్యంజనమున. 642

అందు

విసర్గసంధి

క. కపముఖ యుగ్మములు విస
ర్గపయిం బొదసూపి నిర్వికార మగు మనః
కపట మనఃఖేదము లనఁ
దపఃఫలంబనఁ దపఃప్రతాపం బనఁగన్. 643

తే. కపల మొదలిరెండ్లకు దుర్నిరుపరిసంధి
షత్వమగు దుష్పదంబు నిష్ఫల మనంగ
జరగు దుష్కర్మ మనఁగ నిష్కర్మ మనఁగఁ
జెల్లు దుష్పిత మనఁగ నిష్పిత మనఁగ. 644

క. పొలుపుగఁ జటతాది యుగం
బుల శషస లెనయు విసర్గపొందు ననన్ నా
శ్చలనము ఛందష్టికలు
లలిత యశస్తలి మిథశ్ఛలంబు లనంగన్. 645

క. అలరు నికారాది విస
ర్గలపై వర్గాపరాక్షరద్వయగణముల్
యలహావలు గదియ రేఫల్
గలియు హవిర్భుజ ధమర్ఫలంబు లనంగన్. 646

క. మొదలి విసర్గల మీఁదన్
బొదలిన శషస లవి యూఁదు భూరియశస్సం
పదయనఁగాసుమనష్ష
ట్పదము లనఁగ నధికమగు తపశ్శక్తి యనన్. 647

తే. అవ్యయాంత విసర్గవర్గాక్షరముల
వెంట ఙనమయలవహాల రేఫ, రేఫ
గాక పెఱ వర్ణములఁ గారకంబుపట్ల
గదియు స్వర్గజం బనఁగ స్వఃకాంత యనఁగ. 648

క. ప్రకట విసర్గాది స్వర
మకారమునఁ గలపి యోత్వమగు సంధిఁ దపో
ధికుఁడన విసర్గచెడి వా
కృఋకార మాప్రభృతిఁ గదిసి రజ ఆప్తియగున్. 649

క. కలితేకారాది విస
ర్గలు స్వరములమీఁదఁ గదియఁగా రేఫలు సం
ధిలు నర్చిరగ్ర మనఁగా
నలవడు మఱి చతురింద్రి[1]యంబన నొప్పున్. 650

తే. వర్గములఁ దృతీయ చతుర్థవర్ణములును
ఙనమలును యరలవహలు నొనరఁగదియ
[1]వామ పద సవిసర్గాంత వర్ణ మోత్వ
మగురజోగుణమన మనోహర మనంగ. 651

క. వెలయ నివర్ణాది విస
ర్గలమీఁదను రేఫ గదియఁగా దీర్ఘము వ
ర్త్రిలి యర్చీరాజి యనఁగ
నలిఁ జక్షూరాగమనఁ దనర్చును సంధిన్. 652

క. ధర నవ్యయపు విసర్గకుఁ
బరమున నచ్చున్నఁ గుఱుచపై రేఫ యగున్
పరరేఫ గదియ దీర్ఘ
స్వరమగు స్వరధీశుఁడనఁగ స్వారాజ్యమనన్. 653

---

650. [1]చతురింద్రియం బనఁగ మహిన్. (ఛం. ద.)

651. [1]రాదుపర. (అ. శీ. వ్రాఁతప్రతి).

తే. ప్రథమ శబ్దాంత దీర్ఘ వర్ణంబుమీఁది
[1]జరుగు రేఫాంత వర్ణ విసర్గయుండి
రేఫయగుఁదుది నచ్చున్న రేఫయున్నఁ
గ్రాఁగు వారాకరంబు వారాశియనఁగ. 654

క. అత్వాంత విసర్గయుడుగు
నిత్వాదుల రత్వమొందు ఋత్వముతుదరా
సత్వము తపబుద్ధియనఁగ
సత్వయుతా నిర్వృతియనఁ బ్రశస్తంబగుటన్. 655

క. తలమగురేఫాంత విస
ర్గలమీఁద ఋవర్ణమొనరఁగా సంధివిస
ర్గలుడిగి రేఫయు ఋత్వము
గలియును బునరృతు సమేతకమలాక్షియనన్. 656

తే. స్వాదిసంధిలోపలి విసర్గాంత వర్ణ
సంధులెన్ని యన్నియును విసర్గసంధి
యందె కలసివచ్చుటఁజేసి స్వాదిసంధి
వేఱ యొనరింపఁబడదు వివేకరూఢ. 657

వ. మఱియు నొక్కసంధి విశేషం బవధరింపుము. 658

క. ఉపరిని హల్పంయుతమై
నపు డూఁదును స్వరసమన్వితాక్షరమగునే
నపుడూఁద దాదివర్ణము
ప్రపాద్యయము పరిష్కృతంబు పరిక్లప్తియనన్. 659

[మఱియు
సమాసంబులు]

క. లలిత ద్వంద్వ బహువ్రీ
హులు తత్పురుషము నలుక్కు నుద్యద్ద్విగువున్

654. [1]జతనమైన రేఫాంత విసర్గయుండి. (ఛం. ద.)

వెలిఁ గర్మధారయము ని
ర్మలావ్యయీ భావమును సమాసము లరయఁగా. 660

వ. అందు పూర్వపదార్థప్రధానం బవ్యయీభావంబు, నుత్తరపదార్థ ప్రధానంబు తత్పురుషంబు, నుభయపదార్థ ప్రధానంబు ద్వంద్వంబు, నన్యపదార్థ ప్రధానంబు బహువ్రీహియునగు నందు, 661

ద్వంద్వసమాస లక్షణము

క. పెక్కైనను రెండైనను
జొక్కపు శబ్దములు [1]గదియుచుఁ ద్వంద్వమగుఁ
బ్రొక్కెద బలకృష్ణులకన
నక్కటి కమలాదు లుర్వికాధారమనఁ. 662

తే. వ్యస్తపదమయ్యెనేని సమస్తమైన
ద్వంద్వమున కంత్యపదము చందము విభక్తి
అంబువులు గోవు ద్విజుఁడు శుద్ధాత్ములనఁగ
[1]నంబు గోద్విజుల్ శుద్ధాత్ములనఁగ నిట్లు. 663

తే. చేయవలయు మాతాపితృసేవయనఁగ
మహితరుచులు సూర్యాచంద్రమసులనంగ
నాదిమునులు మిత్రావరుణాఖ్యులనఁగ
ద్వంద్వమున సంధిదీర్ఘము వ్వచ్చునిట్లు. 664

క. అల సంస్కృతమునఁ బోలెఁ
వల దల్పాచ్చునకు నిచట ద్వంద్వపు నియతుల్
తెలుఁగు లనుగ్రహ నిగ్రహ
ములు నాఁగను బుణ్యపాపములు నాఁజనుటఁ. 665

---

662. [1]గదియుచోఁ. (ఛం. ద.)

663. [1]నిట్లు ద్వంద్వంబు గృతులలో నెనసియుండు. (అ. శ. వ్రాఁతప్రతి).

అందు

బహువ్రీహి

క ఏవస్తు వెవ్వనికిఁగల
దావస్తువుకలిమి యతని కలవడఁబలుకం
గావలయు బహువ్రీహి శి
రోవిలసద్భర్మి బర్హరూఢవివేకా! 666

అందు

తత్పురుషసమాసము

తే ప్రథమపదమున కెద్దివిభక్తి దాని
చే విశేషింపఁబడినది యా విభక్తి
[1]పరగఁ బరఁగెడి తత్పురుషంబు గృతుల
నదియు నఞ్పూర్వ సహిత మెన్మిదివిధములు 667

క తగఁబ్రథమాతత్పురుషం
బగుఁ గాయము యొక్కపూర్వమపరము దెల్లం
బుగఁ బూర్వకాయ మనఁగా
[1]నగణితమతి నపరకాయ [2]మనఁగా వరుసన్. 668

క కమలాశ్రితుండు ధనకృ
త్యము కుండలకాంచనంబు ధామాగతుఁ డ
ర్యమసుతుఁడు [1]పటస్థిత చి
త్రమును ద్వితీయాదు లాఱు తత్పురుషంబుల్ 669

---

667 [1]సంజ్ఞఁబరఁగును (ఛం ద)

668 [1]నగణితముగ. (ఛం ద)

[2]మనశాతుమనన్ (ల. శి. వ్రాఁతప్రతి).

669. [1]సుతుఁడు పరిస్థిత చిత్రమన. (ఛం ద.)

నఞ్ తత్పురుషము

క క్షితి నఞ్ తత్పురుషంబగుఁ
బ్రతిషేధ నకారమునకుఁ బ్రతియై మొదలన్
వితతాకారము చొప్పడి
యతఁ డబ్రాహ్మణుఁ డనఁగ నవృషలి యనఁగన్ 670

ద్విగువు

క ద్విగువగు సంఖ్యా పూర్వక
మగుచు సమానాధికరణమగుచుఁ బ్రసిద్ధం
బుగఁ గర్మధారయాహ్వయ
మగుఁ దత్పురుషంబ యీక్రియన్ భిన్నగతిన్ 671

క ఏయది సంఖ్యాపూర్వక
మై యలవడఁ బలుక ద్విగుసమాసంబది దా
నీయదు పతికీర్తిం దెలు
పాయెఁ ద్రిలోకియన నీసమాహారోక్తిన్. 672

అందు

కర్మధారయము

క ఏమిటి కెయ్యది గుణమై
తా మెఱయుచు నుండునది మొదల నిడిపలుకన్
భూమినది కర్మధారయ
మౌ మధురోదకము మేచకాభ్రంబనఁగన్ 673

క అందముగఁ గర్మధారయ
మందు మహాత్మునకు నమరు నభియోగము గో
విందుఁడు మహాత్ముఁ డనఁ జే
యందు ఫలిత కల్పలత మహాలక్ష్మియనన్. 674

అందు

అలుక్సమాసము

క. ఏక్రియ యెవ్వనికిందగు
నాక్రియఁదేరఁ బదమధ్యమందు విభక్తి
ప్రక్రియఁగూర్ప నలుక్కగు
నీక్రియ ఖేచరవనేచరేశ్వరు లనఁగన్. 675

అందు

అవ్యయీభావము

క. ఎక్కడ నెయ్యవి లేవవి
యిక్కడ లేవనిన నవ్యయీభావము దా
నెక్కొను నిర్మక్షికమని
[1]యక్కజముగఁ దీర్ఘమహిమ మభినుతిఁజేయన్. 676

వ. మఱియు [1]నుత్తరపదోపమాన సమాసం బెట్టిదనిన, 677

తే. ఓలిఁ బురుషసింహోయని యుగ్గడించు
చోటఁ దా సింహ ఇవ పురుషో యనంగఁ
దనరు విగ్రహమగుట నుత్తరపదోప
మానసమాసమం డ్రిది శాస్త్రమహిమవిదులు. 678

మఱియు

కారకశబ్దంబులు

తే. [1]తగను సంస్కృతి తెలుఁగైనఁ దత్సమంబు
[2]దానఁ బుట్టిన తెనుఁగైన తద్భవంబు

---

676. [1]యక్కజముగ ... సేయన్. (ఛం. ద.)

677. [1]నుత్తరసమాసంబెట్లనిన. (ల. శి. వ్రాఁతప్రతి).

679. [1]సంస్కృతము తెనుఁగైనఁ దత్సమపదంబు. (ఛం. ద.)

[2]వానఁబుట్టి తెనుంగైనఁ దద్భవంబు. (ఛం. ద.)

దేశితెనుఁగు దేశజ మచ్చతెనుఁగు తెనుఁగు
నిర్మలుఁడు సిరియొడయఁడు నిక్కమనఁగ. 679

తే. సర్వనామముల్ యుష్మదస్మత్పదంబు
లావిభక్తులుక్రియ లవ్యయములు మాను
దెలుఁగు లగుచోటఁగారకాదిని వసించి
సర్వనామాశ్రయంబులు జరుగుఁగొన్ని. 680

సీ. ఏనన్న నీవన్న నితఁడన్నఁ బ్రథమాఖ్య
నను నిన్ను నాతని నన ద్వితీయ
నతనిచే నతనితో ననఁగఁ దృతీయ యా
తనికొఱ కతనికై యనఁ జతుర్థి
పంచమి యగు దీనఁబట్టుండి యందుండి
వానికంటెను వానివలన ననఁగఁ
వానియొక్క కులంబు వానికిఁ బ్రియమది
జనులలో నితఁడు మేలనఁగ షష్ఠి.

ఆ. జలధియందు లక్ష్మి గలుగుచుండఁగ దన్ని
మిత్తమనఁగ సప్తమీ విభక్తి
జలజనాభయనఁగ సంబుద్ధి యిట్లు వి
భక్తు[1]లమరుఁగారకోక్తి గతిని. 681

క. స్త్రీపున్నపుంసకములన
నేపగు లింగములమీఁద నెసఁగు విభక్తుల్
దీపించు నవియె వచన
వ్యాపార నిరూఢి [1]తత్పదాంతమ్ములతోఁ. 682

681. [1]వి. భక్తులరు, (ఛం. గ.)

682. [1]నక్షరాంతరములతోఁ. (ఛం. ద.)

క. తనరఁగ అ ఆ ఇ ఈ
లనఁగా ఉ ఊ లు నాఁగ నంబుజ దళలో
చన ఋ ౠ లన ఓ ఔ
లనఁగ నజంతాహ్వయంబులగు నీపదియున్. 683

క. చజలు తవర్గములు పబమలు
స్వజనప్రియ రవలు శషలు సహలు పదాఱున్
నిజమగు హలంతములు హరి
యజంతములుగూడ నిరువదాఱంతంబుల్. 684

క. అంతము తెలుఁగగునెడ నే
యంతము తలసూప దైన నచట సమాసా
భ్యంతరములందు సంధ్యుచి
తాంతములకుఁగాన ధీవియద్విష్ణులనన్. 685

క. యత్తత్ప్రభృతు లొకటితోఁ
జొత్తెంచును యద్గుణంబుచూచి మహాత్మల్
మెత్తురు తత్పురుషుఁడు లో
కోత్తరుఁడన నీదృశప్రయోగబలమునన్. 686

మఱియు

క్రియాపదంబులు

క. [1]ఒరుఁ బలుకుఁ బ్రథమ పురుష మె
దిరి మధ్యమ పురుష పలుకు ధృతిదనుఁబలుకున్
ధరనుత్తమ పురుషక్రియ
వరుస నలింగకములైన వచనము లెనఁగున్. 687

క. కారక పదములు తెనుఁగై
నారి నరుఁడు రత్నమనఁ దనర్చుగతి క్రియా

687. [1] పరుఁబలుకు. (ఛం. ద.)

కార విశేషము [1]లమరవు
వారలు వచ్చెదరు దండువచ్చెద రనుచోఁ. 688

క. ద్వివచనము లేదు తెనుఁగునఁ
బ్రవిమలగతి నేకవచన బహువచనము లోఁ
దివిచెద ననఁ దివిచెద మనఁ
గవియనఁ గవులనఁగ గ్రియలు కారకఫణితిఁ. 689

మఱియు

అవ్యయపదంబులు

క. ఇలఁగారక మట్టుల యు
జ్జ్వల రూపములయ్యు లింగవచనములు విభ
క్తులులే కవ్యయ శబ్దం
బులు సకలము సముచితార్థములు విలసిల్లుఁ. 690

తే. నెఱయ నవ్యయపదములన్నియు సమాస
రూపమున నంధ్రకవితకు రుచియొనర్చు
స్వర్వధూమణియన వృథాశంక యనఁ బ
నః ప్రణతి వాఁగ నుచ్చైర్నినాదమనఁగ. 691

క. వృథ యను నవ్యయ మొక్కఁడు
ప్రథితంబై చెల్లుఁ గృతులఁ బ్రత్యేకము తా
వృథసేయక యెపుడు మనో
రథములు మాకిచ్చునీమురద్విషుఁ డనఁగ. 692

క. కారకజనిత క్రియయును
నారఁ గ[1]ల్యప్ప్రత్యయాది కావ్యయము దెనుఁ
గై రంజిలుఁ బూజించి వి
చారించి యుదాహరించి సంధించి యనఁ. 693

688. [1]అలరవు. (ఛం. ద.)

693. [1]ల్యత్ప్రియాదు లవ్యయము లగుఁ. (ఛం. ద.)

మఱియు

విశేష్యవిశేషణంబులు

క. హరికరుణాకరుఁడనఁగా
హరియను శబ్దము విశేష్యమగు మఱి కరుణా
కరుఁడనఁగ విశేషణ మి
ట్లురుతరగతిఁ గారక ప్రయోగము లమరుఁ . 694

మఱియు

క్రియావిశేషణంబులు

క. పగతుని తమ్ముని శాశ్వత
ముగ నిల్పెను దశరథేంద్ర పుత్త్రుండనుచో
జగమునఁ గ్రియావిశేషణ
మగు నీయెడ శాశ్వతముగ నని పల్కుటయుఁ . 695

ఆ. [1]శబ్దశుద్ధిగోరి సంధిసమాస రూ
పంబులిట్లు కొంత పలుకఁబడియె
మఱియు నుచితరీతి నెఱుఁగంగవలయు ర
హస్య లక్షణంబు లాంధ్రకవులు. అన్నారు. 696

వ. ఇవి సంధి పద్ధతి ప్రయోగ లక్ష్యములు. 697

---

696. [1]శబ్దసిద్ధికోఱకు. (ఛం. ద.)

ఇటనుండి గ్రంథపాతము.

చిత్రకవిత్వము

చక్రబంధము

[ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసము. 861]

శా. సత్యాకల్పక ప్రస్ఫుటాశరబిదాచా రావిశం కక్రమా
మత్యావిష్కృత బంధురాదరణ భూమా జంతు కూటాశ్రితా
దిత్యా వేంధన ధర్మసారరత మూర్తిముత్కరా ద్రిక్షమా
మాత్యుల్లాస పదామహోవిదితధామా [1]సాధుతారక్షమా. 698

నాగబంధము

[ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము. 862]

చ. కరివరదానశూర సురగౌరవ సజ్జితపాదసార [1]సా
ధరధరతార [2]సూరి నరతారక నిత్యనశోకదాసభా
స్వరమదకౌశలార [3]సరసారకు భృద్వరధీరమౌనిభా
సురశుకగీతమారనిభశోభన రమ్యశరీరసంభృతా. 699

---

698. [1]సంధు (అ. శి. వ్రాఁతప్రతి). ఇందు మూఁడవ వలయమున "కవి వేంకటాద్రి" అనియు, ఆఱవ వలయమున "ప్రంబంధరాజము" అనియు కవిపేరు, కృతిపేరు వచ్చును.

శిరోమణిగారుని నామాంకితములైన స్వీయ చక్రబంధము లుప్తమై యుండనోపును.

699. [1]సారసేంధర. (అ. శి. వ్రాఁతప్రతి).

[2]శూరి. (అ. శి.)

[3]వూర. (ప్ర. రా. వేం.)

పుష్పమాలికాబంధము

[ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము. 8ి3]

స్రగ్ధర. శ్రీ[1]రామా[2]రా(ను)రాగస్థిరతరమురళీ స్మేరసారస్వరశ్రీ
తారాదారా[3]ధరాస్యా[4]తతనత వితతీదానితా నిత్యనిష్ఠా
తారాపారాబ్జరావా[5]ధరవరభరణాద్రౌపదీపస్వపక్షా
[6]సారాచారాభిరామా శరవర[7]శరణా చారుకారుణ్యరుచ్యా. 700

అష్టదళపద్మబంధము

[ప్రబంధరాజ వేంకటేశ్వర విలాసము. 8˜0]

స్రగ్ధర. రామా రక్షో దళప్రాగ్ర్య [1]ధరకదన సత్రాసపథ్యారమారా
రామా రథ్యాపసత్రా ప్రకటగుణసముద్రా పవిత్రాసమారా
రామా సత్రా విపద్రా రవినిభకరచక్రాశరణ్యాగమారా
రామాగణ్యా రశక్రా రథితఖగ వరాప్రాలదక్షోరమారా. 701

ఓష్ఠ్యాచలజిహ్వాద్వ్యక్షరి

క. భవభాపీభవవిభవా
భవభావభవాభిభావభా పీభీభూ
భవభావభావివై భవ
భ[1](వి)భావిభుభావవిబుధభావావిభవా ! 702

---

700. [1]రామే. (ప్ర. రా. వేం.)
[2]రాజి. (ల. శి.)
[3]బాద. (ం. శి.)
[4]దరభరహరణా. (ప్ర. రా. వేం.)
[5]దరభరణరతా. (ప్ర. రా. వేం.)
[6]శారానీరాజిరాజ్యా. (అ. శి.)
[7]శరహరణరతా. (ల. శి.)
701. [1]దరకదనత్రా. (ప్ర. రా. వేం.)
702. [1]భవ. (ల. శి. వ్రాతప్రతి).

[పఫబభమవలు - ఓష్ఠ్యములు, అచలజిహ్వము అనఁగా నుచ్చారణలో జిహ్వాచలనము (నాలుక కదలిక) లేనివి, ద్వ్యక్షరి యనఁగా రెండక్షరములు గలది జిహ్వాచలనములేని యోష్ఠ్యములలో 'భ - వ' అను రెండక్షరములతో నీపద్యము రచింపఁబడినది]

బ్రహ్మాస్తుతి – పుష్పమాలికాబంధము

చ ఖరకరఘోరతేజ కవికల్పక బద్ధనవీనజానకీ
వరధరధీరరాఘవ భవస్తవలోలుప చాపరోపభా
స్వరకర[1]వీరగుప్తస[2]వసర్వసమారమణీ [మనో]మనో
హరశరహారకీర్తియన [యవ్య]యదానవజీవనావనా 703

గోమూత్రికాబంధము

చ రఘువర ధీరతావిమలరామ దయాపరదివ్యమూర్తి య
త్యఘ నలినాక్షదాన [1](రత)యక్షయరూప జితారిభాసురా,
రఘుశరవీరభూవిభుల (రా)మ జయాకరభవ్యకీర్తిని
త్యఘనఘనాథ దాశరథి యక్షయకోప ప్రతాపభాస్కరా 704

*పుష్పగుచ్ఛబంధము

క సురవర దరకర ఖర కర
కరఖర శర దార ధీర ఖరహారహార

---

703 [1]వార (అ. శి వ్రాఁతప్రతి)
[2]సవ (అ శి వ్రాఁతప్రతి).

704 [1]తర (అ శి వ్రాఁతప్రతి).

705 *ఇది 'ఛత్రబంధ' మని అ శి కాని ఛత్రబంధ లక్షణ మిందు సరి పడుటలేదు దీనిని గోమూత్రికాబంధముగను, పుష్పమాలికాబంధము గను సంతరింపనగును ఇందు ప్రతి 2_వ అక్షరము రవర్ణముగా నిర్వహింపఁబడియున్నది. గోమూత్రికా పుష్పమాలికలకు కిట్టి నిర్బంధ మనవసరము కాన నిది పుష్పగుచ్ఛ బంధముగా నూహించి, సంతరింపఁ బడినది.

స్ఫురమర నరవర ధీర
త్రరమా రఘు రమ్య రక్షి రణిరత రథ్యా! 705

నాగబంధము

స్రగ్ధర. భవ్యా, రామక్షితీశా, భవనవజలజప్రాయవైశద్యకీర్తీ,
దివ్యాగత్యాగరాజద్విమల, రణరమాధీన భద్రాఽరాయ
తక్క్రివ్యాదాకీర్ణ నానాగహన వినతపక్ష జరాతీతధీరా
నవ్యాపద్మేశ భవ్యా, నరభరణదిశానాథగణ్యోపసేవ్యా! 706

పాదగోపనము

చ. నరవరధీరగుప్తకృపణాపరభూధరమన్యువేగజే
త్రరియుతధీరతాలఘుతరావణభృల్లలితా(భ)భూసురా
[1] యురుఘునభావమావిభవయుక్తరమా(వరవత్స)నిర్మలా
(వరకృప ధన్యుఁజేయు రఘువల్లభరాఘవ భక్తవత్సలా!) 707

[పాదగోవనమనఁగాఁ బాదమును దాఁచుట. ఇదియొక చిత్రకవితావిశేషము. ఇందు మొదటి మూఁడుపాదములలో నాల్గవపాదముయొక్క యక్షరము లొకక్రమమున నిముడ్పఁబడియుండును. పై పద్యము మూఁడుపాదము లలోఁగల యక్షరములలో రెండేసి యక్షరముల విడిచి మూఁడవదానిని గ్రహించి క్రమముగా ఎత్తి వ్రాసినచో నాల్గవపాదము వచ్చును.]

అనులోమవిలోమము

క. మానవ పాయజ తనుశివ
మానధనాసార భవన మదన దవనదా
దానవదన దమనవభర
సానాధన మావశినుత జయ పావనమా. 708

---

707. [1] ఘురు. (అ. శ.) యతిభంగము.

[ఇందు మొదటినుండి తుదివఱకుఁ, దుదినుండి మొదటివఱకు నెటు చదివినను నొకేరీతినుండును. ఇదియొక చిత్రకవితావిశేషము. అనులోమ విలోమమనిన త్రిప్పిచదివిన నర్థవంతమగు పద్యాంతరము కావలెనని యితర లక్షణ గ్రంథములు దెలుపుచున్నవి. త్రిప్పిచదివిన నొకేరీతి నుండునవి భ్రమక చిత్రములు. పై పద్యమందు పూర్వార్ధము త్రిప్పి చదివిన నుత్తరార్ధమగుచున్నది. ఇట్టిరీతి చిత్రకవితను పద్యభ్రమకమని పేర్కొనుట యుక్తము. కానఁ బైపద్యము ననులోమ విలోమమనుట కన్నఁ బద్యభ్రమకమనుట యుక్తతరము.]

అష్టదళపద్మబంధము

స్రగ్ధర. హారీనిత్యాసనర్మా హరవినుతనయాత్యాయ సత్రావిరాధీ
ధీరావిత్రాసయత్యా ధృతవదనతధాత్రీ పదివ్యాభరాకా
కారాభవ్యాది పత్రీద్గమన శుభగుణగ్రామసక్తాసరామా
మారాసక్తా సమగ్రా మహిత వరధనుర్మాన సత్యానిరీహా. 709


గద్య :- ఇతి శ్రీమద్వేంకటరమణ కరుణాకటాక్షవీక్షణసంప్రాప్త సహజసారస్వత విశ్రుతాశ్రాంత విశ్రాణనసంతత సంతోషితామందానంద కందళిత నిఖిల ధరాబృందారకబృంద నందవరవంశోత్తంస, సకల కవిరాజమిత్ర, పౌత్తపి వంశపవిత్ర, గౌతమసగోత్రాశ్వలాయనసూత్ర, సుచరిత్ర, పపిండికొండ దుర్గరాజవెంగనమంత్రిపౌత్ర రామయామాత్యపుత్ర, మడూరి రఘునాథ ప్రధానదౌహిత్ర, యశేషవిద్వత్కవిజనకృతాదరణపాత్ర, చతురుపాయ ధురీణ, కార్యఖడ్గప్రవీణ, నిఖిలసుకవిజనాంగీకృతదత్తనిశ్శంకలక్షణ చక్రవర్తి బిరుదాంక, వేంకటరమణార్యప్రణీతంబైన సకలలక్షణసంయుత సుదాబ్ధిసంపూర్ణచంద్రోదయంబగు 'లక్షణశిరోమణి' యందు వర్ణగణ వృత్తవిశ్రమాధికారమ్ములను చతుర్విధాశ్వాసముల విస్తరిల్లుచుండునందు, విరతులు, ప్రాసస్థానసంజ్ఞలు, వడులు, ప్రాసంబులు, ప్రాసవిధులు,

రేఫఱకారంబులు, విభక్తిక్రమ సంధిసమాస విచారంబులు, దశవిధదోష భేదంబులు, నవరససంగతులు, చ, జ, య, వ, స, ర లనియెడి వర్ణ సంకేతంబులు, వట్రువలు, క్రారలు, చిత్రకవితాలక్షణవిశేషణంబులుగలుగు విశ్రమాధికారమను నిది చతుర్థాశ్వాసంబు సర్వంబు సంపూర్ణంబు.

మంగళమహత్ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.


అనుబంధము - 1

చక్రబంధము




శా. సత్యాకల్పకప్రస్ఫుటాశరభిదాచారావిశంకక్రమా
మత్యావిష్కృతబంధురాదరణభూమాజంతుకూటాశ్రితా
దిత్యావేంధనధర్మసారరతమూర్తీముత్కరాద్రిక్షమా
మాత్యుల్లాసపదా మహావిదితధామా సాధుతారక్షమా. ౬౧౪

నాగబంధము




చ. కరివరదానశూర, సురగౌరవ సజ్జిత పాదసారసా,
ధరధరతార, సూరినరతారక, నిత్యనశోకదాస, భా
స్వరమదకౌశలా, రసరసార, కుభృద్వరధీర, మౌనిభా
సుర, శుకగీత, మారనిభశోభన రమ్యశరీరసంభృతా. 699

పుష్పమాలికాబంధము



స్రగ్ధర. శ్రీరామారా(ను)రాగస్థిరతరమురళీస్మేరసారస్వరశ్రీ
తారాదారాధరాస్యాతతనతవితతీదానితానిత్యనిష్ఠా
తారాపారాబ్జరావాధరవరభరణాద్రౌపదీపస్వపక్షా
సాదావారాభిరామాశరవరశరణాచారుకారుణ్యరుచ్యా. 700

అష్టదళపద్మబంధము




స్రగ్ధర. రామారక్షోదళప్రాగ్ర్యథరకదన సత్రాసపథ్యా రమారా
రామా రథ్యాపసత్త్రా ప్రకటగుణసముద్రా పవిత్రానమారా
రామా సత్రా విపద్రా రవినిభకరచక్రా శరణ్యాగమారా
రామాగణ్యారశక్రా రథితఖగవరాప్రాలదక్షోరమారా. 701

పుష్పమాలికాబంధము




చ. ఖరకరఘోరతేజ కవికల్పక బద్ధనవీన జానకీ
వరధరధీరరాఘవ భవస్తవ లోలుపచాపరోపభా
స్వరకరవీరగుప్తసవసర్వసమారమణీ[మనో]మనో
హరశర హారకీర్తియన [యవ్య]యదానవజీవనావనా. 702

గోమూత్రికాబంధము




చ. రఘువర ధీరతావిమలరామ దయాపరదివ్యమూర్తి య
త్యఘనలినాక్షదాన(రత్)యక్షయ రూపజితారిభాసురా
రఘుశరవీరభూవిభుల(రా)మ జయాకరభవ్యకీర్తిని
త్యఘనఘనాథ దాశరధి యక్షయకోపప్రతాపభాస్కరా. 708

పుష్పగుచ్ఛబంధము




క. సురవర దరకర ఖరకర
కరఖర శరధార ధీర ఖరహర హోర
స్ఫురదుర నరవర ధీర
త్రరమారఘురమ్య దక్షిరణి రతరధ్యా. 705

నాగబంధము



స్రగ్ధర. భవ్యా, రామక్షితీశా, భవనవజలజప్రాయవైశద్యకీర్తీ,
దివ్యాగత్యాగరాజద్విమల, రణరమాధీన భద్రా పరాయ
త్కృద్వివ్యాదాకీర్ణ నానాగహనవినతపక్షిజరాతీతధీరా
వవ్యాపద్మేశభవ్యా, నరభరణదిశానాథగణ్యోపసేవ్యా! 706

అష్టదళపద్మబంధము



స్రగ్ధర. హారీనిత్యాసనర్మాహర వినుతనయాత్యాయ సత్రానిరాధీ
దీరా నిత్రాసయత్యా ధృతవదనతధాత్రీపదివ్యాభరాకా
కారాభవ్యాదిపత్రీడ్గమన శుభగుణగ్రామ సక్తాసరామా
మారాసక్తాసమగ్రా మహితవరధనుర్మానసత్యా నిరీహా. 709

అనుబంధము - 2

(i) లక్షణశిరోమణియం దుదాహృత లక్షణగ్రంథములు - పద్యములు.

(i-అ) లక్షణగ్రంథములు :

అథర్వణకారికావళి (వికృతి వివేకము. అథర్వణుఁడు) ల. శి. అ.-ప.

లఘువశ్శిఖిశైలాగ్నయో ఽన్త్యేఖగజ బర్హిషః
లఘుర్నాస్తి జకారస్యా లఘుస్సస్య క్వచిత్ క్వచిత్. 4-571

అథర్వణచ్ఛందము (అథర్వణుఁడు)

చ. అలవడ సంపెఁగల్ దురిమి 1-111
క. ఎన్నిట యతిరావలెనని 2-12
తే. పర్వతములందు మేరువు భాతి 2-48, 170
క. వసుధామరులకుఁ గచటలు 1-108
క. స్థానచ్యుతియగు నీచ 2-151

ఆంధ్రకవితాపితామహుని అలంకారము (పెద్దన)

తే. ఇందురేఖాకలాప లోకైక సేవ్య 4-183

ఆంధ్రభాషాభూషణము (కేతన)

క. ఒప్పులు గలిగిన మెచ్చుఁడు 1-26
క. గుణదోషంబు లెఱిఁగి 1-24; 4-21
క. లక్షణములు దెలిపెడిచో 1-80

ఆంధ్రశబ్దచింతామణి (నన్నయభట్టు)

సూ. తత్సమగస్త్వద్భవగో ద్విత్వాత్ఖరగశ్చ రేఫస్స్యాత్ 4-57
సూ. నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు
నిత్యంస్యాత్. 4-571

	ల. శి. ఆ.ప.
సూ. మహతస్సోర్ఢ జనితో భవేత్పుంసి	4-514
సూ. మహతో ఽత ఉద్విభక్తౌ	4-514
సూ. స్త్రీపశు జడాన్వినాన్యే మహదాఖ్యాః	4-514

ఉత్తమ గండచ్ఛందము (చిత్రపు భీమన)

క. అచ్చులలోని ఋకారం బచ్చుపడన్	4-234
ఉ. ఉక్క-అనాఁగఁ దెమ్మెరన నొప్పఁగ	4-78
తే. భృగువసిష్ఠాదిముని మనోభీష్ట	4-35
క. అడయో రభేదమనుచును నుడివెడివచనము	4-159
తే. లలిత వీణారవంబుతో ఢక్క-సరిరయి	4-161

కవికంఠపాశము (తెలుగు - ?)

చ. కృతిపతినామ తారగణ	4-236

కవిచింతామణి (వెల్లంకి తాతంభట్టు)

సీ. అరయ శకంధు కర్కంధు సీమంత.	4-306
క. ఆదిపురాణాగమములు వేదంబులు	1-71
ఆ. ఆదిలఘులమీఁద నర్ధబిందువు నిల్ప	4-478
సీ. కుత్కీల కన్యక కపుడు రాజధరుఁడిచ్చె.	4-307
క. నవకముగఁ గీర్తి నిలుపును వ్యవహారము	1-49
క. పవడము పగడము తేకువ	4-479
క. భిన్నపద ప్రథమలపై	4-485
క. వేదపురాణాదుల గతినాదిహిత.	1-47

కవిజనసంజీవని (ముద్దరాజు రామభద్రయ)

తే. అంగజగురుండు కరుణఁగాచెం గజంబు	4-418
తే. అమరఁగృతులందు నాంతపదముల	4-417
తే. అర్ధబిందు నిర్బిందువగు పదముల	4-425
తే. ఏకవచనంబె కేలునీకిరుల నెల్ల	4-592
క. ఏకృతులయందు నేక	4-181

కవిజనాశ్రయము (భీమన)

	ల. శి. ఆ-ప.
క. కమనీయ సమస్తకళా,గమములు	1-43
క. కావునఁ గవిత్వతత్త్వము	1-44, 3-429
క. జననుత భీమతనూజా	4-454
క. దానమున సత్యమున నభి,మానమున	4-451
క. దోసంబులేక వస్తు ని,వాసంబై	4-449
త్రిభంగి. ననలును, ననలును	3-233
లయవిభాతి. నస నన సనంబులును	3-232
క. నిక్కమయ్యెన్ వర్గుల	4-42
క. పరమోపకార ధరణీ, సురవర	4-457
సీ. పాదముల్ నాలుగు పాదముల్ గాఁజేసి	3-331
క. పోలున్ పుఫు బుభు లనుము	4-335
క. ప్రపరా పసమను సుప్ర,త్యపి	4-137
క. ప్లుతమనఁబరఁగు మాత్రా	4-195
ఉ. మానుగ విశ్రమాక్షర సమన్వితమై	4-82
తే. మొదల సంయుక్త వర్ణంబు గదిసెనేని	1-118
క. విత్రస్తాఘపవిత్ర చరిత్రజిత	4-455
క. వెలయఁగ సంయుక్తాక్షరములో	4-293
క. స్వః కాంతా సమయోషిదు	4-448
క. హిమకర కర వైశ్వానర	3-161

కవిరాజగజాంకుశము (భైరవకవి)

సీ. అవని గణాలి గణావళి కధిదైవ	2-97
క. ఉరగంబును ముంగిసయును	2-80
ఆ. ఏ యవస్థనుండి యేవేళ నేగ్రహంబు	2-131
చ. కలువలఁగొప్పుదీర్చి సిరిగంధమలంది	1-36
ఆ. గ్రహము పొంతు కలిమికలగణసంగతి	2-87
క. తొలుత గణగ్రహమైత్రులు	2-89
తే. ధనముఁ గోలుపుచ్చు దగ్ధనక్షత్రంబు	2-140
క. నక్షత్రగ్రహ రస భూ,శా	2-195

	అ. ఆ.-ప.
చ కలమధి దైవమూర్తి ఘనము కోమలకాంతియు	2-100
క సుకవుల్ పిన్నక్కలను బిన్నక	4-205

ఛందశ్శేఖరము (పింగళ నాగేంద్రుఁడు)

శ్లో పాదాదా విహావర్ణస్య	2-24

ఛందస్సారసంగ్రహము (?)

క మిగుల ననుస్వారోష్మల	4-267
తే యుష్మదస్మత్ప్రకారమై యొసరు	4-272
క. వర్గాక్షర విపరీత మవర్గశ	4-2[illegible]3

ఛందోదర్పణము (అనంతుని ఛందస్సు అనంతామాత్యుఁడు)

క అంచిత తిలకము శౌరి ధరించె	4-127
క అంతము తెలుఁగగు నెడ నే	4-685
క అందముగఁ గర్మధారయ	4-674
క అంచముగ నీషదర్థము	4-627
ఆ అకునకారమునకు నైత్వౌత్వములువడి	4-31
తే అట యికారాంత పదముమీఁదటి	4-129
తే అత్వము-కొత్తు వోష్ఠమంత్యమునఁగదియ	4-626
క అత్వాంత విసర్గయుడుగు	4-655
క అనునాసిక వర్గద్వం	4-639
తే అప్రసిద్ధముల్ ఞణనలు శబ్దాదులందు	4-62
క అమరఁగ దుష్కర	4-446
క అరసున్నలు నెఱసున్నలు	4-382
తే అఱియనట పోవుటయే యర్థమఱియనట్టి	4-207
క అలరు నికారాది విస	4-646
క అల సంస్కృతమునఁబోలెన్	4-66[illegible]
తే అవ్యయాంత విసర్గవర్గాక్షరముల	4-64[illegible]
తే ఆకి జ ఞణనమ ళ పొల్లుఅచ్చులంట	4 63
క ఆదులు వర్గత్రయమును	1-13

	అ. శి. ఆ_ప.
క. కంజనయన భవభీతివి	4_4[illegible]0
తే. కచటపహల్లు పంచవర్గద్వివర్ణ	4_640
క. కడపటి వృత్తంబులై	3_260
క. కనుఁగొనఁ బాదరహితమై	4_12
క. కపముఖయుగ్మములు విస	4_643
తే. కపల ప్రథమయుగ్మ సకారగతులఁదాన	4_641
తే. కపల మొదలిరెండ్లగు దుర్నిరుపరిసంధి	4_644
సీ. కమలనాభా! నగగంబు కమఠరూప	2_33
క. కమలాశ్రితుండు ధనకృ	4_669
క. కలితేకారాది విస	4_650
క. కాకుస్వరయతియగు నితఁడే	4_249
క. కారక జనితక్రియయును	4_693
క. కారక పదములు తెనుఁగై	4_688
క. క్రియ నై ఔలకు హ్రస్వద్వయము	4_470
ఆ. కుటిల కుంతలములు నిటలంబుపై వ్రాలు	4_384
ఆ. కులుచమీఁదిసున్న మఱితేలవ్రాయ	4_426
రగడ. క్ష్మావలయమంతయు విశాణము	4_298
తే. క్షితి ఋకార రూపస్వరయుతులు	4_235
క. క్షితినఘ తత్పురుషంబగు	4_670
క. గోశబ్దముపై నవడా	4_620
క. చజలు తవర్గము పబమలు	4_684
క. చాలుగా సర్వగురువులిడి	3_249
క చూడఁగ లకారరేఫ	4_432
క. చెచ్చెర ఇ ఉ ఋ లు మూఁటికి	4_618
తే. చేయవలయు మాతాపితృసేవయుఁగ	4_664
పంచచామ. జరేఫలున్ జరేఫలున్	3_127
ఆ. ణనలుఁజెల్లుఁ గమలనాభ యొండొంటి	4_47
తే. తగ ఋకారాన్వితంబు ద్విత్వంబుఁగాగ	4_391
తే. తగను సంస్కృతి తెలుఁగైనఁ దత్సమంబు	4_679

	అ. శి. ఆ-ప.
తే. హాయుత వర్గహల్లు వికల్పయతుల జరుగు	4-281
క. హరి కరుణా కరుఁడనఁగా	4-694
నరసభూపాలీయము (మూర్తికవి)	
తే. అందనుప్రాసభేదమ్ములైన శబ్దభవ	4-462
తే. ఒక్క వర్ణంబుకడదాక నుద్ధరింప	4-464
క. తనువగు శబ్దార్థంబులు	1-58
మ. పరమజ్ఞాన లతాలవాలము జగత్ప్రఖ్యాత	1-46
చ. సమద విపక్షశిక్షణ విచక్షణ దక్షిణ	4-465
పంచచామ. స్ఫురత్కృపాబలప్రతాపభూతి	4-453
నాగాభరణము (?)	
క. ఈవర్ణనలోకనాన్ని యభావములైనను	1-56
బాలసరస్వతీయము (బాలసరస్వతి)	
శ్లో. వాచామాంధ్రమయీనాంయః	4-514
భాస్కరచ్ఛందము (భాస్కరుఁడు)	
తోటకము. చెలువార గజాజిన చేలముతో	4-166
రెట్టమతశాస్త్రము (అయ్యల భాస్కరకవులు)	
ఉ. పూవులు నక్షతంబులును బొందుగాఁ దోయిటఁబట్టి	4-483
రేఫ అకారనిర్ణయము (తాళ్లపాక తిరుమలయ్య)	
క. ఇచ్చరి తెచ్చిరి యనియెడు	4-524
లక్షణతిలకము (లింగముగుంట రామన్న)	
క. ధరపైఁ గురవర కవితల	2-186
ఉ. లక్కనమేచికైత మొదలన్	1-117
క. అక్షణ మెఱుఁగని కవియువ	2-188
క. వినఁబడు దీర్ఘము విషమగు	2-177
సీ. వినుత పద్యాది నిల్చిన వర్ణమునకు నాథుని	2-181

లీలావతీగణితము (భాస్కరాచార్యులు)

వాదాంగచూడామణి (?)

ల. శ. ఆ-ప.

వికృతివ్యాకరణము (అగస్త్యవ్యాకరణము. సం. అగస్త్యుఁడు)

సూ. అచః ప్రతిపదం కాత్యాయనశ్చ	4-514
సూ. ఇనైచావనోన్యస్యమ్	4-514
సూ. ఉదితశ్చ	4-514
సూ. నణడలామిహోన్యాన్యమ్	4-514
సూ. మనయోమధ్యోవర్తమానానామ్	4-514
సూ. మహతోఽటతఉత్	4-514
సూ. మహతస్సోర్డజ్	4-514
సూ. రవలామధశ్చ	4-514
సూ. హ్రాస్వోవాఖండః	4-514

విశ్వేశ్వరచ్ఛందము (?)

ఆ. మీను తూనె కోల మిథునంబు తేలును	2-83

వృత్తరత్నాకరము (సం. కేదారభట్టాచార్యులు)

శ్లో. పాదేగుర్వగురావాద్యాలఘు	3-250
శ్లో. వర్ణాన్ వృత్తభవానైకనైనా	3.264
శ్లో. షడ్వింశమేష్టాసమేకలాస్తాశ్చ	3-398
శ్లో. సంఖ్యేవద్వికనైకోనసద్భిర	3-255
సమవృత్తములు	2 : 141-155

శ్రీధరచ్ఛందము (శ్రీధరుఁడు)

తే. అరయ ననునాసికా పూర్వమగుచువర్గ	4-117
క. మున్నగ్రహాంబుల గణములనెన్నుచు	2-169
క. యశవర్గద్వయ యతికిన్	4-320
ఉ. అక్కనమేచికైత మొదలన్ సుగుణాక్షరముల్	1-117
చ. వెలయుఁగ బొడ్డుమల్లియలు వేనలినంగమున్	1-135
క. సురుచిరముగ ద్విరదగతి	3-362

ం. శి. ఆ.ప.

ఉత్తరహరివంశము (నాచన సోముఁడు)

క. అంజెదవుగాక నను జెంతన్ జేరగనీకై 4_420

ఏకావళి (సం.) (?)

ప్రాలేయాచల కన్యకా 2_155

కవికర్ణరసాయనము (సంకుసాల నృసింహకవి)

చ. అడుగని యండ జాదులకు నాకలిదీరక యున్నె 4_38

కవులషష్ఠము (రాచమల్లు కవులు)

మ. అనియీ విప్ర గురుప్రసన్నుఁడు పృథుస్వాంతుండునా 4_314
క. అనుటయుఁ గృష్ణద్వైపాయన 4_407
తే. వలవదు భయంబు వారెంత వారలైన 4_316
ఉ. సంతతభక్తియుక్తిఁ గొనసాగ కయుండిన 4_313

కల్పవల్లి (సం) (?)

హేరంబమవలంబే 2_155

కాశీఖండము (శ్రీనాథుఁడు)

క. ప్రాణాపానవ్యానదాన 4_405

జయదేవాష్టపది (జయదేవుఁడు)

ఇతిచటుల చాటు పటుచారు మురవైరిణో 3_427

తపతీసంవర్ణోపాఖ్యానము (అద్దంకి గంగాధరుఁడు)

క. మనసాకన్యకఁ బెంచి 2_162

త్రిస్థలీదండకము (నందిసింగయ, తిమ్మన)

విజయనగరి హేమకూట 2_15

నలోదయము

హృదయసదేతి 2_5

	ఆ. శ్లో. ఆ.ప.
క. ఆపన్నగ ముఖ్యుల తన	4-29
ఉ. ఇమ్ముల నాత్మరక్షవిధి	4-49
క. ఈ సౌపర్ణాఖ్యానము	4-147
క. ఎట్టి విశిష్ట కులంబున	4-337
లయగ్రాహి. కమ్మని లతాంతములకు మ్మొనసి	4-422
ఉ. కాదన కిట్టి పాటి యపకారము	4-468
తే. కామదేహంబులకును నేకాంతగేహంబు	4-217
ఉ. క్షత్రియవంశ్యులై ధరణి గావఁగఁబుట్టినవారు	4-399
క. గురునాశ్రమంబునను నన్నురుదుగ	4-143
క. చల్లని దక్షిణ మారుత మల్లన	4-142
క. జననుత కృష్ణద్వైపాయనుఁడు	4-418
చ. జలరుహనాభ రమ్యగిరిసానువనంబుల	4-322
మత్తకోకిల. దండితాహితవీర సూరినిధాన దానవినోద	4-310
క. దారుణ కల్పాంత మరుత్ప్రేరిత	4-336
మత్తకోకిల. ధీరులీ ధృతరాష్ట్ర పాండులతి.	4-162
క. నా వచనము ననపత్యము	4-99
క. పలుమఱు శపథమ్ములు	4-50
ఉ. పెంచితి ధర్మమార్గములఁ బ్రీతియొనర్చుచు	4-512
క. ప్రస్తుత ఫణిసత్రభయ	4-72
ఉ. భారత భారతీశుభ గభస్తి	4-44
మత్తకోకిల. మానితంబగు నాతపంబులోక పరాభవం	4-602
మ. రజనీనాథకులైకభూషణుఁడవై రాజర్షి	4-580
క. విపరీతగతిని సుందుఁ డుపసుందుఁడుదాకి	4-496
క. వీఁకఁబఱతెంచి నలుగడదాకిన	4-430
క. వీరుండగు నరుఁడేయు నృపార	4-174
మానిని. సురపతి సభఁజూడన్ జూడ నంగారవృష్టులు	4-598

సభాపర్వము :

క. ఇంద్రప్రస్థంబునకు సురేంద్ర	4-150

	ఆ. శ. ఆ-ప.
శాంతిపర్వము :	
క. ఏవాని బంధు మిత్రులు	4-508
క. జ్ఞానంబు వడయుటకు	4-65, 284
చ. భువన భయంకరమ్ములగు పోరుల	4-489
క. రాజోచిత ధర్మంబుల	4-330
క. వివిధోత్పాతంబులకును	4-480
ఆనుశాసనికపర్వము :	
క. అతిథి నినుగోరె నేనియు	4-92
ఉ. ఆనరనాయకుండొక నుపాధ్వర	4-196
మ. మనువంశంబునఁబుట్టి సర్వజనతా	4-330
భాస్కరుని కందశతకము (భాస్కరుఁడు)	
క. పేకేటిమృగాంకుఁడు జడి,సాకుల	4-152
భాస్కరరామాయణము (భాస్కరాదులు)	
ఆ. అన్ననీవు బుద్ధులన్నకుఁ జెప్పాచు	4-251
చ. అన్నవు తండ్రియట్ల వినుమంతియు	4-101
క. ఈ పుణ్యాశ్రమ వనమున	4-141
తే. ఊర్వినగ్రజు భక్తుఁడై యొర్పుగలిగి	4-36
ఉ. ఏజనకాత్మజం దశరథీశ్వరుకోడల	4-197
ఉ. ఓకపివీరులార కరుణోదధినీ రఘురా.	4-97
క. ఓకాకుత్స్థపతీ నీకాకపివరులతోడి	4-231
చ. కనియెదరెల్లరక్కసులు కన్నులపండువుగాఁగ	4-111
శా. జ్యాఘోషంబు నిరంతరంబగుమ	4-110, 576
శా. నీకంఠార్పిత కాలపాశము శిరోనిర్ఘాతపాత	4-185
శా. రక్షోనాయక మమ్ము, మిమ్ము సచివవ్రాతంబు నీసేవలన్	4-300
మ. సమరాగ్రమ్మున రాముఁడమ్ముఁ దొడిగెన్	4-268
మ. హరకోదండ విఖండనుండు జనకక్ష్మాధీశ	4-220

	ల. శి. అ-ప.
మ. జనవద్ఘోటకపాటితక్షితి	4-124
మహాస్రగ్ధర. తలఁపిట్లుత్సాహమొందన్	4-370
శా. లోకత్రాణరతిన్ దదాదిమహీలోక	4-394
క. లోకైకస్తుత్యునకు	4-363
క. వేములు మనగుర్వశ్వత్థాముల	4-103

రుక్మాంగదచరిత్ర (ప్రౌఢకవి మల్లన)

సీ. దంభోళిధరసతీతాంబూలపేటి	4-609
క. పడతీ నీ తలిదండ్రుల,కడపన్	4-500

వరాహపురాణము (నందిమల్లయ, ఘంటసింగన)

మ. అని గౌరీపతికిన్ భవానికిని సాహ్లాదంబుగ	4-115
ఉ. ఆనళినాక్షినవ్వుటయు నంతన	4-66
తే. ఋషికులైక వతంస నిస్పృహుఁడైన	4-238
క. నృగుఁడన్ ధాత్రీపతి మృగయార్థము	4-411
తే. పృథివియిట్లను	4-345
క. మీరెఱిఁగినంత యెఱుఁగుదు	4-239

వసంతవిలాసము (?)

క. అత్తటివిట నాగరికుల	4-326

వసుచరిత్ర (రామరాజభూషణుఁడు)

తే. అంచితంబైన కోకిలాలాపంబు	4-357

వామనచరిత్ర (?)

క. స్వస్తియని పలుకు మఁగమలా	4-215

విక్రమార్కచరిత్ర (కొఱవి గోపరాజు)

క. ఇది చేతిది పోచక పిన్నది	4-211

సంకేత

లక్షణశిరోమణి - పరిష్కరణ

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
		పీఠిక	
2	2	దు(ద్గ)	దు(ర్గ)
5	13	గృష్టా [ ]	[3-434]
8	8	సుసాధ్యము	సుసాధము
11	16	యౌదాత	యౌదాత్త
,,	17	తాతంభట్టు,	తాతంభట్టు.
13	1	(1080-11 0)	(1080-115C)
	10	వాదాంగచూడామణి	వాదాంగచూడామణి(12వ శ)
16	18	నిరేశము	నిర్దేశము
17	4	పేర నుద్ధరింపఁబడి	పేర ఈ లక్షణశిరోమణిలో నుద్ధరింపఁబడి
19	16	కాకనిధిఛందో	కాకనిధి
20	2	కర్త, కాలము	కర్త పేరు, కాలము
22	20	నిరేశము	నిర్దేశము
23	5	నశబోఽస్తి	నశబ్దోఽస్తి
25	17	కులగృహ	కులగ్రహ
32	19	67108	6,71,08,864
36	15	ఏద్విత్రిచ్ఛందః	ఏద్విత్రచ్ఛందః
40	8	స్థితిభేదము సమానమే	స్థితిభేదము లేదు
42	25	మాత్రాసమత	మాత్రాసమక
48	15	సర్వస్థాన గర్వచతు	పరస్థానసర్వచతు
51	9-10	కారుఁడు పదివృత్త	కారుఁడు పరివృత్త
55	7	గురువునకు మూఁడు	గురువునకు మాఱు
56	17	పాదములందుఁ బ్రాస	ఏకప్రాస

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
62	19	కతానుగతికో	గతానుగతికో
63	13	యూతని కతి	యాతని కృతి
71	17	యతిసంఖ్య తగినట్లు	తగ్గినట్లు
75	6	స్వరమున నేకాక	స్వరమునకే కాక
77	19	త్వత్+చరణ=త్వచ్ఛరణ	త్వచ్చరణ
79	22	'అప'	'లప'
83	3-4	దాసోహములోఁ	దాసోఁహములో
88	9	శబాదిలో	శబ్దాదిలో
93	16	(మార్కండునని)	(మార్కండునని)-ఇట్టి
96	12	(రక్షు,	(రక్షు,)
101	4	(ఉద)	(ఉత్)
104	5	శకంధాదుల	శకంధ్వాదుల
106	16	అకారము మీఁది	లకారము మీఁది
107	9	ఇందు చేయుటకే	ఇందు స్వరమైత్రి చేయుటకే
109	2	వ్యాఘుతమగును	వ్యాఘాతమగును
110	14	అనంతపు కవులు	అనంతర కవులు
113	11	సజప్రాస	వర్గజప్రాస
116	15	శ్లిష్టమునలేని	శ్లిష్టమునకని
117	26	మాంధాత్రఘు	మాంధాతృరఘు
119	10	నిలిపును	నిలిపెను
121	9	విరాట పర్య	విరాట పర్వ
	21	వర్గరొక్క	వర్గయొక్క
122	6	భీమకవిచాటుధార	చాటుధార.
	12	యుద్ధ —	యుద్ధ — 1446
	15	భాగవత --	భాగవత -- 992
124	8	గవేరాది	గకారాది
127	6	యొద్దేశ	యొఁద్దేశ
128	5	లఘువోఁ	లఘువో

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
149	18	నసన నసన నస	నసన నసన సస
	19	36 అక్షరములు	34 అక్షరములు
		36 వర్ణములు	34 వర్ణములు
153	26	రేఫఱకారములో	రేఫఱకారముల్
158	1	4 అ -	4 అ - 176 వ
	12	సంప్రదించి	సంప్రతించి
159	20	అప్పకవ్యాదులలో	అప్పకవీయాదులలో
160	1	సంప్రదించి	సంప్రతించి

ప్రథమాశ్వాసము

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
2	అధస్సూచి	పండితగురురా	పండితగురుకవిరా
4	23	నతులీతా	నతులిత
5	15	దురంధర	ధురంధర
10	అధస్సూచి	కహార	కహ్లార
13	10	సత్కృతిః పుత్త్రః	సత్కృతిః పుత్త్రిః
16	17	సర్ధ	సర్థ
19	10	మదంబు	ముదంబు
20	14	కఠోష్ఠంబున	కంఠోష్ఠంబున
20	23	అకారంబులు	ఱకారంబులు
21	12	నేబది	నేఁబది
21	23	తెలియకృష్ణ	తెలియఁగృష్ణ
22	10	లుపదిబూ	లుపడిబూ
24	అధస్సూచి	ఛందోభంగము	ఇందలి అపపాఠములు ఛందోభంగములు. ఇంచుక సవరింపఁబడినవి.
25	21	కసురి	కస్తురి
26	22	నోసఁగు	వోసఁగు
27	10	యరలమవతి	యరలమువలి
,,	23	గమార	గుమార

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
28	8	దేకృష్ణ	దేవకృష్ణ
30	అధస్సూచి	ఖిన్నపాఠము	భిన్నపాఠము
	,,	మెఱుగరాదు	మెఱుఁగరాదు
32	121	తటము ( )	[ ]
,,	123	( )	[ ]
34	12-13		[భాగవతము 10వ స్కంధము ఉ. భా. 473].
,,		x x x x	నిన్నుఁజూడఁగంటి నీకృపఁగనుగొంటి నఖిల సౌఖ్యపదవులందఁగంటి.
,,	అధస్సూచి	ఆకాదులం	కాదులు
35	17	రుచిఁబోల్చ	రుచిఁబొల్చ
36	1	కినికీర్తిమాలిని	కినిఁగూర్తిమాలిని
,,	2	శుభగాఖ్య	సుభగాఖ్య
,,	10	ఫలములోఁనగూర్చ	ఫలములోనఁగూర్చ
38	అధస్సూచి	చూ. 3-47	చూ. 3-63

ద్వితీయాశ్వాసము

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
42	21	నివిదొ	నవిదొ
43	అధస్సూచి	రెండులఘువులం	రెండులఘులు
44	2	లగముగలవి	లగముగలము
,,	23	మాత్రలిండగన్	లిడంగన్
*46	అధస్సూచి	శ్రీనాథుఁడుకాదేమో	కాఁదేమో
48	20 (33వ పద్యముక్రింద)	—	ఇఁక గణమ్ములకుఁబ్రాణవాది సప్తస్వర లక్షణము
49	2	క్రమములో	క్రమముతో
50	1	గాస్యప	గాశ్యప
51	7	గౌరవాంతి	గౌరకాంతి
52	6	పులింగంబు	పుంలింగంబు
53	23	దుర్గుణంగణ	దుర్గుణ గణా

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
54	22	గృతులయందు	గృతులందును
,,	అధస్సూచి	సరుగు	పరుగు
55	,,	నొరులఁబేరయిన	నొరులఁజేరయిన
61	7	నేట్పది	నేడ్పది
64	4	గొఱియయుఁగోతి	గొఱియయుఁగోఁతి
66	8	సలక్షణసారము	సులక్షణసారము
68	22	వృషభంబుతొ	వృషభంబుతో
78	అధస్సూచి	శార్దూలత్తములు	శార్దూలవృత్తములు
79	,,	డరిగృహస్థ	2. డరిగృహస్థు
80	7	పాతికదృషిచే	పాతికదృష్టిచే
,,	12	సంపూర్ణదృలు	సంపూర్ణదృష్టి
82	5	షట్చుదిర్ణవ	షట్చుద్ధిర్ణవ
84	19	వఱపను	వఱప
90	12	సలరక్షణ	సంరక్షణ
,,	26	వలయుఁగృష్ణ	వలయుఁగృష్ణ
91	13	నుండుసంశ	నుండునొండుసంశ
97	2	గ్రహావైరములు	గ్రహావైరముల
99	8	అరువడ	సీ. అరువడ
103	11	లారా	లార

తృతీయాశ్వాసము

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
107	22	ద్విపదగావళి	ద్విపదభోగావళి
108	15	౮ - ౦	౮౨
111	12	విలసిల్లగాన్	విలసిల్లఁగాన్
116	19	వత్తమ్ములు	వృత్తములు
117	11	౨౧ వే ౯౯	౨౧ వే ౯౭౯
119	22	తిరుగున - తని	తిరుగు - నతని
120	15	వే ౪౬	వే ౧౪౬
122	9	వే ౪౫	వే ౧౪౫

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
123	20	6+6+ +	6+6+6+
126	6	26 ఛందముల సమ	26 ఛందమున సమ
131	16	కవిరాజ విరాజితము	[కవిజనాశ్రయము - వృత్త - 117]
133	15	వైశ్వదేవి యను వృత్తము [3 - 1]	వైశ్వ...వృత్తము [3 - 17]
135	3	౨౦౯౮	౩౦౯౮
,,	అథస్సూచి	ప్రహార్షణ	ప్రహారణ
138	18	రండో	రెండో
139	8	౨౧	౨౦
,,	17	రథోద్ధత	రథోద్ధత
,,	19	చంద్రవర్త	చంద్రవర్త్మ
,,	21	వృత్తము ౧	౧౩
140		[విస్ఫూర్జిత]	( )
,,		[సువదన]	( )
143	24	షడ్వింశతిఛంద	షడ్వింశతిచ్ఛందస్సు
146	9	గలుగు ా	గలుగు
154	18	త్ర్యంఘ్రికి	ద్వ్యంఘ్రికి
157	16	దోదగ	దోదక
160	18	ద్విపాద	ద్వి - పాద
163	5	మొదలను నెనిమిది గణములు	మొదల నెనిమిది న గణములు
165	7	నిల్పున	నిల్పిన
171	11	గురువు వలయు	నిల్పవలయు
174	3	వృత్తసంఖ్య 1 (x =	వృత్తసంఖ్య 16 x 2 =
175	అథస్సూచి	ప్రడమవృత్త	ప్రథమవృత్త
176	4	సరిజెప్పెడి	సరిచెప్పెడి
,,	అథస్సూచి	శౌరి	శౌరి

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
177	9	నర్థింపవలయు	నర్ధింపవలయు
179	6	ఎన్నవయొన్నవయని	ఎన్నవయొన్నవయవి
,,	10	నిట్లువ్రాసి	నిల్లు
181	14	యంకేల	యంకెల
182	4	373 - 347	373 - 374
187	13	తేసి వేయఁగా	తీసి వేయఁగా
,,	25	వృత్తానాంపీదమే	వృత్తానాంవదమే
193	21	ప్రయోగ్యములు	ప్రయోజ్యములు
199	4	కదంబులు	కందంబులు
200	14	ద్వివస్మృతి	దివస్మృతి
201	12	ప్రసన్నది	ప్రసన్నపది
205	14	చెప్పఁగా	చెప్పఁగావలయు
206	14	ఆర్యగీతి	ఆర్యాగీతి
,,	22	ఇది	ఇవి
207	11	620 + 2	6 ఇం + 2 సూ
209	అధస్సూచి	దురూహ్యము	దురూహము
233	22	పతిపాదమున	3 ఇం + 1 సూ + 3 ఇం
		2 ఇం + 1 సూ + 2 ఇం	
234	12	చేసిన	చేసిన
245	14	సుగంధివృత్తము	సుగంధివృత్తము
	అధస్సూచి	3 -	3 - 94
246	10	పరిమాణసంజ్ఞలు	పరిమాణసంజ్ఞలు
,,	17	తెరంగును	తెఱంగును

చతుర్థాశ్వాసము

258	6	1 - 34	7 - 34
264	19	వి(సుగు)	వి(సుఁగు)

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
273	24	భీమకర	భీకర
275	7	ద్వితీయాశ్వాస	చతుర్థాశ్వాస
277	12	పవర్గనవ	టవర్గనవ
,,	అధస్సూచి	వారిపూరితా	వాఃపూరితా
283	8	తొలుఁగుబాసను	తెలుఁగుబాసను
,,	18	అథి	అధి
285	అధస్సూచి	వజ్రా	వ్రజా
,,	8	[7 - 19]	7 - 199
295	అధస్సూచి	(క. జ. సిం.)	(క. జ. సం.)
303	21	రాయ	రాయణ
320	13	సంయుక్తిశాక్షర	సంయుక్తిక్షాక్షర
335	22	పదిలావి	పదియావి
336	అధస్సూచి	'శ్లత'	'శ్లథ'
352	3	టంపక	జంపక
356	14	[ఛందోదర్పణము 1-2]	[ఛం...ము 1-62]
359	8	సంజ్ఞ 38	సంజ్ఞ 88
362	20	[ఛందోదర్పణము 1-5]	[ఛం...ము 1-85]
367	21	అని	అవని
368	4	[1 -]	1 - 4]
,,	అధస్సూచి	యర్ఘువుల్	యరుఘువుల్
370	1	నీవనీ	నవీనీ
373	13	మనోరథసుకరము	మనోరథనికరము
374	9	స్ఫురితషడర్ఢ	స్ఫురితషడర్ధ
375	24	అనఅశబ్దము	ఆనఆశబ్దము
376	24	మిహాన్యాశ్న్యం	మిహాశోశ్న్యం
396	16	రఘుఽ	రఘున్
,,	18	'బహు' శబ్దము	'బాహు' శబ్దము

పుట	పంక్తి	ఉన్నరూపము	ఉండవలసినది
399	8	చోరి	భోరి
404	1	రాజశ్శబ్ద	రాజన్య
406	2	దవధీశుఁడ	ద్యువధీశుఁడ
,,	22	భవమహాషథ	భవమహాషధ
409	8	దశాలము	దశారము
417	18	గారకోక్కి	గారకోక్తి
418	5	తవర్గములు	తవర్గము
424	5	భద్రారాయ	భద్రాపరాయ
437	12	కాతంబట్టు	కాతంభట్టు
455	18	సంవర్ణోపాఖ్యాన	సంవరణోపాఖ్యాన
456	9	మహాత్మ్యము	మాహాత్మ్యము
,,	18-19	కృష్ణవాసుదేవ	కృష్ణవాసుదేవ 1 - 132

1 ఈ క్రింది పద్యగద్య సంఖ్యలందలి కుండలీకరణముఁ దొలఁగింపవలెను -

పుట	పద్యసంఖ్య
7	24, 26
10	36
69	97

2 క్రింది పద్యసంఖ్యలకుఁగల కుండలీకరణములు (-) సరికావు, అవి నిలువు బ్రాకెట్లలో [-] నుండవలెను -

పుట	పద్యసంఖ్య
11	43
12	44, 47, 49
13	55
18	74
82	121, 122

పుట	పద్యసంఖ్య
257	29
305	225
329	322
334	347
339	372
395	576
425	ఆశ్వాసాంతగద్య

3. పుట 114 లో 46 వ పద్యము క్రిందనున్న "వ. అందు ౧౧ వ త్రిష్టుప్ఛందస్సు ..." అను వచనము 46 వ పద్యము పైనుండవలెను.

4. పుట 119 లో 81 వ పద్యము సింహానందన వృత్తమునకు గణములు :-

భ, స, జ, న, న, న, గ.